ఆంధ్రపత్రిక

సంవత్సరాదిసంచిక

విధవ్యాసములతోను, జిత్రపటములతోను,

నాంధ్రపత్రికాధిపతిచేఁ బ్రకటింపఁబడి

బొంబయి తత్వవివేచకముద్రాక్షరశాలలో ముద్రింపఁబడినది.

సాధారణనామ సం॥ చైత్రశుద్ధపాడ్యమి భానువాసరము.

బొంబయి.



ANDHRAPATRIKA

THE ANNUAL NUMBER,

CONTAINING

Pictures of Eminent Persons

And Contributions from Telugu Scholars etc.

Printed at the Tatva-Vivechaka Press.

1910.

BOMBAY.

విజ్ఞాపనము.

—(౧)—

భగవదనుగ్రహమువలనను నాంధ్రమహాజనుల యాదరణాతిశయమువలన నీసంచిక బహిర్గతము
ాలినది. గ్రంథాదిని స్వకీయవిషయిక ప్రశంసను జేయుటసామాన్యము. కార్యారంభమున సంభ్రమ
దములును, గార్యాంతమున స్వోత్కర్షాభిలాషయును, జనింగుట సహజము. ... మధ్యా
నయర్జునునకు సయితముయుద్ధా... ముల ... కారణములు ... శ్రీకృష్ణునిహి
పదేశమువలన నీవిషాదాభిమానమ ... స్వల్పారంభములకును గార్యసాధనానుకూలం
... కారణంబులనేకములు గాన వాటిని నిరూపించుట దుర్లభము. సామాన్యముగం గార్యపరిణతివ
లన గారణసంపత్తి యూహింపందగియుండును. కాని సహజస్వాభిమానమునలనం గారణసంపత్తి స్వోత్కర్ష
...ముగం బరిణమించవచ్చును. గ్రంథారంభమునం బీఠికను వ్రాయుటకుంగల ప్రయోజనముస్వకీయకార్యక్రమ
మ్మును నిరూపించుటయును నితరుల సహాయమునుం గృతజ్ఞతాపూర్వకముగ గ్రహించుటయును.

ఆంధ్రభాషయందు సంవత్సరాదిసంచికలను ముద్రించుటకిదియె ప్రథమప్రయత్నము. దీనిముద్రణ
ము పుష్యమాసాంతమునందారంభమై చైత్రమాసాదిని ముగిసినది. సుమారు రెండున్నరమాసములలో
ముద్రణము సాంతమైనది. ఆంధ్రముద్రాక్షరశాలలు లేని బొంబయినగరమునందు బత్రికానిర్వహణము క
ష్టతరముగనున్నది. పత్రికకుందోడుగ స్వల్పకాలములో నీసంచికను ముద్రించుటకుంగల వ్యయప్రయాసము
లం జదువరులూహింపంగలరు. ఈకార్యవేగమువలన నీసంచికయం దనేకలోపములుండుట సహజము. సజ్జ
నులు గుణగ్రహణులు దోషపరాఙ్ముఖులు. వ్యాసలేఖకు లీసంచికకుం బ్రధానపోషకులు. వారిస్వార్థాభా
సహాయమువలన నీకార్యము కొనసాగినది. కొన్ని వ్యాసములు సకాలమునం జేరినవి, కొన్ని వి... 101-...
..., కొన్ని చేరనేలేదు, చేరినవాటిలోం గొన్ని వ్యాసము లతిదీర్ఘములు. ఇందువలన ముద్ర ... 111-117
ననివార్యములైన లోపములుగలిగి సామ్యత్వాభావము గొంతయేర్పడినది. కాని దీనిలో ... 57-59
వ్యాసములు భాషాభిమానులచేతను, భాషాభిజ్ఞులచేతను, వ్రాయంబడుటంజేసి, యవి భా ... 59-65
జ్ఞానాభివృద్ధికి దోడ్పడంగలవు. ఆంధ్రదేశమునందును భాషాభిమానులు, విద్యావంతు ... 66.70
సంఘసంస్కరణపరాయణులు మొదలగు పూజార్హులనేకులు గలరు. ఈమహనీయుల 71-72
లాంధ్రలోకాభివృద్ధికిం దోడ్పడుచున్నవి. ఈసత్పురుషుల కృతపరిచయమును దృఢపఱచ
ప్రధానోద్దేశము. ఆంధ్రుల యాదరణపోషణవలన నాంధ్రపత్రిక దేశమునందంతట
ఈయాదరణానురాగభావములను బలపఱచుటకై యీసంచికముద్రింపంబడి చందాదా
యంబడుచున్నది. ఈసంచికయందు 248 పుటముల వ్యాసములును, 126 చిత్రపటముల
బడినవి. రెండురూప్యముల చందాధనమునకుం బత్రికను సంచికను నందంజేయుచుం ... 244
లాభమును గ్రాహకులూహింపంగలరు. ఈసాహసోద్యమ మనేకదురూహాపోహలకుం
ది. కాని వాటి నిరూపణ నిరసనము లిచ్చోట ననుపయోగములు. సుందరరూపముతో
ను నీసంచిక యాదరభిప్రాయముల రూపుమాపంగలదు. ఈసంచికను గైకొనువా
లోపాలోపములం దెలిపిన నవికృతజ్ఞతాపూర్వకముగ గ్రహింపబడును.

వ్యాఘ్రాచార్యులు గారు

ఈసంచికనుఁ బ్రకటించుటకుఁ గల సామర్థ్యమాంధ్రమహాజనుల సాహాయ్యమువలనఁ గలిగినది. వారిలో ముఖ్యులిచటఁ జేర్కొనఁబడి వారలకు సవినయంబుగ వందనంబు లర్పింపఁబడుచున్నవి. 1. వ్యాసములనువ్రాసిపంపి భాషాభిమానమునువహించిన స్త్రీపురుషులు, ముఖ్యముగ విజ్ఞానచంద్రికాగ్రంథమాలకు సంపాదకులగు కొమర్రాజు లక్ష్మణరావుగారు వ్యాసములనువ్రాసియు, ఛాయాచిత్రపటముల నందఁజేసియు, కార్[illegible]మును నిరూపించియును గడుప్రయాసమునకోర్చి సహాయమును జేసిరి. 2. రఘుపతి వెంకయ్య[illegible] ప్రసిద్ధులైన ఛాయాచిత్రకారులు, తమకళానైపుణ్యమును [illegible]పుచు ఛాయాచిత్రపటము[illegible] నతిశీఘ్రముగ ముద్రణాసాధనములం గల్పించియిచ్చిరి. 3. ఆనందముద్రాక్షరశాలా[illegible] [illegible]ాక్షరశాలాధికారులు:- 5. భువనగిరి రంగయ్య శ్రేష్ఠిగారు:- 6. చిత్రకళాముద్రాయంత్రాధిపతు[illegible] [illegible]త్రపటములను బంపినవారలు; ఇతరుల చిత్రపటములను సంపాదించి పంపినవారలు; [illegible]చిత్రపటముద్ర[illegible]ాసాధనములఁబంపినవారలు:- 8. తత్త్వవివేచక ముద్రాక్షరశాలాధిపతులు:- వీరీసంచికలో[illegible] [illegible]పుటలను, చిత్రపటముల నన్నిటిని ద్వరలోఁ జక్కఁగముద్రించి కార్యభారమును నిర్వహించిరి.

ఈకార్యసాఫల్యమునకుఁ దోడ్పడిన మిత్రులనేకులుగలరు. వారల సాహార్ద[illegible]మునకు వందనము[illegible] చేరినవ్యాసములలో గొన్నిటి ముద్రించుట కవకాశము గలుగలేదు. ఈవ్యాసలేఖకులు మన్నించుటకు [illegible]తులు. ఛాయాచిత్రపట ముద్రణావ్యవస్థలలో లోపములున్న మన్నింప బ్రా[illegible]తులు. స్త్రీల [illegible]పటము లాలస్యముగాఁ జేరినందునఁ జివరను వేయవలసివచ్చినది. [illegible]విజయమునకు శ్రీకృష్ణాదులు [illegible]కులు. ఆంధ్రపత్రికావిజయమున కాంధ్రులు [illegible]కులు. బాల్యావస్థయందున్న [illegible]త్రికయాగు [illegible] [illegible] సహజము. ఆంధ్రపత్రికయును యథాశక్తి దేశసేవను జేయయత్నించుచున్నది. ఈ[illegible]పత్రిక[illegible] [illegible]ంబును వలెఁబెంచి పోషించుట కాంధ్రలోకాలంకారులైన [illegible] [illegible] [illegible]స్వరమునఁ బరమేశ్వరుఁ డందఱికిని శాంతి సంతోషములఁ బ్రసాదించుగాక.

పత్రికాపతి.

PUBLISHERS' NOTE.

[illegible]dhrapatrika, though comparatively young, is well received [illegible] the Telugu people. These contributions are published in a book form [illegible] waken more interest in the Telugu language in general and in the [illegible] in particular. With the kind help and co-operation of the Andhra [illegible]ishers have been able to bring out the book in a short time and they [illegible]nity of gratefully acknowledging their help and co-operation. Our [illegible]ially due to those Telugu Scholars who readily contributed to this [illegible]se ladies and gentlemen who accorded permission to print t[illegible] [illegible]pecial Number, to Messrs R. Venkaiah Bros., the well known Ph[illegible] [illegible]s, who prepared many of the photo-zinco blocks used in this b[illegible] of the Vyjayanthi and the Ananda Presses, and lastly to the proprie[illegible] [illegible]ivechaka Press who printed the pictures with care and promptitude. [illegible]ed as a souvenir to the subscribers of the Andhrapatrika with a [illegible] [illegible]ill patronize the paper more liberally in future.

విషయసూచిక.

ఆంధ్రపత్రికా ప్రశంసలు.

వ్యాసములు.

విషయసూచిక చిత్రపటములు.

దీనిలో తెలుగంకెలు చిత్రపటములున్న పుటల సంఖ్యను, ఇంగ్లీషు అంకెలు వాటివివరణమును దెలుపు పుటలసంఖ్యను, దెలుపును.

of the
...ivechak... printed in
...ted as a ...nir to the subscriber
...ill patronize the paper more ...



శుద్ధపత్రము.

పుట	తప్పులు.	ఒప్పులు.
౪	శ్రీయువరాణి విక్టోరియా మే	శ్రీయువరాణివిక్టోరియా మేరి.
81-91	పుటసంఖ్య 81—91	41—52
52	నారాయణాంబ	..ర సమాంబ
33	విద్వాబృం	విద్వద్బృందము
33	బాలప్రాయస్థులైన	బాలప్రాయులైన
38	రాజదాని	రాజధాని
39	దేశాభాష	దేశభాష
40	దేశా	దేశ
49	పరలీమార్గము	మరళిమార్గము
41	సఫలికృత	సఫలీకృత
108	సున్నతముఁ	సున్నతమునఁ
XXVIII	IIIVXX	XXVIII.



కీర్తిశేషులైన శ్రీవిక్టోరియా రాజరాజేశ్వరి.



Her Majesty the late Queen Victoria Alexandrina.

శ్రీమన్మహారాజాధిరాజ సప్తమ ఎడ్వర్డు చక్రవర్తి.



His Majesty The King Edward VII Emperor of India.

శ్రీఅలెగ్జాండ్రామహారాణి.



H. R. H. Queen Alexandra.

Blocks by, R. Venkiah Bros.

ఆంధ్రపత్రికా ప్రశంసలు.

మహామహోపాధ్యాయ బిరుదాంకితులగు బ్రహ్మశ్రీ, కొక్కొండ వేంకటరత్నశర్మ గారిచే వ్రాయఁబడినది.

—:0:—

కం॥ రంజించె నాంధ్రభాషా । సంజీవని
చెన్నపురినివసుగనె శోంబా ।
యిం తెలఁగునాంధ్రపత్రిక । రంజించు
ననేకవిషయ రాజింఁచుచుఁన్ ॥ ౧.

గీ॥ ఆంధ్రభాష సంజీవని యప్పుడొప్పె ।
నద్దియుప్పాక్షిఁ యనంగ నంతనప్పు ।
డాంధ్రపత్రిక యిద్ద పంచాక్షిరిగను ।
దగెడు శ్రీముఖి యద యిదితత్సమధ్య ॥ ౨.

కం॥ పూర్వదిశఁబొడముటనో నాఁ ।
బూర్వాచారులనె యద్ది పొరినలరించెన్ ।
సర్వాచార విచారణ ।
నర్వాచీనులనుగూడ నలరిందునిదే ॥ 3.

ఆ॥ అద్ది పౌర్ణమాసి నాంధ్రసంజీవని ।
పూర్ణచంద్రుపోల్కిఁ బొడముచుండ ।
నాంధ్రపత్రిక యిదియా విఁభవిలు బుధ ।
వారమందు వృద్ధిపరిఢవిల్ల ॥ ౪.

ఉత్సా॥ అరయనాంధ్రపత్రిక యన*నర్థమిల్లు గ్రాహ్యమా।
ధరణి నాంధ్రులెల్లదీనిఁ * దప్పకయె గ్రహించియే ।
పొరయువలయు సార్థకాఖ్య * బుద్ధిమంతులైననం ।
మరహినిట వచించురత్న * సూరిబుధహితంబుగన్ ॥

అసక్తింగలిగించె భాషనదియాద్యం బొట
శ్రీయాంధ్రభా ।
షాసంజీవని స్వాఖ్యసార్థకముగా,
సర్వార్థసంయుక్తిచే ।
వాసింగాంచె నిదాంధ్రపత్రిక ప్రజాబాహు
ళ్యసమ్మోదకం ।
బై సంపత్సముదంచితంబునయి నిత్యశ్రేయ
ముంబొందెడున్ ॥ ౫.

విశేషార్థము:—ఆంధ్రభాషా సంజీవ, ప్రవర్తిప్తి సం। విజయదశమియందుఁ గలిగెను. ఆంధ్రపత్రికా ప్రశంసా పద్యషట్క మిద్ది ఇపుడుగలైను. సౌ. వి. ద. సమలక్ష్మి తోడఁగూడినది. ఇది, తత్సమధ్య - ఆగిజలక్ష్మిని మధ్యభాగమునఁగలది.

పంచరత్నములు.

నేమాన సూర్యప్రకాశముగారిచే వ్రాయఁబడినది.

ఉ॥ శ్రీమను మామనోహరుడ * శేషమునీషిమనః ప్రవర్తిపే ।
తోక్కమల పాదపంకజయు*గుండఖిలాశ్రితజాల పాలనో।
ద్దామకలాధురంధరుడు*దాంక్ష్య పారస పూరితాత్ముడై ।
యోముత నాంధ్రపత్రికను*నుజ్వలభాంతమాత్మపుత్రికన్॥

సీ॥ శ్రీభారతీభామినీభూరి సుఖదశృంగార
సత్కేళికాగారమనగ ।
భాసమా నాంధ్ర భాషావతీరూప సందర్శక
ప్రవిమలాదర్శమనగ ।
నానస్వదేశభాషాపత్రికోద్యానపుష్పిత సుందారిభూజ
మనగ ।
సకల విద్వద్రాజశేఖర చిత్తాంభోజప్రియ కరదినరాజ
బింబమనగ
గొమరుమీరి పేము స్తదేశముల సంచ ।
రించుచును పంచజనులకు నంచితమగు ।
బ్రమద మొనరించు నియ్యాంధ్రపత్రిక శశి ।
శేఖరుని కృపనభివృద్ధిఁ జెందుగాత ॥ 2.

సీ॥ శ్రీవాగ్వధూమణిచే బల్కు రాచిల్క ఘనపదార్థము
లిచ్చు గల్పవల్లి ।
కుమతిజనాజ్ఞానతమము బాపు ప్రదీపమలఘు వార్తా
రత్నములకు జలధి ।
బుధుల చరిత్రాంశములకు బురాణంబు సుమనో
మనోబ్ధికి సుచిమరీచి ।
తతహృద్యపద్యసంతతికి ప్రబంధంబు నరులకు
[illegible] ।

నిక్కపుమతభేద పటవాటవిపిన వితతి ।
కతిని శాతకుఠారికగా నెుయెసగు ।
యున్న యాంధ్రపత్రికను సహస్రమాస
ము చిరంజీవి శ్రీపూర్ణ శ్రీ నిగాత్ర ॥ ౪.

ఉ॥ చారుసువిశాలవిషయము సర్వజనాదరణీయ మంతవా ।
ధోరణియుల్ వహించుమవిబుధుల్మతిజేయ సమస్తదేశవం ।
చారము శైశవంబునసె సద్గతివచ్చు భూసుభాసురా ।
కారతమీరు పత్రికనఖండ కృపామతి నీశుడేమతన్

కం॥ ప్రతిబుధవారంబును న ।
ప్రతిమక్రియ వెడలు నాంధ్రపత్రిక దీనిం ।
బ్రతిభాభిలాషి నైనగు ।
బ్రతిమనుజుడు వేడ్కబడసి పఠియింపదగున్ ॥ ౫.

గీ॥ శారదాభూషితక కృపాసారగరిమ ।
రచనగావి చె నీపంచరత్నములను ।
కవిత సేవాన సూర్యప్రకాశ నాను ।
ధేయుడు సుకీనికాయ విధేయుడగుచు ॥

బాలకవి - భోగరాజు నారాయణమూర్తిగారిచే
వ్రాయబడినది.

ఉ॥ పూలను దేనియల్ వదుప * మల్లెలమీదికి,
దాఁక నట్లుగా।
మేలగు ముద్దుమాటలను * మించు లిఖించు
వినోదవార్తలన్।
జాలము పెంబునన్ జదివి * సంతస మొందరె
యాంధ్రపత్రికన్?
బాలురు బాలికామణులు * పండితవర్యులు
పామరుల్ భువిన్॥ ౧॥

సీ॥ సంఘసంస్కరణాను * సరణుల కెనలేని,
సంఘసంస్కరణాను * సరణగతులు
వాణిజ్యవిషయవ * ద్వార్తల కెనలేని,
వాణిజ్యవిషయవ * ద్వాక్యతతులు
చాతుర్యయుతకథా * సక్తుల కెనలేని,
చాతుర్యయుతకథా సంచయములు
సఖిలవార్తావిశే * దాత్ముల కెనలేని,
యఖిలవార్తావిశే * దాళికయము,
తెవగ నీపత్రికను మూరె * యిన్ని యుండ
నెల్లవారి యుల్లములు ర * జిల్లఁ జేయు,
నాంధ్రపత్రిక నెల్లను * నాదరింప

వచ్చె భాషాభిమానులై * నంబలు వెడల? ॥ ౨॥

గీ॥ ఇట్టిపత్రిక * నెల్లరు
ఎలిగి మానవారె పద్మాభ * నెలియకున్న?
గా త్రిపాఠ్యమైన * సమ్మతమా॥
మటుమ్మజసియించి యాలోప * మణచెనిదియు

మత్తేభ విక్రీడితము.

వెలయత్యల్పము; లాభమత్యధికమా; విన్నాణమా!
మేల్; పదం।
బుల ముద్దాడగనొప్పు; నక్కరములా! ముత్యాలు;
వ్యాసంబులా!
యెలుకుందే నెలు; వింతలా! హృదయము దుత్సాహ
మొందించు; నిం
పలరంగా మనయాంధ్రపత్రికెల్లరును దోసైదీనిం
గాపాడరే! ॥

సీ॥ ఆంధ్రదేశంబున * నఖిలగ్రామములకుఁ
బచ్చతోరణమయి * ప్రబలుఁగాక।
విద్యార్థులకును స * ద్విద్వజ్జనులకును,
కల్పభూజమయి * గ్రాలుఁగాక।
కడు వేడ్క నొసఁగంది * కాంతామణులచేత,
నడిగడిముద్దుల * నడయుఁగాక।
ఆంధ్ర రాష్ట్రగగన * కనకాంబు విహారిణికఁ,
బూసిన బయి * పొంగుఁగాక।

తే॥ గీ॥ వింతకథలకు నిలయమై * వెలయుఁగాక।
వార్తలకుఁబుట్టినిల్లయి * వరలుఁగాక,
చండకరుఁడును చంద్రుడు * నుండు దాక।
నాంధ్రపత్రిక ధరణిలో * నలరుఁగాక

అష్టావధాని రామడుగు - శీతారామశాస్త్రి
గారిచే వ్రాయఁబడినది.

అయ్యా,

తాము వెలిపఱచిన యాంధ్రపత్రిక జూడజూడ మిక్కిలి యానందకరంబై వ జీత పాసురజనంబుల హృదయారవిందమ్ములకు నవనవోన్మేషశాలియగు నభోమణిపగిది విలాసకరం బయ్యె వె డియు దీనికర్షింప చతుర్ముఖ పంచముఖ షణ్ముఖాది సహస్రముఖులకైన శక్యంబుగాదని తలంచెద నైననూ నా సామర్థ్య బులోలది వ్రాసినపద్యంబులు వాక్యంబులందు బ్రచురింపవేడెద,

ఉ॥ చాఁగున గాఁచి [illegible] * [illegible] సా[illegible]
దా [illegible] స్ఫుట [illegible] సమా[illegible]
గాఁచరిత్రి పద్యపద * కల్ప ప్రాంజధరా[illegible]
చ్ఛారసుధమతిప్రశస్త*సు[illegible]గ్ర హాశోభనా ప్పెడిన్॥

([illegible])

చం॥ సదమల వృత్త ముప్పహవి * శాలవిలోహితనూత్న పత్రముల్।
బుధజన వంద్యముల్ ద్విజవి * భూషితశాఖ సమూహముల్ సుధా।
మధురమనోజ్ఞ శబ్దము స * మంజలతా కవితంబు వత్సలి।
ప్రదమయి కల్ప భూజమున* పత్రిక యొప్పె వసుంధరాస్థలిన్॥

ఉ॥ [illegible] * [illegible]
ప్రభాజిత వేదశాస్త్ర మత*పద్ధతి సిద్ధనిబద్ధ సూత్రిగన్।
రాజమనః ప్రియంబయిధ*రాస్థలిన్ జను వాంధ్రపత్రిక।
రాజముజూచితన్ హృదయ*రంజకమై తనరారెనెంతయున్॥

చం॥ ఇదివరకే సుపత్రికల* నెన్నియొ చూచితిగాని యాంధ్ర నా
మదిని [illegible] * [illegible]
[illegible]
[illegible]

శా॥ నిర్ద్వంద్వదీక్షమై జగ[illegible] * [illegible]
[illegible]
[illegible]
[illegible] రాజమున్॥

ఆ ధాత్రీ భూధరా లక్ష్మీః తస్యాః పతిః విష్ణుః తదా ఆంధ్రిపః తస్య పత్రమోరూపాః యస్యాః విద్యంతే సా త్రికా ఇత్యుచ్యతే, విష్ణుపక్షే మూర్తిత్రయాత్మేన పత్రికాపక్షే వర్ణత్రయాత్మేన చ, ఇత్యేకః। ద్వితీయస్తు ఆంధ్రి బ్రహ్మవిద్యాధారిణః మునయః వశిష్ఠాదయః తాన్ పాతీత్యాంధ్రిపః ఈశ్వరః నిరంతర యోగిజనవంద్యత్వాత్। తస్మాత్త్రాయత ఇతి ఆంధ్రిపత్రికా। తృతీయస్తు, ఆంధ్రిః ఆంధ్రదేశస్థితజనాన్ పాతీత్యాంధ్రిపా అస్యాః జ్ఞానప్రదత్వాది సమర్థతయా ఏవముక్తం త్రయో వర్ణాః అక్షరవిన్యాసాః అస్యేతి త్రికా। చతుర్థస్తు। ఆంధ్రిః తద్దేశస్థితజనాన్ పాంతీత్యాంధ్రిపాః దేశపాలనసమర్థాః తైరధికృతశ్చ పురుషైస్త్రాయత ఇతి త్రికా పోషకజనతయా ప్యేవమాపాదితం। పంచమస్తు। ఆ ధాత్రిణి లోహితాని పత్రాణి యస్యాః సా [illegible] యద్వా। ఆంధ్రిణి శ్రవణసుఖాని పత్రాణి చరిత్రాణి యస్యాః సా [illegible] తథోక్తా। అత స్సర్వపదార్థానాం [illegible] ఇత్యుక్తం. ఆంధ్రబ్రహ్మవిద్యా [illegible] ఇతి [illegible]. శ్లో॥ అంధ్రి లోహిత [illegible] పత్ర [illegible] రక్షి॥ అమిత్యావంతే [illegible] ఇత్యమరః

అనిపెద్ది జగన్నాథశాస్త్రిగారిచే వ్రాయఁబడినది.

అయ్యా, మదీయ మిత్రవర్గంబునను మీచేఁబడుచుండు నాంధ్రపత్రికావైశిష్ట్యంబులంగని మాటిమాటికిని మెప్పెరిగిన సంతసంబుప్పతిల నిట్లు పంచరత్నావళియనుపేర నైదు పద్యంబుల నీక్రింద వ్రాసికొంటిని.

ఆంధ్రపత్రికా పద్య పంచరత్నావళి.

చం॥ ముకురము నాస్యసీతఁ దయ * ముంగుగ నిల్పిన
మానున [illegible]
వకనులు [illegible] * [illegible]
భూషణంబులన్
జకచకగా [illegible] * జక్కని మీద
నాంధ్రపత్రికన్
సకలము [illegible] * జాడ తెలుంగుచు
నాటమియ్యెడిన్॥

గీ॥ అంధ్రపత్రికయనునట్టి * యజ్ఞహితుని,
యోగమునబున జనుల మ * [illegible],
మాధ్యమనియెడి తమముతా * మరలుచుండె,
నహహ! దీనినిపర్ణింప * నజునివశమె.

శా॥ పారావారము చంద్రమండలమునో*ప్పఁ గాంచినట్లున్ మహా
దారిద్ర్యంబున నున్నవానికిల మం* దారంబు ప్రాప్తించిన
ట్లీరాకాశశిదేవభూజనములై* యే పారు మీపత్రికన్
సంరంభంబున జూచి మన్మదిమహా * సంతోషమున్
బొందెడున్.

క॥ ఓ సర్వపత్రికామణి
నీసంపర్కమున మూఢ*[illegible]
రా వ్యసనం [illegible]
వాదంబున సుపథమందు*వర్తిలుచుండెన్.

గీ॥ తొడవులను మేనదాల్చిన * తోయజాక్షి
యెంత సౌందర్య [illegible] *[illegible]
సుకవిబృందంబు వ్రాసెడి * శ్లోకవితతి
నీవునటువలె మెరయుము* నెగడి [illegible].

శ్రీమతి ఉప్పల నారాయణాంబగారిచే వ్రాయఁబడినది.

భానుఁడుదయింపఁగా నీప్ర * పంచమంతు
నావరించిన తుహినంబు* నణఁచునట్లు
ఆంధ్రపత్రిక ప్రబలించి * నరయునట్టి
ప్రజలయజ్ఞానమునునిట్టె* వాపుచుండు. ౧.

ఆఁడువాండ్రకు చదువనా * హ్లాదకరము
నిచ్చునీతినిబోధించి * యింటతెరను
కీర్తిగైకొనుమని చెప్పు * వార్తలొసఁగు
నాంధ్ర శ్రీకప్రజ్ఞను * నరయవశమె. ౨.

చక్కెరయు పొత్తుఁ గలియఁగ* యుక్తమైనఁ
గృషికిఁ బయ్యైన యశము* లెట్టిగ్గి వారు
సేవ్యపద్ధతిఁగడువృద్ధి * జేయుచుండు
నాంధ్రపత్రికవిషయంబు * లరసిగాదె. ౩.

వింతలైనట్టి * వార్తల వెంటవెంట
అచ్చుబడజేయుమనముల * హెచ్చరింప
వివిధపూరుషచారిత్ర* విధముదెల్పు
గాననీపత్రిక హితోప * కారిగాదె ౪.

చిల్కలపూడి శ్రీరామరావుగారిచే వ్రాయఁబడినది.

అయ్యా, దేశాభివృద్ధికై అవశ్యకములగు అంశములను బ్రచురపరచు మీపత్రికారత్నంబు గైకొను ప్రాముఖ్యత బొగడయేరికి తరము? మీరు బ్రచురపరచు అంశములన్నియు కొన్ని పత్రికలవలె దురోధ్బధనలుచేయక ప్రజలకును, ప్రభుత్వమువారికిని మిగుల అనురాగము జనింపజేయుచున్న దనుటకేమియు సందియంబులేదు. మరియునొక్క అద్భుతవిషయంబుగలదు అదేమన యెల్లరకు అతిసులభముగా వశపరచు చందా మొత్తము బహుస్వల్పమయినందున అనగా రు. 2–2–0 లు మాత్రమే.. వెర్యోల యీపత్రికకుగల సర్వాంగసుందరమగురచన మరియొకదానికిగలదనుట అసాదరణీయము,

ఆంధ్రపత్రిక యెంతేనియు ఆంధ్రసంతతికి మహోపకారియని మనోవాక్కాయములచే నుడివెదను. అయినను కొంకకొదువగలదు మన్నించెదరేని విన్నవించుకొనియెద. యాకొదువ తీర్చమీరు సమకట్టుచేగాక ఆంధ్రసంతతికి గూడా హితవుగలుగవలెను. యాకొదువమడువుట కెంతేని సంతసంబు సర్వజనులకు సమ్మదంబు. అయ్యా, అదేమన తొందరలో ద్వైవారపత్రికగామారి కొలదికాలములోనే దినపత్రికగా మారునట్లుగా యొనర్చి సర్వేశ్వరుండు మీపత్రికకుగల యీకొదువదీర్చి సంరక్షించుగాత.

నందుల సుబ్బారాయశర్మగారిచే వ్రాయఁబడినది.

ఆర్యపుత్రుల కందరికు నానందదాయకంబయిన నీయాంధ్రపత్రిక భక్తపరాయణులకు భక్తిమార్గమును వినోదాభిలాషులకు వినోదమును గలుగజేయుచు బాలురకు సయితము సుబోధకము నొన్నదనుమాట యందెంతమాత్ర మతిశయోక్తి లేదు. మరియు పత్రికనంతయు ప్రకటనలతోనింపిచినొక్కొక్క వత్సరంబున కయిదారు రూప్యములను చందాలంగొను సంపాదకులవలెగాక రూప్యకద్వితీయమునకేబదిరెండుపత్రికలను బంపుచు పత్రికముద్రణాద వ్యయములకువహితము జాలని స్వల్పచందానుగొని పాటుపడుచున్న యీపత్రికాధిపతు లెంతయు వందనీయులు. ఆంధ్రదేశీయులగు నామిత్రులందరు నీపత్రికా సుధారసమును గ్రోలియానందించుటకును పత్రికాభివృద్ధికొరకును శ్రీయఃపతిని మిగుల ప్రార్థించుచున్నాడ.

చించినాడ వేంకటరత్నశాస్త్రివారిచే వ్రాయఁబడినది.

విద్వజ్జనానందకందంబగు భవత్పత్రికారత్నంబు మృదువచనములచేతను నవరస సమన్విత పద్యంబులచేతను చారుని తీరున విదేశ సందేశంబులు చదువరులకు నుపదేశించుచు సంపుల్లమల్లికావల్లికామతల్లికవలె నెల్లెడలం బెల్లుగనల్లుకొనుచు చదువరులకు నక్కరకురాని విషయం విసుమంతయయినను గానరాక పలువిషయంబులు నుపదేశించుటంజేసి పత్రికారాజమని పెక్కుమందిచే వక్కాణింపబడిన భవత్పత్రికారత్నంబు నానా క్రమముగ నందుచున్నదనుటకు మిక్కిలి సంతసించుచున్నాను.

శ్రీరస్తు - శ్రీవేంకటేశ్వరస్వామినేనమః.

సాధారణనామసంవత్సరసిద్ధాన్తపంచాఙ్గమ్.

శ్రీకల్యాణగుణావహంరిపుహరం దుస్వప్నదోషాపహం । గంగాస్నానవిశేషపుణ్యఫలదం గోదానతుల్యంనృణాం ।
ఆయుర్వృద్ధిదముత్తమంశుభకరం సంతానసంపత్ప్రదం । నానాకర్మసుసాధనం సముచితంపంచాంగమాకర్ణ్యతాం॥
శ్రీజానకీహృదయపంకజపద్మమిత్రం । మిత్రాన్వయోద్భవమశేషమనుజనాభిరామం । రామంనతోస్మిసురసేవితపాదపద్మం । పద్మోద్భవంప్రముఖదైవగణాగ్రగణ్యం॥
శ్రూయతాంసుఖమాయుష్యం ధన్యంపుణ్యంయశఃప్రదం। జ్ఞానవిజ్ఞానసంపన్నం పంచాంగంపాపనంపరం॥

అస్య సంవత్సరస్య సృష్ట్యాది

గతాబ్దాః	౧౯౫౫౮౮౫౦౧౧
కలియుగ గతాబ్దాః	౫౦౧౧
శాలివాహన శకగతాబ్దాః	౧౮౩౨
విక్రమార్క శకగతాబ్దాః	౧౯౬౬

ఈసంవత్సర చైత్ర వైశాఖమాసములయందు యండలు విశేషము కలిగియుండినను శీతము హిమవంతముగలిగి మార్తాండునికి భరణినక్షత్రసంచారము మొదలంతటచక్కగ వర్షించును, జ్యేష్ఠాషాఢ శ్రావణమాసములయందు పశ్చిమ వాయువచే నన్యదేశస్థులకు నుపద్రవముగలుగ జేసినను పశువుల జక్కగా గసవు మొసవుటచేత క్షీరాదులు విశేషముగ గల్గియుండును భాద్రపదాది తులామాసాంతమువరకు జక్కగావర్షించి నదీనదములు జక్కగ ప్రవహించుటచే సకలజనులకు ఆనందము

పౌరాణిక శాబ్దాః	౧౯౧౦-౧౯౧౧
శ్రీరామావతారగతాబ్దాః	౧౨౫౫౬౯౬౬
భరతరాజగతాబ్దాః	౫౦౫౪
ఫసలీ ...	౧౩౧౯-౧౩౨౦

గలుగుటయేగాని దేశమునందు రోగాదిఈతిబాధలు సంవత్సరాంతంవరకు గలిగియుండును తిలతైలగుడక్షౌద్ర ఆజ్యాదులకు ధరలు స్వల్పముగగల్గియుండును కృష్ణధాన్యములు మినుములు పులవలు నువ్వులువిశేషముగాపండును సుగంధవస్త్రాదినీరసవస్తువులకు వెలలల్పములైయుండును ఈసంవత్సర కార్తీకశుద్ధ పూర్ణిమయందొక ఘుచ్ఛన్న బింబాదిక గ్రస్తాస్తమయ చంద్రోపరాగముగలుగును ఆశ్వయుజ శుద్ధ ౪ శుక్రవారమున కావేరి నది పుష్కరము గలుగబోవు చున్నది,

పంటలు ౭ వీసములకధికముగా పలించును భగవద్భక్తియు పరోపకారములేక మదోన్మత్తులై సంచరించుదురు. సర్వేషాం సమస్తసన్మంగళానిభవంతు సర్వేజనాస్సుఖినోభవంతు

ఈపంచాఙ్గము మ-రా-రా-శ్రీ, అక్కినేపల్లెజానకిరామారావు దేశముఖు దేశపాండ్యా జాగీర్దార్ వా జేకొండగడపతాలూకా భువనగిరియిలాకా నైజాంగవర్మెంటువారిఆశ్రితుడును

నిమ్మగడ్డ వెంకటనరసింహసిద్ధాంతిగారిపుత్రులగు గణితవిద్యావిశారదులగుజ్వాలాపతిసిద్ధాంతిగారి

భాగినేయుండును ఆదిమనంశ పయఃపారావార రాకాసుధాకరుండునగు వెంకటసుబ్బాశాస్త్రిగారిచే గుణింపబడి

భువనగిరి,- రంగయ్యశెట్టిగారి మనవడును చెన్నకేశవులుశెట్టిగారి కొమారుడగు బి. వి. రంగయ్యశెట్టిగారి

శ్రీలక్ష్మీనృసింహ విలాస ముద్రాక్షరశాలయందు ముద్రించి ప్రచురింపబడినది.

మదరాసు 1910 వసం॥ ఏప్రియల్ 10 తారీఖు.

ఐరోపీయ[illegible] ౧౧ రోజుల [illegible] ఆకాశమునందు [illegible] గలవు.
ఈ ౨ ఆంగ్లేయ [illegible] (ఆగాపు [illegible] కేతువు) అని యుండును.
ఇవి కనబడుటవలన దుర్భిక్షము [illegible]. అని [illegible]
ఈ [illegible] కనబడును.

వారాః.	ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
అమృతయోగాః.	మూ	మృ	రో	పూ-ఫ	స్వా	మూ	మ
	శ్ర	స్వా	మూ	పూ-షా	పుష్య	హ	స్వా
	రే	రే	అశ్వి	పూ-భా	అశ్వి	రే	కృ
	హ	పున	ఉ-ఫ	కృ	మఖా	అశ్వి	రో
	రో	శ్ర	ఉ-షా	ఉ-ఫ	,,	అనూ	శత
	ఉ-ఫ	,,	ఉ-భా	ఉ-షా	,,	స్వాతీ	,,
	ఉ-షా	,,	,,	ఉ-భా	,,	ఉ-షా	,,
	ఉ-భా	,,	,,	,,	,,	ఉ-షా	,,
	,,	,,	,,	,,	,,	ఉ-భా	,,
మృత్యుయోగాః.	అనూ	మఖా	శత	ధని	మృగ	పుష్య	చి
	జ్యేష్ఠ	విశా	ఆర్ద్రా	మూ	రోహి	రోహి	పూ-భా
	మఖా	కృ	విశా	రే	శద	జ్యేష్ఠ	హస్త
	విశా	పూ-షా	పూ-భా	అశ్వి	ఆర్ద్రా	శ్రవ	రే
	ధని	ఉ-షా	,,	హ	విశా	ఆశ్లే	ఉ-ఫ
	,,	,,	,,	,,	పూ-భా	మఖా	చిత్తా
	,,	,,	,,	,,	,,	,,	ఉ-భా
రాహుకాలః	౨౬౹	౩౬	౨౨¼	౧౫	౧౮¾	౧౧౹	౭½
గుళికాలః,	౨౬౹	౨౨¼	౧౮¾	౧౫	౧౧౹	౭½	౩¾
దగ్ధయోగములు	...	ఏకాదశీ	పంచమి	తృతీయ	షష్ఠి	అష్టమీ	నవమి
జ్వాలాముఖీయోగములు	...	౪ ఉత్త-ఫ	౫ మఖా	౩ అనూ	౪ కృత్తి	౧ రోహి	

షడదయోగఘటికాః మృత్యోపంచైవనాదికాః॥
ఉత్పాతస్యత్రయోజ్వాలా ముఖియోగోష్ట నాడికాః॥

3 సంపత్తి	3 శుభం	3 పు[illegible]త
3 ధనం	3 హానిః	3 [illegible]ద్రవ్యం
3 వ్యభిచార	3 మృతిః	3 భాగ్యం

ఊర్ధ్వరేఖాస్తుచత్వారితిర్యగ్రేఖా స్తథావధి। లిఖిత్వామధ్యకోష్ఠాది నవకోష్ఠేషుభానుభాత్ । నిత్యనక్షత్రపర్యంతం త్రిణి త్రిణిక్రమాల్లిఖేత్ ॥ తత్ఫలం ॥ మధ్యకోష్ఠస్థితంబుక్షం హంతి సద్యోప్యథూవరౌ। ప్రాచ్యాంశుభఫలందద్యా దాగ్నే యేపుత్రహీనతాం । కరోతియామ్యే వైధవ్యంనైరుత్యాంభాగ్యవర్ధనం। పశ్చిమేమరణంకుర్యాద్వాయువ్యాంవ్యభిచారిణీ। ఉత్తరేతుధనంధాన్యమీశాన్యేసర్వసంపదః। ఇదంవివాహచక్రస్యఫలంమేవంబుధోస్మృతః॥

నోటీసు.

ఇందువలన యెల్లరకు తెలియజేయు విజ్ఞాపన యేమనగా, భువనగిరి - చెన్న కేశవులు శెట్టిగారి కుమారుడగు బి. వి. రంగయ్య శెట్టిగారి శ్రీలక్ష్మీనృసింహవిలాస ముద్రాక్షరశాలయందు ముద్రించిన సంస్కృతాంధ్రగ్రంథములును, వచనకావ్యము, నాటకములు, మొదలగు అనేక గ్రంథములు, విక్రయముకు సిద్ధపరచియున్న విగాన వలయువారలు పైవారికి వ్రాసి, వి. పీ. మూలకముగా తెప్పించుకొనవచ్చును.

రవేరశ్విన్యాదినక్షత్రసంచారకాలేవ్వానావృష్ట్యాదినిర్ణయఃప్రక్రియా తే.

అశ్వినీ ౧ చరణే పుంపుంనక్షత్ర ద్వితసంయోగకాలే నిర్జలరాశౌ రవేరజావాహనారూఢవశాదనావృష్టిః.
భరణీ ౧ చరణే స్త్రీపురుషనక్షత్ర ద్వితసంయోగకాలే పూర్ణజలరాశౌ రవేరాఖుశ్చవాహనారూఢవశాత్సువృష్టిః.
కృత్తికా ౧ చరణే పుంపుంనక్షత్రే అర్ధజలరాశౌ హస్తివాహనారూఢవశాత్సువృష్టిః.
రోహిణీ ౧ చరణే పుంపుంనక్షత్ర ద్వితసంయోగకాలే అర్ధజలరాశౌ శిఖివాహనారూఢవశాత్సువృష్టిః.
మృగశిరా ౧ చరణే పుంపుంనపుంసకనక్షత్ర ద్వితసంయోగకాలే అర్ధజలరాశౌ హస్తివాహనారూఢవశాత్సువృష్టిః
ఆర్ద్రా ౧ చరణే స్త్రీపురుషనక్షత్ర ద్వితసంయోగకాలే పూర్ణజలరాశౌ అజావాహనారూఢవశాదనావృష్టిః.
పునర్వసూ ౧ చరణే పుంనపుంసకనక్షత్ర ద్వితసంయోగకాలే అర్ధజలరాశౌ నరవాహనారూఢవశాత్సువృష్టిః.
పుష్యమీ ౧ చరణే పుంనపుంసకనక్షత్ర ద్వితసంయోగకాలే పూర్ణజలరాశౌ దుర్దురవాహనారూఢవశాత్సువృష్టిః.
ఆశ్లేషా ౧ చరణే స్త్రీస్త్రీనక్షత్ర ద్వితసంయోగకాలే పాదజలరాశౌ ఆఖుశ్చవాహనారూఢవశాత్సువృష్టిః.
మఖా ౧ చరణే స్త్రీనపుంసకనక్షత్ర ద్వితసంయోగకాలే పూర్ణజలరాశౌ వాజీవాహనారూఢవశాత్సువృష్టిః.
పూర్వఫల్గునీ ౧ చరణే స్త్రీపురుషనక్షత్ర ద్వితసంయోగకాలే అర్ధజలరాశౌ ఆఖుశ్చవాహనారూఢవశాత్సువృష్టిః.
ఉత్తరఫల్గునీ ౧ చరణే స్త్రీస్త్రీనక్షత్ర ద్వితసంయోగకాలే అర్ధజలరాశౌ హస్తివాహనారూఢవశాత్సువృష్టిః,
హస్తా ౧ చరణే పుంపుంనక్షత్ర ద్వితసంయోగకాలే నిర్జలరాశౌ దుర్దురవాహనారూఢవశాత్సువృష్టిః.
చిత్రా ౧ చరణే స్త్రీనపుంసకనక్షత్రే అర్ధజలరాశౌ ఆఖుశ్చవాహనారూఢవశాత్సువృష్టిః.
స్వాతీ ౧ చరణే స్త్రీస్త్రీనక్షత్ర ద్వితసంయోగకాలే నిర్జలరాశౌ వాజీవాహనారూఢవశాత్సువృష్టిః.
విశాఖా ౧ చరణే స్త్రీనపుంసకనక్షత్ర ద్వితసంయోగకాలే పాదజలరాశౌ అజావాహనారూఢవశాదనావృష్టిః.
అనూరాధా ౧ చరణే పుంనపుంసకనక్షత్ర ద్వితసంయోగకాలే అర్ధజలరాశౌ కాళివాహనారూఢవశాత్సువృష్టిః,
జ్యేష్ఠా ౧ చరణే స్త్రీస్త్రీనక్షత్ర ద్వితసంయోగకాలే అర్ధజలరాశౌ హస్తివాహనారూఢవశాత్సువృష్టిః.
మూలా ౧ చరణే పుంపుంనక్షత్ర ద్వితసంయోగకాలే పూర్ణజలరాశౌ అజావాహనారూఢవశాదనావృష్టిః,

చుక్కలురాలుటకుఫలము॥ అశ్విన్యేకార్తికేవాపి నక్షత్రపతసంయది। విశేషవృష్టిస్స్యాత్ భూమ్యా మనుష్యమాసో ప్యరిష్టదం॥

తేదివానలను దెలసికొనడమునకు॥ యుగాన్మృ వృశ్చికాంతేషు రాశిష్వర్కప్రవేశతః। దశాం౧౦ ష్టిచరస ౬ వేదా ౪ క్షి ౨ భూ ౧ సువృష్టిఫలప్రదాం॥

గర్భస్తునిర్ణయం॥ యథాసంచరీత్తోయఖేరోర్కమరు న్మేఘవాపాదిభిర్ధాతుభిస్సంవృతో వా। తథావృష్టితోయుగ్మమా సాదితోసాధి వైపాదయుక్తైత్యుక్తైరీతుఃజీయ్యః॥

మఖాటనచంద్రఫలం॥ కుంభేస్థితేర్కేసిశిపూర్ణిమాయాంనిశాకరః పైతృభితశ్చయా మేఘ। వ్రజిత్ సువృష్టిర్నిత మాతిధ్యే పాదోనవృష్టించభయంహిసామేఘ॥కించ॥ కుంభేర్కేసంస్థితేమాఘేపూర్ణికామాయాం నిశాకరఃమఖాయామట నేనైవంఫలందద్యాత్పదక్రమాత్॥ తత్పదానిపిత్ర్యంబ్రహ్మఖ్యదిన్వంరాత్రిసపంజ్ఞికం। చత్వారేనఖవంత్వీతపిత్ర్యబ్రహ్మపదాంతిరాత్॥ వ్రజన్నభాధరం పూర్ణదృష్టిదోధాత్రదేవయోః మధ్యేరవృష్టిఫలదస్స్యాద్దేవాసురమధ్యతః॥ పాపదృష్టికిరస్తస్యపిత్రపసోశ్త్రత్రేవ్రజక రోతిభువిదుర్భిక్షుంసుభిక్షుంయామ్యగశ్శశీ॥

గండపురుషస్థితి,

వైశాఖేశ్రావణేమాఘేఫాల్గునేచాంబరేవసేత్। గండపూర్వకచైకేచమైత్రేభాద్రపదేపిచ। అశ్వినేమాసి పాతాళేతత్కాలపోషయోః। జ్యేష్ఠేచమార్గశీర్షేచమర్త్యలోకేవసేదసౌ।మృత్యుప్రదేమర్త్యలోకేపాతాళాంబరగక్షుభః॥

వాస్తుపురుషస్థితి.

భాద్రపదాశ్వయుజకార్తీకమాసములయందుతూర్పుశిరస్సుగాను. మార్గశిరపౌష్యమాఘమాసములయందు, దక్షిణశిరస్సుగాను. ఫాల్గునచైత్రవైశాఖమాసములయందను. పశ్చిమశిరస్సుగానున్ను, జ్యేష్ఠాషాఢశ్రావణమాసములయందు, ఉత్తరశిరస్సుగానున్ను. యెడమచైతలక్రింద బెట్టుకొని పండుకొనును గనుక అతనిదృష్టిప్రసరించినదిక్కునగాని అతనిపాదంబులున్నదిక్కునగాని గృహనిర్మాణచేయంగూడదు.

ఆంధ్ర పత్రిక.

ఆంధ్రపత్రిక:— తెలుగుదేశప్రతి[illegible] పత్రిక.

ఆంధ్రపత్రిక:— అనేకవ్యాసములు సులభ్యం[illegible] వ్రాయబడును.

ఆంధ్రపత్రిక:— స్వదేశ విదేశ వార్తలతో [illegible] యుండును.

ఆంధ్రపత్రిక:— స, చేతబుచ్చుకొనినవారు ప్రపంచమునందు జరుగుచున్న సంగతులనుచక్కగా దెలిసికొనవచ్చును.

ఆంధ్రపత్రిక:— ఇంగ్లీషు భాషాజ్ఞానములేని ఆంధ్రులకు ప్రపంచజ్ఞానాభివృద్ధిని కలుగజేయుటకుప్రధమసాధనము.

ఆంధ్రపత్రిక:— ను శేషునిన లెక్కొనియాడని [illegible] దాదారుఁడు లేడు.

ఆంధ్రపత్రిక:— సంవత్సరాది సంచికకు గొప్పపు హాజనులు వ్యాసములను వ్రాయుటయే పత్రికా యోగ్యతను చాటుచున్నది.

ఆంధ్రపత్రిక:— లో ప్రతివారము మహాపురుషుల చరిత్రలు, పటములు ప్రకటింపబడును.

ఆంధ్రపత్రిక:— చందా సం॥ 1కి 2 - 2 - 0 లు మాత్రమే.

ఆంధ్రపత్రిక:— మేనేజరుగారికి, ఫోర్టు, బొంబాయి అని వ్రాయుడు.

ఓం, బ్రహ్మార్పణమస్తు కేవలం.

ఓం॥ వాగీశాద్యాస్సుమనసస్సర్వార్థానాముపక్రమే। యన్నత్వాకృతకృత్యాస్స్యుస్తన్నమామి గజాననం॥ అచింత్యావ్యక్తరూపాయ నిర్గుణాయ గుణాత్మనే। సమస్తజగదాధారమూర్తయే బ్రహ్మణేనమః॥ మందారం స్వాశ్రితజనబృందానాం వంధ్యమనిశ మఖిలసురాణాం। కలికంకలవధరాణాం కులదైవం వేంకటేశ్వరం నామిచిరం॥ నిష్ప్రత్యూహముపాస్మహే పశుపతిం విష్ణుం విరించిం శివాం లక్ష్మీం వాగధిదేవతాం గణపతిం తం దుంఠిమారమునీన్। సప్తాశ్వేందుకుజజ్ఞజీవభృగుజచ్ఛాయాజరాహూధ్వజా। నింద్రాగ్న్యంతకనైరృతపాశ్రీవనశ్రీదేశదిక్పాలకాన్॥ లక్ష్మీనివాసగృహస్యయః ప్రతిదినం పద్మస్య సౌభాగ్యదో। యచ్ఛాయేణకలాదిభోగకలనః కాలశ్చ సంజాయతే। యచ్చతుర్జగతామమందఫలదం సాక్షీచయఃకర్మణాం తంవందేశ్రుతిమందిరం ప్రణమతాం మోజస్కరంభాస్కరం॥ కుందసుందరమందహాసవిరాజితాధరపల్లవా। మిందుబింబనిభాననామరవిందచారువిలోచనాః। చందనాగరుపంకరూషితతుంగపీనపయోధరాం। చంద్రశేఖరవల్లభాం ప్రణమామి శైలసుతాముమాం॥ శ్రీమద్రామపదారవిందమకరందాస్వాదతుందిభవన్మత్తేందిందిరచిత్తశాలి సుమహో వైరాగ్యపాథోనిధే। రామానందముపేరధీతభగవత్తత్వం నృసింహోత్తరానందాభిఖ్యమునిం సమామిసకలంజ్ఞానాపతిం స్తత్ప్రియః॥ సుగుణగణపయోధిం సర్వసిద్ధాంతదక్షం సురపతిముఖసేవ్యం భూసుతాభాగధేయే। భగవతిరఘుపీరేబద్ధభావం గురుం శ్రీనరహరి యతిరూపం సద్గురుం తంనమామి



ఆంధ్రపత్రిక.

తెలుగుదేశమందలి పత్రికలలో నెల్ల నగ్రగణ్యమయినది. ప్రతి ఆంధ్రగృహమందును నాంధ్రపత్రికను జదివితీరవలయును. సంవత్సరాది సంచిక నిచ్చిన ప్రథమపత్రిక నాంధ్రపత్రికయే

సం॥ 1కి చందా రూ. 2-2-0.

ఓం,

బ్రహ్మార్పణమస్తు కేవలం.

అథ లోకవ్యవహారార్థమస్మిన్ దేశే సౌరచాంద్రమానాబ్దా గ్రాహకాః। చాంద్రసౌరమాసాభ్యాం సాధారణనామసంవత్సరః వింధ్యస్యోత్తరదేశేషు బార్హస్పత్యమానేన దుందుభినామసంవత్సరః॥ సర్వత్ర గురూదయవశాత్ఫలంగ్రాహ్యం॥ గురూదయవశాదాషాఢాబ్దో గ్రాహ్యః। అస్యసమస్తకళ్యాణభాజనస్య శ్రౌతస్మార్తనిత్యనైమిత్తికకామ్యకర్మానుష్ఠానోచితస్య సకలవ్యవహారహేతుభూతస్య। సాధారణనామసంవత్సరస్య॥

రాజా	...	రవిః	అర్ఘాధిపతిః	...	కుజః
మంత్రీ	...	బుధః	మేఘాధిపతిః	...	కుజః
సేనాధిపతిః	...	కుజః	రసాధిపతి	...	శ్చంద్రః
సస్యాధిపతిః	...	శనిః	నీరసాధిపతి	...	శ్శుక్రః
ధాన్యాధిపతి	...	గురుః			

అస్మిన్నబ్దే పుష్కలమేఘః। మేరోః ఈశాన్యదిగ్భాగమేఘస్యోత్పత్తిః॥ మేఘఫలం॥ మందవృష్టిర్మండలే యుం మహోభయః యుః ప్రవర్తతే। పుష్కలం మేఘమాసాద్య సర్వమూలాని నాశయేత్॥ అస్మిన్నబ్దే ద్వాత్రింశదాఢకపరిమితవర్షం॥ అథ ప్రమాణంతు దశభాగాస్సముద్రేషు షడ్భాగాః పర్వతేషుచ। భూమ్యాం తు భాగాశ్చత్వారః వాసవేనవినిశ్చితాః॥

అథవర్షధాన్యా		పుణ్యం	౧౧	అగ్నిభయం	౧౫	మోహం	౯	ముక్తిః	౨	గయాళిత్వం	౧౫	సస్యవృ	౨	తన్నాశః	౧౦	విడంబం	౨
దయోలిఖ్యంతే.		పాపం	౧౧	తచ్ఛాంతిః	౧౫	మదం	౧౫	పురుషోత్పత్తిః	౧౧	నిర్దయాళిత్వం	౧౪	కీటకభయం	౧	పశువృద్ధిః	౬	నిద్రాభేదం	౧౫
వర్షం	౧౩	వ్యాధయః	౯	వృగోపద్రవః	౧౯	మాత్సర్యం	౫	స్త్రీజనోత్పత్తిః	౧౫	న్యాయం	౧౬	తన్నాశః	౪	తన్నాశః	౬	రసనిష్పత్తిః	౧౩
ధాన్యం	౧౧	తరుపశమనం	౨౧	మృగక్షయః	౧౨	సుఖం	౧౯	ధాతుర్వాదం	౧౯	అన్యాయం	౧౯	శలభవృ	౪	శుకవృ	౪	ఫలనిష్పత్తిః	౧౧
శీతం	౧౯	ఆచారం	౨	కీటకభయం	౧౧	దుఃఖం	౧౯	భయం	౧౯	జ్ఞానం	౨	తన్నాశః	౧౬	తన్నాశః	౧౭	క్షయవృద్ధిః	౪
తృణం	౯	అనాచారం	౫	తన్నాశః	౯	భోగం	౯	శౌర్యం	౫	అజ్ఞానం	౯	మూషకవృ	౧	ఉండా	౮	తన్నాశః	౭
ఉష్ణం	౨	జన్మాని	౨౧	మూషకవృ	౧౫	విడంబం	౧౯	గుప్తనిగ్రహః	౨	కాపట్యం	౧	తన్నాశః	౧	తృష్ణా	౬	ధాన్యవృద్ధిః	౪
మారుతం	౨	మరణాని	౨	తన్నాశః	౧౩	మనోవ్యథా	౧౧	శిష్టానాంపాలన	౯	నిష్కాపట్యం	౧	సత్కర్మవృ	౧౩	నిద్రా	౧	తన్నాశః	౧
ప్రజావృద్ధిః	౧౫	దేశోపప్లవం	౧౨	సర్పోపద్రవః	౨౧	ద్వేషః	౧౯	సత్యం	౧౧	ధార్మికత్వం	౧౯	తన్నాశః	౧	ఆలస్యం	౨	మహిమవృద్ధిః	౪
తన్నాశః	౧౫	దేశస్వాస్థ్యం	౩	తన్నాశః	౫	ప్రతిష్ఠ	౯	అసత్యం	౧౩	అధార్మికత్వం	౧౨	వృశ్చికవృ	౧౦	ఉద్యోగం	౫	తన్నాశః	౫
రాజవిద్వరం	౧౧	చోరభయం	౧౯	కామం	౧౨	అప్రతిష్ఠ	౧౫	విశ్వాసం	౧౫	గోమాయువృ	౧౩	తన్నాశః	౧౩	శాంతం	౧౩	మృగవృద్ధిః	౪
ఉగ్రం	౧౧	తన్నాశః	౧౨	లోభం	౨	ద్యూతం	౩	అవిశ్వాసం	౧౩	తన్నాశః	౭	వ్యాఘ్రవృ	౧౩	క్రోధం	౧౩	తన్నాశః	౭

ధాన్యవృద్ధిః	౭	న్నాశః	౩	కూరుగ్మవృద్ధిః	౭
తన్నాశః	౫	[illegible]	౭	తన్నాశః	౧
అశ్వవృద్ధిః	౫	తన్నాశః	౭	[illegible]	౩
తన్నాశః	౩	[illegible]	౫	[illegible]	౪
గజవృద్ధిః	౪	తన్నాశః	౪	[illegible]	౪
తన్నాశః	౪	[illegible]	౧	[illegible]	౩
[illegible] వృద్ధిః	౫	[illegible]	౬	[illegible]	౧

శ్రీ రస్తు.

శ్రీ [illegible] యనమః

అథచాంద్ర [illegible] సాధా [illegible] సంవత్సరఫలమ్.

సాంధారణాబ్దే [illegible] పశవస్సర్వే వృష్టిః కర్షసమృద్ధి [illegible] సుభిక్ష [illegible] సర్వసస్య సుసంపూర్ణా [illegible] రాజభిః పాలితే [illegible] పూర్వ దేశ వినా [illegible]

అథరాజ్ఞః [illegible]

అనోగ్న [illegible] బలాకా [illegible] కాంక్ష్య | భూమి [illegible] స్సభయం | [illegible] పతి [illegible]

— [illegible] —

[illegible] సోమపుత్రస్య మంత్రిత్వే [illegible]

[illegible] సేనాధిపతిత్వఫలమ్

[illegible] రాజనాః | అత్యంత [illegible] భూపానాం [illegible]

[illegible] సస్యాధిపతిత్వఫలమ్,

తిలమాష [illegible] ధాన్యాని [illegible] | కృష్ణభూమి [illegible] సస్యాని [illegible] ||

[illegible] ధాన్యాధిపతిత్వఫలమ్

సువృష్టిః [illegible] | భవంతి [illegible] రోగా [illegible]

[illegible] ధిపతిత్వఫలమ్.

భూమె [illegible] | క్వచిద్వృష్టిః క్వచిద్ధాన్యం ప్రజా [illegible] క్వచిత్ [illegible] ||

[illegible] ఫలమ్.

మహా [illegible] | రక్తసస్యాని [illegible] భూమె [illegible]

[illegible]

చంద్రో [illegible]

[illegible] నక్షత్రఫలమ్.

[illegible] వృద్ధియు [illegible]

[illegible] ప్రవేశాత్ [illegible]

[illegible] రవివారే [illegible] కాలవృష్టి [illegible] ఫలం [illegible]

[illegible] | ఫలం | [illegible]

[illegible] దగ [illegible] | [illegible]

[illegible] కాలము.

[illegible] మాసాది [illegible]

[illegible] సౌమ్యవాసరే కృత్తికా నక్షత్రే సోమోపరాగః [illegible] పరాహ్నే [illegible]

[illegible] కాలఘటికాది	౫-౫౦	ఘంటాది	౪-౫౭
[illegible] ఘటికాది	౫౬-౧౯	ఘంటాది	౫౪-౧౬
మధ్యకాల ఘటికాది	౫౯-౭౩	ఘంటాది	౫-౪౭
పర [illegible] కాల ఘటి,	౦-౭౫	ఘంటాది	౬-౭
మోక్షకాల ఘటికాది	౩-౩౭	ఘంటాది	౭-౧౮
[illegible] పుణ్యకాలఘటి.	౮-౭	ఘంటాది	౩-౧౩
బి [illegible] కాల ఘటికాది	౭-౭	ఘంటాది	౦-౫౧

మాసఫలం [illegible] ధాన్యవృద్ధి [illegible] కోసలాది కాశ్మీర [illegible] నాస్తి [illegible] తిమంజనయుతి [illegible]॥

[illegible] వైకృత్యహూత్పాతా కుర్వంతి [illegible]॥

గ్రహణస్నానవిధిః॥—గ్రహణ [illegible] సంక్రాంతి [illegible] ప్రసవే [illegible] స్నాన [illegible] స్నానమాత్రం [illegible] సర్వేషామేవ [illegible] దంపతి [illegible] స్నానదానాదికం [illegible] నమూన పునఃచంద్రగ్రహణ [illegible] సూర్యాదిత్య [illegible] గ్రహణే [illegible]

గ్రస్తే చంద్రే [illegible] స్నానాదికము జరిగించ [illegible] చంద్రగ్రహణ [illegible] యుతా.

అథమకరసంక్రాంతి ఫలనిర్ణయః

ఏతత్సంవత్సర పుష్యశుద్ధ [illegible] ఆదిత్యవారే [illegible] రాత్రౌ రవేర్మకరరాశి ప్రవేశః [illegible] సంక్రాంతి [illegible] లక్షణం [illegible] శివవాహనం [illegible] తెల్లని [illegible] పుష్పం [illegible] సంక్రాంతిర్నామ [illegible] అస్య పురుషస్య మిత్రనామ [illegible] ధేయః [illegible] శంఖోదక స్నానం [illegible] ఛత్రం [illegible] భూషణం [illegible] ఆయుధధారణం [illegible]

[illegible] ఫలం [illegible] పుష్పం [illegible] శుభ [illegible] శ్రేయస్కరం [illegible] ఆయుష్యం [illegible] ఛత్రం [illegible] శుభప్రదం [illegible] ఏవం [illegible] ఫలం [illegible]

సంక్రాంతి చక్రం.

[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]

[illegible]

[illegible] శుభనాడీషు [illegible] ధర్మను [illegible] సువృష్టిః [illegible] గురు [illegible] శుభాశుభనాడీషు [illegible] చలనవశాద్ధు [illegible] సకలదేశేసువృష్టిరిత్యూహ్యం కార్తికాదిషు [illegible] సకలదేశేషు సువృష్టిః [illegible] ఆయుర్వృద్ధిం పుత్ర పౌత్రాభివృద్ధిం [illegible] ఆరోగ్యం సంపదం [illegible] కాంచన [illegible] సహస్రం [illegible] ఫలం [illegible] [illegible]॥

[illegible]

అమృతాంజనము:— తలనొప్పికి [illegible]

సాధారణనామసంవత్సరపంచాఙ్గపత్రికా.

అథ వివాహోపనయనముహూర్తాః లిఖ్యంతే.
చైత్రబ౫శ, రాత్రి ౮, ధనిష్ఠానక్షత్రమీనెవివాహః రాత్రి ఘ ౨౩-౩౨
బ ౯ సో, రాత్రి పునర్వసూనక్షత్రయుక్త మీనమందు వివాహః
రాత్రి ఘ ౨౩-౧౫ (రాత్రి ౨౧-౧౫ మార్తాండః
వైశాఖశు ౪ శు, రాత్రి పునర్వసూ నక్షత్ర మీనే వివాహః
శు౯సో. రాత్రిమఖానక్షత్ర యుతమీనే వివాహః రా౨౦-౮౦
శు౧౨ శు. రాత్రిచిత్రానక్షత్రయుత మీనే వివా రా ౨౦-౧౪
జ్యేశు౩శు, పుననక్షత్రయుతసింహేవివాహోపనయనఃఉదఘు౯-౮౩
శు౧౦శు, చిత్రానక్షత్రయుతకన్యాలగ్నే వివాహఃఉదఘు౧౯-౧౯
బ ౪ సో, ధనిష్ఠానక్షత్రయుత కటకే వివాహోపనయనః ఉద
యాదీ ఘు ౧౧-౮ (ఉదయాదీ ఘు ౧౦-౩౩
బ ౯ గు, రేవతీనక్షత్రయుత కన్యాయా వివాహోపనయనః
మాఘబ ౩ గు, రాత్రి, హస్తానక్షత్రయుత మకరే వివాహః రాత్రి
ఘు ౨౭-౪౪ (ఘు ౨౪-౨౩
బ ౯ బు. రాత్రి మూలానక్షత్రయుత మకరే వివాహః రాత్రి

కుజచారః.
చైత్రశు౧౦మం-మృ౩కుజః
బ౫శ-ఆర్ద్రా౧కుజః
వైశాఖశు౧౩శ-పున౧కుజః
బ౧౮సో-కటకేకుజః
జ్యేష్ఠశు౪ఆ-పుష్య౧కుజః
బ౧౧ఆ-ఆశ్రే౧కుజః
ఆషాఢబ౩సో-సింహేకుజః
శ్రావణశు౧శ-పశ్చాదస్తంకుజః
శు౧౦సో-పూఫ౧కుజః
భాద్రపదశు౨సో-ఉఫ౧కుజః
శు౫శ-కన్యాయాంకుజః
బ౭ఆ-హస్తా౧కుజః
ఆశ్వయుజశు౧౩ఆ-చిత్ర౧కుజః
బ౯బు-తులాయాంకుజః
కార్తికశు౩శ-స్వా౧కుజః
బ౧గు-ప్రాగుదయంకుజః
బ౯గు-విశా౧కుజః
మార్గశీర్షశు౭శు-వృశ్చికేకుజః
శు౧౩బు-అనూ౧కుజః
పుష్యశు౨సో-జ్యేష్ఠ౧కుజః
బ౭శ-ధనుషికుజః
మాఘశు౧౦బు-పూషా౧కుజః
బ౧౮సో-ఉషా౧కుజః
ఫాల్గునశు౩శు-మకరేకుజః
బ౩శు-శ్ర౧కుజః.

బుధచారః.
చైత్రశు౧ఆ-అశ్వ౨బుధః
శు౪గు-భర౧బుధః
శు౭శ-పశ్చాదుదయంబుధః
శు౧౨గు-కృత్తి౧బుధః
శు౧౮శ-వృషభేబుధః
బ౭ఆ-రో౧బుధః
వైశాఖశు౯సో-వక్రారంభః
శు౧౧గు-పశ్చాదస్తంబుధః
బ౭మం-రో౧వక్రీబుధః
బ౧౮సో-ప్రాగుదయంబుధః
జ్యేష్ఠశు౮శ-వక్రత్యాగః
శు౭మం-రో౧బుజ్వాబుధః
బ౪సో-మృ౧బుధః
బ౯శు-మిథునేబుధః
బ౧౩మం-ఆర్ద్రా౧బుధః
ఆషాఢశు౫మం-పున౧బుధః
శు౧౦ఆ-కటకేబుధః
శు౧౧సో-పుష్య౧బుధః
బ౩సో-ఆశ్రే౧బుధః
బ౧౧సో-పశ్చాదుదయంబుధః
ఏతస్మిన్నిసింహం
శ్రావణశు౮మం-పూఫ౧బుధః
శు౧౮శు-ఉఫ౧బుధః
బ౧ఆ-కన్యాయాంబుధః
బ౧౧మం-హస్త౧బుధః
భాద్రపదశు౧౧గురువక్రారంభః
శు౧౪సో-పశ్చాదస్తంబుధః
బ౧మం-హస్త౧వక్రీబుధః
బ౧౨శు-ప్రాగుదయంబుధః
ఆశ్వయుజశు౮శు-వక్రత్యాగః
శు౪శ-ఉఫ౩బుధః
శు౧౧శు-హస్త౧బుధః
బ౮శ-ప్రాగస్తంబుధః
బ౪ఆ-చిత్ర౧బుధః
బ౧౦గు-తులాయాంబుధః
బ౩౦మం-స్వా౧బుధః
కార్తీశు౭బు-విశా౧బుధః
శు౧౩మం-వృశ్చికేబుధః
బ౧గు-అనూ౧బుధః
బ౧౦శ-జ్యే౧బుధః
మార్గశీర్షశు౩ఆ-మూ౧బుధః
శు౯పశ్చాదుదయంబుధః
శు౧౨మం-పూషా౧బుధః
బ౫గు-ఉషా౧బుధః
బ౧౦సో-మకరేబుధః
బ౧౨బు-వక్రారంభః
పుష్యశు౩మం-పశ్చాదస్తంబుధః
శు౮బు-ఉషా౧వక్రీబుధ.
బ౨సో-పూషా౧వక్రీబుధః
శు౧౪శ-ప్రాగుదయంబుధః
బ౩మం-వక్రత్యాగః
బ౧౦మం-పూషా౨బుధః
మాఘశు౫ఆ-ఉషా౧బుధః
శు౧౦బు-మకరేబుధః
బ౨బు-శ్రవ౧బుధః
బ౧౧శు-ధని౧బుధః
బ౩౦మం-ధని౩కుంభం
ఫాల్గునశు౫శత౧బుధః
శు౧౨ఆ-పూభా౧బుధః
బ౨గు-మీనేబుధః
బ౩శ-ఉభా౧బుధః
బ౯శు-రేవ౧బుధః

గురుచారః.
చైత్రబ౧౦బు-హ౧వక్రీగురుః
వైశాఖబ౯బు-వక్రత్యాగః
జ్యేష్ఠబ౭బు-హస్త౨బుజ్వాగు
ఆషాఢబ౧శ-హస్త౩గురుః
శ్రావణశు౧౩గు-హస్త౮గురుః
భాద్రపదశు౨సో-చిత్ర౧గురుః
బ౮గు-చిత్ర౨గురుః
ఆశ్వయుజశు౧మం-పశ్చాదస్తం గు
శు౪శ-తులాయాంగురుః
బ౪ఆ-చిత్ర౮గురుః
కార్తీకశు౧బు-ప్రాగుదయంగు
శు౮ఆ-స్వా౧గురుః
బ౭బు-స్వా౨గురుః
మార్గశీర్షశు౭శు-స్వా౩గురుః
బ౧౩గు-స్వా౮గురుః
పుష్యబ౯ఆ-విశా౧గురుః
ఫాల్గునశు౧బు-వక్రారంభః

శుక్రచారః.
చైత్రశు౧౦మం-పూభా౧శుక్రః
బ౪శు-మీనేశుక్రః
బ౯సో-ఉభా౧శుక్రః
వైశాఖశు౭ఆ-రేవ౧శుక్రః
బ౩శు-అశ్వ౧శుక్రః
జ్యేశు౧బు-భర౧శుక్రః
శు౧౩సో-కృ౧శుక్రః
౧గు-వృషభేశుక్రః
బ౯శు-రో౧శుక్రః
ఆషాఢశు౭బు-మృ౧శుక్రః
శు౧౧సో-మిథునేశుక్రః
బ౨ఆ-ఆర్ద్రా౧శుక్రః
బ౧౮గు-పున౧శుక్రః
శ్రావణశు౭శు-కటకేశుక్రః
శు౧౦సో-పుష్య౧శుక్రః
బ౫శు-ఆశ్రే౧శుక్రః
భాద్రపదశు౩మం-సింహేశుక్రః
శు౧౩శ-పూఫ౧శుక్రః
బ౧౦బు-ఉఫ౧శుక్రః
బ౧౨శు-కన్యాయాంశుక్రః
ఆశ్వయుజశు౪శ-హ౧శుక్రః
శు౧౮సో-ప్రాగస్తంశుక్రః
బ౧బు-చిత్ర౧శుక్రః
బ౫సో-తులాయాంశుక్రః
బ౧౩ఆ-స్వా౧శుక్రః
కార్తీశు౭బు-విశా౧శుక్రః
బ౧గు-వృశ్చికేశుక్రః
బ౮ఆ-అనూ౧శుక్రః
బ౧౧ఆ-గాఢాస్తంశుక్రః
బ౧౮బు-జ్యే౧శుక్రః
మార్గశీర్షశు౧౦ఆ-మూ౧శుక్రః
బ౫గు-పూషా౧శుక్రః
పుష్యశు౧ఆ-ఉషా౧శుక్రః
శు౮బు-మకరేశుక్రః
శు౭శ-పశ్చాదుదయంశుక్రః
శు౧౨గు-శ్రవ౧శుక్రః
బ౯సో-ధని౧శుక్రః
బ౧౩శ-కుంభేశుక్రః
మాఘశు౩గు-శత౧శుక్రః
శు౧౪సో-పూభా౧శుక్రః
బ౯మం-మీనేశుక్రః
బ౧౧శు-ఉభా౧శుక్రః
ఫాల్గునశు౫సో-రేవ౧శుక్రః
బ౩శు-అశ్వ౧శుక్రః
బ౧౩మం-భర౧శుక్రః

శనిచారః.
చైత్రశు౧౧బు-అశ్వ౨శనిః
బ౧౦బు-ప్రాగుదయం
వైశాఖశు౭ఆ-అశ్వ౩శనిః
జ్యేష్ఠశు౯బు-అశ్వ౮శనిః
శ్రావణశు౧౩గు-వక్రారంభఃశని
ఆశ్వయుజబ౩శు-అశ్వ౩వక్రీశ
మార్గశీర్షశు౧౨మం-అశ్వ౨వశ
పుష్యశు౧ఆ-వక్రత్యాగః
బ౭శ-అశ్వ౩బుజ్వాశనిః
ఫాల్గునశు౯బు-అశ్వ౮శనిః
ఇతి శనిచారః.


రాహుకేతుచారః.
చైత్రబ౧గు-కృ౩రాహుః
అనూ౧కేతుః
ఆషాఢశు౧గు-కృ౨రాహుః
విశా౮కేతుః
భాద్రపదశు౪గు-కృ౧రాహుః
విశా౬కేతుః
కార్తీకశు౯గు-భర౩రాహుః
విశా౨కేతుః
పుష్యశు౧౨గు-భర౮రాహుః
విశా౧కేతుః
ఫాల్గునబ౨గు-భర౨రాహుః
అనూ౮కేతుః

శ్రీకృష్ణదేవరాయలు.



Sree Krishnadeva Rayalu.

తిరుపతి వేంకటేశ్వరుల దేవాలయము.



Tirupati Temples.

మింటో ప్రభువుగారు.



His Excellency The Right Honorable

Sir Gilbert John Elliot-Murray-Kynyn - Mond, Bart.,

Earl of Minto,

P. C., G. M. S. I., G. M. I. E., G. C. M. G.,

Viceroy and Governor-General of India.

Blocks by R. Venkiah Bros.

గౌరవనీయులగు మిర్జా అబ్బాసలీ
బెగ్ గారు.



The Honorable Abbas Ali Beg.

అతి గౌరవనీయులగు
మార్లే ప్రభువుగారు.



The Right Honorable
Lord Morley.
The Secretary of State For India.

ఆంధ్ర మహాజనులకొక విన్నపము.



పూర్వఖండమున నవశక్తి యంకురించినది మొదలు, మనదేశము నన్నిచోట్లను, అన్నితెగలవారును, అన్నిభాషలవారును దమతమయభ్యున్నతికొఱకుఁ బాటుపడుచుండుట తమరందఱెఱింగినవిషయమె. వివిధవార్తాపత్రికలు దేశోన్నతి మార్గములనుగురించి వివిధగతుల సూచించుచుండుటయుఁ దమకుఁ దెలియని సంగతికాదు. వానితోఁబాటు మాయాంధ్రపత్రికా పుత్రికామణియుఁ, దనదేశీయుల భాగ్యోదయమునకు సాధనభూతమగు నుపాయమును, తనకుఁదోచినట్లు, వచ్చియురాని నుడువులతో నాంధ్రదేశమహాజనులగు విద్వద్బృందమునకు, నత్యంతవినయముతో నివేదింప మిక్కిలి కుతూహలముగలదియై, తమసమ్ముఖమ్మున నిలిచియున్నది. జ్ఞానమునను, బుద్ధిని, గుణమునను, అనుభవమునను గడువృద్ధులైయున్న తమరు మాబాలిక ముద్దుపలుకులనాలకించి, గుణదోషములఁ బరిశీలించి, దాన గుణము లవమాత్రమున్నను, అనుగ్రహించి గ్రహించి, యాశీర్వదింతురని ప్రార్థించుచున్నాము.

దేశబాంధవులార! మనభారతదేశము, వందలకొలఁదిభాషలు, వందలకొలఁదిజాతులు, వందలకొలఁది మతములనుగలిగి యుండుటఁబట్టి, యొకమహాఖండమనఁదగియున్నది. ఈఖండములోని జనులు, ఒక్క భారతమాత గర్భమునఁబుట్టిన వారయ్యును, జిరకాలముగా వివిధమతప్రవిష్టులై, వేర్వేఱుభాషల మాటలాడుచు, వేఱువేఱుప్రదేశముల నివసించుచు, భిన్నాచార వ్యవహారములఁగలిగి ప్రవర్తించుచు, నొకరితోనొకరుగలసి మెలసియుండు మానుషస్వభావమునకు నజ్ఞానవశమునను, సాధనాభావకారణమునను, దూరులై యనేకకష్టములకుఁబాల్పడి, తుదకుదైవానుగ్రహమును బట్టియుఁ, దమభాగ్యోదయమును బట్టియు, నాంగ్లేయసత్ప్రభువులను, దమకుఁబాలకులుగాఁ బడయఁగాంచిరి, ఈసత్ప్రభువులు ఈదేశమున నడుగిడినది మొదలు, మనదేశీయులువిద్యలోను, బుద్ధిలోను, గుణములోను ఆత్మగౌరవములోను, ఆచారవ్యవహారములలోను, వాణిజ్యములోను, దినదినమభివృద్ధిని గాంచుచు, నేఁటికి మనదేశమున నొక్కొక్క మహనీయుఁ డొక్కొక్కవిషయమునఁ, బాశ్చాత్త్యులలోఁ గుశాగ్రబుద్ధిఁగలవారినిగూడ దిగమ్రింగునంతటి మేధాసంపన్నులైయున్నారు, ఈసత్పాలకులీదేశమునఁ బ్రవేశించినతరువాత వ్యవసాయ మభివృద్ధిఁగాంచినది. వాణిజ్యమధికమైనది. విద్య మూలమూలల వెలసినది. మౌఢ్యమడుగంటుచువచ్చినది. పరిశ్రమలు ప్రబలుచున్నవి. ప్రయాణములు సులభసురక్షితములైనవి. జనులయభిప్రాయములలో మార్పులుగలుగుచు, దాస్యవృత్తినే స్వాభావికవృత్తిగా స్వీకరించి, స్వాతంత్ర్యానుభవరుచి నేమాత్రమును గుర్తెఱుఁగక యుండినవారికి నేఁడు మనదేశమనియు, మనదేశవస్తువులనియు, మనదేశోన్నతియనియు, మనరాజ్యస్వాతంత్ర్యములనియును నుడువుటకును, వానినపేక్షించుటకును, ఆయపేక్షాపూర్తికొఱకుఁ బాడుపడుటకును గడఁగుచున్నారు. మనుష్యు లల్పజ్ఞు లగుటవలన, వారు చేయుప్రతికార్యములోను లోప ముండక

తీరదు. కావునమన ప్రభువులైన యాంగ్లేయులును, ఆమనుష్యవర్గములోఁ జేరిన వారగుటవలన, వారిపాలనలో లోపములుండకమానవు. కాని, వారిన్యాయపాలనవలన మనదేశమునకుఁ గలుగుచున్న మేలును గురించియోచించిచూచిన, వారిలోపములొక గొప్పగాఁగానరావు. వారు మనజనులకుఁ బ్రసాదించిన విద్యాస్వాతంత్ర్యములనుబట్టి, మనవారిప్పుడెందఱో రాజకీయోద్యోగములలో, నితరులకసూయఁబుట్టించునంతటి గొప్పపదవులను బొందియున్నారు. తమపాలనలోని లోపములను వెలిపుచ్చుటకును, బ్రజల యభిప్రాయములను దమకుఁదెలియ బరచుటకును, ముఖ్యసాధన భూతమైయున్న వార్తాపత్రికానిర్వహణస్వాతంత్ర్యమును దక్కనయనేక ప్రజాస్వాతంత్ర్యములతో మనకువారనుగ్రహించి యుండుటఁబట్టియె కద, నిన్నమొన్నఁ గన్నుదెఱచిన మాయాంధ్రపత్రికయుఁ దమసాన్నిధ్యముననిలిచి, సమయోచిత కార్యమునుదమకు నివేదింపశక్తిని గలిగినది. మహాజనులార! శాంతిని, సౌఖ్యమును, సంతోషమును శాశ్వతముగ మనదేశమున స్థాపించి బాల్యప్రాయమువారైన మనకువిద్యావివేకములగఱపి, పెద్దవారినిజేసి, మన భారతభూమిని, మనమే కాపాడుకొనశక్తిఁగల వారముగాఁజేయ విధిప్రేరితులై కంకణమును గట్టుకొనియున్న మనయాంగ్లేయ ప్రభువులు, తమప్రయత్నసంసిద్ధి కొఱకయియెంతయుఁ గృషిచేయుచున్నారు. అట్టి శుభచింతకులైన రాజులకు సహాయపడవలసినది ప్రజలకు ముఖ్యకర్తవ్యమైనది; కాని, వారికిఁబ్రతిఘటించినిలిచి, మిమ్మునుదన్ని వెడలఁగొట్టెదమని బెదరించుటకాదు. ఆంగ్లేయులట్టి బెదరింపులకు భయపడి పారు నుత్తరశూరులుకారు. వారుబహు సమరకర్కశులగు నతిరథశ్రేష్ఠులు. దీర్ఘాలోచనపరులు. సమయోంగితజ్ఞులు. సాహసపరులు. దైవబలసంపన్నులు. మనహితము నపేక్షించునట్టి ప్రభువుల సమ్మతికిలోబడి, మనముప్రవర్తించి, మనయభ్యున్నతిని గాంచిన, మనకిహమును బరమునుగలుగును, అట్టి మార్గమునే మాపత్రికాబాలిక తమముందట నాలోచనకొఱకుఁ బెట్టఁదలఁచినది.

దేశీయవిద్యాభిమానులార !

బహుభాషాజాతిమతభేదములు గల మనదేశములోని ప్రజలు, అందఱు నొకసారిగ నైకమత్యమవలంబించి, యభివృద్ధిగాంతురనుమాట వట్టి మాటయని యనేకమహాజనుల యభిప్రాయమైయున్నది. కావున భాషలనుబట్టి భిన్నత్వమునుగాంచిన వెవ్వేఱు రాష్ట్రములవారు, వేఱువేఱుగఁ దమతమభాషలను, దమతమయాచార వ్యవహారములను, గాలానుగుణ్యముగ సవరించుకొనుచుఁ, దమలోఁదాము ఐకమత్యమును గలుగఁజేసికొనుచు, బుద్ధిని, బలమునను, విద్యను, ధనమునను బెద్దపెరుగచు, సోదరరాష్ట్రములవారితో సఖ్యభావమును వృద్ధిపరచుకొనుచుఁ, బ్రభువులసమ్మతితో నభివృద్ధిఁగాంచుట సులభమైనదియు సాధ్యమైనదియుగాఁ దోఁచుచున్నది. కావున నీవిషయమై మనయాంధ్రదేశమును గురించి నుడువఁదలఁచినాము.

ఈభారత మహాఖండములోని ప్రజాసమూహములో దాదాపు రెండుకోట్ల జను లాంధ్రులున్నారు. ఈ మన యాంధ్రులకొక ప్రసిద్ధమైనభాషయు, నొక దేశమునుగలదు. ప్రపంచమునఁగల భాషలకెల్ల మాతృ సమానమైనదని జగత్ప్రసిద్ధిఁగాంచినసంస్కృతమహాభాషతో సఖ్యమునుగాంచియున్న మన యాంధ్రమును, సాటిలేని భాషగాఁజేయవలయునన్న నదియసాధ్యమైనదికాదు. భాషల యుచ్చనీచస్థితులబట్టియె యాయాజనుల నాగరీకత తెలియవచ్చునుగాన, మనమిప్పుడెంతటి నాగరికులమైనది లోపపూరితమైయున్న మన భాషయే వెలిపుచ్చుచున్నది. కావున విద్యాధికులైన మన దేశీయులు, ఆంగ్లేయాది వివిధభాషలలోని

సారమునంతనుబీల్చి, పిప్పిచేసి, దానిని మన యాంధ్రములోనించి, దీనిని మించిన భాషలోకమున మఱియొక్కటిలేనట్లుచేయుట, వారికిఁ బ్రధానకర్తవ్యమైనది. ఆంధ్రభాషాభివర్ధనీసంఘము మొదలగు సంఘముల వారీకార్యమును జేయఁబూనినారుకాని,వారు వేఱువేఱుగఁ దమకుఁదోచినవిధమున దాని నిర్వర్తింపసాహసించుటవలన, వారుచేయఁదలఁచిన మహోపయోగము త్వరలో సాఫల్యస్థితికి రాఁజాలదు. ఈమహాప్రయత్నమునకు నాంధ్రదేశములోని మహాజనులగు ధనవంతులు విద్యావంతులందఱు నేకీభవించి, విద్యాపరిషత్తునొకటినిస్థాపించి, సక్రమముగాఁ బనిని జరుపనారంభించినఁ, గొద్ది కాలములోని శైశవావస్థలోనున్న మన భాష నవయౌవన విలాసస్ఫూర్తితో వెలసి, మన దేశము నుద్ధరింపఁగలుగు ననుటకు సందేహముండదు. ఈమహాప్రయత్నమువలన విద్యాధికులయ్యును, ఆర్జనాభావముచేఁబరితపించుచున్న యాంగ్లేయపట్టపరీక్షలలోగడి తేరినవారికిని, సంస్కృతాంధ్ర పండిత నివహమునకును గౌరవ జీవనోపాయముకలుగును. మనకుఁగావలసిన వస్తువులన్నిఁటిని మన దేశమె మనకొసఁగునంతటి ధనబల విద్యాసంపన్నమగును. ఈమహాత్కార్యమునకు ధనసహాయమెట్లు కలుగునని మనవారడుగనచ్చును. ప్రయత్నించిన నదియు సులభసాధ్యమైనదె. తమపవిత్ర జీవనములవలనఁ బ్రజలసంపూర్ణవిశ్వాసమును బడసిన మహాపురుషులు ప్రతిపట్టణముననను, బ్రతిపల్లెనుగలరు. వారి ప్రోత్సాహమువలన నెవరికిని అంతబరువుగాఁ గానకుండునట్లు, ప్రతియూరు, ప్రతిగ్రామమున నున్న ఆర్జనపరుఁడైన ప్రతియాంధ్రదేశీయుని యొద్దనుండియు సంవత్సరమునకు రూపాయలేక అర్థ రూపాయవంతున్న రాఁబట్టిన,నాసొమ్ము లక్షల సంఖ్యకువచ్చుననుటకు ననుమానము లేదు. కాని యీసొమ్మును భద్రపరచి, వివిధోపయోగ కార్యములకు వినియోగపరచుటకు నుత్తమవారైయగు సభ్యులనిసభికులందఱును, ననుభవసంపూర్ణులును, విశ్వాసపాత్రులును, విద్యాధికులును, ధనవంతులును, గౌరవనీయులునుగా నుండఁగలిగిన, ధనముపోగగుటకుఁగాని, దానివలన దేశమునకు లాభముకలుగుటకుఁగాని సందేహముండదు. అట్టి మహాపురుషులు మన దేశమునఁగలరు. అట్టి సత్పురుషులందఱేకీభవించి, సభలుచేసి, ధనమును గ్రోడీకరించి, మన యాంధ్రదేశపట్టణములలో విద్యావ్యాప్తికిని, వాణిజ్యమునకును, బరిశ్రమములకును అనుకూలాతిశయమునుగలిగిన యొక పట్టణము నేర్పరచి, యొక గొప్పధనాగారమును, బరిశ్రమయంత్రశాలల నచ్చటస్థాపింపవచ్చును. ఇంతియకాక యర్హులైన విద్యాధికులను విదేశములకంపి, వివిధపరిశ్రమ విద్యల వారికి నలవడఁజేయవచ్చును. విద్యాపరిషత్తునుస్థాపించి, గ్రంథభాషాంతరీకరణ వ్యవహారమును జరుపుటకును, ముఖ్యావశ్యకమైన సంపూర్ణ నిఘంటువునొక్కటి నిరచింపఁజేయుటకునుబనిఁబూనవచ్చును. దీనివలన మన యాంధ్రులకు ముఖ్యపట్టణ మొకటి లేని లోపముదొలఁగును. బహువిధ పరిశ్రమముల వలన బహుజన జీవనోపాయమునకు మార్గముకలుగును. దీనివలన నాంధ్రవిశ్వవిద్యాలయ మొక్కటి తలచూపుట కవకాశముకలుగును. దానిని బట్టి బహువిధపరిశ్రమకలాశాల లుత్పన్నముకావచ్చును. పాశ్చాత్యపద్ధతిననుసరించి, యాంధ్రభాషలోనె సమస్తవిద్యలును, సమస్తపరిశ్రమములును విద్యార్థులకు నేర్పుటకు మనకువీలుకలుగును. దీనిని బట్టి విద్యార్థులల్పవయస్సులోనె, యల్పధనవ్రయముతోనె పాండిత్య విద్యనుగడించి, తమ విద్యాప్రభావమునుబట్టి, తాము ప్రవేశించుప్రతి పరిశ్రమములోను, వ్రయప్రయాసలఁదగ్గించి, లాభము నినుమడింపఁజేయఁగల నూతనాంశములనుగనిపెట్ట సమర్థులగుదురు. కల్పనాశక్తి లేనిలోపముచే బహుకాలముగాఁ గాంతిఁదొఱఁగి


యున్న మనదేశము, మరలఁ దేజోవిరాజితమై మహోన్నతిగాంచును. ఆంధ్రభాషకుఁదోడు, విద్యార్థులకందఱికిని, ఆంగ్లేయ హిందీభాషలలో నఖండపాండిత్యమును, విధాయకముగాఁ గలిగించిన, నొకమనదేశముననేకాక, ప్రపంచమంతయు వారు సంచారముచేయఁగలిగి, వివిధోపయోగవార్తల సంగ్రహించి, మనదేశోన్నతికిఁదోడుపడుదురు. తప్పనిపనిగా స్త్రీపురుషులనందఱిని, నీతి విద్యాబలయుతులుగాఁజేసి,యొక్కొకపరిశ్రమ విద్యలో వారికిఁ బ్రవేశమును గల్గించిన, మన యాంధ్రులందఱును బురుషార్థపరుల గుటవలన, వారిలోభూమికి బరువుగాఁదోచువారెవ్వరుండరు. ఇదంతయు ననుకూలులై, ప్రజాహితకారులై న్యాయవంతులై సహనశీలురైన పాలకులకాలములోఁ బ్రజలుచేయవలసినపనికాని, రాజులుబలాత్కారపరచి చేయవలసినపనికాదు. ఈపనికిమనకు ధనలోపములేదు. దీనికై పాటుపడు సామర్థ్యలోపములేదు. కాని దేశభాషాభిమానలోప మొక్కటియె ముఖ్యముగా దీనికాటంకమైయున్నది. ఆయభిమానాగ్నియె ప్రతి యాంధ్రునిహృదయములోను బుట్టి ప్రజ్వరిల్లిన, మనకార్యసాఫల్యమునకు మనపాలకులగు నాంగ్లేయుల సత్ప్రభుత్వకాలముకంటె మంచి సమయము మనకుదొరకదు. ఈకార్యసాధన వలననేమనము ప్రస్తుతబాల్యావస్థనుబాసి, యువావస్థను బడయఁగలిగి "పుత్రం మిత్రవదాచరేత్తను"నుడిననుసరించి, భావజ్ఞులగు మనపాలకులమైత్రికిఁ బాత్రులుగాఁగలుగుదుము. బద్ధకంకణులై మనపాలకులు చేయఁబూనిన మేలుపనిని మనముఫలింపఁజేసినవారలమగుదుము. వారిపాలననుండిమనకు హితమాచరింపనెంచిన పరమదయాపరుఁడైనపరమేశ్వరుని యాజ్ఞనుబాలించిన వారమగుదుము. తక్కిన మనదేశభ్రాతృవరుల కందఱికిని మనము మార్గదర్శకులమగుదుము.

ఆంధ్ర దేశబాంధవులార !

ఇదియొక గొప్పవిషయము. ఈవిషయమును గురించి ధీమంతులును, విద్యావంతులైన తమబోటులకువిశేషముగఁ దెలియఁజేయ నావశ్యకముండదు. నూతన సంవత్సరాది దినమున, మనదేశోన్నతికావశ్యకమగు నూతనాంశము నొక్కటిని, దమయోచనకొఱకుంచుట, తనకర్తవ్యమనితలఁచి, మా యాంధ్రపత్రికాబాలిక, పైవిషయమును దమముందటఁ బెట్టినది.

ఉ. శీలము శాస్త్రవిద్యయును • శేముషి నాఁబడు దివ్యభూషలన్
దాలిచినట్టిధన్యులు • వదాన్యులునౌ తమరాంధ్రపత్రికా
బాలిక చేయువిన్నపము • భవ్యమతిన్ దలపోసిచూచిదో
షాళినిబోనడంచి • మన యాంధ్రసతీమణి నుద్ధరింపరే.





ఆసేతు హిమాచలపర్యంతంబునుఁ బ్రాక్పశ్చిమ సముద్రముల నడుమనుఁ దనరారెడి భారతమాతా సంతతివార లనేకజాతీయులు. తల్లులు స్వశరీరరసముచేఁ దమబిల్లలఁబోషింతురు. తల్లులకుఁదల్లియగు దేశమాత స్వకీయ పరకీయభేదములేక దేశవాసులనెల్లరఁ గాపాడును, క్షీరసాగర మథనంబున దేవదానవులు గలుములవేలుపునుఁ గాంచినటులు మహాసముద్ర మథనంబున భారతమాత ప్రభవించినది. కమలము నుండి మంగళదేవతవలెఁ గమలాకారముగల లంకనుండి భరతఖండము వెలువడినటులఁదోచుచున్నది. ఈదేశమాత కున్నత నగరాజం బుత్తమాంగంబు వలెను, సముద్రశాఖలు బాహువులభంగిని, సుజల పూరితంబులైన నదీనదంబులు ప్రాణాధారంబులైన రక్తనాళికలరీతిని,నొప్పుచున్నవి. భరతఖండమున లేని సుఖశీతోష్ణస్థితి వేఱొక దేశమునందుఁ గనఁబడదు. భూమిఫలవంతమై సస్యసమృద్ధినిఁ గలిగియున్నది. ఈ సుఫలత్వము స్వదేశ సంతానాభివృద్ధికినిఁ బరదేశీయులరాకకును ముఖ్యకారణము.

హైందవు లార్యులనియు నార్యేతరులనియును రెండువిధములుగ నున్నారు. కిరాతులు, భిల్లులు, చెంచులు, కోయలు మొదలగు వనచరు లాదిమదేశీయులు. ద్రావిడు లార్యేతరులలో వేఱొకజాతీయులు. ద్రావిడు లాదిమదేశీయుల నిర్జించి దేశము నాక్రమించుకొనిరి. ఆర్యులు ద్రావిడులను దక్షిణమునకుఁ బారఁదోలి యుత్తరభాగముల నాక్రమించుకొనిరి. ఆదిమదేశీయులును ద్రావిడులునుఁ గాక నార్యేతరు లనేకులీదేశమును నివాస[illegible] యులు ద్రావిడులవలనను నార్యులవలనను [illegible] బడి హీనస్థితియందుంచఁబడిరి. ఇదియ నునదేశమునందలి హీనజాతీయుల దుస్థితికిఁ గారణము. భరతఖండమునందలి దక్షిణప్రదేశములందు ద్రావిడులును నుత్తరదేశములందార్యులునుఁ బ్రబలిరి. కాలక్రమమున నార్యులు దేశమునందంతట వ్యాపించి యార్యేతరులపైఁ దమయాచారవ్యవహారములఁ బ్రసరింపఁజేసిరి. కాని దక్షిణాపథ మార్యావర్తమువలె నార్యులకు ముఖ్యస్థానము గాలేదు. మగధరాజ్య మార్యులరాజ్యములలోఁ బ్రఖ్యాతిఁగాంచిన దక్షిణ రాజ్యము నడుమ దండకారణ్యమును దానిక్రింద ద్రవిడరాజ్యములును వ్యాపించియుండెను. వింధ్యపర్వతములకు దక్షిణమునను ద్రవిడరాజ్యముల కుత్తరమునను నాంధ్రులు దమసామ్రాజ్యమును స్థాపించిరి. రామాయణమునం దాంధ్రరాజ్యము దక్షిణదేశములలో నొకటిగఁ బేర్కొనఁబడినది.

"తథైవాన్ధ్రాంశ్చ పుండ్రాంశ్చ చోళాన్పాండ్యాంశ్చ కేరళాన్"

దక్షిణదేశమునందలి యాంధ్రదేశమునందు సయితము సీతను వెదకుమని సుగ్రీవుడు హనుమంతుని నాజ్ఞాపించెను. ఆంధ్రనామ మెటులగలిగినది విచారణీయము. అంధ్ర, ఆంధ్ర, తెలుగు, తెనుగు పదములు పర్యాయపదములు. త్రిలింగదేశముల నడుమ నుండుటంజేసి తెలుగుదేశముగ నెంచఁబడినదని కొందరిమతము. భూమి నల్లగానుండుటంజేసి తెనుగు నాడు లేక తెనుగుదేశమన బడినదని కొందరిమత

ము. ఆంధ్రులార్యులా ద్రావిడులా యను సంశయము గలుగుటసహజము. ఆంధ్రద్రావిడభాషలకుగల సన్నిహితబాంధవ్యమునుబట్టి యాంధ్రులును ద్రావిడులలో నొకశాఖగా నెంచ బడవలయును. రామాయణకాలమునాటికి దక్షిణమున నందార్యరాజ్యములు ప్రబలలేదు. నందులు మగధరాజ్యము నేలునపు డాంధ్రులు స్వతంత్రులుగనుండిరి. మౌర్యవంశజుఁడైన యశోకవర్ధనుని కాలమునం దాంధ్రులు మౌర్యసామ్రాజ్యములోని వారుగ నుండిరి. ఆంధ్రరాజులు 30 దుర్గములను, 1,00,000 పదాతులను, 2000 అశ్వములను, 1000 గజములనుఁ గలిగియుండిరి. కృష్ణానదీతీరమునందున్న శ్రీకాకుళము వీరికి రాజధానిగనుండెను. రాజ్యము కృష్ణాగోదావరుల నడుమనుఁ దూర్పుసముద్రమునుండి పడమటికనుమల దగరకున్న ప్రదేశ గోదావరీనదీతీరమునందున్న సుప్రసిద్ధమైన నాశికాక్షేత్రమువరకు వ్యాపించియుండెను. కొన్నిసమయములందు దక్షిణమున పెన్నవరకును నుత్తరమున జగన్నాథమువరకును వ్యాపించి యుండినది.

"జగన్నాథాదూర్ధ్వభాగాదర్వాక్
శ్రీభ్రమరాత్మకాత్ తావదాంధ్రాభిధో దేశః."

అశోకవర్ధనుఁడు లోకాంతరగతుఁడైనపుడు వాని సామ్రాజ్యము విచ్ఛిన్నముకాగా నాంధ్రులు మరల స్వతంత్రరాజులైరి. ఆంధ్రులు రమారమి 550 ఏండ్లు క్రీ. పూ. 300 నుండి క్రీ. త. 236 వరకు నాంధ్రదేశమునుఁ బాలించిరి. ఈరాజులలో నేడవపురుషుఁడు హాలుఁడు దేశభాషలఁ బోషించెను. బృహత్కథ పైశాచీభాషలో వీనికాలమునందు రచియింపఁబడినది. క్రీ.త. 111నుండి 138 వరకు నేలిన రెండవ విలివాయకురుఁడు శకబాహ్లికయవనఘూర్జరాదులైన పరదేశీయుల నోడించి కీర్తిశేషుండయ్యె. యజ్ఞశ్రీ యను రాజు కడపటియాంధ్రరాజులలోఁ బ్రసిద్ధికెక్కెను. ఆంధ్రసామ్రాజ్యము 236 వ సంవత్సరముతో విచ్ఛిన్నమాయెను. పిమ్మట నాఱవశతాబ్దమువఱకు ఆంధ్రులచరిత్రాంశములు దెలియవు. కొందరిమతమున నాంధ్రరాజులు ద్రావిడులు, కొందరిమతమున వారార్యులు. కాని చోళపాండ్య కేరళదేశాధిపతులవలె నాంధ్రులును నార్యులుగారనుటయె యుక్తియుక్తముగనుండెడిని. ఆంధ్రదేశమునకుత్తరమున నార్యులును దక్షిణమున ద్రావిడులు నుండుటంజేసి ఈయుభయజాతీయుల యాచారవ్యవహారముల కెక్కువసంయోగ మీదేశమునం దేర్పడినది. వీరియాచారవ్యవహారములును, భాషావిశేషములును, గుణశీలములును, నాకారవిలాసములును దీని నిరూపించుచున్నవి. ఆంధ్రదేశమునందు దక్షిణదేశమునకన్న బౌద్ధమత మెక్కువగ వ్యాపించినది. అమరావతి, భట్టిప్రోలు, ... జగ్గయ్యపేట మొదలగు చోట్లనున్న స్తూపములు దీనికి నిదర్శనములు. దక్షిణదేశమునందువలె నాంధ్రదేశమునందుఁ బెద్దదేవాలయములు లేవు. ఆంధ్రులు వర్తకమునకై సముద్రమును దాటి దూరదేశములకు వెళ్ళినటుల నిదర్శనముల నేకములుగలవు. ఆకాలమునందు వర్ణభేదమింత పట్టుదలగానున్నటులఁదోచదు. స్త్రీలు విద్యాస్వాతంత్రములనుఁ గలిగియున్నటుల విజయసింహుఁడైన విలివాయకురునికై వానితల్లి బలశ్రీ చెక్కించిన శిలాశాసనములవలన నూహింపఁదగియున్నది. మూఁడవశతాబ్దమునడుమ నాంధ్రరాజ్యమంతరించినది. తిరిగి యేఁడవశతాబ్దమువరకు నాంధ్రదేశచరిత్రాంశములు దెలియవు. ఆఱవశతాబ్దమునుండి పదునొకొండవ శతాబ్దముదనుక నాంధ్రదేశమును చాళుక్యులు పాలించిరి. ఆంధ్రరాజులు తూర్పునుండిఁ బశ్చిమమునకుఁ దమరాజ్యమును వ్యాపింపఁజేసినటులు చాళుక్యులు పడమటినుండి తూర్పువఱకు రాజ్యమును వ్యాపింపఁజేసిరి. తూర్పుదేశమునందు వెంగిపురము రాజధానిగ నుండెను. రాజ్యాభివృద్ధి

మైనపిదప రాజధాని రాజమహేంద్రవరమునకుఁ మార్పఁబడియె. చాళుక్యు లుత్తరహిందూస్థానమునుండివచ్చిన రాజపుత్రులు, చంద్రవంశజులు. వీరలకాలమునం దాంధ్రదేశమున బౌద్ధమతము తగ్గి బ్రాహ్మణమతము హెచ్చినది. ఎల్లూరా ఎజెంటాలలోనుండు గుహావిహారములు వీరిరాజ్యవ్యాప్తిని బ్రాహ్మణమతాభిమానమునుఁ దెలుపుచున్నవి. ఈరాజులలో నిరువదియేడవరాజగు రాజరాజనరేంద్రుఁడు నన్నయభట్టారకునిచే నాంధ్రీకరింపఁబడిన మహాభారతమునకుఁ గృతిపతియై తెలుగుబాసకు మహోపకారమునుఁ జేసి శాశ్వతకీర్తినిగాంచెను. పండ్రెండవ శతాబ్దమునం దాంధ్రదేశమును చోళరాజులు పాలించిరి. ఓరుగంటి సంస్థానాధీశులైన గణపతిరాజులు పండ్రెండు,పదుమూడు శతాబ్దము లందాంధ్రదేశమునుమహావైభవముతోఁ బాలించిరి. ఈవంశజులలోని రుద్రమదేవియును బ్రతాపరుద్రుఁడునుసుప్రసిద్ధులు. కళింగరాజులైన గజపతులు పదునాల్గవశతాబ్దమునం దాంధ్రదేశములోని కొన్నిభాగముల నాక్రమించుకొనిరి. రెడ్డులు నీకాలములోఁ గొంతదేశమునకు బాలకులైరి. పదునాల్గవశతాబ్దమునం దాంధ్రదేశమునందు మహమ్మదీయులు నెలవుల నేర్పరచుకొనిరి. పదునాఱవశతాబ్దారంభమున నాంధ్రరాజ్యలక్ష్మి కృష్ణదేవరాయల వశవర్తిని యయ్యె. ఈశూరాగ్రేసరుఁ డాంధ్రభాషాయోషామణినిఁ బోషించి చిరకీర్తినిఁగాంచెను. పిమ్మట నాంధ్రదేశము మహమ్మదీయులవశమైనది. ఆంధ్రదేశమునందాంగ్లేయుల పరిపాలనము పదునెమిదవశతాబ్దమునందుఁ బ్రారంభమై పందొమ్మిదవశతాబ్దమునందు సుస్థిరముగ స్థాపింపఁబడినది.

దేశాభివృద్ధికిని భాషాభివృద్ధికిని సుస్థిరమైన సత్పరిపాలనము ఆవశ్యకము. రాజ్యలక్ష్మినిఁ గాపాడఁజాలిన వారలె భాషాయోషనుఁ బోషింప నోపుదురు. పూర్వము భూపతులు పండితులఁబోషించి విద్యాభివృద్ధినిఁ జేయుచుండిరి. ఈసత్పరిపాలకులవలన సత్కవులు, శూరాగ్రేసరులు, మంత్రిపుంగవులు, దేశభక్తులు గౌరవింపఁబడుచుండిరి. ఆంధ్రులును నితరహైందవజాతీయులవలె దురాచారపీడితులై యజ్ఞానాంధకూపములోఁబడి తమ యుచ్ఛస్థితినుండిఁ దొలగిపోయిరి. ఆంధ్రుల గతవైభవము దేశాభిమానమునుఁ బురికొల్పనోపదా? వాగనుశాసనుఁడు, కవిబ్రహ్మ,ప్రబంధపరమేశ్వరుఁడు మున్నగుసార్థకనామధేయులచే రచియింపఁబడిన కావ్యరాజంబులు భాషాభిమానమునుఁ బుట్టింపఁజాలవా? నాజన్మభూమి, నామాతృభాష, నాస్వదేశము అని యొకసారియైననుఁ దలపోయని తేజోవిహీనుఁడైన కుక్షింభరుఁడుండునా? నవశక్తి దేశమునందంతటఁదనప్రతాపమును వ్యాపింపఁజేసి దేశాభాషాభిమానులమనంబుల దృఢముగ నాకర్షించుచున్నది. సాధువృత్తినిఁబూని దేశాభివృద్ధికై యీప్రతాపమును నియమించుట దేశభక్తులవిధి. కాలమునుఁబట్టి సాధనసంపత్తియును మాఱినది. దేశభక్తుల దేశసేవ యీసాధనసంపత్తి ననుసరించి యుండవలయును. లేనియెడల ననిష్టములకుఁ గారణముగాగలదు. దేశారాధనమునకు దౌర్జన్య మీకాలమున నెంతమాత్రమునుఁ బనికిరాదు. దౌర్జన్యమువలన దేశమునందు సంక్షోభము గలిగి దేశాభివృద్ధికిభంగముగలుగును. దౌర్జన్య మిహపరసుఖములనుఁ బాడుఁజేయును. ధర్మారంభముల వలననంతరాయములు నశించి విజయము సమకూరును.

ప్రస్తుతము తెలుగుబాసను మాటలాడుజనులు రెండుకోట్లకుఁబైగా గలరు. వీరలన్నిరాష్ట్రములందును వ్యాపించియున్నారు. 1, 50, 00, 000 తెలుగువారు బ్రిటిషు ఇండియాలోను, 50, 00, 000 నైజాము రాజ్యమునందునుఁగలరు. బ్రిటిషుఇండియాలోనివారు విశేషముగఁ దెలుగుమండల ములలోను

న్నారు. కాని రామేశ్వరమునకును గాశీకాపురమునకును, రంగూనునకును క్వెట్టాకును నడుమనున్న ముఖ్యపట్టణములందెల్లఁ దెలుగువారు గలరు. వీరలనందర నేకీభావులుగఁ జేయుట కాంధ్రభాషకు శక్తిసామర్థ్యములు గలవు. భిన్నదేశములందుండు తెలుగువారి నేకజాతీయులనుగఁ జేయుటకు మాతృభాషయె తగిన బంధనసాధనము.

హైందవుల భాగ్యవశమున నాంగ్లేయులు హిందూదేశమునకుఁ బాలకులై దేశమునందు శాంతిని స్థాపించి దేశాభివృద్ధినిఁ జేయుచున్నారు. వీరి సత్పరిపాలనము విద్యాభివృద్ధికిని వాణిజ్యాభివృద్ధికినిఁ బరిశ్రామికాభ్యున్నతికినిఁ దోడ్పడుచున్నది. ఆంధ్రులును మిగిలిన హైందవులవలె వర్ధిలుచున్నారనుట నిర్వివాదాంశము కాని వంగ మహారాష్ట్ర ఘూర్జర ద్రవిడాది దేశీయులవలెఁ దమ జనబాహుళ్యమునకుఁ దగినటుల వృద్ధిఁ జెందుచున్నటుల తోఁచదు. ద్రావిడులును మహారాష్ట్రులును, ఘూర్జరులును నాంధ్రులకన్న సంఖ్యాబాహుళ్యమునఁ దక్కువగనున్నను శక్తిసామర్థ్యములం దాంధ్రులను మించియున్నారు. దీనికి ముఖ్యకారణము వారల యధికవిద్యాభివృద్ధి. తెలుగు దేశమునందు దక్షిణదేశముకంటెఁ గళాశాలలునుఁ బాఠశాలలును దక్కువగనున్నవి. చెన్నపురియందు దేశీయులచేఁ బ్రచురింపఁబడుచున్న యాంగ్లేయ దైనిక వార్తాపత్రికలు మూఁడును నాంధ్రేతరులచేఁ బ్రచురింపఁబడుచున్నవి. విశేష వ్యాసములగల తెలుగు వార్తాపత్రిక యొకటియును లేదు. ఇంతవరకొక యాంధ్రుడును నున్నత న్యాయాధీశుడు గా లేదు. ఉన్నతన్యాయవాదిపదవినిఁ బొందియుండలేదు, మండలాధిపతియును గాలేదు. ఎల్లేపద్ది జానకిరామయ్య గారొకరు మాత్రము మండలన్యాయమూర్తిగ నుండిరి. వ్యవస్థాకల్పిత పౌరసేవా పరీక్షలోఁ (Statutary Civil Service) గృతార్థులైనవారు గానరారు. స్త్రీల కుపయుక్తమైన యున్నత విద్యాలయ మొక్కటియైన నాంధ్రదేశమునందు లేదు. చెన్నపురి రాష్ట్రమునకు రాజధానియైన చెన్నపురి తెలుగు మాటలాడువారికి దక్షిణ సరిహద్దు. అయిన నది ప్రధాన నగరంబగుటం జేసి యాంధ్రభాషావ్యాపనకదియె ముఖ్యస్థానముగ నున్నది. అచ్చటినుండిగాని లేక వేఱొక ముఖ్యపట్టణమునుండిగాని యాంధ్ర భాషావ్యాపనకుఁ [illegible] వ్యవస్థల నేర్పాటుఁ జేయవలయును. ప్రజలు విద్యావ్యాపనకై పాలకుల సహాయమునె నమ్మియుండక స్వయంసహాయమును నమ్మి పనిఁ జేయవలయును. పాలకులు చేయవలసిన పను లనేకములు. వారియాదాయము నేక కార్యములకై యుపయోగింపఁ బడవలసియున్నది. ధనము వివిధప్రదేశములనుండి వచ్చుటం జేసి యన్నిప్రదేశముల వారికొరకు వినియోగింపఁబడవలసియుండును. ఇందువలననె మిగిలిన దేశీయులును ద్యాభివృద్ధికై స్వయంసహాయము రెండువిధములఁ జేయదగియున్నది, మొదటివిధము ధనసహాయము. రెండుకోట్లకుపైగానున్న యాంధ్రులు నిశ్చలమైన భాషాభిమానమునుఁ బూనిరేని యాంధ్రకళాశాలకుఁ దగిన ధనమొక్కపెట్టునఁ బోగుగాగలదు. మహోద్భావనాంకురంబులు మహత్కార్యములకు బీజములు. స్వల్పారంభంబులె మహత్కార్యములుగఁ బరిణమించును. ఆంధ్రదేశంబున విద్యావాపనముఁ జేసి సరసశబ్దార్థాలంకృతంబును మృదుమధురగంభీరంబును నైన దేశభాషను నుద్ధరింపఁగోరని యాంధ్రులుందురని నమ్ముట కవకాశము లేదు. ఈ దేశభాషాభ్యుదయము మనసకలారంభములకునుఁ బునాది. ఐకమత్యమునకు మూలబీజము. పరిశ్రామికాభివృద్ధికిఁ బ్రధానసాధనము, వాణిజ్యాభివృద్ధికిఁ జతురోపాయము, జ్ఞానాభివృద్ధికి సరళిమార్గము. పురుషార్థసాధనమునకుఁ జక్కనిత్రోవ.

ఇపుడు ధనార్జనమునకును జ్ఞానాభివృద్ధికిని రాజభాషయైన యాంగ్లేయభాష యభ్యసింపఁబడుచున్నది. ఈభాషయందుఁగల గ్రంథసామగ్రి వేఱొక భాషయందుఁ గానరాదు. దీనియందుఁగల శాస్త్రగ్రంథములకుఁ బరిమితి లేదు. మతగ్రంథములకు మితిలేదు. కల్పనాకథల కంతము లేదు, చరిత్రగ్రంథములకు గడువు లేదు. కావ్యనాటకములకు గణన లేదు. ఈభాష విద్యార్థులకుఁ బఠనార్హమైనదైనను నాంగ్లేయభాషయెన్నటికిని దేశభాషగాఁజాలదు. సామాన్యజనులకు విద్యాసంపత్తి దేశభాషవలననె గలుగనున్నది గాన దేశభాషను వృద్ధిఁ జేయుట భాషాభిమానులకుఁ బ్రథమకర్తవ్యము.

స్వయంసహాయము నవలంబించుటకు రెండవ మార్గము స్వార్థత్యాగము. విద్యార్థులందరును రాజకీయోద్యోగములను న్యాయవాదివృత్తిని నవలంబించుచు రేని దేశహితార్థము [illegible]ణమునుఁ గట్టుకొను వారుండుటకు వీలుండదు. ఉపాధ్యాయవృత్తి నవలంబించుటవలనను ధనార్జనము తక్కువయైనను దేశహితమునుఁ జేయుట కెక్కువ వీలుగలదు. పునహాలో ఫర్గసను కళాశాలోపాధ్యాయులు మహారాష్ట్రదేశమునకు మహోపకారమునుఁ జేయుచున్నారు. మచిలీబందరులో స్థాపింపఁబడుచున్న యాంధ్రజాతీయ కళాశాలోద్ధారకులు స్వయంసహాయమును నమ్మి స్వార్థత్యాగదీక్షనువహించి పనిఁ జేయుచున్నారు. ఆంధ్రదేశీయు లీ సదుద్యమమునకుఁ దోడ్పడి దీనిం బోషింపఁ బ్రయత్నింపవలయును. ఇట్టి సదుద్యమములను బోషించుటయె దేశభక్తులకు భాషాభిమానులకుఁ బ్రథమకర్తవ్యము.

నైజామురాజ్యమునందు ధనసంపన్నులనేకులు గలరు. ఆరాజ్యమునందు 50 లక్షలజనులు తెలుగుబాసను మాటలాడువారు గలరు. వారి యభివృద్ధికై యొకయాంధ్రకళాశాల నైజామురాజ్యములో స్థాపించుటముఖ్యము. ఈరాజ్యమును బూర్వము గణపతిరాజులు పాలించి యాంధ్రభాషనుఁ బోషించిరి. ఇపుడీరాజ్యము స్వదేశరాజ్యములలోఁ బ్రథమస్థానము నలంకరించుచున్నది. సహజసద్గుణాలంకారులును స్వదేశభాషాభిమానులునైన శ్రీనైజాముగారీ యుద్యమమునకుఁ దోడ్పడవచ్చును.

ఆంధ్రదేశబాంధవులారా! మనపూర్వపు యున్నతస్థితినిఁ దలపోయుడు, భాషాభిమానులారా! భాషాభివృద్ధికై యితరరాష్ట్రీయులు సేయుచున్న ప్రయత్నములను గమనింపుడు. మనము చేయవలసినయత్నములను యోచింపుడు, కవివరులచే రచియింపఁబడిన భారతాదిగ్రంథరాజములలోని భాషాస్వారస్యమును మాధుర్యమునుఁ గ్రోలిచూడుడు. బ్రిటిషుపరిపాలనమువలన సౌలభ్యంబులైన సాధనసంపత్తినిఁ జేపట్టుడు. దయామయుండైన సర్వేశ్వరునినమ్మి దేశభాషాహితార్థమై పనిఁ జేయుడు. సఫలీకృతమనోరథు లచిరకాలమునఁ గాగలరు.

ఆంధ్రభాషాభిమానులారా!

(మ-రా-రా. బాలకవి భోగరాజు నారాయణమూర్తి గారిచే వ్రాయఁబడినది.)

చ. కలహము గాంచుచుంటిమి జ♦గంబున నెప్పుడు జీవనార్థమై
బలియులు శక్తిహీనులను♦బల్మి నడంపఁగఁ జూచుచూదు, రీ
కలహము మానవావళికె♦గాక క్రమంబున వారివారి భా
షలకును బుట్టి, యిప్పటికి♦జాలయుపద్రవ మయ్యె నక్కటా!

గీ. ఎక్కువది దేశ[illegible] ఎలరె♦ డెల్లయనుచు
ఖ్యాతిఁ జెందిన మనభాష♦భీతిఁ జెంది 1
యుండెదనొ యూడెదనొ యంచు♦గుండెఁ [illegible]
బెక్కుశత్రులలోపలఁ♦జిక్కె నిపుడు. 2

శా. నానాగ్రంథధనం బసంఖ్యము సుమీ♦నాసొత్తు, రాడ్పుత్రికన్,
నేనే పెద్దను భాషలందు, సరిరా♦దే భాష నాతోడ, నే
రైనన్ విద్యకు నన్న వేడవలె నం♦చాంగ్రంబునున్ ద్రోయుచున్
జ్ఞానద్వారము మూసె నీదొరలభా♦షాప్రౌఢిమం గంటిరే! 3

గీ. ఇంగిలీషును నేర్చిన♦యెల్లవారు
తెలుఁగ నెడుమాటఁ గలనైన ♦దలప రిపుడు
కథలనవ్వుల కల్లలఁ♦గలల బడుల
నిండ్లవాకిండ్ల నింగిలీ♦షే చెలంగె. 4

శా. హిందూదేశమునన్ గలట్టి జనులం♦దెందెందఱో ప్రేమతో
హిందీభాషను చక్కఁగాఁ జదివి, తా♦మిందే ప్రవర్తించుటన్
హిందూదేశము సర్వమేలుటకు నా♦కే హక్కటంచున్ భళీ!
హిందీభాష వచింపసాగెఁ గనుడీ! ♦యీయుక్తి లీమాటలున్. 5

చ. అదియటులుండఁ గొందఱుమ♦హాత్ములు సంస్కృత భాష నేర్చినన్
గద కడులాభమా; తెలుగు♦నన్ రసమేమియులే దటంచు నె
మ్మదిఁ దలపోసి తెల్గ నెడుమాటయె వీనులఁ జేరనీరు; స
మ్మదమున సంస్కృతోద్ధరణ♦మున్ గనుచుందురు మాటిమాటికిన్. 6

చ. ఘననిజపాండితిన్ వెడలఁ♦గ్రక్కుచు వార లభేద్యవాక్యముల్
దనివి తొలంగ నిష్ఠురప♦దంబులఁ జేరిచి పెక్కుగ్రంథముల్
గను విను వారికర్థములు♦గాని తెలుంగు లిఖింతు రెప్పుడున్!
గనుఁగొన వారికే తెలియఁ♦గావలెనందలి భావమేదియో! 7

గీ. అజునిసృష్టి విచిత్రమే♦మందు నౌర
ఘనుల నిరుపమ పాండిత్య♦గరిమమేమొ ?
అంబురాశిలోఁ గాలకూ♦టంబు వోలె
గ్రామ్యమను భాష క్రొత్తగాఁ♦బ్రబలె నిపుడు. 8

గీ. నిరత మవలక్షణంబుల♦నెగడుచుండి
ఆంధ్రభాషతోఁ బోరాట♦మాడఁ దొడఁగె,
లంజసంతతి సొత్తుకై♦లావుమించి
యౌరసునితోడఁబోరాట♦మాడునట్లు. 9

సీ. నవనవాలంకార♦నవ్యవైభవ మన్నఁ, దలనొప్పియఁట దీని♦తలప దేమొ!
మహినివ్యాకరణోక్తి♦మాటలాడుటయన్న, వాంతియౌనఁట దీని♦వరుస యేమొ!
సాహిత్యవిధ్యుక్త♦సల్లక్షణ ములన్న, నురిబోసి కొను దీని♦సరణి యేమొ!
వివిధభవ్యాకార♦వృత్తగీతము లన్న, మూలడాగును దీని♦లీలలేమొ!
తగుదు ననితాను గూడను♦తగవు లిపుడు
సేయగాఁ బూనెఁ దెల్గుతో♦వేయియేల ?
ఆంధ్రభాషావధూటీ గృ♦హాంగణమున
దాసియై మెలఁగుటకు నైనఁ♦దగునె చెపుడ. 10

గీ. దేశభాషల కన్నను♦దిట్టలగుచు
మ్రింగుదుము భాషలన్నియు♦మేమె యనుచు
వెలుగుచుండె స్వతంత్రాభి♦వృద్ధిఁ గలిగి
బళిర ! మహారాష్ట్రి బంగాళ♦భాష లవని. 11

ఉ. మాటుననుండి లేచి స్థిర♦మానసయై మన యాంధ్రభాష యీ
పాటికినైనఁ దా నితర♦భాషలతో సమశక్తిఁ గల్గి పో
రాటము సల్పకున్న, నక♦టా!యెటు జీవము తోడనిల్చు? నా
నాటికి క్రుక్కి-క్రుక్కి భువ♦నంబునఁ దా నశియింప కుండునే? 12

గీ. ఇట్టితరినైన మనభాష♦యించుకైన
దెలివిఁగొని నిద్ర విడనాడి♦మెలఁగకున్న
మనుజులును భాషయును గూడఁ♦జనగ వలయు
దేశమును బాసి పాహి స♦ర్వేశయనుచు! 13

ఉ. కావున నన్యభాషలను♦గల్గిన గ్రంథములన్ గ్రహించి సు
శ్రీవిలసిల్లు తెల్గున ర♦చించి స్వభాషను దేశమందునన్
జీవవినాశ ఘోరమును♦జెందగనీయక, సాటిబాసలన్
జీవవహించి నిల్చునటు♦చేతురుగాక మహాత్ము లెల్లరున్. 14

పొట్టచీల్చి బిడ్డనుతీయుట.

(మ-రా-రా-శ్రీ, ఆచంట లక్ష్మీపతి, బి. ఏ. ఎమ్. బి. సీ. యమ్. గారిచే వ్రాయఁబడినది.)


పై శీర్షికను చదువునప్పుడు అందుండు చీల్చు అను పదమును చూచినతోడనే మీకు ఒకవిధమయిన భయమును,సంశయమును కలుగవచ్చును.

ఏలయన పొట్టచీల్చిన తరువాత తల్లి బ్రతుకునా! ఏమి ఈ సాహసపుపని అని భయమును, పొట్టలోపల జీవించియుండెనో లేదో, భూమిమీద పడినతర్వాత ననేకగండములు గడచి జీవించునో లేదో యను సంశయాస్పదమయిన కూనకొఱకై తల్లిపొట్టను చీల్చుటతగునా? అనిసంశయమును, కలుగవచ్చును.

ఈ క్రింద వ్రాయఁబోవు వ్యాసమును చదువువారికి అట్టి భయమును సంశయమును తీఱునని తలంచుచున్నాను. తగిన శస్త్రవైద్యుని చేతులతో పొట్టచీల్చుట యనగా గజ్జికురుపును చిదుపుటకంటె సులభము. ఏలయనగా మనము గజ్జికురుపును చిదిపినప్పుడు కొంచెమయిన నొప్పియుండకపోదు. శస్త్రవైద్యులు పొట్టనుచీల్చునప్పుడు లేశమును నొప్పియుండదు.

పాశ్చాత్య వైద్యశాలలయందేమి, ఇప్పుడు మన చెన్నపట్టణమునందేమి, లెక్కలేకుండ నిట్టి శస్త్రక్రియలు (ఆపరేషనులు) ప్రతివారమును జరుపఁబడి అనేకుల తల్లులును బిడ్డలును పునర్జన్మము నొందింపఁబడుచుండుటచే పొట్టఁజీల్చుటయన్నంతమాత్రమున భయపడు మాచదువరులకు ఈవైద్యవృత్తాంతము కొంతవఱకు తెలుపవలసియున్నది. పల్లెలనక పట్టణములనక ప్రతియూరియందును శిశువులుఎందరెందఱోపుట్టుచున్నారు. వేయింటికి 970 మంది తల్లులు వైద్యసహాయము లేకయె పురుడుపోసికొందురు. కాని ఈ క్రింద వివరింపఁబోవు సృష్టివైపరీత్యములచే కొందఱును, తెచ్చిపెట్టుకొన్న సుఖవ్యాధులు మొదలగువాని కారణములచేకొందఱునుతమంతటతాము సుఖప్రసవము కాఁజాలకున్నారు.

సృష్టివైపరీత్యములు ఎట్లుకలుగునని తెలిసికొనవలెననిన జననావయవములయొక్క శాస్త్రజ్ఞానము కొంతవఱకుకావలసియున్నది.



1.వ పటము.

పై పటములో చూపఁబోవు ప్రకారము స్త్రీ యొక్క జననావయవములు నిర్మింపబడియున్నవి. అందు అండకోశములనునవి కోడిగుడ్ల ఆకారముగనుండు రెండుకాయలవంటి అవయవములు. ఒక్కొక్కటి బాదంకాయంత ఉండును. ఇవి స్త్రీ యొక్క పొట్ట లోబొడ్డున కిరువైపులను వెన్నెముక వైపు గోడనంటియుండును. ఇందు స్త్రీబీజము లుద్భవించి పెరుగుచుండును. స్త్రీబీజములు ఒక్కొక అండాశయములో సాధారణముగా ప్రతినెలకు ఒక్కొక్కటి పక్వమగును. అట్లు పక్వమయిన స్త్రీ బీజము అండాశయమును పగల్చుకొని బైటపడును. ఇట్లుబయట పడినప్పుడు దీని ప్రమాణము అంగుళములో 250-వ వంతు ఉండి గుండ్రముగానుండును.

తక్షణమే ఈస్త్రీబీజము అండనాళమని చెప్పబడు గొట్టములోప్రవేశించును. ఎట్లన ఈగొట్టముయొక్క కొనయందు పామునాలుకలవలెనుండు చిన్న చిన్న అంచులు వ్రేలాడుచు ఎల్లప్పుడు ముందుకు వెనుకకు కొట్టుకొను చుండును. ఇట్లు కొట్టుకొనుచుండు అంచులయొక్క కదలిక వలన ఆచుట్టుప్రక్కలనుండు ప్రదేశములో ఒక విధమయిన సుడిగుండమేర్పడును. అండాశయమును పగల్చుకొని బయలుపడిన స్త్రీ బీజము ఈ సుడిలో బడి అండనాళముగుండ పోవుచుండును. ఇట్లుపోయి అది గర్భకోశమునందు జేరును. ఈ సమయమునందు స్త్రీయొక్కగర్భసంబంధమయిన అవయవములయందు నెత్తురు అధికమయి కొన్ని రక్తనాళములు పగిలి ఋతుస్రావమేర్పడును. ఎడమప్రక్కనుండు అండకోశములో క్రమక్రమముగా పెరుగుచున్న నాలుగు స్త్రీబీజములను చూడుడు. ఈ స్త్రీబీజములు తమంతట తాము పిండములు కానేరవు. స్త్రీ పురుషబీజముల సంయోగము పిండోత్పత్తికి ఆధారమయియున్నది. పటములో పురుషునియొక్క రేతస్సులోనుండు పురుష బీజములు స్త్రీయొక్క జననావయవములగుండ ఈదుకొనుచు పోవుచున్నవి చూడుడు. ఈ పురుష బీజములు స్త్రీ బీజములకంటె మిక్కిలిచిన్నవి. అతి చురుకయినవి. వీనియందు రెండు ముఖ్యభాగములు కలవు.

1 కొంచెములావుగనుండు మొదటిభాగము-తల.

2 అతిసూక్ష్మమయిన పొడుగాటి వెనుకభాగము-తోక.


ఈ తోక నిరంతరము మిక్కిలి వేగముతో నాడుచుండును. దీని సహాయము చేనీపురుషబీజములు అతి చురుకుగ ఈదుకొని పోవుచుండును. ఈ పురుషబీజములనే క్రిందితరగతి జీవులను గూర్చి వ్రాయునపుడు జీవశాస్త్రమునందు సూక్ష్మ బీజములనివ్రాసి యుంటిమి. స్త్రీ బీజములను స్థూలబీజములందురు.

విజ్ఞానచంద్రికా గ్రంథమాల, 3 వ గ్రంథము జీవశాస్త్రము 2 వ కూర్పు 128 వ పుటచూడుడు.

ఇట్లీదుకొనిపోవు పురుషబీజములు స్త్రీబీజములకొఱకై వెదకికొనుచు గర్భకోశముగుండ పోయిపోయి తుదకు ఏదోయొకటి, ఋతుస్రావమైన కాలమున అండకోశమునుండి బయలుదేరి అండనాళముగుండ వచ్చుచుండెడు స్త్రీబీజమునుచేరి దానియందుప్రవేశించి దానితో నైక్యమగును. ఇట్లైక్యము చెంద లేక పోయినపురుషబీజములన్నియు నాశము జెందును. 1ట వ పటమునుచూడుము. ఇట్లు ఐక్యమగుటచే నేర్పడినసంయుక్త బీజమేపిండమగును. ఇట్లు స్త్రీ పురుషబీజములైక్యమగుటయే పిండోత్పత్తియనబడును. ఈతరుణమున నీపిండము ఏకకణము. ఇదియే చీలిచీలి అనేకకణములయి ఒక్కొక కణమునుండి ఒక్కొక్క భాగము పుట్టి మానవ శరీమంతయు నిర్మింపబడుచున్నది.

ప్రతి అండకోశమునుండి నెలకొక స్త్రీబీజముపుట్టునని చూచియుంటిరి గదా. ఇందు ఏ స్త్రీబీజమునందైనను పిండోత్పత్తి అయినచో రెండవ స్త్రీబీజము

వెంపుమాసి నశించిపోవును. ఒకానొకప్పుడు ఇరువైపులనుండు రెండుఅండకోశములనుండివచ్చు రెండు స్త్రీబీజములును ఏకకాలమున రెండుపురుషబీజములతోనైక్యమైనయెడల రెండు పిండము ఉత్పత్తియగును. ఈ రెండును వృద్ధిపొందినచో ఇద్దరుకవలపిల్లలు పుట్టుదురు. క్రిందిపటమును చూడుడు.



2-వ పటము.

ఇదిగాక పిండోత్పత్తి కాక పూర్వము అరుదుగా స్త్రీ బీజముచీలి, కణవిభాగము నొందినట్లయిన అందు ఒక్కొకకణము ఒక్కొక పురుషబీజముతో నైక్యమయి అనేకపిండములు, ఉత్పత్తి అగుటయు కలదు. ఇట్లేర్పడి యొకానొకచో ఆఱుగురు పిల్లలు ఒక్కసారిగా పుట్టిరి. అట్టి విచిత్రమయిన కానుపునకుపుట్టిన శిశువుల పటములిందు బొందుపరచఁబడినవి. 3 వపటము చూడుము.

మనదేశమునందు సరియయిన లెక్కలులేక పోవుటచేత ఇట్టి జననములెన్నియో జరుగుచున్నను మనకు తెలియకున్నవి. కాని ఉన్నతదశయందున్న దేశముల వారందఱు వీని లెక్కలువేసియున్నారు. ఇంగ్లండు దేశములో 2,85,219 జననములలో 3,718 కవలపిల్లలు పుట్టిరి. అనగా 76½ జననములకు ఒక్కొకకవలపిల్లల జతపుట్టుచుండును.

ముగ్గురు పిల్లలు ఒక్కటిగా పుట్టుచుండుట ఇంగ్లండుదేశములో "చర్చిలు" అనునాయన 430 టిని లెక్క వేసియున్నాఁడు. ఆయన లెక్క ప్రకారము 6,000 జననములలో ఒక్కటిచొప్పున ముగ్గురుపిల్లల కానుపులు తేలెను.


నలుగురు పిల్ల లొకసారిగాపుట్టు ప్రసవములు 3,71, 126 కాన్పులకు ఒక్కటి కనపడుచున్నది.

అయిదుగురు పిల్లలుగలవి కూడనున్నవిగాని అంతగా లెక్కకురాలేదు.


ఒక సారిగా ఆరుగురు పిల్లలుపుట్టిన ప్రసవములను గూర్చి ఇద్దఱు వ్రాసియున్నారు. ఆ 1888 సం॥ లో వెస్సాలి (Vassali) అనునాతడు ఒక జననమును గూర్చి వ్రాసియున్నాడు. అందునలుగురు మగపిల్లలును ఇద్దరు ఆడపిల్లలును ఏకప్రసవమున జన్మించిరి. ఆఱుగురు పిల్లలు పుట్టిన మరియొక ప్రసవమునుగూర్చి ఆ 1903 సం॥రం మేయినెల 27 తేదీని కెర్, కుక్‌మెన్, (Kerr and Cookman) అను వారలు ఆఫ్రికాలో అక్రా (Accra) అను గ్రామమునందుచూచినట్టుగా వర్ణించియున్నారు. ఆపుట్టిన ఆఱుగురిలో అయిదుగుఱు మగపిల్లలు. ఒకతె ఆడుది. అందఱుపిల్లలును పుట్టినప్పుడు బ్రతికియుండిరి.

ఈమెకే మొదటి కానుపున నల్గురుపిల్లలును, రెండవకానుపున ముగ్గురు పిల్లలును, మూడవకానుపున ముగ్గురుపిల్లలును, నాల్గవకానుపున ఆఱుగురు పిల్లలును, పుట్టినట్టు వ్రాసియున్నారు. ఈ నాల్గవకానుపునందు పుట్టిన పిల్లలయొక్క ఫొటోగ్రాపు పటములు 3 వపటములో చూపఁబడినవి.

పయినజెప్పిన ప్రకారము ఏకప్రసవమున ఏర్పడు పెక్కుపిల్లలు వేఱువేఱుగా పుట్టినయెడల తల్లికి అపాయములేకుండ సుఖప్రసవము కావచ్చును. కాని ఒకానొకప్పుడుఈశిశువులన్నియుఒండొంటితో నైక్యమయి 4, 5 పటములలో చూపినప్రకారము వికారరూపము లేర్పడవచ్చును.




3-వ పటము.



4-వ పటము.

మొదటి నాలుగు పటములును జెల్లటుగారి ప్రసవ శాస్త్రమును బట్టి వ్రాయఁబడినవి.



5-వ పటము.

5-వ పటము చెన్నపట్టణము వైద్యకళాశాలకు సంబంధించిన ప్రదర్శనశాలలో ద్రావకములలో నిలువ యుంచబడిన యొకపిల్లయొక్క ప్రతిమ. అట్టివి అనేకములు ఈ కళాశాలలో నున్నవి. కళాశాలాధిపతిగారి యనుమతి నొంది ఎల్లవారును వీనిని చూడవచ్చును.

5-వ పటములోని పిల్లచెన్నపట్టణములో పుట్టినది. జనన మొందిన కొద్దిదినములలోనే మృతినొందెను. ఈ పటము మా మిత్రులగు రామపుదువాల్ బి. ఏ. యల్. యమ్. యస్, గారిచే వ్రాయఁబడినది.

ఇదిగాక సామాన్యముగ కన్పట్టు సృష్టివైచిత్ర్యములలో ముఖ్యమయినది మఱియొకటి కలదు.

స్త్రీబీజము పక్వమై అండకోశమును విడిచినతరువాత ఎప్పుడయినను పురుషబీజముతో నైక్యమయి పిండముగా నేర్పడవచ్చును. ఇది క్రమముగా గర్భకోశమునందు జేరినచో నచ్చట శిశువునకు తగిన పోషణగల్గి వృద్ధినొందును. కాని అకుడుగా నీస్త్రీబీజము అండనాళములో ప్రవేశింపక పూర్వముగాని అండనాళముగుండ పోవునప్పుడు గాని పురుషబీజముతో జేరి పిండోత్పత్తి నొందినయెడల నాపిండ మక్కడనే పెరిగి గర్భకోశముచేరకయే దారిలోచిక్కుకొనవచ్చును.

అండనాళములో ప్రవేశింపక పూర్వము స్త్రీబీజము పిండోత్పత్తినొంది యచ్చటనే నిలిచిపోయినచో నాపిండము గర్భకోశమునకు వెలుపలనే పెరుగును అట్టిపిండము చక్కగ వృద్ధిపొందినను అది వెలుపలకు వచ్చుమార్గములేక పొట్టలోనే పెరిగి తల్లి ప్రాణము నుతీయును.

లేదా అండనాళములో నెక్కడయినను పిండము చిక్కుకొనునెడల నిదే ప్రకారము వృద్ధి అయిన పిండమునకు వెలుపలకు వచ్చుటకుమార్గము లేకపోవును. 1 వ పటముచూడుము.

ఇదిగాక శిశువు క్రమముగా పెరిగినను తల్లియొక్క గర్భకోశమునందుగాని, గర్భమునుండి వెలుపలికి వచ్చు మార్గమునందుగాని, ఏవయినను ఆటంకములున్నచో శిశువు వెలువడుట కష్టతరము.

ఇట్టివి జాతిభేదముగల స్త్రీపురుషులకు కలుగు సంకరపు దాంపత్యములలో చాల యుదాహరణలు కనఁబడుచున్నవి.

ఎట్లన ఆజానుబాహుఁడగు ఐరోపీయునునకును మిక్కిలి పొట్టిదగు ఒకనీగ్రో స్త్రీకినికలుగు దాంపత్యమున జన్మించు శిశువు తండ్రియొక్క బీజబలముచేత పెద్దదిగా నుండవచ్చును. అట్టి పెద్దశిశువు తన తల్లియొక్క చిన్నగర్భకోశమునుండి చిన్నమార్గములద్వారా జన్మించుట దుర్లభము.

ఇట్టి స్త్రీనొకతెను నేనుండుపేటలో చిరకాలము నుండి చూచుచున్నాను. ఈమె ప్రతిప్రసవమునకును వైద్యశాలకుఁబోయి కడుపుకోయించుకొని బిడ్డనుతీయించుకొని సుఖముగ వచ్చుచుండును. ఈమెయొక్క ప్రసవములను మూడింటిని నే నెఱుగుదును. పిల్లలును సురక్షితముగానున్నారు. తల్లియు ఇంకను కనుచుపెంచుచున్నది.

ఇట్టివియే అనేకములు ప్రతిసంవత్సరమునను ఇచ్చటివైద్యశాలలలో చూచుచుందుము,

ప్రసవము కష్టముగా నుండునను అనుమానము గల స్త్రీలుముందుగనే వైద్యశాలకుఁబోయి పరీక్షింపించుకొందురు. కడపటి ఋతుస్రావమయిన తేది సరిగాచెప్పినయెడల వైద్యుడు లెక్కవేసి నీకుఫలానానెల్ల ఫలానాతేదిని ఇన్నిగంటలకు ప్రసవనమయమనిచెప్పను.అనగా కడాపటి ఋతుస్రావము కనుపించిన తేది మొదలు సాధారణముగా 280దినములు లెక్కించిన ఆనాడు ప్రసవదినమగును. ఎట్లన జనవరు 1వ తేదిని ఋతుస్రావమయినయెడల అక్టోబరునెల7వ తేది ప్రసవదినమగును

ఆ తేదినాటికి కొద్దిరోజులకు పూర్వమే అట్టి స్త్రీ వైద్యశాలకు పోయియుండును. వైద్యుడు పరీక్షించి శిశువు పరిపూర్ణపక్వ మైనదోలేదో జననమొందుటకు తగిన స్థితిలోనున్నదోలేదో. తెలిసికొనగలఁడు. ఇట్లు తెలిసికొని ఫలానా తేది ఇన్నిగంటలకు ఈమె బిడ్డను జననమొందింపవలయునని వైద్యుడు ఏర్పాటు చేసికొనును.

ఇది తన ఇష్టప్రకారము పగటిపూట ఏర్పరచుకొనును.ఏల యనప్రసవసంబంధమయిన నొప్పులువచ్చువఱకు కాచుకొని యుండవలసివచ్చినచో ఒకానొక

ప్పుడు అది రాత్రులయందు తటస్థమయిన దీపపు వెలుగున శస్త్రవైద్యము చేయుట కొంచెము కష్టముగా నుండును కావున శస్త్రవైద్యుడు కొంచె మించుమించుగా చూచుకొని తన ఇష్టము వచ్చిన దినమున శస్త్రము (ఆపరేషన్) చేయుటకు ఏర్పాటు చేసికొనును.

ఆరోజున ఆ స్త్రీని ఉదయముననే స్నానము చేయించి ఆపరేషన్ బల్లమీద వెల్లకిలగా పరుండబెట్టుదురు. పిమ్మట శస్త్రవైద్యుడు స్త్రీ యొక్క బొడ్డున కొకవైపున కడుపుపొడుగున 8 అంగుళముల కోతను వెట్టి గర్భకోశమును పయికితీసి దానిని ఆరంగుళముల కోతచే చీల్చును. వెంటనే ఇదివరకు నిశ్శబ్దముగానున్న గర్భకోశమునుండి కావుకావు మనుచు బిడ్డ పయికితన్నుకొనివచ్చును. ఈ సమయమున చూపరులు ఎట్టివారలయిననుఇట్టి సృష్టివైచిత్ర్యమునుజూచి ఆశ్చర్యపడక మానరు.

అంతటశస్త్రవైద్యుడు గర్భకోశమునందు శేషించియుండు మావి మొదలగు పదార్థములను తీసివేసి చక్కగతుడిచి గర్భకోశమును, పిమ్మట పొట్టను అవలీలగ కుట్టివేయును.


ఇట్లు ప్రసవమునొందిన తల్లియు జన్మించిన శిశువును లేశమయినను సంకటమునొందక సురక్షితముగానుందురు. నేను చూచినంతవఱకును విన్నంతవఱకును శస్త్రవైద్యుడు తరుణమాదు ఈ ఆపరేషను చేసినచో అపాయము ఎంతమాత్రమును మాతాశిశువులకు కలుగనేరదని దృఢపర్చగలను.

పరికించిచూడుడు. ఇతరదేశములందు అనేకులు స్త్రీలును పురుషులును ఇట్టి వైద్యమును గ్రహించి లెక్కలేని ప్రజల ప్రాణములను కాపాడుచున్నారు.

మనదేశములోనో, ఇంతటి ముఖ్యమైన వైద్యశాస్త్రమును ఎఱుకలపాపిచేతికిచ్చి అనేక ప్రాణముల కోలుపోవుచున్నాము. మన ఘోషాపద్ధతుల ననుసరించి మన దేశమునందలి తల్లులకు నావైద్యులు ఎంతయగత్యమో వేరుగ వ్రాయనక్కరలేదు,

తల్లుల దుర్బలత్వమన్ననో అతి బాల్య వివాహాది దురాచారములచే తరతరములను హెచ్చుచున్నది. చిన్న చిన్న తల్లులు పెద్ద పెద్ద బిడ్డలను కనవలసి వచ్చుచున్నది. ప్రథమ ప్రసవమున మరణములధికమగుచుండుటయే దీనికి నిదర్శనము. కావున మంత్రసానితనముచేయుటయనునది ఒక లోపముగా నెంచక, నీచముగానెంచక దేశహితము గోరువారు తమ ఆడు బిడ్డలకు చక్కగ విద్య గరపించి గొప్ప గొప్ప శస్త్రవైద్యులనుగాజేసి అనేకప్రాణములను కాపాడుట విధియైయున్నది.

జగన్నాథాలయము.



శ్లో. హర త్వం సంసారం ద్రుతతరమసారం సురపతే
హర త్వం పాపానాం వితతిమపరాం యాదవపతే ।
అహో దీనానాథం నిహితమచలం నిశ్చితపదం
జగన్నాథః స్వామీ నయనపథగామీ భవతు మే ॥

జగన్నాథము మహాక్షేత్రములలో నొకటిగ వన్నెకెక్కినది. పుణ్యక్షేత్రములందు మహాక్షేత్రములు శ్రేష్ఠములు. మహాక్షేత్రములందు వర్ణభేదములేక జనులందఱును దేవుని బూజింపనోపుదురు. జగన్నాథమునందు భూదేవులు బ్రాహ్మణేతరుల హస్తములనుండి ఈశ్వరప్రసాదమును గ్రహింతురు. స్వామి ప్రాకారమునందు వర్ణాశ్రమధర్మములు లేక యాత్రికులు కలిసి ప్రసాదమును స్వీకరింతురు. ఈ యాచారము భాగవతోత్తములకు భగవంతుని సర్వసమత్వమును బ్రకటించుచున్నది. జనులకు సోదరభావమును బోధించుచున్నది. స్వామియన్వర్థనామమును దెలుపుచున్నది. ఈక్షేత్రము పవిత్రతమంబై యాత్రికానివహంబుల నాకర్షించుచున్నది.

స్థలపురాణములో జగన్నాథస్వామి 318 సం॥ లో వెలిసినటులు చెప్పఁబడినది. కాని రక్తబాహుని క్రూరత్వమువలన జనులు దమయిండ్లనువదిలిపోయిరి. విగ్రహము చిలుకసముద్రములో దాచఁబడినది. నూటయేబది యేండ్లకుఁబిమ్మట నొకహిందూపాలకుడు పరరాజులఁబాఱఁదోలి విగ్రహమునుఁబ్రతిష్ఠించెను. గర్భాలయములో నాకారవిహీనములైన శ్రీకృష్ణసుభద్రాబలదేవుల విగ్రహములుగలవు. విగ్రహాకారమును, వర్ణభేదాభావమును, నిచ్చోట బౌద్ధధర్మవ్యాపకమును సూచించుచున్నవి. కొన్నిగ్రంథములందు జగన్నాథస్వామి బౌద్ధావతారముగ వర్ణింపఁబడెను. పురాణములు దేవాలయము అనంగభీముని చేఁ గట్టింపఁబడినటులు వ్రాసినను గంగవంశజుఁడైన చోడునిచేఁ బంౘ్రెండవశతాబ్దమునందుఁ గట్టింపఁబడినదనుటకు మంచినిదర్శనములుగలవు. ప్రాకారముల నడుమనుండుస్థలము చతురశ్రముగనుండి 630 అడుగులుపొడవును 652 అడుగులునిడువును గలిగియున్నది. దీనికినడుమను 20 అడుగులయెత్తైన ప్రాకారముగలదు. దానిలో 120 దేవాలయములుగలవు. జగన్నాథస్వామిదేవాలయము 192 అడుగుల యెత్తుగలిగి చిత్రవిచిత్రమైన ప్రతిమలచే నలంకరింపబడుచున్నది. సింహద్వారమునకుముందు ఏకశిలాధ్వజస్తంభముగలదు. ఇది కడురమ్యముగనుండును. గర్భాలయమునంటి నాలుగుకూటములుగలవు ఇవి దేవారాధనమునకు మహోత్సవములకు నుపయోగింపఁబడుచున్నవి. స్వామి కనేకోత్సవములు చేయబడును గాని జ్యేష్ఠమాసములోఁ జేయబడు రథోత్సవము గడుఁ బ్రసిద్ధిగాంచినది. ప్రధానరథము 45 అడుగులుఎత్తును 35 అడుగులు చతురశ్రమునుగలిగియుండును. రథమునకు 7 అడుగులఎత్తుగల 16 చక్రములుగలవు. లక్షలకొలదిజను లమితోత్సాహముతోను భక్తిశ్రద్ధలతోను మైలుదూరమునందున్న స్వామిమందిరమునకు దీనినీడ్చుకొనిపోదురు. జనసంకులమువలనఁ బూర్వము జనులు రథముక్రిందపడి చనిపోవుటసంభవించుచుండెను గాని యిపుడట్టియపాయముల కవకాశము లేదు.

ఖురదారాజాగారు దానికి ధర్మకర్తలు. అర్చకులు పండాలనఁబడుదురు. దేశదేశములందును వీరి దూతలు గలరు. వారు యాత్రికులనుఁ దోడ్కొనివచ్చి వారినుండి విశేషధనమును స్వీకరించుచున్నారు. దేవాలయమువలన సంవత్సరమునకు 7 లక్షలరూప్యములకధికమైన యాదాయము వచ్చుచున్నది. ఇది దేవసేవకులకును మిగిలినధర్మకార్యములకును వినియోగింపఁబడుచున్నది. సేవకులసంఖ్యకును వృత్తులకును మితిలేదు. నిర్ధనులైనయాత్రికుల సహాయార్థమొక రక్షకమూలధనము స్థాపింపఁబడినది. దానికి దొరతనమువారును గొంతసొమ్మునిచ్చుచున్నారు. జనసమ్మర్దమువలన విశూచిమొదలగు అంటుజాడ్యములేర్పడి యాత్రికులనేకులు నశించుచుందురు. కాని యిపుడు శ్వేతగంగాకాసారములోని నీటిని శుభ్రము చేయుటవలనను వైద్యశాల నేర్పఱచుటవలనను రోగోపద్రవము కొంతతగ్గినది. జగన్నాథములో ననేకములైన తటాకములు గలవు. వానిలో ననేకములైన పెద్దతాబేలులుగలవు. ఈపట్టణములో 50,000 జనులు గలరు. జనులు ఓఢ్రులు మాటలాడునది ఓఢ్రభాష. సముద్రతీరమునందుండు భాగ మారోగ్యకరముగ నున్నను మిగిలినస్థలములందనారోగ్యకరముగ నుండును. ఇండ్లువిశేషముగ కలపతో గట్టఁబడినవి. యాత్రికుల రాకపోకలవలన జగన్నాథపురము వృద్ధిఁజెందుచున్నది. దీనికిఁగొన్నిసంవత్సరములకుముందు రైలుమార్గమేర్పడినది.

ఆంధ్రపత్రిక.

ఈపత్రికను ప్రారంభించి 19 మాసములేయయినను ఆంధ్రదేశపత్రికలలో నగ్రగణ్యమయిన స్థానము నలంకరించుచున్నది. సంవత్సరాదిసంచిక నుచితముగఁ జందాదారులకిచ్చుటయను గొప్ప ఉద్యమమునకు సమకట్టి నెట్టిజయమునుగాంచినది నీసంచికనుంజదువు మహాజనులె సాక్షీభూతులు. ఈపత్రికయందన్నివిషయములు చర్చింపబడును. అందివి ముఖ్యమైనవి.

విదేశవార్తలు, స్వదేశవార్తలు, వింతలు, వినోదములు,
రాజ్యాంగవిషయములు, పరిశ్రామికోద్యమములు,
సంఘమతసంస్కరణములు, మనపురోవృద్ధికిమార్గములు,
రసవంతమయినకథలు, నవ్వునుపుట్టించు హాస్యములు.

ఈప[illegible]ములయిన యభిప్రాయములను వెల్లడించుచు నిష్పక్షపాతబుద్ధితో నడుపబడుచున్నది. ఆంధ్ర మహా[illegible]హించి వ్యాసములనువ్రాయుచున్నారు. ప్రతిఆంధ్రుఁడును వారవారము తప్పక చదువవలసినదీ వార్తాపత్రిక. [illegible]ను చదువుటకై విపరీతమయిన తక్కువధరను చందాగానేర్పఱచితిమి. సం ౧ కి చందా 2-2-0 లు మాత్రమే. ప్రకటనల నీయగోరువారికి ప్రత్యేకధరలు తెలుపబడును. క్రొత్తసంవత్సరపు చందాదారులకు ఈసంచిక నుచితముగ పంపబడును.

చిరునామా:—
మేనేజరు.
ఆంధ్రపత్రిక, ఫోర్టు, బొంబాయి.

స్త్రీవిద్యాప్రశంస.

(ఉ॥ నారాయణాంబగారిచే వ్రాయఁబడినది.)

క. చదువఖిల సంపదలకును, సదనము సదసద్వివేక సాధనమగుటన్ ।
జదువెరుగనట్టి మనుజులు, పదయుగళముతోడి వింత పశువులె తలఁపన్. 1

తే-గీ. జ్ఞానమున కాటపట్టును గౌరవమున, కాకరంబును సిరులకు నాశ్రయంబు
బగమపదమునకును రాజపథముగాన, చదువునకుసాటి సంపద జగతిగలదె. 2

తే-గీ. మనుజులం జనసాహాయ్యమున సులువుగ, ధనములనెఱింగి వానిగైకొనెడుభాతి
సుకరముగ జ్ఞానధనమెఱింగిగొనవచ్చు, నమ్ముఁడెల్లరు విద్యాంజనమ్మువలన. 3

తే-గీ. నయనములకు నగోచరమయినయట్టి, వానిగనవచ్చు గనవచ్చు వాక్కునకును
మానసమున కగోచరమైనవాని, ముజ్జగముల విద్యానేత్రమూలమునను. 4

క. కావున విద్యానేత్రము, లేని మనుజులెల్లనంధు లేయనవచ్చున్
దాననొక లేశమాత్రం, బైనను సంశయము నొందఁ బనిలేదెందున్. 5

సీ. అజ్ఞాన మనెడుగాఢాంధకారమునకు, నూహింప విద్య చంద్రోదయంబు
వ్యామోహమనెడు మహారణ్యమునకును, భావింపగా విద్య దావవహ్ని
పాపంబులని యెడు పర్వతపంక్తికిఁ, జర్చింప విద్య వజ్రాయుధంబు
సంఘదురాచార సంఘమనెడు హస్తి, కరయంగ విద్య మహాంకుశంబు
తే-గీ. రోషలోభాదులను ఘోరరోగములకు, నాత్మఁబరికింప విద్య దివ్యౌషధంబు
శాత్రవవ్రజమను మేఘసంఘములకుఁ, బరిగణింపగ విద్య ప్రభంజనంబు. 6

సీ. చదువెఱింగినవారె సదమలహృదయులు, చదువెఱింగినవారె సాధుజనులు
చదువెఱింగినవారె సద్ధర్మనిరతులు, చదువెఱింగినవారె సత్యపరులు
చదువెఱింగినవారె సకలమర్మజ్ఞులు చదువెఱింగినవారె జ్ఞాననిధులు
చదువెఱింగినవారె జనలోకపూజ్యులు, చదువెఱింగినవారె సకలహితులు
తే-గీ. చదువెఱింగినవారె యైశ్వర్యయుతులు, చదువెఱింగినవారెసో [illegible]రమతులు
మహిని జదువని శుద్ధపామరులు [illegible]క్షి వృ, ఖరులు వానరులు [illegible] తోత్సాహముల్ [illegible]గారు. 7

క. బహుళజ్ఞానప్రపమును, నిహపరసాధనమునార్య హితమగు [illegible]మునందున్న
మహిమ గణుతింపఁ దరమే, తుహినకరాంకాహితల్పభద్రు హీనులకైనన్. 8

చ. సమముగ నెల్లవారలకుఁ జాలఁగఁ గల్పకమట్లు కోరికల్
సమకుర జేయుచున్ సకల సౌఖ్యము లిచ్చును విద్య తల్లినాన్
రమణుల కద్ది వద్దనెడు రాక్షసనీతిని నమ్మరాదుగా
కమృతము హాయి యొక్కరికి హానిమఱొక్కరికిం బొనర్చునే. 9

శ్రీబొంబాయిగవర్నరుగారు.



Sir George Syndenham Clarke,
G. C. M. G., G. C. I. E.

శ్రీచెన్నపురిగవర్నరుగారు.



Sir Arthur Lawley.
G. C. I. E., K. C. M. G.

శ్రీ నిజాముగారు.




H. H. Asaf Jah Muzuffar-ul-Mamalik Nizam-ul-Mulk Nizam-ul-Doula
Nawab Mir Sir Mahabub Ali Khan Bahadur Fateh Jung.
G. C. S. I., G. C. B.

శ్రీబరోడా మహారాజుగారు.



H. H. THE MAHARAJA SIR SAYAJI RAO GAIKWAR.

బరోడా మహారాజుగారి రాజమందిరము.



Nazir Bagh, Baroda.

ఆంధ్ర భాషా ప్రశంస.

(మ-రా-రా-శ్రీ, నాగపూడి-కుప్పుసామయ్య బి. ఏ., గారిచే వ్రాయఁబడినది)

పరమపావనంబులగు పుణ్యక్షేత్రంబులకును బుణ్యనదులకును నాకరంబగు దక్షిణహిందూస్థానమందొప్పారు దేశభాషలలోఁ గరంబురమ్యంబగు తెలుఁగుభాషనుగూర్చి కొంతప్రశంసింపఁ బూనినాఁడను. ఈభాష తొలుతనెట్టి దశయందుండెననియుఁ గాలక్రమంబున దీనికెట్లు మార్పులుగలిగెననియు సంగ్రహంబుగను సహేతుకంబుగను విచారింతము.

శ్రీశైలము, కాళేశము (కాళహస్తి), దాక్షారామము. ఈమూడు శివలింగముల నడుమనుండు దేశము కావున దీనికిఁ ద్రిలింగమని పేరు కలిగెననియుఁ, దొలుతదీనిని నిశంభుఁడను రక్కసుఁడు పాలించుచుండెననియుఁగాకుళవంశజుండగు సుచంద్రునిసుతుఁడాంధ్రమహావిష్ణువను రాజు వానింజంపి యారాజ్యము నాక్రమించుకొని గోదావరీతీరంబున రాజధాని యేర్పఱచుకొని పాలించెననియు నాఁటఁగోలె నీదేశంబునకాంధ్రమను పేరు కలిగెననియు, నీదేశంబున వ్యవహరింపఁబడు భాషకును ద్రిలింగము, ఆంధ్రము, అను పేళ్లు కలిగెననియుఁ బెద్దలు చెప్పుదురు. త్రిలింగశబ్దమే 'తెలుఁగు' అనియుఁ 'దెనుగు' అనియు నైనది.

ఈశబ్దమునకు వ్యుత్పత్తులన్యంబులు కలవనియొక విద్వాంసుని వలన నే నెఱింగితి వానినిటఁ దెలిపెద.

"అనంతంధారయత్యేష దేశశ్శైలాకృతింతతః।
అనంతధ్రస్సఏవాంధ్రః పరోక్షేణేంద్రవత్స్మృతః॥

దీనికర్థము:—శైలరూపంబుననుండు ననంతుని నీదేశము ధరించియున్నకతంబున దీనికనంతధ్రదేశమను పేరుగలిగె. అదియే అంధ్రమని చెప్పంబడు. ఇంద్రునికిఁ దొలుత "నిదంద్రుఁ"డని పేరొదవె. దేవతలు పరోక్షప్రియులుగావున "నింద్రు" డనియతనిం బేర్కొనిరి. అట్లులే "అనంతధ్ర" శబ్దమునకు "అంధ్రము" అను పేరుకలిగె. దీనికిశ్రుతిః:—

"సఏతమేవపురుషం బ్రహ్మతతమమపశ్యదిదమదర్శమితి॥ తస్మాదిదంద్రోనామేదంద్రోహవైనామతమిదంద్రం సంతమింద్రమిత్యాచక్షతే పరోక్షేణ పరోక్షప్రియాఇవహి దేవాః॥.

అనియైతరేయోపనిషత్తు ప్రథమాధ్యాయము తృతీయఖండము చివరనున్నది.

"పరోక్షేణ పూజ్యత్వాత్ ప్రత్యక్షనామగ్రహణభయాత్ ॥" అని శ్రీశంకరాచార్యులవారు భాష్యము చేసియున్నారు.

"సహస్రాస్తిలవద్గావస్సంతి యత్రసహస్రశః। సదేశస్తిలగుర్నామతతోఽసౌయజ్ఞియస్స్మృతః"॥

దీనికర్థము:—తిలలచందంబున రసవంతంబులై గోవులు వేన వేలుగా నేదేశంబునఁ జెన్నారునో యాదేశము "తిలగు" దేశమనిచెప్పఁబడును. కావున నీదేశము యజ్ఞార్హమైనదిగా నెన్నఁబడుచున్నది. ఈత్రిలింగదేశమున నాదికాలమునుండి గోవులు మెండై దధిక్షీరఘృతంబులఁ బెల్లుగానొసంగుచున్న కతంబున నిది యజ్ఞంబులు చేయుటకనుకూలమైనదని పూర్వులు భావించి వానిని సలుపుచుండిరి. "తిలగు" శబ్దమే "తెలుగు" అనిమార్పుచెందినది.

ఈ దేశమందలి యితరభాషలకుంబోలెఁ దెలుగునకును మూలము సంస్కృతము అయినను "దేశభాషలందుఁ దెలుఁగులెస్స" యనియీభాష ప్రసిద్ధిఁగాంచెను. ఈభాషయొక్క సౌకుమార్యమును గాంచి దీనిని పాశ్చాత్యులు "Italian of the East" అని పేర్కొందురు.

ఒక దేశమున జనులున్నత పదవింజెందవలయునేని యాదేశమున వ్యవహరింపఁబడు భాషయున్నత పదవింబొందవలయు. భాషయున్నతదశకు వచ్చుటకుఁ గవులుత్తమగ్రంథంబులను వ్రాయుటయు వానిని జనులును మహీపతులు నాదరించుటయుఁ గారణము

లు. ఈ రెంటియందును రెండవదియే ప్రధానము. ఎట్టి గ్రంథములుత్తమములనిన జనులకు మేలొన గూర్పఁదగినవియే యని చెప్పవలయును. ఏగ్రంథంబులను జదివి తదుక్తరీతుల ననుష్ఠించినచో జనులైహికాముష్మికసుఖంబులఁ దొల్లిటికంటె నెక్కుడుగాఁ జెందుదురో యవియే యుత్తమగ్రంథంబులు. రాజ్యపాలన క్రమము, సత్ప్రవర్తనము, ధర్మసమాచరణము, వస్తుసంపదలు లోనగువానివలనఁగలుగు సుఖంబులైహికంబులు. ఈశ్వరభక్తిచే లోకాంతరంబులఁ గలుగు ననిశ్రుతులవలన వినంబడుసుఖంబులాముష్మికంబులు.

ఈ దేశంబున నన్నియుత్తమగ్రంథంబులును దొలుత సంస్కృతభాషయందే రచింపఁబడినవి ఐహికాముష్మికసుఖంబులనొసంగనోపుగ్రంథంబులుసంస్కృతభాషయందు సాంగంబులగు వేదంబులును స్మృతిసూత్రంబులును నితిహాసపురాణాదులును ధర్మశాస్త్రంబులు మున్నగునవియు లెక్కకు మిక్కిలియై వెక్కులుగలవు. వానిలో శ్రీరామాయణమును మహాభారతమును సమస్తధర్మములను బోధించుంగావున బహుకాలమునకుఁ బూర్వము ధరణీనాథులు భాషాభిమానంబు పూని గొప్పకవులచేవాని నాంధ్రీకరింపఁ జేసిరి. రాజమహేంద్రవరాధీశ్వరుండగు రాజరాజనరేంద్రుండు మహాకవియగు నన్నయభట్టుం బ్రార్థించి యతనిని మహాభారతము నాంధ్రీకరింప నియమించిన నతండు మూడుపర్వములు వ్రాసి యశశ్శికాయుఁడయ్యె. పదంపడి మనుమసిద్ధిభూపాలుఁడు "మామ" యని పిలుచుచుండిన తిక్కనసోమయాజిచే భారతమును బూర్తి సేయించె. పోలయవేమరెడ్డి ప్రార్థనసంగీకరించి ప్రబంధపరమేశ్వరుఁడను బిరుదుగాంచిన యెఱ్ఱాప్రెగ్గడ హరివంశము రామాయణమును లక్ష్మీనృసింహపురాణమును నాంధ్రీకరించెను. రామాయణమును భాస్కరుఁడు రంగనాథుఁడు మొదలగు కవీశ్వరులు భాగవతమును భక్తిరసప్రధానంబుగ బమ్మెరపోతనార్యుఁడును దెనుఁగున రచించిరి. ఇంకనుఁ బెక్కండ్రు కవులక్కాలంబునఁ బురాణకథలను దెనుఁగుచేసి యశంబుఁగాంచిరి.

ఈ యాదికాలంబున మేదినీశులు కవీశుల నెంతయు గారవించుచు నాదరంబున వారింబోషించుచు వారిచే సంస్కృతమునుండి పురాణేతిహాసంబుల నాంధ్రీకరణముగావించుచుండిరి. కావున నప్పటికవినాథులు సంస్కృతాంధ్రభాషలయందసమానపాండిత్యముకలిగి కావ్యనిర్మాణకౌశలంబునఁగడుఁ బేరుగాంచి తఱుచుగా నీతిబోధకంబులును భక్తిదాయకంబులును నగు గ్రంథంబులను వ్రాయుచువచ్చిరి కాని కేవలపండితజనహృద్యంబులగు కావ్యంబులను వ్రాయరైరి. ఆకవిపుంగవులు జాతీయములగు నాంధ్రపదములను బహుళముగాను సంస్కృతపదములను విరళముగాను వాడుచువచ్చిరి. సంస్కృతమును బ్రయోగించునపుడును దఱుచుగా దీర్ఘసమాసములను సప్రసిద్ధములగునై ఘంటుకపదములను బ్రయోగింప రైరి.

వర్ణనలు సేయవలసివచ్చినపుడును మనోహరములును సుప్రసిద్ధములునగు నలంకారములనే చేకొనిరి. తాముజనుల కెఱింగింపఁబూనుకొన్న విషయంబులను రసవంతంబులును మృదుమధురపదకలితములును నగు పలుకులతో సులభశైలిని జెప్పియున్నారు. కావున వారిగ్రంథంబులు సకలజనస్తవనీయంబులై చదువఁజదువ మనంబునకు మేరమీఱిన సంతసంబుఁ గలిగించు.

కేవలానందదాయకంబులగు కావ్యంబులను దొలుత నాంధ్రంబునరచియించిన కవులలో ముఖ్యుఁడు శ్రీనాథుఁడు. ఇతఁడు రాజమహేంద్రవరము కొండవీడు సీమలనేలుచుండిన పంటకులప్రభువుల నాశ్రయించివారి మన్ననలువడసి శృంగారనైషధమును కావ్యమును గాశీఖండము భీమఖండము లోనగుపురాణంబులను రచియించెను. ఇతని కవిత్వము సంస్కృతమధికముగాఁ బ్రయోగింపఁబడి యునికిఁ...

(2) అమృతాంజనము:—యం కుప్పుస్వామి శెట్టిగారు. ఎం. ఏ., కావలి, నెల్లూరు, అమృతాంజనః తలనొప్పిని మిగిలిన నొప్పులను వెంటనే మాన్పినది.

మిక్కిలి ప్రౌఢముగానున్నను రసవంతమై సహృదయంగమంబై యుండును.

అనంతరము కొంతకాలము చనఁగా దక్షిణహిందూస్థానము నేకాతపత్రంబుగా మహావిభవముతోఁ బరిపాలించిన కృష్ణదేవరాయలు రాజ్యభారమును వహింప నతఁడు గీర్వాణాంధ్రభాషలయం దసమాన పాండిత్యముకలవాడగుటం జేసి యనేకకవీశ్వరులను దనయాస్థానంబునఁ జేర్చి వారిచేఁ బ్రబంధంబులు రచియింపించెను. వీరిలో మనుచరిత్రమును రచించిన యల్లసాని పెద్దనయుఁ బారిజాతాపహరణమును వ్రాసిన ముక్కుతిమ్మనయుఁ బ్రముఖులు. వీరు కథలను మాత్రము పురాణములనుండికైకొని తమయిష్టము చొప్పున వర్ణనలులోనగు వానింగల్పించి కాళిదాసాది సంస్కృతకవులువ్రాసినకావ్యములచందంబునఁ దమ ప్రబంధంబులను సరసకవితాప్రాగల్భ్యము నివ్వటిల్లఁ బండితజనైకవేద్యంబులగు నటుల నిర్మించిరి. కృష్ణదేవరాయలకాలములో నీకాలమునందుఁ బోలె దేశమునందుఁ గలహములు లేక నెమ్మి యలవడియుండని కతంబున నానృపాల చూడామణి పలుమాఱును దురుష్క ప్రభువులతో యుద్ధమొనర్చుచు వారియాటోపమును గీటునం బుచ్చుచుండియు నతఁడు దేశభాషయం దత్యాదరము గలవాఁడై "భువనవిజయ" మను తనసభలో నవకాశము కలిగినపుడెల్లను విద్వాంసులను గవీశ్వరులనురప్పించి విద్యావినోదంబులు సలుపుచుండె. ఇట్టులెయాంధ్రదేశమును బాలించుచుండిన యితర రాజులును విద్యాభిమానులై పండితులను బోషించుచుండిరి. ఈకాల మందలి కవులు మనోజ్ఞము లగుకావ్యరత్నములను బ్రౌఢశైలినిరచియించి మెప్పుఁగాంచిరి. ఈకవు లన్యదేశభాషాపదములను దమకావ్యములలోఁ జేర్ప నారంభించిరి.

మధ్యమకాలమునకుఁ దరువాతఁ బ్రభుసమాదరణము తక్కువ కాఁగా నుత్తమగ్రంథనిర్మాణము దక్కువయయ్యెను గాని కవులు తమకిష్టము వచ్చినచొప్పునఁ గావ్యంబులను వ్రాసిరి. ఈకాలమునఁ బొడమిన కావ్యంబులు ప్రాయికముగా శృంగారరసైక ప్రధానములును శ్లేషయమకాది కేవల శబ్దచిత్ర పూరితములును నర్థగాంభీర్య విధురములునునై యున్నవి. ఏ కావ్యంబునందుఁ జూచినను వర్ణనలును గథా సరళియు నొక్కతీరుననే యుండును. గ్రంథాది యందిష్టదేవతా ప్రార్థనము, సంస్కృతాంధ్ర కవి స్తుతి, స్వప్నవృత్తాంతము, కృతినాయక వంశాభివర్ణనము, షష్ఠ్యంతములు, పురవర్ణనము, చాతుర్వర్ణ వర్ణనము, ఋతుకానన పర్వత సరిత్సరోవర విరహదాత్యాది వర్ణనములును సావసరంబుగనో యనవసరంబుగనో యొక్కరీతిని తమ గ్రంథంబులఁ జేర్చి రచియింపఁబడి యునికిం జూడమనంబున కింపుఁ బుట్టింపకున్నది. కొందఱు రసాభాసముగ నేవయొ దవునట్లు వర్ణనలు సేయఁదొడఁగిరి.

ఇప్పగిది నీదేశపు నృపతులు వెల్లుగా భాషనాదరింపనికతంబునను బ్రాచీనగ్రంథపరిశోధనము లేమిం జేసియు నన్యదేశ విద్వాంసుల గ్రంథంబులఁ గాంచు సందర్భము పొసఁగని కారణంబునను మన భాషయందుత్తమగ్రంథంబు [illegible] బొడమకుండె. ఇట్టి దశలో సర్వవిధములను [illegible] హిందూదేశమునకు మేలుకలిగింపఁ గోరి సర్వేశ్వరుం డనుగ్రహించిన చొప్పున నీదేశంబు నాంగ్లేయులు స్వాధీనము చేసుకొని తమరాజ్యమును దిరంబుగ నిందు స్థాపించిరి. వీరు సకలకలాశాలల నేర్పఱుచుటకు మున్ను తెలుఁగు భాషను లుప్తము గాకుండఁ గాపాడినమహాత్ముఁడు సి.పి.బ్రౌన్ దొర యని వేనోళ్లఁ జెప్పవలసి యున్నది.

అతఁడాంగ్లో దేశమున జన్మించి రాజ్యతంత్రంబు నడుప నీ దేశంబునకు వచ్చినవాఁడయ్యుఁ దెలుఁగు భాషయందత్యంత మభిరుచి కలిగి యనేకకావ్యము

లను బండితులయొద్దఁ జదివి చక్కని సాహిత్యముల వఱచుకొనియెను. ఇతఁడు తన ధనమును మెండుగా వ్యయము చేసి మనుచరిత్ర, వసుచరిత్ర, విజయ విలాసము మొదలగు కావ్యములకుఁ బండితులచే వ్యాఖ్యానములను వ్రాయించుటయే కాక యనేక గ్రంథములను శిథిలము లగు తాళపత్రములనుండి చక్కని కాగితములపై లిఖింపించి దొరతనమువారి కొసంగిన వారు. వానిని "Oriental Library" అనంబడు ప్రాచీనలిఖిత గ్రంథభాండాగారంబునఁ జేర్చి పదిలముగా నుంచి యున్నారు. ప్రతిపుస్తకమునందును బ్రౌన్‌దొర యింగ్లీషు భాషయందు గ్రంథవిషయమును గూర్చి యొక యుపోద్ఘాతమును స్వహస్తముతో వ్రాసి యునికిం జూడ నీతని భాషాభిమానంబును నోపికయును దేటపడఁగలవు. ఇతఁడు గ్రంథములను విశేషప్రయాసముతో సేకరించి పదిలపఱుపకున్నఁ బెక్కుపొత్తంబులుత్పన్నంబులై నామమాత్రావశిష్టములై నష్టములై యుండును గావున నితఁడు మన భాషకొనర్చిన మహోపకారమును నాంధ్రదేశపు జను లెన్నఁడును మఱువఁజనదు.

ఆంగ్లేయప్రభువులు మనదేశంబునఁ దిరంబుగ నెలకొనిన యనంతరము క్రమక్రమంబుగ విద్యాశాలలేర్పఱిచి యుత్తమగ్రంథంబుల బఠనీయములుగా నియమించి వానిని విద్యార్థులకుఁ గఱపుటకై పండితులను నియమించి దేశభాషలం బోషింప సమకట్టిరి. ఇక్కరణిని వెండియు మనప్రభువులు దేశభాషల యభివృద్ధికై యుద్యమించిన కతంబున నాంధ్రభాషయు నిద్రావస్థనుమాని జాగ్రదవస్థంబూనియున్నది. ఇక్కాలంబునఁ బెక్కండ్రు దేశభాషయందుఁ బ్రేమగలవారై మునుపాంధ్రంబున లేని గద్యప్రబంధములు, నాటకములు, మొదలగువానిని రచియించుచు దేశభాషాభివృద్ధికై జను లెఱుంగవలసిన యుపయుక్తములగు ననేకాంశంబుల నొప్పారుపత్రికలను బ్రకటించుచు మనభాషకును దేశమునకును బెక్కుచందంబుల మేలుకలిగింపఁ బాటుపడుచున్నారు. కొందఱు దేశాభిమాను లాంగ్లేయగ్రంథములయందలి ప్రకృతిశాస్త్రంబులు మున్నగువాని నాంధ్రీకరించి గ్రంథములను బ్రకటించుట స్తవనీయంబై యున్నది. ఇప్పుడిప్పుడు కొందఱు స్త్రీలును దాము విద్యావతుల గుటవలనఁ గలుగు ప్రయోజనములం బరికించి విద్య నేర్చి యితర స్త్రీలకును దామెఱింగినవానిని గ్రంథముల మూలంబుగను వార్తాపత్రికలమూలంబుగను దెలుపుచున్నవారు.

నేటికాలపుఁ గవిత్వమునఁజూపట్టు గుణాగుణంబులు విమర్శింప నిట నవకాశము చాలమిచే దానిని మానినాఁడను.

ఇప్పగిది నిప్పుడు మనభాషకయి దేశజనులు బద్ధాదరులై పరిశ్రమముచేయుచు నుపయుక్తములగు విషయములఁ దెలుపుగ్రంథంబుల వ్రాయఁదొడంగిన వారు. కాని యేకారణంబువలననో మన (university) సకలకలాశాలాధ్యక్షులు దేశభాషలదెస విముఖులై పరీక్షలకీభాష లవశ్యపఠనీయంబులుకావని తీర్మానించిరి. ఈసభయందస్మద్దేశీయులు పెక్కండ్రుండియు వారలే దేశభాషాభిమానంబు లేక యిమ్మెయి నిర్ణయింపఁబూనుటకరంబు శోచనీయంబై యుండెడి. ఇఁకను మనభాషచేపట్టనధిపులు లేక వెండియు నొఱగునోయనిసందియపడవలసియున్నది. అయినను మన దేశంబున మహనీయులు దేశభాషలవలనఁ గలుగు ప్రయోజనముల లెస్సగా నెఱింగినవారగుటచే నాంధ్రంబునఁ బెల్లుగా గ్రంథంబులను నిర్మించుచుఁ బత్రికలఁ బ్రకటించుచు సరసంబగు నీభాషాయోషం బోషింతురని నెమ్మనమ్మున నమ్ముచున్నాఁడను.

---

(4) అమృతాంజనము:—పరబ్రహ్మశాస్త్రిగారు, తహశీల్ దారు, అమృతాంజనము వలన తలనొప్పి వెంటనే మాయమయినది.

ఔరంగజేబు తన గురువునకు వ్రాసిన యుత్తరము.

బాలురకు నేర్పవలసిన విద్యావిధము.

(మ-రా. రా-శ్రీ, కే. వి. లక్ష్మణరావు, ఎం. ఏ., గారిచే వ్రాయఁబడినది.)

ఔరంగజేబు నెడల నెన్ని దుర్గుణము లున్నను ఆతఁడు గొప్ప విద్వాంసుఁడని చెప్పకతప్పదు. అతనికి భాషాపాండిత్యమును, లౌకిక వ్యవహారజ్ఞానమును, దూరదృష్టియుఁ గలవు. అతని యక్షరములు ముత్తియములవలె ముద్దులు మూటఁగట్టుచుండెను. తన యొద్దకుఁ బంపఁబడిన ముఖ్యమైన యర్జీలకన్నిటికిని, అతఁడు స్వహస్తముతో బ్రత్యుత్తరములు వ్రాయుచుండెను. ఇతనికి చిన్ననాఁడు చదువుచెప్పిన ముల్లా సాలె అను నతఁడొకప్పుడు తనకు గొప్పయుద్యోగమిమ్మని యర్జీ పంపఁగా, అందుకు బాదుషహా ఈక్రింది విధమునఁ బ్రత్యుత్తర మంపెను.


"మీరు నాకు అనావశ్యకమైనట్టి అరబ్బీభాష నేర్పుటయందుఁ బెక్కుసంవత్సరములు నిరర్థకముగ గడిపి కోమలమైన నాబుద్ధిని, తీక్ష్ణమైనట్టి నాస్మరణశక్తిని వ్యర్థపుచ్చితిరి. జీవితమునందెన్నఁడును ఉపయోగపడని భాష రాజపుత్రులకు నేర్పుటకు పది పన్నెండు వత్సరములు వెచ్చించుటయు, ఆభాషయందు నన్ను వైయాకరణిగను, ధర్మశాస్త్రజ్ఞునిగను, చేయ యత్నించుటయు నెంత హాస్యాస్పదములు. ఉపయోగమైన విద్యలును జ్ఞానమును బాలకులకు వారివారి బుద్ధి ననుసరించి చిన్ననాఁడు నేర్పుటయందు కాలముఁ గడుపుటకు మాఱుగా మాగురువులవారగు మీరు మా బాల్యమును వ్యర్థపుచ్చిరికదా? అయ్యో! భూగోళజ్ఞానమా ఏమియును లేదు. పోర్చుగలు, హాలండు, ఇంగ్లండు మొదలగు దేశములు కొన్ని కలవనియు, అవి ఆయా స్థలములందు కలవనియు, నాకు నేర్పితిరా? ఆ దేశములు ద్వీపములా, ద్వీపకల్పములా, సమభూమియందున్నవా, లేక ఎత్తుస్థలములందున్నవా యన్న సంగతులు నాకు తెలియవలదా? చీనా, పారసీకము, పెగు, తార్తారి మొదలైన దేశముల రాజులు హిందూదేశపు బాదుషహాయొక్క పేరువిని గడగడవణకెదరని నాయెదుట మీరు చేసిన ముఖస్తుతిపలననే దేశదేశచరిత్రములన్నియు నాకు దెలిసినవనుకొంటిరా? ఈజగత్తుమీద నున్న వేఱువేఱు రాజ్యములెవ్వి? అందలి ఆచారవిచారములు, రాజవ్యవహారములు, మతములు నెట్టివి? ఆయా రాజ్యములను గలసంపత్తులును, విపత్తులును, ఆయా దేశము సంపద్విపత్తులలో, ఆదేశస్థులయొక్క ఏయేగుణావగుణములవలన ఎట్టియెట్టి మార్పులుగలిగినదియు, ఎట్టిమహత్కారణములచే గొప్ప రాజ్యములు తలక్రిందగునదియు అను మహద్విషయములు చరిత్రాధ్యయనము లేకయే మాకెట్టులు తెలియఁగలవు? ఈవిషయములు మాకు నేర్పితిరా? రాజపుత్రులు పైనివర్ణింపఁబడినట్టి యత్యంతావశ్యకములగు వివిధవిషయములను నేర్చుకొని జ్ఞానసంపన్నులై తమబుద్ధిని వికసింపజేయవలయును. కావున రాజపుత్రులయొక్క జ్ఞానార్జనకాలమగు బాల్యదశయందలి యొక్కొక క్షణము మిక్కిలి విలువగలది [illegible] నాబాల్యదశను మీరు చక్కగ [illegible]? మీరు నాకు లేనిపోనట్టియు, జ్ఞాపకముంచుకొనుటకు కష్టతరమైనట్టియు, బుద్ధిని భ్రమింపఁజేయునట్టియు లౌకికవ్యవహారమునకు నిరుపయోగకరమైనట్టియు పరభాషాజ్ఞానము గఱపుటయందే కృతకృత్యులమైతిమని తలంపలేదా? మొదట పరకీయ భాష నొకదానిని నేర్పి దానిమూలముగా శాస్త్రములు, ధర్మవివేచనము, న్యాయనీతి మొదలైనయావశ్యకములైన విద్యల నేర్పుట సులభమని తలంచితిరా? ఈయావశ్యకములగు విద్యలన్నియు మీరు నాకు నామాతృభాషలోనే నేర్పియుండకూడదా? "నేను ఔరంగజేబునకు తత్త్వజ్ఞానశాస్త్రమును నేర్పెదను" అని మీరు నాతండ్రియగు శహాజహానుబా

దుషహాగారితో నొకప్పుడని యుంటిరి. మీ రనేక సంవత్సరములకు బ్రహ్మ, ఆకాశము, ఖటపటములు మొదలైన నీరసశబ్దములచే నేదోయొకవిషయము నాకు బోధింప యత్నించినట్లు నాకు జ్ఞాపకమున్నది. ఆ విషయమును గ్రహింపవలయునని నేనును పెక్కుపర్యాయములు యత్నించితిని. కానియందువలన నా జ్ఞానభాండారమునకును, రాజ్యకర్తృత్వమునకును, ఏమిలాభముకలిగినది? మీరు తేప తేప యుచ్చరించుచున్నందున నీరసములును, పలుకుటకు కఠినములును, అగు ఖటపటాది పదములుకొన్ని నాకుజ్ఞాపకమున్నవి; కానివానితో సంబంధించిన, విషయచర్చమాత్రము నేను ఎప్పటిదప్పుడుమఱచి పోవుచుంటినని మీ రెఱుగరా? నేఁడు ఆవిషయచర్చ జ్ఞాపకమున్ననుదానివలన నాకు ప్రయోజనమేమి? ఇట్లుమీరుకోమలమైనటువంటినాబుద్ధిని, చురుకుదనమునువ్యర్థముచేసితిరిగాదే? నిజముగా నిరుపయోగములైననుమీరు ఆవశ్యకములనితలచినయీవిషయములుమీరు నాకునేర్పినందున మీకుమాత్ర మొకలాభముకలిఁగినది. మూఢులును, అజ్ఞానులును అగుమావంటివారికి మీరు సర్వజ్ఞులనియు, సర్వశాస్త్రపారంగతులరనియు, అత్యంతపూజ్య గురువర్యులనియు, నిరర్థకగ [illegible] కొంతకా[illegible]ఱకుఁ బుట్టింప గలిగితిరి. అందువలన పెక్కుదినములవఱకు మీమాటను మేము మన్నించుటతటస్థించెను. రాజులనువ్యర్థముగా స్తుతించుట, సత్యమునుతల క్రిందుచేయుట, నక్కవినయములు నటించుటయనుగుణములు మాత్రముమీయందుఁజక్కఁగవసించుచున్నవి. మిమ్ముల నేను నారాజసభయందు,ఒకసరదారునిగ నియమింప వలయునని, మీరుకోరితిరిగదా. మీయొక్క ఏగుణమునుఁజూచి నేను మీకాపదవి నొసఁగవలయును? మీరు నాకురాజకీయ, సైనిక, వ్యావహారికవిద్యలలో నే విద్య నాకు నేర్పితిరని మిమ్ముల నేను గౌరవింతును? నన్ను నావశ్యకములైన విద్యలలోఁ బారంగతునిఁ జేసి యుండినయెడల సికందరు (అలగ్జాండరు) బాదుషహాకు తమపరమపూజ్య గురువర్యుఁడగు మహావిద్వాంసుఁడైన అరిస్టాటిల్ ఎడల గల పూజ్యభావము నే చూపియుందును. అట్టియుపయోగకరములగు శిక్షగాని, లాభకరములగు విద్యలనుగాని నేను మీవలనఁ బడయలేదు. కావున మీవిషయమై గౌరవముగాని, పూజ్యభావముగాని నాకు లేదు. మీరువచ్చినత్రోవనే వెళ్లుడు. మీపల్లెటూరిలోనే దేవుని స్మరణఁ జేసికొనుచు కాలముఁగడుపుడు. మీరు నారాజసభలోఁ బ్రవేశింపఁగూడదనియు, మీ రెవరోయిచ్చటివా రెవరికిని తెలియఁగూడదనియు నాయభిప్రాయము"

ప్రస్తుతకాలమందు బాలబాలికావిద్యను గుఱించియు, జాతీయవిద్యనుగుఱించియు మన దేశమునందు కొంత యత్నముజరుగుచున్నది. ఇందును గుఱించి పాటుపడుచున్న మహనీయుల కీయుత్తరములోని రెండుమూఁడుసంగతు లాదరణీయములు. బాలబాలికలకు బోధింపఁబడు విషయములు వారికి, వారిజీవితకాలములో నుపయోగకరములుగా నుండవలయును, కేవలము పాండిత్యముఁ జూపుటకై అనుపయోగకరములగు విషయములు వారికినేర్పి వారిచే గ్రుడ్డిపాఠము చేయించి కాలము వ్యర్థపుచ్చుట, వారికిని, దేశమునకును హానిప్రదము. బాలురకు శాస్త్రములన్నియు వారి మాతృభాషలోనే నేర్పవలయునుఁగాని పరభాషలో నేర్పుట కేవలము ద్రావిడ ప్రాణాయామమని ఔరంగజేబు ఉత్తరమువలన మనవారుముఖ్యముగా నేర్చుకొనవలయును. మొదటపరభాషనభ్యసించుటకు బాలురకాల మెంతయో వ్యర్థమగును. అట్లుపరభాషవచ్చిన తరువాత, ఆభాషలోశాస్త్రములనభ్యసించుటకంటె మొదట నుండియు స్వభాషలోనే శాస్త్రాధ్యయనము చేసినయెడల బాలుర కెంతయో కాలము, శ్రమయు కలిసి వచ్చునుకదా? తెలివిగల పిల్లవానికి ఇంగ్లీషు భాషచక్కఁగ నభ్యసించుటకు సుమారు ఆఱేడుసంవత్సరములుపట్టును. అప్పటి కాబాలునకు ఇంగ్లీషులో

(6) అమృతాంజనము:—హరిహరయ్యగారు, బి. ఏ., అనంతపూరు. అమృతాంజనము జనోపకారి, గుణము అద్భుతము.

గ్రంథావలోకనము చేయుటకును, శాస్త్రాభ్యాసము చేయుటకును అధికారముకల్గును. ఇట్లు పరభాషాధ్యయనమునకై ఏడెనిమిది సంవత్సరములు వ్యర్థమగుచున్నవి. దేశభాషలలో శాస్త్రములఁ జెప్పినయెడల నీ యేడెనిమిది సంవత్సరములలో నెన్నియో విద్యలలో బారంగతుఁడు కావచ్చును. ఇప్పుడు మన దేశమందు ఇంగ్లీషువారి ప్రభుత్వమున్నందునను, ఇంగ్లీషుభాషలో గ్రంథభాండారమసంఖ్యముగనున్నందునను ధనముగలవారు కొందఱాభాష నభ్యసించుట యావశ్యకమే. మేమువలదనము. కాని సకలశాస్త్రజ్ఞానమును,ఇంగ్లీషుభాషయను గదిలోఁబెట్టి. తాళమువైచి, ఏబి.సి.డి అనుతాళపుచెవిని సంపాదించుటకు ఎనిమిదిసంవత్సరములు ముక్కుపట్టుకొని తపస్సుచేయనివారలకు,జ్ఞానభాండారములోని సొత్తును కొల్లగొట్టు నధికారము లేదనియు, విద్యామహిమయు మాతృభాషాప్రభావమును తెలియని దూరదృష్టివిహీనులు తప్ప మరెవ్వరును చెప్పఁజాలరు. జ్ఞానార్జనమార్గములన్నియు పరభాషయొక్క యధీనమునందుండుటకంటె దేశము పాలించి మూర్తీభవించిన యజ్ఞానాంధకారము మఱొకటికలదా? కావున స్వభాషపూలమున నే జ్ఞానార్జనము చేయవలయును. [illegible] నుత్తరము లోనున్న విషయమును నాజాతీయపాఠశాలాధ్యక్షులు గమనింపవలయును. అట్లుచేయక వారు ఇంగ్లీషుభాష నేజ్ఞానసాధనముగాఁ బెట్టిరేని ఔరంగజేబుతనగురువును నిందించినట్లు రాఁబోవుతరమునందలి విద్యార్థులు తమ యాయుష్యములోని పదిసంవత్సరములు పాడు చేసినందుకు మనలనునిందింపక మానరు.



వార్తాపత్రికలు సారస్వతము.

(మ - రా - రా - శ్రీ, అత్తిలి - సూర్యనారాయణగారిచే వ్రాయఁబడినది.)

వివిధదేశముల యధునాతనచారిత్రముల నవలోకించిన వారికెల్లరకును, మానవుల జ్ఞాననేత్రములను వికసింపఁజేసి సభ్యతను విస్తరిల్లఁజేయు మహోపకరణములలో ముఖ్యమైనవిగ నెన్నఁదగు వార్తాపత్రికలకును, ఆయా కాలములయందు విజ్ఞానవివేకసంపన్నులయినట్టియు మహిత సత్యద్రష్టలయినట్టియు మహాకవులచే రచితములయి మహాధర్మములచే మానవకోటి యభివృద్ధికిఁ దోడుపడుచుండి సారస్వత మను పేరఁ బరఁగుచుండిన గ్రంథసముదాయములకును నెంతయుఁ బరస్పరసంబంధ మున్న దని తేటపడక మానదు. అయినను, అచ్చటచ్చట జరుగుచున్న సంగతులను గుఱించిన వార్తలనేర్చి కూర్చి తెలుపునట్టివని యర్థమిచ్చు వార్తాపత్రికలకును, విశేషలోకాను భవంబునకుఁ దోడు సమధిక భావనాశక్తియు, పాండితీ ప్రకర్షమునకుఁ దోడు రసోచిత కవి[illegible] యన్నింటికి శిరోభూషణముగాఁ గృతి [illegible] వలయు నిలుకడయుఁ గలిగియుండిన మహాకవులచే రచియింపఁబడు గ్రంథరాజములకును విశేషపరస్పరసంబంధ మున్న దన్నప్పుడు నా యాంధ్రసోదరుల కనేకుల కాశ్చర్యము గలుగవచ్చును. కాని, వారనుకొనునట్లు వార్తాపత్రిక లాదిని కేవలము వార్తలఁ బ్రకటించుట కుద్దేశింపఁ బడినవే యైనను, వాని స్వభావమును వాని పద్ధతియు నానాఁటి మనుష్యావసరములఁ బట్టి, వాని వ్యాపనమునం దెట్టి శక్తియున్నదో జనులు గ్రహియించిన కొలందిని నధికముగ మాఱియున్నట్లుగా నొక్క "ఆంధ్రపత్రిక" ను బరీక్షించిన పక్షమున స్పష్టముగఁ

(7) అమృతాంజనము:—రాజా రాంతుకారాంగారు, బంద్రా మునిసిపాలిటి వైసు ప్రెసిడెంటు. మీ అమృతాంజనము నాకు పరమోపకారియయినది. తలనొప్పివగయిరా వెంటనేమాన్పినది.

దెలిసికోఁ గలరు. పత్రికలు దినపత్రికలనియు వారపత్రికలనియు మాసపత్రికలనియు వానివాని స్వభావములయందుఁ గలుగు భేదములచే ముఖ్యముగ మూఁడువిధములుగ విభజింపఁ బడవచ్చును. 1702 సంవత్సరము నందే దిన పత్రికాదులఁ గలిగి యుండిన యింగ్లాండు దేశమునందు సైతము 1769-వ సంవత్సరము మొదలుకొని 1772-వ సంవత్సరము వఱకును జూనియస్సను ప్రముఖునిచే వ్రాయఁబడి జగఖ్యాతమైన లేఖలు 'మార్నింగ్ ఎడ్వర్టయిజర్' అను పత్రికయందుఁ బ్రచురింపఁ బడిన వెనుకఁగాని, వార్తాపత్రికను నిశ్చయముగ సారస్వతాంగముగఁ బరిగణింపఁ దగునను విషయము జనులచే గ్రహింపఁ బడదయ్యె. తరువాతఁ బేరందిన కవితల్లజులు వివిధ విషయములం గూర్చి పత్రికలకు వ్రాయఁ జొచ్చినతోడనే వార్తాపత్రిక గ్రంధసముదయమునఁ జేర్పఁదగినదే యను నభిప్రాయము వెల్లడియయ్యె. ఇట్లుండఁగ నా దేశమునందు బహుగ్రంధరత్నముల రచియించి ప్రఖ్యాతినందిన మహాకవులలో ననేకులు తమ జీవితమున నెప్పుడో యొకప్పుడు పత్రికాసంపాదకులుగనో పత్రికావిలేఖకులుగనో యుండుట తటస్థించి, తొల్లి కొన్ని సద్గ్రంథములు సంఘమునకుఁ జేయుచుండిన మేలును మించిన మేలును వర్తమానకాలమున వార్తాపత్రిక లనేకభంగులఁ జేయుచున్న వనియుఁ గవులకును వార్తాపత్రికలకును విశేషసంబంధమున్నందున వానిని సారస్వతాంగములుగ నెంచక తీఱదనియు జనసామాన్యంబునకు సైతము విస్పష్టముగ విశదమయ్యెను.

వార్తా పత్రికలతో సంబంధముఁ గలిగియుండి యెట్టి గ్రంధములు వ్రాసినందుచే, నెట్టి శైలినను కరించి నందుచే, జనుల మనంబుల నెవ్విధి నాకర్షింప వచ్చునో బాగుగ గ్రహియించి బహుగ్రంథకర్తలయి యశోధనముం గడియించిన జాన్సన్, గోల్డుస్మిత్తు, ఎడిసన్, స్టీల్, జార్జి యెల్లియట్, లార్డుజాన్ మోర్లే వంటి వారొక్క యింగ్లాండు దేశమునందే కాదు మన భరతఖండము నందును వెలసి యున్నవారు. సుప్రసిద్ధమైన బంగళా రాష్ట్రమునందు వంగ సారస్వతపితామహుఁ డనందగు నక్షయకుమార దత్తయను కవిసార్వభౌముఁడు ప్రసిద్ధకవియగు నీశ్వరచంద్రగుప్తచే సంపాదితమగుచుండిన 'ప్రభాకర' పత్రికకు వ్యాసములు వ్రాయుచు, 1845 సంవత్సర ప్రాంతమునఁ బదేండ్లకాలము 'తత్త్వబోధినీ' పత్రికకు సంపాదకుఁడై యుండెను. బహుభాషావేదియు ననేక గ్రంధకర్తయు నగు రాజేంద్రలాల్ మైత్రా, బంగాళీభాషయందు 'వివిధార్థసంగ్రహ' 'రహస్య సందర్భ' యను పత్రికలను స్థాపించి ప్రవర్తిలఁ జేసినవాఁడుగ నుండెను. డిప్యూటీకలెక్టరుద్యోగమున నుండియు దేశభాషాభిమానంబును దెగనాడక దేశమందెల్ల వారిచేఁ గొనియాడఁ బడుచున్న ఆనందమఠ, కపాలకుండల, రాజసింహ, దేవిచౌధురాణి, విషవృక్ష, చంద్రశేఖర, మున్నగు చిత్రవచన కావ్యముల రచియించి స్వభాష యన్నచో ద్వేషభావముఁ గలిగియుండిన వారికి సైతమత్యద్భుతమైన యభిరుచిఁ గలిగించుచుండిన బంకిం చంద్రచాటర్జీయును, నేటికిని ననన్యసామాన్యమైన కీర్తితో నడపఁబడుచు జనులచే నెంతయు నాదరింపఁ బడుచున్న 'వంగదర్శన' యనుమాస పత్రికను స్థాపించి తానె సంపాదకుఁడుగఁ బ్రధానవిలేఖకుఁడుగ నుండినవాఁడని యెల్లరునెఱింగిన విషయమే కదా! మఱియు మహావక్తయనియు వ్యాసరచనాధికుఁడనియుఁ గొండాడబడినట్టియు. దేశభాషకొనర్చిన సేవకై రాయబహాదరు బిరుదమందినట్టియు, కాళీప్రసన్న ఘోషు కీర్తివడసిన డక్కా "బాంధవ" పత్రికకును; ప్రస్తుతము స్వదేశోద్యమమునకు జీవమునొసంగిన వారిలో నగ్రగణ్యుఁడనియు మహాకవియనియుఁ బేరుగాంచినరవీంద్ర

(8) అమృతాంజనము:—దేశాయినరోత్తంగారు. హైకోర్టువకీలు బొంబాయి, అమృతాంజనము నొప్పులను మాన్పుటకు మంచిమందు. అది సువాసనగలిగియున్నది.

నాథ ఠాకూరు, 'భారతి' 'బాలక' 'సాధన' 'సంగీర్తన' పత్రికలకును, సంపాదకులుగ నున్నవారే కదా! వీరిమాటలటులుండ మనయాంధ్రదేశమునందు నుండి నరచనాప్రవీణులయి శతాధికగ్రంథకర్తలయి పద్యమానాంధ్రకవితాపితామహులయి యసమానగౌరవమును విఖ్యాతిని బొందిన రావుబహద్దరు కందుకూరి వీరేశలింగము పంతులవారు 'చింతామణి' పత్రికకు మూలజీవమై 'వివేకవర్ధనీ' పత్రికాదులకు సంపాదకులయి యుండినసంగతి యాంధ్రుల కెఱుంగనిదికాదు. ఈవిధముగా వర్తమానకాలమున నెల్లదేశములయందును సుప్రసిద్ధిగాంచు గ్రంథకర్తలెల్లరును వార్తాపత్రికలతోడి సంబంధము గలిగియున్నవారుగనున్నారు. ఈకారణముననేగాక మఱియనేక కారణములచే భాషకును వార్తాపత్రికలకును సంబంధమున్నదని విస్తరించి చెప్పవచ్చును.

చరిత్రవిషయమునఁ జూచినపక్షమున నీసంబంధము బాగుగ వ్యక్తముకాకమానదు. దేశదేశముల పూర్వచారిత్రములను మన మమూల్య సారస్వతాంగములుగఁ బరిగణించుచున్నప్పుడు, సకలదేశముల వర్తమానచరిత్రయనందగు వార్తాపత్రిక నేల యట్లు పరిగణింపరాదు? ఎప్పటికప్పుడు వాయుమండలమునఁ గలుగుమార్పులఁ దెలుపు వాయుభారగ్రాహక యంత్రంబునుంబోలె, వివిధదేశంబులందుఁ గాలానుగుణంబుగ మానవులమనోక్షేత్రముల నేయేవాంఛలు మొలకలెత్తుచున్నవో, యేయేమార్పులు జరుగుచున్నవో, యేయేకార్యములు జరుగుచున్నవో వానివాని నెల్లదినచర్యకరణిఁ దెలుపునవి వార్తాపత్రికలు. లోకమునజరుగుచున్న ప్రతికార్యమునుగ [illegible] కాలములయందు జీవించియుండిన [illegible] మనోగతాభిప్రాయముల దర్పణంబులంబోలె నిరాతంకముగఁ బ్రతిఫలింపఁజేయునవి వార్తాపత్రికలు. కావుననె యైతిహాసికవిషయమున వార్తాపత్రికకుఁ బ్రాధాన్యముకలుగుచున్నది. అమెరికాఖండములోని సంయుక్తరాష్ట్రములందలి పాఠశాలలయందు బాలురు వచ్చుచోట [illegible] దినము వార్తాపత్రికలలోని ముఖ్యవ్యాసమొకటియో యొకటి చదివి వివరింపఁబడుచుండును. భావికాలమునందు జరిత్రకారులు కీవార్తాపత్రికలమూల్యసాధనము లగుటకు సందియము లేదు. అందును, జరిత్రలు లేకయుండిన మనదేశమున వీని ప్రయోజనము భాషావిషయముసను జరిత్రవిషయమునను గూడ ననుమేయములు గానోపు.

జనులకు జ్ఞానమును సద్వర్తనమును గలిగించు విషయమునఁగూడ వార్తాపత్రికలకును గ్రంథములకును సంబంధము గలదు. సారస్వతముయొక్క ముఖ్యకార్యమేమి? చదువరులకు విజ్ఞానమును గూర్చెడు విషయముల నూఱక తెలుపుటయేగాక, యట్లు తెలిసినవిషయములచే వారికి మంచిశీలములవడునట్లును జేయుటయేకదా! ఈకార్యమును వార్తాపత్రికలును విశేషముగఁ జేయుచున్నవి. ఇంగ్లాండు, జర్మనీ, అమెరికా, జపాను మున్నగుదేశములయందు వార్తాపత్రికలు జనులకు వివిధవిషయములఁ దెలియఁజేయుటయను నొకకార్యమును, దత్కాలమున వారివాంఛలను వారిభావములను వారిక్రియలను వారిశీలమును సన్మార్గములఁ ద్రిప్పునట్లుచేయుటయను నొకకార్యమును దప్పక చేయుచున్నవి. [illegible] సామాన్యమున నీమార్పులఁజేయుపత్రికలమాట [illegible] టుండనిచ్చి, కాలక్రమమున సభ్యులయి దేశ [illegible] ను బూనవలసిన వారగు విద్యార్థులకుఁ [illegible] లయందే యెట్లు నీతివిద్యను గ్రమశిక్షను దేశభక్తిని గఱపవలయునో, వా[illegible] సాంఘిక [illegible] ములు నేటుకొనుటకై యేమేమి కావింపఁబడవలయునో, మున్నగు ప్రధానవిషయములను గుఱించి ప్రత్యేకముగఁ దెలుపు పత్రికలసంఖ్యయేమి, వానిప్రాబల్యమేమి, యతిశయముగ నున్నయట్లుగా నమెరికాసంయుక్తరాష్ట్రీయ

విద్యనుగూర్చిన గ్రంథము వక్కాణించుచున్నది. విద్యావిషయకపత్త్రికలుగాక సామాన్యపత్త్రికలును రాజకీయవిషయముననో మతాచారాదులవిషయముననో జనులకు జ్ఞానమును గలిగించుచునేయుండును. దేశములందెప్పుడెప్పుడు నీతి సన్నగిలినప్పుడో, రాజకీయవిప్లవములు రానైయుండి దేశీయులగుండియలు తహతహలాడుచున్నప్పుడో, జనులందు విశేషభోగజీవనము విస్తరిల్లి యాత్మగౌరవసంపత్తియు స్వదేశభక్తియు, స్వయంసహాయమును నడుగంటి యున్నప్పుడో, ప్రజలను ప్రబోధించుటకును, ధైర్యస్థైర్యములఁ బురికొల్పుటకును, స్వకీయ తేజముతో విభ్రాజితవివేకముతో విజృంభించునట్లు చేయుటకును, సత్కార్యాచరణమునకునెల్లరనేక కాలమునఁ బ్రేరేపించుటకునునింగ్లాండుదేశమునందలి స్పెక్టేటరుపత్త్రికను, మనయాంధ్రదేశమందలి వివేకవర్ధనీపత్త్రికను, బోలినవార్తాపత్త్రికలుసేయు సేవ యనంతముకదా; ఈవిధముగా విశేషజ్ఞానప్రబోధనములఁ గలిగించుటయేకాక మనుష్యాభివృద్ధి కవశ్యముగఁ గావలసిన ప్రకృతిశాస్త్రాది నూతనవిషయములను దెలిపి సామాన్యజనులను గాలచక్రమును వెన్నంటివచ్చునట్లుచేయుటకుఁ దగినజ్ఞానమును వ్యాపింపఁజేయునవియుఁ బత్త్రికలేయను విషయమును వేఱెయెత్తి చెప్పఁబనిలేదు. మనయాంధ్రదేశమునఁ గృష్ణాపత్త్రికయు నాంధ్రకేసరియు మఱియితరపత్త్రికలును నూతనసాంకేతికపదములఁగల్పించి రాజకీయవిషయములను శాస్త్రీయవిషయములను దెలిపి వానియందు జన[illegible]ముందుగానభిరుచిఁ గల్గించినందువలన నేకదా [illegible] ~~[illegible]~~ విజ్ఞానచంద్రికామండలిచేతను [illegible] మైలగు గ్రంథములకు నచిరకాలముననే ~~సత్వ్యధిక~~వ్యాపనము కలిగినది? ఈవిధముగాఁ దమోభరమునఁ బడియున్నవారికి డిమోస్తనీసువలెను, లోకమున నేమిజరుగుచున్నదో యేయవసరమున నేదియెట్లెఱిగి యెట్లుకార్యకరణమునకుఁ గడంగవలెనో సంఘాభివృద్ధికి నేయేసాధనములఁ బూనవలెనో యెఱుంగనేరక జ్ఞాననేత్రమును బాసియున్నవారికి సిద్ధాంజనమువలెను, సర్వకాలముల నుపచరించునది వార్తాపత్త్రిక యగుటంజేసి సత్కవుల గ్రంథంబులకుఁ దీసిపోకయుఁ దత్తుల్యమై యొప్పునని చెప్పఁదగియున్నది.

మనోభారమునుబాపి చింతలనంతమందించి సులభముగా మనోవృత్తుల మరల్చి సంతసమును, నూఱటను, గలిగించువిషయమునను సారస్వతంబునకును వార్తాపత్త్రికలకును సంబంధము కలదు. విశేషపరిశ్రమముచేత విసుగుఁజెంది యున్న కాలమునందును, దుర్దమదుఃఖములచేతఁ దూలియున్న కాలమునందును సులభముగాఁ జిత్తమునాకర్షించి మనోరంజనముచేసి యుబుసుపోకకును వివిధమనుష్యస్వభావానుభవజ్ఞానములగల్గించుటకును బనికివచ్చునట్టి నవలలను పేరిటి చిత్రవచనకావ్యములు మున్నగు లఘుపఠనోపయుక్తములగు గ్రంథములు సారస్వతాంగము లగుచున్నవికదా? అచ్చముగా నిందులకే వార్తాపత్త్రికల ననేకులు క్రమముదప్పక పఠించుచున్నవారు. చిత్రవచనకావ్యాదులవలని యభిరుచివలెనే యిట్లు పల్వురచే జదువఁబడు దినపత్త్రికలయొక్కయు వారపత్త్రికలయొక్కయు నభిరుచి తాత్కాలికమైయున్నది. కావున నీవిషయమున వార్తాపత్త్రికా సారస్వతములసంబంధము ప్రత్యక్షముగ గోచరించుచున్నది.

ఇదియునుంగాక బహుజనులయం దేకవిధమనోరథములఁ గలిగించి తత్కాలమున ~~వారినందఱ~~ సమానబంధములచే బంధించు నంశమునందును వీనికిఁ బరస్పరసంబంధము తెలసియున్నది. ఎట్లన, వేయుమంది జనులు [illegible]ంచువారుగానున్నారన నర్థమేమి? [illegible] ప్రతిబాధింపఁబడిన ధర్మములయందుఁ బ్రీతిగలవారయి వారందఱు సమానధర్మములచే సమానవాంఛలచే సమానాద

ర్శములచేఁ గట్టువడియున్నారనియేకదా? ఇట్లె పత్రికలవిషయమునను చదువరులడెండముల నేకస్థలంబున కాకర్షించి యేకవిధాభిప్రాయములయం దభిలాషఁగొల్పి వారినెల్లర నంతర్గర్భితమైన సహానుభవముచేతను, ఏకపరమావధులయెడ సమానభక్తిచేతను, సూక్ష్మాతిసూక్ష్మమైన సామరస్యముచేతను, ప్రతిభమై బంధించు విద్యుత్తంత్రులు వార్తాపత్రికలు. ఒక్కసాదృశ్యమునుజూడుడు. విమర్శనార్థము రాజ్యతంత్రజ్ఞులు మున్నగువారు తక్కఁ దక్కినవారెవ్వరును దమ మనోభీష్టములకును రుచులకును సరిపడనిపత్రికలను నిత్యమును జదువనేరరు. హిందూపత్రికనుగాని యింగ్లీషుమ్యాన్‌పత్రికనుగాని నిరంతరమును దెప్పించుకొని పఠియించువారు, బహుతరముగాఁ దత్ప్రతికాభిప్రాయములతో నించుమించుగఁ దుల్యమగునభిప్రాయములు కలవారుగనేయుందురు. ఇట్లనేకుల హృదయసీమల సమానాభిప్రాయముల వెదచల్లుచు వారినిబంధించుటయందు వార్తాపత్రికా సారస్వతముల కత్యంతబాంధవము పొసఁగియున్నది.

వార్తాపత్రికలకును సారస్వతమునకును బరస్పరబంధ మేవిషయములయందుఁగలదో వాని నింతవఱకును సంగ్రహముగాఁ దెలిపియుంటిని. ఇంకసారస్వతమును వృద్ధిచేయుటయందును వానికిఁదగురీతి మెఱుఁగువెట్టి సంస్కరించి వ్యాపనముచేయుటయందును వార్తాపత్రిక లెట్లుతోడ్పడుచు,నీరీతిగఁగూడ సంబంధమును గలిగించుచున్నవో యించుక వివరించెదను.

వార్తాపత్రికలు పూర్వము కేవలము వార్తలను బ్రచురించు పత్రికలుగానే యుండెనని యింతకుముందు వ్రాసియుంటిని, ఆకాలమునందుఁ బ్రఖ్యాతిఁజెందిన కవులచే రచియింపఁబడుచుండిన యనేకవిధములయిన గ్రంథములను గుఱించినప్రసక్తియే యాపత్రికలయందు లేకుండెను. ఇట్లుండఁగా **1701** సంవత్సరప్రాంతమున మాత్రము కొన్నియాంగ్లేయ వార్తాపత్రికలలో, ఈకాలమందలి పత్రికలరీతిగాఁ, గొన్ని పుస్తకములనుగూర్చిన ప్రస్తావము మెల్లమెల్లన నారంభింపఁబడెను. తర్వాత నిజముగాఁ బండితులయినవారును భాషాజ్ఞానముగలవారును నయిన సమర్థులు పత్రికలకు సంపాదకులయినతోడనే పత్రికలయందు గ్రంథస్వీకారమును గ్రంథవిమర్శనములును గ్రమముగాఁ దలయెత్తి విజృంభింపసాగెను. ఈవిమర్శనముల వలన గ్రంథములయందు సద్భావము లెవ్వియో యసద్భావము లెవ్వియో, యెట్టివి యభివృద్ధి హేతువులో, ఎట్టివి కావో, యేవిమంచిశైలి గల్గియుండినవో యేవికల్గియుండనివో, జనులకును గ్రంథకర్తలకునుగూడ బోధపడెను. మంచిపని చేయవలయునన్నచో విమర్శనములు న్యాయముగను నిష్పక్షపాతముగను నుండుటయేగాక గోల్డుస్మిత్తు వచించినట్లు మనుజుల యభిరుచులఁ గ్రమమార్గమునఁ ద్రిప్పి, కవులను పరిపూర్ణస్థితికిఁ గొనిపోవునవిగ నుండవలయును. ఈవిషయమున విమర్శనము లితరదేశములయందు భాషకెంతయుమేలు చేయుచుండఁగా, మనయాంధ్రభాషయందు మాత్రము మిక్కిలి హీనముగనున్నవి. తెనుఁగు పత్రికలయందలి విమర్శనములను పేరటివ్రాతలఁజూడ నవ్వుపుట్టునేకాని జ్ఞానముచూపట్టదు. అక్కరములు చక్కనివి, బైండుముద్దులమూటఁగట్టుచున్నది, కాగితములు సొగసుగానున్నవి, చదివినచోఁ బ్రయోజనము కలుగవచ్చును, కవి కెక్కువభాషాజ్ఞానమున్నయెడల గ్రంథమింతకంటె బాగుగనుండియుండును, పద్యములనడక బాగుగనేయున్నది, ఇది గద్యకావ్యమేగాని గ్రంథకర్త దీనిని బద్యకావ్యముగా నేలరచింపఁడయ్యెనో? తప్పులకుప్పలేగాని యొప్పొక్కటియుఁ గంచుకాగడాల వెదకిచూచినను గానరాకున్నది,—ఈవిధములయిన విమర్శనములు మెండుకొనియున్నవేకాని 'కన్యాశుల్కము'నుగూర్చి యీనడుమ "ఆకాశవాణీపత్రిక"లోఁ గానవచ్చినరీతి విమ

ర్శనములు నిష్పక్షపాతబుద్ధితో సదుద్దేశముతో నూహచేసి వ్రాసినవి, యరిదిగఁగాని కానరాకున్నవి. ఈవిషయమున వార్తాపత్త్రికల విధియేమనఁగా, నొకప్రక్కను నెట్టిపుస్తకములు పఠనీయములో యెట్టివికావో చక్కఁగఁదెలుపుచు జనసామాన్యముయొక్క భావములయందును నభిరుచులయందును మార్పులఁ గలిగించుచుండి వేఱొకప్రక్కను మిక్కిలిగ వ్యాపనమగునట్టియు నెక్కువజనసంఖ్యచేఁ జదువఁబడి సమస్తవిధముల జ్ఞానముఁగలిగించునట్టియు, గ్రంథములను వైదర్భీరీతితో మాధుర్యాదిగుణములతో ధారాళమైన శైలితో రచియించునట్లు కవులమనములను మార్చుచుండవలయును. సకలదేశములయందును బత్త్రికలిట్టి యుత్కృష్టకార్యమును నెఱవేర్చుచుండుటనుబట్టియే వానికి సారస్వతాభివృద్ధి విషయమున నంతప్రాముఖ్యము సమకూఱినది.

పత్త్రికలయందలి గ్రంథవిమర్శనములవలనను బ్రకటనములవలననుగూడఁ బుస్తకములు శీఘ్రకాలములో సంఘమునందు వ్యాప్తమగుట తటస్థించును. పత్త్రికలులేనికాలమున నెవ్వరేగ్రంథమును రచించినది యెంతకాలమునకోగాని యనేకులకుఁ దెలియునట్టిదికాదు. ఇప్పుడు దూరదేశములందున్నవారికి సైతమీప్రకటనముల మూలమున నెప్పుడు రచింపఁబడు గ్రంథము లప్పుడే తెలియవచ్చుచున్నవి. ఇందువలన రెండులాభములున్నవి. కవులకు జనోపయుక్తములును జనరంజకములునగు గ్రంథములను రచింపవలె నను నభిలాషకలుగుటయేగాక, తామురచించినగ్రంథములు శీఘ్రముగ వ్యాప్తముకానిపక్షమున నవి కొన్నిశతాబ్దముల వెనుక జీవించియుండినవారికి మాత్రమే పనికివచ్చునవిగనుండి కాలమునకు వెనుకఁబడియున్నట్లో లేక యంతటి సద్గ్రంథమయ్యేని భావికాలమువారికిఁ బనికివచ్చునదిగ నున్న... వెంటనే గ్రహించుకొనుటకు వీలుగనుండున జనులకుఁ దమకు వలయు గ్రంథములఁ దెప్పించుకొని పఠించుటవలన, నాగరికత యచిరకాలమునఁ బెంపొందుటకుఁ దగినసాధనములు చేకూఱును. కావున సారస్వతమునకుఁ బ్రకాశముఁ గలిగించుటలో వార్తాపత్త్రికలు కాఁగడాలవలె నుపకరించుచున్నవి.

మఱియు వైజ్ఞానికగ్రంథములను వివిధవిషయములనుగూర్చిన వ్యాసములను, బ్రకటించి జ్ఞానమును వ్యాపింపఁజేయువిషయమున వార్తాపత్త్రికలు (మాసపత్త్రికలుమున్నగునవి) మార్గదర్శకములుగ నున్నవి. ఇంగ్లాండుదేశమునఁ బందొమ్మిదవ శతాబ్దాదిని ఫ్రాన్సిస్ జెఫ్రీచేత సంపాదిత మగుచుండిన యెడింబరో రివ్యూ మొదలుకొని, నేఁడుసంఖ్యాతీతములుగఁబ్రకటింపఁబడుచున్న యీమాదిరి పత్త్రికలు వ్యాసముల రచించుటయందుఁ గావించిన యభివృద్ధి యనంతముకదా? ఈవ్యాసములవలన సారస్వతము నిశ్చయముగా భాగ్యవంతమైనది. మనస్సును దీవ్రతరముగ నాకర్షించు శైలితోడను గాంభీర్యముతోడను, బహుగ్రంథావలోకనముఁ జేసినఁగాని విశేష లోకానుభవమును సంపాదించినఁగాని గ్రహింపవలనుపడని విషయములను భావములను సంగ్రహముగా గర్భమునందిముడఁ జేసికొనియున్న వాక్యపుంజములతోడను, మనోరంజకములయిన వింతవర్ణనములతోడను, దులదూఁగుచున్న వ్యాసములవలన సంఘమున కింతింత యనరానిమేలు కలుగుటనిశ్చయము. ఇట్టివ్యాసములను బ్రకటించుటయందును, వైజ్ఞానికగ్రంథములు నవలలు మున్నగువానిఁ బ్రచురించుటయందును ముందుమార్గముఁజూపి సారస్వతమున నద్భుతపరివర్తనములఁ గలిగించుటకు హేతుభూతములయిన దేశభాషా పత్త్రిక లనేకములు మనదేశమందు నుండియున్నవి. బంగాళారాష్ట్రమందలి 'వంగదర్శన' పత్త్రికయు, 1864 సంవత్సరమున జననమంది 1880 సంవత్సరప్రాంతముల విజృంభించిన 'వామబోధినీ పత్త్రిక'

(6) అమృతాంజనముడిపో:— వారివద్ద యింక ననేక ఔషధములుగలవు. వ్రాసినవారికి కేటలాగు ఉచితముగ బంపబడును ; అమృతాంజనము డిపో ఫోర్టు, బొంబాయి.

యు, ప్రకృతము రామానందచాటర్జీ,యం.యే. గారిచే సంపాదితమగుచుండిన 'ప్రవాసి' యు, 1979 సంవత్సరప్రాంతముల గుజరాతిదేశమున నెసఁగియున్న "బుద్ధిప్రకాశపత్రిక" యును, మనయాంధ్రమండలమునఁ "జింతామణీపత్రిక"యు, ద్రావిడదేశమున నిప్పుడు సి. యస్. కృష్ణస్వామి అయ్యంగారు, యం. యే; యల్. టీ సంపాదకులయి ప్రచురించుచున్న "విద్యావిహారిణి"యు, "వివేకచింతామణి"యు, నీసందర్భమునఁ జేర్కొనఁదగియున్నవి, ఇవియన్నియుఁ జేసిన కార్యమునుబట్టి పత్రికలవలన వ్యాసముల గ్రంథములును, వివిధవచనకావ్యములును రచియింపఁబడుటకును, వానిపై జనాదరము కలుగుటకును బ్రోత్సాహమతిశయముగఁ గలుగునని గ్రహియింపవచ్చును. దేశములయందొక్కొక్క మహోద్యమ మావిర్భవించినప్పుడు తదుద్యమబోధకములగు పత్త్రికలవ్యాపనము వలన బహువిధగ్రంథములెట్లు పుట్టునో, మనదేశమున నూతనోద్యమమారంభమైనవెనుక దేశీయభాష లన్నింటియందుఁ దామరతంపరగా నాయుద్యమము ఛాయను గ్రంథము రచియింపఁ బడుచుండుటను గ్రహించినవారికి బాగుగఁ దెలియకపోదు.

ఇఁకగ్రంథములశైలిని బాగుచేయుటలో వార్తాపత్త్రిక పెట్టినదివేరు. పత్త్రికలయందు మానవునకు సంబంధించిన సాంఘికరాజకీయ వాణిజ్యపరిశ్రామికాది సమస్తవిషయములును జర్చింపఁబడుచుండుటచేత, మన మేవిషయమును గుఱించి చెప్పఁదలఁచుకొన్నను వ్రాయఁదలఁచుకొన్నను ప్రజలకు సులభముగాఁ దెలియుటకై యెట్టిపదములను జాతీయప్రయోగములను వాడవలసియుండునో యాపత్రికలే మనకునేర్పును. అనఁగా, మృదువయి సులభముగా మనసునకుఁ బట్టునట్టిశైలిని వ్యాపింపఁ జేయుటలోఁ బత్రికలు భాషకెంతయు సాయపడును. ఐనను పత్రికలలోనిశైలియే సర్వోత్తమమైనదని యెన్నఁడును భావింపరాదు. పత్రికాశైలి నిర్దుష్టముగా నుండకుండుటకుఁ గొన్నికారణములుగలవు. లార్డు మోర్లేవక్కాణించునట్లు శైలికి మూలాధారము విషయమునుగూర్చిన పరిపూర్ణజ్ఞానము గనుక సత్యంతక్షిప్రగతిని బ్రచురింపఁబడునట్టియుఁ గొన్నివిషయములయందే యధికజ్ఞానము గల్గిన వారిచే వ్రాయఁబడునట్టియు, పత్రికలయందు వైశద్యము రసప్రతిపాదనము ముఖ్యలక్షణములతోడి ధారాళశైలిచూపట్టుట యసంభవముగ నుండును. అయినను, ఇట్టిలోపము కానరాకుండుటకై పత్రికాధిపతు లీకాలమున వివిధవిషయములందుఁ బరిజ్ఞానముగల పండితులను సంపాదక మండలిలోఁ జేర్చియున్నారు. ఈవిధముగ నెట్టికష్టతరమైనవిషయమునైనను జనులకు సుబోధకముగా నెట్లు వ్రాయనగునో పత్రికలు నేర్పినందుచే మానవాభివృద్ధికిఁ గావలసిన సమస్తవిషయములయందును వెచ్చువెఱిఁగిన గ్రంథములు రచియింపకతప్పదు. ఇంగ్లాండు, అమెరికా, జర్మనీ మున్నగుదేశములయందుఁ బత్రికలవలన నిట్టిఫలములు సారస్వతమునకుఁ గలిగినవి. దేశభాషాపత్రికావ్యాపనమువలనను నిస్సందేహముగా సారస్వతాభివృద్ధియగును. మానవుల యభిరుచులు మాఱి పదాడంబరముతోఁగూడిన గ్రంథములయందభిమానము సన్నగిల్లి స్వభావసిద్ధముగను స్పష్టముగను నుండుశైలితో రచితములగు గ్రంథములయందే యాదరముహెచ్చి క్రమముగా సారస్వతము పత్త్రికాసాహాయ్యమున సంస్కరింపఁబడి సంఘమునకధికలాభకారి కాకమానదు. వార్తాపత్రికలవలన భాషకుఁ గలుగఁబోవు నీప్రయోజనముల గ్రహించి స్వభాషాభిమానులు వాని నాదరింపవలయును; స్వదేశాభిమానముగల విద్యాధికులు వానిని గ్రమమార్గమున నడుపవలయును.

మాతృభాష.

(మ-రా-రా-శ్రీ, వావిలకొలను - సుబ్బరావుపంతులుగారిచే వ్రాయఁబడినది.)

ప్రతిమనుజునకు స్వభాష కన్నతల్లివంటిది - ఇది సర్వప్రపంచాభిప్రాయమని యెల్లదేశంబుల నెల్లజాతులవారు తమతమభాషను మాతృభాషయని పిలుచుకొనుచుండుటచేతనే తెలియఁదగు. లోకమంతయు నేకరీతిగ స్వభాషను స్వమాత యనుటయేల? తనపుత్రులను దల్లి సకలవిధముల నెట్లు రక్షించునో యట్లే భాషయు రక్షించును.

తే. విద్య యొసఁగును వినయంబు వినయమునను
బడయుఁ బాత్రతఁ బాత్రతవలన ధనము
ధనము వలనను ధర్మంబు దానివలన
నైహికాముష్మికంబుల నందు నరుఁడు" అని

కలదుగదా. తల్లి కుమారుని దేహరక్షణమందేకాక శీలమతాచారప్రవర్తనలందును గీర్తిప్రతిష్ఠార్జనమందును గారణభూతురాలు. అట్లే స్వభాషయు, స్వభాషాపఠనంబుననేకదా మనుజుఁడు స్వశరీర రక్షణమునకు వలయువిషయంబులందేకాక యిహపరసాధకములైన శీలమతాచారప్రవర్తనంబులందును నేర్పరియగుట. కావున స్వభాష కన్నతల్లివలెఁ బూజ్యయనియు స్వభాషాద్రోహి మాతృద్రోహియనియు సర్వలోకాభిప్రాయమని యుపమానబలంబుచే స్ఫురించు. తక్కినయందఱు స్త్రీలకంటె స్వమాత యెట్లు సులభురాలో యట్లే తక్కినభాషలకంటె స్వభాష సులభము. అధమపక్షము ౧౨ సంవత్సరములు హూణభాషపఠించి పట్టభద్రులైనవారును లేఖనపఠనోచ్చారణంబులసామర్థ్యంబలవర్చుకొననేరక నగుబాటుపాలగుట తటస్థించుచున్నదిగదా. ఆరయ నారయ వీరు నేర్చిన విద్య సారమెట్టిదో? ఈవిధముగనే మనసంస్కృతాంధ్రభాషలు స్పష్టముగ హూణాదులుచ్చరించుటకును సమర్థులుగారు. ఇది సహజము. జననీతనూజాతులయందాత్మసంబంధముగలదు. ఆత్మసంబంధమే దృఢమై వాస్తవమైనసంబంధము. స్వభాషాసంబంధమట్టిద. అట్టిసంబంధమన్యంబులందుఁగానరాదు. పోతపాలైనను దాసిపాలైనను దల్లిపాలవలె శిశువునకు దేహమున నిమిడి యారోగ్యముఁ బుష్టి నొసఁగఁగలదా. అన్యకులస్త్రీస్తన్యము శిశువు దేహమన స్తత్త్వంబులను మార్చునట్లే యన్యమతవిద్యలు మార్చును. ఈకారణముచేతనేకదా

క. వెలయాంధ్రుడు రెండగునను
గులకాంతకు నీడుగారు కువలయమందున్
బలువిద్య లెన్నియైనను
గులవిద్యకు సాటిరావు గువ్వలచెన్నా.

యనునది సార్థకప్రశస్తివహించియున్నది. వైద్యాదివిద్యలేమి శిల్పాదికళలేమి వంశపారంపర్యముగ లభించిన సమర్థంబుగ గ్రహించుట సుకరమైనటు లాపద్ధర్మముగ లభించునవి సుకరములగునా. 'యః పరః పరవశః' యనునట్లు పరకీయవిద్య పరకీయవిద్యయే.

శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్
స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః.

భగవద్గీత-3-35

ద్వి. తగ స్వనుష్ఠితపరధర్మంబుకంటె
విగుణమైనను మేలు స్వీయధర్మంబు
మరణమైనను స్వధర్మంబున మేలు
పరధర్మ మెప్పుడు భయకారణంబు.

ద్విపదభగవద్గీత23-28

అనువాక్యనులు భాషావిషయమైకూడ యథార్థంబులని యోజనాపరులకుఁ దోఁపకమానదు.

నీతిమతాచారారోగ్యవిషయంబులు ప్రతిజాతివారికావశ్యకములగుట వారివారిగ్రంథముల విధించియుంటి దురుగదా యవి తత్తద్భాషాగ్రంథమువలన నేర్చుకొన

రాదా యేభాషయైననేమి? యనుసందేహము కొందఱకుఁ గలుగవచ్చును. మీఁది యుపమానమునే యింకను గ్రహింతము. కనుట, పెంచుట, బోధించుటలోనగునవి సర్వస్త్రీసామాన్యగుణములని యే స్త్రీనైన మనతల్లి యనవచ్చునా? అట్లనుకొన్నంతనే యాస్త్రీ కన్నతల్లివలె మనలరక్షించునా? తల్లి సవతితల్లి యనుభేదము పుట్టుటకుఁ గారణమేమి? కొన్నిదినము లన్నము పెట్టినంతన పూఁటకూలమ్మ లమ్మలగుదురా? సత్రములు స్వగృహములగునా? బాటసారులు బంధువులగుదురా? కానేరరు. ఈసందేహముగలవారు నీతిమతాచారాహారారోగ్యవిషయంబులు లోకమున వారికందఱకేకరీతిగనుండమియు దేశజాతిభేదములచే భిన్నంబులై యుంటయు నాలోచింపవలయును. దేశజాతిభేదముచే మాత్రమేగాక యాత్మవిద్యయందలి పక్వస్థితినిబట్టియు నవి భేదించియుండును. ఆర్యుల యాత్మవిద్యౌన్నత్యము సర్వదేశములవా రంగీకరించియున్నారు. పాశ్చాత్యులు మనవలె హింస-మాంసభక్షణము మాని శాకభుక్కులగుటయే మేలని నేఁడు గ్రహించుచున్నవారు, అట్టివారి నీతిమతాచారాహారములు మన కెట్లు సరిపడఁగలవు? స్వాభిమానంబుచే నెల్లరుఁ దమనీతిమతభాషాదులే యుత్తమము లనుచుందురు. మనము మతహీనులమని మనకుఁ దమ మతముపదేశింప సాహసించెడు క్రైస్తవమతబోధకు లిప్పుడు మనచే బోధగొను నర్హదశకు వచ్చియున్నవారుగదా. జ్ఞానహీనతచే నన్యుల దేవతల శూరుల నిందించువారు వారికి హితబోధకు లగుదురా? అట్టివారు స్వాభిమానంబున వచించుమాటలు తల్లిమాటలా-సవతితల్లిమాటలా? అట్టిమాటలఁ బాటించుట బుద్ధిపాటవము గలవారికిఁ బాడిగాదు.

ప్రతిమతిమంతుఁడు స్వదేశ-స్వమత - స్వభాషాభిమానంబుల వహించియుండును.

ఉ. ఉండునె భూమియం దొకరుఁ డొప్పుగ "నాకిది జన్మభూమి" "నేనుండెడిచోటు" "నాది" యని యుబ్బక ప్రాణముగల్గు పీనుఁగై.

క. సుగుణాకర జన్మభూమిసుఖమెట్టిదియో.

యనియుఁ గలవుగదా. ఈయభిమానత్రయంబునఁ బ్రధానమెయ్యది? తక్కినవానికి బీజభూత మగుటచే స్వభాషాభిమానమే ప్రధానము. స్వభాషాభిమానముగలవాఁడే భాషాగ్రంథములఁ జదివి తత్త్వమెఱింగినవాఁడగుట స్వమతాభిమానియగు. స్వమతవిషయంబులు స్వభాషాగ్రంథములవలన సులభంబుగ బోధపడిన ట్లన్యభాషాంతరీకృతగ్రంథంబుల వలనను బోధపడఁజాలవు. సముచితపదజాలాభావంబునను, మూలగ్రంథతత్త్వార్థ మన్యజాతీయులకు దుర్జ్ఞేయమగుటను భాషాంతరీకృతంబులు విశ్వసనీయంబులు గావున నిఁక నన్యమతగ్రంథములా మనల నుద్ధరించు; ఇది ప్రత్యక్షానుభవసిద్ధము. స్వభాషాగంధము లేక పరభాషనే యాశ్రయించియుండువారి కిది తెలియఁజాలదు. స్వభాషామతప్రచారముల కనుకూలపడుటచే వానిచే స్వదేశాభిమానముగలుగును. ఇతరకారణములచే భ్రష్టులగువారిమాట యటుండనిండు. స్వీయమతవైశిష్ట్యంబున మూఢులగుటచేఁగదా కొంద ఱన్యహీనమతప్రవిష్టులగుట. స్వభాషాభిమానములేనిచో స్వమతాభిమానము లేదు. స్వదేశాభిమానమును లేదు. ఒకవేళనుండిననవి శుద్ధమైనవి కావు. గ్రంథములు స్వయముగఁ జదువశక్తిలేనివాఁడు పరులు చెప్పినదెల్ల విశ్వసింపవలసియుండును. స్వమతజ్ఞానములేని స్వదేశాభిమాన మనర్థదాయకము. ఆర్యమతస్థుఁడై యార్యమతగ్రంథములఁ బఠించి "అహింసాపరమోధర్మ" యను పరమధర్మమెఱింగినవాఁడు ఘాతుకుఁడై బోయవలె వంచించి స్త్రీబాలవృద్ధుల నిష్కారణంబుగ హింసింపనెంచునా; ఇట్టి యాతతాయి కిహమా? పరమా? బాంబులనఁబడు ప్రాణఘాతినులెన్నఁ

డైన మనదేశంబునఁ గనఁబడెనా? మఱివినఁబడెనా? ఇది యంతయు స్వమతనీత్యాచారంబుల నీసడించుటచే నైనఫలముగదా. ఈవిషయమై యీరాష్ట్రము వారిప్పటికి నంధులై మూఢులై వర్తించుట చెట్టుచెడుకాలమునకుఁ గుక్కమూతిపిందెలు పుట్టుననుసామెత దృఢీకరించుటకే కదా. కావున స్వభాషాభిమానియే నిక్కపుస్వదేశాభిమాని. స్వదేశభాషలకు విముఖులగు ప్రముఖులు మనరాష్ట్రమునం దేకలరు. తక్కిన రాష్ట్రములయందలి గొప్పవారు పరస్పరసంభాషణలేఖనాదుల స్వభాషయే వాడుచున్నవారు.వ్యవహారములందుమాత్రమే యన్యభాషభాషింతురు. మరణించిన రమేశచంద్రదత్తుగారి స్వభాషాపాండిత్యముగుఱించి ప్రశంసించుచు 1909 డిశంబర్ నెలలోఁగూడిన దేశీయమహాసభయందు నగ్రాసనాధిపత్యము వహించిన శ్రీమన్మదనమోహనమాలవీయ గారిట్లు వాక్రోనిరి.

"Literature was the best medium for improving the character of a nation and by improving the Vernacular literature they would elevate the whole nation." ఇది సత్యమని ప్రాజ్ఞులకుఁ దోఁపక మానదు.

ఈ యభిమానము మనపూర్వులయందుండెననుట నిస్సందేహము. నన్నయ్యభట్టుగారు.

"స్వస్థానవేషభాషాభిమతాస్సంతో రసప్రలుబ్ధధియః లోకే బహుమన్యంతే వైకృతకావ్యాని చాన్యదపహాయ" అని సూత్రించిరి. దీని నప్పకవి యిట్లు తెలిఁగించెను.

మ. నిజదేశంబుల వేషభాషలపయిన్ నిత్యాభిమా
నస్థులై, ప్రజమెచ్చన్ రసలుబ్ధబుద్ధు లగుచుం
బ్రాజ్ఞుల్ స్వదేశ్యంబులే, నిజమంచుం గొని య
న్యదేశములవానిన్ మెచ్చ రెప్పట్టునన్, గజరాజా
వన! ప్రస్ఫుటార్థరసముల్ గావంచు నెల్లప్పుడున్.

స్వభాష పరమార్థసాధకమనుటచేఁ బరభాషలు కేవలగర్హ్యములని నాయభిప్రాయముగాదు. ఉదరపోషణార్థమై, లోకవ్యవహారార్థమై, సత్యాసత్యపరిశీలనముపొంటె, నెన్నిభాషలైన నేరువవచ్చును. అది దోషముగాదు.

క. క్షితి మ్లేచ్ఛభాష శ్రుతిగ
ర్హిత మగునట్టైన నాదరింతిని దానిన్
మతిరోసి విడువఁగూడదు
సతతము వ్యవహారహాని సంధిలుకతనన్.

అప్పకవి.

అంతియకాని కడుపుకూటివిద్యలనే ప్రధానముగనెంచి స్వవిద్యకు విముఖుఁడగుటయే దోషావహము.

పరస్పరసంభాషణమునకును వలసినంత స్వభాష వచ్చినఁజాలదా యనరాదు. తక్కినయన్నిభాషలయందువలె భాషించుటయం దుపయోగించు గ్రామ్యశబ్దంబు లాంధ్రమునందును గ్రంథముల నుపయోగింపరాదు. గ్రంథస్థభాష యాంధ్రదేశంబునం దెల్లనొక్కటియె. గ్రామ్యభాషయో యన గ్రామమునకొకటి మండలమునకొకటిగనున్నది. ఒకమండలమున వాడఁబడు గ్రామ్యపదంబులు మఱియొక మండలము వారికిఁ దెలియవు. కావుననే గ్రామ్యము గ్రంథముల గర్హ్యము. ఆంధ్రుల కెల్లవారికి నిప్పటివారికే కాక రాఁబోవువారికిని దెలియవలసిన విషయంబులు వ్రాసియుంచవలసినచో మనకై పూర్వులు వ్రాసిన భారత రామాయణాదులవలె నుత్తమభాషయందు వ్రాసియుంచవలెనుగాని నిలుకడలేక, నియమహీనమాటచే నిచ్చకొలఁది మాఱుచుండు గ్రామ్యంబున వ్రాసినచో నది మఖలోఁబుట్టి పుబ్బలో నశించును. లోకమునకు నిరుపయోగమునగు. ఉత్తమవిషయంబులు చెప్పటకు గ్రామ్యంబున వలసినన్ని పదములు లేవు. అట్టి విషయంబు లశుద్ధభాషలో వ్రాయఁబూనిన బేడయుబెల్లముపిసికినట్లగు. సమర్థంబుగవిద్యనేర్చిన

వాఁడే యుపన్యాసంబులందుఁ దత్తత్సందర్భోచిత పదంబులఁ బురాణగాథల నుదాహరించి శ్రోతలను నము నాకర్షింపఁజాలునుగాని పామరుఁ డట్లు చేయఁజాలఁడు. గ్రామ్యమే శరణంబగువాఁ డుత్తమగ్రంథంబులఁ జదువఁశక్తిఁగలవాఁడగునా? కథలునీతులుమతాచారవిషయంబులు గ్రహింపఁజాలునా? "మానవాధీశ్వర మణువునాలుకవాఁ" డని చదివి యిట్టివాఁ డుండునా యనువాని సందేహమును "వినుము విదర్భదేశమున వీరుఁడికుండెను" అని పరిహరించువాఁ డెట్లు వివేకి కాఁగలఁడు. వాగ్మి యెట్లు కాఁగలఁడు. గ్రామ్యము నందుఁగల యనేక దోషంబుల గ్రహించియే పూర్వులు "అపశబ్ద ప్రయుంజానో రౌరవం నరకం వ్రజే" త్తని శాసించిరి. ఉపన్యాసకులు స్వభాషఁ జక్కఁగ నేర్చియుండవలయుననుట గుఱించి రెవరెండు విన్స్లో యను క్రైస్తవమత బోధకుఁడు "స్వదేశీయులైనను బరదేశీయులైనను దేశభాషయందు భాషించు బోధించు ననేకులు తగినంత యోగ్యత గలవారు గాకుండుట కొక కారణ మా దేశభాషయొక్క సంపత్తి బలమును మితముగఁ గ్రహించియుండుటే" యనియు, "లాటిన్ గ్రీకు భాషల యం దొక పద్యకావ్యమైనఁ జదువనివాఁ డా భాషయందుఁ దనకు జ్ఞానముగలదని యెట్లనుకొనఁగలఁ"డనియు వ్రాసియున్నాఁడు. ఇది నిర్వివాదవిషయము. స్వభాష నలక్ష్యపఱిచి పరభాషయందే కాలము గడపువారు కొందఱు వ్యవహారదశలో నిండుసభలలో నెట్టు లవమానపడుదురో యొకటి రెండు దృష్టాంతములచే నిరూపించెద.

ఒకానొక దొరవారియొద్ద కొక రైతు వచ్చి తనచేనికిఁ బోవు త్రోవలోఁ బ్రతివాది క్రొత్తగ నిఱుకుమ్రాను నాటి పశువులుపోవ నిబ్బంది కలుగఁ జేసినాఁ డని చెప్పుకొనఁగా నా దొరవా రదియేమని వారి మునిషీగారి నడిగిరి. ఆ మునిషీగారు, "Sir, this man complains that the defendant has newly planted a kind of tree called Irukumanu in the way and thus obstructed his cattle from going to his field as usual." వేఁపమ్రాను చింతమ్రానువలె నిఱుకుమ్రానొక చెట్టనుకొని యిఱుకుచెట్టునాటినాఁడని భాషాంతరీకరించి చెప్పిరి. దొరవారు, "ఇది యబద్ధము చెట్టు నొకఁడు పెఱికికొనిరాఁగలఁడా దానినాటుటకువల్లపడునా" యనిరి. మునిషీగారు. "చిన్నచెట్టేమో" దొరవారు, "చిన్నచెట్టైనఁ జుట్టుదిరిగిపోవచ్చును గదా. అదిపశువులకడ్డమా" యన మునిషీగారు దొరవారి యభిప్రాయము రైతుతోఁ దెల్పఁగా రైతు "చెట్టునాటినాఁడని యెవరుచెప్పిరయ్యా" యనెను. మునిషీగారి యదృష్టవశమున నచటనున్న మఱియొకరు వాస్తవార్థమును దొరవారికెఱింగించిరి. ఇట్టులే మఱియొకరు నిట్రాయిశబ్దార్థము తెలియక యవమానపడిరి. ఆంధ్రభాషాకోవిదుల మనుకొనునొకరు "ఒక మైదానములో నావులు మేయుచుండఁగా" నని బాలుర కుత్తలేఖనముఁ జెప్పుచో 'దా' మాఱుగ 'ధు' నుచ్ఛరించి పరిహాసపాత్రులయిరి. నేను శ్రోత్రియమని వ్రాయ దానిని ఛోత్రియమని సవరించినట్టియు నాపేరు సుభరావని (శుభ సుభలకు భేదము తెలియక సుభయనుటే సాధువని యదియే గ్రామ్యముగ 'సుబ్బ' యనెదరని, తాను శుద్ధముగ వ్రాయువాఁడనని నాకుఁ దెలుపఁగోరి) వ్రాయుచుండిన తహశ్శీలుదారునొద్ద నేను రివిన్యూ ఇన్స్పెక్టరుగ నుండినవాఁడను. ఇట్టి ప్రహసనపాత్రము లెన్నియేనిగలవు. వీరే స్వభాషాజ్ఞానావశ్యకమును స్థాపించువారు.

కులటయగుమాతకన్నఁ బతివ్రతయగుమాత యెక్కువపూజ్యురాలైనట్లు గ్రామ్యభాషకన్న లాక్షణిక భాషయే ప్రశస్తమని బుద్ధిమంతులెల్ల నంగీకరింతురు. అట్టి సలక్షణభాష నుపేక్షించినచోఁ గలుగు ననర్థములు పెక్కులుగలవు. గ్రంథవిస్తరభీతి సంక్షేపించి గాని తుదకాంధ్రపదము నామావశిష్టమగు. ఎట్టి

భాషయైనను దజ్జాతీయులచే రక్షణీయ యగుచుండ "దేశభాషలందుఁ దెలుఁగులెస్స" యని యీదేశంబునను "Italian of the East" అని పరదేశంబులను బ్రసిద్ధిగాంచిన యాంధ్రభాష యవశ్యరక్షణీయ యనుట యేమేధావి నిరాకరించును? 'మదరాసుస్టాండర్డు' పత్రికయందొకఁడు హూణభాషాపరీక్షలఁ గృతార్థులుగాని కన్యకల వివాహమాడరాదని బాలురకు బోధించెను. మనకన్యకలకు హూణభాషాపరీక్ష లనావశ్యకములు. బాలురకు దేశభాషాజ్ఞానమావశ్యకముగావునఁ గన్యలందఱు దేశభాషాజ్ఞానముచక్కఁగ లేనిపురుషులనిరాకరించినచో మనదేశమచిరకాలంబున వృద్ధియగు. విద్యార్థులు దేశభాషల నుపేక్షించుటయందు వారి తల్లిదండ్రులే దూష్యులని నాయభిప్రాయము. తమబాలు రేమి చదువుచున్నారో యెట్లు చదువుచున్నారో విచారించుకొనుచుండిన ననేకానర్థములు దొలఁగును. పాఠశాలకు బాలురఁబంపినంతనే తమభారము దొలఁగినదని పెద్దవారనుకొనుట వెఱ్ఱితనము స్వభాషాగ్రంథమేదైనను స్వతంత్రించిచదివి యర్థము గ్రహించునంతటి శక్తివచ్చునటులు చేయుట పెద్దవారికివిధి. అంతమాత్రము కనిపెట్టినచో ననేకశుభంబులు పొసఁగు; విపర్యయంబైనచో ఫలముఁవిపరీతము.



సాంధ్రలోకోక్తి.

నీతిపద్యావళి.

గుమ్మలూరి-లక్ష్మీ నృసింహశర్మ విరచితము.

'ఱాయిగ్రుద్దనేల:—చేయినొవ్వనేల?'

ఆ-వె. నీకుఁ బనికిరాని ♦ యేకార్యమునుగూర్చి
యైనఁబోకు మొదవు ♦ నధికబాధ
ఱాయిగ్రుద్దనేల? ♦ చేయి నొవ్వఁగనేల?
యనెడుపల్కుఁ బెద్ద ♦ లనఁగ వినమె?

'తానుగనులుమూసికొనిన జగమంత చీకటియా?'

గీ. ఇంతగుంభనముగ దీని ♦ నిప్పుడేను
సలిపి నానేరు కన్గొనఁ ♦ గలరటంచుఁ
దలఁపఁగాఁబోకు వినలేదె ♦ తానుగనులు
మూయ జగమంత చీకటి ♦ యాయనంగ?

'అడుసుఁద్రొక్కనేల?—కాలుగడుగనేల?'

గీ. చెడుగుపనిఁజేయ మొదలిడి ♦ నడుమవగవ
ఫలితమే?; మాదినేమాన ♦ వలయుఁగాని
యడుసుఁద్రొక్కనేటికిఁ గాలు ♦ గడుగనేటి
కనెడులోకోక్తి నెపుడైన ♦ వినుటలేదె?

'సానితోఁబేరము:—సంసారమునకు దూరము.'

గీ. వారకామినిమధుపూర ♦ వాక్యములకు
విభ్రమంబొంది కులకాంత ♦ విడువఁబోకు
సానితోఁబేర మరయ సం ♦ సారమునకు
దూర మనుమాట వినలేదె ♦ సూరులనఁగ?

'మొక్కయైవంగనది:—మ్రానయివంగునా?'

గీ. చెడుగుణం బెద్దియైనను ♦ బాడుము నప్పు
డాదినేమాన్పు మలవడ్డ ♦ యవలఁదిరుగఁ
బో నొనర్ప నశక్యమౌ ♦ మొక్కయ యయి
వంగనట్టిది మ్రానయి ♦ వంగనౌనె?

'పోరునష్టము:—పొందులాభము.'

గీ. ఏరితోడను గలహింప ♦ కెల్లవారి
తోడ స్నేహంబు నేఁజేయఁ ♦ జూడులాభ
మొందఁగాఁబోరునష్టంబు ♦ పొందులాభ
మనెడులోకోక్తి బుధులాడు ♦ కొనఁగ వినమె?

'బంగారుపళ్లెమునకైనను గోడచేర్పు.'

గీ. అల్పులసహాయ మేటిక ♦ టంచు వారిఁ
దూలనాడఁగఁబోకుమీ ♦ దోసఁగులొదవు
వినమె బంగారుపళ్లెర ♦ మునకునైన
గోడచేర్పనుకోవిదు ♦ లాడుపల్కు.

'ఇందమ్మ యనిన నందమ్మ.'

గీ. పరుల నీవెంతగౌరవ ♦ భావమునను
జూచెదవొ వారు నిన్నట్లు ♦ చూచుచుందు
రవని నిందమ్మ యనిన నం ♦ దమ్మ యనుచుఁ
జెప్పుసామెత వినలేదె ♦ యెప్పుడైన?

'అరువారుకాసుల కన్నరొక్కము మూడుకాసులు నయము.'

గీ. ఎపుడొ మున్ హెచ్చుదొఱకు నం ♦ చిపుడుచేతఁ
బడినదానిని విడువకు ♦ విడువఁ జిక్కు
గల్గు నరువారుకాసులు ♦ కన్నరొక్క
మరయ మూడుకాసులు నయం ♦ బనఁగ వినమె?

'ఎఱుక పిడికెడుధనము.'

గీ. సాధ్యమైనంత దనుకను ♦ సకలజనుల
తోడమైత్రినొనర్పఁగఁ ♦ జూడుమెపుడు
దానవెంతయొ సౌఖ్యమీ ♦ పూనఁగ నగు
నెఱుక పిడికెడు ధనమంట ♦ యెఱుకలేదె?

'ఇంటిగుట్టు లంకకుఁజేటు.'

గీ. ఇంటఁగలగుట్టు నింతయు ♦ నేరికైనఁ
దెల్పఁగాఁబోకు మొకవేళఁ ♦ దెల్పితేని
చిక్కులెన్నియొ మిక్కిలి ♦ పిక్కటిల్లు
నింటిగుట్టు లంకకుఁజేట ♦ టంటవినమె?

'పెద్దవారిమాట:—పెఱుగునన్నపుమాట.'

ఆ-వె. బుధులుచూపుమార్గ ♦ ముననె పోవుము కాని
వేఱుత్రోవ నెపుడు ♦ వెళ్లఁబోకు

పెద్దవారిమాట ♦ వెలుగునన్నపుమాట
యనెడుమాట నీవు ♦ వినుటలేదె?

'కుక్క కాటునకుఁ జెప్పుదెబ్బ.'

గీ. చెడగరమొకండు నీకొక ♦ చెడ్డపనిని
సలుపఁ దగుప్రతికారమ్ము ♦ సల్పుదాన
లేదు తప్పింతయును విన ♦ లేదె కుక్క
కాటునకుఁ జెప్పుదెబ్బను ♦ మాటనెపుడు?

'లోభిసొమ్ము ముచ్చులపాలు.'

ఆ-వె. ఉరులకిడక తాను ♦ నొకయింతగుడువక
ధనముఁబోగుఁజేయఁ ♦ దలఁపఁదగదు
సుమ్ము వినమె లోభి ♦ సొమ్ము ముచ్చులపాల
టంచుఁ బెద్దలాడు ♦ నట్టిపల్కు?

'దురాశ దుఃఖమునకుఁ జేర్పు.'

ఆ-వె. ఎంతకలిగియున్న ♦ నంతటితోఁ దృప్తి
నందు మంతెకాని ♦ యధికమైన
యాశనందకుము దు ♦ రాశ దుఃఖమునకుఁ
జేర్పటంచు బుధులు ♦ చెప్పవినమె?

'తన్నుఁదాను బొగడుకొనుట తన్నుకొన్నట్టులే యుండును.'

ఆ-వె. అరయఁబోకు మెన్నఁ ♦ డాత్మస్తుతిని మాన
సమున నైనఁగాని ♦ సలుపఁ దన్నుఁ
దానుబొగడుకొనుట ♦ తన్నుకొన్నట్టులే
యుండుననెడిపల్కు ♦ నుండమెవిని?

'అందరానిపండ్లకు — కట్టులు సాచుట.'

ఆ-వె. నీకసాధ్యమైన ♦ యేకార్యమును గాని
యెన్నఁడేనిసలుప ♦ నెంచఁబోకు
మందరానిపండ్ల ♦ కట్టులుసాచుట
వ్యర్థమనెడునట్టి ♦ పల్కువినమె?

'సమానవియ్యము:— సమానకయ్యము.'

ఆ-వె. సర్వగతులఁ దనకు ♦ సరియగువారల
చుట్టరికముఁజేయఁ ♦ జూడనగు స
మానవియ్యమును స ♦ మానకయ్యమటంచుఁ
బెద్దలాడుపల్కు ♦ వినుటలేదె?

'దూరపుకొండలు నునుపు.'

గీ. దూరమందున్నయట్టి వ ♦ స్తువులఁ జూచి
భ్రమసి దగ్గరఁ గలవాని ♦ వదలఁబోకు
వినమె దూరపుకొండలు ♦ నునుపటంచు
నంద అనుకొనుచుండెడి ♦ నట్టిపల్కు?

'డబ్బులేనివాని దయ్యమైననొల్లదు.'

ఆ-వె. న్యాయరీతినెట్టు ♦ లైనసొమ్ముగడింపు
లేనియెడలబాధ ♦ లౌను డబ్బు
లేనివానిదయ్య ♦ మైననొల్లదటంచుఁ
బ్రజలుచెప్పుకొనెడు ♦ పల్కువినమె?

'సిరియబ్బదుగాని చిడుమబ్బును.'

గీ. చెడ్డగుణములఁ గలవారి ♦ స్నేహమెపుడొ
నర్పఁబోకుము చెడ్డగు ♦ ణాలె వేగఁ
గల్గెడిని సిరియబ్బదు ♦ గాని చిడుము
అబ్బునను మాటలేదె నీ ♦ వాలకింప?

'అడిగిననఁగాని యమ్మైనఁబెట్టదు.'

గీ. వస్తువేదైననీకుఁ గా ♦ వలసియున్న
నడుగుమేకాని మొగమోట ♦ మందఁబోకు
మడిగిననుగాని యమ్మయు ♦ నైనఁబెట్ట
దనెడులోకోక్తినెపుడైన ♦ వినుటలేదె?

కడచిన 30 సం॥ల నుండియు నాంధ్ర దేశమునందలి స్త్రీవిద్యాభివృద్ధి.

(మ-రా-రా-శ్రీ, రాయసము వేంకటశివుఁడు బి. ఏ. ఎల్. టి. గారిచే వ్రాయఁబడినది.)

గాఢనిద్రనుండి యపుడె మేల్కాంచిన మనుష్యుఁడు వెనుకఁజూచిన వస్తువునె వీక్షించి యాశ్చర్యపడునట్టుగ, నిటీవలఁ గొన్ని శతాబ్దములనుండి తన్నావరించిన యజ్ఞానతిమిరమునుండి వెలువడిన భారతమాత తన పుత్రులును బుత్రికలును స్వీకరించు విద్యను జూచి యద్భుతము నొందుచున్నది! ఆంధ్రదేశీయులు విద్యావిషయమునఁ బూర్వకాలమునందును బేరెన్నికఁగన్నవారు. ఆంధ్రులు ఉత్తర మధ్య దక్షిణ హిందూదేశ భాగములలోఁ దమరాజ్యములు స్థాపించుకొనుటయెగాక, జావా, బలి మొదలగు పరదేశములను జయించి, యచటఁ దమ రాజ్యమును నాగరికతను నెలకొల్పియున్నారు. ఆసియా ఖండమునందలి భాషలలో వీనుల కింపగు శబ్దములును, గనులకు సొంపగు నక్షరములును గలఁ దెలుఁగు భాషను వీరు ఉపయోగించి యభివృద్ధిగావించుటనుబట్టియె వీరిగౌరవమును మన మొకింత గ్రహింపవచ్చును. "తెలుఁగు మాఱుట" అనునది తెలివినొందిరనుటకును, నాగరికత గాంచిరనుటకును బర్యాయపదమైనపుడు, తెలుఁగు వారి పూర్వకాలపు నాగరికతను గుఱించి యంతఁగఁ బ్రస్తావింపనక్కరలేదు.

చుట్టుప్రక్కలనుండు గౌడులవలెను దురకలవలెను వీరి స్త్రీలకు రాణివాసము లేదు. అనేక నిదర్శనములఁబట్టి యాంధ్ర స్త్రీలు పూర్వకాలమున విద్య నేర్చి యుండిరనియె మన మూహింపవలసి యున్నది. కవిత్వము చెప్పినవారిలో లీలావతి, మొల్ల, తరిగొండ వేంగమాంబ, ముద్దు పళని, మొదలగు తెలుఁగు స్త్రీలుండుటవలన స్త్రీలు భాషాజ్ఞానమె గాక, భాషాపాండిత్యముఁగూడఁ గాంచియుండిరని చెప్పవచ్చును. ఇట్లుండినను హిందూదేశమందలి తక్కిన ప్రజలవలెనే వీరును నిటీవల వన్నె తగ్గియుండిరి. కాని యాంగ్లేయరాజ్యము దేశమున స్థాపింపఁబడి, తిరిగి దేశమునకు స్వస్థతఁ గలిగింపఁగనే, యాంధ్రులును పూర్వుల విద్యనభ్యసింపఁదొడంగి, యావిద్యాలాభమును దమ స్త్రీలకును గలుగఁజేయనారంభించిరి.

కాని, ముప్పది సంవత్సరముల క్రిందట మన దేశీయులకు స్త్రీవిద్యయం దంతగ నాదరము లేక యుండెను. స్త్రీవిద్య యనుమాటయె యనేకులకు హాస్యాస్పదముగ నుండెను. "స్త్రీలు విద్యనేర్చి యుద్యోగములుచేయనా, యూళ్లేలనా?" యని పలువురు గేలిసేయసాగిరి. అప్పటి జనుల కనేకులకు యీవిద్యయొక్క యావశ్యకము బాగుగఁ దెలియకుండెననుట మనలోఁ గొందఱి కనుభవైకవేద్యము. ఈ సంగతి, యీకాలమున నాంధ్రభాషలో శ్రీరావు బహద్దరు కందుకూరి వీరేశలింగము పంతులుగారు రచించిన కొన్నిపుస్తకములను బట్టియును, ఈ దిగువ నుదాహరించిన యంకెలను బట్టియు దెలియఁగలదు. చెన్నపురి రాజధానిలో 1908 వ-సంవత్సరమునఁ గల బాలికా పాఠశాలల సంఖ్య 1238 కంటె నధికముగను విద్యనభ్యసించు బాలికలసంఖ్య 168,697 కంటె నెక్కువుగనున్నది. కాని 1881 వ- సంవత్సరమున నీరాజధానిలో 543 బాలికాపాఠశాలలు మాత్రముగలవు; అప్పటి విద్యార్థినుల సంఖ్య 32,341 మాత్రమె.

ఈ ముప్పది సంవత్సరములలోఁ దెలుగు దేశమును ఈ విద్యావిషయమున నభివృద్ధిఁజెంది ముందడుగు వేయుచునేయున్నది. దీనికిఁగల ముఖ్యకా

రణములఁ గొన్నిఁటిని బేర్కొనుచున్నాను. విద్య నేర్చుటవలననే దొరతనమువారి కొలువులోఁగాని, వేఱువిధముగఁగాని జీవనోపాధి సంపాద్యమగునని మన దేశీయులు గ్రహించి, వేవేగమె తమబాలురను బట్టణములకుఁ జేర్చి, వారికి విద్యఁజెప్పింపఁ దొడంగిరి. ఇంట నొక బాలుఁడు చదువుకొనుచున్నపుడు, మాటలు రాని శిశువుకూడ నొకపాత్రమును జేతఁబూని, "కా, కీ" యనుచుండును. విద్య నేర్చు బాలురనుజూచి, బాలికలును జదువ మొదలుపెట్టిరి. ఇల్లు విడిచిన నల్లరియైనఁ దప్పునని తల్లులు తమకూతులను బాఠశాలల కంపసాగిరి. పట్టణములందు సాధారణముగ బాలికా పాఠశాలలుగాని, బాలుర పాఠశాలలలోనే బాలికలనుగూడఁ జేర్చుకొనుపద్ధతిగాని యుండెను. దొరతనమువారు బాలికలు చదువు పాఠశాలల యుపాధ్యాయులకు వార్షికముల నిచ్చుచుండిరి. పట్టణములందును బల్లెలందును నుపాధ్యాయులు సొంతముగనే బాలికాపాఠశాలలను బాలికల తరగతులను స్థాపించి జరుపుచువచ్చిరి. ఇట్టివారికి దొరతనము వారేగాక, స్త్రీవిద్యాభిమానులగు పెద్దమనుష్యులును సాహాయ్యము చేయుచువచ్చిరి. బాలికా పాఠశాలల ననేకప్రదేశములందు స్థాపించి యవిచ్ఛిన్నముగ జరిపిన స్త్రీవిద్యాభిమానులలోఁ గీర్తిశేషులయిన విజయనగరము మహారాజుగారగు శ్రీ యానందగజపతి మహారాజుగారొకరు. మొదట నుపాధ్యాయులకు ధన సాహాయ్యము మాత్రమె చేయుచువచ్చిన దొరతనమువారు క్రమముగ ననేక బాలికా పాఠశాలలను దామే పోషింపఁబూనిరి. బాలికాపాఠశాలలను బరీక్షించుటకు బ్రథమమున నొకరిద్దఱును పరీక్షాధికారిణులను మాత్రమె నియమించి, పురుషులనె క్రింది యుద్యోగముల కేర్పఱచిన ప్రభుత్వమువారు, రానురాను, చెన్నపురిరాజధానిలో పెక్కుమందిదొరసానులను పెద్దపరీక్షాధికారిణులుగను, పెక్కండ్రు స్త్రీలను జిన్నపరీక్షాధికారిణులుగను నియమించి, యనేకవిధముల స్త్రీవిద్యాభివృద్ధి విషయమున నాదరము గనుబఱచుచున్నారు. దక్షిణ హిందూదేశమందలి సంఘసంస్కర్తలలో నగ్రగణ్యులగు శ్రీ రా॥బ॥కం॥ వీరేశలింగముపంతులుగారు, ఆంధ్రదేశపు స్త్రీవిద్యాభిమానులలో ముఖ్యులనిచెప్పవచ్చును. ఈ మహామహుఁడు, అనాథయువతులకు రక్షణోపాయములఁ గల్పించుటయందెగాక, స్త్రీవిద్యా, స్త్రీస్వాతంత్ర్యముల విషయమందును మిక్కిలి కృషిచేసెను. వీరు రచించిన గ్రంథములును బ్రకటించిన పత్రికలును నాంధ్రదేశీయులను గన్నులు తెఱచునట్లు చేసెననిచెప్పిన నతిశయోక్తిగాదు. వీనికన్నిటికిని జేయూతగ దేశమున నాగరికతను వ్యాపింపఁజేయునట్టి సాధనములు సమకూర్పఁబడెను. పాఠశాలలు, తంతితపాలు, పడవలు, పొగబండ్లు మొదలగు ననేకసదుపాయములు దేశమునం దేర్పడి, స్త్రీవిద్యాభివృద్ధికి సహకారులగుచున్నవి.

ఆంధ్రదేశమునఁ బ్రస్తుతమున స్త్రీవిద్య బాగుగ వ్యాపించినదనుటకుఁ గొన్ని నిదర్శనముల నగపఱచెదను. వీనిలోనొకటి లెక్కలు. తెలుఁగుదేశమంతటినిగుఱించిన సరియగు లెక్కలను జూపించుటకష్టము. కావునఁ జెన్నపురిరాజధానిలోని దెలుఁగుదేశభాగమగు నుత్తరసర్కారులో స్త్రీవిద్యాభివృద్ధినిసూచించు లెక్కలుమాత్రమె యీక్రింద వివరింపఁబడినవి. వీనినిబట్టియెల్లెడలను బాలికాపాఠశాలలయొక్కయు, నందుఁజదువు విద్యార్థినులయొక్కయు సంఖ్య వృద్ధియగుచున్నదని తెలియఁగలదు.



ఉత్తర సర్కారులలో స్త్రీ విద్యాభివృద్ధిని గనపరచెడి పట్టిక.

సంవత్సరము.	బాలికా పాఠశాలల సంఖ్య.	బాలికా పాఠశాలల లోని విద్యార్థినుల సంఖ్య.	పాఠశాలకుఁ బోఁదగిన వయస్సుగల బాలికల సంఖ్య.	విద్య నేర్చుచున్న బాలికల మొత్తము సంఖ్య.	పాఠశాలలకుఁ బోఁదగిన వయస్సుగల 100 గురు బాలికలలోను జదువుచుండెడి బాలికల సంఖ్య.
1881	67	2569	496211	5372	ఒకరుమాత్రమె.
1908	329	17091	731459	43546	ఐదుగురుమాత్రమె.

ఈపై లెక్కలలోని యంకెలుదాదాపుగ మాత్రమె సత్యమును జూపించునని చెప్పవలసియున్నది. 1908 వ సం॥ రమున విద్య నేరువదగిన మొత్తము బాలికలసంఖ్య 1901 వ సం॥ జనాభా లెక్కలనుబట్టి వేయఁబడినది. ఉత్తరసర్కారులు పూర్వము గంజాము, విశాఖపట్టణము, గోదావరి, కృష్ణాజిల్లాలుగ భాగింపఁబడి యుండెను. 3-4 సంవత్సరములనుండి, యీ దేశభాగమె 5 జిల్లాలుగ విభజింపఁబడియుండుటయెగాక, నూతన మండలమగు గుంటూరులో నెల్లూరు జిల్లాలోని వంగవోలుతాలూకాకూడఁ జేర్పఁబడినది. కాఁబట్టి యుత్తరసర్కారుల పరిమితి కొంచెము హెచ్చినది.

ఇంక రెండవనిదర్శనమనఁదగు పుస్తకములు మొదలగువానిని గుఱించి చెప్పెదను. ఈసందర్భమున రాజమహేంద్రవరవాస్తవ్యులగు శ్రీరా॥బ॥కం, వీరేశలింగము పంతులుగారిని ముందుఁ బేర్కొనవలసియున్నది. 1873 వ. సం॥ మునుండియు వీరుబందరునందలి "పురుషార్థప్రదాయిని" మొదలగుకొన్ని పత్రికలలో స్త్రీవిద్యనుగూర్చిన వ్యాసములును పద్యములునువ్రాయుచు, స్త్రీవిద్య కూడదనువారితోఁ బత్రికాముఖమున వాదనలుసల్పుచు, "వివేకవర్ధని" "చింతామణి" మొదలగు పత్రికలనుస్థాపించి, వానిలో స్త్రీవిద్యకు సహాయభూతమగు సంగతులు చర్చించుచు, వ్యాసములు వ్రాసియున్నారు. 1883 వ సం॥ ఏప్రిల్ నెలలో స్త్రీలయుపయోగార్థమై ప్రత్యేకముగ వీరు "సతీహితబోధిని" యనుపత్రికస్థాపించి, సుమారు 3 సంవత్సరములు నడపిరి. ఇదిగాక, వీరు సత్యసంజీవని, చంద్రమతిచరిత్రము, సత్యవతి చరిత్రము మొదలగు పుస్తకములురచించిరి! ఇప్పటివఱకు నీపుస్తకములే మనబాలికలకును స్త్రీలకును జదువ ననుకూలించుచున్నవి. స్త్రీవిద్యయనినఁ గంటగించువారివాదనల నీయన తనపత్రికలందును బుస్తకముల లోను బ్రహసనములరూపమునను ఖండించి, ఆంధ్రపత్రికా ప్రపంచమునకు సంస్కరణమనినను, ముఖ్యముగ స్త్రీవిద్యపట్లను, నత్యాదరముఁ గలుగఁజేసిరి. 1893 వ సం॥ రమునఁ జెన్నపురియందు శ్రీమల్లాది వేంకటరత్నము బి.యె. గారు "తెలుఁగుజనానాపత్రిక"ను స్త్రీలయుపయోగార్థమై స్థాపించి యొక సంవత్సరముజరపి మానివేయఁబూనుకొనఁగా ఆపత్రికను నేను దీసికొని 1894 వసం॥ జూలై నెల మొదలు 1907వ సం॥ జూను నెలవరకును బ్రకటించితిని. ఆ కాలములో "జనానాపత్రిక" చెన్నరాజధానిలోని

సృష్టిచమత్కృతులు.

(ఇది మ-రా-రా-వేమూరి,విశ్వనాథశర్మ బి. ఏగారిచే వ్రాయఁబడినది.)

రేడియము. (Radium.)

ప్రపంచమునందుండు వస్తుసముదాయము నంతయు భౌతికశాస్త్రజ్ఞులు మూలద్రవ్యము లనియు మిశ్రద్రవ్యము లనియు రెండుతెగలుగ విభజించిరి. మూలద్రవ్యములు ప్రథమపదార్థములు; ఇవి స్వయంసిద్ధములు; వీని కూడికవలన మిశ్రద్రవ్యములు కలుగుచున్నవి.

ధాతువులనియు ఉపధాతువులనియు మూలద్రవ్యములు రెండుతరగతులు. ధాతువులనగా ప్రకాశము గలవని యర్థము. స్వర్ణము, రజతము, తామ్రము లోహము మొదలగు మూలద్రవ్యమును ధాతువులలోఁ జేరినవి. ఈ క్రింద వివరింపఁబోవు రేడియము కూడ ధాతువులలో నొకటి.

రేడియమును కనుగొనినవారు.

రేడియమును కనుగొనునది 'మేడమ్ క్యూరీ' (Madam Curie) అను ఫ్రాన్సుదేశపు నారీమణి; దీనిని కనుగొనుటయం దామె తన భర్తయగు 'పైరీక్యూరీ' (Pierre Curic) వలన నసమానమైన సహాయము పొందెను.

రేడియమును కనుగొనినవిధము.

సృష్టియందు కొన్నిస్వయంప్రకాశములగు (self-luminous) పదార్థములు కలవని యందఱకును దెలియును.అందు మిణుగురుపురుగు సర్వసాధారణమయినది.ఇట్లచేతనములలోనయితము స్వయంప్రకాశములగువస్తువులుకొన్నికలవు.'యురేనియమ్'(Uranium) అనుధాతువయు, దానియొక్కకొన్నిమిశ్రద్రవ్యములును, మిణుగురుపురుగువలె స్వయంప్రకాశములు. ఈ యురేనియముగల మిశ్రద్రవ్యము సాధారణముగ'పిచ్ బ్లెన్డు' (Pitch blend) అనుఖనిజము (Mineral) నుండి తీయఁబడును. ఈ మిశ్రద్రవ్యమును విడఁదీసిన తరువాత సయితము శేషించిన 'పిచ్ బ్లెండు' కొంతత ళుకుఁగలిగి యున్నట్లు 'మేడమ్‌క్యూరీ' అనునామెకను గొని, దానిని 'సోడాపొడి' (Carbonate of Soda)లోఁ గలిపి కాచినతరువాత దానిని ఆమ్లములో (acid) కరిగించి యాద్రావణముగుండ (solution) ఉదజగంధకిదము (Hydrogen sulphide) అను నొకవాయువు నుబంపెను. ఇట్లుసుమారు ఇరువదిమారులు సేయునప్పటికి ఒకటన్ను 'పిచ్ బ్లెన్డు' నుండి 16-పౌనులు 'బేరియమ్‌క్లోరైడ్' అనుఇంగ్లీషుపేరుగల 'భారహరిదము' (Barium Chloride) ఏర్పడెను. ఇది'యురేనియము' కంటె 60-రెట్లెక్కువ ప్రకాశముకలిగి యుండెను.

ఈభారహరిదమును వేడినీటిలో కరిగించి చల్లార్చినయెడల నొక'గ్రైను' (grain) కంటె తక్కువబరువుగల పదార్థ మాద్రావణమునుండి మొట్టమొదట విడిపోవును. ఇదియు రేనియముకంటె పదిలక్షలరెట్లెక్కువ ప్రకాశముగనుండెను. ఇదియె రేడియముగల మిశ్రద్రవ్యము.

మొట్టమొదట 'మేడమ్‌క్యూరీ' అనునామె రెండు టన్నులఖనిజమునుండి గ్రైనులోపదియవవంతు రేడియమునుమాత్రము తీయఁగలిగెను. కాని తరువాత 'గిసెల్' (Gicsel) అనుజర్మనీదేశపురసాయన శాస్త్రజ్ఞుఁడు (Chemist) ఒకటన్నుఖనిజమునుండి నాలుగు గ్రైనులు తీయుటకు వీలుకనిపెట్టెను.

రేడియముయొక్క నైజగుణములు.

రేడియము స్వయంప్రకాశమైన ధాతువు. అనగా సూర్యబింబమునుండి వెలువడునట్లు రేడియమునుండి కూడ ప్రకాశమైన కిరణములు వెలువడును. కాని సూర్యకిరణములకును రేడియముయొక్క కిరణములకును భేదముకలదు. ఏదైన నొకదట్టమయిన పదార్థమునడ్డము పెట్టి సూర్యకిరణములనాపవచ్చును. గదిత

లుపులు వేసినప్పుడు భానుకిరణములు గదిఁ బ్రవేశింపఁ జాలవు. ఇట్లే యొక యినుపరేకునడ్డము పెట్టి సూర్యకిరణముల నాపవచ్చును. అనగా సూర్యకిరణములు, ఇనుము కొయ్య మొదలగు పదార్థములగుండ ప్రసరింపలేవని స్పష్టము.

రేడియముయొక్క కిరణము లిట్టివి కావు. ఇదిమూడువిధములయిన కిరణములను ప్రసరింపఁజేయును. అందు మొదటితరగతికిరణములు ఒకయంగుళ మందముగల యినుపరేకుగుండ చొరఁబడిపోవు శక్తికలవి. ఒకయినుపపెట్టెనుమూసిపెట్టి వెలుపల రేడియము నుంచినయెడల పెట్టెయొక్క లోభాగము వెలుతురుగనే యుండును.

ఈకిరణము లొకవిధమైన 'రంజనకిరణములని' (Rontgen or x-rays) చెప్పవచ్చును. చర్మము, మాంసము మొదలగు మఱికొన్ని పదార్థములగుండ ప్రసరించు శక్తియీ రంజనకిరణములకుఁ గలదు. రంజనకిరణముల సహాయమువలన మనుష్యుని శరీరములోని యెముకలను, చర్మ, రక్త, మాంసాది సంపర్కములేక, వాని నిజస్థితిలో 'ఫొటొ' తీయవచ్చును.

రేడియము తనకిరణవితతిచే నితరపదార్థములను ప్రకాశింపఁ జేయగలదు. చుట్టుప్రక్కలనుండు పదార్థములకంటె రేడియము మిక్కిలి వేడిగ నుండును. ఇట్లెంతకాలము తనయుష్ణమును వ్యయపరచుచున్నను దానికాశక్తిలోప మెంతమాత్రమును గానరాదు. రేడియము నొకగొట్టమునందుంచి మూతవేసి కొంతకాలముంచినచో నది కొంతభాగము 'హీలియమ్' (Helium) అను మఱియొక మూలద్రవ్యముగమారును. ఇట్లే 'లిథియమ్' (Lithium) 'సోడియమ్' (Sodium) అను మూలద్రవ్యములు సయితము రేడియము నుండి కలుగుచున్నవని యిటీవలఁ గనిపెట్టిరి.

రేడియముయొక్క యుపయోగములు.

నవనాగరికతను నభివృద్ధి పరచుటకు రేడియము మిక్కిలి సహాయకారి కాఁగలదు. దుర్వ్యాధులను బుట్టించు ననేకసూక్ష్మ జీవులను (Germs) జంపుశక్తి దీనికిఁ గలదు.

కొంచెము రేడియము నొకగొట్టములో నుంచి యాగొట్టమును చేతిలోఁగాని కోటు జేబులోఁగాని యుంచినచో చర్మము పుండుపడును. అనేకవిధములయిన రణములు, క్షయయును, ఒకవిధమయిన కొఱుకు వ్యాధి మొదలగు చర్మరోగములును రేడియముతో చికిత్సచేసినయెడల నిర్మూలమగును. వాతనొప్పులు కడుపునొప్పులు సయితము రేడియమువలన కుదరఁగలవట! సాధారణమైన యంధత్వమును కూడ నిది తాత్కాలికముగఁ బోఁగొట్టకలదు. అట్టి గుడ్డివానియొక్క కనుఱెప్పదగ్గిఱ రేడియముగల గొట్టమునుంచినచో నాగొట్టముంచినసే పాతనికిఁ జూపు కలుగును.

రేడియముయొక్క వెల.

ఇంత యుపయోగ కరమైన వస్తువు సులభమైన వెలకు లభ్యపడునేని ప్రపంచమందఱు నానందింపవలసియుండును. కాని యది ప్రపంచమందు మిక్కిలి స్వల్పమొత్తములో దొఱకుటచేత రేడియము చాల యరుదైన పదార్థమైనది. అమెరికాఖండమునం దచ్చటచ్చట 'పిచ్‌బెన్డు' గనులున్నను నవి యంతశ్రేష్ఠమయినవి కాకపోవుటను బట్టి ఆస్ట్రియా దేశములోని గనులుమాత్రము ప్రపంచమున కంతకు నాధారమై యున్నవి. కాఁబట్టి ఒకపౌను రేడియము రమారమి 3000000 రూపాయిల వఱకు నమ్ముచున్నది.

మనదేశములోకూడ రేడియముదొఱకు ప్రదేశములున్నవని మూడు సంవత్సరముల క్రిందట కనిపెట్టిరి. కాని యవి ఫలితములోని కెప్పుడువచ్చునో తెలియకున్నది.

రేడియము: నవీన రసాయన శాస్త్రము.

(Radium and Modern Chemistry)

రేడియమును కనుగొనినతరువాత నవీన రసాయన శాస్త్రజ్ఞులు తమవాదములను కొంతవఱకు మార్చుకొనవలసి వచ్చినది. పదార్థము (Matter) యొక్క సూక్ష్మతమములయిన భాగములగు పరమాణులు (atoms) అభేద్యములని యిదివరలో వాదించెడివారు. కాని రేడియముయొక్క రెండు, మూడు తరగతుల కిరణములనుబట్టి పరమాణువులు సయితము తమకంటె సూక్ష్మములగుభాగములుగ చీలిపోవు నని తెలియవచ్చుచున్నది.

రేడియము 'హీలియము' మొదలగు నితరమూల ద్రవ్యములుగ (Elements) మారుటను ప్రత్యక్షముగ జూచినతరువాత, పరుసవేది (Philosopher's stone) వలన ప్రాచీనులు తుచ్ఛలోహములను (Base metals) బంగారముగ మార్చువారన్నచో నిది వఱకు గేలిసేయు నవనాగరికు లిప్పుడు తలయూచి యూరకయుండవలసి వచ్చినది!

అమృతాంజనము డిపోవారి దివ్యౌషధములు.

అమృతాంజనము.—	సర్వవిధములయిన నొప్పులకు వజ్రాయుధము.	0—8—0
తామరతైలము.—	ఎట్టి తామరనయినను మూడుపూతలలో మాన్పును.	0—6—0
కేశవర్ధని.—	మోహలావణ్యములకు ప్రాపగు కురులను మనోహరముగ బెంచును. కండ్లకు చలువచేయును.	1—0—0
దంతచూర్ణము.—	చిగుళ్లను గట్టిపఱచి, దుర్గంధముల బాపి పండ్లను ముత్యములవలె నుంచును.	0—2—0
జులాబ్‌మాత్రలు.—	మలబద్ధరోగమునుమాన్పును.	0—8—0

కోరినవారికి క్యాటలాగు ఉచితముగ పంపబడును.

చిరునామా,

అమృతాంజనము డిపో

ఫోర్టు, బొంబాయి.

దంతచూర్ణము:—నోటిలోని దుర్గంధములనుఁ దొలగించి పండ్లను ముత్యములవలె తెల్లగానుంచును. చిగుళ్లనుండి స్రవించు రక్తమునాపును. చిగుళ్లను బలపఱచును. వెలస్వల్పము డబ్బా 1కి 0—2—0 అమృతాంజనము డిపో. ఫోర్టు బొంబాయి.

శ్రీమైసూరుమహారాజుకృష్ణరాజేంద్ర వొడెయర్ బహదూరుగారు,

జి. సి. యస్. ఐ.



H. H. The Maharajah Krishna Rajendra Wodeyar Bahadur.
G. C. S. I.

గౌరవనీయ శ్రీరావు వెంకటశ్వేతచలపతి రంగారావు బహదూర్
బొబ్బిలి మహారాజుగారు. కె. సి. ఐ. యి.



The Honorable The Maharaja Sri Rao Venkata Swetachalapati Rangarow Bahadur K. C. I. E.

సార్వభౌమిక శాసననిర్మాణసభలో న్యాయమంత్రి.
గౌరవనీయ సత్యేంద్ర ప్రసన్న సింహగారు.




The Honorable Mr. Satyendra Prasanna Sinha.

'త్రిలింగము' నుండి 'తెలుఁగు' పుట్టెనా?

లేక

'తెలుఁగు' నుండి 'త్రిలింగము' పుట్టెనా?

(శ్రీయుత కే. వి. లక్ష్మణరావు, ఎం. ఏ., గారిచే వ్రాయఁబడినది)



ఇదివఱకు సాధారణముగా గ్రంథకారు లందఱును 'త్రిలింగ' శబ్దమునుండి తెలుఁగు శబ్దము పుట్టినదని వ్రాయుచున్నారు. శ్రీశైలము, కాళేశ్వరము, ద్రాక్షారామము అను స్థలములందుఁ గల మూఁడు లింగములకు నడుమ 'తెలుఁగు' దేశమున్నందున దానికి 'త్రిలింగ' దేశమని పేరు వచ్చెనఁట. 'త్రిలింగమే' 'తెలుఁగు'గా మాఱెనఁట. 'తెలుఁగే' 'తెనుఁగ'య్యెనఁట. 'తెలుఁగు' గ్రంథకారులందఱిట్లు ఒక్కపాఠమునే పాడుచున్నారు. కాని దీని సత్యాసత్యతలు చక్కఁగఁ బరిశీలించినవారు కాన...

'త్రిలింగ'మను పదము మొ... దనియు 'తెలుఁగ'నుపదమే మొదటినుండియు వాడుకలో నుండె ననియు, ఇటీవలి సంస్కృత పండితులు 'తెలుఁగు' అను ఆంధ్ర పదమునకు సమానోచ్ఛారణ గల సంస్కృత పదముగా నుండవలయునని 'త్రిలింగ'పదమును నూతనముగా నిర్మించిరని నా యభిప్రాయము. బందరు పురమునకు బృందావన పుర మనియు, బెజవాడ విజయవాడ యనియు, కమ్మంమెట్టుకు స్తంభ...గ మనియు, ప్రౌఢనామములు నూతనముగ కల్పింపఁబడుట మన మెఱింగిన విషయమే. అట్లనే ఈ 'త్రిలింగ' శబ్దము పదునొకండవ శతా... ...ందు అనగా నన్నయభట్టుకాలమున ఈశబ్దము వాడుకలో లేదు. ఇందుకు 'తెలుఁగు' మహాభారతమే సాక్షి. అందు 'ఆంధ్ర', 'తెలుఁగు', 'తెనుఁగు', 'వేగినాడు', అను పదములే యుపయోగింపఁబడినవి కాని, 'త్రిలింగ' పదము భాష యను నర్థంబునందు గాని దేశమను నర్థంబునందుగాని వాడఁబడి యుండలేదు. తిక్కన కాలమునందును ఈపదము వా... కానఁబడదు. తిక్కనగారి ... కాలికులగు కేతనాదులుగాని 'త్రిలింగ' శబ్దమును ఉపయోగించి యుండలేదు. కావున ఆకాలమందీశబ్దము పుట్టలేదని మన మూహింపవలసియున్నది. అట్లయిన ఈ శబ్ద మెవ్వరిచే మొదట నిర్మింపఁబడెనో మనము కనుఁగొనవలసి యున్నది.

కాకతీయ ప్రతాపరుద్రుని యాస్థాన పండితుఁడగు విద్యానాధ మహాకవియొక్క బుద్ధివైభవమే ఈ నూతన శబ్దనిర్మాణమునకు హేతువని నాయొక్క తాత్పర్యము. ప్రతాపరుద్రుఁడు పదునాల్గవ శతాబ్దారంభమున నుండెను. కావున విద్యానాథకవి కాలముకూడ నదియే. ఆకాలమందు 'త్రిలింగ' శబ్దమును నిర్మించుటకును దానికి నొక వ్యుత్పత్తి కల్పించుటకును ఒక కారణము గలదు. ఓరుగల్లు రాజధానిగాగల కాకతీయరాజుల రాజ్యవిస్తారమును ఈ మూఁడులింగములును కొంతవఱకు దెలుపుచుండెను. అనగా యీ రాజ్యపు సీమయొక్క

మూఁడువైపుల నీ మూఁడులింగము లుండెనని చెప్ప వచ్చును. కావుననే విద్యానాథుఁడు ప్రతాపరుద్రీయమునందు ప్రతాపరుద్ర మహారాజు నుద్దేశించి ఈప్రకారము చెప్పియున్నాడు:—

(నాటక ప్రకరణము చతుర్థాంకము 44-వ శ్లోకము.)

"స్వామింస్త్రిలింగ దేశపరమేశ్వర!"

శ్లో. "యైర్దేశ స్త్రిభిరేవయాతిమహతీం
ఖ్యాతింత్రిలింగాఖ్యయా।
"యేషాంకాకతిరాజకీర్తివిభవైః
కైలాసశైలాః కృతాః।
"తేదేవాః ప్రసరత్ప్రసాదమధురా
శ్రీశైలకాళేశ్వర।
"ద్రాక్షారామనివాసినః ప్రతిదినం
త్వచ్ఛ్రేయసేజాగ్రతు॥"

స్వామీ! త్రిలింగపరమేశ్వరా! ఎవరి ... 'త్రిలింగ'మను పేరువడసి మిక్కిలి ఖ్యాతిని చెందెనో, కాకతీయరాజుల కీర్తి వైభవముచే ఎవ్వరి (తెల్లని) కైలాసశైలములు చేయఁబడెనో వ్యాపించిన యనుగ్రహముచే కమనీయులగు శ్రీశైల, ద్రాక్షారామ, కాళేశ్వర నివాసులైన యా దేవతలు నీ శ్రేయస్సు విషయమై ఎల్లప్పుడును జాగరూకులై యుండుదురు గాత.

పైని ఉదాహరింపఁబడిన ప్రతాపరుద్రీయ శ్లోకమువలన 'త్రిలింగ' సంబంధములైన మూఁడులింగములును కాకతీయరాజ్యమునకు సంబంధించినవని స్పష్టముగ తెలియవచ్చుచున్నది. ఇచ్చట కాళేశ్వరమునుగుఱించి మనవారు పడుచున్న పొఱబాటు చూపవలసి యున్నది. కాళేశ్వరమనగా శ్రీకాళహస్తి యని కొందఱు వ్రాసియున్నారు. అట్లు వ్రాయుటకు భూగోళజ్ఞానము లేమియే కారణము. ఈ త్రిలింగసంబంధమైన కాళేశ్వరము నైజాము రాజ్యములో మంథెన గ్రామమునొద్ద నున్నది. కావున నేఁ దానిని సాధారణముగా మంథెన కాళేశ్వరమనియెదరు. అచ్చట కాళేశ్వరుఁడను దేవుఁడు కలఁడు. ఈ కాళేశ్వరము మంథెన కాళేశ్వరముగాక శ్రీకాళహస్తి యైనయెడల ఈ మూఁడులింగముల మధ్యనున్న దేశము మిక్కిలి చిన్నది యై యందు కాకతీయరాజుల రాజధాని యైన ఓరుగల్లుకాని ప్రస్తుతపు నైజాము రాజ్యమునందున్న 'తెనుఁగు' దేశము అంతయుగాని అనగా 'తెనుఁగు' దేశములో రమారమి సగము దేశము త్రిలింగములోనికి రాకపోవుటయేకాక యీ కాలమందు ఇంగ్లీషువారి స్వాధీనమునందున్న 'తెలుఁగు' జిల్లాలలోని కృష్ణా జిల్లాయొక్క పశ్చిమార్థముకూడ నందుండనేరదు. కావున కాళహస్తి హద్దుగాగల దేశము, విద్యానాథునిచే వర్ణింపఁబడిన త్రిలింగ మెప్పటికినిఁ గానేరదని 'తెలుఁగు' దేశపుఁ బటము చూచినవారందఱికిని స్పష్టమగును. ఇదియునుఁగాక తెలుఁగుదేశపుఁ బశ్చిమసీమమీఁద కాళేశ్వరమను క్షేత్ర మొకటి యుండఁగా దానిని విడిచి కాళేశ్వరమనఁగా కాళహస్తి యని కొందఱు పండితులేల చెప్పెదరో తెలియకున్నది. ఇంతటితో కాళేశ్వర వాదము చాలించి మన మూలవిషయమైన త్రిలింగశబ్దోత్పత్తినిగుఱించి విచారింతము.

'త్రిలింగ' మునుండి 'తెలుఁగు' పుట్టిన మాటయే వాస్తవమైనయెడల ఒకానొక కాలమందు ఈదేశమునకు త్రిలింగమను వాడుకపేరు ఉండి యుండవలెను. భాషకు త్రిలింగీ యను నామ ముండవలయును. మహారాష్ట్రదేశపు భాష మహారాష్ట్రి. మగధదేశపుభాష మగధి. ఇట్లే త్రిలింగి భాష ఎచ్చటనైనఁ జెప్పఁబడి యున్నదా? 'త్రిలింగ' శబ్దము, విద్యానాథునికి పూర్వము వ్రాయఁబడిన గ్రంథములలో నేను జూచినంతవఱకుఁ, గానరాలేదు. కొన్ని పురాణములలో త్రిలింగశబ్దము దేశ

అమృతాంజనము:—ఎట్టిజబ్బులకయినను ప్రథమమున వాడవచ్చును. వాడుక ... పేజీలుగల పుస్తకము ఉచితముగ బంపఁబడును.

పరముగా వ్రాయఁబడియున్నది. కాని పురాణ రచనాకాలము నిశ్చయముగఁ దెలియనందునను, కొన్ని పురాణములు పురాతనములని తెలిసినను వానిలో నూతనముగా ప్రక్షిప్త శ్లోకములనేకములు కలుపఁబడినందునను, ‘ త్రిలింగ ’ సంబంధమైన చర్చ పురాణములఁ బట్టి నిశ్చయించుటకు వీలులేదు. తదితర గ్రంథములఁబట్టి నిశ్చయింపవలయును.

పైని చెప్పఁబడిన మూఁడు లింగములవలన ‘ తెలుఁగు ’ దేశమునకు ‘ త్రిలింగ ’ మనునామము రాలే దనుటకు మఱియొక కారణముకూడ కలదు. ఈ మూఁడులింగములకు వెలుపల మూఁడువైపులను తెనుఁగు దేశము వ్యాపించి యున్నది. ఈ మూఁడు లింగములుగల స్థలమును మూఁడుకోణములుగా భావించి యొక కల్పిత త్రిభుజలు నిర్మించుకొని చూచిన యెడల దీనికి పశ్చిమమున నైజాము రాజ్యములోని కొంత ‘ తెలుఁగు ’ దేశమును ఈశాన్యమున గోదావరి జిల్లాలోని సగభాగమును విశాఖపట్టణము జిల్లాయును గంజాములోని కొంతభాగమును ఆగ్నేయమున గుంటూరు జిల్లాలోని చాల భాగమును, నెల్లూరు, ఉత్తర ఆర్కాడు, కడప, కర్నూలు, అనంతపురము, బళ్లారి జిల్లాలును, ఈ మూఁడులింగములకు వెలుపలనుండును. అనగా నివన్నియు త్రిలింగములోనివి కావు. శ్రీశైల, ద్రాక్షారామ, కాళేశ్వరములకు వెలుపల నింత తెలుఁగు దేశ ముండఁగా ఈ మూఁడులింగములనుఁబట్టి ఈ దేశమునకు త్రిలింగదేశము వచ్చెననియు, నందుండి తెలుఁగు పుట్టెననియుఁ జెప్పుట ఎట్లు పొసఁగును.

కావున పైని చూపఁబడిన కారణముచే మన దేశమునకు మొదటినుంచి ‘ తెలుఁగు ’ దేశమనియే నామము కలదనియు, ‘ త్రిలింగ ’ మను నామమెన్నఁడును లేదనియు సంస్కృత పండితులు తెలుఁగనుపదమునకే తమ పాండిత్య ప్రకర్షణార్థమై ‘ త్రిలింగ ’ మను సాంస్కృతిక రూపము నొసంగిరనియు, ఆపదము శ్రీశైల, ద్రాక్షారామ, కాళేశ్వరములలోని లింగములవలన కలిగెనని యొక కాల్పనిక వ్యుత్పత్తిని మొదట కల్పించినవాఁడు విద్యానాథుఁ డనియు, అట్లతఁడు కల్పించుటకు ఓరుగంటి రాజ్యములో మూఁడుదిక్కుల మూఁడు లింగము లుండుటయే కారణ మనియు నాయొక్క యభిప్రాయము. పండితులు దీనినిఁ జక్కఁగ పరిశోధింతురుగాక.

క్రొత్త విషయమును చెప్పిన వానిని మన పండితులు కొందఱు నిందించుట సహజము కావున నన్ను కొందఱు ప్రస్తుతవిషయమును గుఱించి దూషింతురని నే నెఱుంగుదును. కాని వారి దూషణ భూషణలతో నాకు ప్రయోజనము లేదు. సత్యాన్వేషణమే నాపని. కావున నెవరైన ఈవిషయమును ఖండింపఁ దలఁచిరేని సప్రమాణముగ వ్రాయఁ బ్రార్థితులు. నన్నయభట్టు తిక్కనసోమయాజులచే రచియింపఁబడిన గ్రంథములలోగాని, పదునాల్గవ శతాబ్దమునకుఁ బూర్వము రచింపఁబడిన మఱే గ్రంథమునందుగాని త్రిలింగశబ్ద ప్రయోగమును ఎవరైన చూపినయెడల నేను నా యభిప్రాయములను మార్చుకొనుటకు సిద్ధముగ నున్నాను. ప్రక్షిప్త భూయిష్ఠము లైన పురాణముల నుదాహరించిన లాభము లేదని నే నిదివఱకే వ్రాసి యున్నాను. సత్యాభిమానమే వలయును గాని పక్షాభిమానము వలదుగదా.



సముద్రయానము.

(మ-రా-రా-శ్రీ, వింజమూరి భావనాచార్యులు గారిచే వ్రాయఁబడినది)



పూర్వకాలమున నన్ని దేశములకంటె భాగ్యవంతమై, వాణిజ్య శిల్పాదులలోఁ బ్రసిద్ధిఁ గాంచి యున్న హిందూదేశ మిప్పుడు తన పూర్వౌన్నత్యమును బోఁగొట్టుకొని యితర దేశముల యెదుటఁ దల యెత్త లేకున్న దనుట నిర్వివాదాంశము. మన దేశము పూర్వమునకంటెఁ జెడిపోయినదని నేను జెప్ప సాహసింపలేనుగాని, యీ దేశము నానాఁటికి నభివృద్ధిఁ జెందకుండ యథాస్థితిలో నుండ, నితర దేశీయులు తమ నిద్రనుండి మేల్కాంచి, అన్ని విధంబుల వేయిమడుంగు లెక్కువ వృద్ధిఁగాంచిరి. మన దేశములో నెడతెగక ప్రవహించెడి మహానదులు, మిగుల ఫలవంతమైన భూమి, సుప్రసిద్ధములగు మహోన్నత పర్వతములు, నానావిధములైన దివ్యౌషధులు, పైరులం బెంచుటకుఁ దగిన సమశీతోష్ణములు, ఇంక నెన్నియో సదుపాయములు గలిగి యుండియు, నీస్థితిలో నుండుటకు ముఖ్యకారణ మేమని యాలోచించుదము. ఒకమహాభాగ్యసంపన్నుఁ డొక కోటఁ గట్టుకొని, దానిలోఁ గావలసిన యన్ని పదార్థముల నుంచుకొని, తన పరిజనమును గోటగడి దాటిపోరాదని నిబంధనలఁ గావించి, బహుసంవత్సరము లిలు వెడలకుండె నేని, వాఁడున్న స్థితిలో నుండునుగాని యభివృద్ధిఁ గాఁజాలఁడుగదా! ఇదేవిధముగ మన దేశీయులు పూర్వకాలమునందు మహాభాగ్య సంపన్నులై, తమ కేకొఱంత లేకుండుటచేఁ దమ దేశమె సర్వోత్కృష్ట మైనదనియుఁ దామే నాగరికాగ్ర శ్రేష్ఠులమనియు, మతములోనేమి, రాజ్యతంత్రములోనేమి, శిల్పాదులలోనేమి, బలవీర్యశౌర్యాదులలోనేమి, తమకంటె నధికులు లేరనియు నెంచుచు, నితర దేశములకుఁ బోవుట తగ్గించి కూపస్థ మండూకములవలె నుండ, నప్పటి కనాగరికులుగ నుండువారు, రాను రాను నాగరికులై, ఖగోళాది శాస్త్రముల నేర్చి, శిల్పవిద్యా నిపుణులై, సముద్రయానములఁ జేసి, యితర దేశములలో నుండు విశేషంబుల నరసి, మన దేశమునకుఁగూడఁ బలు యాత్రలఁ జేసి, యిచటి రాజులచే సన్మానములఁ బడసి, వాణిజ్యాభివృద్ధిఁ గావించుకొని, యుద్ధ నైపుణ్యతయం దసమానులై, పలు దేశములు వ్యాపించి, తుదకు మన దేశమునకు సార్వభౌమత్వమునుగూడ వహించిరి. పలుజాతులగు నన్యదేశీయులు మన రాజ్యలక్ష్మినిఁ బొందుటకుఁ బ్రయత్నించినను వారందఱు కృతార్థులుగాక తుదకు మన రాజ్యలక్ష్మి యాంగ్లేయులను వరించుట భగవత్సమ్మత మనుటకు సందియము లేదు. ఈ యాంగ్లేయ మహారాజ్యమువలన మన కనేకములగు సదుపాయములు గలిగినను, మన స్వయంకృషి లేమింజేసి యవి యంత ప్రయోజనకారి గాకున్నవి. ఏఁబది సంవత్సరముల పాశ్చాత్త్య సంబంధము జపానువారిని మహోన్నతపదవికిఁ దీసుక రాఁగలిగినపుడు, కొన్ని శతాబ్దములనుండి పాశ్చాత్త్యసంబంధముగల మనము యథాస్థితిలో నుండుట లేక హీనదశకు వచ్చుట మనలోపమనక తీరదు. మన దేశముయొక్క అధఃపాతమునకు ముఖ్యకారణము, మనవారు సముద్రయానమును, తద్వారా పర దేశములకుఁ బోవుటయు మాని

వేయుటయె యని చెప్ప సాహసింపఁ గలను.

పూర్వకాలమునందు సముద్రయానము సర్వసాధారణముగా జరుగుచుండెనని మన వేదాదులు ఘోషించుచున్నవి. పూర్వ శాస్త్రములలో నెక్కడను, సముద్రయానము నంతగా నిషేధింపక పోయిన ఏకారణముచేతనోగాని మనవారు దానినిఁ గొన్ని శతాబ్దములనుండి మానివేసినారు. డెరయను, అలెగ్జాండరు మొదలైనవారిండియాకు దండెత్తి వచ్చినపుడు వారి నిక్కడనుండి వెడలఁగొట్టుటకు విశ్వప్రయత్నములఁ జేసిరిగాని, వారేదేశమునుండి వచ్చిరో, వారి స్థితిగతు లేమో, గమనించి వారి దేశములపై దాడి వెడలుటకు మనవారు సాహసింపరైరి. అక్బరుగాని, యితర చక్రవర్తులుగాని, విజయనగర సంస్థానాధిపతులుగాని, జామురిన్ ప్రభువుగాని, యైరోపీయులకుఁ దావొసఁగి, సన్మానించి, వారి వ్యాపారమునకుఁ బ్రోత్సాహముఁ గలుగఁజేసిరేగాని, యొక్కరైనఁ దాముకూడ మనదేశీయులను వారి దేశములకుఁ బంపి, మన వాణిజ్యశాలలను, వారి దేశములలో స్థాపనఁజేయు నవసరముం గమనింపలేకపోయిరి. ఇతరదేశములు ప్రకృతిశాస్త్రసహాయముచే యంత్రాదులను, ధూమ నౌకలును, ధూమ శకటములనుఁ గనిపెట్టి తమ మతాభివృద్ధిఁ గావించి, మహోత్కృష్టపదవి నొందుచుండ, మనవారంధుల వలె నొకచోటఁ గూర్చుండి, అశన విసనములకున్న మాత్రానఁ, దమకంటె నధికులు లేరని సంతసించుచుండుటయే మనవారి పురోవృద్ధి భంగమునకు మూలము. రాజ్యతంత్రములో నేమి, కృషి వాణిజ్యములలో నేమి, ప్రకృతి శాస్త్రాదులలో నేమి, అన్యదేశీయులు మనకంటె వేయిమడుంగు లధికులని, మన మందఱ మేకగ్రీవముగా నొప్పుకొనక తీరదు.

మతవిషయమై యాలోచింతమూ, మన మతములోనుండు జను లితరమతావలంబకులకంటె తక్కువ సంఖ్యఁ గలవారగుటయే గాక, మనమత మితర దేశములలో వ్యాపించకేము సరిగదా? మనవార లనేకు లితర మతావలంబకు లైరి. ఇంక నగుచున్నారు. విద్యాధిక్యతను జూచినమూ, మనకంటె జర్మనీ, యింగ్లండు, జపాను, అమెరికా దేశీయులు మహోన్నతస్థితిం బడసియున్నారు. మన పండితులకు సంశయ నివారణఁ జేయతగినంత సంస్కృత పండితుఁడు మాక్సుముల్లరు (Maxmuller) గారను వారీమధ్య నిగ్లండులో నుండెనని బహుజను లెఱింగియున్నారు. జర్మనీ దేశస్థుఁడగు స్కోపన్ హేరెన్ గారివంటి వేదాంతులు మన దేశమం దిటీవల లేరుగదా! మన దేశభాగ్యముఁజూచి నోరూరి యితర దేశీయులు మన దేశమునకు వచ్చి, వర్తక సంఘముల నేర్పఱచియు, రాజ్యములను స్థాపించియు నభివృద్ధిఁ గాంచిరనియు, ఇంగ్లండు మొదలగు దేశముల మహాభాగ్యమునకు భరతఖండమే కారణమనియు చరిత్ర లుద్ఘోషించుచున్నవి. ఇప్పుడు మన దేశస్థితి శోచనీయముకదా? ఇందునకుఁ గారణమేమి? మనపురోవృద్ధికిఁ దగిన ప్రయత్నములం జేయకుండుటే!

మన దేశములోని జనసంఖ్య నానాటికి హెచ్చుచున్నది. పూర్వ మడవులుగా నుండు భూము లిపుడు సేద్యములో నున్నవి. కాని మన దరిద్రము కూడ మనతోఁ బెరుగుచునే యున్నది. ఇందుకుఁ గారణములు రెండు. అందుఁ బ్రథమకారణము, భూముల స్థితినిఁ గనిపెట్టి, మంచి పెంటలఁ గట్టి, శాస్త్రీయమైన దోహదాదులఁ జేయకపోవుటం జేసి స్వల్పఫలమునుమాత్ర మిచ్చుచుండుట. రెండవది, పండినధాన్యమంతయు మన దేశములో నుంచుకొనుటకు వీలులేక యితర దేశముల కెగుమతిఁ జేయవలసి వచ్చుట, మన చేతిపనులు చాలవఱకు మూలఁబడుటచేతను, మనకుఁ గావలసిన యన్ని

వస్తువుల నితరదేశములనుండి తెచ్చుకొనవలసి వచ్చుటచేతను, మన ధాన్యాదుల నితరదేశములకుఁ బంపకఁ దీరదని సరివచ్చినది. శాస్త్రీయముగా వ్యవసాయముఁ జేసుకొనుటకును, మనకుఁ గావలసిన వస్త్రముల నేయుట మొదలగు చేతిపనులన్నియు మనకు చేసుకొనుటకును నేర్చినఁగాని దరిద్రదేవత మనలను విడిచి పోఁజాలదు. మన పరిపాలకులు వేలకొలఁది యుద్యోగములఁ గల్పించి విశేష జీతము లిచ్చుచున్నప్పటికి నెక్కడనో సకృతుగాఁ దప్ప మంచియుద్యోగములన్నియు యూరోపియనులకే యీయఁబడుచున్నవి. దీనికిఁ గారణము వారికిఁ బరదేశగమనముం బ్రోత్సాహపఱచుటకుఁ గొన్ని యుద్యోగము లింగ్లాండులోఁ జదువుకొనినవారికీయఁ గూడదని శాసనము లుండుటయేగాని వేఱుకాదు.

కాన నెన్నివిధముల నాలోచించినను మన మితరదేశములకుఁబోయి యచ్చట కృషి వాణిజ్యాదులను సివిల్ సర్వీసు, ఇంజినీరింగు, మెడికల్, బారిష్టరు మొదలగు గొప్ప పదవుల నందఁదగు విద్యలను అభ్యసించినఁగాని మన దేశ మున్నతస్థితికి రాఁజాలదనుట నిశ్చయము. మన మతమును వృద్ధి పొందించుదమన్న నయితము, అమెరికా మొదలగు నన్యదేశములకుం బోవక తీరదని యభినవ *శంకరాచార్యు లనఁదగిన వివేకానందస్వామివారు తమ యాచరణచేఁ జాటించిరి. దేశాభివృద్ధికి సముద్రయాన మత్యవసరమని తమ యాచరణవల్లనే తమ బోధనవలననే ప్రప్రథమమునఁ జూపిన రాజారామమోహనరాయిగారికి మనము కృతజ్ఞులమై యుండవలెను. మన బాలుర వేలకొలది నింగ్లాండు, అమెరికా, జర్మని, ఫ్రాన్సు, జపాను మొదలగు దేశములకుఁ బంపి విద్యాభ్యాసముఁ జేయింపవలెననియు, మన వర్తకు లితరదేశములకుంబోయి వాణిజ్యశాలల నిర్మించి మహాభాగ్య సంపన్నులు కావలయుననియు, మన మహారాజనందను లితరదేశములఁ గాంచి రాజ్యతంత్రము లెఱుంగవలెననియు, మన వ్యవసాయకు లిటలీ మొదలగు రాష్ట్రములకుం బోయి, వ్యవసాయ విద్యం గఱచి, మన భూములను మిగుల ఫలవంతములుగఁ జేయుటవసరంబనియు, మన బాలుర కొంద ఱింగ్లాండులో నుండు సివిల్ సర్వీసు పరీక్షలోఁ గృతార్థులై గొప్ప పదవుల నందవలయుననియు, మన శిల్పకారు లన్యదేశములంజేరి శిల్పాభివృద్ధిఁ గావించవలయుననియు, మన పండితు లన్యదేశములకుం జని మన మతోత్కృష్టత నాదేశీయులకు బోధించి మనయందు వారికుండెడి దురభిప్రాయములఁ బోఁగొట్టవలయుననియు, మన నావికులు లాతి దేశములకుం బోయి నవీన నావికానిర్మాణమును దాని నడపు విధముల నెఱుంగవలయుననియు, మనబోధకులు పాశ్చాత్య భూములకుం జని బోధనాభ్యాసమును జేయవలయుననియు, నందరేకగ్రీవముగా నొప్పుకొనుచుండుటయె గాక, వంగదేశీయులును పాంచాలదేశీయులును దఱచుగ నన్యదేశాటనములఁ జేయుచు నందువలని లాభములను బొందుచునే యున్నారు. మన రాజధానిమాత్రము దాని లాభముల నంతగా నింతవఱకుఁ బొందలేదు. గాని మన యంధకార మిప్పుడిప్పుడు విచ్చుచున్నది. భావిసూర్యోదయముఁజాటు వేగుచుక్కవలె నన్యదేశగమనాభ్యాసాంకుర మిప్పుడిప్పు డుదయమగుచున్నది. అరుణోదయంబుతఱి భరతకోకిలాది పక్షులయొక్క యవ్యక్త మధురధ్వనులవలె నింగ్లాండు, అమెరికా, జపాను మొదలగు నితరదేశములలో విద్యాభ్యాసముఁ జేయుచుండు స్వల్ప సంఖ్యాకులగు మన బాలుర మృదువాక్యములు మనవీనులకు విందు సల్పుచున్నవి. మన యాంధ్రు లీయుద్యమమున కిప్పుడు ముం దంజవేయుచున్నారని చెప్పుటకు లేశమాత్రము సందియము లేదు.

కొందఱు బాలురు జపాన్ దేశమునకుఁ బోయి శిల్పాది విద్యల నేర్చివచ్చియున్నారు. మరికొందఱిప్పు డింగ్లాండులో సీవిల్‌సర్వీసు, బారిష్టరు, డాక్టరు, ఇంజినీరింగు, మొదలగుఁ బరీక్షలకుం జదువుచున్నారు. వీరిలో నగ్రజాతివారును, వైశ్యశిఖామణులును గూడఁ గలరం దగ్రజాతివా రధిక సంఖ్యాకులై యున్నారు. ఆంధ్రదేశమున నగ్రజాతివారికిఁ బారిష్టరు టంగుటూరి ప్రకాశముగా రీయుద్యమమునకుఁ దండ్రి యనఁదగి యున్నారు. వీరి విదేశగమనమె యాంధ్రుల యభివృద్ధి వృక్షమునకు బీజ మనఁదగి యున్నది. విద్యాభివృద్ధికై పరదేశగమనముఁ జేయఁ దలంచు బీద బాలురకు సహాయము నిమిత్తమై యచ్చటచ్చటఁ బరోపకార పారీణులు పనిసేయుచున్నారు. తగిన బాలురకు విద్యార్థి వేతనము లిచ్చెదమని ప్రభుత్వము వారు వాగ్దానముఁ జేయుచున్నారు. మదరా సుద్యోగీయులసభవా రిందుకై కొంత ధనమును దమతమ వేతనములనుండి తీయుచున్నారు. శ్రీయుత జి. సుబ్రహ్మణ్యయ్యగారు దీపావళి మొదలగు పండుగదినంబులలో నింటింట ధనము సేకరించి విద్యార్థులకు సహాయముఁ జేయుచున్నారు. దేశసంఘ సంస్కరణ సభలలోనేమి, రాజధాని సంఘ సంస్కరణ సభలలోనేమి, జిల్లా సంస్కరణ సభలలోనేమి సముద్రయాన మత్యవసరమని తీర్మానించుచున్నారు. జపా నింగ్లండులకుం బోయివచ్చిన బాలురను దమసంఘములో నిరాక్షేపణగాఁ జేర్చుకొని మన యార్యవైశ్యు లీయుద్యమమందు దమకుఁ గల యనురాగమును వెల్లడించి యున్నారు. సముద్రయాన మవసరమని యాంధ్రదేశ విశ్వబ్రాహ్మణ సమాజమువారును కన్నడదేశ లింగాయతులును వారి సభలలోఁ దీర్మానించుచున్నారు. ఈయుద్యమము ప్రతాపసూర్యోదయమువలె దేశాజ్ఞానతిమిరంబును రూపుమాపు కాలము తటస్థించినదనుట కనేక భావిసూచనలు గాన్పించుచున్నవి.

సముద్రయానమువలని లాభములు నదిలేనిచోఁ గలిగెడు జెఱుపు లెల్లరకుం దెలిసిన యంశములగుటచే వాని నింతకన్న వివరముగఁ జెప్పనక్కఱలేదు. గాని పూర్వకాలమునందు మనవారు సముద్రయానములఁ జేయుచు వచ్చిరనియు, నవి కొన్నికారణములచేత నిల్చిపోయినవనియు, సముద్రయాన మశాస్త్రీయము గాదనియు, సప్రమాణములతో మనవి చేయవలసి యున్నది.

"ఆయద్రుహావ వరుణశ్చనావం ప్రయత్సముద్ర మీర్వయావమధ్యం, అధియదపాంస్నుభిశ్చరవప్ర ప్రేంఖ ఈంఖయావహైశుభేర్వాం" (ఋగ్వేదము, ఒకటవమండలము, ఒకటవ అష్టకము). అనఁగా వశిష్ఠ సంతతివాఁడ నగు నేనును వరుణుఁడును నావపై సముద్ర మధ్యమునఁ బ్రయాణముఁ జేయుచుండఁగా, నావ సముద్రతరంగములచే నటునిటుఁ గదల్పఁబడి నృత్యముఁ జేయుచుండఁగా డోలాధిరోహణోత్సవము ననుభవించితిమనియు, నాయష్టకము మూడవ శ్లోకములో,

"తుగ్రోహభుజ్యుమశ్వినోదమేఘే।వయున్నకశ్చిన్మమృవా అవాహాః। తమూహథునౌభిరాత్మన్వతీభిరంతరిక్షప్రుద్భిరపోదకాభిః॥"

అనఁగాఁ "జనిపోవువాఁడు తన ధనమును వదలివేయునట్లు తుగ్రాహ్వుఁడు తన కుమారుఁడగు భుజుని సముద్రయానమున కంపెను. ఓ యశ్వినులార, ఆ నావలో నీ రెక్కక సముద్రముమీఁదఁ దేలుచుండుటచే వానిని మీసముద్రపుటోడలోఁ దీసుకవచ్చితిరి" యనియు, నాల్గవ శ్లోకములో,

"తిస్రఃక్షప స్త్రిరహాతి ప్రజద్భి ర్నాసత్యాభుజ్యుమూహథుః పతంగైః। సముద్రస్య ధన్వన్నార్ద్రస్య పారే త్రిభిరథైః శతపద్భిః షళశ్వైః॥"

అనఁగా "నా సత్యులార, ఆరుగుఱ్ఱములచే లాగఁబడెడు నూఱుచక్రములుగల రథముమీఁద భుజ్యు నెక్కించుకొని సముద్రతీరమునకు రేయింబవళ్లు మూఁడుదినములలోఁ జేరెను" యనియు, నైదవ శ్లోకములో, "శ్లో॥ అనారంభణేతదవీరయేథామనస్థానే౽గ్రభణే సముద్రే యదాశ్వినాట హథుర్భుజ్యుమస్తం శతారిత్రాం నావమాతస్థివాంస" అనఁగా "నో యశ్వినులార, ఆధారము, లేనట్టి, జూలతఁ గలిగినట్టియు, దండమాత్రమైనఁ గనుపడనట్టియు, సముద్రముమీఁద నిట్టిపని మీరు చేసితిరి. నూఱు తెడ్లుగల నావలో భుజునిఁ దెచ్చితిరి" అనియుఁ గన్పట్టుచున్నవి.

దీనినిఁబట్టి సముద్రయానము వేదబోధిత మగుట యేగాక మన పూర్వులు సముద్రముమీఁద మిగుల దూరప్రయాణములను సైతముఁ జేయుచుండిరని స్పష్టముగాఁ దెలియుచున్నది. ఇటులనే యితర వేదములలోను ప్రమాణములు గాన్పించుచున్నవి.

శ్రీమద్రామాయణము కిష్కింధకాండమందు నలుబదియవ యధ్యాయములోని "శ్లో॥ యత్నవంతో యవద్వీపం సప్తరాజ్యోపశోభితం। సువర్ణరూప్యకంద్వీపం, సువర్ణాకాయమండితం॥" అను శ్లోకమునుబట్టి జావాలంకయు, దాని కవతలనుండు శిశిరపర్వతమును, సీతనిమిత్తము వెదకుఁడనియు, నాయధ్యాయములోని యితర శ్లోకములనుబట్టి మ్లేచ్ఛులచే నాక్రమించఁబడిన సముద్ర మధ్యము నందలి యితరద్వీపములలో వెతకుఁడనియు సుగ్రీవుఁడు వినతున కాజ్ఞాపించినట్లు గానుపించుచున్నది. మఱియు భారతమున, "శ్లో॥ సాగరద్వీపవాసాంశ్చ, నృపతీన్ మ్లేచ్ఛయోనిజాన్। నిషాదాన్ పురుషాదాంశ్చ, కర్ణప్రావరణానపి॥" యని చెప్పియుండుటచేత నర్జునుఁడు ద్వీపాంతరములకుఁ బోయి దిగ్విజయముఁబడసి, యక్కడి రాజులవలన కప్పములఁ గొనినట్లును గానుపించుచున్నది.

శకుంతల ప్రథమాంకములోఁ గాళిదాసు "శ్లో॥ చీనాంశుక మివ కేతోః ప్రతివాత నీయమానస్య॥" యని చెప్పుటచేతఁ బూర్వకాలమందు మన దేశమునకును చీనా దేశమునకును రాకపోక లున్నవని చెప్పవలసి యున్నది.

బ్రహ్మర్షియగు వశిష్ఠుఁడు చీనా దేశమునకుఁ బోయి యచ్చట భోజన ప్రతిభోజనములఁ జేసినటుల మహాభారతము నుడువుచున్నది.

"శ్లో॥ వంగానుత్ఖాయతరసా, నేదా నౌసాధనోద్యతాన్। నిచఖానజయస్తంభాన్, గంగాస్రోతోంతరేషుసః॥"

అని రఘువంశమునందుఁ గాళిదాసుదహరించినాఁడు. దీనినిఁబట్టి సూర్యవంశజుఁడగు రఘుమహారాజు నావికా యుద్ధనిపుణులగు వంగదేశీయులతో నావికా యుద్ధముఁ జేసి, గంగా ముఖద్వారమున వారిని నోడించి, యుద్ధప్రదేశమునందు జయస్తంభమును వేయించినట్లు స్పష్టపడుచున్నది.

రాజతరంగిణిలో "శ్లో॥ సాంధివిగ్రహకస్సోథ, గాచ్ఛన్ పోతచ్యుతోంబుధౌ। ప్రాపపారం తిమిగ్రాసాత్, తిమిముత్పాట్యనిర్గతః॥"

అనగా రాజ రాయభారి యొకఁడు సముద్రముమీఁదఁ బ్రయాణముఁ జేయుచు సముద్రములో బడియెననియు, నతని తిమింగిలము మ్రింగెననియు, వాఁడు దానికడుపు బ్రద్దలుచేసుకొని వెడలెననియు, వ్రాయఁబడియున్నది.

కథాసరిత్సాగరములోఁ గొన్నిచోట్ల సముద్రయాన ముదాహరింపబడుటయేఁ గాక, చిత్రకుఁడను రాజును గొందఱు సన్యాసులును సముద్రమును దాటి ప్రతిష్ఠాపన పురమునకును, అక్కడినుండి యెనిమిది దినములలో ముక్తిపురమును లంకకును బోయినట్లు వ్రాయఁబడియున్నది.

ఇవి యన్నియు నటులుండ నావలు కట్టుట కెట్టి కలప కావలసినది, అట్టి కలపయొక్క జాతు లెన్ని, ఆజాతు లెవ్వి, అందేజాతికఱ్ఱ, యేజాతి యోడల కుప యోగింపవలసినదియు వృక్షయాయుర్వేదమనెడి గ్రంథము బోధించుచున్నది. యుక్తికల్పతరువనెడి సంస్కృతగ్రంథమువలన నోడలు సామాన్య విశేషములని రెండుతరగతులుగ విభజింపఁబడి యున్నవి. అందు సామాన్యములయిన యోడలు—క్షుద్ర, మధ్య, భీమ, చపల, పాటల, భయ, దీర్ఘ, పత్రపుట, గర్భర, మందర యని పదివిధములుగా విభజింపఁబడి వాని వాని ప్రత్యేక పరిమాణము లీయఁబడినవి

విశేషజాతిలోని నావలు దీర్ఘములని, ఉన్నతములని రెండువిధములుగ విభజింపఁబడి యున్నవి. అందు దీర్ఘములు—దీర్ఘిక, తరణి, లోల, గత్వర, గామిని, తరి, జంఘల, ప్లావిని, ధారిణి, వేగిని యని పదివిధములుగాను, ఉన్నతము—లూర్ధ్వ, అనూర్ధ్వ, స్వర్ణముఖి, గర్భిణి, మందార యని యైదువిధములుగను విభజింపఁబడి వాని పొడవు, వెడల్పు, యెత్తు వేఱువేఱుగ వివరింపఁబడినవి. ఇందు యుద్ధనావలు సర్వమందిరము, మధ్యమందిరము, అగ్రమందిరమను పేర్లతో శుభకరములగు మూడు మందిరములతో విలసిల్లినవి. ఇట్టి యోడలోనే పై ఋగ్వేదములోఁ జెప్పిన తుగ్రుఁడను రాజర్షి తనకుమారుఁడగు భుజ్యునిఁ దాడివెడలింప నాయోడ సముద్రమధ్యమందు నిరాధారమై యుండ నిద్దఱశ్వినులు వానిం దమ యోడపైఁ దెచ్చినట్లూహింపఁ దగియున్నది విదురు పంపునం బాండవు లిట్టి యోడనెక్కి తమ విపత్తును దప్పించుకొనిరని భారతమునను, శత్రువులు రాకుండఁ గాచుటకుఁ గైవర్తు లైదునూఱుల యోడల నుపయోగించిరని రామాయణములోని అయోధ్యా కాండమందును నుదాహరింపఁబడి యున్నవి. వీనినిఁ బట్టియు నింక ననేక దృష్టాంతములఁబట్టియు మన వారు బాహాటముగ నావికాయాత్రలఁ జేయుచుండిరనుట స్పష్టమగును. మన వేదములలోను, పురాణములలోను, శిల్పశాస్త్రాదులలోను ఈసంగతిఁ జెప్పి యుండుటయె గాక, సింహళద్వీపగ్రంథములలోను అప్పుడప్పుడీదేశమునకు వచ్చిన యితర దేశస్థులచే వ్రాయఁబడిన యనేకచరిత్రలలోను విపులముగ నుదాహరింపఁబడినవి. సముద్రయానము నిషేధ మయ్యెనేని, యిట్టి బలవత్తరమగు సాక్ష్యముండుటకు వీలులేదు. మన వేదాది ప్రమాణగ్రంథములే గాక, క్రైస్తవ వేదమగు బైబిలునందును హిందూదేశము బహుదేశములతో నావికావర్తకముఁ జేసి యున్నట్లుదాహరింపఁబడి యున్నది. చరిత్రములఁ బరిశీలింప మూడువేల సంవత్సరము లిండియా సముద్రవర్తకమునకుఁ బ్రధానదేశమై, అన్ని దేశములకు మిన్నయై, యిప్పు డింగ్లాండు పొందియున్న మహోన్నతపదవి ననుభవించినదని స్పష్టముగాఁ దెలియనగును. ఇటీవల మనదేశపు యోడలసంఖ్య బొత్తుగాఁ దగ్గిపోయి, రానురాను క్షీణదశకు వచ్చినది. చరిత్రలవము నెఱుంగని మనవారు కొందరు తమ యజ్ఞానమువలన సముద్రయానము మనదేశమునందుఁ గలియుగాదినుండి నిషేధింపఁబడెనని యభిప్రాయులై యున్నారుగాని, వారి యభిప్రాయములు సరియగునవి కావు. సంస్కృతములో స్వల్పజ్ఞానము మాత్రము గలిగి పండితులమని పిల్చుకొను వా రిట్టి యభిప్రాయములఁ బడుటకుఁ గొన్ని కారణములు గలవు.

కృతయుగమున కుపయోగించెడు మనుధర్మశాస్త్రములో, మనదేశమును గొన్ని భాగములుగా విభజించి, యందుఁ గొంత యజ్ఞదేశమనగా కర్మభూమి యనియుఁ, దక్కినది మ్లేచ్ఛదేశమనియు, నక్కడ నివసించఁగూడదనియు, వ్రాయఁబడి యున్నది.

“శ్లో॥ కృష్ణసారస్తుచరతే, మృగయత్ర స్వభావతః। సజ్ఞేయోయజ్ఞియో దేశో, మ్లేచ్ఛదేశః తతః పరం॥” అనగా నేదేశములో నల్లదుప్పి స్వాభావికముగాఁ దిరుగుచుండునో యది కర్మభూమి దానివెలుపలిది మ్లేచ్ఛదేశము.

“శ్లో॥ సరస్వతీ దృషద్వత్యో, ర్దేవనద్యోర్యదంతరం। తం దేవనిర్మితం దేశం, బ్రహ్మావర్తంప్రచక్షతే॥” అనగా సరస్వతీ దృషద్వతీ నదులకు మధ్యనుండు దేశము దేవనిర్మితమై, బ్రహ్మావర్తమని పిలువఁబడుచున్నది. “శ్లో॥ తస్మిన్ దేశేయయాచారః, పారంపర్య క్రమాగతః। కర్ణానాంసాంతరాళానాం సదాచారవృత్యతే॥” అనగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యజాతులకును, తజ్జాత్యంతర్భావములకును పారంపర్యముగా నేయాచార మాదేశములో నవలంబింపఁబడుచున్నదో, యదియే సదాచార మనఁబడును.

“శ్లో॥ కురుక్షేత్రంచ మత్స్యాశ్చ, పంచాళాః శూరసేనకాః। ఏషః బ్రహ్మఋషి దేశోవై, బ్రహ్మావర్తాదనంతరః॥” అనగాఁ గురుక్షేత్రము, మత్స్యము, పాంచాలము, శూరసేనకము ఇవి బ్రహ్మావర్తము తర్వాత, బ్రహ్మర్షి దేశములు.

“శ్లో॥ ఏతద్దేశప్రసూతస్య, సకాశాదగ్రజన్మనః। స్వంస్వంచరిత్రం శిక్షేరన్ పృథివ్యాంసర్వమానవాః॥” అనగా నాదేశములోఁ బుట్టిన బ్రాహ్మణులవలనఁ బ్రపంచములో నందఱు మంచి యాచారములను నేర్చుకొనవలెను.

“శ్లో॥ హిమవద్వింధ్య యోర్మధ్యం, యత్ప్రాగ్వినశనాదపి। ప్రత్యగేవప్రయాగాశ్చ, మధ్యదేశః ప్రకీర్తితః॥” అనగా హిమవద్వింధ్యపర్వతముల మధ్యను, వినాశనకు(సరస్వతీ నదియొక్క చివరభాగము) దూర్పుగను ప్రయాగకుఁ బశ్చిమముగ నుండుప్రదేశము మధ్యదేశ మనఁబడును. “శ్లో॥ ఆసముద్రాత్తువై పూర్వాత్, ఆసముద్రాత్తు పశ్చిమాత్। తయోరేవాంతరంగిర్యో, రార్యావర్తంవిదుర్బుధాః॥” అనగా నా రెండుపర్వతముల మధ్యను, తూర్పు సముద్ర తీరమునుండి పశ్చిమ సముద్రతీరమువఱకు నుండు భాగము నార్యావర్త మందురు.

ఈ పై శ్లోకములనుబట్టి మన హిందూదేశములో సైతము స్వల్పభాగమె యజ్ఞదేశముగాను, తక్కినది యనగా నాంధ్ర, ద్రవిడ, మధ్యరాష్ట్ర, కన్నడ, కాశ్మీర, మహారాష్ట్రాదిదేశములు మ్లేచ్ఛదేశములని మనుస్మృతి యభిప్రాయము.

శ్లో॥ “సింధుసౌరాష్ట్రసంవీరాన్, తథాప్రత్యంతవాసినః। అంగవంగ కళింగాంశ్చ, గత్వాసంస్కారమర్హతి॥” యనగా సింధు సౌరాష్ట్రము మొదలు గాఁగల పైన నుదాహరించిన దేశములకు వెళ్లినవాఁడు ప్రాయశ్చిత్తార్హుఁడని యభిప్రాయము. ఇది దేవలస్మృతిలోనిది. దీనికి వ్యాఖ్యాన కర్తయగు గోవిందనందుఁడు “శ్లో॥ అంగవంగకళింగేషు, సౌరాష్ట్రమగధేషుచ। తీర్థయాత్రాంవినాగచ్ఛన్, పునస్సంస్కారమర్హతి॥” అనగా పై దేశములకుఁ దీర్థయాత్రకై తప్పఁ బోవువాఁడు పునరుపనయనముఁ జేసికొనవలెనని వ్రాసియున్నాఁడు. “శ్లో॥ కృతఘ్నానాస్తికాస్తద్వత్ మ్లేచ్ఛదేశనివాసినః। త్రిశంకు కరవీరాంధ్రా, చీనద్రవిడకుంకణాః। ఏతాంస్తువర్జయేత్సర్వాన్ శ్రాద్ధకాలేషుధర్మవత్॥” అని మత్స్య పురాణములో, నాంధ్రద్రవిడ దేశీయులను, మఱికొన్ని దేశీయులను గృతఘ్ననాస్తికాదులలోఁ జేర్చి వీరు శ్రాద్ధములలో భోక్తలుగా నుండఁగూడదని వ్రాయఁబడి యున్నది.

ఈ పై ప్రమాణములను బట్టిచూడ, నాంధ్రులు, ద్రవిడులు, కొంకణులు, మహారాష్ట్రులు, వంగదేశీయులు మొదలగువా రందఱు మ్లేచ్ఛదేశీయులై కర్మభ్రష్టులైరని యూహించవలయునుగదా! అట్లూహించుట ధర్మముకాదు. బ్రహ్మావర్తాది దేశ

ముల యుత్కృష్టతను జెప్పుచు, నితర దేశములు మ్లేచ్ఛదేశము లనఁబడినవిగాని, ఒక దేశమునందు నాధిక్యతయు మఱియొక దేశమునందు నీచత్వ మున్నట్టులఁగాని, మనవా రటుల భావించినటులఁగాని కనఁబడదు. అట్లే భావించినయెడల మన పూర్వులాంధ్రాది దేశములకుఁ బోవనే పోరు. సముద్రగమనముఁ జేయకనే పోదురు. మ్లేచ్ఛదేశములకుఁ బోఁగూడదనుటయు నా దేశములలో నివసింపఁగూడదనుటయు న్యాయము కాదనియె, "శ్లో॥ ఉషిత్వాయత్రకుత్రాపి, స్వధర్మంప్రతిపాలయన్ । షట్కర్మాణిప్రకుర్వీరన్, నితిధర్మశ్చయః॥" అని మనుధర్మశాస్త్రము, దశమాధ్యాయము, 75-వ శ్లోకములో మనువు వచించినాఁడు. ఎవఁడే దేశములో నున్నను స్వధర్మ పరిపాలనఁ జేసుకొనుచు షట్కర్మలనగా యజన, యాజన, అధ్యయన, అధ్యాపక, దాన, పరిగ్రహములఁ జేయుచుండవలెనని యీ పై శ్లోక తాత్పర్యము. ఈ ప్రమాణములో షట్కర్మ లనుటచేత, బ్రాహ్మణ విషయమే యనియు, బ్రాహ్మణుల కిట్టి స్వాతంత్ర్య మున్నపుడుఁ దక్కిన వారి విషయమై చర్చింప నవసరము లేదనియు నభిప్రాయపడకఁ దీరదు.

"శూద్రస్తుయస్మిన్ కస్మిన్ వ, నివసేద్వృత్తి కర్శితః" అని మనువు చెప్పుచుండుటచేత శూద్రు లేదేశము నెక్కఁ బోయిన నెక్కడ నివసించిన శాస్త్ర బాధలేదు.

పూర్వకాలమునఁ దనేక సామికయాత్రలును, విదేశ యాత్రలును జరిగినట్లు మనగ్రంథములు చాటుచున్నవి. అవి నీచవృత్తు లైనయెడల వాని కట్టి ప్రాముఖ్యత నీయక యెపోదురు. ఏగ్రంథకర్తలుగాని తమ దేశీయులు చేసిన ఘనకార్యములఁ జెప్పుదురుగాని నీచకార్యములఁ జెప్పరుగదా!

సముద్రయానమును, మనుధర్మశాస్త్రము, అష్టమాధ్యాయములోని 157-వ శ్లోకములో "సముద్రయానకుశలా, దేశకాలార్థదర్శినః । స్థాపయంతి యాంవృద్ధిం, సాతత్రాధిగమంప్రతి ॥" యని సముద్రయానముఁ జేసినట్టిగాని భూప్రయాణముఁ జేసినట్టిగాని నిపుణులవలన వడ్డినిర్ధారణఁ జేయఁబడునని వ్రాసియున్నాఁడు. దీనింబట్టి సముద్రయానమును మను వంగీకరించినట్లు స్పష్టపడుచున్నది. కాని సముద్రయానముఁ జేయువాఁడు శ్రాద్ధమందు భోక్తగా నుంట కర్హుఁడు గాఁడనిమాత్రము మనువు నియమించినాఁడు. మనుధర్మశాస్త్రముయొక్క తృతీయాధ్యాయమునందు భోక్తలకుఁ బనికిరాని బ్రాహ్మణులలో సముద్రయానముఁ జేసినవారినిగూడఁ జేర్చియున్నాఁడు. దీనిచే సముద్రయానము పరమ ధర్మము కాదని గానుపించుచున్నది. ఆ యధ్యాయములోని 150 - మొదలు 169 - వ శ్లోకమువఱకు శ్లోకములలో భోక్తలుగ నుండుట కనర్హులుగ ననేకు లుదాహరింపఁబడి యున్నారు. అందు గ్రామపురోహితులు, వైద్యులు, దేవాలయార్చకులు, వర్తకముఁ జేయువారు, పుచ్చిన గోళ్లుగలవారు, వడ్డిచే జీవించువారు, పంచమహా యజ్ఞములఁ జేయనివారు, గ్రామమంత భిక్షమెత్తుకొని జీవించువారు, జ్యోతిషశాస్త్రమువలన బ్రతుకువారు, సేవకావృత్తిఁ జేయువారు, భిక్షమెత్తువారు, వేదముఁ జదువనివారు, ఇంక నిట్టివా రెందఱో చేరియున్నారు. ఈ శ్లోకములలో నుదాహరించిన వారెవ్వరు భోక్తత్వమున కర్హులు కారేని, ఇక్కాలంబున భోక్తత్వమున కర్హులు లేనే లేరు. ఈ శ్లోకముల క్రిందికి రాని బ్రాహ్మణులు లేరని చెప్పవచ్చును. ఈ పైశ్లోకములలోఁ జెప్పినది తప్ప సముద్రయానము నిషేధమని మనుస్మృతిలో నెక్కడను లేదు. ఈ శ్లోకము లెట్లున్నను, కొద్దికాలము క్రిందటివఱకు బాహాటముగఁ జరుగుచు వచ్చెను. ఇట్లు మన గ్రంథములవలన నేమి ఇతరదేశగ్రంథములవలన నేమి,

జావా మొదలగు దేశములలో నుండు శాసనముల వలననేమి, పూర్వకాలమున సముద్రయానము జరుగుచుండె ననుటకుఁ బ్రబల దృష్టాంతములు గలవు. మన హిందూరాజులు పరిపాలించునంతకాలము సముద్రయానాదులు చక్కఁగ జరగి మహమ్మదీయ ప్రభుత్వము వృద్ధియగుఁగొలంది మనస్థితి యడుగంట నారంభించినది. ఇప్పటికి మనదేశమునుండి బంపు సరకులన్నియు నితిర దేశముల యోడలపైఁ బంపవలసి వచ్చినది. మనయోడ, కలికమునకైనఁ గానరాని స్థితి సంభవించినది. ఇదియంతయు సముద్రయానము మానివేసినందువలనఁ గలిగిన ఫలిత మనక తీరదు.

బోధాయన స్మృతిలో సముద్రయానము, బ్రాహ్మణస్యాపహారణము, అగ్ని సరకులతో వర్తకముఁ జేయుట, విశేషముగ నబద్ధమాడుట, శూద్రసేవ, వీనిని సమాన పాపములనియు, వీనినిఁ జేయువాఁడు ముందు జన్మములో శూద్రత్వము నందుననియు నుదాహరింపఁబడియున్నది. కాని వర్తక, శూద్ర సేవాదు లిప్పుడు పాపములుగా భావింపఁబడుట లేదుగదా. మన సంఘములో నట్టివారే యధికులుగ నున్నారు. ఈ పైపనులఁ జేయువాఁడు ప్రాయశ్చిత్తార్హుఁడని బోధాయను లంగీకరించినారు. ఇట్టి శూద్రత్వము వీరికేగాక వేదాధ్యయనముఁ జేయక నర్థవిద్యలనగా ద్రవ్యార్జితము కొఱకుఁ గావలసిన విద్యల నభ్యసించువాఁడు, తానును దనవంశజులు నిజన్మమునందే శూద్రులగుదురని మనుస్మృ శాస్త్రములో వ్రాయఁబడియున్నది. "శ్లో॥ యోనధీత్య ద్విజో వేద, మన్యత్రకురు తేశ్రమం। సజీవన్నేవ శూద్రత్వ మాశుగచ్ఛతి సాన్వయః॥" (మనుధర్మశాస్త్రము, ద్వితీయాధ్యాయము, 168-వశ్లోకము.)

ఈ పైఁజెప్పిన మనుస్మృతి, బోధాయనస్మృతి నాలోచించుదుమేని, సముద్రయానముకంటె వేదాధ్యయనము మాని, యితర విద్య నభ్యసించుటయె యెక్కువ దోషమని తెలుసుకొనఁ గలము. దీనిం బట్టి మనలో బ్రాహ్మణు లనిపించుకొనఁదగు వారెంత స్వల్ప సంఖ్యాకు లుందురో యూహింపఁజాల కున్నాము. మన బాలుర కుగ్గుపాలనుండి యింగ్లీషు విద్యాభ్యాసమేగాని వేదాభ్యాస మిచ్చినఁ బాపమునఁ బోవుట లేదుగదా! మనలో నెంత మంది వేదములను విడిచి హూణవిద్యాభ్యాసముఁ జేయలేదు? మనముగాని మన బాలురుగాని యబ్రాహ్మణు లనిపించుకొనుచున్నామా? ఏ వేదాధ్యయన సంపన్నుఁడైనను మనలను శూద్రులని పిలువ సాహసించుచున్నాఁడా? వారు మనతో సంబంధముల మానివేయుట లేదు. మనకేప్రాయశ్చిత్తమును విధించుట లేదు.

బృహన్నారదీయ పురాణములో "శ్లో॥ సముద్రయాత్రస్వీకారః, కమండలువిధారణం। ద్విజానామసవర్ణాసు, కన్యాసూపయ మస్థథా॥ దేవరేణ సుతోత్పత్తి, ర్మధుపర్కే పశోర్వధః। మాంసదానంతథాశ్రాద్ధే, వానప్రస్థాశ్రమస్తథా॥ దత్తయాశ్చైవకన్యాయాః, పునర్దానంవరస్యచ। దీర్ఘకాలంబ్రహ్మచర్యం నరమేధాశ్వమేధకౌ॥ మహాప్రస్థానగమనం, గోమేధశ్చతథామఖః। ఇమాంధర్మాన్ కలియుగే, వర్జనాహుర్మనీషిణః॥" అని యున్నది. దీనినిఁబట్టి కలియుగములో సముద్రయాత్ర స్వీకారము నిషేధింపఁబడినట్లు కొంద అభిప్రాయ పడుచున్నారు గాని దాని వ్యాఖ్యానములో "అత్రసముద్రయాత్రస్వీకారశబ్దేన, మరణముద్దిశ్య సముద్రయాత్రాస్వీకారః। మహాప్రస్థానగమనంచ మరణముద్దిశ్య హిమాలయాదిగమన మిత్యేవంచాపి శుధీర్విభావ్యం॥" అని రఘునందన వ్యాఖ్యానకర్త యగు కాశీభట్టాచార్యులవారు వ్రాసియున్నారు సంస్కృత పండితాగ్రేసరుఁడగు రాజేంద్రలాల్ మిత్రగారు దీని

నిఙ్గ్లీషున భాషాంతరీకరణముఁ జేయుటలో "సముద్రయాత్రా స్వీకారః" అనుదానికిని "Suicide by getting oneself drowned in the sea" అని వ్రాసినారు. దీనికర్థము :— "సముద్రములో మునుఁగుట మూలమగు నాత్మహత్య."

మూలములో "ఇమాన్ ధర్మాన్" అని యున్నది. ధర్మమనఁగా న్యాయములేక విధి యన వచ్చును. అశ్వమేధ యాగాదులు పూర్వకాలమునందు ధర్మములుగ నుండెను. అటులనే బ్రహ్మహత్యాది పాతకములం జేసినవాఁడు సముద్రములో మునిఁగిగాని, పర్వత శిఖరమునుండి దుమికిగాని మృతిఁబొందుట ధర్మమై యుండెను. అట్టి ధర్మములు కలియుగమందు నిషేధింపఁ బడినట్లు, పై పురాణము చెప్పుచున్నది గాని వర్తకమునకుఁగాని, విద్యాభ్యాసమునకుఁగాని రాజసందర్శనమునకుఁగాని, రాజాజ్ఞచేఁ గాని సముద్రయానముఁ జేయఁ గూడదని కాదు. పరాశర స్మృతి పదిరెండవ యధ్యాయమునందు బ్రహ్మహత్యఁ జేసినవానికిం బ్రాయశ్చిత్తముగా సేతుదర్శనమును సముద్రస్నానమును విధింపఁబడినవి.

"శ్లో॥ సేతుంధృష్ట్వా సముద్రస్య, బ్రహ్మహత్యా వ్యపోహతి। సేతుంధృష్ట్వా విశుద్ధాత్మా, త్వవగాహేత సాగరం॥" (70-వ శ్లోకము)

ఈ ప్రాయశ్చిత్తము సముద్రమరణమునకుఁ బరాశరులు నిర్ణయించిరని చెప్పఁదగి యున్నది.

తారానాథ తర్కవాచస్పతిగారు "సముద్రయాత్రా స్వీకారః ఇత్యాదౌతు ధర్మరూప సముద్రయాత్రా స్వీకార స్యైవ కతాని షేధాత్ వాణిజ్య రాజాజ్ఞ నిమిత్తకస్య తస్య నిషేధా భావేన తద్విషయకత్యా సంభవాత్" అని చెప్పియున్నారు. ఈ పై కారణములవలనఁ గలియుగమందు సముద్రయానము నిషేధింపఁబడ లేదని స్పష్ట మగుచున్నది. ఇది గాక బృహన్నారదీయ మనుపురాణముగాని పురాణముకాదు. వేదములలోను, మహాభారత రామాయణాది మహాపురాణములలోను, రఘువంశాది మహాకావ్యములలోను, రాజతరంగిణ్యాది చరిత్రలలోను, సముద్రయానము బాహాటముగ జరుగుచుండినటులఁ గానఁబడుచుండుటచేతను, ఈ కలియుగంబునసహా కొద్దికాలము క్రిందటివఱకును మన వారు సముద్రయానములఁ జేసినటుల మన దేశములోనేమి, నితర దేశములలోనేమి, యనేక దృష్టాంతము లుండుటచేతను, స్వల్పకాలములోఁ బుట్టిన నుపపురాణములలో నుండు సంగతులు, ప్రమాణములుగాఁ దీసికొనుటకుఁ బనికిరావు. ఈ పై ప్రమాణము లన్నిటి నాలోచించిన వేదాధ్యయనపరులై కర్మల మునింగి తేలుచుండు బ్రాహ్మణులకు సముద్రయానము మంచిపని కాదందురేని, యట్టి బ్రాహ్మణు లిక్కాలంబున లక్షకొక్కరైన లేరు. అట్టివా రుందురేని వారు సముద్రయానముఁ జేయవలసిన యవసరమే యుండదు.

మన దేశమితర దేశ సహాయము లేక నిలువఁజాలని స్థితికి వచ్చినది. మన మత మితర దేశస్థులకు బోధించవలసిన కాలము వచ్చినది. మన మితర దేశములకుం బోయి, వాణిజ్య వ్యవసాయ విద్యాదుల నేర్చుకొనవలసిన యవసరము కలిగినది. మన దేశీయమహాసభను మన రాజధానియగు లండను పట్టణములోఁ జరిపి మన కోఱింతలం దొలఁగింపవలయునని యాంగ్లేయులతో మొఱఁబెట్టుకొనవలసినఁ గాల మాసన్నమైనది. మన వర్తకులు పరదేశములకుంబోయి వాణిజ్యశాలలను స్థాపించుట యనివార్యమైనది. రాజమాన్యతనం బడయుటకై రాజవిద్య నభ్యసించుటకు మనబాలు రింగ్లాండు దేశమునకుఁ బోవలసి వచ్చినది. మన యభియోగములం బరిష్కరించు ప్రీవీకౌన్సిలు న్యాయాధిపతిసభ యింగ్లాండునం దుండుటచే నక్క

డికిఁ బోవకఁ దప్పని సరివచ్చినది. మన వస్తుజాలమును, ప్రపంచమునందలి సర్వవస్తుప్రదర్శన శాలలలోఁ బ్రదర్శింపవలసి యున్నది. అన్యదేశములకును, మనదేశమునకు నుండు తెరలెత్తివేయఁబడి, మన మన్యదేశములతో సమముగఁ బ్రపంచ సముద్రమందీవలేమేని, మనదేశమే నశించుస్థితి తటస్థించినది. మనము ముక్కుమూసికొని యరణ్యములలోఁ గూర్చుండమన్న, మనల కన్నపానాదు లిడు రాజు లిప్పుడు లేరు. పూర్వ మొక యణాతోఁ దొరకు పదార్థము లిప్పు డొక రూప్యమునకుఁగాని దొరకకుండుటచే, మనము ద్రవ్యాభివృద్ధిఁ గావించుకొనవలయు. మనకు లార్డుమార్లే ప్రభువుగారు దయచేసిన, యింగ్లాండు దేశములోఁ గొన్ని యుద్యోగములఁ బడయుటకును, పార్లమెంటులోఁ బ్రతినిధులుగా నుండుటకును, మనవా రింగ్లాండునకుఁ బోవుటవిధాయక మైనది. ఇవియన్నియు నటుండ, విష్ణ్వంశ సంభూతుండగు మన చక్రవర్తి సార్వభౌముం డింగ్లాండునం దుండుటచేత, నా దేశమునకుఁబోయి, వారి ముఖారవిందములను సేవించి, పరమ పవిత్రుల మగుట మనవిధియని శాస్త్రము లుద్ఘోషించుచున్నవి. ప్రప్రథమమున సముద్రయాన మాచారముగ నున్నను, గొంతకాలమునుండి బాహాటముగ లేమింజేసి యది యాచారము గాదనరాదు. ఈ ప్రపంచ మహాప్రవాహమునం దొకసమయమునఁ జేసిన కట్టుబాట్లెల్లప్పుడును బనికిరావు. ఈకారణముచేతనే యాయా కాలములందు నాయా స్థితిగతులనుబట్టి ప్రత్యేక ధర్మశాస్త్రము లేర్పడినవి. ఈ శాస్త్రము లప్పుడప్పు డవసరమునుబట్టి మార్చుకొనుట కవకాశము శాస్త్రములో లేకపోలేదు. యమసంహితలో ‘‘శ్లో॥ ఏకాద్వావాత్రయోవాపి, యద్బ్రూయుర్ధర్మ పాఠకాః । సధర్మ ఇతి విజ్ఞేయః॥’’ అని చెప్పియుండుటచేత నవసరమయినపు డొకరిద్దరు ముగ్గురుపండితు లేమిచెప్పుదురో యది ధర్మమనక తీరదు. వివేకానందాది మహాయతులును, రామమోహనరాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగరుఁడు మొదలగు సాంఘిక సంస్కర్తలును, రాజేంద్రలాల్ మిత్ర, తారానాథ తర్కవాచస్పతి మొదలగుఁ బండితులును, సముద్రయానము నిషిద్ధధర్మము కాదని చెప్పుచుండుటయేగాక, సంఘసంస్కరణ సభలలో నది యత్యవసరమని దీర్మానించి యుండుటఁ జేత దీనిని ధర్మమని యంగీకరించవలసి యున్నది.

ఘోరపాపములంజేసి ద్వీపాంతరవాసశిక్షం బొందినవారును, అసహ్యములైన నేరములంజేసి కారాగృహములకుం బోయినవారును, శాస్త్రవిరుద్ధములైన నింక నెన్నియో పనులఁ జేసినవారును, మన సంఘములోఁ జేరుటకుం దగియుండి, కేవల విద్యాభ్యాసక్తితోనేని, దేశక్షేమార్థమేని యన్యదేశములకుం బోయినవారుమాత్ర మనర్హులని మంచితలంపుఁ గలవా రెవ్వరు నామోదింపరు.

సముద్రయానము శాస్త్రసమ్మతము గాదని యభిప్రాయ పడువారుసైతము ప్రస్తుతస్థితినిఁబట్టి, యాపత్కాలమందుఁ బ్రతిలోమజాతివాని యన్నమును భుజించినను, ఆకాశముపైఁ జల్లిన బురదవలె వానియందుఁ గొంచమైనను బాపముండదని చెప్పిన మనుస్మృతియందలి దశమాధ్యాయములోని, 104-వ శ్లోకమును జ్ఞప్తియందుంచుకొని తమ యాక్షేపణల విడువకపోరని నమ్మెదను.

ఇంతవఱకు దేశాంతరములకుఁ బోయియుండువారు, నికముందుఁ బో నుద్యమించువారును గమనింపవలసిన సంగతుల నీక్రిందఁ బొందుపఱచుచున్నాఁడను.

(1) ఎంతమంది యన్యదేశీయులచేఁ జిక్కినను మన భరతఖండము తన పూర్వ నాగరికతను బోఁగొట్టుకొనలేదని జ్ఞాపక ముంచుకొన వలయును.

(2) ఇప్పటిస్థితిగతులనుబట్టి విదేశగమన మెంత యవసరమైనను, స్వదేశాచారములు, కట్టుబొట్లు, వేషభాషాదులు, సరిగావని యెంచరాదు.

(3) మన వేదశాస్త్రాదులయందును, మతాధిపతులయందును, గౌరవమును విడువరాదు.

(4) నిషిద్ధములగుఁ బదార్థముల భుజింపరాదు.

(5) సాధ్యమైనంతవఱకు మనదేశపు కట్టుబొట్లను వదలవలదు.

(6) మాతృదేశక్షేమమె తమక్షేమముగ సర్వదా మనసునం దుంచుకొనవలయును.

(7) పాండవు లజ్ఞాతవాసమందుండినరీతి నన్యదేశములలోఁ గాలముఁగడపి స్వదేశముఁ జేరిన తోడనే, తమ స్వరూపములం బొందవలయును.

(8) పరదేశ దురభ్యాసములం గాలంచన్ని, సదభ్యాసములనే యభ్యసించుచుఁ, బూవులయందు మకరందములను గ్రోలు తుమ్మెదలవలె నటించవలయును.

(9) తమ జననీజనకులయెడ గౌరవమును, సోదరీసోదరులయెడఁ బ్రేమయు బంధుగులయెడ సౌహార్ద్రమును విడువవలదు.

(10) అన్యదేశస్త్రీని వివాహముఁ జేసికొనగాదు.

(11) మనదేశమునందుగల మంచిసంగతులన్నియు నితరదేశీయులకు బోధించుచుండవలయును.

(12) అన్యదేశీయులకు మనయందు గౌరవముండులాగు నడుచుకొనవలెను.

ఓం శ్శాంతి శ్శాంతి శ్శాంతిః.



ఆంధ్ర పత్రిక.

పెద్దయాకృతి! చక్కని అచ్చు. చందా అతిస్వల్పము. సం॥ 1-కి 2-2-0.

పార్లమెంటు, రాజకీయ సభలలోని చర్చలుండును.

రివిన్యూబోర్డు, హైకోర్టు తీర్పులు, హిందూమహాజన సభవారి వాదనలతో నిండియుండును.

ప్రతివారములోని విదేశ, స్వదేశ వార్తలన్నియు ముద్రింపఁబడును.

మతసిద్ధాంతములు, సంఘ సంస్కరణ మార్గములు, బోధనలతో గూడియుండును.


దేశాభిమానుల చిత్రపటములు, వారి జీవిత చరిత్రలు, ప్రతివారము ప్రకటింపఁబడును.

ఒక్కసారి చదివిన వారెల్లప్పుడు చదువఁ గోరుదురు.

ప్రచారము దినదిన మభివృద్ధి నొందుచున్నది.

జ్యోతిశ్శాస్త్ర విషయము.

(మ-రా-రా-శ్రీ, బి. సూర్యనారాయణరావు, బి. యే., యం. ఆర్. యే. యస్., గారిచే వ్రాయఁబడినది.)



జ్యోతిశ్శాస్త్రమనునది స్కంధత్రయాత్మకముగా నున్నది. గణితము లేక సిద్ధాంతము, ఫలభాగము, ప్రశ్నము, అని మూఁడుస్కంధములు పేర్కొనఁబడు చున్నవి. నిజము విచారించినయెడ నది యైదుభాగ ములుగా విభాగింపఁదగి యున్నది. పైఁ జెప్పిన మూఁడుగాక, ముహూర్తము, శాంతి యని మఱి రెండుభాగములు చెప్పవలెను. సిద్ధాంతవిషయమున పదునెనిమిది సిద్ధాంతములుఁ జెప్పఁబడి యున్నవి. అయినను "సౌరోపనిష ద్దేవాద్యా కల్పేత్వస్మిక్ సనాతనీ। యామాద్రిర్యస్స్వయంప్రాహ, మయాయ పరిపృచ్ఛతే। కాలజ్ఞానంతు తత్సిద్ధం, విశుద్ధంనాన్య దుచ్యతే। తత్ విరుద్ధంతుయత్సర్వ మపరిగ్రాహ్య మేవతత్॥" అను బాదరాయణ వచనప్రమాణము వల్ల మనకు సూర్యసిద్ధాంతమే యెల్లసిద్ధాంతముల లోను ముఖ్య ప్రామాణికము. ఇప్పుడు సూర్య సిద్ధాంతమని వాడఁబడు గ్రంథమునందు కొన్ని ప్రక్షిప్తములు గనఁబడుచున్నను పై ప్రమాణమునుఁ బట్టి యది యన్నిటికన్నను మొదటి సిద్ధాంత మను టకు సందియంబులేదు. త్రేతాయుగారంభమందు సూర్యాంశ సంభూతుండగు మహాపురుషుం డొకఁడు సూర్యసిద్ధాంతమును, మయున కుపదేశించిన ట్లా గ్రంథమందే చెప్పఁబడి యున్నది. ఇటీవల రమా రమి రెండువేలైదువందల వత్సరములు క్రింద ఆర్య భట్టులనువారు సూర్యసిద్ధాంత మనుసరించి, కొన్ని సవరణలతో ఆర్యభట్టీయమను సిద్ధాంతగ్రంథమును రచించిరి. రెండువేల సంవత్సరముల మునుపు శ్రీ విక్రమార్కుని సభయందు ఖ్యాతిఁగాంచిన వరాహ మిహిరాచార్యు లయిదు సిద్ధాంతములను సంగ్ర హించి పంచసిద్ధాంతికమను గ్రంథమును విరచిం చిరి. సూర్యసిద్ధాంతము, పితామహసిద్ధాంతము, పులిశసిద్ధాంతము, వ్యాససిద్ధాంతము, రోమశసిద్ధాం తము నీ యైదుసిద్ధాంతములు నందు సంగ్రహింపఁ బడి యున్నవి. వేయిసంవత్సరముల మునుపు భాస్క రాచార్యులను దొడ్డ గణిత విద్వాంసులు, గోళా ధ్యాయము, బీజగణితము, లీలావతి, సిద్ధాంతశిరో మణి మున్నగు గణితశాస్త్రమందు సర్వోత్తమము లైన గ్రంథములను జేసిరి. అందులకీవ లాఱువందల సంవత్సరములకు ముందు గణేశ దైవజ్ఞులను గొప్ప జ్యోతిష విద్వాంసు లప్పటికాలమువఱకు గ్రహ సంచారములను, గణితమందలి వ్యత్యాసములను సవరించి గ్రహలాఘవమను గ్రంథమును వ్రాసిరి. ఇటీవల రాజుల యన్యోన్యయుద్ధములచేతనో మఱి యేకారణమువల్లనో, నిదివఱకు నెవ్వరును గ్రహ స్థితిని సవరించి గణితము నేర్పఱచు మహాపురుషులు పుట్టినవారు కారు. వసిష్ఠులు, నారదుఁడు, పరాశ రుఁడు, వ్యాసులు, గర్గి మున్నగు మహర్షులు సిద్ధాం తములను వ్రాసినదేగాక ఫలభాగమును సహితము విస్తరముగా వ్రాసియున్నారు. జ్యోతిషగ్రంథమును బరిశీలించిచూడ, నిటీవలి వరాహమిహిరాచార్య సత్యాచార్య చాణుక్య ప్రభృతులు, వృద్ధయవనుఁడు గొప్ప పండితుఁడైనట్లు చెప్పుటయేగాక తమగ్రంథము లందద్వచనము లుదాహరించినట్లు దెలియుచున్నది.

యవనులనువా రెవ రెందుండినవా రేకాలమం దుండి రనుసంగతి విచారింప గర్తవ్యము. గ్రీక్

దేశమందలి అయోనియన్ అను ద్వీపములందు నివసించువారికి యవనులని నామాంతరము గలదు. పారసీక దేశమందలి ముఖ్యపట్టణ మైన ఇరాన్ యను పట్టణమందలి ప్రజలకు యవనులని పేరు గలదు. అరేబియా దేశపు జనులకు యవనులని పర్యాయనామ మొండు గలదు. జావాద్వీపమందలి జనులకు జావనులు లేక యవనులు అని పేరున్నది. ఈ యవనులు 2000 సంవత్సరములక్రిందటి ఇండి యా దేశమునకు వచ్చి, రాజ్యస్థాపనము జేసి, కొంత కాల మీదేశమును పాలించి యనంతరము తమ దేశమునకుఁ బోయిరి. వృద్ధ యవనులనువారు దొడ్డ పండితులుగానుండి జ్యోతిశ్శాస్త్రమును జక్కగాఁ జదివి బ్రాహ్మణోత్తములచే గౌరవమును బడసిరి. ఫలభాగమును గుఱించి మహర్షులు విస్తారముగా గ్రంథములను వ్రాసియున్నారు. ఈగ్రంథములు చాతుర్లక్ష పరిమితిని పొందియున్నవి. పూజ్యులైన భాస్కరాచార్యులు జ్యోతిశ్శాస్త్ర మత్యవశ్యకమని యు, గణిత మెంత నేర్చినను, ఫలభాగమే దాని ముఖ్యప్రయోజనమనియు నొక్కి వక్కాణించి యున్నారు.

వసిష్ఠ, నారద, పరాశర, గర్గ ప్రభృతు లీశాస్త్ర మును వేదాంగమనియు, వేదముల కిది చక్షుస్స్వ రూపమనియు యానతిచ్చినారు. ఈశాస్త్రమును జక్కగా విచారించునెడ, దీనిపేరుచేతనే యిందలి ఫలములు వ్యక్తమగుచున్నవి. జ్యోతిస్సన వెల్తురు. ప్రపంచమందలి సృష్టి స్థితి లయావస్థలు జ్యోతిస్సు వలన గలుగుచున్నదనుటకు జంక సంశయంబు లేదు. వెలుతురు లేనియెడల యేప్రాణులును జీవింపఁ జాలవు. సస్యాదులు ఫలింపవు. లోహాదులు వృద్ధిక్షయములనుఁ బొందవు.

" ఆదిత్యా జ్జాయతే వృష్టిః వృష్టేరన్నం తతః ప్రజా" యను సంహిత ప్రమాణముచే సమస్త భూత కోటికి సూర్యరశ్మి యావశ్యకమను సుల్లరకుఁ దెల్లం బై యుండు. జ్యోతిశ్శాస్త్రమున, పదార్థసంయోగ ములచే గలుగు వ్యత్యాసములనుఁ జూపెడి జ్ఞానము గాని వేఱొండుగాదు.

నరునందు స్థూలసూక్ష్మ కారణ శరీరములు విద్యుచ్ఛక్తి స్వరూపముగా నుండి కొంతభాగము దృష్టముగాను, మఱికొంతభాగము అదృష్టముగాను నున్నది. ' ఆకాశాద్వాయుః, వాయోరగ్నిః, అగ్నే రాపః। అద్భ్యః పృథివీ। పృథివ్యా ఓషధయః। ఓషధీ భ్యోన్నం। అన్నాత్పురుషః ' యను యుపనిషద్వా క్యప్రమాణమునుఁ జూడ, పంచమహాభూతములు సూర్యునియందే యుత్పత్తిలయములనుఁ బొందుచు న్నట్టు స్పష్ట మగుచున్నది. ' ఆపోవాయిదగ్ం సర్వం' యను శ్రుతివాక్య విచారణముచే సమస్తవస్తువులు జలమందే పుట్టుచున్నవని దెలియుచున్నది. ఉదక మున కాధారభూత మగ్ని, అగ్నికి సూర్యుఁడు మూలకారణంబు. ఇట్లుండు ప్రపంచక్రమమందు సూర్యాది నవగ్రహములు తమతమ తేజస్సులను యాకాలమునకు యుక్త మగునట్టు సప్రమాణముగా నిచ్చుచుండినయెడ ప్రపంచస్థితికి గలుగునేగాని లేని యెడ నిమేషమాత్రంబును భూమండలంబుండ నలవి గాదు. భూమికట్లు యునికిలేనప్పుడు ధాతు, మూల, జీవంబు లెట్లుండఁగలవు?

తేజస్సునందు పదార్థము లంతర్భూతములై యుండు. ఈ పదార్థ సంయోగ వియోగములే సృష్టియందు గోచరమగునట్టి సమస్త జంతుజాలంబు లకు మూలకారణం బై యుండు. నీ సంయోగ వియోగములు సూర్యకిరణాంతర్గత శక్తులకు లోఁ బడి యెల్లప్పుడుఁ బనులను జేయుచుండు. ఈవిషయ మును జక్కగఁ దెలుపునట్టి శాస్త్రమునకే జ్యోతి శ్శాస్త్రమని పేరు. నీశాస్త్రం బెల్లరకు నత్యా వశ్యకం బైయుండు. పూర్వజన్మమందు తాను నీరీతి

నుండె ననియుఁ ఈజన్మమున తనకేఫలము లెప్పుడెప్పుడు జరుగుననుటయు, వాటివాటి కెట్లు నడచుకొనవలయునను ప్రాణతుల్యమగు సంగతులు జ్యోతిశ్శాస్త్రముఁదప్ప వేఱొండు చెప్పఁజాలవు. హోరేయేల. మనుష్యుఁ డాదినుండి యేరీతి నడచెను, ఇకముం దెట్లు నడవఁబోవు ననునట్టి సంగతులు జ్యోతిషముతప్ప తదితర శాస్త్రములు పేర్కొనవు. జన్మకాలమందలి గ్రహస్థితులంబట్టి యేర్పడు దోషములను దొలఁగించుటకు ముహూర్తశాస్త్ర మేర్పడియున్నది.

వైధవ్య,మపుత్ర,దారిద్ర్య మవిద్యాదులగు ననేక దోషములనుఁ బోఁగొట్టి, మంచి ముహూర్తముల యందట్టి శుభకార్యము లొనరించినచో, వాటి నావరించి యుండు దోషములు దొలఁగి శుభంబు ప్రాప్తంబగు. శాంత్యాదులు పూర్వగ్రంథముల యందుఁ బేర్కొనఁబడియున్నవి. శాంత్యాదులన, నౌషధములచేతను, జపములచేతను, హోమముల చేతను, దానములచేతను, దోషములు పరిహరించుట యోగముచే సమస్త దురితములనుఁ బోగొట్టుకొననగు. "యేకోత్తరంమృత్యుశతం కస్మిన్ దేహే ప్రతిష్ఠితం। తత్రైకః కాలసంజ్ఞోభూ చ్ఛేషాస్త్వాగంతుకాః స్మృతాః । యేచత్వాగంతుకాసర్వే తేవైశ్యామ్యంతిక్షేమజైః జపహోమప్రదానైశ్చ కాలమృత్యుర్న శామ్యతి॥" 'నట్టిల్లసహ్యాబరచి నాభాగ్య' మనుటకంటె ముందు రాగల సుఖదుఃఖమును జ్యోతిశ్శాస్త్రముచేఁ దెలుసుకొని, సుఖము రాఁబోవునెడ నెట్లు దానిని వృద్ధిపరుపవలెననుటయు, దుఃఖమొదవునెడ యెట్లు పరిహరింపవలె ననుటయు ప్రతియొకని ముఖ్య కర్తవ్యమని మహర్షులందరేకీభవించి దెల్పియున్నారు.

శాస్త్రమున ననేకసంకేతము లేర్పడియుండుట సహజము. వీటియొక్క మర్యాదలను దెలిసి, ఫలములు చెప్పినయెడ నెన్నటికిని వ్యర్థముగావు. అనుభవసిద్ధమైనట్టి నీశాస్త్రమునుఁ జక్కఁగా పరిశీలించి ఫలములు వక్కాణించినచో నేల వృథయగును?

లగ్నాధిపతి దుర్బలుఁడై పాపగ్రహములతో జేరి దుస్థానస్థితిఁ గలిగినయెడ జాతకుని దేహ మెల్లప్పుడు రోగముచేఁ బీడింపఁబడుచుండు. వీటిని దెలిసి తగుమైన శాంత్యదుపాయములచే శ్రమనివారణ బొందవలెను.

ద్వితీయాధిపతి దుర్బలుఁడై షష్టాష్టమ వ్యయ స్థానములందుండి పాపగ్రహ సంబంధ దృష్టి గలిగినయెడ ద్వితీయభావ ప్రద్యోతకమైన నేత్ర, కుటుంబ, ధనభావములకు హాని గలుగుచుండు.

భ్రాతృకారకుఁడును, తృతీయాధిపతియు, నీచులైనను, దుస్థానగతులైనను లేక నీచాంశములందుండి పాపగ్రహములతోఁ జేరినను, భ్రాతృవులు గలిగి నశింతురు.

చతుర్థాధిపతి యుచ్చుఁడైనను, గురువుతో జేరి, 1-4-5-7-9-10-11-వ భావములయం దుండినను వాహనాద్యభివృద్ధిగలుగును.

పంచమాధిపతి కేంద్రములయందుగాని లాభమునఁగాని స్వక్షేత్ర మిత్రక్షేత్రోచ్చములందుగాని శుభగ్రహములచేఁ జూడఁబడినను, వానితో గూడి యుండినను సంతానభాగ్యము గలదు.

షష్టమందు శుభగ్రహము లుండినను, చూచినను, షష్టాధిపతి షష్టమందుండినను, నాయింటిని చూచినను శత్రువృద్ధియగును.

సప్తమాధిపతిగాని ద్వితీయాధిపతిగాని, పాపగ్రహయుక్తుఁడై, పాపగ్రహదృష్టుఁడై, యేరాశియందుండునో యారాశ్యాధిపతి బలహీనుఁ డయ్యేనేని, జాతకుఁడు తప్పక మరియొకభార్యనుఁ బెండ్లియాడును.

అష్టమాధిపతి శుభగ్రహయుక్తుఁ డై శుభక్షేత్రమం దైనను కేంద్ర త్రికోణములయం దైనను యుం

డిన, జాతకునికి పూర్ణాయుర్దాయము, విద్యయు, సుఖమును గలుగును.

నవమాధిపతియు, పితృకారకుఁడును జేరి నవమ పంచమములం దెచట నైన యుండి షష్టష్టామ వ్యయాధిపతులతో గాని శత్రు పాపగ్రహములతో గాని సంబంధించిన యెడల జాతకుఁడు పుట్టినవెంటనే తండ్రి మృతిబొందును. దోషప్రాబలము లేక నిదర్శనమునకు రాదు.

దశమాధిపతి 1-2-3-4-5-7-9-10-వ భావముల యందుండి శుభగ్రహ వీక్షణముఁ గలిగెనేని జాతకుఁడు అభిమానము, దాతృత్వము, సంగీతానురక్తి, మితభోజనము, పారిశుద్ధము, సుఖము గలవాఁడై రాజువలె నుండును.

ఏకాదశమందు సూర్యుఁడుంటే పితృధనము, చంద్రుడుంటే మాతృధనము, కుజునిచే భ్రాతృధనము, బుధునిచే మాతామహవర్గ ధనము, గురువుచే పుత్రవర్గ మూలకము, శుక్రునిచే పత్నీవర్గమూలకము, శనిచే భృత్యవర్గమూలకముగా ధనము గలుగును.

ద్వాదశాధిపతి శుభగ్రహమై మిత్రోచ్చ కేంద్ర త్రికోణములయందుండి, ధర్మకర్మాధిప సంబంధము గలిగియుండుటేగాక ద్వాదశమున శుభగ్రహ ముండెనేని, జాతకుఁడు మితవ్యయమొనర్చి సకలసుగుణములచే రమ్యుం డగును.

ఇట్లు పండ్రెండు భావములును జక్కగా పరిశోధించి ఫలాఫలములును జ్యోతిష్కుఁడు జెప్పవలయు. మఱియు "ఏకగ్రహోచ్చజాతస్యసర్వారిష్టవినాశనం। ద్విగ్రహోచ్చతుసామంత స్త్రీహోచ్చమహీపతిః। చతుగ్రహోచ్చేసామ్రాట్ స్యాత్ పంచోచ్చేలోకనాయకః॥" యన్నట్లు యొకగ్రహ ముచ్చమైనయెడల యన్నిసంకటములు దొలఁగిపోవు. రెండుగ్రహము లుచ్చమైనయెడసామంతరాజగును. మూడుగ్రహము లుచ్చముగానున్న రాజగును. నాలుగుగ్రహము లున్నయెడ సామ్రాజ్యము పొందును. ఐదుగ్రహము లున్ననో లోకనాయకుఁ డగును. ఇట్లనే యొక గ్రహము నీచమైనయెడల శనితొందరలు గలుగుచుండు. రెండుగ్రహములు నీచమైనయెడ పనుల యందు విఘ్నములగుచుండు. మూడుగ్రహములు నీచమైనయెడ యేపనులు చేసినను తృప్తికరము లేకయే ప్రయాసము లొందగుచుండు. నాలుగుగ్రహములున్నయెడ యెట్టివాఁడు ఏపనికిఁ జేయివేసినను నాపనులన్నియుఁ బాడగుటగాక, వానినిజేర్చినవారికిఁగూడ తొందరలు గలిగించు. ఐదుగ్రహము లున్నయెడ వాని యవస్థ జెప్పవలసినదే లేదు. ఎందునకుఁ బనికిరానివాఁ డగును.

ఇట్లు గ్రహములయొక్క స్థితిగతులనుబట్టి మంచిచెడ్డ ఫలములను దెలిసికొననగు. "నాభోక్తంక్షీయతే కర్మ కల్పకోటిశతైరపి। అవశ్య మనుభోక్తవ్యం కృతంకర్మశుభాశుభ" మన్నట్లు మనమనుభవించునది యెల్ల పురాకృత కర్మవశంబు దప్పించుకొనుట కుపాయంబు గానరాదనుమాటను దొలఁగించి సౌఖ్యమును గలుగఁజేయు శాస్త్రమునకంటె వేరెద్దిగొప్ప? గ్రహస్థితులను దెలిసికొన్న తరువాత దశాభుక్తులుగట్టి, యేయేదశ లెప్పుడువచ్చు, వాటిచే నేమిఫలము గలుగునని దెలియుట త్యావశ్యకము. "పంచమేశదశాయాంచధర్మపశ్యదశాతుయా। అతీవశుభదాప్రోక్తా కాలవిద్భిర్మనీషిభిః। పంచమేశేనయుక్తస్య చారేవ శుభదాదశా। కథాధర్మపయుక్తస్య దశాపరమశోభనా। తాభ్యాందృష్టస్యసభేఖేటస్య। దశారాజ్యప్రదాయిని" యన్నట్లు, పంచమాధిపతిదశయు, భాగ్యాధిపతి దశయు, వీరిద్దరికి పాపగ్రహవీక్షణములు లేక బలవంతులైనయెడ సర్వవిధముల శ్రేయస్కరము. నేజాతకమందైనను సూర్యచంద్రాదులు బలిష్ఠులై దశమ లాభములయందుండి రేని యట్టి జాతకుఁడు తక్కువస్థితియందుఁ బుట్టి

యున్నను యున్నతస్థితికి వచ్చును. "కాలాత్మాదిన కృన్మనస్తుహీనగుస్సత్వంకుజోజ్ఞోవచో । జీవోజ్ఞాన సుఖేసితశ్చమదనే దుఃఖందినేశాత్మజః" యన్నట్లీ గ్రహములు బలిష్ఠులైనయెడ, నాయాభాగముల యందు బలిష్ఠునిగా జాతకునిఁ జేయుదురు. రవి బలిష్ఠుఁడై కర్మస్థానమందు శుభగ్రహములచే వీక్షింపఁ బడెనేని జాతకుఁడు రాజుద్వారా వృద్ధిఁబొంది రాజ మర్యాదలనుఁ బొందును.

చంద్రుఁడు మనఃకారకుఁ డగుటచే, చంద్రుఁడు బలిష్ఠుఁడుగ నున్న జాతకునికి, మంచి మనస్సును, మనోవ్యాపారములయందు శక్తియు నిన్ని యుండును.

కుజుఁడు సత్వ బలకారకుఁ డగుటచే, కుజుఁడు జాతకమునందు బాగున్నయెడ, సేనాధిపతిత్వము, నలుగురిని జేతిక్రిందుంచుకొను సామర్థ్యము మొదలగునవి గలిగియుండు.

బుధుఁడు ప్రజాకారకుఁ డగుటచే, నేజాతకునికి బుధుఁడు బలిష్ఠుఁడో యతఁడు తన వాక్చమత్కారముచేతను, బుద్ధిచేతను జనులను వ్యామోహపఱచి వశపరచుకొనును.

గురువు విద్యాకారకుఁడగుటచే, గురువు బాగుండు జాతకుఁడు విద్యచేతను, ద్రవ్యముచేతను, ధర్మముచేతను శోభిల్లుచుండు.

శుక్రుఁడు కళత్రవిషయాసక్తములకు కారకుఁడు. శుక్రుఁడు బలిష్ఠుఁడగునెడ జాతకుఁడు విషయసుఖములం దధికాసక్తి గలవాఁడును, కాముకుఁడును, రసికుఁడును, సంగీతము శిల్పము మొదలైన విద్యల యందు రుచిగలవాఁడుగా నుండును.

శని దుఃఖకారకుఁ డైనందువల్ల, శని బలహీనుఁ డైనయెడ జాతకుని కెల్లప్పుడు దుఃఖము గలిగించు చుండు.


రాహుకేతువులకు వేరువేరు కారకాధిపతిత్వములు లేవు. "యద్యద్భావగతౌవాహియద్యద్భావేశసంయుతౌ । తత్తత్ఫలాని ప్రబలౌ ప్రదిశేతాంతమోగ్రహౌ" యన్నట్లు రాహుకేతువులు ఫలము నిచ్చుటకు, తా ముండు రాశ్యాధిపతియొక్క లేక తమతోడ చేరిన గ్రహములయొక్క ఫలముల నిచ్చెదరు.

ఇప్పుడు జ్యోతిశ్శాస్త్ర ప్రయోజనము గురించియు, ఇది ప్రతియొకఁడు దెలిసికొనుట గర్తవ్యము అనుట గుఱించియు కొంత ప్రశంసితుము 'షడంగోవేదోధ్యేతవ్యః' యను విధివాక్యముచే శిక్ష, వ్యాకరణ, ఛందస్సు, కల్పము, జ్యోతిషము నిరుక్తమను నారు యంగములచే కూడిన వేదమును త్రివర్ణికు లధ్యయనముఁ జేయవలెనని దెలియుచున్నది. అట్లయినచో జ్యోతిషము వేదాంగమెట్లు? దీని జ్ఞానము లేక యధ్యయనము సాంగము గాదను టెట్లు? యన "వేదాహియజ్ఞార్థ మభిప్రవృత్తాః కాలానుపూర్వావిహితాశ్చయజ్ఞాః । తస్మాదిదంకాల విధాన శాస్త్రం యోజ్యోతిషం వేదసవేదయజ్ఞాన్" అను వచనముచే వేదములు యజ్ఞములను విధానించుటకుగాను ప్రవర్తించి యున్నవి. అవి వేదహితమైన యజ్ఞములు క్లుప్తకాలమం దనుష్ఠించవలె గనుక, నాకాలజ్ఞానము జ్యోతిర్జ్ఞానాధీనమైనచో, జ్యోతిషము దెలిసినవాఁడు యజ్ఞముల స్వరూపము దెలిసినవాఁ డగుటచే వేదోక్తమైన కర్మానుష్ఠానమునకు తగిన కాలమును దెలుపుటచే జ్యోతిషము వేదమునకు నేత్రస్వరూపమనియు, నాజ్యోతిశ్శాస్త్రము దెలియనియెడల వేదాధ్యయనము సమగ్రము గాదనియు, తెలియుటచే వేదములకు చక్షుస్స్వరూపమువంటి నీశాస్త్రమును వేదాధికారులందరు నధ్యయనముఁ జేయవలెనని వ్యక్తమగుచున్నది. ఈ జ్యోతిశ్శాస్త్రము వేదాంగమగుటచే వేదాధ్యయనులుదప్ప తదితరులు చదువుట ప్రయోజనములేదని కొందఱు బుద్ధిమంతులు వాదించుచున్నారు. అ

యితే నిది వేదకర్మానుష్ఠానమునకు మాత్రము గాలము దెలుపున దేగాక, జన్మాంతరమున తనచేఁ జేయఁబడిన సుకర్మ దుష్కర్మ రూపమైన పౌరుషమునకు ఫలమైన సుఖదుఃఖములు నీజన్మమం దిటువంటి కాలమం దిటువంటి రూపముతో నింతకాల ముండునని తెలియఁజేయుటచే, చదివినవారికిఁ జదువని వారికి గూడ కష్టసుఖములు సమముగ ప్రాప్తమగుటచే, ప్రాప్తమై సుఖమును వృద్ధిపఱచుటకు, దుఃఖమునుఁ బోఁగొట్టుకొనుటకు తగిన ప్రయత్నము చేయవలెనను కోరిక ప్రాణిసమూహమునం దూరియుండుటచే, పూర్వ కర్మానుగుణముగా ప్రాప్తమైన సుఖదుఃఖములు, లాభాలాభములకొఱకు తగిన ప్రయత్నమునుఁ జేయవలెనను పురుషులందఱు నీజ్యోతిశ్శాస్త్రము నభ్యసించి తన్మూలక మిష్టనిష్ట పరిజ్ఞానమునుఁ బొంది, అనిష్టమును పరిహరించుటకు తగిన ప్రయత్నమును జేసి సుఖభాగులయి బుద్ధిపౌరుష సంపన్నులని యెన్నఁబడుటయే జ్యోతిశ్శాస్త్రమును జదువుటచే తగినఫలమను సంశము దెలియుచున్నది. ఏయే కాలములయం దెటువంటి పనులను జేయవలయును, చేయుటచే లాభమా? నష్టమా? యను ముఖ్యాంశసంగతులు జ్యోతిశాస్త్రముతప్ప వేఱొండు శాస్త్రము చెప్పఁజాలదు. మనిషి లోకమునందు పుట్టినపిమ్మట సుఖపడుటకు తగుమైన యుపాయములు జ్యోతిశ్శాస్త్రమువల్లనే దెలిసికొన నగుఁగాని, వేఱు శాస్త్రములచే కాఁజాలావు. ఇట్టి సర్వోత్కృష్టమైన జ్యోతిశ్శాస్త్రమును నందఱు నభ్యసించి శ్రేయో వృద్ధిం బొందుదురుగాక.

భారతవర్ష ప్రాచీన దేహపరిశ్రమాపద్ధతి

(మ-రా-రా-శ్రీ, బులుసు - రామజోగారావుగారిచే వ్రాయఁబడినది).



“వరమాయురనామయం”

మన భారతదేశీయులు పూర్వమతిశ్రద్ధాభక్తులతో దేహపరిశ్రమ చేయుచుండెడివారు. వారలనవరతము శారీరారోగ్యమే సంపదకన్న వేయిమడుంగులధికమని దలంచుచు దేహారోగ్యధనము నార్జించుచుండెడివారు. అట్టివారిలో పరశురామ, ఆంజనేయ, భీమ, భీష్మ, ద్రోణ, కృపాచార్య, అశ్వత్థామ, అర్జున, ఘటోత్కచ, కర్ణ, జరాసంధ, సింహబల, దుర్యోధనాది మహాబలులాదర్శకులు. వీరి తరువాతవారమగు మనము కూడ, వీరలవలెనే బలపరాక్రమ సంపన్నులగుటకు తగినసాధన సామగ్రి నేర్పఱచుకొనిన గదా! వీరిసమానమగుదుము. వీరి శారీరక సామాజిక ఆత్మీకోన్నతు లెంత లెస్సగా నుండెడివో, ప్రతిభారతీయునకును తెలుసును. పైనుడివిన మూటిలో మొదటిదే తక్కిన రెంటికిని సరియైన కారణభూతము. ఎవనియందు బలమధికముగా నుండునో, వాడే విజ్ఞానాభివృద్ధిం జేసికొనంగలండు. విజ్ఞానుల యాత్మలే యతి బలముగా నుండును. మఱియు బలముగానున్నపుడే సత్కర్మ చక్కగా ననుష్ఠించగలండు. మనపూర్వులందరును బలముగానుండి, సత్కర్మ యథావిధిగా ననుష్టించుచుండెడివారు. “శరీరమాద్యంఖలుధర్మసాధనం.” సమస్త ఇహపర కార్యసాధనభూతము, శరీరరక్షణ. ఇట్టి శరీరరక్షణకు సాధనములయిదు. 1. బ్రహ్మచర్యము, 2. శుద్ధోదకస్నానము, 3. సకాల భోజనము, 4. నిద్రాపరిమితి, 5. దేహపరిశ్రమ. కర్మలలో ముఖ్యము స్నానముగాన దీనినిగురించి యించుక ముచ్చటించెద. స్నానమాచరించనిది, తక్కినకర్మలొనరించుటవలన లాభములేదు గాన స్నానమాచరించుటకు దృఢకాయమావశ్యకము. దృఢకాయులు గానివారు స్నానమాచరించలేరు. ఒకవేళ ఆచరించినను, అట్టివారు వాత, కఫ, రోగాది బాధలచే బీడింపఁబడి, మృత్యుదేవత కర్పణమగుదురు. స్నానమువలన గదా శరీరము చల్లపడును; స్నానముచేయనిది యొడలు శుభ్రముగా నుండదు. ఒడలు శుభ్రముగా నుండనపుడు, సుకర్మ చేయ నిచ్ఛగలుగదు. ఇంకను దుర్గంధాది యుపద్రవములకు యాస్పదమయి దేహము చెడిపోవును. పైనుడివినట్టు దేహబలములేనిది ఆత్మ సాధారణముగా నున్నతికిరాదు. ఆత్మబలము లేనివార లజ్ఞానులు. కాబట్టి అజ్ఞానులు సంఘవినాశకు లగుచున్నారు. సశోతనులు, ప్రకృతిమాత, యాజ్ఞనుల్లంఘించక, శాస్త్రోక్తముగా నీతీరున కీర్తికాములయిరి. సాధారణముగా, అరుణోదయ సమయము సాము చేయుటకు దగినదని కొందరును, సాయంకాల మత్యుత్తమ మయినదని మఱి కొందరును, మధ్యాహ్నము తగుసమయమని యింకొక పక్షము వారును, వ్యర్థముగా వాదులాడుచున్నారు. కాని ఈ వాదములన్నియును తప్పే. మన ప్రాచీనులు, దేహపరిశ్రమయందు త్సాహ ముత్పన్న మయినపుడెల్లను, పరిశ్రమ చేయుచుండెడివారు. వారు సాము గరిడీలలో నొకరితో నొకరు మాటలాడుకొనుచు, గురువుల సమ్ముఖమున వారుచెప్పిన దంతయు కుశాగ్రబుద్ధులగుచు తప్పక నేర్చుకొనుచుండెడి వారు,

---

మరియు, మల్లయుద్ధము చేయుట, (కుస్తీ) జోడీలు త్రిప్పుట, గదలతో సాధనము చేయుట, భిండివాలములు, శూలాయుధములు, రాతిగుండ్లు, ఉడిశలు, మొదలగు వానితో సాముజేయుట, ధనుర్బాణములు ధరించి, శరపంజరములు గట్టుట, దూర భూములనుండి గురిజూచుట, ఈదుట, గుఱ్ఱపుస్వారి చేయుట, దుముకుట, పరుగెత్తుట, గొలుసులు ద్రిప్పుట, ఒడేలు నుబ్బించుట మొదలగు పలువిధములుగా శ్రమపడి, మహాబలపరాక్రమ సంపన్నులగుచుండెడివారు.

(2) మనప్రస్తుతస్థితి.

దేహ పరిశ్రమయను మాట చెవుల పడినంత మాత్రముననే మొగమోర జేసికొను, మన భారతీయులెంత దుస్థితి లోనున్నారో ప్రతిబుద్ధిశాలికిని గోచరమేగదా! బ్రహ్మచర్యమనునది మొదటికే పూజ్యము. ఇక పంచపంచ ఉషఃకాలమందు నిద్ర మేల్కాని శౌచానంతరమందు స్నానమొనరించి, పంచమహాయజ్ఞములుజేసి, తేజోవంతుఁడగు పెట్లు! పదునాలుగేండ్లు రాకపూర్వమే, పురుషుఁడును, పన్నెండేండ్లు రాకమునుపు స్త్రీయును, సంభోగేచ్ఛ గలవారయి, బ్రహ్మచర్యము నేలఁగలుపుచు, పవిత్రమగు ఋషులకీర్తి గీటువెట్టి నశించుచున్న మన భారతీయుల దుర్దశ యెంతని విన్నవింతు. అకటా! కురుపాండవ యుద్ధమెంత కొంపదీసినది. ఉత్తమ క్షత్రియులు, దేవబ్రాహ్మణులు, సద్వైశ్యులు, విశ్వాసకరులగు శూద్రులు, లెక్కలేకుండ మడసిరి. ఇంతమంది మహానుభావు లొక్కసారి నశించుటచే, మిగిలినవారి కుత్సాహ భంగమయి, మనోదుర్బలత్వము పుట్టినది. ఈదుర్బలత్వమునకు కారణమిది తప్ప వేరులేదు. ఈదుఃఖ మిట్లుండఁగా “ గోరుచుట్టు మీద రోకటి పోటన్నట్లు” ఈదేశమునకు, యవనులరాక యింకొకమహానష్టము. వీరికాలములో మనపుస్తక భాండాగారము లెన్నెన్నో వినాశము చేయఁబడి ముఖ్యముగా మనప్రస్తుత శరీర సాహాజిక, ఆత్మికోన్నతులను నశింపఁజేసిన, అతిబాల్య వివాహము లారంభమైనవి. ఈ శత్రువులను జయించు ఉపాయమెఱుఁగక మనమిట్టిదుర్దశ నొందుచున్నాము. దీనికయి చింతించు వారెవరు! మనలో నిపుడు నవశక్తి యంకురించుచున్నది గాన బాగుపడెదము.

మనమవలంబించవలసినపద్ధతి.

దేహపరిశ్రమ ముఖ్యమయిన సులభమార్గము. ఈ పరిశ్రమయందిష్టమున్నపుడే ప్రారంభించవలెను. లేనిచో లాభము లేదు. శరీరమును బలపరచి వృద్ధి చేయునది మేధాశక్తి. (మేధస్సు) శరీరమున కొక వార్తపంపును. ఆవార్తను కండరము లతిశ్రద్ధతో గ్రహించును. ఈమేధస్సు సాముకండెలను యెక్కువ బలమును సమకూర్చుచున్నది. గనుక బుద్ధిబలము లేనిది దేహబలమురాదు. ఇందు కుదాహరణము చూడుడు. ప్రతిదినము ప్రాతఃకాలము మొదలిడి దినాంతమువరకు కఠినముగా పనిచేయు కూలివాండ్రలో నూటికి 99 గురు బలహీనులుగనే గన్పడుచున్నారు. అదేలయనః—పాప మీబీదలు అయ్యో! ఆలుబిడ్డ లల్లాడుచున్నారే! కూటికి గుడ్డకు లేక పోయెనే! నేడెంతప్రొద్దెక్కె పనికి పోవుచున్నాను. కూలిసరిగా దొరకనియెడల గ్రాసమునకు చాలదే” యని పరిపరి విధముల తపించుచు వ్యాకుల చిత్తుఁడయి పనిచేసిచేసి యలసి యింటికేగు బీదకూలి వానికి బలమెందుండివచ్చును. బలమననేద్దియో దెలిసి దానికొరకు పాటుపడువారలే బలవంతు లగుచున్నారు. గాని కేవల కాయకష్టమువలనఁ బలమెంతమాత్రమురాదు. భోజనమునకుముందు భోజనముకాఁవేగమే నిద్రించు సమయమునందు సాము చేయఁగూడదు. పరిశ్రమయందాసక్తి గలవారు సం

కేశవర్ధని:—ఆంధ్రస్త్రీలందరు కేశవర్ధనిని వాడి తీరవలయును. వెంట్రుకలను పెంచి, నునుపు దెచ్చి, మనోహరమయిన సువాసనలతో ఘుమఘుమ లాడుచుండును. వెల 1-0-0.

బాబు కృష్ణకుమారమిత్రుల పుత్త్రీరత్నమగు శ్రీమతి స్వర్ణకుమారి దేవివంటి యాంగ్లేయభాషా నాగరికతలఁ బడసిన వంగదేశ విదుషీమణులు వంగదేశ భాషాపత్రికలకు సంపాదకులును, లేఖరులు నయి బహువిధములఁ బ్రోత్సాహపరచుచుండుటవలన, నా దేశముత్వరలో నభివృద్ధిఁగాంచుననుటకు సందేహము లేదు. వంగదేశభాషా పత్రికలలో నొక్కటైనను బ్రోత్సాహ భంగమునకుఁ బాల్పడి, తుదముట్టినది కానరాదు. 20,000 మంది చందాదారులను, గల పత్రిక లచ్చటఁ గలవను మాటయే వంగదేశీయుల పత్రికాభిమానమును వేనోళ్ళ వక్కాణించుచున్నవి.

పంజాబు పశ్చిమోత్తర దేశములలో నచ్చటి విద్యాధికుల భాషాభిమానమునుబట్టియుఁ, బాఠక గణ ప్రోత్సాహబలమును బట్టియు, లాహోరు పట్టణమునఁ బ్రతిదినమును వెలువడు పైసా అక్బారను ఉరుదూ పత్రిక 20,000 మంది చందాదారులను గలిగి యున్నది.

మహారాష్ట్రదేశమున దేశభాషాభిమానులగు తిలకు, సర్ జస్టిస్ చందావార్కరు, ఆనరేబిల్ గోఖలే, డాక్టరు భండార్కరు మొదలగు మహామహు[illegible]కులయు నుత్సాహసంపత్తినిబట్టి యెన్ని[illegible]వారపత్రికలు, వార పత్రికలు మహారాష్ట్ర భాషలోఁ బయలుదేఱినవి. వానిలోఁ గేసరిపత్రిక రమారమి 20,000-టికిఁ దక్కువ కాని చందాదారులను గలిగి, యవిచ్ఛిన్నముగఁ బ్రచారమును గాంచుచు బత్రికాధిపతులును బాఠక వర్గమును గోరు ఫలముల నొసఁగి దినదిన ప్రవర్ధమానమగుచున్నది.

గుజరాతి దైనికభాషాపత్రికలారుఁ ఒకబొంబాయి పట్టణమున జయప్రదముగ జరుగుచు, ననేకవిధముల జనుల ప్రోత్సాహమును గాంచుచుండుట విద్యా భాషాభిమానులును, గౌరవనీయులు నగు పారసీ గుజరాతి ప్రముఖుల మహిమావిశేష మనవలసినది.

ఇట్లు భారతదేశమున వంగ పాంచాల ఘూర్జర మహారాష్ట్ర రాష్ట్రములలోని పండితులయు పామరులయు దేశభాషాభిమాన ప్రాముఖ్యతనుబట్టి, యాంగ్లేయ సత్ప్రభువులు మన దేశోన్నతికొఱకు మనకుఁ బ్రసాదించిన స్వాతంత్ర్యములలో ముఖ్యమైనట్టి పత్రికా నిర్వహణమువలన నా దేశములు వృద్ధిని గాంచుచున్నవి.

దాదాపు రెండుకోట్ల జనసంఖ్యఁ గలిగిన మన యాంధ్రదేశమున మొట్టమొదటఁ బ్రచారమునకు వచ్చిన పురుషార్థప్రదాయని యను మాసపత్రిక మ-రా-రా-శ్రీ, రంగనాయకులు నాయుడుగారి ప్రయత్నాతిశయమువలన బందరు పట్టణమునఁ జన్మించి గొంతకాలమువరకు జనుల పోషణను సన్మానమును బడసి నామావశిష్ట మయ్యెను. తరువాత దేశ భాషాభిమాన పరిపూర్ణులును, సంఘసంస్కరణ మూల కర్తలు నగు బ్రహ్మశ్రీ రావుబహద్దరు కందుకూరి వీరేశలింగము పంతులుగారు వివేకవర్ధనీ యను పేర నొకపత్రికను రాజమహేంద్రవర పురమున స్థాపించి, కొంతకాలము పత్రికలకుఁ గొఱంతపడి యుండిన మన యాంధ్రదేశమున, శుష్కించి యుండిన యస్మద్దేశీయుల హృదయక్షేత్రములను హాస్యభక్తి రస ప్రవాహముచేఁ గొంతవఱకు ఫలవంతముచేసి, యితరులకు మార్గదర్శకులైరి. బ్రహ్మశ్రీ మహామహోపాధ్యాయ కొక్కొండ వేంకటరత్న శర్మగారి యాంధ్రభాషా సంజీవినీ పత్రిక, గతప్రాణమై యున్న పత్రికాలోకమునకుఁ బునర్జీవము నొసఁగి యాంధ్రుల కృతజ్ఞతకుఁ బాత్రమై, కీర్తిశేష మయ్యెను. తరువాత నెన్నియొ యాంధ్రపత్రికలు పుట్టినవి, యెన్నియొ గిట్టినవి. ప్రస్తుతము మన దేశము

మున కర్ష్మకాలము. ఈ సమయమునకు ముందు దేహపరిశ్రమచేయ వీలున్నవారు పరిశ్రమానంతర మున చన్నీళ్లస్నానమే చేయవలెను. ఈ వేళ యందు నదులు, తటాకములు, కూపములందును, నీరతి స్వచ్ఛముగా నుండును. సూక్ష్మ క్రిమి కీటక ములు సైతము చలికి భీతిలి పైభాగమునకురాక, నీటిక్రిందనే లోతునఁ బడియుండును; కావున స్నాన మాచరించువారికీజీవులవలన కలుగు, భయంకరో పద్రవములు తప్పును. ఇక ప్రొద్దెక్కిన తరు వాత ఉష్ణోదకస్నానమే శ్రేష్ఠము. సూర్యరశ్మి సోకగనే వేడిపుట్టును; ఉష్ణపరమాణువుల స్పర్శకా గానే, అడుగుననున్న జంతుజాలములు మీదికి వచ్చి స్నానసమయమున రోమకూపములద్వారా శరీరములో బ్రవేశించి అనేక రోగములను బుట్టిం చును. ఈయుపద్రవము లెన్నటికి దేహపరిశ్రమ చేయువారి కెడమయి యుండును. అదేలయన సాముచేయువారి శరీరములలోని రక్త మత్యుష్ణ ముగానుండును. ఇట్టిదారుణ రక్తప్రవాహములోనా సూక్ష్మజీవులు జొరపడినను కుతకుతమని యుడుకు చున్న నీటిలోపడ్డ యల్పజంతువుల చందముననే తత్క్షణముడికి చచ్చును. కావున దేహపరిశ్రమచేయు వారెట్టి సమయమందైనను ఏనీటనైనను స్నానము చేయవచ్చును.

సాముచేయ ముగించగానే కొంచము సేపాగి చలినీళ్లలో నిచ్చకువచ్చినట్లీదుచు స్నానము చేయవచ్చును. దేహపరిశ్రమ చేయువారికి శీత లోదక స్నానము చేయునంతమేలు ఉష్ణోదకస్నా నము చేయదు. చలినీళ్లస్నానానంతరము సమస్త బాహ్యావయవములు ప్రజ్వరిల్లి చిత్తశాంతి గలిగి ఆత్మబలపడును. కొందరు మల్లులు ఈస్నానము యొక్కలాభము లెఱుఁగక నిస్సారపరచుచున్నారు. ఇట్లు నిరాకరించు వారనేకులు మితిమీరి యుడుకుముల గుడుచుచున్నారు. ఈగతులను మనము ప్రతియిం టను ప్రతిదినమును జూచుచున్నారముగదా! సోదర సోదరీ మణులారా! నేవ్రాసిన వ్యాసము నతిశ్రద్ధ తో పఠించి, మీారందరు కూడ అమితబల శాలు రగుచు మీా దేశమాతకు నిజమయిన సంతానము లనిపించుకొనుడు. మీారెరుగుటకయి, నేను ప్రతిదినము భుజించెడు పదార్థములను దెలు పుచు శాకాహారులలోసైత మిట్టి దేహసంపద గలవారున్నారని, మన భారతమాత కెరు చేయు చున్నాఁడను. నేను బ్రాహ్మణుఁడను నాకు చిన్న నాటినుండియు కేవల శాకాహారము నలవాటు చేయఁబడినది. మద్య మాంసాది మదకరపదార్థ ములు మాపెద్దలుకూడ రుచి చూడలేదు. నాకు బాల్యమునుండి చద్దియన్నము (అనగా తరవాణి యన్నము) పదునాలుగేండ్ల ప్రాయము వచ్చువరకు తినెడు నభ్యాసముండెడిది.


పదునైదవయేడు ప్రారంభమయిన వెంటనే రెండు పూటలుమాత్రము భుజించుట యలవాటయి నేటి వరకు అదే ప్రకారము జరుగుచున్నది. నాప్రథమ భో జనమతిసూక్ష్మము. రాత్రియు నట్లే భుజించుచు కొన్ని సమయములందు మాత్రము పాలుత్రాగుచుందును. నేనుపరిశ్రమానంతరమందు సూక్ష్మాహారమును దీసి కొనను. సాధారణముగా మల్లులు మొదలగు వా రలు సాముచేసి ముగించినవెంటనే పాలుత్రాగెదరు. నాకిట్టియలవాటు బాల్యమునుండియు లేదు. అందుకు పుష్టిపదార్థములు దిని బలమునార్జించుచుండ, "నేను కేవలసత్వగుణ పదార్థములు దినుచు ఆదర్శకులుగా నున్న బలపరాక్రమవంతులకంటె సతువలో తక్కువ లేకుండుటకయి ప్రయత్నించువాఁడ" ననిపట్టుపట్టి, నిశ్చలహృదయముతో వ్యాయామము చేయు

విజ్ఞానచంద్రికాగ్రంథమాల:—ఈ పేరుతో సంవత్సరమునకు 4 గ్రంథములు ప్రకటింపఁబడుచున్నవి. ఇందు దేశ చరిత్రలు, మహాపురుషుల చరిత్రలు, భౌతికశాస్త్రములు మాత్రముండును. చందాదారులు కొగోరువారు మేనేజరు, విజ్ఞాన చంద్రిక, చింతాద్రిపేట, మద్రాసు, అని వ్రాయవలెను.

చున్నాఁడను. నిత్యము 4, 5 సేర్లమాంసము తిని కాయము పెంచు మల్లులవతు డంబములు వలుకక శాకములు, అన్నముఁదినుచు నెంతకష్టపడి శరీరసంపద నార్జించికొంటినో న్యాయహృదయులగు మీకు గోచర మగుచున్నది. మాంసముఁదిని బుద్ధివినాశముఁ జేసికొనుచు బలవంతులనిపించుకొనుట సాధ్యము కాదు గాని మాంసమునుత్యజించి సత్వగుణ పదార్థములే సేవించుచు బలపరాక్రమ సంపన్నులగుట ఆంధ్రుల కెంతటి యానందమో మీరెఱుఁగనిది కాదు. నే నిపుడు కొందరి శిష్యులనుజేర్చి పలువిధములగు పద్ధతులు నేర్పుచు ముందు దేశమునకయి పాటుపడు వారగునట్లు నాసర్వ ప్రయత్నములచేత పాటుపడుచున్నాను. మిశ్రభోజనముచేయక శాకములు పండ్లు మొదలగు స్వాభావిక పదార్థములుదిని రోమువారలెంతటి బలశాలులయి పూర్వము ప్రపంచములో ననేక దేశములు జయించిరి. అప్పటి మహాపురుషుల చిత్రపటము లిప్పటికి పశ్చిమదేశములలో ప్రదర్శింపఁబడుచున్నవి. అంతేల మనదేశములో పప్పు, గోధుమరొట్టెలు తిను చౌబే యను బ్రాహ్మణజాతివారు ప్రతిదినము పుష్కలముగా మాంసముభుజించు మల్లాగ్రేసరుల నోడించుచున్నారు. ఈ శాకాహారులగు మల్లులలోనుండు మహిమ యింకొకరియందుండునని వేఱచెప్పద నవసరములేదు. ఇది నాయనుభవ సిద్ధమయిన యుపన్యాసము. మీరీపద్ధతి నవలంబించి, మీపుత్రులను పుత్రికలను శాకాహారులుగాఁజేసి, వారి నమితబలశాలు లనిపించుకొననిండు. మీరు మహానుభావులని తెలిసినవాడనగుటంజేసి,సూక్ష్మముగా సూచించి యింతటితో సమాప్తి నొందించుచున్నాఁడను.



ఆంధ్ర వార్తాపత్రికలు.



మనదేశమున మనరాజులు రాజ్యపాలనము చేయుచుండిన సమయమున వార్తాపత్రికలుండి యుండెననుటకు నిదర్శన మెచ్చటనుఁ గానరాదు. కాని యారాజులు చారుల మూలకముగా సమస్త దేశ వార్తలను సంగ్రహించుచుండిరనుటకును, వార్తా సంగ్రహణము రాజులకొక ముఖ్యకర్తవ్య కర్మగా స్వీకరింపఁబడి యుండెననుటకును, భారతాది గ్రంథములలో నాధారములు గానవచ్చుచున్నవి.

ఆ. వె. వార్తయందు జగము వర్తిల్లుచున్నది
యదియులేనినాఁడ యఖిలజనులు
నంధకారమగ్నులగుదురు గావున
వార్తనిర్వహింపవలయుఁబతికి. (భారతము.)

రాజులకును బ్రజలకును ముఖ్యావశ్యకములగు వార్తాపత్రికలు ముద్రణాయంత్ర నిర్మాణమునకుఁ దరువాతఁ బాశ్చాత్య దేశములలోను, ఆంగ్లేయులు తమ ప్రభుత్వమును స్థాపించినపిమ్మట మనదేశమునను, బ్రచారమునకు వచ్చినవి. చారులవార్తలవలె నీవార్తాపత్రిక లొకరాజులకు మాత్రమే కాక ప్రజలందఱికిని గూడ నుపయోగకరములై యీకాలమున నవి లేని దేశ మొకదేశముగాఁ గాని, యచ్చటి ప్రజలొక్క మనుష్యులుగాఁ గాని భావింపఁ బడనంతటి ముఖ్యావశ్యకతను గాంచినవి. వార్తాపత్రికలకు మూలస్థానమైన పాశ్చాత్యదేశమున నెంతటి బీదలైనను, ఎంతటి విద్యావిహీనులైనను, బత్రికలవలని లాభమును బొందని స్త్రీపురుషులు వెదకిచూచిన మందునకుఁగూడ దొరకుట దుర్లభము. కావుననే యచ్చట పత్రికలు వేలకొలఁది, లక్షలకొలఁదిఁ, జందాదారులను గలిగి, జయప్రదముగ జరుగుచున్నవి. పత్రికానిర్వహణమునకుఁ గావలసిన ధనము దొరకదను భీతి లేశమాత్రమును లేక క్రొత్తక్రొత్త నామములతోను క్రొత్తక్రొత్త రూపములతోను, బత్రిక లొకటిరెండు ప్రతిదినమునను వెలువడుటయు, జనుల ప్రోత్సాహమునుబట్టి యవి యంతరాయభయములేక వర్ధిల్లుచుండుటయు నచ్చటి పట్టణములలో నొక వింతకాదు. ఇట్లు విరివిగా దేశమున మూలమూలను వ్యాపించి, తమ ప్రభావమును వెదఁజల్లి, జనులను మోహపరవశులనుజేసి, తమపేరనే కాగితము వెలికివచ్చినను, దానికి విలువకలిగి, యమ్ముడుపోవునట్లు చేయుచున్న యచ్చటి పత్రికలలోనేమి మహిమ యుండవచ్చును? కాగితమా, ముద్రణమా, లేక సంపాదకులా ఆమహిమకుఁ గారకులు? కొంతవఱకుఁ బై నుడివిన కారణములు ముఖ్యములైనవె, కాని వానికిఁ దోడు దేశభక్తియు, భాషాభిమానమును గల మహాపురుషులు, తమ దేశీయుల యభ్యున్నతికొఱకు వివిధ విషయములను గుఱించి, తేటమాటలతో రసములు చిప్పిలవ్రాయు వ్యాసములుండుటవలనఁ బత్రికల కొక శోభ కలిగి, జనుల నాకర్షించుచుండును. ప్రధానులు, న్యాయాధీశులు, సేనాధిపతులు, న్యాయవాదులు, కళాప్రవీణులు, శిల్పులు, కవులు, గాయకులు, తత్వశాస్త్రజ్ఞులు, రసాయన శాస్త్రజ్ఞులు విదూషకులు వాణిజ్య నిపుణులు, చరిత్రకారులు, పరిశ్రమకర్తలు, ధార్మికపురుషులు మొదలగువారిలో ననుభవపూర్ణులైనవారు తమకుఁ గలిగియున్న యనుభవాంశములను, దమకెంత యవకాశము లేకున్నను నిద్రను మానియైనను ఆహారమును వదలియైనను, బత్రికల మూల

మహమ్మదీయమహాయుగము:—(Mahommadan Period) ర్పు 100 ల వెలగల యింగ్లీషు పుస్తకములలోని యనేక విషయములింపుగలవు. చక్కని పటములు 30 గలవు. వెల 1-8-0. చందాదారులకు 1-2-0. మేనేజరు, విజ్ఞానచంద్రిక, చింతాద్రిపేట, మద్రాసు.

కముగా వెల్లడిచేయువఱకు వారికి మనస్సంత తృప్తి కలిగి యుండదు. పత్రికలయెడ సంపూర్ణాభిమానము ప్రజలకుఁ గలుగవలయు ననియు, వానినిఁ జదివి, వారు లాభములను బొందవలయునను నపేక్షతో మహాపురుషులు వ్రాయు గంభీర భావనలు గల లేఖలకుఁ దోడు, సంపాదకులు వివిధ వార్తావళినిఁ జేర్చి పండితపామర మనోరంజకముగఁ జేయుచున్నప్పుడు, వాని నాదరింపని జనుఁడెవ్వఁడుండవచ్చును? కావుననే యచ్చటఁ జెత్త నూడ్చువాఁడుకూడ డబ్బు నొకలక్ష్యపెట్టక, పత్రికనుగొని, చదువునంతటి యభిరుచి గలిగినది. స్వాభావికముగా దేశభాషాభిమానముఁ గలిగి, పత్రికలఁ గొనియుఁ, దమప్రకటనలకు డబ్బు నిచ్చియుఁ, పలువిధములఁ బ్రజలు దమకుఁ బ్రోత్సాహ మొసఁగుచుందురు. కావునఁ బత్రికాధిపతులు వారిని రంజింపఁజేయ లక్షోపలక్షలుగ ధనమును వ్రయపరచి వింతలు, వినోదములు, హాస్యములు, క్రీడలు, చరిత్రలు మొదలగు ననేకాంశములతోను, జిత్రవిచిత్ర పటములతోను, బృథ్వీసమస్త భాగములలోను, జరుగు వివిధవార్తల నెప్పటికప్పుడే తెలియఁబరచు తంత్రీవార్తలతోను, వాణిజ్య పరిశ్రామిక ధార్మికాది వివిధవిషయ సంపత్తితోఁ గూడి, జ్ఞానక్షుధాతురు లగువారికి వారుకోరిన యమృతాన్నము నొసఁగి, సంతృప్తిపరచు పత్రికలను సుందరాక్షరములతోను, సుపత్రములతోను అలంకరించి, విద్యుద్యంత్రసామగ్రిచే నున్నతముఁ బర్వతోపమానము లైయున్న యంత్రశాలలనుండి వెడలించు టేమి యబ్బురము! ప్రజలనుండి పత్రికలును, బత్రికలనుండి ప్రజలును బరస్పర సహాయములను బొందుచుఁ, బాశ్చాత్య దేశములెల్లను, విద్యానీతి బలధన సంపన్నములై, యొకటినిమించి యొకటి వృద్ధిమార్గమునుబట్టి పోవుచున్నవి.

అట్టి పాశ్చాత్యులలో నాగరికాగ్రగణ్యులని పేరు వాసినిగాంచిన యాంగ్లేయులు, భాగ్యవశమున మన పాలకు లగుట తటస్థించుటవలన, వారి నాగరికతనంటి యీ పత్రికాకళయు, మన భారతభూమిలోను బ్రవేశమును గాంచఁగలిగినది. వంగదేశములోఁ గ్రైస్తవమతప్రచారమును జేయుచుండిన బాప్టిస్టుమిషను వారు వంగభాష అక్షరములఁ బోతపోసి, ఆయక్షరమును గూర్చువిధమును మనవారికి నేర్పి, సిరాంపూరులో వంగభాషాపత్రికను నొక్కటిని 1818-వ సంవత్సరమునఁ బ్రచురింపఁ దొడఁగిరి. ఈదేశమున వెలువడిన భాషా వార్తాపత్రికలలో నదియె మొట్టమొదటిది. వంగదేశమునకు ముఖ్యపట్టణముగా నుండిన కలకత్తా నగరమును మనప్రభువులు, తమ సార్వభౌమిక ప్రభుత్వమునకు రాజధానినిగాఁ జేసికొనుటవలన, వారి సాంగత్యాతిశయమునుబట్టి, వంగదేశీయులు, తమ వేషభాషలను సవరించుకొని, వార్తాపత్రికలమూలకముగాఁ దమ దేశము నుద్ధరింప సమకట్టిరి. వారిలోఁ బ్రప్రథముఁడు శ్రీ రామమోహనరాయిగారు. తరువాత నీశ్వరచంద్ర విద్యాసాగరులు. మైకేల మధుసూదన దత్త మొదలగు భాషాదేశాభిమానులును, విద్యాగుణభూషణులు నగువారు పత్రికలకు వివిధోపయోగతరములగు విషయములనుగురించి లేఖలను వ్రాయుచు, వాని వ్యాప్తికిఁ దోడ్పడుటవలనను, వంగదేశప్రజలు పత్రికలపై యభిమానముంచి యాదరించుటవలనను, నేఁడు వంగదేశమున వంగవాసి, సంజీవిని మొదలగు పత్రిక లనేకము లుద్భవించి, దేశమంతట నావరించి, యంతటఁ దానమై యవిచ్ఛిన్నముగ బ్రబలుచున్న మాఢ్య దేవతను మూలకుఁద్రొక్కి, జ్ఞానసూర్యుని వెలుతురును బ్రసరింపఁజేయుచున్నవి. ప్రవాసకులలోఁ జేరిన శ్రీయుత

బాబు కృష్ణకుమారమిత్రుల పుత్రీరత్నమగు శ్రీమతి స్వర్ణకుమారి దేవివంటి యాంగ్లేయభాషా నాగరికతలఁ బడసిన వంగదేశ విదుషీమణులు వంగదేశ భాషాపత్రికలకు సంపాదకులును, లేఖకులు నయి బహువిధములఁ బ్రోత్సాహపరచుచుండుటవలన, నా దేశముత్వరలో నభివృద్ధిఁగాంచుననుటకు సందేహము లేదు. వంగదేశభాషా పత్రికలలో నొక్కటైనను బ్రోత్సాహ భంగమునకుఁ బాల్పడి, తుదముట్టినది కానరాదు. 20,000 మంది చందాదారులను, గల పత్రిక లచ్చటఁ గలవను మాటయే వంగదేశీయుల పత్రికాభిమానమును వేనోళ్ళ వక్కాణించుచున్నవి.

పంజాబు పశ్చిమోత్తర దేశములలో నచ్చటి విద్యాధికుల భాషాభిమానమునుబట్టియుఁ, బాఠకగణ ప్రోత్సాహబలమును బట్టియు, లాహోరు పట్టణమునఁ బ్రతిదినమును వెలువడు పైసా అఖ్బారను ఉరుదూ పత్రిక 20,000 మంది చందాదారులను గలిగి యున్నది.

[illegible]హారాష్ట్రదేశమున దేశభాషాభిమానులగు తిలకు, సర్ జస్టిస్ చందావార్కరు, ఆనరేబిల్ గోఖలే, డాక్టరు భండార్కరు మొదలగు మహామహు[illegible]కులయు నుత్సాహసంపత్తినిబట్టి యెన్ని[illegible] వారపత్రికలు, వారపత్రికలు మహారాష్ట్ర భాషలోఁ బయలుదేఱినవి. వానిలోఁ గేసరిపత్రిక రమారమి 20,000-టికిఁ దక్కువ కాని చందాదారులను గలిగి, యవిచ్ఛిన్నముగఁ బ్రచారమును గాంచుచు బత్రికాధిపతులును బాఠకవర్గమును గోరు ఫలముల నొసఁగి దినదిన ప్రవర్ధమానమగుచున్నది.

గుజరాతి దైనికభాషాపత్రికలారుఁ ఒకబొంబాయి పట్టణమున జయప్రదముగ జరుగుచు, ననేకవిధముల జనుల ప్రోత్సాహమును గాంచుచుండుట విద్యాభాషాభిమానులును, గౌరవనీయులు నగు పారసీ గుజరాతి ప్రముఖుల మహిమావిశేష మనవలసినది.

ఇట్లు భారతదేశమున వంగ పాంచాల ఘూర్జర మహారాష్ట్ర రాష్ట్రములలోని పండితులయు పామరులయు దేశభాషాభిమాన ప్రాముఖ్యతనుబట్టి, యాంగ్లేయ సత్ప్రభువులు మన దేశోన్నతికొఱకు మనకుఁ బ్రసాదించిన స్వాతంత్ర్యములలో ముఖ్యమైనట్టి పత్రికా నిర్వహణమువలన నా దేశములు వృద్ధిని గాంచుచున్నవి.

దాదాపు రెండుకోట్ల జనసంఖ్యఁ గలిగిన మన యాంధ్రదేశమున మొట్టమొదటఁ బ్రచారమునకు వచ్చిన పురుషార్థప్రదాయని యను మాసపత్రిక మ-రా-రా-శ్రీ, రంగనాయకులు నాయుడుగారి ప్రయత్నాతిశయమువలన బందరు పట్టణమునఁ జన్మించి కొంతకాలమువరకు జనుల పోషణను సన్మానమును బడసి నామావశిష్ట మయ్యెను. తరువాత దేశ భాషాభిమాన పరిపూర్ణులును, సంఘసంస్కరణ మూలకర్తలు నగు బ్రహ్మశ్రీ రావుబహద్దరు కందుకూరి వీరేశలింగము పంతులుగారు వివేకవర్ధనీ యను పేర నొకపత్రికను రాజమహేంద్రవర పురమున స్థాపించి, కొంతకాలము పత్రికలకుఁ గొఱంతపడి యుండిన మన యాంధ్రదేశమున, శుష్కించి యుండిన యస్మద్దేశీయుల హృదయక్షేత్రములను హాస్యభక్తిరస ప్రవాహముచేఁ గొంతవఱకు ఫలవంతముచేసి, యితరులకు మార్గదర్శకులైరి. బ్రహ్మశ్రీ మహామహోపాధ్యాయ కొక్కొండ వేంకటరత్న శర్మగారి యాంధ్రభాషా సంజీవినీ పత్రిక, గతప్రాణమై యున్న పత్రికాలోకమునకుఁ బునర్జీవము నొసఁగి యాంధ్రుల కృతజ్ఞతకుఁ బాత్రమై, కీర్తిశేషమయ్యెను. తరువాత నెన్నియో యాంధ్రపత్రికలు పుట్టినవి, యెన్నియో గిట్టినవి. ప్రస్తుతము మన దేశము

నందున్న యాంధ్రపత్రికల వివరము:—

దైనికపత్రిక:— దేశాభిమాని

ద్వైవారపత్రికలు { ఆంధ్రప్రకాశిక, శశిలేఖ.

వారపత్రికలు { కృష్ణాపత్రిక, దేశాభిమాని, ఆంధ్రకేసరి, ఆకాశవాణి, భారతమాత, రవి, ఆంధ్రభారతి.

పాక్షికపత్రికలు:— { ఆర్యవైశ్య, వైశ్య, సామ్రాజ్య ప్రదాయిని, కల్పవల్లి.


మాసపత్రికలు:— { సరస్వతి, మనోరమ, సావిత్రి, ప్రబోధిని, హిందూసుందరి, ప్రథమపాఠశాలపత్రిక, వసుంధర వ్యవసాయము, ఆర్యమతబోధిని, ఈశ్వరవాది, స్వధర్మప్రకాశిని.

వేరున కిన్ని పత్రిక లున్నను, వీనిలో వేయికంటె నెక్కుడుమంది చందాదారులఁగల పత్రికయొక్కటియును గానరాదను టెంతయు శోచనీయ మైనది. విద్యాధికులు స్వదేశ భాషాభిమానమును మాని, స్వభాషా పత్రికలయెడఁ దిరస్కారభావమును జూపుటఁబట్టియుఁ దక్కినవారు తమచేయిఁజూచి, పోషించుటకు వెనుకదీయుటఁబట్టియు, మన దేశమున 10-వేలు చందాదారులుగల దైనికపత్రిక లెన్నియొ మూలమూల వ్యాపించి, తక్కిన యన్నిరాష్ట్రముల కంటె నెక్కుడు నభివృద్ధిని గలుగఁజేయవలసిన దానికి మాఱుగ, దినదినమును క్షీణభావమును వహించుచు, నశించుచున్నవి. పత్రికాధిపతులు, దమదేశమున కెంతయొ మేలుచేయవలయునను కొండంత యాశతో వ్యయప్రయాసములకోర్చి ప్రచురించుచున్న పత్రికల బీదతనమును జూచి, కనికరించి, మన యాంధ్రులు ధనమును వృష్టి కురిపించిన, రూపారేఖావిలాసముల నన్యభాషాపత్రికల నతిక్రమించి, విద్యను గోరువారికి విద్యను, వినోదములఁ గోరువారికి వినోదమును, వార్తల నపేక్షించువారికి వార్తాప్రపంచమును, ధనము గోరువారికి ధనమును, ధర్మాతురు లైనవారికి ధర్మము నొసఁగుచు, సర్వజన హృదయరంజకముగ వెలసి దేశము నుద్ధరించును. అట్లు చేయక ప్రస్తుత హీనస్థితినే పడవేసి యుంచిన నవి దినదినమును గృశించి నశించును. వాని యవసానముతో మనస్థితియు నధోగతిఁ జెందును. కావున

ఆంధ్రదేశబాంధవులార!

మీ యాంధ్రపత్రికలను బోషించి, వాని దీన భావముఁ బోఁగొట్టి, దేశము నుద్ధరింపుఁడు, ఈ మాతను సత్కరించి, యామె దీనఘూనులును,

ఇగావారు పత్రికలు



ఆంధ్ర ప్రబంధముల చరిత్రము.

(మ-రా-రా-శ్రీ, బుర్రా - శే గిరిరావు, ఎం. ఏ., గారిచే వ్రాయఁబడినది).



వ్యాసముయొక్క యుద్దేశము, నియమములు, (aim, scope and limitations)

I ఆంధ్ర సాహిత్యమునందలి యేవిషయమునుగూర్చి వ్రాయఁబూనినను రావుబహద్దరు వీరేశలింగము పంతులవారి కవుల చరిత్రయొక్కయు, మ-రా-రా-శ్రీ, గురజాడ శ్రీరామమూర్తిపంతులు గారి కవి విమర్శనముల యొక్కయు సహాయము నపేక్షింపక తీరదు. అయిన నీచిన్న వ్యాసమున నాంధ్రభాషయందలి ప్రబంధముల నన్నిటిని విమర్శించుటకు గాని, యాయా గ్రంథకర్తల పాండిత్య కవితా తారతమ్యములను గూర్చి సిద్ధాంతీకరించుటకుగాని ప్రయత్నించుటలేదు. ఆంధ్ర ప్రబంధముల రచనయందు కాలానుగుణముగ మనకవులేమే సౌకర్యములను, చాతుర్యములను గనిరో యావిషయము నాంగ్లేయ విజ్ఞానముతోఁ జర్చించిన తెరఁగు సంక్షేపముగాఁ దెలిపి యాంగ్లేయ సాహిత్యమునందువలెనే మన యాంధ్ర కావ్యవిశేషముల (Types of Telugu Literature) సంపోషణక్రమము (development) సూచింపఁబడి యున్నదని చదువరుల కెఱింగించి వారి కాంధ్ర సాహిత్య చర్యయందు క్రొత్తదారులను చూపుటయే యీ వ్యాసముయొక్క ముఖ్యోద్దేశము. ఇంతుల కాంధ్రభాషయందు ప్రచురింపఁబడిన ప్రబంధములన్నియును విమర్శింపఁ బనిలేదు. ఏప్రబంధములు సంపోషణక్రమమును సూచించునో యవియ విమర్శింపఁబడును. ఒకప్పుడు మనవారు పేరులైనను నెఱిఁగియుండని ప్రబంధములను గొన్నిటిని సందర్భానుసారముగఁ జర్చింపవలసి యుండును. చదువరు లట్టిచర్చల గుణాగుణములను గ్రహించి వానిని మన్నింతురుగాక!

విషయముయొక్క ప్రాముఖ్యము. (Importance of the subject)

II. ఆంగ్లేయసాహిత్యమున దృశ్యకావ్యములచరిత్ర మెంత యుత్కృష్ట మగునంశమో ఆంధ్రమున ప్రబంధముల చరిత్ర మట్టిదే. ఆంగ్లేయసాహిత్యమున కెలిజబెత్తు మహారాజ్ఞికాలమున దృశ్యకావ్యము లెట్టి గౌరవమును దెచ్చెనో కృష్ణదేవరాయ మహీపాలుని కాలమున ప్రబంధములు మనయాంధ్ర సాహిత్యమున కట్టి గౌరవమును దెచ్చినవి. ఎలిజబెత్తు మహారాజ్ఞివలన నాంగ్లేయ దృశ్యకావ్యసంపోషకులు బొందిన గౌరవముకన్న కృష్ణదేవరాయని కడ మనప్రబంధకవు లెక్కుడుగౌరవమును, ప్రోత్సాహమును బొందిరని చెప్పుటకు "ఎదురైనచో దనమదకరీంద్రముడిగ్గి" యని యలసాని పెద్దనార్యుఁడు వ్రాసిన పద్యమే సాక్షి. ఆంగ్ల దృశ్యకావ్య సంపోషణక్రమము (development of the English Drama)నకును నాంధ్ర ప్రబంధ సంపోషణక్రమమునకును చక్కని సారూప్యము గలదు. ఇది నే నెఱిఁగినంతవరకుఁ జర్చింపఁబడి యుండలేదు. కావున నీవిషయమును పునరుక్తిదోషము లేక చర్చింపఁ బ్రయత్నించుచు నీవిషయముయొక్క ప్రాముఖ్యమును నివేదింప సాహసించుచున్నాను.

III. ఇచట సూచింపఁబడిన సారూప్యములలో కొన్నిటి నిచట దెలుపుచున్నాను:

(a) లాటిన్ రూపకములును, నిటాలియా నవలలు (novels) నాంగ్లేయ దృశ్యకావ్య రచన కనేక విషయములయందు క్రొత్తదారులు చూపినవి. అట్లే గీర్వాణమునందలి పురాణములును, కావ్యములును నాంధ్రమున ప్రబంధరచనకు దారిచూపినవి.

ఆంగ్లేయ సాహిత్యమునకును, నాంధ్రసాహిత్యమునకును సారూప్యములు.

(b) ఆంగ్లేయరూపకములయందు కొన్ని నీతిబోధకములును కొన్ని కేవల మానందదాయకములును నైయున్నవి. ఇందు నీతిబోధకములగునవి మిగిలినవాని

కన్న నెక్కుడు పురాతనములు. అట్లే యాంధ్రమునను కొన్ని ప్రబంధములు కేవలము నీతిబోధకములు. మఱి కొన్ని కేవలము రససంపోషణమే ముఖ్యముగాఁ గలవి. ఇందు నీతిబోధకములగునవి మిగిలినవానికన్న నెక్కుడు పురాతనములు.

(c) ఆంగ్లేయరూపకములు కల్పనలయందును ప్రప్రథమమున కేవలములాటిన్, ఇటాలియా గ్రంథమాతృకములే యైనను తుద కొంగ్లకవి సార్వభౌముల సహజ చాతుర్యమును, కల్పనాశక్తిని విరివిగా వెల్లడిచేసినవి. అట్లే యాంధ్రప్రబంధములయందును ప్రప్రథమమున గీర్వాణమునందలి కల్పనలమాదిరి కల్పనలు గానవచ్చినను రానురా నాయా గ్రంథకర్తల స్వీయ చాతురీ ప్రకటకములగు కల్పనలు మెండగుచుండును.

(d) ఆంగ్లేయ రూపకములు తెలుఁగుదేశపు 'భాగోతముల' వలె నీతిబోధనమున కారంభమై రానురాను జనానురంజనమే ముఖ్యోద్దేశము గలవి యైనవి. ఇదియే యాంగ్లేయరూపక సంపోషణక్రమమని (line of the development of the English drama) యాంగ్లేయసాహిత్య చరిత్రకారు లనేకులు చెప్పియున్నారు. ఓపికతోఁ జర్చించినచో నిట్టి సంపోషణక్రమమే మన యాంధ్రప్రబంధముల చరిత్రమునందును సూచింపఁబడునని నా యభిప్రాయము. (ఈయంశము నుదాహరించుటయే యీ వ్యాసముయొక్క యభిమతము.)

ఇట్టి సారూప్యములను విరివిగాఁ జర్చించుట కిచట నవకాశములేదు. అయినను నిట్టి సారూప్యముల బలాబలముల నాంగ్ల సాహిత్య చరిత్రా సంపర్కముగల యాంధ్రభాషాభిమానులు కుశాగ్రబుద్ధితో విమర్శింతురు గాక!

IV. రావుబహద్దరు వీరేశలింగము పంతులవారి కవుల చరిత్రమునందలి కాలనిర్ణయముల ననుసరించి ప్రబంధ రచనా కాలమును పదునాల్గవశతాబ్దము మొదలు పదునెనిమిదవ శతాబ్దాంతమువఱకును బెంచవచ్చును. ఇటీవలి ప్రబంధములు చాలవరకు మనుచరిత్రమునుగాని వసుచరిత్రమునుగాని పోలియుండును. ఈ కాలమును మూడుభాగములు చేయవచ్చును. ఎట్లనిన:—

(1) 14 శ॥—15 శ॥ (మొదటియుగము) :—నీతిబోధక యుగము.

(2) 16 శ॥—17శ॥ (రెండవయుగము) రససంపోషణ యుగము.

(3) 18 శ॥ (మూడవయుగము) రససంపోషణోజ్జీవనము. పాండిత్యప్రకటనయుగము.

ఇందు మొదటి యుగమునందు ప్రబంధములు కేవలము నీతిబోధకములు. రెండవయుగమునందు కేవలము రససంపోషణమే ముఖ్యము. మూడవయుగమునందు పాండిత్యప్రకటనము మొదలగు నుద్దేశాంతరములు ముఖ్యములైనను మరలి రససంపోషణోజ్జీవనము (Renaissance of sentiment) ప్రబంధములయందు కలిగినది. అయినను ప్రథమయుగమునందలి ప్రబంధములయందు రససంపోషణాంకురములును, రెండవ యుగాంతమునందలి ప్రబంధములయం దుద్దేశాంతరాంకురములును క్రొద్దిగనో గొప్పగనో సూచింపఁబడుచున్నవి.

ప్రబంధరచనా కాల విభజనము. (Periods in the history of the Prabandham)

ఇట్టి ప్రబంధ సంపోషణక్రమచర్చకును, ప్రబంధయుగ విభజనానిర్ణయమునకును సాధారములగు గ్రంథము లెవ్వి యనిన:—(1) కవిత్రయము వారి భారత పర్వములు, (2) కేయూరబాహుచరిత్రము, భోజరాజీయము, (3) విక్రమార్కచరిత్రము, (4) ఆముక్తమాల్యద, (5) మనుచరిత్రము, (6) వసుచరిత్రము, (7) రాఘవపాండవీయము, (8) కళాపూర్ణోదయము.

V. ప్రబంధములయందలి సంపోషణక్రమమును జర్చించుటకు పూర్వము ప్రబంధశైలికి గల ముఖ్యచిహ్నములను మనము గ్రహింపవలయును. ప్రబంధశైలికిని పురాణశైలికిని గల తారతమ్యము మనము గ్రహించినచో నట్టి విశ్వాసాత్మకములగు ప్రబంధశైలి చిహ్నములు మనకు బోధపడును. పురాణములు

ప్రబంధశైలి. (characteristics of the Prabandha style.)

మతచరిత్రమునందలి యంశములను కీర్తించును. పాత్రల ధీరవర్తనముల వర్ణించుటయే వాని ముఖ్యోద్దేశము. పాత్రల గుణాదివర్ణనము సందర్భానుసారముగ సూచింపఁబడును. సాధారణముగా పురాణములు నీతిబోధకములు. అవి "యదాయదాహిధర్మస్య" అను గీతాశాస్త్రమునందలి వాక్యము నుదాహరించును. భీమేశ్వర పురాణమువంటి గ్రంథములయందు భగవంతుని వేశ్యాగృహ గమనము మొదలగు నవినీతివర్తనలు కీర్తింపఁబడినను నట్టి వర్ణనలు ప్రబంధశైలికి ముఖ్యమగు రససంపోషణమును సూచించును. రస

సంపో ణము పురాణములయం దసంగితము. ఇదియ ప్రబంధ శైలికి ముఖ్యము. ప్రబంధములయందు కథ (Plot) యంత ముఖ్యముగాదు. సాధారణముగ వీనియందు వర్ణనీయమగు కథ యతి స్వల్పముగాను నతిధారాళము (simple) గాను నుండును. పదిపాళ్లది యొకనాయకునికిని నాయికకును వివాహ సంఘటనమై యుండును. ఇట్టి గ్రంథములయందు పాత్రల వర్ణనాదివర్ణనము, పాత్రల మనోవికార సూచనము, స్థల కాలాది విషయములకును పాత్రల మనోవికారములకును గల పరస్పర సంబంధనిరూపణము మొదలగు విషయములు వర్ణనీయములు. కావున పురాణములకన్న ప్రబంధములయందు మనశ్శాస్త్ర విషయము (Psychological points) లెక్కువగా గమనింపబడును. పురాణములయందు మనుష్యుల వర్తనములే ప్రధానము. ప్రబంధము లట్టి వర్తనలను ప్రోత్సాహపరచు విశేషములను వర్ణించును. అయినను మన యాంధ్రమున పురాణములను వ్రాసిన కవిత్రయమువారుమాత్రము మొదటి నుండియు పురాణశైలితో ప్రబంధశైలిని మిళితముచేసియే యున్నారు. కేవలము పురాణశైలిని వ్రాయబడిన నన్నయ భట్టారకుని యాదిపర్వము (భారతము) నందును రససంపోషణము గలదు. ఈవిషయమును చర్చించినచో నాంధ్రమునందు ప్రబంధశైలి ప్రథమమున నేర్పడిన తెరగు విశదమగును. ఈవిషయము నుదాహరించుటకై మనము భారతమునందలి శకుంతలా దుష్యంతుల సమాగమ వర్ణనమును గీర్వాణమునను, ఆంధ్ర భారతమునను సరిపోల్చిచూతము. ఈవిషయము సులభగ్రాహ్యమగుట కాయా ఘట్టములనుండి ముఖ్యమగు శ్లోకములను, పద్యములను నిచట నెత్తి వ్రాసెదను. ఎట్లనిన:—

గీర్వాణము.

సుముక్తం రాజపుత్రీత్వం యథాకల్యాణి భాషసే।
భార్యామే భవ సుశ్రోణి బ్రూహి కింకర వాణితే॥
సువర్ణమాలాం వాసాంసి కుండలే పరిహాటకే।
నానాపత్తనజేశుభ్రే మణిరత్నే చ శోభనే॥
అహారామితవాద్యాహం నిష్కాదీన్య జినానిచ।
సర్వరాజ్యంతవాద్యస్తు భార్యామే భవశోభనే॥

ఆంధ్రము.

ఇదిమునినాథకన్యయనియెంతయునిప్పుడుహవృత్తినున్ననా।
హృదయమురాజపుత్రినినియిక్కమలాక్షినిజాభిజాత్యసం।
పదనెఱిగించిన న్మదనబాణపరంపరకిప్పుడుండెనా।
స్పదమయి సంచలించెనళిపాతవికంపితపంకజాకృతిన్॥

వ. అనుమ మహారాజునకుఁ దైన్యంబునకు విరమింప నక్కన్యకలిట్లనిరి. ...

కం. శుకవల్కలాజినములకు
నీవర్హవుగా వనముల కీవటమటికే।
రావాసములగు వారలు మే।
నీవలసినయట్టి చిర్తులనుండుమువే॥

ఉ. ఈముని పల్లెయందుటకుఁ జేవల కందము నాకు నొప్పఁగా
భామిని నాకుభార్యవయిభాసుర లీలనశేషరాజ్యలా।
క్ష్మీమహనీయసౌఖ్యములమేలుగనందుమునింకఁ దేంచుమా।
దామలతుంగహర్మ్యములహారకిరీటకయాభిషిక్తుముల్॥

ఇచట దుష్యంతుని మనోవికార వర్ణనమును, శకుంతల యొక్క యటవీ నివాసమునకును దుష్యంతుని భార్యగా నామెకు గలుగు సుఖమునకును గల తారతమ్య వర్ణనమును నన్నయార్యుని సహజచాతురీ కల్పితము (original) లనియు నాతనికి రససంపోషణమునందుఁగల యాసక్తిని సూచించుచున్న వనియు సులభముగా బోధపడఁగలదు. ఇది ప్రబంధశైలి యాంధ్రమున నుత్పత్తి యైనక్రమమును సూచించుచున్నది. ప్రబంధశైలి యుత్పత్తిక్రమము నిటపైఁ జర్చింతము.

VI. ఈయంశము కవిత్రయమువారి భారతఘట్టముల నొకదానితో నొకటి తైపరువేసినచో తేటపడును అట్లు గమనింపఁదగిన ఘట్టము లెవ్వియనిన:—

(1) నన్నయభట్టు—అరణ్యపర్వము-ద్వితీయాశ్వాసము. దమయంతిని కిరాతుఁడు మోహించుట.

(2) యెఱ్ఱాప్రగ్గడ-అరణ్యపర్వము-సప్తమాశ్వాసము. ద్రౌపదిని సైంధవుఁడు మోహించుట.

(3) తిక్కనసోమయాజి - విరాటపర్వము - ద్వితీయాశ్వాసము. ద్రౌపదిని కీచకుఁడు మోహించుట.

ఈ ఘట్టము లన్నియు నొక పతివ్రత నొక మానవాధముఁడు కాంక్షించి విఘాతముఁ జెందినరీతిని వర్ణించుచున్నవి. ఇందు వర్ణనీయ మొకవర్తనమే యైనను, మోహవికారమును దెలుపు నీయంశము కేవలము ప్రబంధముల కనుగుణముగ నున్నది. ఇవి విఘాతసూచకప్రబంధములు (Tragic Prabandhams) గా వ్రాయవచ్చును. (గాని మన ప్రబంధము లన్నియు మంగళసూచకములే). ఈ మోహవికారమును వర్ణించుట యందు కవిత్రయమువారు చూపు భేదములనుబట్టి ప్రబంధశైలి పురాణ

ప్రబంధశైలి యుత్పత్తిక్రమము.
(the development of the Prabandha style.)

శైలినుండి యెట్లభివృద్ధిం జెందెనో మనము గ్రహింపవచ్చును. అట్టి యభివృద్ధిని సూచించు విషయములనుమాత్ర మిటఁ జేర్కొ-నెదను. వానిని విస్తరించుట కిచట నవకాశము చాలదు. నన్నయభట్టారకుఁడు వ్యాధవిఘాత ఘట్టమునందు శకుంతలా దుష్యంతుల సంవాదమునందలి యంత రసపోషణము నైనను జేయక కేవల పురాణశైలిని "రజనికరానన మేచకకుంతల" యను పద్యమున "కిరాతుఁడు నిజహృదయం బెఱిఁగించె లతాంగికి" యనిమాత్రము వ్రాసి వర్ణనీయ విషయమును సంక్షేపముగాఁ జేర్కొ-నినాఁడు. ఇందు జరిగినవడక ముఖ్యము. అందులకుఁ బ్రోత్సాహకములగు చిత్తవృత్తుల వర్ణన మసంగతము. బహుశః దూష్యమగు మనోవికారమును విస్తరించుట నింద్యమని తలఁచి కిరాతుని చిత్తవృత్తుల నిచట వర్ణించుట గ్రంథకర్త మానియుండును. పురాణములయందలి నీతులు (moral precepts) కు కావ్యకల్పన లీఘట్టమున లోఁబరుపఁబడినవి. దమయంతి తన మనోబలముచేతను, పాతివ్రత్య పటిమచేతను కిరాతుని దగ్ధము చేసినది. అరణ్యపర్వమునం దెఱ్ఱాప్రగ్గడచే వర్ణింపఁబడిన ఘట్టమున ద్రౌపది, దమయంతివలెఁ గాక, సైంధవునితో ధర్మాధర్మ వివాదము చేయును. ఈఘట్టమున శృంగారము, ఆగ్రహము, తృణీకరణభావము మొదలగు చిత్తవృత్తులు ప్రబంధములందువలె వర్ణింపఁబడినవి. ఎటనిన :—

సైంధవుఁడు.

ఉ॥ లీల లెలర్పఁగా నబల లేజిగురాకును బోలె నొప్పెడిం।
గేలు కదంబశాఖ తుద గీల్కొనఁజేసి వసంతవిభ్రమో।
న్మీలిత శాలవల్లిక్రియ మే లగు చూడ్కుల నించు పావక।
జ్వాలయపోలెఁ జిత్తము నిజం బెరియింపఁ దొడంగె గంటివే॥

ద్రౌపది.

చ॥ ప్రకటిత శౌర్యసారుల నభగ్నపరాక్రమ నిర్జితాహిత।
ప్రకరులఁ బాండునందనులఁ బాండుయశస్థుల నాత్మలోఁదలం।
పక నను ధిక్కరించెదు నృపాలకులాధమ నీదు గర్వ దు।
ర్వికసనమింతఁ బోదుతుది వేగ సుఁదక్షము సుప్ప్రలాపముల్॥

నన్నయభట్టారకునికన్న నెక్కుడు విరివిగా ప్రబంధవిషయముల నెఱ్ఱాప్రగ్గడ చేర్కొ-నినను నీతఁడును పురాణముల యందలి నీతివాక్యములకు తన వర్ణనలను లోఁబరచినాఁడనితోఁచును. తిక్కనసోమయాజి యటుగాక కీచకోపాఖ్యానమును విరివిగా కేవల ప్రబంధశైలిని వ్రాసియున్నాఁడు. ఆంగ్లేయ రొమాంటికు రూపకముల యందువలె నీపర్వమున వర్ణనీయ వర్తనముల త్వరితగతి (rush of action) గమనింపవచ్చును. కీచకోపాఖ్యానము కథయును ప్రబంధశైలికిని పరస్పరానురూపము గలదనిగూడ మనము చెప్పవచ్చును. విరాటపర్వమునుగూర్చి,

"హృదయాహ్లాది చతుర్థమూర్జితకథోపేతంబు నానారసా।
భ్యుదయోల్లాసి విరాటపర్వమట"

యనితిక్కన వ్రాసియున్నాఁడు. సైంధవుఁడు ద్రౌపదినిఁజూచిన తరి తనకుఁ గల్గిన చిత్తచాంచల్యమును బడాయి ప్రేలాపనలచే సూచించియున్నాఁడు. అటుగాక కీచకుని చిత్తవికారములను వర్ణించుచో తిక్కన కీచకుని చిత్తవృత్తుల నొక్కొ-క్కటిగఁ జేర్కొ-ని స్వభావవర్ణనముఁ జేసియున్నాఁడు. ఇట్టి స్వభావ వర్ణన పురాణాంతర్గతము లగునీతివాక్యములకు వ్యతిరేకముగ నుండిన నుండవచ్చును. సత్త్వహీనుని చిత్తవృత్తులు గర్హ్యములే యైనను వానిని వర్ణింపవలసి వచ్చినప్పుడుమాత్రము తిక్కన పురాణనీతుల నొక్క నమస్కారముతో వెనుకఁ బెట్టెనని నాయభిప్రాయము. అటు గాకున్న తిక్కన కీచకుని వచనముగా నీ క్రిందిపద్యమును వ్రాసియుండఁడు. ఎట్లనిన :—

"సీ॥ సుదతినీ మై చక్క చూచుట కోడెద
గనుబాటు వెరయునో యనితలంచి।
మదిబొనర్చినమాట మగువ నీ పెంపున
గుదిసి నానాలుక తుదికిరాదు।
పడఁతి నీకరములు పట్టంగ దివిరి శం
కించి వడంకెడు కేలునాడు।
నెరియిట్టిదని యింతి నీ నెమ్మనం బెన్ని
భంగుల సరసిన పట్టువడదు." ఇత్యాది.

ఇట్టి వర్ణనలయందే ప్రబంధశైలి పురాణశైలిపై గొన్న విజయము విస్పష్టముగా సూచింపఁబడుచున్నది. ప్రబంధశైలికి ముఖ్యమగు చిత్తవృత్తి వికారవర్ణనము క్రమశః పురాణశైలి నుండి యభివృద్ధియైన తెరం గింతటితో తేటపడఁగలదు.

ఇట్టి చిత్తవృత్తి వికారవర్ణనమునకుఁ దోడు ప్రబంధముల యందు స్థల, కాల, భేదము లీచిత్తవృత్తి వికారములకు సహకారులుగ వర్ణింపఁబడును. ఇట్టి వర్ణనలు పురాణములయందును గలవు. కాని పురాణములయందు గానవచ్చు ఋతువర్ణనలకును కథాసందర్భమునకును నత్యంత సంబంధములేదు. అట్టి పరస్పర సందర్భము గల్గి ప్రబంధశైలిని సూచించు వర్ణనలు భారతమునం దొక్క విరాటపర్వమునందే గలవు. ఇచట వ్రాయఁబడిన చంద్రోదయవర్ణనమును, ఉద్యానవన వర్ణనమును కీచకుని మనోవికారమును బ్రోత్సాహపరచిన యంశములను చేర్కొ-నును.

VII. పురాతనపు ప్రబంధములు.

ఈ ప్రబంధములు గీర్వాణమునందలి హితోపదేశము

(పంచతంత్రము)ను బోలియుండును. నీతిబోధనము వీని ముఖ్యోద్దేశము. కేయూరబాహు చరిత్రమును, భోజరాజీయమును నీతరగతిలోనివి. కథాసంపోషణము (development of the plot) నందు, అనగా సూత్రకథకును, నుపకథలకును పరస్పర సందర్భసంఘటన (the interweaving of the main and the sub stories) యందు కేయూరబాహు చరిత్రము భోజరాజీయముకన్న నభివృద్ధి చూపును. ఈగ్రంథముల ముఖ్యోద్దేశములనుగూర్చి గ్రంథకర్త లిట్లు వ్రాసియున్నారు:—

(1) "స్థాయిరసము శృంగారం।
బైయలవడ గథలు నీతులై యొడ నెడరా।
గేయూర బాహు చరితము।
సేయుము నీ వాంధ్రభాషశిల్పము మెరయన్॥ కే. బా. చ.

(2) నూతనంబయ్యుఁ బురాతనకృతులట్లు
సంతతశ్రవ్యమైజరగునవియు।
నాదిరాజసమానుఁడగు భోజభూపతి
చరితమీకవితాప్రసంగమనియు।
నింపుఁ జెప్పెడుకథలన్నియు నోలిఁబ్ర
శస్తధర్మోపదేశంబులనియు" ఇత్యాది.

ఇట్టి గ్రంథములయందు రససంపోషణకన్న నీతిబోధన మెక్కుడు ప్రాముఖ్యము గల్గియున్నను వీనినుండి ప్రబంధముల కత్యావశ్యకములగు నష్టాదశవర్ణనలను నుదాహరింపవచ్చును. స్థలబాహుళ్యము లేమిచే నిచట చంద్రోదయవర్ణనలనుమాత్ర మీగ్రంథములనుండి యుదాహరించెదను.

(1) చుక్కలరాణివాసములు చుట్టును గొల్వఁ గొలంకులెల్ల బే। రెక్కిన జోదు పూవిలుతు నిష్టుఁడు వెన్నెల పుల్గులాశ్రితుల్। చక్కవదోయి తామరలు శత్రులుగా విహరించు రాజు మి। న్నెక్కె మనోజతాపభర మెక్కె వియోగులకెల్ల నత్తరిన్॥ కే. బా. చ. IV. 152.

(2) ప్రాగ్దిశాభామిని పశ్చిమాంగనచేతి
కందిచ్చునిద్దంపు టద్దమనఁగ।
వడిజకోరంబుల కడదీర్ప నమృతంబు
నిలిపినపటికంపు గలతియనఁగ।
విరహులపైదండు వెడలు మన్మథునకు
బట్టినధవళాత పత్రమనఁగ।
నమరేంద్రరక్షితం బగుసుధాకలశంబు
మీద బొంపిరిగొన్న మీగడనఁగ।
దిమిరమడఁగ కుముదసమితి విజృంభింప।
గమలవనములెల్ల గన్నుమూయ।
సకలలోకములకు సంతాప మేపార।
దూర్పువలననొప్పె నుహిమకరుఁడు॥ భో. రా. II. 103.

ఈ ప్రబంధములకన్న విక్రమార్కచరిత్రమునందు వివిధ కథాసమ్మేళన మెక్కుడు సొగసుగఁ జేయఁబడినది. ఇందలి కథ లొక్కొక్కటి కథానాయకుఁడగు విక్రమార్కుని యొక్కొక్క గుణముయొక్క యుత్కర్షను దెలియఁజేయును. ఇదియునుంగాక విక్రమార్కచరిత్రమునం దీప్రబంధంబుల యందుకన్న నెక్కుడుగా రససంపోషణము జేయఁబడినది. ఈగ్రంథమున కేవల వర్ణనాకౌశలమే ముఖ్యము. పురాణముల యందువలె నిందును ధీరవర్తనలను వర్ణించుటయే ముఖ్యోద్దేశమైనను, ప్రబంధశైలిని మనోవికార ప్రబోధకములగు వర్ణనలు మెండుగ గలవు. ఇందలి వర్ణనలకును మనుచరిత్రమునందలివర్ణనలకును చక్కని సారూప్యము గలదు. మనుచరిత్రమునందలి వర్ణనలకు దారిచూపు వర్ణనలుగల గ్రంథము ప్రబంధచరిత్రమునందు ప్రాముఖ్యముఁ జెందుచున్నది. మనుచరిత్రమును షేక్స్పియరు రొమాంటిక్ రూపకములతో సరిపోల్చినచో, విక్రమార్కచరిత్రమును మార్లో వ్రాసిన రూపకములవంటిదని చెప్పవచ్చును. నే చదివినంతవరకు నీగ్రంథకర్తలకు మార్లో మహాకవికిని షేక్స్పియరు మహాకవికిని గల పరస్పర సంబంధము వంటి సంబంధము గలదని తోఁచుచున్నది. ఈవిషయము నాంధ్రసాహిత్యాభిమానులగు నాంగ్లేయ విద్యాప్రవీణులు చర్చింతురుగాక. ఇట్టి పరస్పర సంబంధములను సూచించుటకై యిచట నొక్క చిన్న సారూప్యమునుమాత్ర ముదాహరించెదను. ఎట్లనిన:—

విక్రమార్కచరిత్రము.

సీ॥ సంపూర్ణ పూర్ణిమా సాంద్రచంద్రాతప
విలసిత శశికాంత వేదికలను।
మంజరీ సంజాత మకరంద నిష్యంద
మాకంద మాధవీ మండపముల।
సంఫుల్లమల్లిక సహవాసనోజ్జ్వల
దీర్ఘదీర్ఘికా సైకతముల।
గగన గంగాతరంగిణీ గంధవాహ।
బంధురోదగ్ర సౌధాగ్ర భాగములను।
నవనవోల్లాస రతి కళా నైపుణముల।
ప్రతిదినంబు రమించిరి పతియు సతియు॥

మనుచరిత్రము.

సీ॥ మృగనాభినికరంపు బుగబుగల్ గలచోట
జడలేటి తుంపురుల్ చెదరుచోట।

వకుళవాటీగంధ వహుఁడు పైకొనుచోట
గర్పూరతిరుధూళి గప్పుచోట।
బసమీరు సెలయేరు లిసుక వెట్టినచోట
జిగురుమావుల సంజ నిగుడుచోట।
నవమాలికలతీవె నట్లుట్టిపడుచోట
మాణిక్యదీపముల్ మలయుచోట।
భ్రమదమున దేటు లెలుగెత్తి పాడుచోట।
శారికలనంగ శాస్త్రముల్ చదువుచోట।
గీర కలకంఠములు గ్రొవ్వి కేరుచోట।
బావురము లారజంబులు పలుకుచోట॥
గీ॥ ఆవరూధిని మణిమండితాలయంబు।
గాంచి యనురాగమున బ్రవేశించి యంత।
వారి నిరువురఁగూర్చి యవ్వనజగంధు।
లాత్తగృహముల కేగి రనంతరంబ॥

ఈవర్ణనలను షెల్లీ మహాకవి వ్రాసిన యెపిసైకిడియన్ (Epipsychedion) యను గ్రంథమునందలి వర్ణనలతో సరిపోల్చవచ్చును.

ఆముక్తమాల్యద.

ఈగ్రంథము కేవల నీతిబోధకమే యైనను నపూర్వ స్వభావ వర్ణనలకును, సనాతన కావ్య మర్యాదగా వచ్చు పూర్వ కవి స్తోత్రమును మానుటయందును, మంగళాచరణమునం వీర రసమును జూపుట యందును క్రొత్తదారులు త్రొక్కినది. ఈ గ్రంథమున వైష్ణవధర్మబోధనము ముఖ్యము గాన నిందు స్వభావ వర్ణనల కంత యవకాశము లేదు. ఇందు కేవల పాండిత్య ప్రకర్షయు ముఖ్యము. అయినను నిందు కొన్ని యమూల్యములగు స్వభావవర్ణనలు గలవు. అందొకటిమాత్ర మిచట నెత్తి వ్రాసెదను.

గగనము నీటిబుగ్గ కెనరా జడివట్టిననాళ్లు భార్యకా।
న్భోగసారకుండ నారికెడవ్రుం బొరియ ల్దవులించి వండన।
య్యాగపలముంచిపెట్టఁగలమాన్నము నెల్చినప్రప్పు నాలుగే।
న్భోగిపినకూరలున్వడియముల్వరుగుల్వరుగున్ ఘృతప్లుతన్।
(ఈగ్రంథమును విమర్శించిన తెలుఁగుభాషలోనికి మన కవులచే దీసికొనఁబడిన టామిల్ పదములను మనము గమనింపవచ్చునని యోచించెదను)

VIII. ప్రబంధముల యుత్కర్షః తదనంతరము:

ఆంధ్రప్రబంధములయందెల్ల మిక్కిలి గణనీయముగ నెన్నఁబడునది మనుచరిత్రము. ఇది తరువాతి ప్రబంధములకు దారి చూపినది. సాధారణముగ మనుచరిత్రమని చెప్పఁబడుచున్నను దీని సార్థకనామము 'స్వారోచిష మనుసంభవము'. ఈ గ్రంథమునందలికథ యతిస్వల్పము. ఈకథ మార్కండేయ పురాణమునందు పురాణశైలిని వర్ణింపఁబడినది. ఆవర్ణనయును, పెద్దనార్యుని వర్ణనమును సరిపోల్చి చూచినచో పురాణశైలికిని పెద్దనార్యుని ప్రబంధశైలికిని గల యసాధారణ తారతమ్యము తేటపడఁగలదు. పూర్వపు ప్రబంధములయందు రస సంపోషణము నీతిబోధనకును, ధీరవర్తనా కీర్తనమునకును లోఁబరుపఁబడినది. మనుసంభవమునం దట్లుగాక కేవల రస సంపోషణమే ప్రధానముగ నెన్నఁబడినది. ఈ రససంపోషణము ద్వితీయ తృతీయాశ్వాసములందు మెండుగఁ గలదు. ఇక పంచమాశ్వాసమునందలి 'స్వరోచి పట్టణమున నూరేగుటను' సూచించు వర్ణనము శ్రీనాథకవి శృంగార నైషధమునందలి వర్ణనను జ్ఞాపకము దెచ్చును. ప్రబంధశైలికి ముఖ్యమగు చిత్తవృత్తి వికారవర్ణనమునందును, తత్త్రోత్సాహకము లగు స్థలకాలాది వర్ణనములయందును పెద్దనార్యుఁడు తన సహజ నైపుణ్యమునుఁ జూపుటయేగాక నట్టి వర్ణనలయందు మహాకవి కాళిదాసునిమాడ్కి భావా లాలిత్యమును బొందుపరచి యున్నాఁడు. 'కుమారసంభవము'నందలి హిమాచలవర్ణనమువలె నంత స్వభావసిద్ధముగ లేకున్నను, 'మనుచరిత్రము'నందలి హిమాచలవర్ణన మంతి రమణీయముగనే యున్నయది. కాననే పెద్దనార్యుఁడు 'ఆంధ్రకవితాపితామహ' బిరుదాంకమున కర్హుఁడగుచున్నాఁడు. మనుచరిత్రమున వర్ణనాచాతుర్యమును, రసపుష్టియునే ప్రధానముగాని పాండిత్యప్రకర్ష యంత ప్రధానము గాదు. కాన నందు నర్థాలంకారములగు శబ్దాలంకారములును భావసంపదలును గలవు. ఇదియే ప్రబంధశైలియొక్క యుత్కర్ష.

మనుచరిత్రము తరువాతి గొప్ప ప్రబంధము వసుచరిత్రము. ఈగ్రంథమును మనుచరిత్రమునంతటి గొప్పగ్రంథమే. ఆంధ్ర సాహిత్యవిశారదులగు మహనీయులు మను వసుచరిత్రముల తారతమ్యమునుగూర్చి వివిధగతిఁ జర్చించి యున్నారు. వసుచరిత్రమున వర్ణనా లాలిత్యము పాండిత్యప్రభావ ప్రకటనకు లోఁబరుపఁబడినదని నాయభిప్రాయము. రామరాజభూషణుని కాలమునాటికి కవులకు పాండిత్యప్రకటనము మొదలగు నభిప్రాయాంతరములు ముఖ్యమని తోచి యుండవచ్చును. ఇట్టి యభిప్రాయాంతరములు వసుచరిత్రమున నారంభమై రాఘవ పాండవీయమున ప్రఖ్యాతి నగుచున్నవి. రాఘవపాండవీయము పాండిత్యప్రకటనముయొక్క యుత్కర్షను దెలుపు


చున్నది. ఇట్టి గ్రంథము లాంగ్లేయ సాహిత్యమున నొకటి యైనను గానము. స్పెన్సరు మహాకవి కాలమున బంధకవిత్వము కొంతవరకచటనచట యుండెనని చర్చి (Church's Spencer Eng. M. L. Series) దొరవారు వ్రాయుచున్నను శ్లేషకవిత్వమునకుమాత్రము వా రెచటను నుదాహరణము లీయలేదు. ఇట్లు రాఘవపాండవీయమున రసపోషణముయొక్క ప్రాముఖ్యత విడువఁబడినది. ఇదియ ప్రబంధములు శిథిలమగుటకు ముఖ్య కారణము.

అయినను రసపోషణము తిరిగీ "కళాపూర్ణోదయమునను, విజయవిలాసమునను" విజయమొందినది. 'విజయవిలాసమును' పిల్లవసుచరిత్రమందురు. కళాపూర్ణోదయమునందలికథ వసుమనుచరిత్రాది ప్రబంధములయందువలె ప్రఖ్యాతేతిహాసమాతృకము గాక కేవల స్వేచ్ఛాకల్పితము గాన నిందు స్థలకాలాది వర్ణనలకును, భావవర్ణనలకును, పాత్రాసంఘటనమునకును విరివిగా నవకాశము గలదు. ఈగ్రంథము ననుసరించి మన కాలమున 'శశికలాపరిణయ మను నొకనాటకము వ్రాయఁబడినది. ఈగ్రంథములు పాండిత్యప్రకటనము మొదలగు నభిప్రాయాంతరములను, పురాణకథా నీతిశాసనములను లోబరిచుకొని ప్రబంధముల ముఖ్యోద్దేశము కేవల మానందసంధాయకము గాక వేరొండు గాదని ప్రకటించినవి. ఇటీవలి ప్రబంధములీప్రఖ్యాతప్రబంధములను దేనినో యొకదాని ననుసరించి యుండుననుట సులభగ్రాహ్యము.

ఈ వ్యాసమున చర్చింపబడవలసిన యంశము లనేకములు సంక్షేపముగా సూచింపఁబడినవి. చదువరు లభిప్రాయ భేదముల మన్నించి యిం దుదాహరింపఁబడిన యంశముల నుత్సాహముతో బరిశీలించి యాంధ్ర సాహిత్య సహజగౌరవము నభినవప్రపంచమునకు వెల్లడిచేసి యాంధ్రులకు నూతన గౌరవమును జేకూర్ప సమకట్టుదురుగాక! ఆంధ్రసాహిత్య పరిశ్రమకు కలుగనున్న విప్లవమును జయించుట కాంధ్రులకు పరమేశ్వరుఁడు నూతనోజ్జీవనమును బ్రసాదించుఁగాక!

ఓం! శాంతిః! శాంతిః! శాంతిః! బ్రహ్మకృపాహి కేవలమ్!

ఓం తత్ సత్!



బ్రహ్మసమాజము.

(మ-రా-రా-శ్రీ, కొ - హనుమంతరావుగారిచే వ్రాయఁబడినది).



దక్షిణ హిందూ దేశమున ఆంధ్రులు సంస్కరణాభిలాషులని పేరునడసిరిగదా? ఆంధ్రులయందుఁ బూర్వదురాచారములయందలి దురభిమానము చాలవఱకు తగ్గినది. ఆంధ్రులలోఁ గొన్ని సంస్కరణములు సర్వసామాన్యము లయినవి. స్త్రీపునర్వివాహములు పలువురచే నామోదింపఁబడుచుఁ బ్రతియేట సామాన్యవివాహములవలె జరుగుచున్నవి. సముద్రయానము సలిపినవారు సంఘమునందుఁ బ్రాయశ్చిత్త మనునది యక్కఱలేకయే నిరాటంకముగఁ జేర్చుకొనఁబడుచున్నారు. బహిరంగముగ జాతిమతభేదములను బాటింపక వివిధ వర్ణస్థులతోను మతస్థులతోను భుజించెడువారు బహిష్కరింపఁబడక సంఘమునందె సౌఖ్యముగ నుండఁగలుగుచున్నారు. వేశ్యాంగనలు తమ వృత్తి హేయమయినది యనియు నీతిబాహ్యమయినది యనియు గ్రహించి గౌరవార్హములగు వృత్తులందుఁ బ్రవేశించుచుఁ దమపుత్రికలకుఁ బరిణయములు గావించుచుఁ దమస్థితిఁ జక్కపఱచు కొనుచున్నారు. ఇట్లనేకవిధముల ఆంధ్రులు మాఱుపుఁ జెందుట ప్రత్యక్షముగఁ గాన్పించుచునేయున్నది. కాని ఈసంస్కరణాశక్తికి మూలకారణ మెద్ది? ఆంధ్ర దేశమున సంఘ సంస్కరణము కొఱకు మొదటినుండి నేటివఱకుఁ బాటుపడువారి ధైర్యోత్సాహములకు ముఖ్యహేతు వెద్ది? ప్రస్తుతము సహితము జనుల యభిప్రాయముల మాఱ్చుచు గొప్పశక్తివలె దేశమందు నలుగడల వ్యాపించుచున్నది యెద్దియొ యోచింపుఁడు. అయ్యది బ్రహ్మసమాజమని తోఁచుటలేదా? సంస్కరణముతో నేమాత్రము సంబంధము గలిగి యున్నను, నీసంగతి తెలియఁగలదు. ఈవిషయము నిర్వివాదాంశము. ఈ సంచికయందు బ్రహ్మసమాజమును గుఱించి వ్రాయఁబడకుండుట గొప్పలోపముగ నుండునని తలంచుటచేతను, నాకంటె నెక్కువ సమర్థులీవిషయము వ్రాయఁబూనుకొనకుండుటచేతను, నేనీకార్యమునకుఁ గడంగితిని. బ్రహ్మసమాజము యొక్క చరిత్రను గుఱించియు, మత ధర్మములను గుఱించియు, సాంఘిక జీవనమును గుఱించియు, సంగ్రహముగ వ్రాయఁబడును.

చరిత్ర.

సుమారు నూరుసంవత్సరముల క్రిందట హిందూదేశము అనేక దురాచారములకు నాలవాలమయి యుండెను. నరహత్యలు, శిశుహత్యలు సర్వసామాన్యములుగ నుండెను. కరుణాది సద్గుణంబులు జనులయందుఁ గానరాకుండెను. జాతిమత ద్వేషప్రేరితమగు నైకమత్యాభావమును మూఢ విశ్వాసజనితమగు భక్తిశూన్యతయు మిక్కుటముగనుండెను. జనులు అజ్ఞానాంధకారమునఁ గన్నుఁగానక గ్రుడ్డివారివలె సంచరించుచుండిరి. ఆకాలమున శ్రీరాజారామమోహనరాయలవా రుద్భవించిరి. దేశమునకు జ్ఞానజ్యోతి బ్రసాదింపఁబడినటులాయెను. దేశశ్రేయోదాయకములగు సర్వసముద్యమములకు రామమోహనులు మూల పురుషుఁడని పిలువఁబడుట పత్రికాముఖమున నెల్లరెఱిఁగియే యుందురు. వారు చిన్నవయస్సునె దేశదుస్థితికిఁ గడుఁగుంది దేశ సే

వకుఁ గడంగిరి. వారు పూనని యుద్యమ మెద్దియు లేదని చెప్పవచ్చును. ప్రత్యుద్యమమునకుఁ బ్రారంభమున వారె విత్తనములు నాటిరి. అవియె యిప్పుడు మొలకలెత్తి బాగుగ వేరూని మహావృక్షములయి దేశమందంతటను శాఖోపశాఖలుగ వ్యాపించి సత్ఫలముల నొసంగుచున్నవి. వారి వివిధ ప్రయత్నములను వారుపడిన ప్రయాసములను నిచట వివరించుట యనావశ్యకము. జాగ్రత్తతోఁ బరిశీలించిన వారి ప్రయత్నములన్నియు, నొక గొప్పనిశ్చితాభిప్రాయమును నాధారము జేసికొనియున్నటుల స్పష్టపడును. మత విశ్వాసములు, మానవుని సకలవ్యాపారములందలి ప్రవర్తనకు మూల హేతువులయి వానిజన్మ వ్యర్థమగుటకుఁ గాని సార్థకమగుటకు గాని దారిఁదీయునని రామమోహనులు దృఢముగ నమ్మిరి. కాన మతసంస్కరణమునకుఁ బ్రధానస్థాన మొసంగఁబడెను. నరహత్య, శిశుహత్యమున్నగు దుష్కృత్యములకు హేతుభూతంబగు హిందూమతమునుసంస్కరించి పరిశుద్ధాస్థిక మతమును నెలకొల్పుటకు రామమోహనులు బ్రహ్మసమాజమును 1828-వ సంవత్సరమున స్థాపించెను. నాటినుండియుఁ గ్రమక్రమముగ బ్రహ్మసమాజము దేవేంద్రనాథటాగూరు గారి యొక్కయు, కేశవచంద్ర సేనులు గారియొక్కయు కృషివలన వృద్ధిఁజెంది ప్రత్యేక సంఘముగ నూతనాదర్శములతో నేర్పడినది. అట్లేర్పడిన సంఘము బంగాళమునందు మాత్రమెగాక దేశమంతటను నల్లుకొనెను. మొదట చెన్నపురి రాజధానియందు కేశవచంద్రసేనుని యుపన్యాసములవలన బ్రహ్మసమాజమతానురక్తిహెచ్చి చెన్నపట్టణమునందు వేదసమాజమును, అచ్చటచ్చట ప్రార్థనసమాజములు బ్రహ్మసమాజములు వెలసెను. మన యాంధ్ర దేశమునఁ జాల కాలమునుండి బందరును రాజమహేంద్రవరమును బ్రహ్మమతమునకు ముఖ్యస్థానములుగ నుండెను. రాజమహేంద్రవరమున శ్రీరావుబహద్దరు కందుకూరి వీరేశలింగము పంతులుగారుండుటవలనను, బందరున శ్రీరఘుపతి వేంకటరత్నము నాయుడుగారుండుట వలనను, ఆపట్టణములు బ్రహ్మమతమునకు ముఖ్యస్థానములయ్యెను. వేంకటరత్నము నాయుడుగారు బందరు విడుచుటవలన, బందరు సమాజమునకు జీవము పోయినటులాయెను. వారిప్పుడు కాకినాడలో నుండుటచే నచ్చటి సమాజము బలపడుచున్నది. ఆంధ్రదేశమునఁ బ్రస్తుతము కొన్ని పల్లెగ్రామములలో సహితము బ్రహ్మసమాజము వెలసి జనుల యభిప్రాయముల ననేకవిధముల మార్చుచున్నది. ఇటీవలనె దేశిరాజు పెదబాపయ్యగారును, ఇంకను మఱికొందఱు బ్రహ్మమతానుష్ఠానపరులు బయలు దేరిరి. దేశిరాజు పెదబాపయ్యగారి యకాల మరణమువలన, నాంధ్రదేశమునకు గొప్పనష్టము వాటిల్లెను. బ్రహ్మమతావలంబకుల సంఖ్య ప్రస్తుతము బహుమితముగనేయున్నను, వారు ప్రత్యేక సంఘముగనేర్పడి బ్రహ్మసమాజమును సుస్థిరముగనిలిపి యభివృద్ధిలోనికిఁ దీసికొనిరాఁ జూచుచున్నారు. శ్రీరావుబహద్దరు కందుకూరి వీరేశలింగము పంతులుగారి యాధిపత్యముక్రింద రెండు బ్రాహ్మణవివాహము లీమధ్య జరుపఁబడెను. బ్రహ్మసమాజము ఆంధ్రదేశమున గ్రమక్రమముగ వ్యాపించుచున్నది. బ్రాహ్మలు ఆంధ్రదేశములోని ప్రతిసదుద్యమునందును బ్రవేశించి దేశమునకు మేలొనరించుచున్నారు.

మతధర్మములు.

బ్రహ్మమత ముఖ్యధర్మములు ప్రారంభమునుండి ప్రస్తుతమువఱకు నొక తీరున నెయున్నను, ఆసిద్ధాంతములు కాలక్రమమున ననుచరణలోనికి వచ్చుట వలన బ్రహ్మసమాజము రామమోహనుని కాలమున

నొక విధముగను, దేవేంద్రనాథటాగూరు గారి కాలమున నొక విధముగను, కేశవచంద్రసేనుని కాలమున నొక విధముగను, పిమ్మట మఱి యొక విధముగను నున్నటుల గనుపడును. అభివృద్ధి జెందు ప్రతిసంఘమునం దిట్టిస్థితి భేదములుండుట సహజము. పరిపూర్ణస్థితియందే సంఘము ఒక్కసారి యేర్పడ నేరదు. బ్రహ్మసమాజమందలి వివిధస్థితులను వివరించుట ప్రస్తుత మనవసరము గాన, బ్రాహ్మలందఱు ఇప్పుడు సామాన్యముగ విశ్వసించుచు ముఖ్యమౌత ధర్మములును, ఆచరించు సాంఘికాచారములను మాత్రమిందు వ్రాయఁబడును.

మొదటి ధర్మము—సృష్టికి కర్తయు, భర్తయు, హర్తయు నగు పరబ్రహ్మమందలి దృఢవిశ్వాసము. పరబ్రహ్మ అద్వితీయుఁడును, ఆదిమధ్యాంత రహితుఁడును, జ్ఞానస్వరూపుఁడును, న్యాయస్వరూపుఁడును, దయాస్వరూపుఁడును, ఆనందస్వరూపుఁడును, సత్యస్వరూపుఁడును, సర్వవ్యాపియు నయియున్నాఁడు. ఆయన యాత్మీయ స్వరూపుఁడగుటవలన మానసికముగ మాత్రమె గ్రహింపఁబడును. సృష్టిలోని చర్యలనుబట్టి యీశ్వరుని గుణములు నిర్ణయింపఁబడును. సృష్టిలోని యేపదార్థముగాని యేమానవుఁడుగాని యీశ్వరునితో సమానమని యెంచఁబడదు. మానవ కల్పితములగు విగ్రహములు దైవములని తలంచుట గొప్పదోషము. నిశ్చలభక్తి విశ్వాసములతో నీశ్వరేచ్ఛానుసారము మెలఁగుటయె జీవాత్మయొక్క పరమావధి.

రెండవధర్మము—జీవాత్మ వినాశముఁజెందక నిరంతరాభివృద్ధి నొందుచుఁ దనప్రవర్తనకు నీశ్వరునకుత్తరవాది యయియుండు ననెడి విశ్వాసము. జీవాత్మయొక్క ప్రవర్తన యీశ్వరేచ్ఛానుసారముగనుండవలెను. ఈశ్వరేచ్ఛ నెఱుంగుటకు జీవాత్మజ్ఞానాది శక్తులను గలిగియున్నది. ఈశ్వరేచ్ఛానుగుణములగు కార్యములు పుణ్యకార్యములు; ఈశ్వరేచ్ఛావ్యతిరిక్తములగు కార్యములు పాపకార్యములు. పుణ్యకార్యములు ఆత్మాభివృద్ధి కనుకూలములును, ఆనందదాయకములును నైయున్నవి. పుణ్యకార్యాచరణవలన ఆత్మకు సద్గతిలభించును. దీనినె స్వర్గమనవచ్చును. పాపకార్యములు ఆత్మాభివృద్ధికిఁ బ్రతికూలములును, దుఃఖప్రదములు నైయున్నవి. పాపకార్యానుష్ఠానమువలన ఆత్మదుర్గతిఁ జెందును. ఇట్టి యాత్మయొక్కస్థితిని నరకమనవచ్చును. పాపపీడిత మగు నాత్మ స్వప్రయత్నమువలనను, ఈశ్వర సహాయమువలనను సత్పథంబునకు రాఁగలుగును. పాపవిమోచనమునె ముక్తిలేక మోక్షమనఁబడును. ప్రపంచకము ఆత్మాభివృద్ధికిఁ దగినతావని యెంచఁబడును. ప్రపంచకము పాపకూపమని పరిత్యజించి యడవుల కేగుట యాత్మాభివృద్ధికిఁ బ్రతిబంధకము గల్పించుకొనుటయనియు, ప్రపంచకములోని సర్వసాంఘికధర్మములు నిర్వర్తించుచు సాంఘిక జీవనమునందును, మానవ జీవితమునందును, నీశ్వరుని నర్చించుటయె యుత్తమ ధర్మమనియు నమ్మఁబడును. జీవాత్మకును పరమాత్మకును గలసంబంధము బోలియున్నది. జీవాత్మకును పరమాత్మయందె యునికిఁ గలిగియుండుటవలన సంబంధము గలిగి యభివృద్ధి నొందుచుండును.

మూడవధర్మము—సర్వజన సోదరభావము గలిగి యుండుట. ఈశ్వరుఁడు సర్వమానవులకు తండ్రి యగుటవలన జనులందఱు సోదరతుల్యులగుచున్నారు. విశ్వమానవకోటి యేకకుటుంబము. ఈశ్వర దృష్టియందు మానవులెల్లరు సమానులె. కాన జనులందఱు ఒండొరులయెడల సోదరభావము గలిగి జీవించుట పరమధర్మము. జాతిమతకులభేదములు ఈశ్వర శాసనవిరుద్ధములు. తెల్లవారనిన ద్వేషించుటయు, క్రైస్తవులనినఁ గోపగించుటయు, శూద్రులనిన శపించుటయు, ఈశ్వరాజ్ఞోల్లంఘనమని యెఱుంగ

Sir H. C. Bhashyam Iyangar.



కీర్తిశేషులైన సర్ భాష్యమయ్యంగారు కేటి.

The late Justice Muthusawmy Iyer.




కీర్తిశేషులైన న్యాయమూర్తి ముత్తుస్వామయ్యరుగారు.

The Hon. Justice Krishnaswamaiar.



గౌరవనీయ న్యాయమూర్తి కృష్ణస్వామయ్యరుగారు.


The Hon. P. S. Sivaswami Iyer, Advocate General.



గౌరవనీయ పి. ఎస్. శివస్వామి అయ్యరుగారు.

Blocks by R. Venkiah Bros.

అమృతసరములోని సువర్ణదేవాలయము.



The Golden Temple Of Amritsar.

వలయును. మానవులెల్లరు సమాన స్వాతంత్ర్యాదులఁ బడయ నర్హులు.

నాల్గవధర్మము—ఈశ్వరోపాసన. ఈశ్వరునికిని మానవునికిని గలసంబంధమునుబట్టి యీశ్వరోపాసన యొక్క యావశ్యకత యేర్పడుచున్నది. ఈశ్వరుఁడనుదినము మనమీఁద వర్షించు కృపారస వృష్టులకుఁ గృతజ్ఞత గలిగియుండుటయు, మనలోని లోపము లెఱిఁగి సవరించుకొనుటకును, ఈశ్వరగుణములను జింతించి యలవరచుకొనుటకును, ప్రాపంచిక దుఃఖములకు దూరులమయి యాత్మశాంతిఁ బడయుటకును, అంతర్ముఖులమయి ధ్యానము సలుపుటయు, చేసినపాపములఁ దలంచుకొని పశ్చాత్తాపపడి పాపవిమోచనమునకయి ప్రార్థనము గావించుటయు, మన స్వభావమయియున్నది. ఇందుకు భిన్నముగఁ బ్రవర్తించుట యస్వాభావికము. ఈశ్వరునియందలి భక్తి విశ్వాసములు బలపడుటకును, మోక్షకాంక్ష యతిశయించుటకును, ఈశ్వరోపాసన యావశ్యకము. ఈయుపాసన కేవలము మానసికమయి, 'ఆరాధన,' 'ధ్యాన,' 'ప్రార్థన,' యను మూఁడు ముఖ్యాంగములు గలిగియున్నది. బ్రహ్మధర్మము ప్రకారము విగ్రహారాధనయు బహుదేవతారాధనయు, నింద్యములగుచున్నవి.

అయిదవధర్మము—దోషరహితులగు మానవులు గాని నిర్దుష్టములగు దైవదత్తగ్రంథములుగాని యుండుటకు వీలుండ నేరదను విశ్వాసము. ఈశ్వరుఁ డొక్కఁడె పరిపూర్ణుఁడును దోషరహితుఁడును నైయున్నాఁడు. మానవులలో జ్ఞానాధికులుండవచ్చును గాని వారు ఈశ్వరునితో సమానులు కానేరరు. గ్రంథములన్నియు మనుష్యవిరచితములు. వానియందు లోపములుండవచ్చును. గురువులును గ్రంథములును సత్యమెఱుంగుటకు సాయములు. కానగురువులెల్లరు గౌరవార్హులగుచున్నారు; గ్రంథములన్నియు పఠనీయములగుచున్నవి. సత్యమే గ్రంథమునందుంచినను నాచరణీయంబె. సత్యాసత్య విచక్షణజ్ఞానము ఆత్మకుఁ గలదు.

సాంఘిక జీవనము.

బ్రహ్మసమాజము హిందూసంఘమునుండిబయలు వెడలినను, ప్రత్యేక సంఘముగ నేర్పడినదని యిదివఱకె తెలుపఁబడినది. బ్రహ్మసమాజము హిందూమత సంఘసంస్కరణమునె ముఖ్యోద్దేశముగఁ గలిగియున్నది. నూతనాభిప్రాయములును నూతనాచారములును గలిగియుండుటచే దురాచార భూయిష్టమగు హిందూసంఘమున బ్రహ్మసమాజ మిమిడియుండుట యసంభవము. సంస్కరణోద్దేశము గల సంఘములన్నియు బ్రహ్మసమాజమువలెఁ బ్రత్యేక సంఘములుగ నేర్పడుటఁ జూచుచున్నాము. అట్లు జరుగకతప్పదు. ఇవ్విధమునఁ బ్రత్యేకముగ నుండుట వలన యెట్టి నష్టమునులేదు. మీఁదు మిక్కిలి విశేష ప్రయోజనముండును. బ్రహ్మసమాజ మున్నతాదర్శములు గలిగియున్నది. వానిని స్వీకరించుట కష్టసాధ్యము కాన బ్రహ్మమతావలంబకుల సంఖ్య బహ్వల్పముగనున్నది; అయినను క్రమక్రమముగ నభివృద్ధిఁ గాంచుచునేయున్నది. త్వరితముగ సంఖ్యనువృద్ధిఁ జేసికొను నభిలాషతోను, హిందూ సంఘమం దిమిడియుండవలెనను వాంఛతోను బౌద్ధమతస్థులు తమ యాదర్శములవదలి హిందూ దురాచారముల నభ్యసించుట చరిత్రసిద్ధమెగదా? బ్రహ్మసమాజమునం దిట్టిలోపము లేదు. తన యుత్తమాదర్శములను జనులకు స్పష్టముగఁ జూపుచున్నది. బ్రహ్మసమాజమునందు జేరకున్నను, హిందూ మతస్థులు అనేకులు తమ యభిప్రాయముల మాఱ్చుకొనుచున్నారు. ప్రత్యేక సంఘముగనుండి బ్రహ్మసమాజము తన పరిశుద్ధతఁ గాపాడుకొనుచు హిందువులను, తదితరులను సంస్కరించుచున్నది. బ్రాహ్మల సాంఘిక జీవనము వారిమతాను

గుణముగ నున్నది. దానిని గుఱించి యిచట క్లుప్తముగ వివరింపఁబడును.

జాతి మత కులభేదములు బ్రహ్మసమాజమునందు పాటింపఁబడవు. ఒకరెక్కువయని, ఒకరు తక్కువయని తలంచఁబడదు. హీనజాతియందుఁ బుట్టినవాఁడు విద్యాధిక్యతచేతను సుగుణసంపత్తిచేతను గౌరవార్హుఁడగుచున్నాఁడు. వివిధ వర్ణస్థులు కులభేదములను వదలి భోజన ప్రతిభోజనములను సంబంధ బాంధవ్యములను గలిగియున్నారు. పరదేశీయులతోడి సంబంధముచేసిన వారు సహితముకలరు. సర్వ జాతులవారును, మతములవారును, బ్రహ్మసమాజమునందు జేరవచ్చును. అటులఁ గొందఱు చేరియున్నారు. గౌరవాగౌరవములును, అర్హతానర్హతలును జన్మమును బట్టి కాక ప్రవర్తననుబట్టి నిశ్చయింపఁబడుచున్నవి. ఇట్టి సాంఘికజీవనమువలన భేదభావము నశించి యైకమత్యము ప్రబలి సర్వమానవులు పరస్పర ద్వేషమూనక ఒండొరుల వినాశహేతువులగు కార్యములు సలుపక స్నేహముగలిగి సుఖించెదరు.

స్త్రీలు బ్రహ్మసమాజమునందుఁ బురుషులతో సమాన స్వాతంత్ర్యములఁ గలిగియున్నారు. స్త్రీలు పానిసలవలె గృహములందుఁ బాటుపడుచు జీవితము గడపుకొనవలయు ననెడు దురభిప్రాయమునువదలి పురుషులు వారికి విద్యాబుద్ధులు గఱపి తమతో సమానముగఁ జూచుకొనుచున్నారు. పట్టపరీక్షలందుఁ గడతేరిన నారీమణులును, శాస్త్రములందుఁ బాండిత్యము గాంచిన విదుషీరత్నములును బ్రహ్మసమాజమునందుఁ గానఁబడుదురు. వారిప్పుడు బ్రహ్మసమాజమునకు మాత్రమెగాక హైందవులందఱికిని గొప్ప భూషణము లయియున్నారు.

బ్రహ్మసమాజమునందు యుక్తవయస్సువచ్చిన స్త్రీపురుషులకు వివాహములు జరుగును. కేశవచంద్రసేనుని ప్రయత్నమువలన 1872-వ సంవత్సరమున బ్రాహ్మలకొఱకు వివాహచట్ట మొకటి యేర్పడెను. ఆచట్టము ప్రకారము బహుభార్యలను స్వీకరించుటకు వలనుపడదు; వధువు 14 సంవత్సరములును, వరుఁడు 18 సంవత్సరములును తప్పక పూర్తిచేసి యుండవలయును; విగ్రహారాధన సంబంధమగు కర్మలన్నియు వదలి బ్రహ్మమతానుసారముగ వివాహములు జరుపుకొనవచ్చును; భిన్నవర్ణస్థులు నిరాటంకముగ వివాహమాడవచ్చును; వితంతూద్వాహములు అంగీకరింపఁబడినవి. హిందూ, క్రైస్తవ, మహమ్మదీయాది మతములయొక్క వివాహాచారములకు భిన్నముగ నీ వివాహములు జరుగును గనుక, వధూవరులు తామా మతములకుఁ జెందమని తెలియఁజేయవలసి యుండును. ఈచివరి నిబంధనవలన బ్రాహ్మలు హిందూమతావలంబకులము కామని చెప్పవలసి యుండుటవలన, బ్రహ్మమతము వాస్తవముగఁ బూర్వ మార్యఋషు లనుష్ఠించిన మతమె యయి యుండుటవలనను, చట్టములోనున్న లోపము సవరణ చేయుటకయి ప్రభుత్వమువారిని బ్రాహ్మలు కోరుచున్నారు. వివాహ చట్టములో నుద్దేశింపఁబడిన హిందూమతము ఆర్యఋషుల మతముగాక, దురాచార భూయిష్ఠమగు ప్రకృతపు హిందూమత మగుటవలన, ప్రస్తుతము బ్రాహ్మలు నిరాక్షేపణముగ హిందూ మతస్థులము కామని తెలియఁజేయుచు నాచట్టము ప్రకారము వివాహములు జరుపుకొనుచున్నారు.

సముద్రయానము బ్రహ్మసమాజమునందు నిషేధింపఁబడదుగాన, పలువురు పరదేశముల కేగి విద్యల నభ్యసించుచున్నారు. స్వేచ్ఛకును అభివృద్ధికిని భంగము గలిగించెడు సాంఘికాచారము లెవ్వియు లేవుగాన బ్రాహ్మలు సర్వవిధముల నున్నతస్థితికి వచ్చుచున్నారు.

బ్రహ్మసమాజముయొక్క మతధర్మములు, సాం

ఘీకాచారములు కొంతవఱకిచట వివరింపఁబడినవి. బ్రహ్మసమాజము విషయమయి కొందఱు సామాన్యముగ గలిగియుండు దురభిప్రాయము తొలఁగియుండ వచ్చును. బ్రహ్మమతానురక్తి కొందఱిలో హెచ్చియుండవచ్చును. కాని పలువురు బ్రహ్మసమాజమునందు సదభిప్రాయము కలిగియుండినను, హిందూ సంఘమునందే, బ్రహ్మసమాజము తలపెట్టిన సంస్కరణములు కాలక్రమమున వ్యాపించు సూచనలు గాన్పించుచుండ, ఏల హిందూ సంఘమును వదలి బ్రహ్మసమాజమునందుఁ బ్రవేశింపవలెనని సంశయింపవచ్చును. ఈ సంశయము సహేతుకముగనె గాన్పించును. హిందూసంఘమునందుఁ గొన్ని మార్పులు గలుగుచుండుట వాస్తవమె. దీనిని గుఱించి కొంత యాలోచించవలసి యున్నది. హిందూసంఘము జీవముగలిగి స్వశక్తివలన నీమార్పులను బొందుచున్నదా? లేక నిర్జీవమయి బాహ్యశక్తు లెటీడ్చిననటు బోవుచుఁ గొన్ని వికారములకు లోనై యున్నదా? జాగ్రత్తతోఁ బరిశీలించిన, ఈ మార్పులన్నియు స్వశక్తిచే గాక బాహ్యశక్తుల మూలముననె హిందూ సంఘము పొందుచున్నటుల స్పష్టపడును. బహిరంగముగ వేశ్యాగృహము ప్రవేశించుటయు, బ్రాందిసారా త్రాగుటయు నెటుల సంఘమునందు వ్యాపించుచున్నవో యటులనె సంస్కర్తలతో భుజించుటయు, సముద్రయానము సలుపుటయు వ్యాపించుచున్నవి. సంఘమునందు జీవము లేకుండుటవలన యెట్టి మార్పయినను బాహ్యశక్తి ప్రోద్బలముచే సంఘములోనికిఁ బ్రవేశింపఁ గలుగుచున్నది. స్వశక్తి వలన గలుగుమార్పులు సంఘాభివృద్ధికిఁ దోడ్పడును. కాన హిందూ సంఘమునందుఁ గలుగుచున్న ప్రతి సం[illegible] హిందూ సంఘముయొక్క స్వశక్తి వలన క[illegible]గుచున్నది కాదనియు, జీవచిహ్నము కాదనియు [illegible]న్నది. సంస్కర్తలు బయటనుండి పనిచేయుటవ[illegible]రి యాచారములు గొన్ని హిందూసంఘమున [illegible] బ్రతిఫలించుచున్నవి. సూర్యోదయమునకు [illegible]వచ్చెడు వెలుంగునకు హేతుభూతంబు [illegible]డెటులనో యటులనే హిందూసంఘమునందు గాన్పించు మంచి మార్పులన్నిటికిని బ్రహ్మసమాజము కారణమని యెఱుఁగవలయును. బ్రహ్మసమాజము వృద్ధిఁజెందిన హిందూ సంఘ మింకను మాఱుచుండును. అటుగాక హిందూసంఘమునందు గలిగెడు మార్పులు హిందూ సంఘముయొక్క ప్రభావమువలననె గలుగుచున్నవని భ్రమపడి బ్రహ్మసమాజమునందుఁజేరి దాని నభివృద్ధిలోనికి దీసికొనిరాకుండిన, జనులు సంస్కరణాదర్శములనె గోలుపోయెదరు; దేశమునకు గొప్ప నష్టము కలుగును. బ్రహ్మసమాజము ప్రత్యేక సంఘముగనుండి యభివృద్ధిఁగాంచిన, విశేషమేలు కలుగునని యిదివఱకె చెప్పఁబడెను. ఇట్లభివృద్ధిఁ జెందుచు వచ్చిన తరువాత కొంతకాలమునకు, హిందూ సంఘమందలివారు బ్రాహ్మలతో భోజన ప్రతిభోజనములును, సంబంధ బాంధవ్యములును గలిగియుందురు. ఈ స్థితియె బంగాళమునందుఁ బ్రస్తుతము వచ్చియున్నది; ప్రతి ప్రదేశమునను రానున్నది. పరమేశ్వరుని కృపవలన బ్రహ్మసమాజమభివృద్ధిఁ బొందును గాక! దేశమునకు మేలు కలుగునుగాక!



సంఘసంస్కరణ సూచనలు.

(ఒక సంఘసంస్కర్తవలన వ్రాయఁబడినది).




మనదేశము సంఘసంస్కరణాభిలాష దినదినాభివృద్ధి నొందుచున్నది. దేశీయుల మనోరథము లిదిక్కునకు మరలుట శుభసూచకముగ నున్నదనుట కెంతయో సంతసమగుచున్నది. ప్రతి మనుష్యుఁడును దనయభివృద్ధికయి దనసంఘ మంతరాయముల గల్పింపక పరిపూర్ణ స్వాతంత్ర్యము నీయవలయునని గోరుచున్నాడు. ఈ స్వాతంత్రేచ్ఛయే మనసంఘదుస్థితికి మనల వగచునటులఁ జేయుచున్నది. ఈ స్వాతంత్రేచ్ఛయే మనయందొక నవశక్తిని రవుల్కొలిపి నెట్టిపనులకయినను సాహసించునటులఁ జేయుచున్నది. మనసంఘ ముత్కృష్ట దశయందుండినఁగాని సర్వాంగసౌష్ఠవమును మనము బొందఁజాలమని గ్రహించితిమి. జాతియౌన్నత్యమునకయి రాజకీయవిషయములయందేమి పరిశ్రమాభివృద్ధి కొరకేమి చేసిన కృషికిఁ దగిన ప్రతిఫలము లభించక ఆశాభంగము గలుగుటవలన జాత్యౌన్నత్యముకు సంఘమత సంస్కరణమే ప్రథమసోపానమని గ్రహింపఁ గలిగితిమి. కొన్ని సంవత్సరముల క్రిందట గూడ సంఘమతసంస్కరణముల కొంతయయినను స్థలమీయనివారగు నాయకులుసయితము సంస్కరణావలంబకులగుటయే సంస్కరణావశ్యకత నుద్ఘోషించుచున్నది. రాజ్యపరిపాలనా విషయములలో నాక్షేపించుటకు వెనుకదీయనివారు సంఘసంస్కర్తలుగ కాలానుగుణముగ నుండుట దటస్థించినది. నేటికి సంఘసంస్కరణ మనవసరమని పరిహసించువారు విద్యాధికులలో లేకుండుటయు, పది, పదినేను సంవత్సరముల క్రిందట సంఘము దురాచార పూరితమై యున్నదనినచో దుమ్మెత్తి పోయుచున్న వార్తా పత్రికలుగూడ యీదురాచారములపై దాడివెడలుటయు, వీరందరును స్త్రీవిద్య, స్త్రీ స్వాతంత్ర్యము, స్వయంవరవివాహములు, క్షీణదశావశుల నభివృద్ధికిం దెచ్చుట, కులభేదములు మాన్పుట మొదలుగాగల సంస్కరణముల నవలంబించుటకు దినేదినే బోధించుటయను శుభచిహ్నములు గాలి యేవైపున వీఁచుచున్నదో చూపుచున్నవి.

సంఘసంస్కరణోద్యమమునయొక్క నిర్బాధతను, ఆవశ్యకతను, దెలుపుటకు ఒకప్పుడు హైందవ విద్యావిశారదులలో సమితముగఁ బ్రబలియున్న మద్యపానాభ్యాసము క్రమేపి నశించుటయేఁ జాలును. స్త్రీ జాత్యౌన్నత్యము, నిమ్నజాతులవారి దుస్థితిని దొలఁగించుట యనునవి సంస్కరణోద్యమమున కెట్లు నుపాంగములుగ నున్నవో అట్లే మద్యపానని షేధము నిష్కళంకజీవితము, నీతిప్రవర్తనము నుపాంగములుగ నున్నవి. ఈ కాలములో నెట్టిగొప్పవాఁడయినను వాడెంతసేవను దేశమునకు జేసియున్నను వాని నీతిప్రవర్తనమునుగూడ మనము త్రాసులోవేసి తూచి యోగ్యతను బరీక్షించి అటుపయిన వానికి గొప్పతనము నిచ్చుచున్నాము.

ఇక పూర్వాచార పరాయణులన్నచో వారికి మునుపున్న పలుకుబడి, ఆధిక్యతయు, పోయినవి. వారు నవనాగరికులనుఁ బెట్టిన హింసలమీదనే సంఘసంస్కరణ మభివృద్ధినొంది వెల్లువగానుబ్బి పారు

చున్నది. వివిధ తెగలవారికి మునుపున్న భేదములు నశించుచున్నవి. స్త్రీ పునర్వివాహము లధికమగు చున్నవి. సముద్రయానము నడ్డగించువారు లేరు. ఇతర దేశములనుండి వచ్చినవారిని ప్రాయశ్చిత్తములేకయే సంఘములలోఁ జేర్చుకొనుచున్నారు. వరశుల్క, కన్యాశుల్కముల నష్టములనుఁ దెలియనివారును ఇవి ఎప్పుడు నశించునాయని కోరుకొననివారును లేరు. విద్యావంతులగు స్త్రీలు భర్తలతో నితర దేశములకేగి యనుభవజ్ఞానమును గడించి దేశోపకారమును చేయుచున్నారు. అతిబాల్య వివాహములడు గంటుచున్నవి. బాలికలకును బాలురకును పెద్ద పెరిగినదాక వివాహములఁ జేయక నుంచవలయునను కోరిక నతిశయిల్లుచున్నది. బాలికలను ఉన్నత విద్యాలయములకు విద్యార్థమై బంపుచున్నాము. వీరిసంఖ్య దినదినము నభివృద్ధినొందుటయే గాక వీరిలో చాలభాగము కన్యలుగానున్నారు. స్త్రీ జన్మమెత్తగానే భర్తను వెదకుకొనవలయునను దురభిప్రాయము నశించుచున్నది. విద్యాభివృద్ధినిఁబట్టి స్వయంవరవివాహము లతిశయిల్లుచున్నవి. విద్యావంతులును, వివాహమైనతోడనే సంసారబాధ్యతల నిర్వహింపఁ గలవారును నగు బాలికలను వివాహమాడుటకు యౌవనులు నిచ్ఛగించుచున్నారు. క్షీణదశావశులను గాపాడుటకు అనేకవిధముల సత్ప్రయత్నములు జరుగుచున్నవి. పునహా వితంతూ శరణాలయము, బొంబాయిలోని సేవాసదనము, మైసూరులోని మహారాణీ కళాశాల, జలందరులోని కన్యామహా విద్యాలయము మొదలగునవి స్త్రీలవలననె నడిపింపఁబడుటవలన మన దేశాభ్యుదయము నిరాటంకముగ నిక జరుగునని నెట్టి నిరుత్సాహుఁడయినను చెప్పఁగలఁడు.

కాని పట్టణములలో గొంతమందికితప్ప యీ విషయములలో జనసామాన్యమున కాసక్తిలేదనియు గ్రామములలోఁ బూర్వమువలెనే దేశస్థు లున్నారనియుఁ గొందర రాక్షేపించుచున్నారు. ఈయాక్షేపణములలోఁ గొంత సత్యముండక పోలేదు. సంఘసంస్కరణాభిలాష పట్నములలో నున్నంత స్ఫుటముగ పల్లెటూరులయందు లేదు. ఇందుకుకారణము సంస్కర్తలీగ్రామాదులలో బట్టుదలతో బనిచేయకుండుటయే. సంఘదురాచారము లందరికి సామాన్యముగాపున కుగ్రామవాసులును యీబాధలనుండి దొలఁగింపఁ బడుటకై వేచియున్నారు. అదిగాక నభివృద్ధిగావలయునను పట్టుదలగలవారు శ్రమపడి కష్టములకోర్చి, ధైర్యము నవలంబించి పనినిచేయుదురు గాని, కండ్లమూసుకొని జ్ఞానతేజమును జారనీయని వారివలన కార్యములేదు. అందువలననే సంఘసంస్కరణాభివృద్ధి మన దేశమందు, విద్యాధికులును, గొప్పకులములవారును అగు నలుబది యేబదిలక్షల మంది బుద్ధిమంతుల హస్తగతమయి యున్నదని నిస్సందేహముగఁ జెప్పవచ్చును. వీరు అత్యవసరములగు సంస్కరణముల నవలంబించినచోఁ దక్కిన వారందరును వీరియడుగులలో నడచెదరు. వీరికితమ సంకల్పమునం దుత్సాహము, ఆపదల ముఖమున ధైర్యము, అన్నిటికంటె ముఖ్యమగు దైవభక్తి, మాతృదేశసేవాతత్పరత యుండినయెడల శీఘ్రకాలములోనె తొల్లింటి మహద్దశకు మన దేశమాత రాగలదు.



ఏఁబదివేలబేరము.

ఒక చక్కని కథ.

(శ్రీయుత, క. రామానుజరావుగారిచే వ్రాయఁబడినది).



చెన్నపట్టణమందలి సాహుకారుపేట లక్ష్మికి నివాసస్థలము. సూర్యోదయముమొదలు రాత్రి పండ్రెండుగంటలవఱకును, ఆవీధిలో నింటింట లక్ష్మి తాండవమాడుచుండును ఆవీధిలో ధనవంతులగు కోమటులయొక్కయు వారికంటె ధనవంతులగు గుజరాతీలయొక్కయు, వారికంటె నెక్కుడు లక్ష్మీపుత్రులగు మార్వాడీలయొక్కయు నిండ్లుండుటచే వర్తకమునకు ఆవీధి పుట్టినిల్లనుటకు సందియములేదు. రవలు కెంపులు మొదలైన విలువగల రాళ్లు మానికలతో గొలుచునట్టి వర్తకు లచ్చట నున్నారని చెప్పినచో నచ్చటి ప్రతియింటను రూపాయిలు, కాసులు, సవరనులు మొదలైన వెండి బంగారు నాణెము లెల్లప్పుడును ఘల్లుఘల్లుమనుచుండునని వేఱుగ జెప్పవలెనా?

ఒకనాఁ డుదయమున ఏడుగంటలవేళ జగజీవనలాల్ సాహుకారుయొక్క నాలుగంతస్థుల మేడ యెదుట రెండుగుఱ్ఱముల కోచిబండి యొకటి వచ్చి నిలిచెను. ఆబండిలో వెనుకప్రక్క నొకపురుషుఁడును, అతనిభార్యయు గూర్చుండి యుండిరి. వారికి నెదుట నైదారునెలల పిల్లవాని నెత్తుకొని యొక దాసి కూర్చుండి యుండెను. బండికివెనుక చిత్రమైన దుస్తులధరించిన గుఱ్ఱపువాండ్రిద్దరు నిలిచియుండిరి. బండికిముందుభాగమున నెత్తుగనున్న యాసనముపై కోచిమన్ అనగా గుఱ్ఱములను తోలువాఁడును, వాని ప్రక్కన మఱియొక సేవకుఁడునుఁ గూర్చుండి యుండిరి. బండివచ్చి నిలిచినతోడనే వెనుకనున్న గుఱ్ఱపువాండ్రిద్దరునుదిగి ముందుకువచ్చి గుఱ్ఱపు కళ్లెములను పట్టుకొని నిలువఁబడిరి. ముందు నున్న తాసనముపై గూర్చున్న సేవకుఁడు దిగి యెదురుగా రాగానే యజమానుఁడు తన జేబులోనుండి తన పేరుగల విజిటింగ్ కార్డు నొకదానిని తీసి వానికిచ్చెను. వాఁడు ఆయింటిగుమ్మములో కూర్చున్న సేవకుని చేతి కిచ్చి నీయజమానున కీ కార్డు చూపుమని వానిని లోనికిం బంపెను. జగజీవనలాల్ ఆకార్డును చూచుకొని రాజా అప్ సర్పాపూర్ అని పలికి తత్తరపాటుతో లేచి బండియొద్దకు వచ్చెను. ఈవర్తకుఁడు గొప్ప రాళ్లవర్తకుఁడని విఖ్యాతిఁ జెందినవాఁడు రవ్వలు, కెంపులు, పచ్చలు, వైడూర్యములు మొదలైన విలువలేని మాణిక్యముల వర్తకమే యెల్లప్పుడును చేయుచుండును. పుష్యరాగములవంటి తక్కువ వెలగల రాళ్లనుగాని, వెండి బంగారములనుగాని ముట్టనేముట్టఁడు. అతని పెట్టెలన్నియు వేలు లక్షలు గల సంఖ్యలతో నిండి యుండును. గొప్పగొప్ప రాజులు మహారాజులితనియొద్ద లక్షలకొలఁది వెలగల రాళ్లలను నమ్మకగా తీసకొని పోవుచుండిరి. ఆరాజులకు తగిన మర్యాదలుచేసి వారిని సంతోషపఱిచి, నారెక్కుడు రాళ్లనుఁ గొనుసట్లు చేయు సామర్థ్య మీ ముసలి సాహుకారునకుం గలదు. అందుచేతనే ఒకానొక రాజు వచ్చెనని తెలిసినతోడనే మన సాహుకారు తత్తరపాటుతో లేచి ఎదురేగెను. అతఁడు బండి సమీపమునకు వచ్చినతోడనే, అచ్చట నిలుచున్న

సేవకుఁడు బండి తలుపుఁదీసెను. బండిలోనుండి జమీందారుగారు దిగివచ్చి సాహుకారుతో, షేక్ హేండుచేసి "మీరేనా జగజీవనలాలు షేట్జీ గారు" అని యడిగెను. అందుకాతఁడు 'చిత్తమని' తల యూపఁగా "నేఁడు బహు సుదినము. ఎన్నిదినములనుండియో యనుకొనగా నేఁడు మీదర్శనము లభించినది. కుబేరుని తరువాత తామే కుబేరులని వినియున్నాను."

"చిత్తము మీవంటి రాజాధిరాజుల యనుగ్రహ ముండ నేను కుబేరుఁడనే. లోనికిఁ దయచేయుఁడు" అని మాట్లాడుకొనుచు వారిద్దరును లోనికి పోయిరి. వారివెంటనే జమీందారుగారి భార్యయు, పిల్లను నెత్తుకొన్న దాసియు, సాహుకారు నింటిలోనికిఁ బ్రవేశించిరి. సాధారణముగా జమీందారుల భార్యలకు ఘోషా యున్నప్పటికిని ఈ జమీందారుఁడు యింగ్లీషు ఫాషన్ గలవా డగుటచే తనభార్యకు ఘోషా లేకుండఁ జేసినట్లు కానవచ్చుచున్నది. ఘోషా మాత్రము లేదుకాని, యామెకు వంటిమీద నగలు మాత్ర మపరిమితముగా నుండెను. మెడలోనున్న సూర్యహారమే యొక పదివేలు చేయవచ్చును. చంద్రహారమే పదియైదువేలు చేయవచ్చును. కాళ్లకున్న బంగారపు పాంజేవులు అయిదువేలయిన కరీదుచేయవో.? అట్లే దాసి బుజముపై నిద్రించుచున్న బాలునికిని మిక్కిలి విలువగల నగలు పెట్టఁబడెను.

వారందఱును లోనికివెళ్లిన తరువాత, ఆ సాహుకారు, మేడమీద గొప్పగొప్ప రాజుల కొఱకై వెలగల కుర్చీలతోను, సోఫాలతోను, పటములతోను, అలంకరింపఁబడిన హాలులోనికిఁ దీసికొనిపోయి జమీందారుగారి నొక కుర్చీమీఁదఁ గూర్చుండఁబెట్టి అతనిభార్యకు కొంచెము చాటుననున్న యొకస్థలమును కూర్చుండుటకు చూపించెను. తానును జమీందారుగారి నెదుటనున్న యొక కుర్చీమీఁదఁ గూర్చుండి నిట్లుసంభాషింపఁ దొడఁగెను.

జగ:—"అయ్యా మీరు మాయింటికి వచ్చుట సుకలితవిశేషము, తమ రాజధాని ఏజిల్లాలోదండి"

జమీం—"మా సంస్థానము గోదావరిజిల్లాలో నున్నది. మిక్కిలి గౌరవముగల సంస్థానము. ఇతర జమీందారులకు లేని యనేక గౌరవములు మాకు కలవు. మేము కలెక్టరును చూచుటకు వెళ్లునపుడు పదిహేను ఫిరంగులు కాల్చెదరు. వెండికుర్చీల మీఁదగాని మేము కూర్చుండము. కాని నేనింగ్లీషు యెడ్యుకేటెడ్ జంటిల్‌మన్ అయినందున ఈపిచ్చి ఆచారములను పాటింపను. టట్ నాన్సెన్సు అని మా ఆడవారి ఘోషాకూడ తీసివేసితిని. అంతా నొక్కసారిగా తీసివేసిన బాగుండదని మావాండ్రు మగవారి నెదుటనే కూర్చుండక కొంచెము ప్రక్కగా కూర్చుండుదురు. సంస్థానమునకు పేష్కష్ పోగా మూఁడులక్షల ఆదాకలదు. ఈసంగతుల కేమిగాని నిన్నటిదినము జయపురము మహారాజుగారు మీవద్దనుండి కొన్న లక్షరూపాయిల జవాహిరి చూచితిని. వారికి నాకు మిక్కిలి స్నేహము. బాల్యమునుండి ఒకప్రక్కన పెరిగినట్లు పెరిగినాము."

జగ—"చిత్తము, మహారాజులంగారికి నాయందు మిక్కిలి అనుగ్రహము ఈసంవత్సరము వారు నావద్ద ఎంతలేదన్నా పదిలక్షల జవాహిరీ కొన్నారు."

జమీం—"రవ్వలంటే మీవద్దనే రవ్వలు, ఏమి ఆకాంతి? ఇదివఱకు రవ్వ లనేకము కొంటినిగాని ఇట్టి వెన్నఁడును చూడలేదు. ఇంకను మీవద్ద అట్టి రవ్వలు గలవా."

జగ—"ఎన్నివలయునో కలవు. కొనువారుండిన రవలకేమి తక్కువ. తెప్పించెదనా" అని యడిగి జమీందారుగారు తలయూపగానే తేచి లోనికిఁ బోయి సేవకునిచే నొక పెద్ద ట్రంకు పెట్టెను పట్టించు

దంతచూర్ణము:—చవుకయయి, సువాసనగల ఈ చూర్ణము ఒక్క డబ్బాను 15 దినములు వయిగా వాడవచ్చును. దంతసంబంధ జాడ్యములకు శ్రేష్ఠమయినది. వెల 0-2-0 మాత్రమే. అమృతాంజనము డిపో, ఫోర్టు, బొంబాయి.

కొనివచ్చి బల్లమీఁద పెట్టి దానిం దెఱచి రవల పొట్లము నొకటివెనుక నొకటి తీయుచు జమీందారుగారికి చూపఁదొడఁగెను. ఆతఁడు ఇవి బాగున్నదవి బాగుండ లేదనియు, అవి బాగున్న విబాగుండలేదనియు జెప్పుచు దీనివెలయెంత దానివెలయెంత అని యడుగుచు "మీరు మిక్కిలి సత్యసంధులని జయపుర మహారాజుగారు నాతో జెప్పినంత నే వచ్చితిని. క్రమమైన వెలఁ జెప్పవలయును సుమా" యని నడుమ నడుమ ననుచు తనకు చక్కఁగ గానుపించినవానిని భార్యవద్దికి తీసుకొనివెళ్లి చూపుచు మరల దెచ్చుచు ఒకగంట వఱకు రవలబేరము చేసెను. తుద కేఁబది వేల వెలగల రవలను బేరముచేసి విడిగా తీయించెను. వర్తకుఁడు ధరకొంచెమధికముగా జెప్పుచున్నను మన జమీందారుమాత్రము వానిధరలు చక్కఁగ నెఱింగిన వాఁడగుటచే మోసపోలేదు. షాహుకారు జమీందారుగారి రత్నపరీక్షజ్ఞానమునకు మిక్కిలి యాశ్చర్యమందుచు నడుమనడుమ ఆతనిని పొగడుచుండెను.

ఇట్లు సిసలుపఱిచిన రవలనన్నిఁటిని చిన్నచిన్న పొట్లములుగా గట్టి ఆపొట్లముల సన్నింటిని జమీందారుగారు తనయొద్దనున్న పెద్ద మనీబాగ్‌లో పెట్టి దానిని తనజేబులో నుంచుకొని షాహుకారుతో నిట్లనియె.

"అయ్యా అప్పనగా నాకు చీఁదఱ. కొన్న సరుకులకు వెల వెంటనే ఇయ్యవలయునని నా తాత్పర్యము. మేము ఇంటినుండి బయలుదేరు నప్పుడు మీవద్దకు రావలెనని యనుకొనలేదు. రేవు రావలెనని తలంచితిమి. ఈత్రోవన నేఁడు మఱి యొకచోటికి పోవుచుండఁగా నిదియే మీ యిల్లని మాబండివాఁడు చెప్పెను. అందుచే మిమ్ముల చూడవలెనని యాగితిమి. సరే చూచినందుకు లాభమే యైనది. మొదట నిచ్చటికి వచ్చెదమని తలంపనందున పైకము వెంట తేలేదు. నేను యింటికివెళ్లి పైకము తీసుకొని వచ్చెదను. అంతవఱకు మనవాం డ్రిక్కడనే యుండెదరు. తండియార్పేట వఱకు మనవాళ్లను తీసుకొని వెళ్లవలసిన పని యున్నది. కావున ఇప్పుడు వీరి నింటికి తీసికొనిపోవుట యెందుకు" అనిచెప్పి యాతఁడు వెంటనే లేచి భార్యతో నేవచ్చువఱకు నీవిక్కడనే యుండుమని చెప్పి కోచిబండి నెక్కి వెంటనే వెళ్లిపోయెను. భార్యాపుత్రులను తనయింటనే యుంచి వెళ్లుటకు జమీందారుగా రొకకారణము చెప్పినను, జగజీవన లాలుమాత్ర మాకారణమును నమ్మక, జమీందారుగారు మిక్కిలి మర్యాద గలవాఁడగుటచే, తన నమ్మకమునకై వారిని తనయింటదించి పోయెనని తలఁచి, ఆతని యుక్తికిని, మర్యాదకును, మిక్కిలి సంతసించెను.

జమీందారుగారు వెళ్లి అరఘంటయిన తరువాత వాని సేవకుఁడు పరుగెత్తుకొని మేడమీఁదికి వచ్చి "దొరసానిగారూ? ఖజానా తాళపుచేతులు గుత్తి మీవద్దనే యున్నదఁట, దొరగారు మఱచి యింటికివెళ్లినారు. తొందరగా తీసుకొని రమ్మని నన్ను పంపినారు నాచేతికిచ్చిన నేను త్వరగా వెళ్లెదను. ప్రొద్దెక్కుచున్నది. పైకము తెచ్చి షాహుకారుగారికిచ్చి మనము తండియార్పేట వెళ్లవలసి యున్నది" అని తొందరగా పలికెను. అంత నామె తాళపుచేతులగుత్తి తీసి వానిపైవేసి తొందరగా పొమ్మని యాజ్ఞాపించెను. వాఁడు పదియడుగులు వేయఁగా మఱల వానిని బిలిచి ఏమో యాలోచించి 'గుత్తినిటు తే' యని తీసికొని "దినములు మంచివి కావు. ఈదినములలో ఎవ్వరిని నమ్మకూడదు. లక్షలకొలఁది ధనమున్న ఖజానా తాళపుచేతులు వీనికిచ్చి పంపిన ఏదేమిచేయునో? ఇదివఱకు వీఁడు నమ్మికకలవాఁడే గాని ధనమ్ముఁ జూచిన ఎట్టివారికి

దుర్బుద్ధి పుట్టక మానదు. ఏమండీ షాహుకారు గారూ నిజమేనా" అనియడుగగా నాతఁడు "నిజమే నిజమే డబ్బునెడల బహుజాగ్రతగా నుండవలెను, అని గంభీరవాక్కుతో తలయూపెను" అంత నామె 'అట్లయిన నేనే తాళపుచెవుల గుత్తిని తీసుకొని వెళ్లి పైకము తీసుకొని మేమిద్దఱము వచ్చెదము. నేనువచ్చువఱకు అబ్బాయి పాలకేడ్చునేమో కావున కొంచెము పాలిచ్చి వెళ్లెదనని" "సీతా సీతా" యని తనదాసిని పిలిచెను.

అంతవఱకాదాసి పిల్లవానిని జోలపాడి నిద్రఁ బుచ్చుచు మేడక్రింద నొంటరిగా నుండెను. దాని జోలపాట మాత్రము పైకి చక్కఁగ వినఁబడు చుండెను. యజమానురాలు పిలిచినతోడనే యది పిల్లవానిం దీసికొని యజమానురాలివద్దకు వచ్చెను. పిల్లవాని శరీరమంతయు నగలతో నిండియుండెను. ముఖముమీఁదగూడ రవలపతకములు, కెంపుల పతకములు, పచ్చలపతకములు వ్రేలాడుచు ముఖమునుకప్పివేసి యుండెను. ఆపిల్లవానిని తెచ్చి యిచ్చినతోడనే, యామె వానికి పాలిచ్చి యొక చిన్నపరుపుఁ దెప్పించి యచ్చట వేయించి వాని నచ్చటఁ బరుండఁబెట్టి భద్రమని దాసికిఁ జెప్పి తన శరీరముమీఁది యేబది యరువదివేల విలువఁగల నగలను తీసి యాపిల్లవానిప్రక్కనే యుంచి "మీనమ్మికకొఱకు వీని నిక్కడనుంచుచున్నానని" షాహుకారుతో చెప్పెను. అంత నాతఁడు నవ్వి "కోటి వెలగల మీకుమారునే ఇచ్చటనుంచు చున్నపుడు వేరె నగలుంచవలయునా? ఒకరిపై నొకరికి నమ్మికలేనియెడల కలియుగ మెట్లుసాగు" నని "మీరువెళ్లుటకు నా కోచిబండిని తెప్పింతునా? యని యడిగెను. అందుపై అచ్చటనున్న సేవకులు "అక్కరలేదు. నేను నడిచివచ్చిన తాళపుచేతి గుత్తి తీసికొనివచ్చుట కాలస్యమగునని నా యజమానుఁడు నన్ను కోచిబండిమీఁదనే పంపెను. అది వాకిట సిద్ధముగా నున్నది" అనిచెప్పెను అంత నా యజమానురాలును, సేవకుఁడును బండిలో నెక్కి వెడలి పోయిరి.

యజమానురాలు వెడలిన కొంతసేపటికి యా దాసి షాహుకారు వద్దకువచ్చి "అయ్యా బీదదానిని నన్ను మఱవకుఁడు. మీ దొరవారు మీయొద్ద నెన్నో రాళ్లు కొన్నారు, మీకింతలాభమైనప్పుడు నాకు కొంచెము యీనామియ్యకూడదా? దొరసాని గారితోచెప్పి యింకా రాళ్లు కొనునట్లు చేసెదను" అని పెక్కుమాటలుచెప్పి ఎప్పుడెవ్వరికేమియు నియ్యని లుబ్ధాగ్రేసర చక్రవర్తియగు జగజీవనలాలు యొద్ద నుండి యొక రూపాయి బహుమానము వడసెను. రూపాయి చేతిలో పడగానే అది "అయ్యా మాది శూద్రజన్మము కల్లుగాని సారాగాని త్రాగనిది యుండలేము. మా దొరగారికి, దొరసానిగారి కీపేరన్నగిట్టదు. నెలదినములనుండి లేక చచ్చిపోవు చున్నాను. వారు వచ్చువఱకు ఈప్రక్క యంగడి లోనికిపోయి మీరుదయచేసిన రూపాయిలో పావులా సారా త్రాగివచ్చెదను. నిముసములో వచ్చెదను. అంతవఱకు చిన్నదొరగారిని కొంచెము చూచు చుండుడి "నిద్రలో ఏడ్చునేని కొంచెము జోకొట్టుడి' అని చెప్పి దాసి సారాయి అంగడికొఱకు వెలుపలకు వెడలిపోయెను.

జగజీవనలాల్ షాహుకారు తనకాదినమున మంచిలాభము వచ్చెనని సంతసించుచు జమీందారు గారి రాక కెదురుచూచుచుండెను. పదిఘంట లాయెను. పదునొకండు ఘంటలాయెను. పండ్రెండు ఘంటల సమయమై 'ధమ్మ'ని ఫిరంగిమ్రోత వినఁ బడెను. దాసిగాని, జమీందారుగాని, అతనిభార్యగాని సేవకుఁడుగాని తిరిగి రారైరి. షాహుకారుకు గొంత సంశయము పుట్టఁదొడఁగెను. కాని కడుపున పుట్టిన

అమృతాంజనము:—యొక్క యుపయోగమును దెలుపు శారీరశాస్త్రమగు 25 పుటలుగల పుస్తకము వ్రాయువారి కుచితముగ పంపఁబడును.

బిడ్డను, ఇంత ధనమును విడిచి వారేల పోయెదరని యాతఁడు కొంతవఱకు సమాధానము చేసికొనెను. ఇంతలో నొంటిగంటయ్యె. రెండువేసిరి. అప్పటికైనను, ఎవ్వరు తిరిగిరాలేదు. పరుండి నిద్రఁబోవుచున్న పిల్లడైనను లేవలేదు. కొంత యేడ్వనైనను, యేడువ లేదు. అయ్యో! పాపము పిల్లవాఁడు ఆహారము లేక సొమ్మసిలె నేమో యని షాహుకారు ఆపిల్ల వానియొద్దకు పోయి వాని నెత్తుకొని చూడఁబోవ నేమి యాశ్చర్యము! వాఁడు పిల్లవాఁడుకాఁడు. అది పిల్లవానియంత యాకారముగల యొకజాతి బొమ్మ!! అందు కాషాహుకారాశ్చర్యపడి తమ సేవకులనందఱిని పిలిచి దానిని చూపెను. తుదకు వారందఱును అదియొక మోసమని తెలిసికొని "మోసమైన మనకేమి మనరాళ్ల వెలకంటె మించిన నగలున్నవి. వారెక్కడకుఁ బోయిన మనకేమి" యని తలఁచి నగలకు మదింపువేయసాగిరి. ఒక్కొకనగ తీసి చూచిన కొలఁదిని అవి గిల్టునగలేగాని నిజమైనది కాదని స్థిరపడెను. ఆనగలన్నియు నూరురూపాయల కంటె నెక్కుడు వెలచేయవు. ఇదంతయుఁజూచి జగ జీవనలాలు గుండెకొట్టుకొని యేడువసాగెను. పోలీసువారికీసమాచారమును తెలిపిరి. రహస్యపు పోలీసువారు కొందఱును జగజీవనలాలు సేవకులు కొందఱును మాఱువేషములతో నర్సాపురము వెళ్లి విచారించి నర్సాపురపు జమీందారీసృష్టియం దెచ్చటను లేడని నిశ్చయించి తిరిగివచ్చిరి.

ఎంతమంది జమీందారులనో మోసపుచ్చిన తనను ఈ బూటకపు జమీఁదారు మోసపుచ్చెఁ గదా యని చింతించుట తక్క జగజ్జీవనలాలుకు మఱి యేయుపాయమును లేకపోయెను.



శ్రీవిక్టోరియాచక్రవర్తినికాలమున నాంధ్రభాషాభివృద్ధి.

(మ-రా-రా-శ్రీ, పనప్పాకము-శ్రీనివాసాచార్యులు. బి. ఎ., బి. ఎల్., గారిచే వ్రాయఁబడినది).



ఆంధ్రభాషావధూటికి రాజరాజనరేంద్రునిసభ పుట్టినిల్లనియుఁ గృష్ణదేవరాయలయోలగంబు విలాసమందిరం బనియుఁ బ్రాజ్ఞులు చెప్పుట విని యున్నారము. ఇది నిక్కంబె కాని వేఱొండు గాదు. శ్రీమతివిక్టోరియాచక్రవర్తిని మనలఁబరిపాలించుచుండినకాలమునఁ బాశ్చాత్యసంబంధముచే నూతనమార్గముల గ్రంథములు రచించుపద్ధతి ప్రారంభమయ్యె ననియు నంతవఱ కాంధ్రకవులచేఁ బాటింపఁబడనినాటకాంధ్రీకరణంబు మొదలుపెట్టఁ బడియె ననియుఁ జెప్పుట కెవ్వ రొప్పుకొనరు? వార్తాపత్రిక లేమి, 'భాషావిషయకంబులగు చర్చలతోడం గూడి నవ్యాసంబు లేమి, శాస్త్రగ్రంథము లేమి, చరిత్రము లేమి—పలుపలుకు లేల— తెనుఁగున నంతకుమున్ను లేని పలు తెలుఁగులగ్రంథము లిక్కాలమున వెలువడినవి. ఇట్లు వెలువడిన గ్రంథములశైలిం గూర్చి విద్వాంసులు భిన్నాభిప్రాయులైన నౌదురు గాక. మెట్టుకు మెట్టఁ బడినత్రోవలు లోకోపకారకంబులె కాని వేఱు కావు కదా?

ప్రస్తుతము చర్చిత మగుకాలమునకు మున్ను శృంగారప్రబంధములును బురాణేతిహాసములును గాక యాంధ్రకవితా సామ్రాజ్యమున (Telugu Literature) మఱి యేమి యుండెను? గీర్వాణమున నుండిన కాళిదాసాదిమహాకవులనాటకంబులును నాటకసరణి నాంధ్రీకృతంబులు కాక గద్యపద్యాత్మకంబులగు ప్రబంధంబులై యవతరించె. మన పూర్వకవులకు నాటకరచనాకుతూహలంబు లేమికి విద్వాంసులు పలువితంబులగు కారణంబులు చెప్పెదరు. ఏది యెట్లున్న విక్టోరియాయుగంబునకు మున్నాంధ్రంబున నాటకంబులు లేమి నిక్కంబు. యక్షగానంబులు నాటకాఖ్యకుం గడు దూరంబులు. ఈవ్యాసమునఁ బారిభాషికంబగు నాటకం బను పదంబును నేను Drama యనునాంగ్లేయపదమునకు మాఱుగ నుపయోగించి యున్నాఁడను. సాధారణప్రజ్ఞ గలవారి కీపదము రూపకం బనుటకంటె సులభవేద్యం బగుటచే నిట్లొనర్చితి. దీనికిఁ బండితులు నన్ను మన్నింతురుగాక. చంపుకావ్యములయందందం దున్న వచనంబులు దప్పఁ బూర్వము ప్రత్యేకముగ వచనగ్రంథము లేవియు నున్నట్లు తోఁపదు. కొందఱు కవులు తమప్రబంధముల యవతారికలయందుఁ దమచేఁ దొలుత వచనగ్రంథములు విరచితంబులై యున్నట్లు చెప్పికొని యున్నారు. కాని యట్టిగ్రంథములు కన్నులారం గాంచుభాగ్యంబునకు మనము పాల్పడ మైతిమి. కావున వచనరచనంబునకు విక్టోరియాదేవికాలంబె జననకాలంబని చెప్ప నొప్పు.

ఇట్లు విక్టోరియాయుగమున నాంధ్రభాషావధూటికి నూతనాభరణంబుల నలవరించినమహాశయులలోఁ గొందఱిం దెలిపి వారియుద్యమంబు లిట్టివని సంక్షిప్తముగ నెఱింగింప నీవ్యాసమును వ్రాసినాఁడ. భాష కీతీరునఁ గ్రొన్నిగ్గులు గూర్చినవారనేకు లగువిజ్ఞు లుందురు. వారి నందఱిం గూర్చి యిందుఁ జర్చింప వలనుపడదు. నేను గించిజ్జ్ఞుండ నగుటఁ గొందఱియుద్యమంబు లే నెఱుంగనివాఁడనై యుండ వచ్చు. కావున నీవ్యాసమునఁ దమ్ముం

గూర్చి దుర్భావంబుచేఁ బలుక కుంటినని చెప్పవలదని వారికిం జేదోయి మోడ్చి వేఁడెద. మఱియు నీవ్యాస మిన్నిపంక్తులకు మించరా దనుపరిమితియు నేర్పడి యున్నది.

సంస్కృతభాషలోని చంపుప్రబంధముల ననుసరించి యున్నమనకావ్యములయం దం దందు వచనములు రచింపఁ బడియున్నవి. వానిని వ్రాసినమహాకవులు కేవలవచనరచనంబునకుం బూని యున్న నెన్నియో రసబంధురంబు లగుగ్రంథములు వెలువడి యుండును. దేవభాష నున్నవచనకావ్యంబుల నాంధ్రీకరించునెడను బూర్వకవులు కేవలవచనకావ్యంబునకుం బూన రైరి. శక్తిలోపంబుచే వారు వచనగ్రంథరచనాయత్తచిత్తులు గా రైరను టనుచితంబని వారిప్రబంధములయందలివచనంబులె చాటుచున్నవి. వారికిఁ గేవలవచనరచనంబు రుచింపమియే కారణమై యుండ నోపు.

చెన్నపురిరాజకీయకలాశాలయం దాంధ్రమునకుం బ్రధానోపాధ్యాయులై యుండి కీర్తిశేషులైన పరవస్తు చిన్నయ్యసూరిగారు వచనరచనకుం బ్రాధమికులు. వీరు నీతిచంద్రిక యనుపేరం బంచతంత్రములోనికథయందలి కొంతభాగమును హృదయంగమముగ రచించిరి. ఆంధ్రభాషకు వ్యాకరణములు గీర్వాణభాషాగదితంబులుగను బద్యాత్మకంబులుగ నుండుటం గాంచి తెలుఁగున సుబోధకంబులుగ నవి యుండినం జెన్నగు నని బాలవ్యాకరణంబును దాము రచించిరి. ఈవ్యాకరణం బిప్పటికిని నిరుపమంబై కలాశాలాపరీక్షలకుం జదువువిద్యార్థులకుం బఠనీయంబై యుండు. రాయబహదరు కందుకూరి వీరేశలింగముపంతులు గారును మహామహోపాధ్యాయ కొక్కొండ వేంకటరత్నము పంతులుగారును జిన్నయ్యసూరిగారు చూపినత్రోవనె యనుసరించి పంచతంత్రమునం గొఱవడినభాగమును వచనముగా వ్రాసిరి. మన కిప్పుడు చక్రవర్తియై వన్నెఁ గాంచు ఘనత వహించినఎడ్వర్డుప్రభువుగారు తాము యువరాజుగా నున్నతఱి హిందూదేశవిలోకనాభిలాష నేతెంచినవైభవంబును మహామహోపాధ్యాయులుగారు నూతనపథకంబుల వర్ణించి యువరాజహిందూస్థానసందర్శన మనుగ్రంథమును రచించిరి. దానిని రచించునెడ వీ రాంగ్లేయపద్ధతుల నొకకొన్నింటి ననుసరించి నూతనవర్ణనలం దమగ్రంథమునఁ గీలుకొలిపిరి. ఇట్టివర్ణనలు మనకుఁ బరంపరగా వచ్చియున్న కవిసమయంబులకు లోఁబడనివై యుండును. అట్లుండిన నేమి? పాశ్చాత్యకవితాసామ్రాజ్యమునందలినూతనకల్పనలు తెనుఁగునకుఁ దేవలయు ననుట నాయభిప్రాయము. ఇంకఁ బంతులుగారు మతవిషయంబులు చర్చించి యనేకగ్రంథములు విరచించి యున్నారు. మఱియు నాంధ్రభాషాసంజీవని యనుపత్రికను సృజించి తత్కాలమున ననేకవ్యాసంబులును విమర్శనంబులును వెల్లడించిరి. రాయబహదరుగారును భాషాభివృద్ధికై పలుపాటులం బడి యున్నారు. వీ రాంగ్లేయభాషావిదులగుటచే నాంగ్లేయకవితాసామ్రాజ్యమునందలిసొబగుల నాంధ్రమునకుఁ గూర్ప నుద్యమించి యనేకగ్రంథములు రచించిరి. నవల లాంధ్రమున సమకూర్ప నెన్ని రాజశేఖరవిలాసంబు విరచించిరి. వివేకవర్ధని యనుపత్రికను బ్రారంభించి తత్కాలమున సంఘసంస్కరణములం గూర్చియు, భాషావిషయంబులఁ గూర్చియు, వ్యావహారికపద్ధతులం గూర్చియు ననేకవ్యాసంబులు వ్రాసి భాషకు వన్నె తెచ్చిరి. శ్రీమతి విక్టోరియాచక్రవర్తినిచరిత్రమును బాలురకును స్త్రీలకును దెలియు నట్టిసులభశైలిని రచించిరి. షేక్స్పియరు మున్నగునాంగ్లేయ మహాకవుల నాటకంబులయందలికథలను వచనకావ్యములుగ రచించిరి. ముద్రితంబులును ముద్రితంబులు కానివియు నగు

ననేకగ్రంథముల నప్రమత్తతం జదివి తద్గ్రంథకర్తల వంశమువారలతోడ స్ముచ్చటించి వారివారిజనననివాసస్థలములలో విచారణలు సల్పి యాంధ్రకవుల జీవితం బెట్టకేలకు నెఱింగి కవులచరిత్రమును రచించి యున్నారు. కీర్తిశేషు లైన బ్ర. గురుజాడశ్రీరామమూర్తిపంతులుగా రొక్కకవిజీవితంబను గ్రంథమును దొలుతనే రచించి యుండిరి. రాయబహాదరుగా రాతనిచూపినత్రోవనే చని యితరుల కబ్బని బంగరుగనులం గనిపెట్టి మనకుం జూపి వానివలనిలాభంబులఁ జూఱలాడుఁడీ యని మనలం బ్రబోధించి యున్నారు. మఱియు భాషావిషయకంబులగు చర్చలనేకులు సుధీవరు లొనర్చి యున్నారు. ఉభయభాషాప్రావీణ్యంబును హయాణకలావైభవంబును గల బ్ర. వేదము వేంకటరాయశాస్త్రులుగారు నాటకములలోఁ బాత్రోచితభాష యుండవలయు నను విధిం గవు లుపేక్షించుట సరికా దని యొకయుపన్యాస మిచ్చి దానిం బుస్తకరూపంబున వెల్లడించి యున్నారు కృతివిమర్శనచాతురిం బే రెన్నికఁ గన్న బ్ర. పూండ్లరామకృష్ణయ్యగారును గవితావిషయకంబు లగువ్యాసము లనేకములు తమయ ముద్రితగ్రంథచింతామణిం బొందుపఱిచి కీర్తిశేషులైరి. ఆనేకులు విద్వదగ్రగణ్యులు వచనకావ్యంబుల రచించియున్నారు.

నాటకరచనకుఁ గవులు దొరకొన్నది విక్టోరియాయుగంబునన యనుట కెవ్వ రొప్పరు? మహామహోపాధ్యాయ కొక్కొండ వేంకటరత్నము పంతులుగారు నరకాసుర విజయంబను సంస్కృతవ్యాయోగంబు నాంధ్రీకరించిరి. వీరు ధనంజయ విజయవ్యాయోగమును, ప్రసన్నరాఘవమును దెలిఁగించిరి. రాయబహాదరు వీరేశలింగము పంతులుగారు శాకుంతలము మాళవికాగ్నిమిత్రము రత్నావళి మున్నగు రూపకంబుల నాంధ్రీకరించి, యాంగ్లేయ కవిసార్వభౌములచేతం బ్రణీతము లైన యనేకనాటకంబుల యందలికథలం గైకొనియు నూతనకథలఁ గల్పించియు వేనవేలు నాటకములు రచించి యున్నారు. వీనిలోఁ బ్రహసనము లనేకము లున్నవి. అవి సంఘసంస్కరణంబుం గూర్చియు లోకవ్యవహారంబులం గూర్చియు వినోదకరంబు లగుచర్చలం గూడి చదువరులయుల్లంబులఁ జూఱగొనునవియై యున్నవి. బ్ర. వావిలాల వాసుదేవశాస్త్రులు బి ఏ గా రుత్తరరామచరిత్రమును మృచ్ఛకటికయు దేవభాషనుండి తెలిఁగించి, షేక్స్పియరు మహాకవివిరచిత మగు జ్యూలియస్సీజరు నింగ్లీషునుండి యాంధ్రీకరించి, నందకరాజ్యం బనునాటకంబుం బొందుపఱిచి కీర్తిశేషులైరి. బ్ర వడ్డాది సుబ్బారాయఁడుగారు విక్రమోర్వశీయమును వేణీసంహారమును దెలిఁగించిరి. వీ రిటీవల శాకుంతల చండకౌశికముల నాంధ్రీకరించి యున్నారు. బ్ర. వేదము వేంకటరాయశాస్త్రులుగారు నాగానంద శాకుంతలంబుల నాంధ్రీకగించి ప్రతాపరుద్రీయ మనునూతననాటకమును రచించిరి. వీ రిటీవల నుష యనునూతననాటకమును రచించి యున్నారు. బ్ర. ఆకుండి వ్యాసమూర్తిశాస్త్రులుగా రనర్ఘరాఘవము నాంధ్రీకరించిరి. బళ్లారిసరసవినోదినీసభాధ్యక్షులగు శ్రీమాన్ ధర్మవరము కృష్ణమాచార్యులుగా రనేకములగు నూతననాటకములను రచించి తామే వానిని బ్రదర్శించి చూపఱుల నానందవార్ధి నోలాడం జేయుచున్నారు. వీరు పురాణేతిహాసంబులలోని కథలను గ్రహించి యించుమించుగ నిరువదినాటకములను రచించి యున్నారు, వీరి నాటకములలో నాంగ్లేయనాటక పద్ధతులుం గొన్ని కాన్పించెడి. ఇట్లే విక్టోరియా యుగమునఁ బైఁ జెప్పఁబడినకవులు మాత్రమె కాక యింకను ననేకులు పెక్కు నాటకంబులు రచించి యాంధ్రభాష యందు నాటకంబులు లేవను నడింబోఁదట్టియున్నారు.

ఇఁకఁ గృతివిమర్శన విషయంబునఁ బెక్కురు విద్వాంసు లధికపరిశ్రమచేసి యున్నారు. ఇక్కాలమున వెలువడిన విమర్శనగ్రంథము లాంధ్రభాషాభిలాషులకు మహోపకారు లయ్యె. ఇట్టిమ్మహా కార్యంబునకుం బూనుకొన్న విద్వాంసులలోఁ గొంద ఱాంగ్లేయ భాషాపరిచితు లగుటచేఁ గావ్యరచనా విషయమైమనకును బాశ్చాత్యులకుం గలుగుముఖ్య భేదంబులు వెల్లడి యైనవి. పాశ్చాత్యకవితా సామ్రాజ్యమునఁ గల్గినరచనావిశేషము లేవి మనకను సంధేయములో యట్టి విషయములను గొందఱు విమర్శకులు దెలిపి యున్నారు. ఇట్టి కృతివిమర్శన శేముషీధురంధరులగు మహనీయులం గొందఱి నిందుం బేర్కొనుట కంటె నధికముగ వ్రాయ నీ వ్యాసమున వీలుపడదు. మహామహోపాధ్యాయ కొక్కొండ వేంకటరత్నము పంతులుగారు, రాయ బహదరు వీరేశలింగము పంతులుగారు, బ్ర. పూండ్ల రామకృష్ణయ్య పంతులుగారు, బ్ర. రొద్దము హనుమంతరావుగారు, బ్ర. వేదము వేంకటరాయశాస్త్రులుగారు, బ్ర. వెన్నేటి రామచంద్రరావుగారు, బ్ర. కాశీభట్ల బ్రహ్మయ్యగారు, బ్ర. శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రులుగారు మున్నగు కుశాగ్రబుద్ధులు విమర్శన గ్రంథముల రచించి తెలుఁగుబాసకు వన్నెఁ దెచ్చి యున్నారు.

ఇంతియ కాక రాయబహదరు వీరేశలింగము పంతులుగారు జ్యోతిశ్శాస్త్రసంగ్రహము, శారీరశాస్త్రము, జంతుశాస్త్రము మున్నగు శాస్త్రగ్రంథముల రచించి బాలురకని ప్రత్యేకముగ సులభశైలిని నీతిబోధకము లగుగ్రంథము లనేకములు వ్రాసియున్నారు. ఇక్కాలమునన వార్తాపత్రిక లనేకము లుద్భవిల్లెను. ఇంత యేల, విక్టోరియా రాజ్ఞిగారి పరిపాలన కాలంబున నాంధ్రభాష వర్ధిల్లె ననుట కింక నెన్నియో కారణము లున్నవి. మున్నొకొక్కరాజునెడ నొక్కరో యిద్దరో కవు లుండి రాజానుగ్రహమునకుం బాత్రు లై యుండిరి ప్రస్తుతచర్చితకాలమున నన్నో విద్వాంసు లనేకులు కలాశాలా పరీక్షలకుం బాలురకుఁ దెనుఁగుఁ జెప్పు పాఠశాలలలో నుపాధ్యాయపదవులం బొందిరి ఎం దెందో పల్లెటూళ్లలో నూరు లేకుంగి నట్టుండిన విద్వద్వరేణ్యు లిట్లు కలాశాలాపరీక్షలనెపంబున వెలువడి యసదృశకీర్తిసంపన్ను లైరి. వారిలోఁ గొందఱు రాజకీయ పాఠశాలలలో నొజ్జలై మంచివేతనములఁ జెందిసుఖించుచున్నారు. ఇంతియ కాక పూర్వకవులచే రచితము లైనకావ్యము లెల్ల నిక్కాలంబున నె ముద్రాయంత్రసాహాయ్యంబునం జేసి ప్రకటితంబు లై భాషాభిమానుల హస్తంబుల నలంకరించినవి. ఇట్టికారణములకలిమిం జేసి యాంధ్రభాషయోషామణికి విక్టోరియాజననిపరిపాలనకాలం బభ్యుచ్ఛ్రాయకాలం బని యేల చెప్పరాదు? ఆంగ్లేయభాషయు ముద్రాయంత్రప్రభావంబునం జేసి యీచక్రవర్తికాలంబునన మహోన్నతదశఁ జెందెనని యాంగ్లేయవిద్వాంసులు వ్రాసి యున్నారు. తెనుంగు బాసకు రాజరాజనరేంద్ర కృష్ణదేవరాయాదులకాలవ లెన్ని ప్రవర్ధకంబులో యట్లే విక్టోరియారాణిగారికాలము నభివృద్ధిప్రదం బని నాయభిప్రాయము కావున నిఁక నాంధ్రకవితాసామ్రాజ్య చరిత్రమునఁ వ్రాయ నున్యయించువిజ్ఞులు విక్టోరియా పరిపాలకాలమును శకప్రాయముగాఁ గైకొనవలయున నాప్రార్థన.



స్వధర్మసేవ.

(శ్రీమతి పులుగుర్త లక్ష్మీనరసమాంబ గారిచే వ్రాయఁబడినది).

“శ్రేయాన్ స్వధర్మోవిగుణః, పరధర్మాత్ స్వనుష్ఠితాత్” భగవద్గీత॥



స్వధర్మ మనఁగాఁ దనయొక్క ధర్మము. దానిని సేవించుటే, అనఁగా భక్తిశ్రద్ధలతోఁ దాని నాచరించుటే స్వధర్మసేవ. ఇదియే మనకు ముఖ్య కర్తవ్యము. వజ్రములోని కాంతులవలెఁ బలువిధము లైన మన విధులన్నియు దీనియంద యిమిడి యున్నవి. మన మియ్యిహలోకంబున సౌన్నత్య హేతుకంబులగు సకలసుగుణ ఫలంబుల నీ మహా వృక్షమునుండి యే గ్రహింపవలసియున్నది. మఱియు మన కాముష్మిక దాయకంబగు నీశ్వరకరుణను బొందుటకుఁగూడ నిదియే సోపాన మైయున్నది. అందఱికిని స్వధర్మమును నెఱవేర్చుకొనుట యే జన్మ యొక్క ముఖ్యోద్దేశ్యమనునది యీశ్వరేచ్ఛయని మనము తెలిసి కొనవలసియున్నది. ఏ మన? “స్వధర్మేనిధనంశ్రేయః, పరధర్మోభయావహః.” అని శ్రీకృష్ణభగవానులు తెలిపినరీతిగా స్వధర్మానుష్ఠానము శ్రేయస్కరమును బరధర్మానుష్ఠానము హానికరమును నైయున్నయవి. కావున ముఖ్యకర్తవ్య మైన యీ విషయమునుగూర్చి మనము చక్కఁగఁ దెలిసికొందము.

స్వధర్మ మన నెట్టిది? దాని నెఱవేర్చుటెట్లు? ఎంత వఱకు నెఱవేర్చవలెను? అనువిషయములు మనకుఁ బ్రస్తుతవిచారణీయములు.

ఏ ప్రయోజనము కొఱకుతాను లోకములో సృష్టింపఁబడెనో ఆ ప్రయోజనముఁ దాను న్యాయముతో నిర్వర్తించుటే స్వధర్మము. ఈ యర్థము సులభముగఁ దేటపడుటకై యొక చిన్నయుదాహరణము నిచ్చుచున్నాను. వెలుతురుకొఱకు మన మొక దీపమును వెలిగింతుము. అప్పుడు చుట్టుప్రక్కలనుండు చీకటిని బోఁగొట్టి ప్రకాశమానముగా వెలుఁగుచు మన కానందమును గొలుపుటే ఆదీపముయొక్క ధర్మము. అటులనే మానవులమగు మనము దైవముచే నే యుద్దేశముతో నీలోకమున సృజింపఁబడితిమో ఆ ధర్మమును నెఱవేర్చి యాతని కృపకుఁ బాత్రులమగుట స్వకీయమైన ధర్మము. ఒక కార్యనిర్వహణముకొఱకు కొందఱు మనుష్యులచే నేర్పరుపఁబడిన యొక సంఘమునకు ఆ కార్యమును జక్కఁగనిర్వహించుట స్వధర్మము. ఒక ప్రయోజనముకొఱకు జనులయందు స్థాపింపఁబడిన యొక మతమునకు ఆజనులకట్టి ప్రయోజనమును గలిగించుట స్వధర్మము. ఇట్టి ధర్మము సృష్టియందంతటను వేఱువేఱు ప్రయోజనములతో నిమిడి యున్నది.

సృష్టిలోని యే పదార్థముగాని, యే జీవజంతువుగాని, యే సంఘముగాని, మఱి యేది గాని సృష్టికర్త యుద్దేశమునకు భంగముగా స్వధర్మమును విడనాడె నేని యౌన్నత్యమునుండి చ్యుతమై స్వనాశముం బొందుట యే కాక ప్రపంచమునకు దాను హానికరమగుటయు సంభవించును. అట్లు కాక స్వధర్మమును జక్కగ నెఱవేర్చినయెడల స్వామికృపను దన్మూలమున సంపూర్ణౌన్నత్యమును బొందఁగల్గును. మనయొద్ద నాల్గురూపాయీల జీతముఁబుచ్చుకొనుచు మన

యింటఁ బనిపాటులఁజేయుచుండు నొక మానిసిని గార్యార్థ మేదేని యొకతావునకుఁబంపితి మను కొనుఁడు. అప్పుడు వాని పనియేమి! స్వామికార్య ముచితరీతి నిర్వహించుకొని తిరిగివచ్చుట యే కదా. అట్లు సేయక మనముపంపిన యాతఁడు మనపనిని నిరాకరించి మధ్యమార్గములో స్వప్రయోజన పరుఁడై యెట్లోనికాలముఁ గడపి తిరిగి మనప్రోల కఱుదెంచెనేని వానిని మనమేమి చేయుదుము! స్వామిద్రోహియనియుఁ గార్యభంగకుఁడనియు నిందింతుము. మీఁదు మిక్కిలి వాని నుద్యోగ స్థానమునుండి యూడఁదీయఁజూతుము. అట్టులే మనము స్వధర్మనిరతులము కానియెడల భగవంతునికిఁ బ్రియతమమైన యీసృష్టి కపకారమొనరించిన వారమగుటయు, నాతనిదయకు దూరులమగుటయు, నిప్పటిమన యున్నతస్థానమునుండి యింకయుఁ గ్రిందుకావలసిన వారమగుటయు సంభవించును. కావుననే స్వధర్మమును నెఱవేర్చుకొనుట జన్మకుఁబ్రధానమై యున్నది దానమనకు సకలానందములుఁ జేకూరును.

వేఱువేఱు ప్రయోజనములతో సృష్టియందంతట నిమిడియున్న యీధర్మము భగవత్సృష్టిలో స్త్రీ మాత్రజన్మములు గల మనయందెట్టిదిగానున్నది? యని నాసోదరీమణులుకొందఱు యోచింపవచ్చును. కాని అందుకునేఁజెప్పబోవు ప్రత్యుత్తర మొక క్రొత్తదిగా మాత్రముండుట లేదు. దైవము మానవకోటిని సృజించునప్పుడే దానికి స్వతంత్రజ్ఞానము నొసంగియున్నాఁడు. అందుచే మానవులందఱును దమ విచక్షణస్వాతంత్ర్యమువలనఁ దమ స్వధర్మములను దామెఱిఁగియేయున్నారు. ఏ స్త్రీకిగాని యేపురుషునకుఁగాని నీధర్మమిది, నీధర్మమిదియని యిప్పుడు వేఱుగ నెవ్వరును సిద్ధాంతముచేయ నవసరము లేదు.

అట్టిజ్ఞాన మెల్లవారియందు నిమిడియే యున్నది. కాని కాలభేదమునుబట్టి యొక్కొక్కప్పుడు మానవులయందు నిర్మలజ్ఞానమను చమురు కలకబారుట సంభవించి వారి విచక్షణజ్ఞానమను జ్యోతిజ్వాజ్వల్యమానముగాఁ బ్రకాశింపఁ జాలకుండును. జ్ఞానజ్యోతి యొక్క వెలుతురు చాలనప్పుడు మనము స్వధర్మము నెఱవేర్చుటయందు గ్రుడ్డివారి ననుకరింతుము. ఒక గ్రుడ్డిమానిసి తన గమ్యస్థానముఁ జేరుటకు సరియైన మార్గము గానక అనేక మార్గములను ద్రొక్కుచుండును. ఏదేని యొక పనిచేయుటకుఁ జేయిచాచి యనేకములైన పనులను బాడుచేయుచుండును. ఒక వస్తువును గైకొనఁబోయి చేతికిఁ దగిలిన వేరొక వస్తువును గైకొనుచుండును. దాన నాగ్రుడ్డిమానిసి తనయింటివారి కనేకకష్టనష్టములను దెచ్చిపెట్టుచుండును. అట్టులే నిర్మలజ్ఞానమును జెఱచుకొనిన మానవులు స్వధర్మమును నెఱవేర్చుకొనుటయందుఁ దప్పుదారుల ద్రొక్కుచుఁగనఁబడిన పరధర్మములను గైకొనఁబోవుచుఁ దమకే కాక తమతోడిసోదరుల కనేక కష్టనష్టములను గల్గించుచుందురు.

ఒక కోవగాఁగూర్పఁబడిన ముత్యములన్నియు నొకే దారముపై నాధారపడియుండు నట్లేమనుష్యజాతియని చెప్పఁబడు మన మందఱమును మన గమ్యస్థానమును జేరుట కొకేవిధమైన ధర్మమార్గముపై నాధారపడియున్న వారము. అనఁగా నామమాత్రభేదములచే నెవ్వరెట్లుగాఁజెప్పినను జిట్టచివరకు మనము భగవంతుని జేరుటకనువైన యీశ్వరభక్తి, సత్యము మొదలైన యొకేవిధమైనధర్మములను గల్గి యున్నాము. ఇది మానవజాతికి స్వాభావిక ధర్మము.

జాతీయ, దేశీయ, మత, కుల, భేదములచే మానవులమగు మనమందఱ మెక్కడెక్కడ నెట్టి కీతులనున్నను, ఈ ధర్మసూత్రముచే నన్యోన్యము బంధింపఁబడి యే యున్నాము. మన కందఱకును

గమ్యస్థాన మొక్కటియే మైయున్నను బైనఁ జెప్పఁబడిన, జాతీయ, దేశీయాది భేదములనుబట్టి మన స్వధర్మమును వేర్వేరువిధముల నిర్వర్తింపవలసి యున్నారము. కాని యిదియొక విరుద్ధమైనభేదము గాదు. మనమును తోడివారును ఏ దేని యొకతావునకుఁ బోఁదలఁచినప్పుడు ముందుగా నెవరిపనులను వారు చక్కబెట్టుకొని యెవరిదుస్తులను వారుధరించుకొని ఎవరికనువగు మార్గములఁబోయినను అందరమును గమ్యస్థానమును జేరునటులే ప్రపంచమునందలి పలుసంఘములవారును వారివారి స్వధర్మములను నెఱవేర్చుకొని చిట్టచివరకీశ్వర సాన్నిధ్యమును జేరవలసియున్నది.

అనంతమైనభవత్సృష్టియందు స్త్రీ, పురుష, పశు, పక్షి, వృక్ష, మనుష్యాదిభేదములవలెనే విస్తృతమైన మనుష్య కోటియందును, జాతీయ, దేశీయ, మతాదిభేధములుండుట స్వాభావిక లక్షణము. సృష్టి ప్రారంభమునుండియు, గాలానుగుణ్యముగా మనుష్యజ్ఞానము ననుసరించి యేదో యొకవిధముగా నిట్టిభేదములుండియే యుండును. ఈభేదములు ప్రపంచాభివృద్ధికి మూలములేకాని యన్యములు గావని తజ్ఞులు సిద్ధాంతీకరించియున్నారు ఇట్టి సంఘభేదములు అనాదినుండియుఁ గల్గుచు మనుష్యజ్ఞానము వృద్ధిపొందిన కొలఁదిని నానాఁట దృఢపడినవి. అవి యిప్పటికభేద్యము లైయున్నవి.

జాతీయ, దేశీయాది నామములతోనొప్పు మనుష్య కోటియందలి యీ వేరువేరుసంఘములన్నిటికి నొక్కొకదాని కొక్కొక ప్రయోజనము ముఖ్యధర్మమై, ఆప్రయోజనములను జక్కఁగ నెఱవేర్చుకొనుటయే ఆయా సంఘములయొక్క స్వధర్మమని మొదట వ్రాసియుంటిని. అట్టి స్వధర్మములలోనే సంఘముయొక్క ధర్మమాసంఘమునకు జీవశక్తివంటిది. అందుచే నేసంఘముగాని తనస్వాభావిక ధర్మమున కనుగుణముగా వృద్ధినొందఁ బ్రయత్నింపవలెను గాని స్వధర్మము నూడఁబెరికి దానికి వ్యతిరిక్తమైన పరధర్మము నాస్థానమునఁబెట్టఁ జూచుచో నాసంఘముయొక్క జీవశక్తికి భంగము వాటిల్లును. అనఁగా నొకదేశము తనస్వాభావిక ధర్మమునకు భిన్నముగానుండు పరదేశధర్మము గాని, స్త్రీజాతి తనకనువుపడని పురుషజాతి ధర్మములనుగాని, యొకమతస్థుఁడు స్వమతవిరుద్ధములగు పరమతధర్మములను గాని స్వీకరింప నిచ్చగింపరాదనుట.

మనుష్యజాతిలోని వారమగుమనము నాకాశమున నెగుఱు పక్షులను జూచినపుడు వానివలె నాకసమున దిరుగనిచ్ఛగలిగి పక్షిరెక్కలనుదెచ్చి మన రెక్క లూడదీసికొని యచట వానినంటించి కొనిన నేమగును. అప్పుడు మనముపక్షివలె నాకసమునఁ దిరుగలేము సరిగదా మీఁదుమిక్కిలి మనరెక్క లూడఁదీసికొని నందుకుఁ బ్రతిఫల మనుభవింతుము. కావున మనము పక్షిజాతికనువగు పద్ధతినిగాక మనుష్యాను గుణ్యమగు వేరొకసాధనమువలన నాకసమునఁ దిరుగఁ బ్రయత్నింపవలెను.

లోకములోని ప్రతిసంఘమునకును బరస్పరవిరుద్ధములైన ధర్మము లుండియుండవచ్చును. అందొకదాని నొకటియధిక్షేపింపఁ జూచుట యజ్ఞానము. ఒకదానినొకటి యనుష్ఠింపఁబూనుట యస్వాభావికము.

శరీరముతోడనే ప్రాణముత్పన్నమగునట్లు ప్రతిసంఘమునకు దాని జీవశక్తియగు ప్రధానధర్మము దానితోడనే యేర్పడియుండును. లోకములో ననేకదేశీయ సంఘములున్నవి. మరల నా దేశములో నొక్కొక్క దేశమున ననేక మతసంఘము లున్నవి. ఒక్కొక్క మతము నందనేక కులసంఘములున్నవి, అనేక కార్యనిర్వాహక సంఘములున్నవి. ఇటులనే లోక జ[illegible] [illegible] ననేకము[illegible] [illegible] [illegible]యున్నవి. ఈ సంఘములన్ని[illegible] [illegible] [illegible]ములవంటి ప్రధాన ధర్మములను జక్కఁగఁబోషించుకొనుటవలననే లోకము నెడలఁ దాము నెఱవేర్పవలసిన ధర్మమును నెఱవేర్చుట యగును. ఈ సంఘజీవముయొక్క యర్థము మరికొంత తేటపడుటకై యొక యుదాహరణము

ఆంధ్రభాషాభివర్ధనీసంఘము:—వారిచే బ్రచురింపఁబడు, స్వాతంత్ర్యదర్శనము, మహారాష్ట్రచరిత్ర, ఆంధ్రులగు గ్రంథములు సుప్రసిద్ధమయినవి. వలయువారు, మేనేజరు, ఆంధ్రభాషాభివర్ధనీసంఘము, మచిలీపట్టణము అని [illegible] ప్రాయ.

నిచ్చెదను. మన దేశములో వృత్తులనుబట్టి యేర్పడిన కులసంఘములలోఁ గంసాలి కులమొకటి. ఆ కులమునకు జీవమైన దేది? దాని వృత్తియే దానికి జీవశక్తికదా. అనఁగా బంగారు వెండి లోహములచే ననమానవస్తు ప్రకరమును నిర్మించి జనులకొసఁగి దాని వలన జీవించుటే ఆకులమునకు ప్రధాన ప్రయోజనము. ఆపని కంసాలివాని సొమ్ము. ఒక బంగారు రేకును గైకొని కంసాలిబిడ్డ రచించు చిత్రవిచిత్రములైన నగిషీపనులను బ్రాహ్మణచిన్నవాఁడొకఁడు రచింపఁగలఁడా? ఎంతమాత్రమును రచింపలేడు. ఎందువలన? వానియందు పైజీవశక్తి ప్రతిఫలించుట లేదు గావున వానికాపని సాధ్యముకాదు. ఆకల్పనాసామర్థ్యములును, ఆరచనా సంబంధములగు మన స్సంకల్పములును, ఎవరి యందుద్భవించుచు నెవరి రక్తములో జీర్ణములగుచుండునో అట్టితాత తండ్రుల వలన నుద్భవించినవాఁడగుటచేఁ గంసాలిబాలున కాపని సహజలక్షణముగా నుండును. వేదధర్మములు గల బ్రాహ్మణచిన్నవాని కది యసంభవము. ధర్మసూక్ష్మములు గ్రహించుట వేదాధ్యయనము చేయుట మున్నగువిషయముల యందాతఁడు ప్రధానుఁడగును. ఈ శక్తి కంసాలిబాలునకు సంభవింపదు. కొన్నినాళ్లు విద్యావ్యాసంగము నందుండిన కంసాలిబాలునకు బ్రాహ్మణుని సామర్థ్యముగాని, కొంతపరిశ్రమ చేసినయెడల బ్రాహ్మణునకుఁ గంసాలిరచనా నైపుణ్యముగాని సాధ్యమగుట కాశ్చర్యమేమున్నది? అని కొందఱడుగవచ్చును. అవును, కొన్ని యెడల నట్లే జరుగవచ్చును. మహత్తర్కైలకుఁ బరిశ్రమసాధ్యములు లోకమున నేమియు నుండవు. కాని అట్లొకరిధర్మముల నెడల జాతీయజీవమునకు న... ము వాటిల్లును. సాంఘిక, మత విషయకములైన యనేక ధర్మరత్నములను జ్ఞానసామర్థ్యముచే సంపాదించి తోడిసోదరుల కొఱకు వెదచల్లుచుండుటె తనజాతికి ప్రధాన ప్రయోజనముగాఁ గల బ్రాహ్మణుండు కంసాలి వృత్తి నభ్యసింపఁదల కొనినచో నిక తన జాతీయజీవము నెట్లుద్ధరించుకొనఁగలఁడు? తదభ్యాసమునకై వాని కాలము స్వధర్మమునుండి వేరువిధముగా వినియోగపడుచుండును. అట్లేలకావలెను? ఒక బ్రాహ్మణుడును స్వధర్మమును గంసాలిధర్మమునుగూడ నెఱవేర్పలేడా? ఒక కంసాలి తనధర్మమును బ్రాహ్మణజాతి ధర్మమును నెఱవేర్పలేడా? అందురేమో. ఒక విద్యయందే సంపూర్ణసామర్థ్యము సంపాదించుట కొక మనుష్యజీవితము చాలదని ప్రాజ్ఞులు చెప్పుచున్నప్పుడట్టి మనుష్యులలో నొక్కొక్కరికే సంపూర్ణసామర్థ్యము పలువిషయములందుఁ గల్గించుటకు మనము ప్రయత్నించుటవలన నేమిలాభము? "ఎల్ల విద్యల నింత ప్రేలిడుటకంటె నొకటి చక్కఁగా నేర్చిన నొసఁగుసుఖము" అని రావుబహద్దర్ కం॥ వీరేశలింగము పంతులుగారుగూడఁ జెప్పియున్నారు. పశ్చిమఖండవాసులలో గూడ నిట్టి వృత్తిభేదములు కలవు. కావున మనుజులొక్కొక సంఘముగాఁగూడి యొక్కొక విద్యను సాధించి లోకమునకుఁ బ్రయోజనపడు పద్ధతియే యుత్కృష్టమగును. మనకిఁగల యీసంఘభేదములవలన నల్లకల్లోలములఁ బొందకుండ న్యాయమైకసృష్టింగ నెవరిధర్మమును వారు నిర్వహించుచున్నచో మన సంపూర్ణాభివృద్ధికిఁ గారణములు కాఁగలవు. కాన మన మెల్లరము మనకుఁగల ఋణములఁదీర్పఁగల వారమగుదుము.

ఇంతవరకు దీనివలన నేమి బోధపడినది? దేశీయ, జాతీయాదిభేదములన్నియు మనయందు స్వాభావిక జన... చే గల సంఘములన్నిటితోడను ... ముండియే యున్నది కావున మన దేశమునకును, మతమునకును, జాతికిని, సంఘమునకును మనకుఁగావలసిన ధర్మమేదియో అదియే మన స్వధర్మమని తెలియవచ్చినది.

దాని నెఱవేర్చుటెట్లు? — ఎల్లవారికిని ఁమ స్వధర్మమును నెఱవేర్చుకొనుటకు దైవము, మనస్సు

ఆ... పత్రిక:— వాణిజ్యము, వ్యాపారము, పరిశ్రమలు, రాజ్యాంగ విషయములను గురించి సులభశైలిని వ్రాయఁబడిన వ్యాసములు ... ప్రతివారముగలిగియుండును. చందా సం॥ 1-కి 2-2-0 మాత్రమే.

వాక్కు, కాయము, ననుమూఁడింటి నొసంగియున్నాఁడు. ఇవి యే త్రికరణము లనఁబడును. వీని సహాయమువలననే మనము సర్వకార్యముల నెరవేర్పగలుగుచుందుము. ఈ మూఁడిఁటి యందును మనస్సు ప్రధానమైనది. మనస్సునందేది సంకల్పించుకొందుమో దానిని వాక్కులతోఁ జెప్పుదుము, శరీరముతో నాచరింతుము. ఈ మనోవాక్కాయముల యేక భావమునే త్రికరణ శుద్ధియని చెప్పుదురు. మనముచేయు నేకార్యముగాని వానియొక్క యేక భావముతో అనగా ద్రికరణశుద్ధిగాఁ జేయుచుండుట యే దైవమునకు, బ్రియకరమగును. అట్లుకాక మనస్సునందొకటి తలఁచుచు, మాటలందు మఱియొకటి చెప్పుచుఁ, జేతలందు వేఱొకటి చేయుచుఁ ద్రికరణములఁ కన్యోన్యవైరుధ్యమును గల్గించునప్పుడు మనము మనతోడిసోదరులను మోసముచేసిన వారమగుదుము గానఁ దత్ఫలముగా దైవకృపకు దూరుల మగుదుము. కావునఁ బ్రధానమైన మనస్సునకు ఆత్మధర్మములను గుఱిగానుంచికొని వానిని మనము త్రికరణశుద్ధిగా నెఱవేర్చుకొనుచుండవలెను.

పురుషసంఘమునకంటె స్త్రీసంఘమునకు దాని ధర్మాచరణము ఘనమైనదిగా నున్నది. ఎట్లన? లోకమునకుఁదల్లియను కరణసాధనమైనట్లు తండ్రియెన్నటికిని గాఁజాలఁడు. దాన, స్వదేశాభిమానులు, స్వమతాభిమానులు, విద్యాధికులు, నగు నే మహాజనులనైన స్త్రీలే లోకమునకు సమర్పింపవలసియున్నారు. సృష్టిలక్షణములఁబట్టి విచారించుకొన నిది నిర్వివాదాంశమగును. కాన లోకాభివృద్ధికి స్త్రీయే మూలకారణ మని తేలుచున్నది. దైవ మిట్టి మహాప్రయోజనమును నెఱవేర్చుట స్త్రీకి స్వధర్మముగా నియమించియున్నాఁడు. దీనిని జక్కఁగా గుఱుతెఱుఁగుటే స్త్రీ తనధర్మమును గుఱుతెఱుఁగుటయైయున్నది. స్త్రీ తనధర్మమున కంగములగు పతిభక్తి, దైవభక్తి, సద్విద్యాభ్యాసము, సత్యము, శాంతము, భూతదయ మున్నుఁగా గల సకలధర్మములును దననుండి తన తోడివారల కనుకరణయోగ్యములగుటను గూర్చి తాను ద్రికరణశుద్ధిగాఁ బనిచేయవలెను ఇది యే స్త్రీస్వధర్మమును నెఱవేర్చు విధము. ఈ పరమధర్మమును జక్కఁగా దెలిసికొనిన వారగుటచేత నే పూజనీయులగు, సీత, దమయంతి, చంద్రమతి మున్నగు నార్యసోదరీమణులనేకులు తమ స్వధర్మమునుండి మనకొఱకు ఔన్నత్యసోపానమగు స్నిగ్ధమార్గము నేర్పఱుపఁగల్గి మన కృతజ్ఞతకుఁ బాత్రురాండ్రుగానున్నారు. త్రికరణశుద్ధిగానొనర్చు నే ధర్మముగాని లోకమునకు సన్మార్గదర్శకము కాఁ గలదు. త్రికరణ శుద్ధికొఱకు మహానీయురాలగు «సావిత్రి» తన వివాహావిషయములో «వినుము మనోవాక్కాయము లన మూఁడు తెఱంగులందు నంతఃకరణం బనఘ ప్రధానము గావున మనమున గైకొన్న భర్త నూనందగునే» «అనిచెప్పి తనతండ్రియాజ్ఞను, సైతముజ్జగించి, తన వివాహానంతర మొక సంవత్సరముమాత్ర మే జీవింపఁగలఁడని చెప్పఁబడుచున్న సత్యవంతునే వివాహమాడినది. శ్రీమహాభారతమునందలి ఈ మహాసాధ్వీచరిత్రమును దన్మాహాత్మ్యమును సామాన్యముగా నెల్లఱెఱింగి యే యున్నారు.

ఇంతవఱకు నాచేఁజెప్పబడిన స్త్రీ ధర్మములు చాలవఱకుఁ గుటుంబినులు కే చెందుచున్నవి. మన సంఘము దురదృష్టవశమునఁ గుటుంబినులు కాఁజాలని బాలవితంతు సోదరీమణులనుగూడ గల్గియున్నది. వీరికాధర్మము సరిపడదు. సరిపడ నవసరమును లేదు. లోకమునకు సంతానము నొసంగుచుండుటే ముఖ్యముమీద స్త్రీలోకమునకంతకును బ్రధాన ధర్మమని నేఁ జెప్పఁజాలను. పశ్చిమదేశవాసులలో నవివాహితలుగానున్న కాంతలు వారి సంఘమునకెంతయో మేలుచేయ గల్గుచున్నారు. వారు మతబోధకురాండ్రుగను విద్యాబోధకురాండ్రుగ నుండి సంఘమునకు సహాయపడుచున్నారు. వైద్యశాస్త్రమునం బ్రావీణ్యము సంపాదించి వైద్యురాండ్రుగానుండి

తోడిసోదరీలోకమున కుపకారముచేయుచున్నారు. స్త్రీలు విద్యాస్వాతంత్ర్యములయందుఁ బురుషులకు దీసి పోవని యొకానొక పూర్వకాలమందు మనలో, సద్యోవధువులు, బ్రహ్మవాదినులు నని స్త్రీలు రెండు తెగలుగానుండెడి వారు. వారు బురుషులకు వలెనే సంధ్యోపాసనాదులయందు స్వాతంత్ర్యమును గల్గియుండిరి. అందు బ్రహ్మచారిణులు వివాహేచ్ఛమాని వేదాధ్యయనముచేయుచు, విద్యయు జ్ఞానమును సంపాదింపుచు స్వగృహమందే భిక్షాటనము చేయుచుండెడి వారు. సద్యోవధువులైన, యనఁగాఁ గుటుంబినీ ధర్మములను స్వీకరించి కుటుంబభారమును నెత్తిపైవేసికొని తర్పుగాగృహకృత్యములందే మెలంగవలసిన స్త్రీలకు వీ రెంతయో మహోపకారమును జేయుచుండెడి వారు. వీరు సదాకుటుంబినుల కడనుండి వారికి జ్ఞానమును విద్యయు బోధించుచుండిరి. కుటుంబినులు బ్రహ్మచారిణులవలన జ్ఞానమును విద్యయుఁ బొందుచు సత్సంతానమును సంఘమునకీయఁ గల్గుచుండిరి. సంఘమునకీ మహోపకారమంతయు బ్రహ్మచారిణులవలనఁ గలుగుచుండెడిది. ప్రస్తుతము మన సంఘమున కట్టి బ్రహ్మచారిణు లెప్పుడు లభింతురో చెప్పఁజాలము. కావున బాలవితంతువులైన సోదరీమణులీ బ్రహ్మచర్యధర్మమును స్వీకరించుట వలన సంఘమునకు శ్రేయస్కరమగును, వారు బ్రహ్మచారిణులుగానుండియే సంఘమునకు మహోపకారముఁ జేయఁగలవారు కాఁగలరు. ఈ విషయమును విస్తీర్ణముగాఁ జెప్పుటకు నాకిప్పుడవకాశము చాలనందుకుఁ జింతించుచున్నాను. వారు తిరిగి కుటుంబినులై లోకముకొఱకు గుటుంబినీ ధర్మము నెఱవేర్పఁజూచుట వ్యర్థము. అదెట్లు పొసఁగును? వారు తిరిగి కుటుంబినులైనంత మాత్రముచే లోకమునకు సత్సంతానము నీయఁగలరా? ఎట్లును ఈయలేరు. వారి స్వభావగుణముల కనుగుణ్యులగు మానవులనే సంఘమునకు గల్గించి జాతీయ సద్ధర్మమునకు భంగము వాటిల్లఁ జేయుదురు. వారిని స్వభగవత్కృపకు దూరులగునట్లుగా స్వధర్మ వ్యతిరిక్తమగు ననుచితమార్గమున బెట్టుటవలన వారికి బెక్కుచిక్కులు తటస్థములగునేగాని శాశ్వతానందమును సంపూర్ణౌన్నత్యమును జేకూర్పఁజాలవు. మరియు బ్రహ్మచర్యాశ్రమము నందానందము లేదనియుఁ గుటుంబినీత్వమునందే సకలానందము నోలలాడుచుండుననియు నెట్టివారైనఁ జెప్పసాహసింతురా? అట్లు చెప్పఁజూచువారుండు రేని వారు పావనబ్రహ్మచర్యమునందలి యానందమే యమితానందమను సత్యమును దెలిసికొనవలసి యుందురు. కావున నాసోదరీమణులందఱును దమ స్వధర్మములను దమ జాతి స్వభావధర్మమున కనుగుణముగా నుండునట్లు త్రికరణశుద్ధిగా నెఱవేర్చుచుఁ దాము లోకమునకు సన్మార్గదీపకురాండ్రై సంపూర్ణౌన్నత్యమును బొందఁజూచుటకుఁ గోరుచున్నాను.

ఇంక నీధర్మము నెంతవరకు నెఱవేర్పవలెను? అను ప్రశ్నయొకటియున్నది. లోకములోని మానవులందఱు నొకేస్థానముపై నుండుట యెప్పుడును సంభవింపదు. అట్లుండుట సృష్టిధర్మము కాదు. ఒక్కొక్క రొక్కొక్క విధమైన శక్తిసామర్థ్యములను గల్గియుందురు. ఎవరి శక్తిసామర్థ్యములను వారు తోడివారికొఱకు నుచితరీతి నుపయోగింపుచుండుటే భగవంతుని యిష్టము. అదియె వారిధర్మము కావున మన మెల్లఱము మన శక్తిసామర్థ్యములను వంచన సేయక త్రికరణశుద్ధిగా జాతీయసద్ధర్మమున కనుగుణముగా మతధర్మమును గుఱిగానుంచుకొని స్వధర్మమును సేవించుచుఁ బ్రతిఫలమునకున్ముఖముగా నుండుటకుఁ గోరుచు నీ విషయము నింతటితో విరమించుచున్నాను.



శీలం రామదాసు నాయుడుగారు.



మధుర వెంకటస్వామి నాయుడుగారు.




సర్దారు బహద్దూరు నారాయణస్వామి నాయుడుగారు.



జి. సుబ్బారాయుడుగారు.

Blocks by R. Venkiah Bros.

గోదావరి మీఁది వంతెన.



The Bridge on the Godavari near Rajahmundry.

జాతీయ విద్య.

(మ-రా-రా. కోపల్లె హనుమంతరావు. ఎం. ఏ. బి. యల్. గారిచే వ్రాయఁబడినది.)

భారతజాతియొక్క ప్రస్తుతస్థితింగూర్చి పలువురు పలువిధముల భావించుచున్నారు. ఒక తెగవారు ఆంగ్లేయనాగరికతతోడ సమాశ్రయమైనప్పటినుండియు తమోనిద్రయందుండిన ఆర్య మనంబు మేల్కొని క్రొత్తకాంతితోడ వెలుంగుచున్నదను కొనువారు, మరికొందరు పాశ్చాత్య తేజస్సు ఆర్య దేశము నావరించినప్పటినుండియు పురాతన భారత విజ్ఞానము క్షీణించుచు వచ్చి రూపులేకుండ నశింప సిద్ధముగ నున్నదనువారు. ఈ విరుద్ధాభిప్రాయములలో నిజమేదియో నిర్ణయించుట యావశ్యకము.

ప్రథమమున గుర్తింపతగిన యంశము. ఈ ద్వివిధభావములును యదార్థముగ సమకాలికములు గావు. పాశ్చాత్యులు హిందూదేశమున పాదమిడినది మొదలు ఇటీవల కొద్దికాలము క్రిందివరకును నెదురులేక ప్రబలినది మొదటి యభిప్రాయము. అట్లు నిరంకుశముగ ఈ అభిప్రాయము వెలయుటకు కారణములు సులభముగ నూహ్యంబులు. పాశ్చాత్య నాగరికతయందలి ముఖ్య చిహ్నములు, వరుసలుతీరి, తొట్రుపాటు లేని సాహసబలిమియు, సూదిమొనకైన నెడమీయని యధికారనిబంధనయు, ప్రకృతిలోని యంతర్నివాస శక్తులయందు సంపూర్ణరాజ్ఞత్వమునుగ స్పష్టముగ తెలియవచ్చుచుండెను. వీనిని కనుగొనుచు వీనిచే పరాజితులైరనునది హృదయశల్యమైయుండ, వీనికాకరములగు దొరతనమువారియెడ కృతజ్ఞతానురాగపూరితములై, నూతన ఆంగ్లేయవిద్యను కొంచెముగ చవిచూచి ఊరట్లూరుచున్న ఆర్య మనంబులు పాశ్చాత్య నాగరికతయే తమకును, దేశమునకును ముక్తిమార్గమని నిశ్చయించుటలో విచిత్రమేమున్నది. అటులనే ప్రథమమున నెంతయు నిష్కల్మషమై తేజోవంతమైయుండినను ప్రస్తుతము జీర్ణమై, మూఢనమ్మికలమరుగుపడి, కొన్ని దురాచారములకెడమిచ్చిన కారణమున హాస్యాస్పదమై, మితిలేని శతాబ్దముల బానిసత్వదోషమున కళావిహీనమై భారతజీవన సిద్ధాంతమునందు నమ్మకము తగ్గుటయు హేతుకరముగ గనుపట్టవచ్చును. స్థూలప్రపంచమున ఆంగ్లేయులు కనుపరచిన సంపూర్ణ యౌన్నత్యముంబట్టి సర్వవిద్యాపారంగత్యము వారియందు నిరూపించుటయు ఆశ్చర్యముకాదు. కాని ఆంగ్లేయ విద్యను పఠించి ఆంగ్లేయ సంపర్కముగలిగిన వారలలో స్వజాతీయధర్మమందు కేవల నిరాకరణయు, పరజాతీయ ధర్మమందు మూఢ విశ్వాసమును కుదురుటమాత్రము ఎట్టివారికైనను వింతగాఁ జూపట్టక మానదు. ఇంతియగాక పాశ్చాత్యనాగరికతయొక్క లోలోపలి మర్మములన్నియును తెలిసిన తరువాతను దానిసరసను ఆర్యవిజ్ఞాన సుగుణములు కొంతవరకు వెల్లడియగుచుండినను గూడ పైనజెప్పిన రెండవ యభిప్రాయమింకను పండిత జనాదరణీయమగుట ఎంతయు దుర్లభముగనున్నది.

ఇందుకు ప్రబలకారణము జాతీయవిద్య పరహస్తములంబడుటయేయని చెప్పుటకు సంశయము లేదు. లెక్కలేని మహాయుగములు అద్వితీయ విజ్ఞాన సంపత్తితోడ తులతూగినఆర్యజాతి కాలవశమున పరమదౌర్బల్యముననను, అజ్ఞానాంధకారముననను మునిగియున్నట్లు పరదేశీయుల యెదుట ప్రవర్తించుట తటస్థించినపుడు జయోత్సాహులైన ఆంగ్లేయులును

హీనస్థితి యందుండిన తమ ప్రజలకు విద్యాగంధము చేకూర్చుటయే తమవిద్యుక్త ధర్మముగ నెంచిరి. ఇగ్లాండు ఆంగ్లేయాగ్రగణ్యులు ఆర్యవిజ్ఞానము తెలియజాలమిం జేసి పాశ్చాత్యనాగరికతకు పునాది యగుతమ విద్యయే భారతీయులకు సర్వసమ్మతమగునని యూహించిరి. ఆర్యులును దొరతనము వారిచ్చు విద్యను దేహరక్షణవిధానముగ నెంచి స్వీకరించిరి. మొదలున దానియందు గురుభావముంచలేదు. యజమానులును, పోషకులును నగు ఆంగ్లేయులతోడి వ్యవహార సంపర్కమునకు వలయు భాషానైపుణ్యమే ముఖ్యోద్దేశమైయుండెను.

ఇటుల స్వీకరించిన విద్య కొద్దికాలములోనే దేహగతమై మెలమెల్లగ మనోవైఖరినంతయు మార్చివేయు సమర్థతకుం బెరిగెను. బుద్ధి వికాసముబొందిన నాటనుండియు పాశ్చాత్య విజ్ఞానమే మనస్సును నలుగడల నావరించుకొనియుండి సకలభావములను, అనురాగములను తద్రసపూరితములం జేసినది. పిన్నవయస్సున కోమలహృదయములనాటుకొను భావబీజములు జీవితకాలమంతయు మొలకలెత్తుచు చిగుర్చుచుండునుగదా? అటువలెనే భారతపుత్రులందరును పేరునకే భారతీయులై విజాతీయజ్ఞానపక్షపాతులగుటతటస్థించినది. పూర్వజ్ఞానసంపత్తి ఆత్మనుండి జారి బహిర్వేషాచారములలో కొన్నిటియందుమాత్రము నిలచియున్నది. స్వజాతీయధర్మమందు పూర్ణపరాఙ్ముఖత్వముజనించినది. రామకృష్ణుల చరిత్రనైన తెలియని వారలు లెక్కకురాకుండ నున్నారనుటకు సందియములేదు. ఆర్యుల కొకపేరును, చరిత్రయు విజ్ఞానమును నున్నదా యను భావమే సంశయస్థితికి వచ్చినట్లున్నది. అక్కడక్కడ స్వజాత్యభిమానము తారట్లాడుచుండినను స్వధర్మ నిరూపణచేయుట కశక్తతయే దానికి ముఖ్యచిహ్నముగ నేర్పడుచున్నది. పరజాతీయ విజ్ఞానము నలుగడల నావరించియుండు ఈ సమయముననే స్వజ్ఞాన విచక్షణ మిగుల యావశ్యకము. ఇట్టి భేదనిరూపణ జాతీయవిద్యయొక్క ముఖ్యోద్దేశము.

ప్రస్తుతము పాశ్చాత్య పరిజ్ఞానమునకును పురాతన ఆర్యజ్ఞానమునకును గలభేదములు క్లుప్తముగ నిరూపింప యత్నించెదను. నైసర్గిక ప్రపంచమున రాజ్యముచేయు ప్రకృతిశక్తులును, వానిధర్మమును, నిర్మాణమును, వృద్ధిక్రమమును తెలియు విద్య అంతయు నవపాండిత్యపుసొమ్మన ఒప్పుకొనుటకుసంశయమక్కరలేదు. ఇదియే పాశ్చాత్యులకు జడప్రపంచమునందు సర్వ స్వాలంబమునిచ్చి దేహసౌఖ్యమునకు కొరతలేకుండఁజేసినది. ఇదియే మానవబుద్ధి చాతుర్యమునకు గిరిగీయ నొల్లక సర్వవిద్యలను త్రొక్కిచూచు నాసక్తియు, చొరవయు, సామర్థ్యమును ఇచ్చినది. కాని అగోచరమగు ఆత్మశక్తిపూరిత సూక్ష్మప్రపంచమును తెలియుసాధనము నవనాగరికతయందు ముఖ్యాంశముగాదు. పదార్థ ఆచ్ఛాదనము మరుగున జ్యోతిర్మయంబై సర్వసమత్వముం జూపు వెలుంగుం గుర్తింప పాశ్చాత్య విజ్ఞానము జాలదు. ఏవిషయమునుంగూర్చి భారతీయులు "అణోరణీయాన్ మహతోమహీయాన్" అను ఉపనిషద్వాక్యంబులు దిగంతములు ప్రమోయునట్లుల చాటిరో అట్టి మహద్విషయము విశాలమానవజాతియందొరులెవ్వరెరింగినదికాదు. "నతత్ర సూర్యోభాతి న చన్ద్ర తారకం, నేమా విద్యుతోభాన్తమనుభాతి సర్వం, తస్యభాసా సర్వమిదం విభాతి" ఇట్టిపలుకులు ఆత్మస్థైర్యముతోడను స్వానుభవజనిత గంభీరత్వముతోడను పలుకనేర్చిన మనంబులు హిమవన్నగాగ్ర తేజోరాశిమధ్య జ్ఞానసిద్ధింబొందిన ఆర్యమనంబులుమాత్రమే.!! సృష్టి వైచిత్ర్యముంజూచి బెగడొందక, ఇంద్రియగ్రహణప్రపంచమే యథార్థమని మోసపోవక నిర్మ

లజ్ఞాననయనంబున సర్వంబును ఆత్మమయంబుగ నెరుంగుచు, యోగాభ్యాసము చే రాగరసభరితమైన విశ్వరూపంబులోనం గనుంగొను దివ్యసామర్థ్యమీ ఆర్యభూమిం దక్క యొండెడ వెలయలేదు. ఇట్టి ఆర్య విజ్ఞానమును జన్మస్థానమందు పునరుద్ధారణచేయుటయు నవనాగరికతయందలి ముఖ్యాంశములతోడ సమన్వయముం జేయుటయు జాతీయ విద్యయొక్క ప్రథమ ప్రయత్నము. పాశ్చాత్యుల సుగుణపుంజమును గ్రహించుట వర్ణాశ్రమ శిక్షణంబెరిగిన ఆర్యులకు దుస్తరముగాదు. కాని యిటుల నూతనముగ నేర్చుజ్ఞానము పూర్వ సందర్భముతోడ వికటముగా నుండఁజూడవలయును. పాశ్చాత్యజ్ఞాన సాంప్రదాయమునఁబెరిగినవిషయములు వెక్కులుఆర్యసంప్రదాయమున కనంగీకారములగుట నిశ్చయము. అందులో ముఖ్య మీమాంసమయమున చెరుకుతుద వెన్నుబుట్టినట్లు పాశ్చాత్యులజ్ఞానసంపత్తికంతయు జడపదార్థమే విశ్వమునకు మూలాధారమను మూఢ విశ్వాసమొకటి ప్రబలియున్నది. నీవు నేనను భేదమెరుంగని ఆత్మజ్ఞానమే పరమవిద్యయని ఎన్ను ఆర్యసంతతి వారలీ కాలమునకు నవనాగరికతం బడసి పదార్థప్రపంచమే యథార్థమను భ్రాంతింబడుటకన్న నెక్కుడుదురవస్థ యుండదు. పాశ్చాత్యులకును ఇట్టిభ్రాంతి దోషమునకు ఆర్యవిజ్ఞానమే తగుపరిహార మొసంగగలదు.


మరియు నింకను వేర్వేరు విషయముల ఆర్యపాశ్చాత్య విజ్ఞానములకుగల భేదముల వివరింతము. నవనాగరికత భావసమ్మర్దన మెక్కుడుగలది. భావములలో పరస్పర విరుద్ధములు మెండు. ఆర్య విజ్ఞానము వేదాంతార్థమునందు సర్వ సమన్వయముఁ జేయు దానిని దెలిసి, అపస్వర భీతిలేక వర్తించునది.

పాశ్చాత్య సంఘములు అనేక చక్ర సమన్వితమగునిర్జీవయంత్రములు. ప్రతివ్యక్తియు, సముదాయమును చక్రములనుబోలును. ప్రాణసహితములయ్యును జడపదార్థములవలె అట్టిటు గదల సామర్థ్యము లేనివి. సంఘసందోహ బలిమియే ముఖ్యోద్దేశము. వ్యక్తి యొక్క మోక్షముగాదు, ఆర్య సంఘమో ప్రతిమనుజుని ముక్తినిం గోరునది. సర్వధర్మవిదులును సర్వనియామకములును ఈ యుద్దేశము నెరవేర్చునది.

నవనాగరికత యనునది నిరంతర వివిధరావకల్లోలము. జలవిద్యుచ్ఛక్తులును, కృషివాణిజ్యములును తమధ్వనితోడ ఆకాశకుహరము నెల్లపుడును నింపుచుండును. వేగము, నిరంతర శ్రమము, అప్రతిహత స్వాతంత్ర్యము, ఇవియె మానవజీవితమునకు ముఖ్యమైన యంశములు. నెమ్మది, విరామము, మౌనము ; ఈ సుగుణముల కిక్కడ చోటులేదు. క్లుప్తమగు మానవ జన్మ ఒకజీవితకాలము నే యాక్రమించును. ఈ తొందరకిదియే కారణము కావచ్చును.

పాశ్చాత్య విజ్ఞానము పంచేంద్రియ వ్యాప్తము. రాగరసప్రధానము. వాంఛలనునింపి పెంపుజేయునది. విశ్వమును గెలిచి వశీకరణముం జేయ నెంచు గొప్పశక్తివంటిది. భగవంతునికొరకు బహిఃప్రపంచమునుశోధించు మహా పౌరుషముగలది.

ఆర్యవిజ్ఞానము శాంతిరస ప్రధానము. ఇంద్రియ నిగ్రహమున మనోజ్వాల ప్రజ్వలింపఁజేసినది. జ్ఞాననయనంబున విశ్వమంతయు మానస సంకల్పముగ నెరింగినది. భక్తిరసంబున సృష్టియందలి మాధుర్యముం గ్రోలినది. చిత్తశుద్ధిచే ఆత్మజ్ఞానముంబడసి నిశ్చల పరమానందమును గుర్తెరింగినది. ఇట్టిద్వివిధ పరిజ్ఞాన సమాశ్రయము ఆర్యులకును పాశ్చాత్యులకును పరస్పరలాభకరముగునటుల [illegible] సమువర్తియా పరమేశ్వరుండు ప్రసాదించుగాక.—



ఆంధ్రదేశపుగోగణము.

(మ-రా-రా-శ్రీ. దుగ్గిరాల సూర్యప్రకాశరావుపంతులు బి. ఏ గారిచే వ్రాయఁబడినది.)

శీతోష్ణాదిస్థితిని, భూస్థితిని, లభ్యగ్రాసమునుఁబట్టి హిందూదేశమునందలి వేర్వేఱుమండలములలోని పశువుల పరిమాణమును, నాకారమును, నవయవరూపత్వమును మాఱుచుండును. పశువుయొక్క రూపమును, నాకారము, నైజముదానికి దొరకెడు మేఁతనుఁబట్టి నిరూపితములగుట నిశ్చయము. వరియన్నమును, గోన్గూరగాయలనుఁదిని సంతుష్టుఁడయ్యెడు హిందువుఁడు, దన గోసముదాయముగూడఁ దనవలెనే గ్రామపొలిమేరలలోను, సమీపభూములలోను, దొరకెడు మేఁతతో బ్రతికిపర్ధిల్లవలెనని తలపోయుచుండును. దానంజేసి వానికిఁ బచ్చిగడ్డినిగాని, యెండుమేఁతనుగాని, ప్రత్యేకముగ సిద్ధముఁజేయవలెనని మనవారు సామాన్యముగఁదలపోయరు. వారికి ధాన్యమునొసఁగెడు మొలకలే,దమ పశువులకును గడ్డిగ నుపయోగింపఁబడును. పట్టణములలోను, పల్లెలలోను, నిత్యము పశువుల నూరి వెలుపలకు మేఁతకుఁదోలుదురు. ఎండకాలమున నవి ధూళిని నాకవలెగాని మేఁతయనునది పెక్కుచోట్ల నిపుడుమచ్చునకైనఁ గానరాకున్నది. ఇలువెడలినప్పటివలెనే మఱలనింటికి నోటికడుపులతోడ నవి వచ్చినప్పుడు, జీవములను నిలుపుటకు, వానికి యజమానులు వేయునందెడుగడ్డియో గడ్డిచెత్తయోదక్క, జిట్టును, గుగ్గిళ్ళను, నూటికి 95 పశువులెన్నఁడు నెఱుఁగవు.

దక్షిణహిందూస్థానమునఁ బశువులను పెక్కుచోట్లఁ బెంచుదురు. కావున నచటి పశువులను సొమ్ములనుట యన్వర్థనామధేయము. వీనిలో గ్రామములందు సామాన్యముగఁ గానఁబడునవి సంకరజాతి వగుటవలన నిస్సారములును, నిరుపయోగములునై, కడుతేలిక కాడినిఁగట్టినను లాగలేకుండుటవలన, వానికిఁ బెట్టెడు మేఁత యజమానునకు దండుగయనక తీరదు. శివునకు వాహనమైన నంది వృషగణములలోని దగుటవలన, వానికిఁ బవిత్రతగల్గి, యవి యసమర్థములైనను, నిరుపయోగములైనను, హిందువులు వృషభముల నామరణాంతముఁ బోషింతురుఁగాని, సామాన్యముగ మాంసముకొఱకు వధింపనొల్లరు. స్మార్తప్రమాణమును జేయువాఁడు గోహత్యనుఁజేసిన పాతకమునఁ బోదునని చెప్పుటవలన, వానిపట్ల వారికెట్టి గౌరవముకలదో మనము గ్రహింపవచ్చును. "చతుస్సాగరపర్యంతం గోబ్రాహ్మణేభ్యః శుభంభవతు" ను ప్రార్థనతో ద్విజులు సంధ్యావందనమును నిత్యము ముగించుటవలనఁ దమ క్షేమము గోవులపై నాధారమై యున్నదని హిందువులు జిరకాలమునుండి నమ్మియున్నారు.

ఇతరవృత్తుల కవకాశములేక, నూటికి 90 మంది వ్యవసాయమువలన జీవింపవలసిన దేశమునందుఁ బశువులకుఁ బ్రాముఖ్యతగల్గుటయు నవి ప్రతిగృహమునం దావశ్యకములగుటయు వింతకాదు. వంటకట్టెలు దొరకక నిత్యపచనమునకుఁ బెక్కుండ్రకు నెండుపిడుకలాధారములగుచున్నవి. అనేక గ్రామములలో, శవదహనమునకుఁ బిడుకలే యుపయోగింపఁబడును. భూమినిదున్నుటకును, జాళుల నేర్పరచుటకును, నాకుమడులఁజల్లుటకును, నీటిమోటలను లాగుటకును, పొలములకు నీటినిబెట్టుటకును, పండినపంటను గోసినవెనుక, పొలములోని పంటలను గళ్ళమునకుఁ జేర్చి త్రొక్కించుటకును, ధాన్యమునంగడికిఁ గొనిపోవుటకును, నెద్దులేగావలయును. కావున సేవ్యగాని భుక్తియు ముక్తియు నీదేశమునందు వానిపశుసముదాయముపై నాధారములైయున్నవి. ఒకరయితుయొక్క స్థితిగతులు, వానిపశుసంఖ్యను, వానినాగళ్ళనుబట్టియు నిరూపింపఁబడుచున్నవి. నూఱుకాడుల రయితనియు,నిన్నూఱుకాడుల రయితనియుఁ జెప్పఁబడువాఁడు ధనికుఁడనియు, మోతుబరియనియుఁ దెనుఁగుదేశమునఁ బ్రసిద్ధి గాంచుచున్నాఁడు.

"యజ్ఞసాధనభూతాయా విశ్వస్యాఘప్రణాశినీ విశ్వరూపధరో దేవః ప్రీయతామనయా గవా"!

యని వివాహకాలమునఁ జదువఁబడు మంత్రమువలన, వివాహకాలమున, వరునకీయఁబడుదానములలో గోదానము శ్రేష్ఠముగఁ జెప్పఁబడినది. శ్రాద్ధకర్మలలో భూదానగోదానములు,వృషోత్సర్జనము మహాత్కార్యములుగ నెన్నఁబడుచున్నవి. అట్టి వృషభములు మందలలో దిరుగుచు మంచివంగసముల నిలుపుటకు హేతుభూతములగుచున్నవి.

దక్షిణహిందూస్థానము బశువులకుఁ బ్రసిద్ధిఁ జెందినది. ఇచటి పశుసముదాయములలో ఒంగోలు మైసూరువంగసములు వాసికెక్కినవి. ఒంగోలు పశువులను నెల్లూరుపశువులని కూడఁ బిలుతురు. రమ్యదేహములును, నతిశయోపయోగమును, నున్నతపరిమాణమునుగలిగి, వశంవదములై ఘనభారవాహములగుటవలన, నెల్లూరు పశువులు తెనుగు దేశమున జనాదరణీయములయ్యెను.

వానిని(గూర్చి ముందు(బ్రశంసింతము. నెల్లూరుమండలపు టుత్తర భాగములు కృష్ణాగోదావరీ మండల విభజన సమయమున నూత్న గుంటూరు మండలమునఁ జేర్పఁబడుటవలన, నవి యైదేండ్లకిందట నెల్లూరుమండలమునుండి విడిపోయినవి. ఆభాగములందలి ప్రజలు వ్యవసాయవృత్తివలన జీవించుటకు సదుపాయములు దక్కువగనుండుటవలనను, నొకవేళఁ గొంతవఱకుండిననుదురధికార పీడనమువలన, దమకష్టార్జితము ననుభవించుభాగ్యము వారికిలేక పోవుచుండుటవలనను తొలుతవారామందలను బెంచి వానివిక్రయమువలన జీవించుటకు దొరకొనిరి. దేశమున నెమ్మదిలేకయుండిన నాకాలమున మంచిజాతి పశువు లావశ్యములైనందున, వానిని బెంచి వివిధప్రదేశములకుఁ గొనిపోయి విక్రయించుచు. నామూలమున ధనార్జనమునుజేసి, యుద్యోగీయులబాధను వారు తప్పించుకొనుచుండిరి. పూర్వపుతొందరలణగిపోయి, వ్యవహారములు గుదురు పడినవెనుక, ననుకూలురైన సంసారులెల్లరును మంచిపశువులను సంపాదించి గోధన సంపన్నులను ప్రఖ్యాతి నపేక్షించుటవలన నిపుడు గుంటూరుమండలమునందు మేలైనపశువులు పెక్కుచోట్లఁగానఁబడుచున్నవి. ఒంగవోలుతాలూకాలోని కారుమంచి, నిడమనూరు, పొందూరు, జయవరము, టంగుటూరు కరవాది, గ్రామములందును, గందుకూరుతాలూకాలోని యాలపాలపదము, నెన్నూపాడు గ్రామములలోను, మూసీనదియొడ్డుననున్న పల్లెల యందు నిప్పుడు శ్రేష్ఠతరములైన పశువులుదొరుకగలవు. ఆజాతిపశువులే గుంటూరుమండలమందలి వినుకొండ, నరసారావుపేట తాలూకాలలోఁగూడఁ గాననగును. ఇవియన్నియు మెరకతాలూకాలు.

దేశముయొక్క వివిధభాగములందు రయితులు పశువులను మేపువిధ మచటగల గడ్డిబయళులపై నాధారమైయున్నది. వరిపంటఁగల పల్లపు ప్రదేశములలోఁ గొంత మెరకభూమిని గోభూమిగ విడిచిపెట్టుట నీదేశమున వాడుకయైయుండెను. భాద్రపదాశ్వయుజ మాసములందు పల్లపునాటుపశువులు విస్తీర్ణములగు మైదానములకు, నడవిమేతగల పశ్చిమభాగములకు మేతకుఁదోలుదురు. నివాసగ్రామములందు మేతచాలకుండిన పక్షమున, కార్తిక మార్గశీర్ష మాసములందుఁ బనిలోనున్న పశువులనుగూడ నప్పుడప్పుడు పైచోటులకు మేతకంపుదురు. గోదావరీమండలమందువలెనే, నెల్లూరుగుంటూరు మండలములందును, రయితులు గుమికూడి తమపశువులను బెద్దమందలుగఁజేర్చి మేతకుఁదోలుట వాడుకయైయున్నది. పశువులనడవికిఁదోలుటకు ముందచట గడ్డి బీడులను గుత్తగైకొని, పశుస్వాములు దామస్వయముగ మేపుకొనుట కేర్పాటులేక తమ మందలలోని పశువులకుఁ దలకింత యని, బీడులయజమానులకు సుంకమును చెల్లించుపద్ధతిని వారిచేత మేపించుట కేర్పాటునో చేసుకొందురు. కార్తిక మాసమునందు వాన లనుకూలములుగ నున్నయెడల, వరిపొలములు మార్గశీర్ష పుష్య మాసములందు గోతలగునంతదాక, పశువులమందలచట నుంచఁబడును. అప్పటినుండి పల్లపునాటనే మేత వానికి దొరకగలదు. అడవిమేతయుఁ బశువుకెల్లప్పుడును లభ్యముకాదు. ఆశ్వయుజమున బెద్దవానలుగురిసి బయళులలో గడ్డిపట్ట నారంభించినపిమ్మట దానిని పశువులు ద్రొక్కకుండ, నొకటిరెండు మాసములందు గడ్డిని బాగుగ నెదుగనిత్తురు. అప్పుడు కాడి పశువులను గొన్నిటిని వానిలోనికి మేతకువదలి, యితరపశువుల మేతకొఱకు మఱికొన్ని బయళుల నాఁకట్టియుంతురు. పౌష్యమాసమున జొన్నపంట కోతకురావేగమే, జాడనబడు వెన్ను వేయని లేతమొలకలనూడఁబెరికి వానితో నెద్దులమేపుదురు. సామాన్యముగ వ్యవసాయపుచేల మధ్య మేతకుఁ గొంతభూమిని బీడుగవదలి, యందెజ్జు, తెల్ల కసిందను నాటుదురు.

ఈచొప్పున పదిపంద్రెండేండ్లుభూమి గడ్డిబీడుగనున్న వెనుకనందలి చెట్లనునఱికి దానిని వ్యవసాయోపయోగముగఁ గావింతురు. చెట్లనీడల గడ్డి బాగుగ నెదుగును: ఆచెట్లకాయలుగూడ బశువులకు మంచిమేతయగును. ప్రతిరయితున కిట్టి పచ్చికభూమి ప్రత్యేకముగనుండుటవలన నాతఁడందు దనదుక్కి యెద్దులను, లేదూడలను, బాడియావులను మేపుకొనును. ఎఱ్ఱచెక్కు, నల్లపండలిగల మెఱకభూములలోఁ బచ్చజొన్నలు, తెల్లజొన్నలు మరియు నపరములు బండెడుచోట్ల శ్రేష్ఠములగు పశువులు లభ్యములగును. అనుకూలస్థితియందున్న, కర్షకులు, ముద్దులుగులుకు తమ పశువుసంతతిని చూచి గర్వపడుచు నానందముతోడఁ గాలము గడుపుదురు.

కోడె, పెయ్యలేదూడలను శ్రద్ధతోఁ బెంచకుండిన పక్షమున మంచి జాతిపశువులు వర్ధిల్లనేరవను సత్యము నొంగవోలుప్రజలుగ్రహియించి యాచొప్పున నడచుకొనుచుండుటవలననే, యచట పశువులకట్టి ప్రఖ్యాతివచ్చినది. లేగదూడలకు దల్లియావులపాలను వారు మూఁడునెలలవరకుఁ బూర్ణముగ విడిచిపెట్టి యప్పటినుండి గడ్డిని స్వల్పముగ గుగ్గిళ్ళను బెట్ట నారంభింతురు. యజమానులు వానిని తమముద్దు బిడ్డలవలెఁ బ్రేమతోఁ బెంచుటను, వారి యిండ్లకడకుఁబోయి చూచినపక్షమునఁ దెలియఁగలదు.

ఈపశుపోషణ వ్యాపారమువలన దానియజమానులకు గలుగుచున్న ధనలాభమును వాని విలువవలన నిరూపింపవచ్చును. గిత్తదూడలు తలకు రు 80 మొదలు రూ 250 లవరకు నిపుడమ్ముడువోవుచున్నవి. ప్రశస్తములైన యీజాతి పశువు లనేకములు దక్షిణ అమెరికాఖండమునందలి బ్రెజీలుదేశమునకు గొంతకాలముక్రిందట నెగుమతిచేయఁబడెను. అదియిచ్చుపాలనుబట్టి మంచి నెల్లూ

రియావు రు80లు మొదలు రు 150 ల వరకు నమ్ముడుపోవును. పచనమునకు రయితులు నువ్వులనూనె నుపయోగింతురు గాన, నావునేతి వ్యాపారమువలనగూడ గోస్వాములకు ధనార్జనమార్గమేర్పడినది. మంచి నెల్లూరియావు దినమున కారుసేర్ల పాలనిచ్చును.

నెల్లూరుమండలపు టెద్దులు మైసూరెద్దులవలెఁ గష్టమునోర్వలేకున్నను, నెమ్మదిగ బలువులను లాగుటకు నుపయోగములగుటచేలన చెన్నపట్టణమున మోటుబండ్లకు వాని నెక్కుడుగ నుపయోగింతురు. ఒకజతయెద్దులు 136 మణుగుల బరువును లాగఁగలవు.

మేజరు గన్ గారీనడుమను రచించిన దక్షిణహిందూస్థానపుగోగణమను గ్రంథమున నీజాతియొక్క లక్షణముల నీక్రిందిరీతిని వర్ణించియున్నారు (ఈవ్యాసముచాలవరకు వారిగ్రంథసహాయ్యముచేతనే వ్రాయబడినది.)

శిరము:- మొగముకోలగను, మూతిసొగసుగను, నెన్నదురువిలముగను, నేత్రము లండాకారముగను, గన్నుల జుట్టుచర్మమర యంగుళమువరకును నల్లగనుండును. చెవులుపొడవులై వ్రాలియుండును. కొమ్ములు గుఱుచయు లావునైయుండును. ఆవులకొమ్ము లెద్దులకొమ్ముకన్న దీర్ఘములై కొంచెము వెనుకకు వ్రాలియుండును.

మెడ: పొట్టిగను, దళముగనుండును.

మూపురము: బాగుగ నెదిగియుండును.

శరీరము: స్థూలమై, పొడవు వెడల్పుగలిగి, కొన్నిటియందుఁ బ్రక్కలను సమమైయుండును. కొన్ని మంచిజాతులకు మూపురమునకు వెనుక, టంగువాఱు 84 అంగుళములు, ఎత్తు 63 అంగుళములుండును.

వీపు: సామాన్యపు పొడవుగలిగి పృష్ఠభాగమువంక నెత్తుగనుండును.

కోశము: వ్రేలాడుచుండును. ఆవులకు గోశస్థానమున నొకమడతకూడ నుండును.

తోక: పొడవై యందముగ నాఁదోఁకగనుండును.

కాళ్లు: బలముగను గొంచెము మోటుగనుండును.

గొరిజలు: పెద్దవియై కొంచెము మెత్తగనుండును.

వర్ణము: నలుపు తెలుపు గలసియుండును. తెలుపు ప్రశస్తముగ నెన్నఁబడును. పూర్వము వానియందు మిశ్రమవర్ణము ప్రాముఖ్యముగనుండెను.

స్వభావమునవి వశ్యములై యుండును.

1867 సంవత్సరమువరకు నెల్లూరుమండలమున బశువులపై తలపన్నును వసూలుచేయుచుండిరి. ఈపశువృద్ధికి వలయు సదుపాయములను మొదలునుండియుఁ జేయుచుండిన దొరతనము వారా సంవత్సరమున నాపన్నును గొట్టివైచి యంతటనుండియుఁ బ్రతిగ్రామ బంజరునందును వ్యవసాయపుభూమిలో 3ం వ వంతుగోభూమిగ నుంచవలయుననియు, నందు గ్రామపశువులన్నియు స్వేచ్ఛగ మేయవచ్చుననియు, దానికదనపు భూమియున్న పక్షమున దాని నొకటి రెండేండ్లకుఁ బెద్దపాటదారునకు గుత్తగ నీయవచ్చుననియుఁ దీర్మానించిరి ఇంకను మంచి పంగసముల నభివృద్ధి నొందించుసంకల్పముతో దొరతనమువారు 1858 సం మొదలు 1871సం వరకు పశుప్రదర్శనముల నేపేట నెల్లూరుమండలమునదప్పక జరుపుచుండిరి. ఆపదునైదేండ్లలో 18000రూప్యములు బహుమానములకొఱకు వెచ్చింపఁబడెను. 1904సం॥న, నాప్రదర్శనము పునరుజ్జీవము గావింపఁబడి కడు జయప్రదముగ జరిగెను. మొత్తమున నప్పుడాఱునందలడెబ్బదిరూప్యములు లెక్కకువచ్చెను. ఒక్కజాతియావు లెద్దులన్ని యేకకాలమున నొకచోట నిండియాలో నెన్నడైన బ్రదర్శనార్థము యుండునాయని మేజరుగన్ గారు సంశయించుచున్నారు. అప్పుడు తేఁబడిన, పడ్డలు గిత్తదూడలు కడు శ్రేష్ఠములైనవి. అప్పటినుండియు నొంగోలు పశుప్రదర్శనము క్రమముగ వర్ధమానముగ జరుగుచున్నది. ద్రవ్యాభావము చేతనైననేమి దొరతనమువారి సహాయములేకనైననేమి, యీప్రదర్శనము నిలిచిపోయినపక్షమున, నదికడు శోచనీయముగనుండుట నిశ్చయము. 1906 సం॥ న, బ్రెజీలుదేశమునుండి, క్రయకులువచ్చి 200 దూడల నామారదేశమునకుఁ గొనిపోయి యచట వానిని వృద్ధి నొందించుచున్నారు. గుంటూరుమండల మంచచ్చు పొడిచిన యాఁబోతులు 45 మొదటఒంగోలు గోప్రదర్శనమునకు వచ్చెను. అవన్నియు గడుమేలైనవి ప్రతిగ్రామమునందును సర్వజన సామాన్యోపయోగము కొఱకొకటి రెండాబోతులు దప్పక యుండి తీరును. వానిని శ్రాద్ధసమయములందు మృతుల బంధువులుగాని, ధనికులగు రయితులుగాని, చందాలపై జానపదులు గ్రయించిగాని, గ్రామములందు వదలుదురు.

ఈపశుసంబంధమున జనులకు గొన్ని మూఢభయములు నమ్మకములున్నవి.

దృష్టిదోషభయముచేతఁ బసుపుగ రయితులు వమమంచి పాలయావులనితరులకుఁ జూపనొల్లరు. లోఁవొడపై నెదురుసుడ్చు వెంట్రుకలనంటి తోకగిల యెద్దున కెసులు గలవందురు. దానివలన యజమానునకు కీడుమూడునని వారికి నమ్మకము. ఇది యావునకుండినయెడల దోషములేదట. వంద్రుకలు, చర్మము, కొమ్ములు, గొరిజలు తెల్లగనున్న యెద్దు బలహీనముగనుండుననియు దానిని గొనరాదనియు వారందురు. నల్లయెద్దునకుఁ బొగరెక్కువ. అదితెల్లకుండినపక్షమున దానినెంతవిలువైనఁ గొనవచ్చును. ఒడలంతట లేడివలె చిన్నచుక్కలు జాలగనుండినపక్షమున నది శ్రేయస్కరము. కొమ్ములనుబట్టియుఁ బసులలక్షణములు నిరూపింపఁబడును

వెనుకకువంగిన కొమ్ములుగలయావు ప్రశస్తముగ నెన్నబడును. ఆవుబేరము నెఱుఁగనివాడు వెనుకకు వ్రాలినకొమ్ములుగలదాని గొనినఁ జాలునను వాడుకకలదు. ముందుకుఁ గొమ్ములు నిగిడి యున్నపక్షమున నది తీవ్రముగానుండును. వంకరగ మెలిపడి యున్న కొమ్ములకాక్షేపణములేదు. లోనగుల్లగనుండి పైకిమచ్చలుగల కొమ్ముల పశువు యజమానునకు హానిదెచ్చును. కొమ్ముకొన తెల్లగనుండుట కీడును సూచించును. క్రయసమయమున నావు చ్చను బోసినయెడల నది శుభసూచకము. పేడనువేయుట యశుభము. ఎద్దులబేర మపుడవి జరుగుట శుభసూచకముకాదు. నాల్గవజత పండ్లవేయనియెద్దుశుభప్రదము. ఆఱుపండ్లనువేసిన యెద్దును గొనినవాఁడేనుఁగును గొనఁజాలినంత ధనికుఁడగునని లోకోక్తికలదు. ఏడు మునిపండ్లను వేసిన యెద్దునుగొనినవానికె నేడు కట్లసవారిని సిద్ధము చేయవచ్చుననుసామెతకలదు.

పశువులబేరములలో, క్రయకులు విక్రేతలు బాటింపవలసిన గొన్ని యలిఖితపు కట్టుబాటులుకలవు. ఆనిబంధనలనుల్లంఘించుట యజమానునకు, విక్రయకునకు, నోరులేనిజీవమునకు ననర్థదాయకమని వారు ధృఢముగనమ్ముదురు. వానిలో ముఖ్య నిబంధనల నీ క్రింద నుదాహరింపుచున్నాము.

(1) బేరము కుదిరినవెనుకఁ గ్రయకుఁడు విక్రేతకు నొకబేడకాసును గాని రూప్యమునుగాని బజానాగా నీయవలెను.

(2) మిగతధనమును వెంటనేగాని తరువాత నిర్ణయకాలమునగాని చెల్లింపవలెను.

(3) విక్రేత క్రయకునకుఁ,బ్రత్తివిత్తనములకు మఱలులాభము క్రింద, బావులాకాసునుగానియర్ధరూపాయినిగాని యీయవలెను. ఆ సొమ్ముతోఁ గ్రయికుఁ డాదినమునకుఁ బశువునకు మేతనుగొని వేయవలెను. విక్రేతవద్ద రూప్యమునకు చిల్లరలేకపోవచ్చునని యెంచి, క్రయకుఁడు దప్పకదనతోడ బావులాకాసులను గొని పోవును.

(4) క్రయకుఁడు దనపలుపుతోఁ గ్రొత్తపశువునుగట్ట రాదుగాన నాతఁడెప్పుడును త్రాడును తనతోడ గొనిరాడు.

(5) విక్రేతక్రయకునకు గ్రొత్తపలుపు నీయవలెను. అదిసిద్ధముగలేకుండినయెడల నప్పటికప్పుడొక క్రొత్తత్రాటినల్లుదురు. అప్పటివరకు వాడుకలోనున్న ప్రాతత్రాటినిమాత్ర మీయదగదు.

(6) విక్రేతతానమ్మిన పశువును తానుకొంతదూరము నడిపించి క్రయకున కప్పగించవలయును. అంతట నాతఁడు దానిని దన యింటికిదోడుకొని పోవలయును. అంతటితో వారిరువురకు బేరముసమాప్తమగును. విక్రయపు సమాధానము లెప్పుడును లిఖితరూపమున నుండవు.

గోదావరిజిల్లా పశువులలో శ్రేష్ఠములైనవి, నెల్లూరువిశాఖపట్టణపుమండలములలోనివి. ఆమండలమున బాడిపశువులకు, మోటుదుక్కికి, నావులనెద్దులతో పాడిగేదెలను, దున్నపోతులను సమముగనుపయోగింతురు. పాలుమజ్జిగలను, వెన్ననునేతినిచాలగఁ గావలయునని కోరువారు గేదెలను గొందురు. మండలము ననిపుడు సగముభాగమునకన్న నెక్కువగవరిసేద్యముగనుండుటవలనఁబల్లపుతాలూకాలలో ననేకగ్రామములందు వర్షాకాలమునఁ బశువులునిలుచుటకుఁ దావులేశములేక గ్రామకంఠమనునది నామమాత్రమయ్యెను. ప్రథమసేద్యమునకుఁ జాలినంతగాలువ నీరుదొరకుచుండుటవలనఁ బల్లపు గ్రామములలో నింటిపెరటివరకు నూడుపువ్యవసాయమును సాగించి, తుదకుఁ బశువులతోపాటు మనుష్యులు నిపుడుసమముగసంకటపడుచున్నారు వర్షాకాలమునపశువులకు మేత గరవయినందున, వానిని మండలపు టుత్తరభాగమున చాగలి నా డనఁబడు మెఱకభూములకు మేతకుఁదోలుదురు. చాగలినాఁడుభూములు రాజమహేంద్రవరము పెద్దాపురముతాలూకాలలోనున్నవి. ఈమేతలాభముగోదావరినది కుత్తరపు తాలూకాపశువులకు మాత్రముకలదు. ఉభయగోదావరి మధ్యభాగమగు కోనసీమపశువుల దురవస్థ యవర్ణనీయము. కొబ్బెర, అరటి, పోకతోటలతోనిండియున్న అమలాపురము, నగరముతాలూకాలలోని పశువులు సంవత్సరమునందప్పుడప్పుడు గడ్డినైన నెఱుఁగక గొబ్బెర, యరటిమట్టలనుదిని బ్రతుకవలసినదినములుండును. పశువులకు సంరక్షణాది విధములచటను, నెల్లూరు,గుంటూరు మండలముల వానితో సామాన్యము లగుటవలన వానినిగూర్చి మఱల ప్రశంసింపవలసిన యావశ్యకములేదు. ధాన్యపు పంటలవలని లాభమునకాశపడి, రయితులు పోరంబోకు భూములను సహితము దరఖాస్తులపైనఁ గైకొని మాగాణిగ మార్చుటవలన, ధనికులును బీదలును బశువుల మేతమాటను మఱచి, వానిని బుద్ధి పూర్వకముగ బలహీనములను గావించుచున్నారు. దాక్షారామము, పిఠాపురపు సంతలలో లేగదూడలనుగొని విశాఖపట్టణపురయితు లచటి మెఱక భూములలో వానిని శ్రద్ధతోడమేపి, యవి యెద్దులుగానెదిగినపిమ్మట వాని నాతావులకే విక్రయమునకుఁ దెత్తురు. చుట్టును నెలలకొలది యుండెడి ఇవకవలనను బలకరమగు మేతలేమిని, విలువగల యెద్దులు సహితము త్వరలో నిస్సారములగుట సంభవించుచున్నందున, రయితులు తరుచుగ గ్రొత్త దుక్కిటెడ్లను గొనవలసి వచ్చుచున్నది. కాలువ నీటివండలిదక్క చాల భూములకు వేఱుమందగట్టుటలేదు. ఎక్కువపంట నాశించువారు, పేడను, నాముదపు పిండిని వాడుదురు. దీనంజేసి పశుక్షేమమునంతగ గోదావరిరయితులు తలపోయుటలేదని చెప్పవచ్చును. ఎండవానలను సమముగ భరింపఁగల్గిన దున్నపోతుల విషయమున

నైన గొంతశ్రద్ధను వహించుటవారికి విధియైయున్నది. పొలములలోఁ గలుపుడీయునపుడు గట్లపైన వ్యర్థముగఁ బారవేయఁబడుతుంగగడ్డి నావులుదినకున్నను, గేదెలు దున్నపోతులు తినఁగలవు. దీనిరహస్యమును చాలమంది రయితులెఱుఁగరు. ఆగడ్డివానికి మేలైన యాహారము.

కొన్ని సంవత్సరముల క్రిందటివఱకు గోదావరిజిల్లాలోని మాగాణిభూములలో కోఁతలు ముగిసిన వెనుక పశువుల మేఁతకు నుపయోగముగ జనుమును బెంచుచుండిరి. పట్టిగడ్డికన్న నది యారోగ్యకరమును బలప్రదమును అగుటవలన, చిట్టును గుగ్గిళ్లు నెఱుఁగనిపశువులు సంవత్సరమునందుఁ గొన్ని దినములయినను దానిని దినుచుండెను. రెండవపంటకు దొరతనమువారు కాలువనీటి నిచ్చుట కేర్పాటు చేసినవెనుక, దాళువాపంట విస్తీర్ణమై, తుదకు జనుము పెసలు మినుములు మొదలగు పయిరుదినుసులు పెరిఁగెడి భూములలో వరిపంటయే వ్యాప్తమై పశువులక్షేమము భూస్వాముల మనసునఁబట్టదయ్యె. గోదావరివరదలును క్రమక్రమముగ సవ్యముగ నుండక పోవుటవలనను, రెండవపంటకుఁ గావలసిననీటిని మునుపటివలెఁ గోరినవారికెల్లఁ దప్పక ఈయఁజాలమని దొరతనమువారు ప్రచురించుచున్నారు. రెండవపంట విస్తీర్ణత యిప్పుడు మరల తగ్గనారంభించినది. ఈ కారణమునైనను రయితులు తమపొలములలో గోగ్రాసమున కుపయుక్తములయిన పైరులను మరలఁ బెంచనారంభింతురని నమ్మెదను.

గంజాము మండలమునందుగల పశువులను గుఱించి సంగ్రహముగ నిట వివరింపనగును. గుంటూరెద్దులు, పర్లాకిమిడి దున్నపోతులు, అచ్చటఁ బేరువడసినవి. గంజాము మండలపుటుత్తరభాగమునందు విస్తీర్ణములగు గడ్డిమేఁతబయళ్లున్నందున నచట బండి యెద్దులను బెంచుదురు. అవి యవయవసౌష్ఠవమును గలిగి చుఱుకుగఁ బనిచేయును. గుంటూరెద్దులలక్షణము లీక్రిందివిధమున వర్ణింపఁబడినవి.

తలచిన్నదై, మొగము సమమై, నెన్నుదురు విశాలమై, కన్నులయందు చాకచక్యము కానఁబడును. కొమ్ములు పొడవును పొట్టియునుగాక ముందునకు వెనుకకు వంగియుండును. శరీరము చతురశ్రమై బింకముగలిగి, చక్కనిపక్కలను, బలమగుతొడలను గలిగియుండును. కోశముదేహము నంటియుండును. గంగడోలు పలుచనై ఱొమ్మెముకవఱకునుండును. తోఁక గుదికాలు నంటుచు, కొరడావలె సొగసుగనుండి, చివర కుచ్చువంటి వెండ్రుకలతోనుండును. పాదములందములై గట్టిగను బలముగనుండును. దేహమునందు ధూసరవర్ణము, ఇతరవర్ణములును కానవగును. మూపురమునకు వెనుక నివి 42 మొదలు 46 అంగుళములవఱకును ఎత్తుగల్గియుండును. ఈజాతియెద్దులను గొనువారు వానిసుడులను బరీక్షింతురు. వీఁపు మధ్యమందు తామరసుడిగలపశువును గొనినవాఁడు పశుధనసమృద్ధిగలవాఁడగును. ఱొమ్మునకొక ప్రక్కమాత్రము వెండ్రుకల వరుసయున్నపక్షమున నది యశుభసూచకము. దానివలన యజమానున కప్పటివఱకు నింటగలపశువులు విధ్వంసమగును. అవి యిరుప్రక్కలనుండుట శ్రేయస్కరము. బాసికపుసుడి నెన్నుదుటఁ గలయెద్దును గొనినవాఁడు విధురుఁడయినను, అవివాహితుఁ డయినను, శీఘ్రముగ గృహస్థుఁడగును. గోపురముసుడి మేలొసఁగును. నీడసుడి మూత్రద్వారసమీపమునునుండును. అది కులమును భస్మమునైనఁ గావించును. లేదా నదివలె పొంగించును. ఈసుడి యుభయలక్షణములు గలిగియుండుటవలన నట్టియెద్దును సామాన్యముగ నెవ్వరును గొననొల్లరు. రోకలిబండపురుగువంటి సుడి పైప్రక్కను నుండుట మేలు. క్రింది కుండుట కీడు. మెడకొకప్రక్కను గండలోలునకు సమీపముగ నుండెడు లక్ష్మిసుడిగలయెద్దు దొరకుటయరుదు. అది యెక్కువవెలకమ్ముడుపోవును. ముక్కంటిసుడి, పడిమేలుసుడి, విలంగుసుడి, పదసుడి, ఇరంగుపూరణసుడి, నాగిపాదము, తట్టుసుడి, గలపశువులు యజమానుల కనర్థదాయములు.

ఆవులకుఁ దరువాత గేదెలును, ఎద్దులకుఁ దరువాత దున్నపోతులును, ఈదేశపు ప్రజలసౌఖ్యమున కాధారములు. ఉత్తరదేశమునందును, గంజాము గోదావరి ఏలగిరి మలయాళము కన్నడము మండలములందును, గేదెపాలను నెక్కువగ నుపయోగింతురు. మాగాణిసేద్యమునకు దున్నపోతులసమానములు. వానిదేహచ్ఛాయ కాఱునలుపు నుండి బూడిదరంగువఱకునుండును. కొన్నింటికి కొమ్ములు 5, 6 అడుగుల పొడవున నెదుగును. ఉత్తరసర్కారులలో పర్లాకిమిడి దున్నపోతులు ప్రసిద్ధములు. వానిలో, మంద, జిరంగి, పెద్దకిమిడి యను మూఁడుభేదములుకలవు. మందజాతి మన్నెలను కలహాండి సంస్థానమునుండి తెత్తురు. జిరంగి మన్నెలలో కొమ్ములు తోఁకలు పొట్టివైయుండును. అవికష్టమునోర్చి చుఱుకుగఁ బనిసేయఁగలవు. జిరంగి, పర్లాకిమిడి మలియాలలోనిది. పెద్దకిమిడి దున్నపోతులు పరిమాణమునఁ బెద్దవిగను, మంద జిరంగి జాతులకన్న దృఢముగనుండును. అవి యెండకోర్వ లేకున్నను, నెమ్మదిగ జరుగవలసిన బరువుపనికిఁ గడునుపయోగకరములు. వానిని కలహాండి సంస్థానమునుండియు, శ్యామలాపురము (శంబలపురి) మండలమునుండియుఁ దెత్తురను ప్రతీతికలదు. జిరంగి పెద్దకిమిడి గేదెలను వానిస్థానమునుదప్పించి యితరస్థలములకుఁ గొనివచ్చినయెడల, క్రొత్తమేఁతవలన నవి చక్కఁగఁ బాలనీయవు; చిరకాలము బ్రదుకవు. ఈమూఁడుజాతులను గలిపి పొర్లించి సంకరజాతి నొకదానిని బుట్టించుట కచటివారు ప్రయత్నింపకపోవుటచేత నవి తక్కినచోటులఁ గానరావు.

ఆయుర్వేదము.

(ఆయుర్వేద మార్తాండ భిషఙ్మణి పండిత డి. గోపాలాచార్యులు. ఎ. వి. యస్. గారిచే వ్రాయబడినది.)

ఆయుర్వేద మనసెద్దియో, ఎపుడది యుత్పన్నమైనదో, అందుంగల విషయ విశేషంబు లెవ్వియో, అందలి ప్రయోజనంబు లెవ్వియో, ఈమొదలగు విషయములనన్నియు విపులముగఁ దెలిసికొనుట యత్యావశ్యకమై యున్నను ప్రకృతము గ్రంథవిస్తర భీతిచేత కొన్నిటిని మాత్రము సంక్షేపముగ వ్రాయుచున్నాఁడను.

ఆయుర్వేద శబ్దనిరుక్తి.

ఆయుః వేదః అను రెండుపదముల చేనిమిడియుండు "ఆయుర్వేదః" అను సమస్తపదమునకు "ఆయుఃవిందతి వేత్తివా ఆయుర్వేదః" అనువ్యుత్పత్తిచేత ఆయువునుఁ అనగా,

"శరీరేంద్రియ సత్వాత్మ సంయోగాధారిజీవితం।
నిత్యగశ్చాను బంధశ్చ సంయోగాయురుచ్యతే"

అను ప్రమాణంబు ననుసరించి శరీర, ఇంద్రియ, సత్వ, ఆత్మలు, ఒకటిగఁ జేరియుండుటయె ఆయువు) పొందుట, దెలిసికొనుటయె ఆయుర్వేదమని దెలియుచున్నది.

ఆయుర్వేదమునకు ప్రాచీనత.

"ఋగ్వేద స్యాయుర్వేద ఉపవేదః" అనువ్యాసకృతి చరణవ్యూహోక్తిచేతన నాదికాలమున పరమాత్మ ముఖమునుండి వెలువడినట్టియు పలుదేశములయందలి చరిత్రకారులచేత ప్రథమరచనలని ఉద్ఘోషింపఁబడుచున్నట్టియు ఋగ్వేద, యజుర్వేద, సామవేద, అథర్వవేదములనెడి నాలుగువేదములలో మొట్టమొదటిదియగు ఋగ్వేదమునకు ఆయుర్వేదము ఉపవేదమని దెలియుచున్నది.

అనాదియగు ఋగ్వేదమున కుపవేదమగుటచేతను ఋగ్వేద అథర్వ వేదాదులయందు "య. అ. 6. మ 22 సుమిత్రయా న ఆపఓషధయస్సంతు" యజుర్వేదమునను. "త్రిరోన్న అశ్వినాదివ్యాని భేషజా" అని 1-3-4 ఋగ్వేదమునను "సర్వమాయురేతి యఏవం విద్వానుష్ణిహాకురుతే" అనియు వైద్య ప్రతిపాదకములగు శ్రుతులు పెక్కులుగా గానంబడుటచేతను ఈ ఆయుర్వేదముకూడ నతి ప్రాచీన తమ మని యూహింపఁదగియున్నది.

ఆయుర్వేదమున కుపవేదత్వ నిర్ణయము.

మొట్టమొదట మహర్షులు వారి లౌకిక సుఖాపవర్గములకు శ్రుతులన్నిటిని ఋగ్యజుస్సామాథర్వ సంహితలుగ విమర్శించి వివిధ సుఖముల నన్నిటిని బోధించెను. ఎక్కువ తక్కువగనుండు మిగిలిన శ్రుతులలో చికిత్సాద్యారోగ్యభాగములకనుకూలించిన శ్రుతి సముదాయమున కాయుర్వేదమనియు, గానమునకు సంబంధించిన శ్రుతులకు గాంధర్వవేదమనియు, ఈ రీతి ధనుర్వేదాయుర్వేద గాంధర్వ వేదాదులు నాలుగనియు దెలియుచున్నయది. ఈరీతి నాలుగువేదముల యనంతరము సమకూర్చబడిన యాయుర్వేద గాంధర్వ వేద ధనుర్వేద స్థాపత్యవేదములు నాలుగింటికినుపవేదములనియు తదనంతరము లగుజ్యోతిషాద లక్షణ వేదాంగములనియు నామధేయముల ఋషిపుంగవులు వ్యవహరించిరని దెలియవచ్చుచున్నది. అట్లుగాని చో ఋగ్వేదాదులయందు వైద్య ప్రతిపాదకములగు శ్రుతులు లేకపోయి యుండవచ్చును.

అట్టి శ్రుత్యాత్మకమగు నాయుర్వేదము నానుపూర్వికముగ ఋగ్వేదాదులవలె గానరాకున్నను ఋగ్వేదాదులయందు చికిత్సా బోధక శ్రుతులు తఱచుగఁ గానంబడుటచేతను శ్రుత్యాత్మకమగు నాయుర్వేదముకూడ నున్నట్లు లూహింపనగును.

ఆయుర్వేదోపదేశ పరంపర.

తాదృశ శ్రుత్యాత్మకంబగు నాయుర్వేదంబునుపరమాత్మ చతుర్ముఖునకును, చతుర్ముఖుండు దక్షప్రజాపతికిని, దక్షుండు అశ్వినీదేవతలకును, అశ్వినేయులు సహస్రాక్షునకును, ఇంద్రుండు ఆత్రేయులకును, ఆత్రేయులు అగ్నివేశులకును, అగ్నివేశులు భేడజాతూకర్ణ ధన్వంతరి చరక సుశ్రుతుడు మొదలగువార్లకును, కిమ్ ప్రాప్తంబుగనుపదేశించినట్లు పరంపర దెలియుచున్నది

నీయాయుర్వేదము శ్రుత్యాత్మకమగుటచేతను, సర్వజనులకును దెలిసికొనుటలో దుర్ఘటమైన దగుటచేతను, శస్త్రచికిత్స, కాయచికిత్స, రసాయన చికిత్స, మొదలగు చికిత్సలన్నియు పరస్పరముగ సంకలితములుగ నుండుటగని చతుర్ముఖుండు గూఢమగు శ్రుత్యాత్మకమగు నీయాయుర్వేదమును ప్రత్యేక ప్రత్యేకము

లగు శస్త్రచికిత్స, కాయచికిత్స, బాలచికిత్స, నేత్రశ్రోత్రాది చికిత్సాదుల నాచరించుటలో వైద్యులకు నధికమగు సౌకర్యంబు లుండునట్లును సర్వజన సుబోధంబుగ.

1. శల్యతంత్రము. (Surgical treatment.)
2. శాలాక్యతంత్రము. (Eye Diseases &c.)
3. కాయ చికిత్స. (General Diseases.)
4. భూతవిద్య. (Mental Diseases.)
5. కౌమారభృత్యము. (Management of Children.)
6. అగదతన్త్రము. (Texicology)
7. రసాయనతన్త్రము. (Science of Reguvoration.)
8. వాజీకరణతంత్రము. (Science of Aphrodisiacs.)

అను యెనిమిది విధములుగ విభజించి లక్షశ్లోకములు గలిగి వేయి అధ్యాయములుగ నేర్పడిన "బ్రహ్మసంహిత" యను గ్రంథమును వెల్లడిపఱిచినట్లు సుశ్రుతాది గ్రంథములనుండి తెలియవచ్చుటయేగాని ఆయానుపూర్వికమగు గ్రంథముమాత్రము ఈ ప్రాంత్యములం గానరాకున్నది.

శల్యతంత్రాదుల వివరము.

1. శల్యమనంగా:—నానావిధములగు గడ్డి, కొయ్యలు, రాళ్లు, ఇసుక, ఇనుము మొదలగు లోహములు, పెంకులు, ఎముకలు, వెంట్రుకలు, గోళ్లు, మొదలగునవి, శరీరమం దనేక కారణములచే ప్రవేశించి, వివిధ రూపములుగ గలుగంజేయునట్టి బాధలను; చీము మొదలగువానిచే గలుగు బాధలను; సింహాస్యము, కాకముఖము, మొదలగు యంత్రములచేతను, వృద్ధిపత్రము, తీక్ష్ణాగ్రము మొదలగు శస్త్రములచేతను, క్షారము, అగ్ని మొదలగు ఇతర సామగ్రులచేతను, బాధనివారణ రూపములగు చికిత్సలను బోధించు భాగము.

2. శాలాక్యమనంగా:—భుజములకు మీదనుండు చెవులు, ముక్కు, ముఖము, నేత్రములు మొదలగు వానియందు పుట్టిన వ్యాధుల నుశమింపంజేయు చికిత్సలను దెలుపు భాగము.

3. కాయచికిత్సయనంగా:—సర్వ శరీరమందు బుట్టెడు జ్వరము, అతిసారము, రక్తపైత్యము, క్షయము మొదలగు వ్యాధుల ప్రతీకారములను వివరించు భాగము.

4. భూతవిద్య యనంగా:—దేవ, అసుర, గంధర్వ, యక్ష, రక్షః పితృ, పిశాచ, నాగ, గ్రహాదులు మొదలుగాగల దుష్టగ్రహములచే పీడితులయిన వారలయొక్క పీడానివృత్త్యుపాయ చికిత్సలను విభాగముచేయు భాగము.

5. కౌమారభృత్యమనంగా:—బాలుర సంరక్షణ, తల్లుల యను బాలయొక్క దోషాదోషముల విభాగము, పాలచేవచ్చెడి బాలురరోగములు, మొదలగు వానిం దెలుపుచు వాని ప్రతీకారములను వివరించు భాగము.

6. అగదతంత్ర మనంగా:—పాములు, తేళ్లు, సాలెపురుగులు ఎలుకలు మొదలగు వాని విషములు వననాభి, శంఖపాషాణ మొదలగు కందమూల పత్ర ధాతువిషములు, ఆ విషములు గలిగించు దోషములువిభాగములు మొదలగునవి తెలిసికొను నుపాయములను ఆయాదోష ప్రతీకారములను, ప్రత్యేక ప్రత్యేక పదార్థములనుకలుపుటచే గలుగు విషదోషములను, వివరించు భాగము.

7. రసాయన తంత్ర మనంగా:—ముదిమిని పోగొట్టి ఆయుస్సును బుద్ధిని బలమును వృద్ధిపరచి రోగములను నివృత్తి చేయునట్టి ఔషధములను నిరూపించు భాగము.

5. వాజీకరణ తంత్రమనంగా:—అల్పములైన, దోషములచే దుష్టమయిన, క్షీణమయిన రేతస్సుగలవారలకు ఆప్యాయనము, ప్రసాదము ఉపచయము వీనిం గలుగంజేయు నిమిత్తమును, సంతోషమును గలుగంజేయు నిమిత్తమును, ఏర్పడినట్టి ఔషధ భాగము.

ఇటు లెనిమిది విధములుగ విభాగముచేయంబడిన శాస్త్రమందు చికిత్సకు ఎన్నివిధములగు సాధన సామగ్రులగు నంగములావశ్యకములో యవి యన్నియు లోపము లేకుండునట్లు పైనెనిమిది తంత్రములుగ నేర్పాటుచేసి యీరీతి వైద్యశాస్త్రకారులయొక్క సాహాయ్య మపలంబింపకయే, పెక్కు గ్రంథరత్నంబులు ఋషి వారింపవ్యాసుల రచియింపంబడి యున్నయవి.

పై నెనిమిదివిధములగు నంగములతో జేరి చికిత్సా శాస్త్రమునం దనేకగ్రంథములు గానవచ్చుచున్నను, వైదిక కాలమున నార్యులకుంగల జ్ఞానమును దెలియంజేయు శ్రుతుల నేకము లున్నను ప్రకృతమందు శస్త్రచికిత్స కాయచికిత్సాదులను బోధించు శ్రుతులను కొన్నిటిని మాత్ర ముదాహరించుచున్నాండను.

శల్యతంత్ర బోధకశ్రుతులు.

"యజ్ఞస్య శిరోఽచ్ఛిద్యత తేదేవా అశ్వినావబ్రువన్ భిషజౌవైస్థఇదం యజ్ఞస్య శిరః ప్రతిధత్తమితి......తతోవై యజ్ఞస్య శిరః ప్రత్యధత్తాం" యజు. 6-4-9 యజ్ఞ పురుషుని శిరస్సు ఛేదింపంబడినపుడు దేవతలు దేవవైద్యులని విఖ్యాతిగాంచిన యాశ్వినేయులను యజ్ఞపురుషుని శిరస్సును మరల సంధానము చేయుడనినానతిచ్చినచో వారలు వారిశస్త్రక్రియాకౌశలముచే యజ్ఞ పురుషుని శిరస్సును సంధించిరని.

"సద్యోజంఘా మాయసీం విశ్పలాయై"

విశ్పలయను స్త్రీకి కాలువిరిగిపోయినపు డినుముతో జేయ బడినకాలును అర్ధరాత్రికాలమునందె ఆశ్వినేయులు సంధాన ముచేసిరనియు ఋగ్వేదప్రథమాష్టకమున,

"తస్మా అక్షీనాసత్యా విచక్ష ఆధత్తమదస్రాభిష జాధవాక్"

అటులె మరియొకసమయమున కన్నుబోయినవారికి వేరొక టిదియగు కన్నును దెచ్చి యమర్చి యాశ్వినేయులు చికిత్సచేసిరనియు,

శిరస్సంధాన అక్షిసంధాన శ్రుతులచే బోధితములగు విషయములచేత, శాలాక్యతంత్రమందలి శస్త్రికర్మయొక్క నైపుణ్యము బోధించుచున్నది. మరియుజంఘాసంధాన బోధితమగు శ్రుతిచేత శల్యతంత్రసామాన్యమగు శస్త్రికౌశలము తేటపడుచున్నది.

రసాయనతంత్రబోధక శ్రుతి.

"యువంచ్యవానమశ్వినా జరంతం పునర్యువానం చక్రధు శ్శచీభిః" ముదిమితనము ననుభవించుచున్న చ్యవనుడను ఋషిని మీచికిత్సాకుశలతచేతిమరల యౌవనవంతునిగఁజేసిరని నాయాశ్వినేయులతో చెప్పిరనియు దెలియవచ్చుటచేత రసాయనతంత్ర నైపుణ్యము అధికముగఁ గానియాడఁదగియున్నది.

కాయచికిత్సా బోధకశ్రుతులు.

"న త్తంజాతాస్యోష ధే" అధ 1-5-23

రాత్రులయందుఁ బుట్టినపసుపు, గుంటకలగర. పాపర నీలి అనునోయోషధులారా మీరు నాశకీరనునందలి. కిలాసము (బొల్లి) పలితము (తలనెరియుట) పోనడచి మరల స్వాభావికమగు రూపమును గల్గింపుడు.

"త్రిర్నో అశ్వినాదివ్యాని భేషజా ...

త్రిధాతుశ్శర్మ వహతంశుభ స్పతీ. ఋ 1-34-6.

ఓ ఆశ్వినేయులారా! శుభకరంబులగునౌషధుల కధిపతులగు మీరలు దేవలోకభూలోకములయందుఁబుట్టిన యోషధులను మూఁడేసిమార్లు మాకొసంగుఁడు. అట్టి మూఁడువిధముల నౌషధముల చేత వాత, పిత్తశ్లేష్మంబులను మూఁడుధాతువులను సుఖమునొందింపుఁడు. బృహస్పతిపుత్రుండగుశంయుడు అనువానికింగలసౌఖ్యమును నాకుమారునికిం గల్గింపుడు.

"వాత ఆవాతు భేషజం శంభుమయోభునో
హృదే ప్రణ ఆయూంషితారిషత్. ఋ. 8-8-44.

వాయుదేవుండు రోగమును శమింపఁజేయునదియు, హృదయమునకు సుఖమును గల్గించునదియు నగు నౌషధమునిచ్చుగాక. దానంజేసి మాకు అనంతంబగు నాయువువృద్ధి నొందుగాక.

ఇట్లు కిలాసనాశక, త్రిదోషశామక, హృదయ సుఖజనక చికిత్సా విశేషములు కాయచికిత్సయందలి గౌరవ మునుద్ఘోషించుచున్నవి.

ఇటుల వైదికకాలమునందు ఋగ్వేదాదులు శస్త్రిచికిత్స. కాయచికిత్స, ఊర్ధ్వాంగచికిత్సాది బోధకమగు ఆర్యవైద్యశాస్త్రియొక్క అభివృద్ధి నఘోషించుటచేత నార్యులు శస్త్రిచికిత్స, కాయచికిత్స, నేత్రశ్రోత్రాది చికిత్సలయందు నేర్పరులు కారని యెవరుచెప్ప సాహసించెదరు.

ఈరీతి వైదికకాలముననే యెక్కుడు అభివృద్ధిగాంచిన నీయాయుర్వేద చికిత్సలు ఋషి పరంపరగ నభివృద్ధిని బొందుచున్నవనుటకు రెండువేలవత్సరములపుడు విరచితములగు జగద్విఖ్యాత్రిమైన చరక సుశ్రుత వాగ్భటాదిగ్రంథముల యందుంగలరోగనివర్తక రూపముల ఓషధులను వాసిచే జేయంబడు నౌషధములనుగురించియు చిరకాలమునకు పూర్వమె యార్యులు మిక్కిలి గౌరవమును పొందిరనుటయు, ఔషధములచే రోగములను కుదుర్చుటయందు మిక్కిలి నిపుణులనుటయు ఆబాలగోపాలము సుప్రసిద్ధముగ సదర్శనములుగనున్నయవి. మరియు సర్ విలియం హంటర్ అను సుప్రసిద్ధపురాణ చరిత్రకారుడు "భారతీయులాయుర్వేదీయవుషధములయందును ఓషధితత్వ నిరూపణమందునుచిరకాలమునకుఁ బూర్వమె ఖ్యాతిగాంచిరనియు" వెండియు "హిందువులపదార్థతత్వశాస్త్రిమును మనము దానివలన పొందిన యుపకారమును బట్టి చూచినయెడలను, ఉబ్బసరోగములకు నల్లవుమ్మెత్త ఆకుయొక్కపొగను పీల్చుట పక్షవాతి, అజీర్ణవ్యాధులకు ముషిణిని ఉపయోగించుట మొదలగు హిందువుల పురాతనచికిత్సలను ఐరోపాఖండమున వైద్యశాస్త్రిజ్ఞులు నవీనముగ నవలంబించిరనుసంగతిని మనము జ్ఞప్తికి దెచ్చుకొనినయెడల వారి చికిత్సలలో ననేకము లమూల్యగుణములు గలవిగానుండుట స్పష్టమగుచున్నది" అని లండన్ నగరమునందలి కింగ్సు కాలేజిలోనుండు మిస్టర్. జే. యఫ్. రోవె యం. డి. ఎఫ్. ఆర్. అండ్. యల్. ఎస్. అను ఓషధితత్వశాస్త్రిపండితుడును నుడివెను. ఈరీతి పాశ్చాత్యవైద్యవరులు కాయచికిత్సల నుద్దేశించి యుద్ఘోషించుచుండుటచేత నార్యులు అవుషధములచే చికిత్సలను జేయుటలో మిగుల సమర్థులనుట మిక్కిలి పురాతన విషయమైనదగుటచే నాకాయచికిత్సను గురించి ముచ్చటించుట ప్రకృతనుమాని యక్కాలమున వారికింగల శస్త్రిచికిత్సయందలి నేర్పరితనము ఉత్కృష్టత విస్మృతమగుటచే ప్రకృతము లుప్తమైన ఆశస్త్రిచికిత్సను మాత్రమువెల్లడించు నుద్దేశముతో శస్త్రిచికిత్సకు నవశ్యకముగ సంబంధించిన యంత్రములు శస్త్రిములు

క్షారములు, మొదలగు వానిని వానిభేదములును వాని ప్రయోజనములు మొదలగు వానిని సంక్షేపముగ వ్రాయుచున్నాడను.

శస్త్రచికిత్స యెనిమిదివిధములు.

"శస్త్రకర్మాష్టవిధం తద్యథా"

1 ఛేద్యం......నరకతగినది
2 భేద్యం......రెండుగాచీల్పతగినది
3 లేఖ్యం......గీరతగినది
4 వేధ్యం......గుచ్చతగినది
5 ఏష్యం......వెతగతగినది
6 ఆహార్యం....బైటవెడలింపతగినది
7 విస్రావ్యం....స్రవింపచేయతగినది
8 సీవ్యం.......కుట్టదగినది

యని శస్త్రాదులచే చేయఁదగిన కృత్యముల నెనిమిదివిధములుగ సుశ్రుత సూ. అగ్రోపహరణీ యాధ్యాయమున వివరింపఁబడెను.

యంత్రములు.

"యంత్రశతమేకోత్తరం" సుశ్రుత. సూ. అ. 7 అనువాక్యముచేత యంత్రములు నూటినొకటనియు (యంత్రమనగా. అనేక కారణములచే చర్మమున మాంసమున నెముకలలోను గుచ్చుకొని మనస్సును శరీరమును విశేషముగ బాధించెడు శల్యములను (అనగా ఇనుపమేకులు ముళ్లు ఎముకలు సీసపురవలు మొదలగునవి) బయలకి వెడలదీయుటకు సాధనము లైనవి యంత్రములని) అందు.

1	స్వస్తికయంత్రములు	24	మొత్తము 101
2	సందశయంత్రములు	2	
3	తాలయంత్రములు	2	
4	నాడీయంత్రములు	20	
5	శలాకాయంత్రములు	28	
6	ఉపయంత్రములు	25	

ఈరీతి నానూటయొక యంత్రముల నారువిధములగ నాయాచికిత్సల సౌలభ్యముకొఱకు నేర్పరుపఁబడెను.

మఱియు ఆయంత్రములు "తాని ప్రాయశో లౌహాని భవన్తి తత్ప్రతిప్రతిరూప కాని వాతదలాభే" "వ్యాలానాం మృగపక్షిణాం ముఖైర్ముఖాని యంత్రాణి ప్రాయశః సదృశానితస్మాత్సామాన్యా దాగమాదుపదేశా దన్యయన్త్రదర్శనా ద్యుక్తితశ్చకారయేత్" ఆయంత్రములుశాస్త్రప్రకారముగను ఆచారపరంపరగను వ్యాలము మృగములు పక్షులు మొదలగు వానిముఖముల యాకృతినిం బోలినవిగను, ఇనుము మొదలగు లోహములతోగాని వానికి ప్రతిరూపకములగు దంతములు కొయ్యలు మొదలగు వానితోగాని చేయవలెననియు "సమాహితాని యన్త్రాణి ఖరశ్లక్ష్ణముఖానిచ సుదృఢాని సురూపాణి సుగ్రహాణిచ కారయేత్". అనువాక్యముచేత గరుకైన నును పైన ముఖములుగలవిగను బలముగలవిగను చూచుటకందముగను పట్టుకొనుటకు సుఖకరముగను యంత్రములు నిర్మాణము చేయవలెనని దెలియవచ్చుచున్నది.

స్వస్తికాదియంత్రముల ప్రమాణము.

"స్వస్తికాని అష్టాదశాంగుల ప్రమాణాని సింహవ్యాఘ్ర
తరక్షుఇత్యాది...ముఖానిమసూరాకృతిభిః
కీలకైరవబద్ధాని మూలేంకుశవదావృత్తవారా
జ్గాణ్యస్థివినిష్టశల్యోద్ధరణార్థముపదిశత్తి"

స్వస్తికయంత్రములు పదునెనిమిది యంగుళముల పొడుగును, సింహము, ఎలుగుగొడ్డు, చిరుత మొదలగువాని ముఖములంబోలి ముఖములను గలవిగను చిరుసెనగల బద్దలవలెనుండెడి కీళ్లతో బంధింపబడినవిగను మొదళ్లు అంకుశమువలెనె వంగినవిగను నుండవలెను. ఇట్టి ఈయంత్రములను ఎముకలయందు గుచ్చుకొనియున్న ఇనుపమేకులు మొదలగు శల్యములనుం దీయుటకై ఉపయోగించవలెనని తేటపడుచున్నది. స్వస్తికాదియంత్రములవలెనె సందంశయంత్రములారుఅంగుళములు గలవిగను మాంసము,సిరలు, నరములు వీనియందు తగులుకొన్న శల్యములనునాకర్షించుట కుపయోగింపవలెననియుఁ జెప్పంబడెను. నాడీయంత్రము లనేకప్రకారములైనవిగను ఏకముఖ ఉభయముఖములుగలవిగను స్రోతోమార్గములు పట్టినంతటి లావుగలవిగను స్రోతస్సులయందలి గ్రుచ్చుకొనియున్న శల్యములను గ్రహించుటయందును,స్రోతోరోగములను బరీక్షించుటయందును ఆయాకార్యములకు అనుకూలమగు దైర్ఘ్యముగలవిగను నుండవలెనని బోధపడు చున్నవి. తాలయంత్రములు. పనిరెండు అంగుళములు గలవిగను చేపలయొక్క పొలుసులవలె నుండునట్టి కొనలుగలవిగను నిర్మించి చెవులయందలి ముక్కునందలిగల శల్యముల వెలికిదీయుటయందు వినియోగింపవలెననియు గోచరమగు చున్నది.

శలాకాయంత్రములయొక్కయు, ఉపయంత్రములగు దారములు, తంత్రులు, చర్మములు, నారలు బట్టలు క్షారములు మొదలగువానియొక్క పరిమితి మొదలగు వానిని వివరముగఁ జెప్పఁబడెను. మఱియు.

"స్వబుద్ధ్యా చాపివిభజేద్యన్త్రకర్మాణిబుద్ధిమాన్,
అసంఖ్యేయ వికల్పత్వాత్ శల్యానామితి నిశ్చయః"

అనుప్రమాణము ననుసరించి శల్యములస్థితి సంఖ్యాతీతముల గుటచేత ననుభవజ్ఞుండగు బుద్ధిమంతుఁడగు వైద్యుడు, ఆయా సమయోచితములననుసరించి యంత్రకర్మలను నేర్పఱచుకొనవలె నని చెప్పియుండుటచేత, యంత్రములచే గలుగుదోషములు మొదలగునవి రాకుండునటులను యంత్రప్రక్రియలయందు మిక్కిలి సౌలభ్యమును క్రియాకుశలతయును సూచించుచున్నది.

శస్త్రములు.

"వింశతిశ్శస్త్రాణి తద్యథా."

1. మండలాగ్రము, 2, కరపత్రము, 3 వృద్ధిపత్రము, 4. నఖశస్త్రము, 5. ముద్రిక, 6 ఉత్పలపత్రకము, 7. అర్ధధారము, 8. సూచీ; 9. కుశపత్రము, 10 ఆటీముఖము, 11. శరారీముఖము, 12. అంతర్ముఖము, 13. ఆర, 14. వేతసపత్రక, 15. బడిశము, 16. శంకులు, 17. ఏషణి, 18. త్రికూర్చకము, 19. కుఠారిక, 20. వ్రీహిముఖము. ఈరీతిగ సుశ్రుత సూత్ర 8 అధ్యాయమున మండలాగ్రాదిశస్త్రములు యిరువదియని జెప్పంబడెను.

శస్త్రస్వరూపము.

మరియు వాగ్భటమున అవేశస్త్రములు "షడ్వింశతిస్సుకర్మారైర్ఘటితానియథావిధి శస్త్రాణిరోమవాహీని బాహుల్యేనాంగులానిషట్ | సురూపాణిసుధారాణి సుగ్రహాణిచకారయేత్ అకరాలాని సుధ్మాతసుతీక్ష్ణావర్తితే యసి | సమాహితముఖాగ్రాణి నీలాంభోజచ్ఛవీనిచ| నామానుగతరూపాణి సదాసన్నిహితానిచ| స్వమానార్థ చతుర్థాంశఫలాన్యేకైకశోపిచ | ప్రాయోద్విత్రాణియుంజీతతానిస్థానవిశేషతః" అనుప్రమాణములచేత శస్త్రములు యిరువదియారు విధములనియు అవివిధ్యుక్తప్రకారమున బాగుగా కాచఁబడిన మంచిఉక్కుతో సుప్రసిద్ధులగువారిచే జేయబడినవిగను రూపమునందు మిక్కిలి మనోహరముగను మంచిపదును గలవిగను రోమవాహినులుగను పట్టుకొనుటయందు రమ్యముగను వంకరలులేనివిగను చక్కనిముఖములు మొనల్లు గలవిగను నల్లకలువలవలె తళతళయను మెరుగుగలవిగను నాయా పేరులకుతగునాకారములుగలవిగను, వానిప్రమాణములలో సగముగానినాలవవంతుగాని వాడిగలవిగను దైర్ఘ్యముచేత నారంగుళములపాడవుగలవిగను ఒక్కొకరకములో రెండుమూడు గలవిగనుండవలెనని దెలియుచున్నది.

ఇటుల శస్త్రములరీతిని, ఆకృతిని, కాంతిని, కొలత మొదలగువానిని వివరముగ వర్ణింపఁబడేను.

పదునుయొక్కభాగము స్వరూపము పరిమితి.

"తత్రధారాభేదనానాంమాసురీ లేఖనానామర్ధమాసురీ వ్యధనానాం విస్రావణానాంచకౌశికీ ఛేదనానామర్ధకౌశికీతి."

ఛేదనకర్మయందుపయోగించెడు శస్త్రములకుపదునైనకొన చిరుసెనగబద్ద ప్రమాణముగను లేఖనకర్మయందుపయోగించెడు శస్త్రములయొక్క పదునైనకొన చిరుసెనగబద్దలో సగముండవలెననియు, గుచ్చుటకు స్రవింపఁజేయుటకు ననుకూలములగు శస్త్రములయొక్కకొనలు, వెంట్రుకవలె నుండవలెననియు, ఛేదనయోగ్యములగు శస్త్రములయొక్క పదునైనకొన వెంట్రుకలో నర్ధభాగము గలవిగనుండవలెననియు దెలియవచ్చుచున్నది.

పాయనసంస్కారము.

పాయనమనగా, పా, పానె అనుధాతువువలన బోధకమగు నర్థముచేత శస్త్రములను నిప్పులోకాలిచి క్షారద్రవ, తైల ఉదకములయందుంచుట. లేక క్షారద్రవ తైల ఉదకములయందు శస్త్రములనుంచి బాగుగాకాచుట, యని తెలియవచ్చెడు. ఛేదనాదిక్రియలయు జేయునపుడు యాయాయవయవ ప్రదేశములును మాంసాదివస్తువులును ననుసరించి భిన్నభిన్నశస్త్రముల నుపయోగింపవలెననియు నట్లుపయోగించునపుడుశస్త్రములకు "పాయన" అను సంస్కారమును జేయవలెననియు నాపాయన సంస్కారముచేత శస్త్రములకు కరుకుమొదలగుగుణములెగాక, కర్మలయందు విశేషోత్కర్షముకూడ గలుగునని చెప్పఁబడెను.

"తేషాంపాయినాత్రివిధా క్షారోదకతైలేషు తత్రక్షారపాయితంశరశల్యాస్థిచ్ఛేదనేషు ఉదకపాయితం మాంసఛేదన భేదనపాటనేషు తైలపాయితం సిరావ్యధనస్నాయు ఛేదనేషు" క్షారపాయనముచేత బాణములు శల్యములు అస్థి వీనిఛేదనకర్మలయందు సౌకర్యమును ఉదకపాయనముచేత మాంసముయొక్క భేధనమందును పాటనమందును సౌకర్యమనియు తైలపాయనముచేత సిరలయొక్కస్నాయువులయొక్క ఛేదనమునకు హితమనియు, శస్త్రములకు పాయనము మూడువిధములుగ విభజింపఁబడెను.

ఈరీతిగ పాయనసంస్కారముచేయుటచేత శస్త్రములకుంగల దోషములుపోవుటటయెగాక కర్మలయందు సౌకర్యమును నాధునికశస్త్రి వైద్యులాచరించెడు క్రిమిజాలనాశకముకూడ సూచించుచున్నటుల తెలియవచ్చెడి.

ఇరువదివిధములగు శస్త్రములకు కర్మలయందు వినియోగము.

మండలాగ్రకరపత్రములు. ఛేదన లేఖన కర్మలయందును వృద్ధిపత్ర నఖశస్త్ర ముద్రిక ఉత్పలపత్రిక అర్ధధారలు ఛేదనభేదన కర్మలయందును సూచి కుశపత్ర ఆటీముఖ శరారీముఖ అంతర్ముఖ త్రికూర్చకములు స్రవింపఁజేయు కర్మయందును, కుఠారికా వ్రీహిముఖ ఆరావేతసపత్రములు వ్యధనకర్మయందును, బడిశ దంత

శంఖువులు ఆహరణకర్మయందును ఏషణులుఏషణ అనులోమన కర్మలయందును సూచులు కుట్టుటయందును నుపయోగింపవలెనని దేటపడుచున్నది.

ఇట్లు శస్త్రముల యాకృతియు కర్మసౌకర్యమును వాని వినియోగమును విపులముగ వర్ణింపఁబడెను.

శస్త్రకర్మయందునైపుణ్యము.

సుశ్రుత. చికిత్స. అ14

"బద్ధగుదెపరిస్రావిణిచ స్నిగ్ధస్విన్నస్యా భ్యక్తస్యాధోనాభేర్వామత శ్చతురంగులమపహాయరోమరాజ్యా ఉదరం పాటయిత్వా చతురంగుళప్రమాణాని అంత్రాణివినిష్కృత్య నిరీక్ష్యబద్ధగుదస్యఅంత్రప్రతిరోధకరంఅశ్మానం వాలంవాపోహ్య మలజాతంవాతతోమధుసర్పిభ్యామభ్యజ్యఅంత్రాణి యధాస్థానంస్థాపయిత్వాబాహ్యం వ్రణముదరస్యసీవ్యేత్" బద్ధగుదపరిస్రావిణియను నుదరరోగములయందు స్వేద స్నేహాభ్యంజనకర్మలనాచరించిన పిదప రోగియొక్క బొడ్డుకు రోమరాజికిని ఎడమప్రక్కన నాలుగంగుళములు విడిచి పొత్తికడుపుచీల్చి లోననుండెడు అంత్రమును నాలుగంగుళముల పరిమితినిమాత్రము బైటికిలాగి అంత్రమందుప్రతిరోధకముగనుండునట్టి రాళ్ళనుగాని వెండ్రుకలనుగానిచక్కగ దెలిసికొని యనంతరము అంత్రమును ఛేదన పూర్వకముగ రాళ్లను వెండ్రుకలను బైటకుదీసి లేక ప్రతిరోధముగనుండు మలమునుగాని బైటికిదీసి పిదప శస్త్రికర్మవిధులప్రకారము క్షౌళనాదులొనరించి వ్రణహారమగు తేనె నెయ్యితోడనా అంత్రములను చక్కగపూసి మొదటతీయఁబడిన ఆ అంత్రముల స్థలముననే దిరిగియుంచి పుండుతోఁగూడిన చీల్పబడిన ఉదరచర్మమును సూచీశస్త్రముచేత కుట్టివేయవలెను.

ఇదేరీతి పరిస్రావిణియను నుదర రోగమునందుకూడ "శల్యముద్ధృత్యఅంత్రస్రావాన్ సంశోధ్యతచ్ఛిద్రాంత్రంసమాధాయకాలపిపీలికాభిఃదంశయేత్ దష్టేచతాసాం కాయానపహరేత్ నశిరాంసి తతః పూర్వవత్ సీవ్యేత్ సంధానంచయధోక్తంకారయేత్"మీద చెప్పినట్లు అంత్రములను బైటికివెడలించి ఆహారాదులద్వారా లోన ప్రవేశించిన రాళ్లు గోళ్లు మొదలగు శల్యములను బైటికిదీసి చిల్లులుబడి కారుచుండెడిఅంత్రమును చక్కగ శోధనచేసి చిల్లులతోఁగూడిన ఆ అంత్రమును నెప్పటిస్థలమున నుంచి అంత్రమందుగల రంధ్రసామాన్యము కరుచుకొని యుండుటకై నల్లగండుచీమలను దెచ్చి ప్రతిరంధ్రమునకును ఒక్కొకచీమనుకరిపించి యాచీమలు కరచుకొనినతోడనే వాటితలలుగాక మిగతశరీరములను తీసివేయవలెను. అనంతరము బద్ధగుదమందుచెప్పినప్రకారము నుదరమును కుట్టవలెను.

అక్రమప్రసవములయందుశస్త్రకర్మ.

(వాగ్భటము. శారీర. అ 2)

"హస్తపాదశిరోభిర్యోయోనిం భుగ్నః ప్రపద్యతే
పాదేనయోనిమేకేన భుగ్నోన్యేనగుదంచయః।
విష్కంభౌ నామతౌమూఢౌ శస్త్రదారణమర్హతః॥
మండలాంగులిశస్త్రాభ్యాం తత్రకర్మప్రశస్యతే
వృద్ధిపత్రంహితీక్ష్ణాగ్రం నయోనావవచారయేత్."

గర్భాశయమందలి శిశువుయొక్క చేతులు పాదములు శిరస్సువెవ్వేరుకాలములయందుమర్మస్థానముఖమునుపొందుటచేతను, లేక ఒకకాలుమాత్రము నిర్గమనద్వారమునుండి బయలువెడలుటచేతను విష్కంభమను మూఢగర్భసంజ్ఞను పొంది శస్త్రికర్మకు నర్హములైనవసియు అట్టిశస్త్రికర్మ క్రూరమగు వృద్ధిపత్రతీక్ష్ణాగ్రములను శస్త్రములచేత గాక మండలాగ్రమనెడి శస్త్రముచేత శస్త్రికర్మ మాచరింపవలెననియు సూచించుచున్నది.

మరియు "పూర్వంశిరఃకపాలాని దారయిత్వా విశోధయేత్ ।కక్షోరస్తాలుచిబుకే ప్రదేశేన్యతమేతతః।సమాలంబ్యదృఢం కర్షేత్ కుశలోగర్భశంకునా । అభిన్నశిరసంత్వక్షికూటయోర్గండయోరపి."మొదలు శిరస్సంబంధమగు కపాలమును చీల్చిబహిఃప్రదేశమునకుదీసిశోధింపవలెను.పిదపకుశలుడగు వైద్యుడు చంకలు రొమ్ము రొమ్ము గడ్డము మొదలగు ప్రదేశములలో నెద్దానినైనను గర్భశంకువను యంత్రము నుపయోగించి యాయాయవయవములను బైటికిదీసి వేయవలెను.

శిరస్సుఛేదింపనపుడా శిశువుయొక్కయక్షికూటమున గర్భశంకునుఉపయోగించి వెలికి దీయవలెను. మరియు "బాహుంచ్ఛిత్వాంసస క్తస్య వాతాధ్మాతో దరస్యచ। విదార్యకోష్ఠ మంత్రాణి బహిర్వాసంనిరస్యచ।కటీస క్తస్య తద్వచ్చ తత్కపాలాని దారయేత్."భుజశిరస్సు అడ్డుపడి వాతముచే పొట్టఉబ్బి యుండునపుడు బాహువులను దెగనరికి కడుపును పేగులనుచీల్చి వెలికి దీసివేయవలెననియు. పిరుదులు తగులుకొన్నయెడ తొడలనునరికి ఆతుండ్లను పైరీతిగనె వెలికిదీయవలెననియు బోధించుటయేగాక "యద్యద్వాయు వశాదంగం సజ్జేద్గర్భస్యఖండశః।త త్తచ్ఛిత్వాహరేత్సమ్యక్ రక్షేన్నారీంచ యత్నతః"

అక్రమప్రసవములయందు వాతముచే యేయేభాగము నిర్గమనద్వారనిరోధమును చేయునో యాయాభాగమును తునకలుతునకలుగానరికిబైటికి దీసివేసి ప్రయత్నముచే గర్భిణినిసంరక్షింపవలెనని బోధించుచున్నది.

శస్త్రచికిత్సల కనుకూలమగు యంత్రములు శస్త్రములు క్షారములు మొదలుగునవి వివరముగ చెప్పుటచేతను వానివాని

స్వరూపములను భేదములు మొదలగునవి నిరూపించుటచేతను శస్త్రచికిత్సలకు గావలసిన యావశ్యకమగు సామగ్రుల నన్నింటిని శస్త్రకర్మకు పూర్వమె నిలవచేసికొని యుంచవలెనని సుశ్రుత. సూ. 8 అధ్యాయమున బోధించుటచేత నిక్కాలమువారలవలెనె పదార్థములన్నియు నొకతూరి జేర్చియుంచుకొను నటుల తెలియవచ్చుచున్నది. అటుల గ్రహింపబడిన యంత్రశస్త్రాది సామగ్రులను నానావ్యాధి భేదముల చేత నానాశస్త్రములను యంత్రములను నుపయోగింపవలెనని విధులు చూడ వారివారి సంపూర్ణానుభవజ్ఞానగరిమచేత నేర్పాటుచేసినట్లు యూహింపవలసినట్లున్నది.

మరియు పైనుదాహరణముగ గనపరచిన నుదరరోగశస్త్రకర్మను అక్రమ ప్రసవములయందలి శస్త్రకర్మను విచారించిచూడ నిక్కాలపు మత్సరరహితులగు శస్త్రచికిత్సావిశారదులచే గొనియాడబడునట్లున్నవి గాని కేవలహాస్యాస్పదములుగా నున్నట్లు లేవు. మరియు నాశస్త్రచికిత్సలలోగూడ రాచపురుపులు, [illegible], అర్శోరోగము, అంతర్విద్రధులు, నేత్రవ్యాధులు, గళరోగములు మొదలగు వానియందు వారికింగల శస్త్రచికిత్సా నైపుణ్యమును చూడ గడచిన రెండువేల సంవత్సరములకు పూర్వమె నింతటి యంత్రశస్త్రసామగ్రితో చికిత్సాసౌకర్యమునకై యాయంత్రశస్త్రసామగ్ర్యలలో భేదములుకల్పించి తదనుకూలముగ శస్త్రకర్మలుగూడ నెనిమిది విధములని నిర్ణయించి శస్త్రకర్మల నాచరించుచు ప్రపంచమునకు మేలుజేయుచుండుట నిక్కాలపువారలకు మిగుల నాశ్చర్యమనుటకు సందేహమేమియు లేదు.

ఆకులు అలముల చేత మానములను కాపాడుకొనుచుండిరని చరిత్రకారు లుద్ఘోషించు యాయనాగరిక కాలముననె మన ఆర్యులు శస్త్రచికిత్సలయందు యిక్కాలపు శస్త్రచికిత్సలకన్న నున్నతస్థానము నందినట్లు పైవాక్యముల నెరుంగందగు.

మరియు శస్త్రయంత్రాది సామగ్ర్యలచేతను. శస్త్రకర్మలయందలి నిపుణతచేతను కూడికొనియున్న నాయుర్వేదశస్త్రచికిత్సలే లుప్తముగాక క్రమముగ పరంపరలచే లక్ష్యలక్షణములతో నింతకాలమువరకు ననుసరించుచుండి వచ్చినయడల నెంతటి మహోన్నత పదవియందుండుదుమో జెప్పజాల.

మరియు సుశ్రుతసూత్రస్థానమందలి.1.7 18. 20. 21. 22. 23. 24. 25. 26.27. అధ్యాయములను చరకమునచికిత్స 13 వ అధ్యాయమును. వాగ్భటసూత్ర. 26. 27. 28.29. 30. అధ్యాయములను వకతూరిఅయినను చూచిన పురుషుడు ఆర్యులకు శస్త్రచికిత్సయందు ప్రవేశము లేదను బుద్ధిమాలిన్యమును నిశ్చయముగ విడనాడ గలడనిదృఢముగ చెప్పగలను.

[illegible] శస్త్రచికిత్స [illegible] కరములని తలచి [illegible] లుపాలు చేసి మన [illegible].

రసశాస్త్రము, ప్రయోజనము.

మరియు [illegible] అష్టాంగ [illegible] చికిత్సాశాస్త్రమున నిపుణులైనదేగాక రసశాస్త్రమునకూడ సమర్థులైనట్లు నాగార్జునాది మహాసిద్ధులచే విరచితములగు "రసార్ణవ రససిద్ధి మన్థానభైరవరససారము" మొదలగు గ్రంథములవల్ల తాంత్రిక యుగమున మహోన్నత దశయందున్నట్లు పెక్కుచరిత్రముల నుండి వెల్లడియగుచున్నది. ఆ తాంత్రిక వైద్య ప్రతిపాదకమగు గ్రంథములలోని విషయములు కేవలరోగనివృత్త్యుపాయములను బోధించుటయెగాక ప్రాపంచికోపయోగములగు మహదైశ్వర్య ప్రాప్తికి హేతువగు వజ్ర వైడూర్యాది రత్నముల యొక్కయు సువర్ణముయొక్కయు నిర్మాణమును చెప్పుటతో తృప్తినొందక ఐహిక సుఖానుభవానంతరము శాశ్వతమగు పరసుఖమునకుగూడ మార్గదర్శియగు నాపాదరసమునుండియే లోహసిద్ధితోపాటు దేహసిద్ధికూడ కాగలదనియు తద్వారా జీవన్ముక్తియనియు సిద్ధాంతపరచిరి.

రసశాస్త్రవివరణము

రసశాస్త్రము రసఖండ చికిత్సాఖండ రసాయనఖండ మంత్రఖండ వాదఖండములనియైదు విధములుగ విభజింపబడెను. అందు రసఖండము, అభ్రకము-వైక్రాంతము మొదలగు ఖనిజపదార్థములు బంగారు వెండి యినుము మొదలగు లోహములు వజ్రములు వైడూర్యములు ముత్యములు మొదలగురత్నములు వీనియొక్కయుత్పత్తి భేదములు స్వరూపము మొదలగువానిని వర్ణించుచు పైపదార్థములు చికిత్సోపయోగమగునట్లు వానిశుద్ధిమారణసత్వపాతనద్రుతులను నాలుగువిధ పరిణామములను శోధన మారణాదులకా వశ్యకమగు యంత్రములు మూసలు మొదలగు వానిలక్షణములు వానిపరిభాషలను బోధించు భాగము.

చికిత్సాఖండము శోధనమారణ సత్వపాతనద్రుతులచే పరిణామరూపమగు అభ్రక సువర్ణ లోహాదిపదార్థముల చేతను తత్త ద్రోగ నాశకమగుయౌషధముల బోధించుభాగము.

మంత్రఖండము - మంత్రములచే జ్వరాదిరోగ శామకమును, అపస్మారాది, మానసిక రోగనాశకమును బోధించుభాగము.

వాదఖండము - వజ్రములు, వైడూర్యములు, పద్మరాగము మొదలగువానిని నిర్మాణముచేయు విధానమును బంగారు, వెండిని చేయువిధానమును బోధించుభాగము.

రసాయనఖండము - వ్యాధిసామాన్యమును బోనడచి ముదిమి రాకుండునటులౌషధ ప్రయోగములును ఖేచరాది గమనమున కనుకూలమగు ఘుటికా ప్రయోగములను, దేహసిద్ధి, జీవన్ముక్త్యుపాయములను బోధించుభాగము.

ఈరీతి నైదు ఖండములను విస్తరమగు విషయములతో పెక్కుగ్రంథములు వ్రాయబడియున్నవి.

వైవాదఖండ, మంత్రఖండ, రసాయన ఖండములందలి విషయములిక్కాలపువారికి నతిశయోక్తులుగ దోచుచున్నను, ప్రకృతము మనమువినెడి చూచెడి విషయములలోనగు ఫాల్స్ డైమండ్సు జర్మన్ సిల్వర్, కన్నడియన్ గోల్డు, ఆకాశ యానము మొదలగునవి జ్ఞప్తికిదెచ్చుకొనిన వానినతిశయోక్తులని నూహింపజాలరని తలచెదను.

మిగత రసఖండచికిత్సాఖండల విషయమై సర్వజన సామాన్యముగనిర్వివాదాంశమె- ఈరసశాస్త్రవిషయములనుగురించి డాక్టర్. పి. సి. రాయ. గారు వ్రాసిన హిందూకెమిస్ట్రియను పుస్తకమునుచూచిన చక్కగ విశదముగా గలదు.

కాయచికిత్సయొక్క ఔన్నత్యము, క్షైణ్యము.

ఆర్యులు చిరకాలమునకు పూర్వమె, చికిత్సాశాస్త్రమున మిగుల ఖ్యాతిగాంచిరనియు, అనాశ్రితోత్పత్తి గలవారినియు పాశ్చాత్య విద్వద్వైద్యప్రకాండు లనేకులు ఒప్పుకొనిన యభిప్రాయములలో గొన్నిటిని సూచించెదను. "లండన్ కింగ్సు కాలేజిలోనుండు. ఎండి. యఫ్. ఆర్ అండు యల్. యస్. ఉపపదధ్యారులగు ఓ. యఫ్. రోవెదొరవారను ఓషధితత్వశాస్త్రపండితులిట్లు శెలవిచ్చిరి. "ఇప్పటి వైద్యశాస్త్రశాఖలుగానున్న యనేకవిషయములనుగురించి హిందువులాదికాలమందునే యనేకవిధములగు చికిత్సలను ప్రయోగములతో గనిపెట్టిరని గూడ జూపజాలిన హిందువుల నైపుణ్యము వారిశాస్త్రముయొక్క ప్రాచీనతయు, అనాశ్రితోత్పత్తియు దెలుపుచున్నవని నాయభిప్రాయము" మరియు,ప్రొఫెసర్,హోరెస్ హోమన్, విల్సన్, సర్, హంటర్ విలియం. కర్నల్ క్లార్కు-ఐ. యం, యస్, సర్జన్ జనరల్. కలకత్తా. కర్నల్ కింగు. ఐ. యం యస్. సర్జన్ జనరల్.బర్మా. మొదలగు పాశ్చాత్యవైద్యపుంగవులు కూడ స్తుతించుటకు నవకాశమునుబొందిన యాయుర్వేద చికిత్సాశాస్త్రము నితరశిల్పశాస్త్రిదులవలెనే యనేక కారణములచేత క్రమక్రమముగ క్షీణించుచువచ్చెను.

అట్లు క్రమక్రమముగ క్షీణించుచు వచ్చినను చికిత్సాశాస్త్రమనునది నితర తర్కవ్యాకరణాది శాస్త్రములవలెగాక ప్రాణిసామాన్యమునకును నాధార భూతమగు శరీర సంరక్షణ కత్యావశ్యకమైన దగుటచేత లుప్తదశను బొందుచున్నదైనను ఆర్యవిద్యలయందుప్రేమంగల కొందరగు దేశీయులచేతను నాయాకాలములయందలి ప్రభువరులచేతను నాయాకాలమున కొంతకొంత గ్రంథరచనతోడ గాపాడుటచేత నిక్కాలమునకు నిట్టిహీనస్థితితోనైనను చూచుట కవకాశమైనది.

ఆయుర్వేదోజ్జీవనము.

ఈరీతిక్షీణదశలోనున్న యాయుర్వేద చికిత్సాశాస్త్రము శ్రీమన్మహామాతృశ్రీశ్రీశ్రీశ్రీ విక్టోర్యా చక్రవర్తిని గారియొక్కరాజ్యారంభకాలమునుండి శ్రీరాజ్ఞి గారి రాజ్య తంత్రాది ప్రజ్ఞలచేతను నాయాదేశములయందు సంస్కృతవిద్యలభివృద్ధిచేయుటచేతను నాయర్వేదచికిత్సలకాటపట్టై విలసిల్లుచుండెడు కలకత్తా నగర వాస్తవ్యులగు నాయుర్వేద చికిత్సక శిరోమణులని విఖ్యాతిచెందిన శ్రీశ్రీ భిషగ్జకుటామణి కవిరాజద్వారకానాధసెన్ కవిరత్నము, ఆయుర్వేద విశారద కవిరాజ విజయరత్నసేన్ కవిరంజనలవంటి మహనీయులకు మహామహోపాధ్యాయులను రాజకీయ గౌరవబిరుదము లొసగుటచేతను ప్రభుత్వమునకు నాయుర్వేద మంకురితమై నలుదిశల నల్లుకొనుట కవకాశమైనది. బెంగాళ్, హిందూస్థాని మహారాష్ట్రి, ఆంధ్ర కర్నాట,ద్రావిడాది దేశభాషలలో నాయుర్వేదీయ గ్రంథములగుచరక సుశ్రుతాదులు భాషాంతరీకరింపబడుటయేగాక నాంగ్లేయభాషయందుకూడ భాషాంతరీకరింపబడి పెక్కుగ్రంథములు ముద్రితములై యున్నవి.

చిరకాలమునకు పూర్వమునగా. A. D. 400న అరబ్బువారు సుశ్రుతమను విఖ్యాత వైద్యశాస్త్రమును వారి యరబ్బిభాషయందు మున్ముందు పరివర్తనముచేసిరనియు దానినుండి గ్రీకుదేశీయులు వారిస్వభాషకుమార్చుకొనిరనియు మనలకు జెరిత్రలవల్ల దెలియుచున్నటులె యిక్కాలపు శాస్త్రాభిమానులగు మహనీయులు నాయుర్వేదీయ గ్రంథములను వారివారిస్వభాషలలో మార్చుకొనుటచేత కేవలభరతఖండ వాసులకెగాక ఇంగ్లండు మొదలగు దేశీయులుకూడ దెలుసుకొనుటకు అవకాశమైనది.

కలకత్తారాజ్యమున నాయుర్వేదాభివృద్ధి.

ఈవిధముగ నభివృద్ధికివచ్చుచున్న నాయుర్వేదీయ చికిత్సలను. బంగాళాదేశమునందు గతవత్సరమున గీర్తిశేషులైన నాయుర్వేదనిధియనంబరగు మహామహోపాధ్యాయ కవిరాజద్వారకానాధ సెన్ కవిరత్నముగారి సాక్షాద్గురువర్యులునుసర్వతంత్రస్వతంత్రులును చరకచతురాననులని ఖ్యాతిగాంచిన శ్రీగంగాధర కవిరాజులవారు వంగదేశమున నవతరించి చరకసుశ్రుతాదిగ్రంథ

ములకు చక్కనివ్యాఖ్యానములు రచించి దేశమునకు మహోపకారమును చేసినదే గాక శాస్త్రిసామాన్యమునకు వారికింగలయసమాన పాండిత్యముచేతతర్కవ్యాకరణసాంఖ్య ధర్మశాస్త్రములకు కూడ వ్యాఖ్యానములంరచించి శాస్త్రిసామాన్యమును శిష్యులకు బోధించినదెగాక అభిమానశాస్త్రిమగు నాయుర్వేదశాస్త్రిమునునిక్కాలపు ఆయుర్వేద మహోపదేశములకు ఖ్యాతిగాంచిన పైమహామహోపాధ్యాయుల వార్లకును రాజెంద్రకవిరాజ్. మొదలగువార్లకునులక్ష్యలక్షణములుగబోధించుటచేతను వారిశిష్యపరంపరలనుండిబంగాళాదేశమందును నాప్రాంత్యదేశములయందును నాయుర్వేదమువ్యాపించుట కవకాశముగలిగి నున్నతస్థితికి వచ్చుచున్నయది.

బొంబాయిరాజ్యమున నాయుర్వేదాభివృద్ధి.

బొంబాయియందు గడచిన13 సంవత్సరములుగ భారతభూషణ ఆనరెబిల్ డాక్టర్. సర్. బాలచంద్ర కె. టి. యల్. యం. జే. పి, డాక్టర్. దెశముఖ్.యం.డి. డాక్టర్. పో పట్. రాం.యల్ యంయస్.జే.పి. మొదలగువారలచే నొక యాయుర్వేద విద్యాలయము స్థాపింపబడి యందు లక్ష్యలక్షణ పురస్సరముగ నాయుర్వేదమును బోధించుటకు తోడుగ పాశ్చాత్య చికిత్సలయందలి యనాటమీలోనగు భాగములనుకూడ జేర్చి బోధించుటవలన నాయుర్వేదప్రచారము బొంబాయియందునునాప్రాంత్యములయందును వ్యాపించుచున్నది.

మరియు పై యాయుర్వేద విద్యాలయమున నుత్తమ పరిక్షయం దుత్తీర్ణులైన వారిలో కొందరగు స్వదేశ సోదరీమణులు కూడ నుండుటచే నాయుర్వేద ప్రచారమధికముగనున్నదనివేరు చెప్ప నక్కరలేదు.

మరియు నీయాయుర్వేదమును నింక నెక్కుడుగవ్యాపింపచేయవలెనని బద్ధకంకణులైన డాక్టర్ సర్. బాలచంద్ర కే.టీ గార్ల,ఆయర్వేద మహోపాధ్యాయ శంకరదాజి శాస్త్రి పదెగార్లయొక్కయు, ప్రోత్సాహబలముచేతనుబొంబాయినగర సమీపమందు గోదావరీ మహానదికి జన్మస్థానమన దగిన పంచవటీ క్షేత్రమను ప్రసిద్ధిచెందిన నాసికపురమునందు శ్రీశ్రీ శ్రీ దర్భాంగ సంస్థానాధీశులగు హానరేబిల్ రామేశ్వర సింగు మహారాజుల వారియాధిపత్యము క్రిందను శ్రీ శ్రీ శ్రీ బరోడా మహారాజులవారి పరిపోషణమనుసరించిన శ్రీసయాజీ యాయుర్వేద విద్యాపీఠమనునొక మహాసభనుస్థాపించి యాసభాముఖమున నాయాప్రాంత్యములకల యాయుర్వేదవైద్యులకును వైద్యమునకును మిగుల ప్రోత్సాహము చేయుటచేనాయుర్వేద [illegible] శాస్త్రిగారు బొంబాయియందును మద్రాష్ట్రమందును [illegible] కవకాశమైనది.

చెన్నరాజధానియందలి నాయుర్వేదాభివృద్ధి.

చెన్నపురియందు శ్రీ కన్యకా పరమేశ్వరీ సభాసదులు 12 సంవత్సరములకు పూర్వమాయుర్వైద్యశాలను 7 సంవత్సరములకు పూర్వమాయుర్వేదకాలేజీని స్థాపించి తద్వారా రోగార్తులకు రోగపరిహారము జేయుచుటయె గాక పంజాబ్ బెంగాల్ హైదరాబాద్ మైసూరు మలబార్ మొదలగు దూరదేశములనుండి వచ్చి విద్యాభ్యాసము చేయు విద్యార్థులకు విద్యార్థి వేతనములొసగి యాయుర్వేదమును లక్ష్యలక్షణ పూర్వకముగ బోధించుటకు తోడు డాక్టర్. శృంగారవేలు మొదల్యార్, యల్. ఆర్. సి. పి అండు యస్. గార్లయొక్కయు. డాక్టర్ యన్. వెంకటసామినాయుడుగారు, యం బి. సి. యం. గార్లయొక్కయు సాహాయముచేతనాంగ్లేయ చికిత్సయందలి యనాటమీ ఫిజియాలజీ, మిడ్వైఫరి. మెటిరియా మెడిక. హైజిన్. కెమిష్ట్రి. ఫిజిక్సులతోటి కూడ నాయుర్వేద విద్యాదానము చేయించుటచేతను. ఆనరబిల్ జస్టిస్. వి క్రిష్ణసామయ్యర్. బి.ఎ,బి.ఎల్, గార్లు చెన్నపురిలో శాఖాభూతమగు మైలాపూరునందు నాయుర్వేదవైద్యశాల పాఠశాలలను స్థాపించి,చికిత్సాదానవైద్యదానములు చేయుటచేతను చెన్నరాజధానియందు నాయుర్వేదము వ్యాపించి నలుదిశల నల్లుకొనుచున్నది.

కెరళదేశమున నాయుర్వేదాభివృద్ధి.

మళయాళదేశమందలి అనంతశైనము కొచ్చి కొల్లంగోడు మొదలగు సంస్థానాస్థానవైద్య వరులచేతను.నాయా సంస్థానాధిపతులచేతను సెనిదిపత్సరములకు పూర్వము "ఆర్యవైద్యసమాజము" అను నొక వైద్యసభను స్థాపించి దానినుండి విద్యాభ్యాసము చేయువార్లకు సాహాయ్యాదులచే విద్యాదానముచేయుచు సంవత్సరమున కొకతూరి నాప్రాంత్యపత్తనములలో నొకపత్తనమున నావైద్యసామాజికులు చేరి వుత్తీర్ణులగు విద్యార్థులకు త్సాహజనకమగు బహుమానముల నిచ్చుచు వైద్యవరులకు నమితసంతోషమగునట్లు ననేక విషయములనుచర్చించుచు నార్యవైద్యమునభివృద్ధి జేయుచున్నారనుటచేత మళయాళదేశమందు గూడ నాయుర్వేదమభివృద్ధి యగుచున్నది.

కర్ణాటదేశమున నాయుర్వేదాభివృద్ధి.

దక్షిణాపథమందలియార్యవిద్యలకెల్ల ముఖ్యస్థానమని నుతికెక్కిన కర్ణాటరాష్ట్రముకు రాజధానియైన మహీసూరునగరమున శ్రీ శ్రీ కృష్ణరాజఒడయార్ బహద్దర్ జి సి. యస్. ఐ.మహారాజులంగారిచేత నిదివరలో నన్నిశాస్త్రిముల నుద్ధరింపను

ద్దేశించి మహాపాఠశాలను స్థాపించి శాస్త్రసామాన్యముల నభివృద్ధికిదెచ్చినట్టులె యాయుర్వేదమునుకూడ నభివృద్ధిచేసినదెగాక ప్రకృతము తత్పృథక్కముగ నభివృద్ధిజేయదలచి యందుకై యొకయాయుర్వేదకాలేజిని గతవత్సరమునస్థాపించి యందువిద్యార్థులకునాయుర్వేద విద్యాభ్యాసముతోపాటు అనాటమీ ఫిజియాలజివగైరా నాంగ్లేయ చికిత్సాభాగముల బోధించి యందు తీర్ణులైనవారిద్వారావారిరాష్ట్రమునందలి కుగ్రామ సామాన్యమునకూడ నాయుర్వేదచికిత్సాప్రచారమునుం జేయబద్ధకంకణులైన శ్రీమన్మహారాజులవారియడల మనమందరము కృతజ్ఞతగలవారలమైయుండవలెను. ఆయుర్వేదప్రచారమునకు మార్గదాయకులైనశ్రీమన్మహీసూరుమహారాజులంగారివలెనే యాయాసమస్థానాధిపతులుగూడ వారివారి రాజ్యమున నాయుర్వేద కలాశాలవైద్యశాలలు స్థాపించి ప్రచారముచేసినచో నాయుర్వేదమతిశీఘ్రములో సర్వత్రవ్యాపించుననుట కావంతయైనను సందేహముగలదా.

సర్వత్రాయుర్వేదాభివృద్ధి.

మరియు బరోడా జయపూర్ గ్వాలియర్ ఉదయపూర్ కాశ్మీర్. మొదలగురాజ్యములయందు యాయాసంస్థానాధిపతులచేత సంస్కృతవిద్యలన్నియునభివృద్ధిచేయబడుచున్నటులే యీయాయుర్వేద శాస్త్రముమాత్రము విద్యార్థులకు బోధపరిపింపబడుచు కేవలము శాస్త్రమునుమాత్రమభివృద్ధిచేయింపబడుచుండునటుల దెలియవచ్చుచున్నది. ఐనను బరోడామొదలగు రాజ్యాధిపతులు లక్ష్యలక్షణ ప్రధానమగు నీచికిత్సా శాస్త్రమును లక్ష్యమును బోధింపక పోవుట కడుశోచనీయము.

అధికముగనశించిన యాయుర్వేదాంశములు.

చికిత్సాశాస్త్రము కేవల పఠనమాత్రము చేతను కేవలాభ్యాసముమాత్రముచేతనుకూడ, ప్రయోజనము లేని దగుటంజేసియు కేవలమౌషధైకసాధ్య చికిత్సలుమాత్రము కొంతవరకు లక్ష్యలక్షణము లగు పరంపరలు గానవచ్చుచున్నవి. కేవల శస్త్రసాధ్యచికిత్సలకు మాత్రము లక్షణముకొంత దెలిసియున్నను నభ్యాసభాగము కేవలము సుశ్రుతగ్రంథమందలి చరిత్రమాత్రావశిష్టమై యున్నది. మరియు, ప్రత్యేక స్వతంత్రచికిత్సలనిప్రసిద్ధిజెందిన, కన్నులు, చెవులు. ముక్కు,గొంతు, మొదలగు, శాలాక్య చికిత్సలలో లక్షణ జ్ఞానము కొంతయుండిననునభ్యాసపరంపరసుప్రసిద్ధుండగు ఆపిదేహమహారాజుగారితోడ నేగతించినట్లుండుటచేతనుస్వప్నావస్థయందుకూడమనవారికి నేత్రాదిశాలాక్య తంత్ర చికిత్సలు ప్రత్యేక చికిత్సలని గోచరముగాకుండుట యాశ్చర్యముగాదు.

మరియు ప్రసవశాస్త్రశారీరశాస్త్ర విషశాస్త్రాదులన్నియో యాయుర్వేదమున విపులముగనున్నను నయ్యవి ఇక్కాలపువైద్యబ్రువులకాకాశమీమాంసగాదోచుచున్నయవి.

ఓషధితత్వశాస్త్రము గుణపాఠములన్నియో ఆటవిడపుపద్యములబోలి వల్లించుటలో పర్యవసానమగుచున్నవి.

రసశాస్త్రమునందలి యైదుఖండములలోచేరిన ఖనిజపదార్థములు వాని శోధనమారణాదులలో కొంతజ్ఞానమున్నను యంత్రాదినిర్మాణములు వానినుండి రసశోధనాదులు. రసాయననిష్టఘుటికానిర్మాణము వాదఖండమందలి రత్నాదినిర్మాణముమొదలగు ప్రక్రియలు కైవారములను జూపెడు భట్రాజులవాక్యావళులకన్నను నీచస్థితిలో నున్నయవి.

ఆయుర్వేదమహిమ.

చిరకాలమునకు పూర్వము లక్ష్యలక్షణములతో ప్రఖ్యాతినిగాంచిన చికిత్సాశాస్త్రము ప్రకృతము పెక్కువిషయములయందు మనవారికింగలజ్ఞానము లుప్తముగానున్నను కేవలమౌషధసాధ్యవ్యాధులలోగూడ యత్కించిత్ జ్ఞానముగల చికిత్సకులనువారిచే నుపయోగించెడు సామాన్యపు మందులు క్రూరములగు వ్యాధులను నివర్తిచేయుటలో నద్వితీయములనిసుప్రసిద్ధ పాశ్చాత్య వైద్యవరులచేగూడగొని యాడబడుచుండ నాయుర్వేదముయొక్కయు యందలి చికిత్సాతిశయములయొక్కయు మహిమనువర్ణింపజాలను. ఈరీతిచికిత్సాబ్రువులచేత నుపయోగింపబడు మందులయందలి యోషధులకే యిట్టి గౌరవమున్న నార్యవైద్యమునుసాకల్యముగ లక్ష్యలక్షణములతోడ నభ్యసించినచో నూటికొకవ్యాధియైనను విఫలమునొందదనియూహించుటయబ్బురమా.

ఆయుర్వేదమునభివృద్ధిచేయుమార్గములు.


చిరకాలమునకు పూర్వము మిక్కిలి ఖ్యాతిగాంచిన శస్త్రచికిత్సప్రసవచికిత్సమొదలగు చికిత్సలను తిరుగవృద్ధిచేయవలెనన్నచో పరస్పరమాత్సర్యములు విడనాడి పాశ్చాత్త్యులవలెనే గురుముఖమున లక్ష్యలక్షణములుగ యాయుర్వేదచికిత్సలనభ్యసించి మనలకుకేవలమభ్యాసభాగములో లుప్తమై గగనకుసుమములంబోలియున్నశస్త్రాది చికిత్సలన్నిటినిప్రకృత మాయాప్రత్యేకచికిత్సలయందు లక్ష్యలక్షణములచే సుప్రసిద్ధిజెందిన పాశ్చాత్యవైద్యపుంగవుల సాహాయ్యముచే నభ్యసించిన నాయుర్వేదీయ శస్త్రాది చికిత్సాభాగములన్నియు నచిరకాలములో పలనే మహోన్నతస్థితికి దేగల మనుటకు సందేహములేదు.

ఇట్లు పాశ్చాత్య చికిత్సకుల సాహాయ్యముచేనభ్యసించి అంతటితో తృప్తింజెందక ప్రతిక్షణకాలమున యాంగ్లేయ వైద్యవరులు నవీననవీన విషయముల నెట్లు ఊహాలచేగనుగొని

లక్ష్యలక్షణములతో సిద్ధాంతపరచుచుండుగో యటులై "ఆచార్యస్సర్వ చేష్టాసులోకఏవహీధీమతః" అనుశుక్రాచార్యోక్తిని స్మరించుచు మహాజనుల పద్ధతులనవలంబించి నవ నవ విషయముల యందు బుద్ధిని ప్రవేశింపజేసి క్షణకాలమునుకూడ వృథావ్యయము చేయక విద్యార్జనయందాసక్తులుగానుండుట ముఖ్యకర్తవ్యమైనదిగా నెంచుకొని ప్రత్యహముండాముజేయు నభ్యాససంపత్తిచేత సంపాదించిన క్రొత్తక్రొత్త విషయములను ప్రచారపత్రములమూలమున ప్రచురపరచి పలుదేశములయందలి పండితులచర్చకవకాశముంగలుగంజేసి సిద్ధాంతములను గ్రంథరూపముగ నేర్పరచుటయు, విద్యార్థులకు పాఠప్రవచనములచే వెల్లడిపరచుటయు, నత్యావశ్యకముగ జేయుటచే నాయుర్వేదము తిరిగి మహాపదకెక్కిరాగలదని నొక్కి చెప్పవలెనా.

ఆయుర్వేదాభిమానులకు విజ్ఞాపనము.

ఓ భారతీయులారా, యార్యసంతతివార్లమైన మనము మనల దేశకాల, ఆచార, ప్రకృతి, మొదలగువానికి కొంచమైనను విరోధముకాకుండ మనదేశమునొక్క శీతోష్ణస్థితులననుసరించి నిరామయులగు భూజంతువులకు తెనటుక జాయమానకాలము చేత వృద్ధించిన ధర్మార్థకామమోక్షము లనెడు చతుర్విధపురుషార్థములకు సాధనభూతమైన శరీరాలభూతమునకు మహోపకారమగు శాస్త్రీయ చికిత్సాంగములతో గూడియున్న యాయుర్వేదమునభివృద్ధిజేయుటలో తగుసర్వప్రయత్నములు గలవారలై యాయాపట్టణములయందు నాయుర్వేదాభివృద్ధికై స్థాపింపబడియున్న యార్యవైద్యశాలకలాశాలల నభివృద్ధికిం దెచ్చుచు లేనిచోట్ల వైద్యశాలకలాశాలలను స్థాపించుచు శిథిలములగు నాయుర్వేదీయ గ్రంథముల సముద్ధరించుచు సాధ్యమగునంతవరకు నాయాదేశభాషలలో సులభశైలిని గ్రంథములరచించి ప్రచారము జేయుచు మనసోదరీసోదరులకు నీయాయుర్వేదముంగరపి మనయావజ్జీవితకాలము దృఢగాత్రులమై యాయురారోగ్యములతో నుండునటులాశీర్వదించుచుండెడి యాపరాత్పరునియందు కృతజ్ఞతగలవారలమైయుండవలెనని సకలసహృదయవిధేయుడనై విన్నవించుచున్నాడను.


ప్రకృతిమండలము.

(మ-రా-శ్రీ, ఆదిపూడి ప్రభాకరరావు కవిగారిచే వ్రాయఁబడినది)

సీ. శ్రీదమై భేదాపనోదమై కలితవి
నోదమై సంతతామోద మగుచు,
భవ్యమై సుజ్ఞానసేవ్యమై నిగమవా
స్తవ్యమై సజ్జనస్తవ్య మగుచు,
నందమై సచ్చిదానందమై రుచిమూల
కందమై కల్యాణబృంద మగుచు,
లలితమై మాధురీకలితమై ప్రాక్పుణ్య
మిళితమై పీయూషతులిత మగుచు,
గీ. రుచిరమయి సాధుజనసభాప్రచుర మగుచు,
నంద్యమయి సర్వలోకాభివంద్య మగుచు,
వెలయునీపైఁ జెప్పకవిత్వసరణి
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.

సీ. తెల్లనిమబ్బు రాజిల్లనంతంతలై
యరుదెంచుచున్నటితరగలందు,
బడమట రవి గ్రుంకుపట్టున నాకాశ
జానగుసంజకెంజాయలందు,
దూదిపింజలమాడ్కిఁ దోఁచు మొయిళ్ళలో
నిండారుపండువెన్నెలలయందుఁ,
బూలువళ్ళఁ జవుళ్ళ పొల్చు నానాతరు
తతి వెల్గుగిరుల నెత్తములయందు,
గీ. కవిశిఖామణులకుఁ జిత్రకారకులకు
నిర్వచింపంగఁ జిత్రింప నేరనట్టి,
నీమహిమ నివ్వటిల్లెడు నిజముదేవ
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.

సీ. ప్రాభాతవేళ నిద్రలుమేలుకని గూండ్ల
పలుకుపక్షులకలకలములందు,
నిగుడి గుబ్బలులక్రిందికి డిగ్గనుఱికి ఘూ
షించువాహినులవీచికలయందుఁ,
దొలుకరిమెఱుపుతోఁ దిలకింప నందమై
గర్జిల్లుఘనఘనాఘనములందుఁ,
బూదేనెకడుపార భుజియించి మత్తిల్లి
చరియించుభృంగపక్షములయందు.
కవిశిఖామణులకుఁ జిత్రకారకులకు
నిర్వచింపఁజిత్రింప నేరనట్టి
నీమహిమ నివ్వటిల్లెడు నిజము దేవ
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.

సీ. నింగితోనొరసిఘూర్ణిల్లుపరళ్ళతో
కడుభీకరంబైన జడధియేని,
శ్రవణకఠోరమౌ ఝుంఝూనిలములలో
మిగులదివల్గొల్పుగగనమేని,
గాఢాంధకారసంగతమదురములలో
భయము పుట్టించుపర్వతములే
ప్రాణకూటకముకా ప్రాణిలోకములలో
భీత్యావహంబైనపృథ్వియేని,
గీ. కైవసము నేసికొనుబుద్ధి కలుగఁజేసి
పెద్దసేఁతి నరుని నీ విద్దెసుద్ది,
తలమెవర్ణింపగా మహాత్మా మహేశా,
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.

సీ. నవనవలాడునందఁపుఁజివుళ్ళను చూడ
గమగమలాడుపుష్పములు సూడ,
గంటికింపగుచారకాయగుత్తులుసూడ
బాడితేనెలు కారు పండ్లుసూడ,
నెండఁజల్లనినీడ యిచ్చుకొమ్మలుసూడ
శ్రమమాన్పునాకు జొంపములుసూడ,
విశ్రమింపఁగఁబీట వెట్టివేరులుసూడ,
జెలఁగి యూగంగనూడలనుజూడ,
గీ. నీకుమాయెడగల్గు నిర్నిద్రమయిన
మహదుదరదయాసార మహిమ యిట్టి
దనుచుసాటించుచుండు వృక్షనివహంబు
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.

సీ. అంచలుల్ ముకుళించి యర్ఘ్యంబుగొనుమయ్యా
దేవదేవయటంచు ద్విజగణంబు,
విరహమోర్వఁగఁజాలమరు దెవ్వమూదిక్కు
నీవునీవని పద్మినీవ్రజంబు,
మాపాపములమాపి మముగృతార్థులఁజేసి
ప్రోవుప్రోవుమటంచు బుధసమూహ,
మిరులఁగామయ్యమాయెడ కింకయుఁకమాని
కావుకావుమటంచు కాకవితతి,
గీ. దైన్యమునఁ బ్రార్థనము సేయఁదనకరముల
నల్లనల్లనభువియెల్ల నావరించు
భానుమూర్తియనంగ నీబంటు దేవ
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.


The Nawab of Banaganapalli.



The Honorable Sir William Meyer.



గౌరవనీయులగు సర్ విలియం మేయరుగారు.



౫. గౌరవనీయులగు నవాబు సయ్యదు మహమ్మదుగారు.



గౌరవనీయులగు వరదా కామేశ్వరరావు నాయుడుగారు.



గౌరవనీయులగు గుత్తి కేశవపిళ్ళగారు.



గౌరవనీయులగు కృత్తివెంటి పేరరాజు పంతులుగారు.



గౌరవనీయులగు జి. రాఘవరావు పంతులుగారు.

ఆంధ్ర శతకములు.

(మ. రా. రా. శేసానిపల్లి-చెంగయ్య బీ. ఏ. గారిచే వ్రాయఁబడినది.)

ఆంధ్రంబున కావ్యములు పద్య, గద్య, చంపూ కావ్యంబులని త్రివిధములు. శతకములు మొదటి తరగతిలోనివి. ఆంధ్రంబున శతకములు సంస్కృతమును నవలంబించి వ్రాయఁబడినవి. పండితోత్తములలో ననేకులు శతకములు వ్రాయనందునను, వ్రాసిన గ్రంథములలో గ్రంథకర్తల నామములుగాని, గ్రంథరచనకాలములుగాని వివరింపఁబడనందునను, శతకములనుగుఱించి విశేషము వ్రాయుటకలవిగాదు. ఎవరును వ్రాయుటకుఁ బ్రయత్నముచేసియు నుండ లేదు. ఏకధోరణిని నొక్క విషయముం గూర్చి నూఱుపద్యములలో వ్రాయఁబడిన గ్రంథమునకు శతకమని పేరు. శతకములలో సామాన్యముగా నూఱు పద్యములుండుట సహజమయ్యు, కొన్నింటిలో నూటికన్న నెక్కువయు, కొన్నింటిలో తక్కువయును గలవు. వేణుగోపాలశతకము, భళిర కరివేల్పుశతకము వీనిని కడపటిదానికి నుదాహరణంబుగఁ గైకొనఁదగు.

శతకముల రచన యెక్కాలంబున ప్రారంభమైనది దృఢముగాఁ జెప్పుటకు వలనుగాదు. ఇప్పటి రీతిననే కవిత్రయమువారి కాలమునను శతకము లుండెనని నొక్కి వక్కాణింప నాధారములుగలవు. శతకములు నీతి వేదాంతములను బోధింప ననుకూలములగు మార్గములగుటచే, నివి యాదిన జనించి యుండవచ్చును. అప్పుడప్పుడు విషయములయం దభిరుచి తగ్గిన కొలఁది శతకరచన తగ్గుచువచ్చెను. రానురాను గ్రంథకర్తలిట్టి సులభమార్గమున నీతిని బోధించుటఁ దమ గౌరవమునకు భంగమని తలఁచి, గాంభీర్యమైన ప్రబంధములను వ్రాయఁబూనిరి. ఆంధ్రంబున రమారమి 400 శతకములు గలవు. వీనిలో 200 శతకములు కానవచ్చుచున్నవి. వానిలో రమారమి 150 గ్రంథములు ముద్రింపఁబడి ప్రచురింపఁబడి యున్నవి. మిగిలినవి వ్రాతలోనున్నవి.

ప్రతి శతకమునను కానవచ్చు విశేషములేవియని మొదటిపద్య మకుటాంబుగ నుండునదే నామరూపము నవే పద్యములన్నియునుండుట. అనగా, మొదటిది కందరూపమునను న్నన్నియు నట్లేయుండుట. మొదటిపద్యముయొక్క కడపటిచరణమునుగాని, కడపటి భాగమునుగాని ప్రతిపద్యముయొక్క కడపటి చరణముగాగాని, భాగముగాగాని గైకొనుట. సాధారణముగా (1) ఉత్పలమాల, చంపకమాల, మత్తేభ, శార్దూల వృత్తములు (2) సీసము (3) కందము (4) గీతములే శతకములందు వాడఁబడుచుండు. వీనిలో నుత్పల మాలాది నాలుగు వృత్తములే విశేషముగా నుపయోగింపఁబడుచుండు. రెండవది సీసపద్యములు. కందగీతములు కడపటితరగతివి. నీతి వేదాంతాది విషయములను బోధింప ననుకూలములగు మార్గములగుటచే శతకము లీపద్యములలో వ్రాయఁబడుచుండె. మొదటి పద్య ఛందముననే మిగిలిన పద్యములను వ్రాయుటవాడుక కొంతమాఱి యున్నది. జానకీపతి శతకము, జానకీవర, కుమారీ, శ్రీకాళహస్తీశ్వర, మానినీ శతకములు లోనగు కొన్ని గ్రంథములలోనుత్పలమాల చంపకమాలకును, శార్దూల మత్తేభమునకును, భేదమును బాటింపక వాడఁబడియున్నవి. దీనికి కారణ మీవృత్తములకు గణవిషయమున విశేషభేదములేమింజేసియే. ఆధునిక కవియగు శారదాంబయను నొకనారీమణి తన మాధవశతకమునందు పైనాలుగు వృత్తములను భేదము లేక వాడియున్నది. మఱియు కుమారీశతకమునందు మొదటిపద్యపు కడపటిపాదమును తక్కిన పద్యముల కడపటి పాదములలో నుపయోగించి యుండలేదు.

కునూరే యనుమాట కొన్నింటియందు ప్రథమము నను, కొన్నింటియందు మధ్యను, కొన్నింటియందు కడపట నుపయోగింపబడియున్నది. వీని కన్నిటికిని కారణము, శతకములు వ్రాయుటకు నిబంధనలు లేక పోవుటయె. శతకములు నెవరికేదోచినట్లు వారు వ్రాయఁబూనిరి. శతక ప్రారంభములో పీఠికలు వ్రాయుట లేదు. గ్రంథము విషయముతోనే ఆరంభ మగుచున్నది. కొన్నిటిలోమాత్రము గ్రంథకర్త పేరు కడపటి పద్యమున వ్రాయఁబడియున్నది. భద్రాద్రి రామశతకము, లావణ్యశతకములోనగు కొన్నిటిలో తప్ప తక్కినశతకములలో దేవతలు, ప్రాచీనకవులు, గురువులులోనగు వారిస్తోత్రములువ్రాయఁబడియుండలేదు. ధూర్జటికవిప్రణీత మగుశ్రీ కాళహస్తీశ్వర శతకమునందును, రాజా భుజంగరాయవిరచితమగు మార్కండేయ శతకమునందునుతప్ప చిక్కిన శతకాంత్యములలో గద్యలుకానరావు. ఆంధ్రప్రబంధము లందువలెనే, శతకములందును గ్రంథకాలమును దెలుపమి, ఆంధ్రభాషకున్యూనతనుగలిగించుచున్నది. వర్తమానకవులలోఁ గొంద ఱాలోపమును బోగొట్టి తమ గ్రంథములలో గ్రంథరచన కాలమును దెలిపిరనుటకు సంతసింపవలసి యున్నది. అట్టివారు, మండపాక పార్వతీశ్వరకవి (వరాహనరసింహశతకము), జానపాటి కామశాస్త్రి (మానినీ శతకము).

మన మెఱింగినవానిలో మిగుల ప్రాచీన శతకము తిక్కనసోమయాజిచే రచింపఁబడిన శ్రీకృష్ణశతకము. జక్కన తండ్రియైన సిద్ధయ జన్నయమంత్రి, పాలకురికి సోమనాథుడు, ధూర్జటికవి, అయ్యలరాజు రామభద్రుడు, కూచిమంచి తిమ్మకవి, అడిదము సూరన, ఏనుగ లక్ష్మణకవి, పుష్పగిరి తిమ్మన లోనగు కవిశిఖామణులును కొన్ని శతకములను రచించియున్నారు. కూచిమంచి జగ్గకవి, జగపతిరాజు, సత్యవోలు భగవత్కవి, మదినె సుభద్రమ్మ వీర లనేక శతకములు వ్రాసినట్లు తెలియ వచ్చుచున్నది; గాని, వారిగ్రంథములన్నియు దొరుకుట లేదు. ఇక్కాలంబున మహామహోపాధ్యాయబిరుదందిన కొక్కొండ-వేంకటరత్న కవిశిఖామణి, వ్యాసమూర్తి శాస్త్రి, వడ్డాది సుబ్బారాయఁడు, సర్వారాయఁడు, మండపాక పార్వతీశ్వరకవి, జయంతి కామేశ్వరకవి, జానపాటి-కామశాస్త్రి, మఱికొందఱు కవులును కొన్ని శతకములను దోషములులేని మంచి శైలిన రచించియున్నారు. శతకములు వ్రాయుటకు విశేషపాండిత్య మవసరము లేమింజేసియు, విశేషకట్టుబాటులు లేమింజేసియు, పద్యములు వ్రాయఁగల సామాన్య పండితులును శతకములను విస్తారముగా వ్రాసియున్నారు. పట్నవాసములకన్న పల్లెటూళ్లయందే శతకము లధికముగా నభ్యసింపఁబడుచుండు. కష్టదుఃఖములకు లోనైన వారు భగవంతుని యనుగ్రహమును బొందఁగోరి శతకరూపమున వారింబ్రార్థించిరి. భగవంతుని యనుగ్రహమును బడసినవారు తమసంతోషాతిశయము శతకములువ్రాసి వెల్లడిపఱచిరి. రాజానుగ్రహము గోరినవారు స్తోత్రపాఠములచే రాజులను ముఖస్తుతి చేసిరి. రాజనిందఁజేయఁగోరినవారు నట్లే శతకరూపమునఁజేసిరి. నీతివేదాంత బోధకులు, తమ నీతివేదాంతములను శతకరూపముచే నుపదేశించిరి. శృంగారరసమునం దాసక్తిగలవారును పరునియందలితప్పు లెన్నఁగోరిన వారును శతకములచేఁ దమ యభిప్రాయములను వెల్లడి పఱచిరి. ఇట్లు పలుకారణములచే నేర్పడిన శతకములను 6 తరగతులుగ భాగింపవచ్చును. అవియేవియన (1) స్తోత్రము (Devotional) (2) వేదాంతము (Mystic) (3) శృంగారము (Erotic) (4) నీతి (Didactic) (5) నింద(Satirical) (6) వివిధములు (Miscellaneous).

(1) స్తోత్రము:—(Devotional). దాశరథీశతకము, రామతారక, నృసింహ, కాళహస్తీశ్వర,

దేవకీనందన, జానకీవర, మార్కండేయ, మాధవ, శ్రీవేంకటేశ్వర, జయరమారామ, సంజీవరాయ శతకములు. ఇవిముఖ్యములైనవి. వీనియందు భక్తిరసస్ఫూర్తి స్ఫురించుచున్నది.

(2) వేదాంతము (Mystic). ఈ తరగితిశతకము లలో ననేకములు శూద్రులగు యోగులచే రచింపఁ బడినవి. ఇవన్నియు, సర్వజనసోదరభావమును, ఆత్మైకత్వమును బోధించుచున్నవి. వీనిలో ముఖ్యములైనవి;—వేమనపద్యములు, భద్రాద్రి రామశతకము, సిద్ధరామ, మానసబోధ, భాస్కర, చంద్రశేఖర, సంపంగిమన్న, చిత్తశతకములును, సుభాషితరత్నావళి యనునవి. వేమనపద్యములు వేమనయను యోగిచే రచింపఁబడినవి. సులభశైలిని వ్రాయఁబడి వేదాంత నీతులను మనసెక్క చక్కగా బోధించుచున్నది. గ్రామవాసు లీ గ్రంధమును విశేషముగా చదువు చున్నారు. భాస్కరశతకము గంభీరమైన శైలిని వ్రాయఁబడి వేదాంతమును, ప్రపంచోపయోగమగు పెక్కు ముఖ్య విషయములను బోధించుచున్నది. ఈ గ్రంథమునందలి ప్రతిపద్యము నేదో యొక నీతి నుపదేశించుచున్నది. ఈ క్రింది పద్యముల నుదాహరణంబుగఁ గైకొనదగు.

చ. చదువది యెంత కల్గిన రసజ్ఞత యించుక చాలకున్నయ, చ్చదువు నిరర్థకంబ గుణసంపద లెవ్వరు మెచ్చరచ్చటం, బదనుగ మంచికూర నలపాకముఁ జేసిననైన యందు నిం, పొదవిన యుప్పులేక రుచి పుట్టగ నేర్చు నటయ్య భాస్కరా.

చ. వలవదు క్రూరసంగతి యవశ్య మొకప్పుడు చేయఁబడ్డచో, కొలదియె కాని యెక్కువలు గూడవు తమ్ములపాకులోపలం, గలసిన సున్న మించుకయె కాక మరించుక యెక్కువైనచో, నలుగడ చుఱ్ఱు చుఱ్ఱుమని నాలుక పొక్కకయున్నె భాస్కరా.

ఉ. ఊరక సజ్జనుం డొదిగియుండిననైన దురాత్ముకుం ఒకఁ, సా_ా మో్న్తేక ... కాలు సేయుట వానికిత్వా. ఎంబు నూరకట్టకములు చేసిన నైనను బెట్టుసుండగాఁ, జేరచి విం పోఁ గొరుకు చిమ్మటకేమి ఫలంబు భాస్కరా!

ఉ. కట్టడదప్పితాము చెడుకార్యము సేయుచు నుండిరేని దోఁ, బుట్టిన వారికైన ... దుర్మదాంధముం దొట్టినరావణాసురునితో నెడబాసి విభీషణాఖ్యుఁడో, పట్టపు రాముఁ జేరి చిరపట్టము గట్టుకొనండె భాస్కరా.

సుభాషిత రత్నావళియను గ్రంధము సంస్కృతము నందలి భర్తృహరి శతకమునకు భాషాంతరీకరణము. ఇది నీతి శృంగార వైరాగ్యము లనుమూఁడు భాగములుగ విభజింపఁ బడియున్నది. ఏనుగ లక్ష్మణ కవిచే రచింపఁబడినది. సులభమును మనోహరము నగు శైలిని వ్రాయఁబడినది. ఇందు మిగుల నుపయోగకరమగు నీతులుగలవు. గ్రంధవిషయమును దుర్జన పద్ధతి, శౌర్యపద్ధతి, కర్మపద్ధతియను మూఁడుభాగములుగా భాగించియుండుట బహు చమత్కారముగా నున్నది.

(3) నీతి (Didactic) జనసామాన్యమునకో లేక ఎవరికైన నొకరికో నీతిని బోధించుట వీనియుద్దేశము. వీనిలో ముఖ్యములైనవి:-సుమతిశతకము, ఫక్కి వెంకట నరసింహకవి, సుబ్బయ్యకవి వీర్లచే రచింపఁబడిన కుమారీ శతకములు, పిలకా వెంకటకృష్ణయ్యచే రచింపఁబడిన కుమారీశతకము జయంతి కామేశ్వర పండితులచే రచింపఁబడిన జానకీవర శతకము, జానపాటి కామశాస్త్రులచే రచింపఁబడిన మానినీ శతకము, భూలోకనాథ శతకము మొదలగునవి. సుమతిశతకము ఇహలోకజ్ఞానమును బోధించుచున్నది. వేమన పద్యము లందలి భావములే యిందు ననేకములు వివరింపం బడియున్నవి. వేమన పద్యములు ఇహలోక పరలోకనీతులను బోధించుచున్నవి. వేమనశతకము

లో ననేకశతకము లిమిడియున్నవి. ఈ రెండుగ్రంథములును మిగుల సులభశైలిన వ్రాయంబడి, పండితులకును, పామరులకును, బాలురకును, వృద్ధులకును మిగుల నుపయుక్తములగుటచే, పల్లెటూళ్లయందు విస్తారముగా చదువఁబడుచున్నవి. అయితే వాని సారమును గ్రహించి చదువువారు కొందఱె. పెద్దలును, పిల్లలును వానిసారమును గ్రహించి అనుష్ఠానమునకుఁ దెచ్చినయెడల జనులు విశేష వివేకులై, యిహలోక పరలోకసుఖములంది దేశము బాగుపడుననుట కించుకైన సందియము లేదు. కుమారీశతకములును మానినీశతకమును స్త్రీలు తమ భర్తలయెడను, ప్రపంచములోను నడుచుకోవలసిన ధర్మములను దెలుపుచున్నవి. మృదుమధురశైలిన వ్రాయఁబడియున్నవి. మానినీశతక గ్రంథకర్త గ్రంథవిషయమును, పతిభక్తి, శిశుపోషణ, విద్యాలాభము, దుర్జనత్యాగము లోనగు భాగములుగ విమర్శించి స్త్రీలనీతిని ముద్దులు కొలుకుమాటలతో సులభశైలిన బహుచమత్కారముగా వ్రాసియున్నాఁడు. నీతి విషయముననను, దృష్టాంతవిషయమున నిది భాస్కరశతకముం బోలియున్నది. బాలికల కిది పాఠశాలలందు నేర్పఁదగిన గ్రంథము. శతకములను వ్రాయువారీగ్రంథము నాధారముఁ జేసికొని వ్రాయుట యుక్తము.

వెంకటనరసింహకవిగారి కుమారీశతకము.

క. మృతియైనను బ్రతుకైనను
బతితోడనె సతికిఁ జెల్లు బతిఁబాసినయా
బ్రతు కొక బ్రతుకా జీవ
న్మృతిగాక వధూటి కెన్న నిదియుకుమారీ.

క. తా నమ్ముడు పోయైనన్
దీనుండగు ధవునియార్తి దీర్చుటసతికిన్
మానము చంద్రమతీజల
జాననదలపోయవలయు నాత్మఁగుమారీ.

మానినీశతకము.

ఉ. నిండినకూర్మిదంపతులు నిల్చినసాగును గాపురమ్ము లే, కుండినసాగు నేయితరు లొద్దిక లెన్నియొ చెప్పఁ బూనినన్, బండిల రెండుచక్రములు బాగుగనుండిన బాలుఁగానికా, కుండినబాలు నే హాయము లూతగలాగిన దానిమానినీ.

ఉ. ఆలుమగండుపాపలకు నాపదవచ్చినవేళ యిల్లుగ, గ్గోలుగ నేడువం దగదు కూరిమియెంతిగ నున్నధైర్యమున్, దూలగరాదు దూలినను దోచదు బుద్ధికుపాయమేమియున్, దాలిమిజెంది కష్టములదప్పకొనన్వలెగాక మానినీ.

చ. తెలియక మూఢురాండ్రు యువతీజనమెన్నడు విద్యనేర్చెనీ, కలియుగమందు వట్టిపలుఁగాకులు పుట్టిరి దేమిపాపమో, వలదనిరట్టడుల్పలుప వారికి జంకుచు విద్యమానితే, నెలుకల కోర్వలేక తన యింటికిఁ జిచ్చిడు కొంటమానినీ.

కుమారశతకము బాలురు ప్రపంచమున ప్రవర్తింపవలసిన ధర్మములను బోధించుచున్నది, పై నాలుగు గ్రంథములును బాలురకును బాలికలకును పాఠశాలలందుపఠనగ్రంథములుగ నేర్పరుపఁదగినగ్రంథములు.

(4) శృంగార(Erotic) ఇవి మోహామును వెల్లడిపుచ్చు గ్రంథములు. వీనిలో ముఖ్యములైనవి కాంతాలలామ శతకము, కలువాయ శతకము, లావణ్యా శతకము, భళిరకరివేల్పు శతకము, వీనిలోఁ గొన్ని నీతిబాహ్యములుగ నున్నవి.

(5) నింద (Satirical) ఇతరుల నడవడికలయందలి దోషములను వెల్లడిపుచ్చుటకు రచింపఁబడినవి. ఈ రూపముననే ఒకరియందలి పక్షపాతబుద్ధి, నీచత్వము లోభిత్వము, దూషింపఁబడినవి. రాజులయందును ప్రధానులందును గలలోపము లిట్లు వెల్లడిపరచఁబడెను. ఈగ్రంథములందు నిందావాక్యములు మెండు. వేణుగోపాలశతకము కార్వేటినగరము సంస్థాన పాలన

యందుఁ గల లోపములను దెలుపుటకు వ్రాయఁ బడినది. అడిదము సూరనచే రచింపఁబడిన రామలింగ శతక మక్కాలపురాజుల దురాకృతములను ఖండించుటకు వ్రాయఁబడినది. మహిషాశతకము, కవిచౌడప్పశతకము నీ తరగతిలోనివె.

(6) వివిధములు. (Miscellaneous) శిఖినరసింహ శతకము జ్యోతిషవిషయములంగూర్చి వ్రాయఁ బడినది. ఇందు స్వప్నఫలము, శకునఫలము, పంచాంగ లక్షణము, తుమ్ములక్షణము లోనగు విషయములు విశదీకరింపఁ బడియున్నవి. మంచపాక పార్వతీశ్వర కవిచే రచింపఁబడిన శరత్తారావళియును వరాహ నరసింహశతకము సింహాద్రియందలి శ్రీవరాహనరసింహస్వామివారి కంకిత మొనర్పఁబడినవి. 27 నక్షత్రనామములును, అరువది సంవత్సరముల నామములును పద్యగర్భస్థముగ వరుసక్రమమున నిందు వివరింపఁ బడి యున్నవి. నరసింహాయను దానియందలి హకార ప్రయోగము బహుచిత్రము. ఉదాహరణంబుగ 2 పద్యముల నిందుఁ బొందుపరిచెద.

హస్తానక్షత్రము.

మ. త్యజియించున్ భవబంధ మంబరముచాయన్
నిస్తులానందుఁడై, నిజహస్తామలకంబుఁగాఁ గను
గొనున్ నిర్వాణలాభంబు నీ, భజనం బెవ్వని
కబ్బు నాతఁడు పరబ్రహ్మంబ వీవే కదా, యజహ
త్కౌతుకదా వరాహనరసింహా సింహశైలాధిపా.

సౌమ్యసంవత్సరము.

మ. త్రిజగద్రమ్యము (సౌమ్యము) జ్వలతపశ్శ్రీగమ్య
మైనట్టిమూ, ర్తిజగన్మోహనమూ ర్తివైన తఱిఁ
బేర్మిం బూనుటే కాని పు, ణ్యజనశ్రేణి కొసంగ
నైతి నమృతంబంబిచ్చుచుంటిప్డు పు, ణ్యజనశ్రే
ణికి శ్రీవరాహనరసింహా సింహశైలాధిపా.

జనసామాన్యమునకు శతకములయం దభిరుచి సహజముగాఁ గలిగి యుండుటచే, పండితోత్తములు సులభశైలిన శతకములు వ్రాసి అట్టివారికి నీతుల నుపదేశించి దేశమున కుపకారము చేయుదురు గాక యని నమ్ముచున్నాను.



ఆంధ్రకర్ణాటకుల జనసైక్యము.

(మ-రా-రా-శ్రీ. రాయప్రోలు, వెంకట సోమయాజులు గారిచే వ్రాయఁబడినది.)

ఆంధ్రకర్ణాటక సజ్జనులారా! సుహృజ్జనులార !

ఈనాచిన్ని విన్నపమును మీనెమ్మనములఁ దిరమ్ముగ నాటించుకొని సూచింపఁబడఁబోవుచున్న సత్ప్రయత్నములయెడ జాగరూకులై యథాశక్తిఁ దోడ్పడుఁడీ! దేశాభిమాననిరుపమానోన్నతియెల్లయెడల వ్యాపించుచుండుటచే వింతయగు మెలకువతో నొప్పు నీదినములలోఁ బిన్నలుం బెద్దలుం దమతమస్వాత్మాభిప్రాయములఁ బ్రకటించుచుండుట సర్వులకు విదితమేగదా? "యుక్తియుక్తంవచోగ్రాహ్యంబాలాదపి" అనిలోకోక్తి చాటుచున్నదిగాన, నాకంటెలోకానుభవమెక్కువగసాధించిన పెద్దలుమన్నించి యీనా పలుకుల నాలకింపఁ బ్రార్థితులు.

పూర్వకాలమున నాంధ్రకర్ణాటకు లొక్కటై యున్నయెడ విషయప్రసక్తిగల్గునుగాని లేకున్నఁ గల్గ నేరదు; కావున విషయసమర్థన మించుక యావశ్యకము. భాషాతత్వజాతితత్వశాస్త్రములసహకారము లేక ప్రకృత విషయాద్యనుబంధవిచారము సవిస్తరముగఁ జేయుట దుస్తరము; సవిస్తరముగ వ్రాయఁబూనినచో నిదియు నొకగ్రంథమేయగును; గాన మార్గసూచనమాత్రమే యత్నించెద.

ఆర్యులు వాయవ్యప్రాంతములనుండియు నుత్తరకురుభూములనుండియుఁ గొన్నివేల సంవత్సరముల క్రిందట గుంపులుగావచ్చి యార్యావర్తభూమిని క్రమముగా నాక్రమించుకొనిరి, మొదటసింధూనదీప్రాంతభూముల మనవా రాక్రమించినది దాదాపుగ నెనిమిదివేల యేండ్లక్రిందటిమాట. తరువాత నుత్తరకురుభూములనుండి నూతనముగ మఱికొందఱువచ్చి గంగాయమునాతీరభూములం జేరినది యైదాఱువేల యేండ్లక్రిందటివార్త. వీరునల్లని యనార్యులతో సంబంధబాంధవ్యము లెక్కువసాగించిరని జాతితత్త్వాది శాస్త్రము లుద్ఘోషించుచున్నవి. వీరిలో దాదాపు ౧౮౦౦ సం॥ లతరువాతఁ గొందఱు బ్రాహ్మణులును, యదు దుర్వసుకుర్వంధక వంశజులై భారతయుద్ధానంతరము శేషించినవారగు క్షత్రియులు కొందఱును, బశ్చిమ దేశములం జేరి వర్తకమునోడలపై సాగించుచు గుప్తులనియు వణిగ్జనులనియు నూతన నామములనందిన వైశ్యులుకొందఱునుగూడి దండకారణ్య ప్రాంత భూములను బంగాళాఖాతము పూర్వతీరమందలి దేశమును జేరి యాక్రమించిరి. వీరేయాంధ్ర కళింగార్యులు. వీరలలోఁ గృష్ణయజుర్వేదశాఖవారగు బ్రాహ్మణులు మిక్కిలి మెండుగనున్నారు. వీరీదేశములలోఁ బ్రసిద్ధపరిపాలకులై యార్యనాగరికత నెల్లెడల వ్యాపింపఁజేసిరి. మ్లేచ్ఛదేశమునకై సాహసించి దండు వెడలిన ప్రథమసంస్కర్తలీయాంధ్రకళింగులే. ఇందుచేత నార్యావర్తవాసులువీరిని మొదట బహిష్కరించిరి. వీరాక్రమించిన దేశమును బెక్కండ్రు బుధులు మ్లేచ్ఛదేశమనియు నార్యావర్తమునం జేరనిదనియు స్మృతులయందునువచించినను వీరార్యులు కారని యేస్మృతికారులును వ్రాసియుండలేదు. జాతితత్త్వ భాషాతత్త్వ శాస్త్రములుఁ దీనికి నుపోద్బలకములే యగుచున్నవి. చంద్రగుప్తునికిఁ బూర్వమందున్న నందరాజవంశము గంగాయమునాప్రాంతదేశపురాజవంశముకాదనియు నించుక పాశ్చాత్యపారసీకజనతారక్తమిశ్రితముగఁ దోచుచున్న దనియుం గొన్ని పాశ్చాత్యసనాతన చరితాంతర్గత విషయములచే నిరూపించవచ్చును. వీరికులాచారములును భాషావేషములును గంగా యమునానదీతీరవాసుల యాచారాదులకంటె మిక్కిలి భిన్నములై యుండెను. ఈజాతిజనంబులే

యీజిప్టు, దక్షిణపారసీక, బుఖదేశాది జనములవలె మిక్కిలిశ్రద్ధగల విగ్రహారాధకులై యుండిరి. వీరువిగ్రహ వ్యాపారమువలన ద్రవ్యార్జనయుం జేయుచుండిరి. పంచలోహమయ విగ్రహములు వీరిమూలముగనే మనదేశమందుఁ బ్రబలియున్నవి. వీరిసనాతనాచారము లిప్పటికిని గొన్ని ప్రసిద్ధికెక్కిన కాయస్థవంశములం జూపట్టెడు. వీరివంశపురాజులు మగధరాజ్యమేలినపిదపఁ దత్సంబంధపు వంశమయ్యు యత్కించిద్వర్ణన్యూనత నొందినట్లు వాడుకొనఁబడు మౌర్యవంశమునకు మూలపురుషుఁడగు చంద్రగుప్తుఁడు చాణక్యమంత్రియొక్క రాజ్యమంత్రాంగముచేతఁ జక్రవర్తిత్వమును సాధించి యీకాలపు నాగరికతలోఁ జేరందిన పాశ్చాత్య రాజ్యాంగముతోఁ దులఁదూగు సమస్తవిధములగు కట్టుదిట్టములను నిర్ణయించి ప్రతిభతోఁ బరిపాలించెను. ఈదినములలోనే మొట్టమొదట గ్రీకులనఁబడు పాశ్చాత్యుల నాగరికతకు,మనప్రాచ్య నాగరికతకు సమావేశము కలిగియుండెను. ఇట్టి సంకరమహిమచేత కొన్ని గుణదోషములు మనలను సంక్రమించినవి. భిన్నదేశీయభిన్నజాతీయనాగరికతలొక్కటఁ గూడినప్పు డిప్పగిది లోపాలోపములు సంభవించుట సహజమనియె సనాతనాధునాతన చరిత్రములన్నియు నెల్లెడలఁ జాటుచున్నవి. మనభారతవర్షమున నిట్టి కల్లోలములు మిక్కిలిసనాతనయుగములనుండి సంభవించునట్లు మనచతుర్వర్ణ నిర్ణయము సూచించుచున్నది. ఈకాలమున (క్రీ॥ పూ॥ ౧౦౦౦- లనుంచి ౩౦౦-వరకు) ౧౦౦౦ BC-౩౦౦ BC) సంభవించిన సంఘసంస్కరణ విషయములలోఁ దైత్తరీయ శాఖవారగు నాంధ్రబ్రాహ్మణులు కొంతవఱకను కూలపడి సమరసమగు శాంతిని దేశమునకు సమకూర్చినట్లుతోఁచుచున్నది; కాఁబట్టియె వీరుతమజాతికి నౌన్నత్యముం దేఁజాలియుండిరి. ఈసమున్నతి పూర్వచోళమండలతీరమునుండి మగధరాజధానిని దరువాత,గోదావరీనద్యుత్పత్తి స్థానప్రాంతములందలి ప్రతిష్ఠానపురమును జేరితత్ప్రాంతముల నావిర్భవించి దాదాపుగ నైదుశతాబ్దములవరకు నెల్లెడల నిరంకుశప్రతిభఁజూపెను. ఆదిశంకరులు లీకాలమునందే మనవారిచేఁ బురస్కరింపఁబడి దిగ్విజయముచేసెను. బౌద్ధతంత్రములందలి సద్గుణముల సంగ్రహించి దుర్గుణములను, దద్దుర్గుణపోషకులగు బౌద్ధసంస్కర్తల న్నిరసించి దేశమునుగాపాడి సహస్రముఖముల నపాయనిరాసము చేసిన యీయాదిశంకరుంగొనియాడ నెవ్వరుసమర్థులు. హియోత్సాంగు చీనానుండి వచ్చినప్పుడు మనదేశమున్నస్థితి ననేకులు వర్ణించియున్నారు. ఈదేశమాదినములలోమహాబలిష్ఠులగుచీనారాజులయొక్కయుం బాశ్చాత్యులయొక్కయు వశముగాకుండుట కీయాదిశంకరులు గల్గించి పోయినమతమూలకమై సర్వతోముఖవికాసమొందిన క్రొత్తవేడిగలప్రజ్ఞాసూర్యోదయమే ముఖ్యసాధకమైయుండెనని చరిత్రయను దుర్భిణితోఁజూచినయెడఁ దెల్లమై యుల్లములకుం గోచరింపఁగలదు. ఇంతకులోఁగడగల్గిన సర్వదేశీయజాతీయ భాషాజనసమావేశముచేతఁ బూర్వమగధదేశపుటర్ధమాగధిభాషయే నూతనవైఖరులం జెంది వ్యవహారానుకూలమై సమస్తజనాదరణీయమగుటకై బౌద్ధమతము నాలింగనముచేసి నునయమరావతీనగర ప్రాంతపు కృష్ణాతీరభూములందలి పామరజనులచే నాదరింపఁబడుచుండెను. అంతటఁ బొడచిన శాంకర సూర్యోదయ తేజస్సుసంస్కృతసమవాగ్జాలముల నెల్లెడలజల్లులుగ వెదజల్లివైచెను.అదిమొదలుకొని విద్యాసంస్కరణమహిమచేతఁ గ్రొత్తక్రొత్తరంగుచీరెలం గట్టి నూతనాంధ్రవధూటి యీమనదేశములఁ దప్పటడుగులువేయసాగెను. అంతట నాంధ్రదేశప్రాంతములం బల్లవులనఁబడు పారసీకులు భృత్యకోటిగ మొదటఁజేరి చాలుక్యనూతన రశ్మి యుదయింపక పూర్వము కొన్నిచోట్ల రాజప్రతినిధులై క్రమశఃరాజ

పదవినంది వారియాచార భాషావైఖర్యాదులతో మనదేశపునాగరికతను మార్పసాగిరి.

ఇత్తరిశాంకరమతమంతగవ్యాపింపక బ్రాహ్మణేతరవర్ణభూయిష్ఠమై ముఖ్యముగ జైనమతావలంబియై నెగడు మహీశూరకొంకణాదిప్రాంత పశ్చిమతీరభూమి మనయాంధ్రబ్రాహ్మణులచేతను మఱికొందరు గౌడబ్రాహ్మణులచేతను సంస్కరింపఁబడసాగెనుగాని జైనబౌద్ధాదిమతములలోని దురాచారములుపోక విజయనగర రాజ్యలక్ష్మీవీక్షణములు ప్రసరించువరకు శాంకరమతమున్నతి నిటఁగాంచదయ్యె. అందుచే సంస్కృతవాణి సిగ్గుపడినట్లు తలంచి బ్రాహ్మణేతరకులములం జేరకుంటచేత నచ్చట పురాతన దేశీయ పాళీభాషావైఖరియె తత్సమరహితమై నెగడి యాంధ్రమునకుం బెద్దక్కయనఁనొప్పి పురాతనకన్నడమను పేరు నీకాలపుపండితులుంచఁ దగినవైఖరితో బహుజనములకాప్రాంతముల వ్యవహారభాషయై యొప్పుచుండె, ఈదేశమందు బ్రాహ్మణులు మొదటినుండి తక్కువగుటచే గౌడబ్రాహ్మణులు గంగావంశపురాజులతోడను, వారుచేయఁగల సత్కారకాంక్షచే దరువాత గంగావంశపురాజులపరిపాలనకాలములందునువచ్చి నివాసస్థులగుచువచ్చిరని శాసనములను శాసించుచున్నటులేకన్నడమునకును దెనుంగునకును "వబయోరభేదః" అనునక్షరలక్షణము పొడగట్టుచున్నది. మఱియు హూణజాతులు మనదేశము నల్లకల్లోలము చేసినక్రీ॥శ॥మూడవ, నాల్గవశతాబ్దములయందు వారిజాతులుం బాసలుంగొంతవఱకు మనలో సంకరమునుగల్గించినందుకుఁబురాతనపాళీభాషతో నెక్కువ బాంధవ్యమును వర్ణసామ్యమును దనయావనదశవఱకు విస్పష్టముగఁజూపు నీకన్నడభాషయొక్క వైఖరిలో సూచకాంశములుగలవు. ఇప్పుడు హుంగరి దేశములో వాడఁబడుచు హూణులభాషయొక్క ప్రకృతరూపము వదగియున్న హంగేరియన్ భాషలోవలె నీకన్నడభాషలోఁగూడ "హ"కారము మనభాషలలో పకారస్థానమునంగాన్పించుచున్నది. అందుకు హణ్ణు (కన్నడము)= పండు (తెనుఁగు)వంటి యుదాహరణము లనేకములు గలవు. హూణులు మనదేశముపైన దండెత్తినపిదప గన్నడమను నామమందిన భాషావైఖరి మనయాంధ్రభాషనుండి చీలి పడమటిదేశములఁగాల్క్రమమున వ్యాపించి యొకనూతన వికృతిభాషయై నూతనరూపము నందినదనుటకుఁ బైవిషయములేగాక యనేకభాషాతత్త్వాంశములు నిదర్శనములగుచున్నవి. సంపూర్ణభాషానుభవము సంపాదింపఁజాలని పాశ్చాత్యభాషాతత్త్వజ్ఞులు దీనివిషయమై యెట్టెట్లు వ్రాసియున్నను గీర్తిశేషులగు శేషగిరిశాస్త్రిగారీయుభయభాషల సమీపసంబంధ బాంధవ్యము నంగీకరించియున్నారు. ఇందుచే వీరియూహలన్నియు సత్యములనిగాని, పాశ్చాత్యుల వ్రాతలన్నియుఁ దప్పులనిగాని నాతలంపుగాదు. పాశ్చాత్యులలోఁ బెక్కండ్రొకరినిజూచి మఱియొకరు ద్రావిడభాషలోఁ జేర్పఁబడిన యాంధ్రకర్ణాటకములకును వారు నిర్వచించిన యార్యభాషాకుటుంబమునకునుసజాతీయసంబంధము పొసఁగదని వ్రాసియున్నారేకాని కాల్డ్వెల్ దొరగారివలె స్వానుభవముతో వ్రాసినవారుకారు. కాల్డ్వెల్ దొరగారె యీకాలమునఁ దమ ద్రావిడభాషావ్యాకరణతత్త్వమువ్రాసినచో నెన్నిసంగతులను దిద్దియెన్నిరంగులుపెట్టి సత్యాన్వేషకులలో మఱింత వన్నెకెక్కుచుండిరో !

కాని యిటీవలిభాషాతత్త్వ పండితులగు గ్రియర్సన్ రిస్లీ మొదలగు దొరగార్లును గొంచెము త్రోవకువచ్చి యాంధ్రమునుమాత్రము వేరుచేసి ద్రావిడార్య భాషాకుటుంబములకు మధ్యవర్తిగానెంచి వర్ణించియున్నారు. నాప్రకృతవాద మేమన నాంధ్రమును బృథక్కరించుటకొప్పుకొన్నవారు కన్నడముం గూడ నీమధ్యస్థమగు నాంధ్రకుటుంబముననే చేర్ప

వలయును. ఈయభిప్రాయము రెవ్రెండ్ కిట్టెల్దొర గారికిం బ్రతికూలముగాదు. మఱియుం దీనిని లిపిశాస్త్రజాతిభాషాతత్త్వచరిత్రాద్యంశములు పుష్టీకరించుచున్నవి. వీనిం జర్చింప నిది యదనుగాదు.

కాని మనయాంధ్రకర్ణాటకలిపియే మహాప్రాచీనమనియు, దీనినుండియే పురాతనమైన చీనా యీజిప్టు దేశముల లిపులుతప్పఁ దక్కినలిపులు కొంతవఱకు మనవణిగ్జనులచేత నెల్లెడల వ్యాపింపబడినవనియు నిస్సంశయముగ నేనిరూపింపఁగలను. ఇదియు నిప్పుడు వ్రాయఁబూనిన గ్రంథవిస్తరమగును. వివాహాదులందలి నడవడులలో స్త్రీపురుషులు బట్టకట్టు, బొట్టు జుట్టులలో నాంధ్రకర్ణాటకులకు భేదములేమియు లేవు. శ్రీనాథాదికవిశ్రేష్ఠులు గనుకనే కర్ణాటభాషాంధ్రభాషాశబ్దములం బర్యాయపదములఁ జేసి వాడియున్నారు. కావున నాంధ్రకర్ణాటకులును వారిభాషలును లిపులుఁ బూర్వమం దొక్కమూలము నాశ్రయించినవెయని విషయసిద్ధి యథోచితముగఁ జేసి ప్రకృతమనుసరించువాఁడ.

ఉత్తరదేశపు దేవనాగరలిపి విస్తారకసభవారు పూనుకొని చేయుచున్నప్రయత్నము మనకెల్లరికిం దెల్లమెగదా! వారిప్రయత్నము పెక్కువిధముల శ్లాఘాపాత్రమె. కాని యాంధ్రకర్ణాటకులును ద్రవిడమలయాలదేశస్థులును, బ్రకృతకాలమందలి స్థితిగతులంబట్టి విచారించినయెడ, నీనాగరలిపి విస్తారకనూతనోద్యమమునకై ప్రయత్నింతురనినాకాశలేదు. దీనివిషయమై మొన్నమొన్నబరోడాలో జరిగియున్న సభలోఁగూడ భిన్నాభిప్రాయములే గన్పట్టుచున్నయవి.

ఇదివరకు మదరాసు సర్వకళాశాలలందు వాడుకలోనున్నది ద్వితీయభాషావిషయకములగు చట్టములంబట్టి సంస్కృతభాషకును దేవనాగరలిపికిని మిక్కిలి ప్రోత్సాహము గలిగియుండెను. బ్రాహ్మణేతరుల కివి రుచింపకున్నను, బాపలుమాత్రముకొందరుమేల్కొని తమబిడ్డలకివి నేర్పుచు నేర్పించుచుండుటచేతఁ బ్రవేశపరీక్షలోఁ బ్రథమకళాపరీక్షలో నేటేట దాదాపుగ నైదువేలవిద్యార్థులు పరిశ్రమచేయుచుండిరి. ఇప్పుడో, యీక్రొత్తకట్టుబాట్లు మనయభ్యుదయమునె కట్టివేసి బాధించుచున్నవి. సంస్కృతభాషను బ్రథమకళా పరీక్షకై యీయుత్తర మండలములలో నిప్డు జదువువార లిరువదినల్గురైననుందురో యుండరో. ఇది యతిశయోక్తిలేశమైనఁగాదు. మతవిషయకశ్రద్ధాభక్తు లంతరించినవిగాన నిండ్లలో మనవారలలో బ్రాహ్మణ విద్యార్థులుగూడ దేవనాగరలిపితో సంస్కృతమును జదువంబోరని నిస్సంశయముగ సూచింపవచ్చును.

ఇఁక దేశభాషలకుమాత్రము హెచ్చరిక కల్గవచ్చునుగాన కూపస్థమండూకములవలె వారివారి మాతృభాషలే కళాశాలల విద్యార్థులు చదువఁబూనుదురుగాని యితరములం జదువరుగాన సంస్కృతము సామాన్య భాష కానేరదు. ఇంగ్లీషుభాషయే సామాన్య భాషయగును. మఱియు దేవనాగరలిపి నిఁకముందు మరువసాగుదురేగాని చదువసాగరు. కాని స్త్రీల కీహూణభాషయుఁ జదువ వీల్లుండవుగదా!


కాని యిట్టిదురవస్థలో మనము మనయాంధ్రకర్ణాటకలిపిని సంస్కరించి యొక్కటే చేయవచ్చును. ఇంటగెలిచి అచ్చగెల్వవలెఁగదా. ఇదియేయింటగెల్చుట ఇదిసులభసాధ్యము. ఇది మూఁడుకోట్ల యిరువదిలక్షల జనులకు సామాన్యలిపియగును. ఇట్లె యాంధ్రకర్ణాటకభాషలను మఱియు నతిశయముగఁ దత్సమభూయిష్ఠములం జేసి పండితపామరులు వాడసాగిన యెడల భాషయు నొక్కటే కావచ్చును. మద్రాసు రాష్ట్రములోని యుత్తరపుజిల్లాల నొకగుంపుగా దక్షిణజిల్లాలను వేరొకగుంపుగాఁ జేసిన నూతనసంస్కరణపుచట్టము లీమనయుద్యమమునకుఁ దోడ్పడఁగలవు.

హూణభాష నారంభించువారు పెద్దచ్చక్కరములు, చిన్నచ్చక్కరములు, పెద్దవ్రాతక్కరములు, చిన్నవ్రాతక్కరములని నాల్గు తెఱఁగుల లిపుల నెట్లు నేర్చుచున్నారో యట్లె మనవారికిఁ గర్ణాటకలిపిని బెద్దక్కరములనుగా మనలిపిని జిన్నక్కరములనుగా స్వదేశ పాఠశాలలో నైనను నేర్పించుట సులభసాధ్యము. హూణభాషలోఁ బెద్దక్కరముల నుపయోగించుచోటుల మనమును దదనుగుణముగ, గర్ణాటకలిపిని వాడుట వలన లాభమున్నదేగాని నష్టమేమియు లేదు, కష్టమిసుమంతయునుండదు. మఱియునలంకారార్థమగు లిపియని భావించి నాగరలిపినిసైతము నేర్వవలసినమూఁడవలిపిగా బాలురకు నేర్పుచుండవచ్చును. నాగరిప్రచారిణి సభవారినిగూడవత్తులను గ్రిందనే యిచ్చువాడుకను సర్వసామాన్యముగ నంగీకరింపవేడుకొని, వారియుద్యమమునుఁ సులభసాధ్యముఁ జేయవచ్చును. ఈలిపులమూటినిఁ గ్రహించుటకై యక్షరాభ్యాసమైన బాలురకు నొకసంవత్సరము కొల్లకొల్లగఁజాలును, మఱియు నూతనముగ నచ్చొత్తింపఁబడు గ్రంథములీ నవీనపద్ధతి ననుసరించునట్లు చేయుట యావశ్యకము.

మఱియు నీలిపిసంస్కారణావసరమునఁ గొన్ని నూతనచిహ్నముల (ఇంగ్లీషు f=ఃorఫ, తురకల-×orక, 4=ష)ను మనలిపిలోనికిఁ దెచ్చుకొనవలసియున్నది. ఇఁక ముందు దేశాభిమానదాయక విద్యాశాలలం బ్రతిజిల్లాకు నొక్కొక్కటియైననుండునట్లు స్థాపించుటకై మహాప్రయత్నములు తప్పక చేయఁబడునని నమ్మదగును; కావున నట్టిపాఠశాలలకు మూలకందమనఁదగు దక్షిణదేశ విశ్వవిద్యాలయము నొకదానినిగాని లేక, యాంధ్రకర్ణాటకుల కొక్కదానిని ద్రావిడమలయాలీయులకును మఱియొకదానిగాని యేర్పరచుట యత్యావసరమగుచున్నది. కేవల స్త్రీలవిద్యాభివృద్ధిని గోరియైన నీమహాత్కార్యమునకుం బూనుకొనకతప్పదు. మన స్త్రీలు హూణవిద్యల నభ్యసించుటయు నందుచే మనదేశమునకు క్షేమంకరు లగుటయుం గలలోని వార్తలని నుడువవచ్చును. ఇట్టి దేశీయవిద్యాశాలలు పదిపండ్రెండగుటతోడనే సర్వకళాశాలా [విశ్వవిద్యాలయ] నిర్వహణమిఁట సుకరముకాఁగలదు.

అథవా, మైసూరురాజ్యమువారు దయతో బెంగుళూరులో స్థాపింపఁదలంచిన సంస్కృత విశ్వవిద్యాలయములో నాంధ్రకర్ణాటకముల నుపభాషలనుగా నంగీకరించునెడ మనకార్యము క్రొద్దిలోఁ జక్కపడును. దీనివిషయమై మైసూరురాజ్యస్థానమున నేర్పుతోఁ బ్రయత్నించుట సులభసాధ్యమనితోచెడిని. ఇకముందు దేశభాషా వచనరచన సర్వపరీక్షలలో నత్యావశ్యకమగుంగాన దానికికూర్చి పెద్దలందఱుంగూడి యిదమిద్ధమని కొన్నికట్టుదిట్టములను సంధి మొదలగు వ్యాకరణవిషయములం గురించి నిర్ణయింపక తప్పదు. మఱియు నిట్టివిషయముల ననేకములఁ బుద్ధిమంతు లొక్కచోఁ గూడి సంప్రతించుకొనుట మిక్కిలి యావశ్యకముగాఁ దోఁచుచున్నయది. ఇందుకై యొకయాంధ్రకర్ణాటక మహాసభ నాహ్వానముచేసి మహాజనాభిప్రాయములఁ గైకొని కొంతపనిచేయుట భాషాభిమానులకుఁ దేశాభిమానులకుఁ ముఖ్యకర్తవ్యమని నేనమ్ముచున్నాఁడను.

శ్లో. స్వస్తిప్రజాభ్యః పరిపాలయంతాంన్యాయ్యేనమార్గేణ మహీంమహీశాః, గోబ్రాహ్మణేభ్యః శుభమస్తునిత్యం లోకాస్సమస్తాః సుఖినోభవంతు.



సువర్ణదేవాలయము.

(మ-రా-రా, కె. వి. లక్ష్మణరావు, ఎం. ఏ. గారిచే వ్రాయఁబడినది).

పంజాబు దేశమునందు, అమృతసరంబను పట్టణంబుకలదు. సిక్కు మతావలంబులకు అది యొక మహాపుణ్యక్షేత్రము. పదునైదవ శతాబ్దమునందు నానకుఁడను సత్పురుషుఁడొకఁడు పంజాబు దేశమునఁబుట్టి హిందూముసల్మానుల యైక్యభావము సాధించుటకై నూతన మతము నొకదానిని స్థాపించెను. ఆ మతమును స్వీకరించిన వారికందఱికిని సిక్కులని పేరు. వారి మత సిద్ధాంతములను వారి మతాచార్యుఁడే గ్రంథమునందు వ్రాసియుంచెనో దానికి 'గ్రంథసాహెబ్' అనిపేరు. ఈ గ్రంథము నుంచుటకు నిర్మింపఁబడిన స్థలమే సువర్ణదేవాలయ మనిపించుకొనును.

అమృతసరపట్టణము పంజాబుకు రాజధానియైన లాహోరు పట్టణమునకు ముప్పదిరెండు మైళ్లమీఁదరావి బియాస్ నదుల నడుమనున్నది, సిక్కుల నాల్గవయాచార్యుఁడగు రామదాసు క్రీస్తుశకము 1521-వ సంవత్సరము నందీపట్టణమును గట్టించి యచ్చట సుందరమైన యొకసరస్సును నిర్మించెను. అందు అమృతమువంటి జలముండుటచే పట్టణమునకాతఁడమృతసరంబని పేరిడియె. గ్రంథసాహెబునకై యీమతాచార్యుఁడే సువర్ణ దేవాలయము నిర్మించెను అప్పటినుండియు సిక్కుమతిము క్రమ క్రమముగా నభివృద్ధిఁ జెందదొడఁగెను. రామదాసులవారు పరమపదము నొందినతరువాత హరగోవిందులు, హరిరాయలు, హరకృష్ణులు, తేగ్ బహద్దరు అనువారు గురుపీఠముపై క్రమముగా నాసీనులైరి ఈ మతాభివృద్ధింజూచి యోర్వలేక ఔరంగజేబు బాదుషహా, పదునాఱువందల డెబ్బదియైదు సంవత్సరమునందు తేగ్ బహద్దరును చంపించెను.

తేగ్బహద్దరునకు గోవిందుఁడను చిచింగ్రీవంటి కుమారుఁడుగలఁడు. అదివఱకు శాంతచిత్తులుగా నున్న సిక్కువారికి రణశిక్షయొసఁగి ఈ గురు గోవిందులవారు రణవీరులుగా మార్చెను. కాని ఔరంగజేబున్నంతి కాలము సిక్కులకంతగా జయము సంప్రాప్తమైనదికాదు, తిరువాత మోగలు ప్రభుత్వము క్రమక్రమముగా బలహీనమైన కొలఁదిని సిక్కులు ప్రబలి వారు తమ చిన్న చిన్న సైన్యముల నన్నింటిని ఒక్కచోటఁజేర్చి 'సరహత ఖాల్సాయను ప్రచండసైన్యమును నిర్మించి చతరసింగ్ అనువానిని దాని కధిపతిగా నియమించిరి. ఆసైన్యము పంజాబు దేశమునుండి మహమ్మదీయుల వెడలఁగొట్టి రాజ్యమాక్రమించుకొనిరి, ఈవార్త తెలిసి 'అహమ్మదు షాదురాణి' యనువాఁడు గొప్ప సైన్యముతో నమృత సరముమీఁదికి దండెత్తివచ్చి పవిత్రదేవాలయములోని ధనమంతయు దోచుకొని ఫిరంగులు కాల్చి దానిని పడ గొట్టుటయేగాక అమృతసరస్సునఁబూడ్చి యచ్చట వేలకొలఁది గోవులను నరికించెను! అందుపై సిక్కువారధైర్యపడక తోకఁద్రొక్కిన పామువలె మఱింత రోషమునుఁ దెచ్చుకొని స్వధర్మ సంరక్షణార్థమై ఈక్రిందివిధమున ద్వాదశ విభాగాత్మకమగు మహాసైన్యమును సమకూర్చిరి, అందలియొక్కొక్క విభాగమునకు 'మిసల్' అని పేరు:—

i. బంగీ మిసల్ 10,000

ii. రామగడ్ మిసల్ 3,000

iii. ఢనియా మిసల్ 8,000

iv. నకియా మిసల్ 2,000

v. అలువాలా మిసల్ 3,000

vi. దలియాలా మిసల్ 7,500

vii. నిశాన్‌వాలా మిసల్ 12,000
viii. ఫైజల్ పురియామిసల్ 2,500
ix. ఖోరాసింధియా మిసల్ 12,000
x. షాహిల్ మఱినిహంగ్ మిసల్ 2,000
xi. ఫల్కియామఱి ఖేకియా మిసల్ 5,000
xii. సుకర్ బకియా మిసల్ 2,500

ఈ మిసల్లన్నియు సంవత్సరమునకు రెండుసారులు 'బిసాఖి' వైశాఖ, పూర్ణిమ, 'దివాలీ' దీపావళి, అమావాస్య, అను దినములలో అమృతసర మను పట్టణమునందు సమావేశమై ముందుచేయవలసిన కార్యక్రమములు, సర్వానుమితమున నిశ్చయ పఱుచుకొనుచుండిరి. ఆనిశ్చయము ననుసరించి వేఱువేఱు మిసల్లు వేఱువేఱు స్థలములకుఁబోయి కార్యమును సాధించుకొని వచ్చుచుండిరి. ఇట్లీసైన్యములన్నియు సంవత్సరమునకు రెండుసారులు అమృతసరములో గుమిగూడి కార్యాలోచన చేయుటకు గురుమంత్రమని వారిమతములో సాంకేతనామము పెట్టిరి. ఈ విధమున మతాభిమాన పరవశులయి సిక్కులు మహమ్మదీయులతో బోరాడుచు, రణజితు సింగుయొక్క ప్రభుత్వకాలమున సంపూర్ణముగా స్వతంత్రులైరి. ఇట్టి శూరాగ్రేసరులకు ప్రాణముకంటె ప్రియమగు పుణ్యక్షేత్రమగుటచే అమృతసర పట్టణము అప్రతిమ శ్రీరమ్యంబగుటయు అందలిదేవాలయము సువర్ణమయమగుటయు నొక వింత కాదు.

ఈ పవిత్ర దేవాలయము అమృతసరపట్టణము యొక్క మధ్యభాగమందున్నది. దీనికి హరిమందిర మనియు దర్బార్ సాహెబ్ అనియు పేళ్లు గలవు. ఈగుడి యొకకొలనుయొక్క మధ్యభాగమునందున్నందున జలమందిరమై విశేషశోభఁగలిగియున్నది. కొలనుచుట్టునుచంద్రకాంత శిలలతో (White marbles)గడురమణీయములైన మెట్లు కట్టఁబడియున్నవి. మందిరములోనికి బోవుటకు దక్షిణపువైపున తెల్లని చంద్రకాంత శిలలతో నిర్మింపఁబడిన వంతెనయొకటికలదు. దేవాలయముయొక్క మహాద్వారము మిక్కిలి పెద్దది, చూచువారికన్నులకుఁ బండుగచేయును. ఆద్వారమునకు గుడిప్రక్కన మిక్కిలి పొడవుగానున్న సువర్ణమండిత ధ్వజములు రెండు కలవు అవి దూరమునుండి కానవచ్చుచుండును. ఈ ధ్వజములు మిక్కిలి పురాతనము లనియు, సుప్రసిద్ధము లనియు జెప్పెదరు. యుద్ధమునకు బోవునప్పుడు సిక్కువారీ ధ్వజములను సైన్యాగ్ర భాగమునందుంచి మిక్కిలి జాగ్రతతో గాపాడుచుండిరి. ఇందొకధ్వజముమీద సిక్కులనాల్గవ యాచార్యుఁడగు రామదాసుని పేరును, రెండవదానిమీద 'వహావ్వా గురూజీకి ఫత్తే' (భళి! గురువులవారికిజయము)అను అక్షరములును చెక్కఁబడియున్నవి యుద్ధమునకు బోవునప్పుడు మహమ్మదీయులు 'దీన్ దీన్'అనియును, మరాటావారు ' హరహర మహాదేవ్ ' అనియును, యుద్ధోత్సాహక శబ్దములుచ్చరించినట్లు సిక్కువారు పై జెప్పిన వహావ్వా గురూజీకిఫత్తేయను రణధ్వనిఁజేయుచుండిరి.

ఇట్లు సిక్కువీరుల పవిత్రములైన స్వర్ణధ్వజములనుదర్శించి మనము కొంచెము లోనికిఁ బోయి తిమేని మూలదేవాలయముయొక్క దివ్యప్రభలు కొంచెము కొంచెముగా గానవచ్చుచున్నట్టి దివ్యస్థల మెప్పుడు చేరెదమా యని కాళ్లకుఁ దొందర పుట్టును, మహాద్వారమునుండి దేవాలయమువఱకు నూటయేబది యడుఁగుల పొడవుగల వంతెన యొకటి వెండిరేకులతో గట్టఁబడినదాయన్నట్లు తెల్లరాళ్లతో నిర్మింపఁబడియున్నది. ఈ వంతెనకు, నిరుప్రక్కలను దీపముల నిమిత్తమై బంగారుపూత పూయఁబడిన దీపస్తంభముల మాలికలు అమర్పఁబడియున్నవి. ఆవంతెన మీద రాత్రి దీపములు వెలి




పిఠాపురంరాజాగారు.




ధారకోటరాజాగారు.



వెంకటగిరిరాజాగారు.



ఉత్తర వల్లూరు జమీందారుగారు.



కపిలేశ్వరపురం జమీందారుగారు.




భద్రాచలం జమీందారుగారు.




నూజవీడు జమీందారుగారు.



దక్షిణవల్లూరు జమీందారుగారు.



ఆయుర్వేదకళాశాల మదరాసు.



ఆంధ్రజాతీయకళాశాల మచిలీపట్నము.

రివరెండు డాక్టర్ విలియం మిల్లరుగారు.

రఘుపతి వెంకటరత్నంనాయుడుగారు.

కిళాంబి రామానుజాచార్యులుగారు.

రాయసం వేంకటశివుడుగారు.

గించినప్పుడు గానవచ్చెడి శోభఁజూచి తీరవలయును. ఆవంతెనదాటి దేవాలయములోఁ బ్రవేశించునప్పుడు మన మొక యపూర్వమైన స్వర్గమునందుఁ బ్రవేశించుచున్నామని తోఁపకమానదు. వెలుపలను, లోపలను బంగారపుఁ బూతతో నిండియున్న యీ దేవాలయపు యప్రతిమ ప్రభయు, దేవాలయములోనుండి వచ్చుచున్న కర్ణమధుర వాద్యనాదములును, చిత్తమును ఆకర్షించెడి మంజుల సంగీతరవమును, వివిధవర్ణములుగల శాలువలు గప్పుకొని వేఱు వేఱు రంగుల శిరవస్త్రముల ధరించి, యచ్చటఁ దిరుగుచున్న సుస్వరూపులైన భవ్యపురుషులనుఁ జూచి క్రొత్తగా నచ్చటికిఁబోయినవాఁడు తన్ను తానే మఱచిపోవును.

ఈ దేవాలయము రెండంతస్తులు గలది; ముప్పది, ముప్పదియైదు అడుగు లెత్తుండును. దేవాలయములోని ముఖ్యభాగము చతుష్కోణాకృతిఁగలదియై నలుబదియైదు చదరపు టడుఁగులు వైశాల్యముగలిగి యున్నది. దేవాలయములోని చెక్కడపుఁబనియంతయు బంగారముతో మిక్కిలి మనోహరముగఁ జేయఁబడి శిల్పియొక్క నైపుణ్యాతిశయమును వేయి నోళ్ల వెల్లడిచేయుచున్నది. క్రిందియంతస్తులోను, మీఁదియంతస్తులోను చిన్నచిన్నయంగణములు నిర్మింపఁబడినవి. పైయంతస్తులోని మధ్యభాగము కప్పఁబడకుండఁ దెఱవఁబడియే యున్నది. అందుచే క్రిందనున్న 'గ్రంథసాహెబు' యొక్క పవిత్రస్థానమును, అచ్చట జరుగుచున్న పూజలు మొదలైన యుత్సవములను, పైయంతస్తునుండి చక్కఁగఁజూడవచ్చును. పైయంతస్తులో నొకభాగమందు గురురామదాసుని సమాధికలదు. క్రిందియంతస్తుమీఁద శ్రీమంటపమున్నది. అచ్చట గురునానక్, గురుగోవిందులయొక్క గ్రంథములున్నవి. అవి జరీవస్త్రములోఁ జుట్టఁబడి సువర్ణమయమైనయెత్తుపీఠముమీఁదఁబెట్టఁబడియుండును. ఈ పీఠముమీఁద సుందరమైన ఒక యాచ్ఛాదనముండును. దానికి రత్నకంబళములతోను, మాణిక్యములతోను జేయఁబడిన కుచ్చులు గలవు. హిందూజనులు విగ్రహమును దేవుఁడనుకొని దానికే విధముగా నైన యుపచారములు చేసినట్లు సిక్కువారీగ్రంథమును దేవుఁడని నమ్మి దీనికి శయ్యాద్యనేకభోగములనేకములు జరుపుదురఁట! సువర్ణమందిరమంతయు సువర్ణప్రభలచే దేదీప్యమానంబుగా నున్నందున చూచువారు తాము కుబేరనగరమునందుంటిమా యేమి యని భ్రమపడుదురు.

ఈ దేవాలయమునందు మడి, మైలయను విచారణగాని, జాతివివక్షతగాని లేనందున దేవాలయములోనికి అందఱును వెళ్లవచ్చును. పెక్కుయూరోపియనులులోనికిఁబోయి, ఈ గ్రంథరాజమును దర్శించుకొని వచ్చెదరు. ఆ దేవాలయములోని పూజారులను అకాలీలనియెదరు. దేవాలయమునుఁ జూడఁబోవు ప్రేక్షకులకు నీయకాలీలు మిక్కిలి మర్యాదతో స్వాగతమిచ్చి దేవాలయమంతయు నచ్చటి దేవతలనందఱిని చూపించెదరు. లోనికి పోవువారు చరమపాదరక్షలను(చెప్పులను) వెలుపలనే విడువవలయును. ప్రేక్షకులేమతమువారైనను ఆ గ్రంథరాజమునకుఁ గొంతధనము సమర్పింపవలయును. అచ్చటి దేవతకు చందనాదులతోఁ బూజచేయరు. పుష్పము లర్పించుటయే నచ్చటి పూజావిధానము. పూజచేయఁబడిన పుష్పములనే ప్రసాదముగ నిచ్చెదరు. తొమ్మిదవకాంగ్రెసు సభ లాహోరుపట్టణములో జరిగినప్పుడు లోకమాన్యుఁడగు దాదాభాయి నౌరోజి దేశభక్తాగ్రేసరుఁడు దాని కాంగ్రెసనాధిపతిగా నుండెను. అప్పుడాతఁడు అమృతసరపట్టణమునకుఁబోయి నీదేవాలయమును దర్శించి దానికి 101-రూపాయిలు కానుక సమర్పించెను! ఈ దేవాలయమును జూడఁబోయిన యూరోపియనులుగూడ నిట్లేకానుకల సమర్పించుచుందురఁట!

అమృతాంజనము:—ఇంట గెలిచి రచ్చ గెలువవలయును. శరీరమందున్న బాధను తొలగించుకొని ధనమునుగూర్చ గడగవలయును. పడిశము, తామర, తీట, దగ్గు, వాపులు, బిళ్లలుండిన వానికి అమృతాంజనమును బ్రయోగింపుము. మూఁడుపూటలలోఁబోవును.

సిక్కువారి ధర్మగ్రంథమున కింతగౌరవాధిక్యతగ లుగుటకు నొకకారణముగలదు. వారిచరమాచార్యులగు గురుగోవిందులవారు పరమపదము నొందినపుడు "ఇకమీకు క్రొత్తయాచార్యులతో బనిలేదు. ఈ గ్రంథమే మీకు నిక యాచార్యుఁడు; దీనిని ఆచార్యపీఠముపై స్థాపింపుఁడు" అని యానతిచ్చెనఁట. అప్పటినుండి సిక్కులందఱికి నాగ్రంథమే గురువయ్యెను.

ఈ దేవాలయమునకు దూర్పున నొకతీర్థముగలదు. అది మిక్కిలి పవిత్రమయినదనియెంచి ప్రతిదినమును వేలకొలఁది సిక్కులందు స్నానముచేయుచుండెదరు. ఈ పుణ్యతీర్థమునుఁబట్టియే అమృతసరపట్టణముయొక్క మాహాత్మ్యమెక్కువై యది పంజాబులోని యన్నిపట్టణములకు శిరోభూషణమయ్యెను. ఈ తీర్థమునకు చుట్టును అనేకరాజులును, సరదారులును, అత్యంతసుందరములైన రాజమందిరములను గట్టించిరి. అవి మిక్కిలి ప్రేక్షణీయములు. ఆప్రాసాదములన్నియు, ఏకసూత్రముగా సరస్సుచుట్టునున్నందున, నవి దేవాలయసంరక్షణార్థమై కట్టఁబడిన దుర్గమువలె గాన్పించును. ఈ ప్రాసాదశిఖరములమీఁదినుండి దేవాలయమువంకఁ జూచినయెడల నది నీళ్లలోనుండి బైకివచ్చుచున్న బ్రహ్మాండమైన సువర్ణకలశమువలె గాన్పించును. ఆకలశముపై సహస్రరశ్మి సూర్యభగవానునియొక్క కిరణములు పడి యవిజలమందంతటను ప్రతిబింబితమైనప్పుడు గానవచ్చెడు దివ్యతేజస్సు అనుభవైకవేద్యము.

ఈ దేవాలయమునందు మఱియొక విశేషము కలదు. ఇచ్చటరాత్రింబవలును ఎడతెగక, కర్ణమధురమైనగానము జరుగుచుండును. అందుకై సంగీతశాస్త్రకుశలులనేకులు నియమింపఁబడియున్నారు. వారు తమతమ వంతులప్రకారము వచ్చిగానము చేయుచుందురు. ఇట్లిరువదినాలుగు గంటలవఱకును ఎడతెగకసంగీతసేవ జరుగుచున్న దేవాలయము మఱియొకటి హిందూదేశముననున్నదని తోచదు. పంఢరీపురమునందుమాత్రమున విఠ్ఠల్ విఠ్ఠల్ యను నామస్మరణయు తాంబూరధ్వనియు రాత్రింబవలును వినవచ్చుచుండునఁట.

సిక్కుమతములోని ముఖ్యసిద్ధాంతములు కొన్ని ఈ క్రిందనిచ్చుచున్నాము:—"దేవుఁడొక్కఁడు. ఆతఁడు మనుష్యులందఱిని సమానముగా నిర్మించెను. వారిలో జాతిభేదములేదు. జాతిభేదమును పాటించుటమహాదోషము. విగ్రహారాధనచేయుటవలన దేవునికి గోపమువచ్చును. కావున దానిని మానవలయును సజ్జనులకు దేవలోకమునందు నప్రతిమసౌఖ్యము ప్రాప్తించును. గోమాంసము తినఁగూడదు, బీదలకు దానముచేయవలయును. అందును పరమేశ్వరభక్తునినెక్కుడుగా జూడవలయును. ఖాల్సాకొఱకు అనగా సిక్కుమతసంరక్షణార్థమై యుద్ధముచేయుట శాస్త్రసమ్మతము. మతసంరక్షణార్థమై ప్రాణమును, ధనమునుగోల్పోయినయెడల, నది ఈశ్వరునకు సమ్మతమగును. తన పూర్వమతమునందలి యజ్ఞానమును తెలిసికొని, ఈమతమునందలి జ్ఞానమును చక్కఁగనెఱిగి ఈ మతములోనికి రాఁదలఁచెనేని, అట్టివాఁ డేమతమువాఁడైనను దానిని సిక్కుమతములోనికిఁ జేర్చుకొనవచ్చును" ఈచివరసిద్ధాంతము ననుసరించి, కొన్ని సంవత్సరముల క్రిందట పటియాలాసంస్థానాధీశ్వరుఁడు ఒకయూరోపియను స్త్రీతోవివాహ మాడు సమయమున నామెకు మొదట సిక్కుమతదీక్ష యొసంగెనఁట!

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

ఆర్యసమాజము.

(మ-రా-రా-శ్రీ. ఆదిపూడి - సోమనాథరావుగారిచే వ్రాయఁబడినది.)

ఓమ్ భూర్భువస్స్వః తత్సవితుర్వరేణ్యమ్ భర్గోదేవస్యధీమహి ధియోయోనః ప్రచోదయాత్.

ఎవఁడు శరీరమునకుఁ బ్రాణమువలె అనంతకోటి బ్రహ్మాండములకు నాధారమైయున్నాఁడో, ఎవఁడు పవిత్రస్వరూపుఁడై మనహృదయములలోనుండు సమస్తమైన కల్మషములను అగ్నివలె భస్మముఁజేసి మనలను బరిశుద్ధులుగఁ జేయుచున్నాఁడో, ఎవఁడు ఆకాశమువలె నంతటవ్యాపించి యన్నిటినిజూచుసర్వసాక్షియైయున్నాఁడో ఎవఁడు లోపలనుండియే బ్రహ్మాండకోటులను అత్యద్భుతముగసృజించుచున్నాఁడో ఎవఁడు అనంతకల్యాణగుణస్వరూపుఁడై మనలను సమస్తమైన సద్గుణములచేత నలంకరించుచున్నాఁడో, ఎవఁడు జ్ఞానస్వరూపుఁడై సూర్యునివలె మనహృదయములలోనుండు అజ్ఞానతిమిరము నంతనుదూరముఁ జేయుచున్నాఁడో, ఎవఁడు ఆనందస్వరూపుఁడై మనహృదయములోని సమస్తమైన సంతాపములను ఉపశమింపఁజేయుచున్నాఁడో అట్టి పరమపురుషుఁడైన పరమేశ్వరుఁడు తనవిచిత్రమైన స్వరూపమును మనమందఱము గనుఁగొని కృతార్థులగుటకు మనయొక్కబుద్ధిని బురికొల్పునుగాక. చక్కఁగా బలపఱచునుగాక, బాగుగా వికసింపఁజేయునుగాక.

మిత్రులారా! విద్య, వీర్యము, బలము, ధైర్యము, న్యాయము, దయ, శాంతి ఇవి పరమేశ్వరునియొక్కగుణములు. ఏ దేశములో వీనికి గౌరవమున్నదో అనఁగా ఏదేశస్థులు వీనిని బరమాదరముతో సేవించుచున్నారో ఆదేశము సర్వోత్కృష్టమైన దేశమగును. ఈగుణములను సేవించువారికే ఆర్యులనిపేరు. ఆంగ్లభాషలోని gentleman అనుపదమును జపానుభాషలోని Bushi అనుపదమును ఇంచుమించుగా దీనితో సమానమైయున్నవి. ప్రస్తుతము మనము ఈగుణములను గౌరవించుచున్నామో లేదో కొంతవిచారింతము.

1. విద్య : ప్రయప్రయాసములకోర్చి దూరదేశములకుఁబోయి విద్యను సంగ్రహించుకొనివచ్చిన మనవారిని వెలివేసి నానావిధములఁ గష్టపెట్టుచున్నాము. వారు నేర్చుకొనివచ్చినవిద్య సఫలమగునట్లు తగినంతధనముచేఁ బ్రోత్సాహముచేయక వారివిద్య వారిలోనే జీర్ణమగునట్లు చేయుచున్నాము. విద్య నేర్చుకొనుమంచితరుణమున స్త్రీపురుషులకు వివాహముచేసి వారివిద్యకు భంగమును గలిగించుచున్నాము. కాఁబట్టి మనము విద్యను గౌరవించుచున్నామో అగౌరవపఱచుచున్నామో మీరే యోచింపుఁడు.

2. వీర్యము : వీర్యము పక్వమైనకొలఁది ముఖమునకు తేజస్సును గలిగించును. బుద్ధిని వికసింపఁ జేయును. పురుషునకు వీర్యమెట్టిదో స్త్రీకి రజస్సు అట్టిది. పురుషునకు వీర్యము 25వ ఏటను స్త్రీకిరజస్సు 16వఏటను పక్వమగును. అప్పుడు స్త్రీపురుషులకు వివాహమైనయెడల బలమైన సంతానముగలిగి చిరకాలము జీవించును. అట్టి ప్రౌఢవివాహములను జేసికొన్న స్త్రీపురుషులు విద్యావంతులుగ నుండుటవలనను పరస్పరానురాగముచేత వరించుటవలనను దీర్ఘానురాగముగలిగి ముఖవికాసముకాని బుద్ధివికాసముకాని తగ్గక చిరకాలముజీవించి దేశమున కలంకారముగ నుందురు. దీనికి మారుగా మనము చేయుచుండు బాల్యవివాహములవలన మనము వీర్యమునుగౌరవిం

చుచున్నామో అగౌరవపఱచుచున్నామో మీరే యోచింపుఁడు.

3. బలము: బలము బ్రహ్మచర్యమువలనను వ్యాయామము వలనను భోజనమువలనను గలుగుచుండును. ఇంటిలోబలమునకుఁ బ్రసిద్ధికెక్కిన మల్లురయొక్కపటములనుబెట్టి బాలురయొక్క కోమలహృదయములయందు సుగుణాంకురమును నాటుటకుమారుగఁ నింద్రియోద్రేకమును గలిగించుపటములనుంచుటచేతను సుగుణప్రభావమును మనస్సులోఁబురికొల్పునవలలకుమారుగ మదోద్రేకమును గలిగించుపుస్తకముల నింటఁజేర్చుటచేతను వివాహాదిశుభకార్యములయందు వేశ్యలనృత్యగానంబులకవకాశమిచ్చుటచేతను బాల్యవివాహములచేతను బ్రహ్మచర్యమునకు భంగమును గలిగించుచున్నారము. మనలో ధనవంతులగువారు వ్యాయామమెట్టిదో యెఱుఁగక మందులచేతను సోడాబుడ్లచేతను ఆహారమును జీర్ణింపఁ జేసికొనుచున్నారు. వేశ్యాసంగమాదిదోషములచే వీర్యభ్రష్టులైనిస్సంతానులగుచున్నారు. ఇట్టివారికి బలమెట్లుండఁగలదు? ఇంక దరిద్రులకన్ననో తినుతిండికంటె వ్యాయామమెక్కువయయి అస్థులు జీర్ణించి పోవుచున్నవి. ఇట్టిస్థితిలో వీరెట్లు బలవంతులుకాఁగలరు. ఇంకనడిరకము వారన్ననో వారికిగ్రంథవ్యాసంగమెక్కువయయివ్యాయామమునకు అవకాశమే చిక్కకున్నయది. దేశీయ వ్యాయామమును విద్యావంతులు పరిగ్రహింపకుండుటచేత నదిమూఢులనాశ్రయించి రాణింపకున్నయది. మొత్తముమీఁద మనదేశములో బలమునకు గౌరవము చాలదక్కువగనున్నది.

4. ధైర్యము: సత్యాసత్యములను నిర్ణయించుకొనుటకుఁ బరమేశ్వరుఁడు మనకు బుద్ధిని బ్రసాదించియున్నాఁడు. అట్టిబుద్ధిని ఉపయోగించి స్వయముగా సత్యాసత్యములను విమర్శించి సత్యమును గ్రహించుటకుమారుగ ననేకులు సత్యాన్వేషణమందుఁ బరులకాధీనపడియున్నారు. దీనివలన మనలో విమర్శనాశక్తియుఁ బ్రతిభయు నానాటికి క్షీణించుచున్నయవి. కొందఱిలో సత్యమును గ్రహించుశక్తియుండియును సత్యమని నమ్మినదానిని ఆచరణలోఁ బెట్టుటకుఁగావలసిన ధైర్యముమాత్రము ఇంచుమించుగా శూన్యమగుచున్నయది. కాఁబట్టి దీనివలన ఆత్మగౌరవము మనలోఁజాలమట్టుకుఁ దగ్గిపోవుచున్నది. గనుకనే మనము విదేశస్థులకడఁ బరిహాసపాత్రు లగుచున్నాము. మొత్తనుమీఁద మనము ధైర్యమును ఎక్కువగ నాదరించుచుండుట లేదు.

5. న్యాయము: సదాచారులును విద్వాంసులునగు నెందఱినో మహాత్ములను శూద్రులని పంక్తిబాహ్యులుగఁ జేయుచున్నాము. నిరక్షరకుక్షులును దురాచారులునగు నెందఱినో దురాత్ములను బ్రాహ్మణులని పంక్తిలోఁ జేర్చుకొనుచున్నాము. ఇదిన్యాయమో అన్యాయమో మీరే యోచింపుఁడు. ధనాశాపరులయి చిన్నచిన్నకన్నెలను వృద్ధులకుఁ గట్టిపెట్టుచున్నాము. విద్యావంతులనుదురభిమానముచేకట్నమునుగొనిపిల్లలను వివాహమాడుచున్నాము. గృహకార్యనిర్వహణమునకు వరాన్వేషణమునకును దగినంత తెలివితేటలు లేనిపసికూనలకు వివాహముచేయుచున్నాము. స్త్రీయొక్కవిద్యకంటెఁ బురుషునియొక్క విద్యకు నెక్కువ ధారాళముగఁ దోడ్పడుచున్నాము ఇవన్నియు న్యాయమో అన్యాయమో మీకందఱికిని బాగుగఁ దెలిసియేయున్నవి. గనుకమనలో న్యాయమునకుఁగూడ నంతగౌరవము కానరాకున్నది.

6. దయ: ఇది సుగుణరాజము. ఇదిలేనివాఁడు మనుష్యనామమునకు అర్హుఁడుకాఁడు. ఇట్టియమూల్యరత్నమునకు మనలోనెంతగౌరవమున్నదో కొంతవిచారింతము. నామమాత్రమునకు వితంతువేకాని అన్నివిధములకన్నె యైయుండుబాలవితంతువుయొక్క వివాహమును నిరసించువానిని మన మేమనవచ్చును !

అతని నిందింపవలసినపని లేదు.అతఁడుతనకార్యము చేఁదన్నుఁదానే నిందించుకొనుచున్నాఁడు. తగినయవకాశమిచ్చినయెడల సదాచారులును విద్వాంసులునై దేశమున కలంకార ప్రాయులుగావలసిన మనసహోదరుల నెందఱినో హీనజాతివారను పేరుచేనణచిపెట్టియున్నారము. ఈమహాపాతకమునకు ఉచ్చజాతివారని పేరుపెట్టికొని యున్నవారందఱమును బరమేశ్వరునకు నుత్తరవాదులమై యున్నవారము.బ్రదికియుండినయెడల మనకెక్కువ యుపకారమొనరింపఁగల పశువులను యజ్ఞమునకుఁగాని బలికిఁగాని భోజనమునకుఁగాని యుపయోగించు వారు దయకు దూరులగుటచే దయానిధియగు పరమేశ్వరునకుఁ జాలదూరముగనున్నారని దృఢముగాఁ దలంపవలయును. మనలోనట్టివారెందఱోయున్నారు. సహోదరప్రాయులగు నెందఱోయువతులు వేశ్యావృత్తి నవలంబించి మనదేశమునకుఁ గళంకమును దెచ్చుచున్నారు. వీరిని బ్రోత్సాహపఱచువారు కొందఱుండుటఁబట్టియే యీజాతియుండుటకు అవకాశముకలిగినది. ఎట్లైననేమి వేశ్యావృత్తిని నవలంబించినవారును వారిని బురికొల్పువారును ఇద్దఱును నింద్యార్హులే అయియున్నారు. కాని మార్దవమైన హృదయముగల స్త్రీలనుదిద్దుట సులభసాధ్యమైయుండియును మనము వారియందు జాలిఁగొనక తటస్థులమైయుండి నందులకు మనమెంతయు సిగ్గుపడవలసియున్నది.

మనలోఁద్రాగుడు నానాటికి వర్ధిల్లుచున్నది. త్రాగుఁబోతులు వివేకములేకపోవుటచేత పోతులేయగుచున్నారు. వీరిమూలమున కుటుంబములకుఁ గుటుంబములే కూలిపోవుచున్నవి. మనకనికరము వీరివైపునఁ బొఱకుండుటచేతనే ఈదురాచార మింత ప్రబలుటకు గారణమైనది.

ఇవన్నియుఁ బట్టి చూడఁగా మనలో దయకును అంతగౌరవమున్నట్టు కనఁబడదు.

7. శాంతి :సమస్తసద్గుణములు గలిగినప్పుడు మన మనస్సులోఁ గలుగునెమ్మదికి శాంతి యనిపేరు.పైఁజెప్పఁబడిన దుర్గుణములన్నియు మనలో నిట్లుప్రబలమైయుండఁగా మనకు శాంతియెక్కడిది.

కాఁబట్టి యిన్నికళంకములచే రూపుమాసియుండిన యార్యావర్తమును మరలనిష్కళంకముగాఁ బ్రకాశింపఁజేయుటకు మనయొక్క పవిత్రమైన ధర్మము నవలంబింపవలసియున్నది.ఆధర్మమే వైదికధర్మము.ఈ ధర్మమును బోధించుటకు నేర్పడిన సమాజమే ఆర్యసమాజము. ఈ సమాజము బోధించునట్టి ధర్మము సార్వభౌమికము. అనఁగా ఈ ధర్మము ఒకజాతివారికిఁగాని యొకదేశమువారికిఁగాని గాక మనుష్యమాత్రున కన్వయించుచున్నదని యర్థము.మనుష్యునిలో నణగియుండు సమస్తశక్తులును జక్కఁగా వికసించి లోకోపకారముగఁ బరిణమించుటకు ఈశ్వరునియొక్క యథార్థమైన జ్ఞానమును దానినుండి కలుగు యథార్థమైన భక్తియును దానినుండి పరిణమించు యథార్థమైన ఆత్మసమర్పణమును ముఖ్యములని యీ సమాజముయొక్క ముఖ్యమైన యభిప్రాయము.

వేదమొక్కటియే పరమేశ్వరునియొక్క యథార్థమైనజ్ఞానమును బోధించుచున్నది. కాఁబట్టి దానినుండియే మనకు నిజమైనభక్తియు నాత్మసమర్పణయుఁ గలుగఁగలదు.

సర్వాంతర్యామియగు పరమేశ్వరుఁడు ఆంధ్రులలో నీవైదికధర్మాగ్నిని బ్రజ్వరిల్లఁజేయునుగాక యని ప్రార్థించుచు నన్నీవ్యాసము వ్రాయుటకుఁ బురికొల్పిన ఆంధ్రపత్రికాధిపతులకు నాకృతజ్ఞతను సూచించుచు నింతటితో విరమించుచున్నాఁడను.

ఒకచిన్న మనవి.

1. ఆంధ్రభోజుఁడని ప్రసిద్ధిగాంచిన శ్రీకృష్ణదేవరాయలయొక్క చరిత్ర [పద్యకావ్యము.]

2. భక్తిరసప్రధానమైన సర్వమాన్యశతకము.

3. ఆర్యసమాజస్థాపకులగు శ్రీదయానందసరస్వతీస్వాముల చరిత్ర [వచనము.]

ఈ మూడుగ్రంథములును నాయొద్దనుచితముగా దొరకును. వలయువారలు పోస్టుఖర్చులుమాత్రము భరింపవలెను.

ఆదిపూడి - సోమనాథరావు,
పిఠాపురం, (గోదావరి)
అని వ్రాయవలయును.

పరిశ్రామికవృత్తులు.

(మ-రా-రా-శ్రీ. వంగల వేంకటనారాయణ బి. ఏ గారిచే వ్రాయఁబడినది.)

ఆంధ్రపత్రికాధిపతి గారు తాము నూతనముగా ప్రచురింపఁబోవు ఉగాదిసంచికకు ఆంధ్రదేశములో పరిశ్రామికవృత్తులను గురించియు, నూతనముగ మొలకలెత్తుచున్న పరిశ్రామికోద్యమమువలన కలుగు లాభములను గురించియు ఈవిషయములలో పాటుపడ నుద్దేశించి విదేశములకేగి అనుభవమును సంపాదించి తిరిగివచ్చిన నన్ను కోరినందున ఈవ్యాసమును వ్రాయఁబూనితిని:—

తొల్లి భరతఖండము స్వతంత్రరాజ్యలక్ష్మిచేనిండియున్న కాలమునందు అఖండైశ్వర్యములతో తాండవమాడుచు విదేశీయుల నాకర్షించుటకు కారణము అప్పటి పరిశ్రామికవృత్తులయొక్క అభివృద్ధియే యని వేరుగా చెప్ప నక్కరలేదు. ఇప్పుడు ఏయేదేశములనుండి మనము అనుదినమును ఉపయోగించు బట్టలు చక్కెర మొదలగు వస్తువులు దిగుమతికాబడుచున్నవో ఆదేశములవారు ఆకాలమునందు మనదేశమునుండి యీయీవస్తువులను తమదేశమునకు విచిత్రవస్తువులగా గొనిపోవుచుండెడివారు. విదేశీయులు ఇప్పటివలె మనదేశమునకు బట్టలుమొదలగునవి దిగుమతిచేయుటకు మారుగా మనదేశమునుండి వారిదేశములకే ఎగుమతిచేయుచుండెడివారు ఈస్టుఇండియాకంపెని వర్తక సంఘమువారు వర్తకమునకై మనదేశమునకు క్రొత్తగావచ్చినప్పుడు తమప్రభువునకు ఒకసౌనుచక్కెర మనదేశమునుండి బహుమతిగా పంపిరట. మనదేశములో తయారగు డక్కా మసిలినులు మొదలగు సన్ననినస్త్రీ ములను క్యాలికోఅద్దకపుబట్టలును విస్తారముగా సీమ మొదలగు దేశములకు ఎగుమతిచేయుచుండెడివారు. ఆహా! కాలచక్ర మెట్లు మారినది! ఇంతఉన్నతదశయందున్న మనపరిశ్రామికవృత్తులు, విదేశవర్తకమువలన ఎట్లుకృశించిపోవునో చదువరులు తెలుసుకొని సాధ్యమయినంతవరకు మన శక్తి వంచనలేక యంత్రసాహాయ్యముల వలన మనపరిశ్రమలను పునరుద్ధారణ చేయుటకు మనదేశస్థు లందరును ప్రయత్నింపవలసియున్నది. మనయాంధ్ర దేశములో ఏయేపరిశ్రమను యంత్రసాహాయ్యములవలన నూతనపద్ధతుల నవలంబించి యత్యంతలాభకరముగా స్థాపింపఁదగునో యీదిగువ నుదాహరించెదను.

ఎముకలు పొడిచేయుయంత్రశాలలు.

Bone mills.

అన్ని పరిశ్రమములకును కావలసిన సరకులను ఇచ్చునది సేద్యము కాఁబడుచున్నభూమి గాన సస్యములను వృద్ధిచేయు పరిశ్రమలు ప్రప్రథమము నత్యావశ్యకములు. మనజిల్లాలో కాలువలాధారమువలన ముఖ్యముగా వరిపంట అధికము; కాని ప్రతిసంవత్సరమును ఒకేవిధమైన వరిపంటపొలములయందు విరామములేక పండించుటచే ఆ పైరునకు కావలసిన పదార్థములు పొలములోనుండి పోవుచున్నవి. ఇవి తిరిగి భూమికిచేర్చనియెడల సస్యము తిన్నగా పండదు కావున పొలమునకు పెంటకట్టుట ఆవశ్యకము. వరిపంటకు సాధారణముగా ఇప్పటివఱకును పాటిమన్నుపోయుచున్నారు. ఇది రానురాను తక్కువమగుటయేకాక బహుప్రియమగుచున్నది. పొలములుకూడ మెరకయగుచున్నవి. వరిపంటకు కావలసిన ఉప్పుపదార్థములు పాటిమన్నులోకంటె ఎముకలపొడియందు ఎక్కువయున్నవి. గాన పొడి వరిపంటకు మిక్కిలి ఉపయోగకరము. పొలములుకూడ యిదివైచినయెడ మెరక కావు ఎముకలు మనవైపునుండి విస్తారము ఎగుమతియగుచున్నవి. ఇవి పొడిగాచేయుటకు కొన్ని యంత్రశాలలు స్థాపించినచో వ్యవసాయదారులకు మిక్కిలి లాభకరముగా నుండును. ఎముకలుపొడిచేయు యంత్రశాలలవలనకూడ లాభమురాగలదు. ఒకధాన్యపుమరకు కావలసిన ధనముతో ఎముకలు పొడిచేయు యంత్రశాలలు స్థాపింపవచ్చును. తెనుగుజిల్లాలలో ధాన్యపుమరలు విస్తారమగుటచే కొన్నిటిలో పనిజరుగుటలేదు ఇవిలాభకరములుగాలేనిచోట వీటిలో ఎముకలు పొడిచేయు యంత్రములను చేర్చి పనిచేసినచో లాభించును.

నూనెలుచేయుయంత్రశాలలు.

Oil mills.

ఆంధ్ర దేశములో నూనెలనిచ్చుగింజలు విస్తారము పైరగుచున్నవి. ఆముదము, నువ్వులు, కొబ్బరి, వేరుసెనగ, ప్రత్తిగింజలు మొదలగు అనేకరకముల గింజలు విస్తారముగా ఇతరదేశములకు ఎగు

మతి కాబడుచున్నవి విదేశములలో అనేకనూనెయంత్రశాలలకు (Oil mills) పనియిచ్చుచున్నవి అక్కడనుండినూనెలుకూడ మనదేశమునకు దిగుమతి కాబడుచున్నవి ఈగింజలు ఎగుమతి చేయుటవలన మనదేశమునకు అనేకవిధముల నష్టముకలుగుచున్నది. నూనెయంత్రశాలలో గింజలనుండి నూనెతీసినతర్వాత మిగులుపిండి చాలవిధముల నుపయోగింపబడును. ఇది పొలములకు పెంటగా నుపయోగించును.

పిండి గూడలకు విలువైన యాహారపదార్థమగును. జపానుదేశములో మనదేశమునుండి ఈనువకపిండిని దిగుమతిచేసి పొలములకు పెంటగామార్చు యంత్రశాలలనేకములుగలవు. కాన కొన్నినూనె యంత్రశాలలు స్థాపించినచో మిక్కిలి లాభకరముగానుండును. కొబ్బరినారతో త్రాళ్లను మోకులను చేయుయంత్రశాలలు స్థాపించుటకుకూడ చాల అవకాశమున్నది. తిరువాన్కూరు (Travancore) లో కొబ్బరినారతో మోకులను, చాపలనుచేయు గొప్పయంత్రశాలలు విస్తారము లాభమునిచ్చుచున్నవి. కొబ్బరి చిప్పలనుండి (Acetic acid) ఏసిటిక్కు ఆసిడ్ అను ద్రావకమును గూడబట్టీలచే (Destilation) తీయవచ్చును. ఈపరిశ్రమ స్వల్పధనముతో స్థాపించవచ్చును

సబ్బు, క్రొవ్వువత్తుల పరిశ్రమ
Soaps & Candles Industry.

నూనెయంత్రశాలలు స్థాపించుటవలన ఈపరిశ్రమలకు కావలసిన నూనెలు చవుకగా దొరకును. క్రొవ్వువత్తులు చేయుటకు స్టేరిను (stearin) చవుకనూనెలనుండి చేయుయంత్రశాలలు స్థాపించినచో విదేశపుక్రొవ్వు వత్తులకన్న చాలచౌకగా అమ్మవచ్చును. వీనికి కావలసిననూనెలు విదేశములవారు మనదేశమునుండి దిగుమతిచేసుకొని వానినుండి స్టేరిను (stearin) చేసి అది క్రొవ్వువత్తులుగామార్చి మనదేశమునకు పంపుచున్నారు. మనమే యిక్కడ స్టేరినుచేయుయంత్రశాలలు స్థాపించినచో స్టేరినుబహుచౌకగా చేయనగును. అప్పుడు స్వల్పధనముతోనే అనగా 4, 5 వందల రూపాయలతో క్రొవ్వువత్తులుచేయు పరిశ్రమను అనేకజనులు అవలంబించవచ్చును. ఈస్టేరినుచేయు యంత్రశాల స్థాపించినచో దీనినుండి గ్లిసరిను (Glycerine) కూడ చేయవచ్చును. ఇది విస్తారము సబ్బులయందును పరిమళపునూనెలయందును ఔషధములయందును ఉపయోగింపఁబడును.

Textile Industries.
నేతపరిశ్రమలు.

మనజిల్లాలలో ప్రత్తివిస్తారము పైరగుచున్నను, నూలువడుకు యంత్రశాలలుగాని బట్టలునేయు యంత్రశాలలుగాని ఏమియులేవు. గుంటూరునందును, కాకినాడయందును, దూది బేలులుగాకట్టు యంత్రశాలలు (Cotton presses.) కొన్ని కలవు ఈబేళ్లన్నియు బొంబాయి మొదలగు పట్టణములకును, విదేశములకును ఎగుమతి కాబడుచున్నవి ఈదూదినుండి యిరువది, ముప్పది, నంబరు నూలు బహు లాభకరముగా చేయవచ్చును ఒక్కనూలువడకు యంత్రశాలనైనను స్థాపించినచో దానియొక్కలాభమును మనవారు ప్రత్యక్షముగా చూడగలరు. కొంతకాలము క్రిందట గోదావరిజిల్లాలో ఒక నూలువడకు యంత్రశాలను కొందరు వర్తకులు, జమీందారులు స్థాపింప ప్రయత్నించుచుండిరని వినియుంటినికాని ఆప్రయత్నములు కొనసాగలేదు. బొంబాయి రాజధానిలో నూలువడకునట్టియు, బట్టలునేయునట్టియు, యంత్రశాలలు వందలకొలది కలవు ఈకంపెనీలవారు సంవత్సరమునకు నూటికి రు. 25లు తక్కువగాకుండ, కొన్నిసంవత్సరములయందు ఏబది అరువది రూపాయలవంతునకూడ లాభమును భాగస్థులకు పంచిపెట్టుచున్నారు. లక్షలకొలది ఆదాయముగల అనేకులు జమీందారులు, వర్తకులుగల మనయాంధ్రదేశములో నేటివరకును నిట్టి యంత్రశాలలులేకుండుట మిక్కిలి శోచనీయము. చేతినేతకు ప్రసిద్ధికెక్కినస్థలములలో నేతగాండ్రు మంచిసన్నని వస్త్రములను తయారుచేయుచున్నప్పటికి, సామాన్యజనులకు కావలసిన ముతక బట్టలను చౌకగాచేయుటకును విదేశపు యంత్రశాలలచేత తయారగు దోవతులు మొదలగుబట్టలంత చౌకగా సమకూర్చుటకును, బట్టనేయు యంత్రశాలలు కొన్నికూడ అవశ్యము. ఇదియును పైనచెప్పిన నూలువడకు యంత్రశాలలతోచేర్చి స్థాపించినచో మిక్కిలి లాభకరముగా నుండును.

ఇవి స్థాపించుట కవకాశము లనేకములుగలవు. బట్టలకును, నూలునకును, రంగులువేయు యంత్రశాలలుకూడ విస్తారము లాభకరముగానుండును. విదేశములనుండి ఎరుపు, నలుపు, పసుపు మొదలగు రంగుమట్లు వేలకొలదిబేళ్లు దిగుమతి కాబడుచున్నవి. ఇట్టి యంత్రశాల యిరువదివేల రూపాయలతో ఆరంభింపవచ్చును. క్రొత్తమోస్తరు రంగునూలును సప్లయిచేసినయెడల చేతినేతగాండ్రకు క్రొత్తమోస్తరు చెక్కులు, చీరలు మొదలగునవి నేయుటకు వీలుగానుండును. ఈయంత్రశాలలవలనకూడ విస్తారము లాభమువచ్చును. తెలుపుచేసినబట్టలు, చీట్లుతానులు చీరలు మొదలగునవి సంవత్సరమునకు సుమారు 9కోట్లరూపాయల విలువగలవి దిగుమతియగుచున్నవి. స్వదేశపు చీటిగుడ్డలు, అద్దకపు చీరలు షర్టింగ్సు (Shirtings) మొదలగునవి చేయుటకు అద్దకపు యంత్రశాలలు ముఖ్యావశ్యకము. కాని ఒకయంత్రశాలను స్థాపించుటకు 5లక్షలు కావలెను. నూటికి ఏబదిరూపాయలవంతున

లాభమునిచ్చును. నేత పరిశ్రమ విస్తారముగా వృద్ధిచెందియున్న బొంబాయిపట్టణము ఈపరిశ్రమకు అన్నివిధముల వీలుగానుండును.

Chemical Industries.

గోదావరి క్రిష్ణాజిల్లాలలో చక్కెరచేయుటకు కావలసిన చెఱకు, తాటిబెల్లము విస్తారముగా పైరగుచున్నవి. సంవత్సరమునకు మనము పదికోట్లరూపాయల విలువగల చక్కెరను దిగుమతి చేయుచున్నాము. చెఱకురసమును బెల్లముగా చేసి ఎగుమతిచేయుచు చక్కెరను దిగుమతిచేయుచున్నాము. ఇట్లు బెల్లముగాచేయుటవలన చెఱకురసములోనున్న చక్కెర చాలానష్టమగుచున్నది. చెఱకు నాటుగానుగులు మంచి బలమయినవి కాక పోవుటవలన చెఱకులోనున్న రసమంతయు వచ్చుటలేదు. చెఱకు విస్తారము పండించు జావాదేశములో చెఱకు కఱ్ఱలనుండి రసమును, బెల్లము చేయకుండ, వ్యాక్యూము పేనులలో (Vaccum pans) ఆవిరిచే చక్కెరయగునట్లు కాగ పెట్టుదురు. ఆదేశమునుండి చక్కెర మనదేశమునకు విస్తారము ఎగుమతిచేయుచున్నారు. ఇట్టి యంత్రశాలల నొకదానినైనను గోదావరిజిల్లాలో స్థాపించినయెడలవిస్తారలాభకరము గానుండును. అనకాపల్లిలో చక్కెరచేయుట కొక కంపెనీ యేర్పడినది. ఇది త్వరగా పనియారంభించినయెడల మార్గదర్శిగా నుండును. సామర్లకోటలో బెల్లమును చక్కెరచేయుచున్న ఫ్యాక్టరీకంపెనివారి యంత్రశాల చాలలాభకరముగ పనిచేయుచున్నది.

Cement & Glass.

ఆంధ్రజిల్లాలలో సిమెంటు పరిశ్రమలకు కావలసిన మంచి సున్నము, బంకమట్టి, తెల్లయిసుక, స్ఫటికరాయి విస్తారము దొరకును. బెజవాడలో సిమెంటుచేయుటకు 4 లక్షల రూపాయల మూలధనముతో ఇంగ్లీషువర్తకుల ఒకకంపెనీ రిజస్టరు చేయబడినది. దీనివలన సంవత్సరమునకు లక్షరూపాయలు లాభమురాగలదు ఇట్టిలాభకరమైన పరిశ్రమను మనవారు స్థాపించి అందువలన లాభముపొందక అవకాశములను వృధాపోనిచ్చుట మిక్కిలి వ్యసనకరము. గ్లాసుయంత్రశాలకు కావలసిన తెల్లయిసుక మొదలగునవి ఉత్తరసర్కారులలో అనేకస్థలములయందు దొరకును. 30వేలరూపాయలతో. చిమ్నీలు, సీసాలు, మొదలగు గ్లాసు సామానులు చేయుచున్నయంత్రశాల స్థాపింపవచ్చును. నూటికి రు. 25లు. కన్న ఎక్కువలాభమునిచ్చును.

Match & Pencil.

అగ్గిపుల్లలు, పెనసలు, చేయుయంత్రశాలకు కావలసినకఱ్ఱ గోదావరి, విశాఖపట్టణముజిల్లాలలో విస్తారముదొరకును. అ పుల్లలకు పనికివచ్చు తేలికయగునట్టియు శీఘ్రముగా వెలుగునట్టియు, రంపమునకు సులభముగా తెగునట్టియు, కఱ్ఱ గోదావరి నదిసాగు అడవులలో విస్తారముదొరకును. ఇది ఫారెస్టు డిపార్టుమెంటువారిచే స్వల్పఖరీదునకే యివ్వబడును. తెప్పలుగాగట్టి నదిలోవైచినచో వ్యయములేకయే రాజమహేంద్రవరముచేర్పవచ్చును. ఇట్టి సౌకర్యములుగల రాజమహేంద్రవరమున నొకయంత్రశాల స్థాపించినచో అతిలాభకరముగా నుండును. ముప్పదివేల రూపాయలతో రోజునకు 400గ్రోసులు తయారగు ఒక చిన్న యంత్రశాల స్థాపించవచ్చును. 100కి రు25లుకన్న ఎక్కువలాభము నిచ్చును. పెనసలుచేయుటకు అనకాపల్లెలో ఒకకంపెనీ రిజస్టరు చేయబడినది. బిల్డింగుకట్టబడుటయేగాక యంత్రములన్నియమర్చబడియున్నవి. కాని పనిసాగించుటకు 2,3వేలరూపాయలు చేకూరమి పనిజరగుటలేదు. ఆంధ్రులందరును త్వరపడి ఈ లోపముందీర్చి పనిసాగించెదరని నమ్ముచున్నాను. ఒకయంత్రశాలైనను లాభకరముగా పనిచేయుచున్నయెడల ఇతరుల కు త్సాహముపుట్టించి మార్గదర్శిగానుండును.

పైనుదాహరించిన యంత్రశాలలు స్థాపించుటకు మొట్టమొదట ధనమావశ్యకము. లక్షలకొలది ఆదాయముగల జమీందారులు ఆంధ్రదేశములో అనేకులున్నారు. వీరు వంగదేశపు జమీందారులవలె దేశాభిమానులయి దూరదృష్టి కలవారయి తమ ధనమును బ్యాంకులలోను, గవర్నమెంటు పత్రములలోను తక్కువవడ్డికి ఉంచుటకు మారుగా ఈపరిశ్రమల స్థాపించుటయందుపయోగపరచినయెడల తాము లాభముపొందుటయేగాక, దేశముయొక్క దుర్భరమగు పేదరికమును, కొంతవరకు తొలగించువారగుదురు. మన యాంధ్రదేశమునుండి 5-6 గురు జపాను మున్నగుదేశములకేగి అద్దకపు పరిశ్రమ, రంగులువేయుట, సబ్బులు, క్రొవ్వువత్తులుచేయుట, అగ్గిపుల్లలుచేయుట, పెనసలుచేయుట, టోపీలను బొత్తాములను చేయుట మొదలగు పరిశ్రమలను నేర్చుకొని తిరిగి వచ్చియున్నారు. వీరికి ఆంధ్రులు తగినప్రోత్సాహమిచ్చి ధనసాహాయ్యము చేయనందున పైనుదాహరించిన పరిశ్రమలను స్థాపింపలేకున్నారు. వంగదేశమున విదేశములకు పంపబడిన విద్యార్థులందరును తిరిగి వచ్చినతరువాత తాము నేర్చుకొన్న పరిశ్రమల అచ్చట విద్యార్థులకును జమీందారులును, ఇతరధనవంతులును ధనసాహాయ్యమొసగుటచే స్థాపింప శక్తులగుచున్నారు. కావున ఆంధ్రమహాజనులందరును తమ శక్తివంచనలేక యేకీభవించి పైనుదాహరించిన పరిశ్రమలను స్థాపింప ప్రయత్నించుటకు మరిమరి వేడుచు నింతటితో ముగించుచున్నాను.



రెంటాల వెంకటసుబ్బారావు పంతులుగారు.



పి. శంకర నారాయణ శెట్టిగారు.



డాక్టరు కెప్టెన్ ముత్యాల గోవిందరాజుల నాయుడుగారు.



గోకేటి కనకరాజు పంతులుగారు.



తిరుపతి వేంకటేశ్వరకవులు.



విజయనగరం పండితులు.



మహామహోపధ్యాయ గంగాధరశాస్త్రిగారు సి. ఐ. ఇ.



మహామహోపధ్యాయ కొ॥ వెంకటరత్నంశర్మగారు.



వడ్డాది సుబ్బారాయుడుగారు.



చిలకమర్తిలక్ష్మీనృసింహముగారు.

Blocks by R. Venkiah Bros.



పూండ్ల రామకృష్ణయ్యగారు.



శతావధాని వేమూరు శ్రీరామశాస్త్రిగారు.



మండపాక పార్వతీశ్వర శాస్త్రులవారు.



పక్కి అప్పల నరసింహం కవిగారు.



చెన్నాప్రగడ భానుమూర్తిగారు.



చిలుకూరి వీరభద్రరావుగారు.




నాగపూడి కుప్పుస్వామయ్యగారు



కేసానపల్లి చెంగయ్యగారు.



విజ్ఞానచంద్రికా మండలివారు.



హావిలికొలను సుబ్బారావు పంతులుగారు.




కీర్తిశేషులైన సమర్థి రంగయ్యశ్రేష్ఠిగారు.



కీర్తిశేషులైన డాక్టర్ వరదప్పనాయుడుగారు.



ఆత్మూరి లక్ష్మీనరసింహం సోమయాజులుగారు.



కీర్తిశేషులైన గట్టులాలుగారు.



రెవరెండు ఆర్. ఇ. స్మిత్తుగారు.



జి. నారాయణస్వామినాయుడుగారు.



సూర్యనారాయణరావుగారు.



వి. సూరి భావనాచార్యులుగారు.

ఆంధ్రదేశమందు మిషనరీ[illegible]

(రెవరెండు ఆర్. ఇ. స్మిత్, ఎం. ఏ, గారిచే వ్రాయఁబడిన [illegible])



నూతన జ్ఞానోదయమును, ప్రస్తుతకాలపు టుద్యమమును, నాంధ్రులయం[illegible] గలుగుచున్న యనేకములగు నితరమార్పులను మిషనరీలపనియొక్క ఫలితములగుటచే, క్రైస్తవ మి[illegible]నరీలపనిని సరిగ గ్రహించనియెడల, నాంధ్రులచరిత్ర యసంపూర్ణ మైనదై, యాంధ్రుల జీవితములను రూపించుచు, వారి యాదేశములం[illegible]ను, గోరికలందును మార్పులఁ గలిగించుచున్న కారణములను సరిగఁదెలిసికొన లేక యుందుము.

15-వ, 6 వ శతాబ్దములందు యూరపుఖండమున "రినాసెన్స్" (Renaissance) అని పిలువఁబడిన గొప్పజ్ఞానోద్య[illegible] [illegible] ప్రజల[illegible] [illegible] మార్పుగలిగెను. అదివఱకు పరాగత మతాచారముల వల్లను, జ్ఞానాధికుల నిర్బంధనవల్లను, ననగా మత, సాంఘిక, జ్ఞానవిషయములం[illegible] బూర్వాచారములవల్ల నన్నిప్రక్కలను బంధింపబడి, నడిపింపబడుచున్న, మధ్యయుగములనాటి యభిప్రాయములనుండి, సాంఘిక, మత స్వాతంత్ర్యముఁగలిగి, నిర్బంధనలేక జ్ఞానాభివృద్ధి నొందుచున్న యాధునిక సంతోషకరజీవమునకు మార్పునొందుటకై యుండెను. ఇట్టి, సాంఘిక, మతస్వాతంత్ర్యమును నిర్బంధనలేని జ్ఞానాభివృద్ధియు, నప్పటినుండియుఁ బాశ్చాత్యులయందు స్వభావలక్షణములై, యందువలన శాస్త్రములయందును, క్రొత్తవిషయములఁ గనిపెట్టుటయందును గొప్ప యభివృద్ధిగలిగెను.

యూరపుఖండమునందు సంభవించిన యీ గొప్పమత, జ్ఞానోజ్జీవమునకుఁ గారణములు గాని, కారణములుగాని యేమై యుండును?" అనునది యిప్పుడు గొప్ప ప్రశ్నయైయున్నది. ఈ ప్రశ్నకు ప్రత్యుత్తరముఁజెప్పుట మిక్కిలికష్టము. మరియును నీయుద్యమ మెప్పుడు ప్రారంభమైనదో సరిగఁ దెలియఁబరచుట యంతకంటెను కష్టము. అమెరికాఖండము గనిపెట్టఁబడుటయు, గుడ్ హోపు అగ్రమునుఁ జుట్టివచ్చుటయు, ముద్రాయంత్రమును, గాగితములనుఁ జేయుటకుఁ గ్రొత్తవిధానమునుఁ గనుగొనఁబడుటయు [illegible] ములనుగాఁ దెలియఁజేయఁబడియున్నవి. డాంటీ, పెట్రా[illegible], బొక్కెసియో, ఇరాస్మస్, లూతరు, కాల్విను మొ[illegible] గారీయుద్యమమందు గొప్పనాయకులుగ నుండినట్టు [illegible]చరిత్రలవల్లఁ గనుబడును. ఐనను వారంకులకుఁ [illegible]నట్టుఁ జెప్పవలను గాదు. బహుశః ఈయుద్యమము[illegible] [illegible]రణము లనేకములుండును గాని, కాన్‌స్టాంటినోపి[illegible] నాశనమగుట వానిలో ముఖ్యమైనదని సాధారణ[illegible] [illegible]ంగీకరింపఁబడియున్నది. 1453 సం|| రమున, మహమ్మదీ[illegible] [illegible]న్‌స్టాంటినో[illegible] [illegible]. నాశన[illegible] నప్పుడందుండి [illegible] [illegible]రి. వారు పశ్చిమ[illegible] [illegible] నిండుకొని, పట్టణములందును, [illegible] మను [illegible] [illegible]క్కడెల్లను, గ్రీసులకు గల జ్ఞానమును [illegible], దానిని సంపాదింపవలెనను క్రొత్త యాసక్తిని గలిగించి, పూర్వాచార బంధకములనుండి విడిపింపఁబడుటకుఁ బ్రజలకు సహాయముఁజేసి, యెవరిమట్టుకు వారు స్వతంత్రముగ నాలోచనఁజేసి విషయముల గ్రహించుటకుఁగూడ వారికి సహాయముఁజేసిరి.

మనదేశపు ప్రస్తుతస్థితిగతులనుఁ జక్కగాఁ గనిపెట్టఁగలవారిట్టి యుద్యమమే ఇండియాలో నిప్పుడు జరుగుచున్నదని తెలిసికొని[illegible]రు. "ఇండియన్ రినాసెన్స్" (Indian Renaissance) యిపుడుజరుగుచున్నది. ఇది యెప్పుడు ప్రారంభమైనదో సరిగాఁజెప్పుట మిక్కిలికష్టము. మనముకొంచెము వెనుకకుఁజూచి, పండిత యీశ్వరచంద్ర విద్యాసాగరులు, రాజా రామమోహనరాయలు, కేశవచంద్రసేనలు, జస్టిస్ రానెడే మొదలగు నితరులును పర్వతాగ్రములవలెఁ బైకిలేచుటనుఁ గని పెట్టి, వారి కాలమందుఁగూడ నీయుద్యమము జరుగుచుండెనని తెలిసికొందుము. రాజకీయ, సాంఘిక, పరిశ్రామిక, మతవిషయములందొక "రినాసెన్స్" ఇండియాలో జరుగుచున్నదనుటకు దేశీయమహాసభ, సంఘసంస్కరణోద్యమము, స్వదే

...ోద్యమము, సమాజోద్యమము ... చనలు గనున్నవి. కాని, యవి సరిగ నెప్పుడు ప్రా... చెప్పలేము.

ఇందుకుఁ గారణములను ... మే. సర్వజనులకును సమానముగ న్యాయమును ... రాజ్యము స్థాపింపఁబడుటయు, నింగ్లీషు విద్యా... తద్వ్యాపనమును, నింగ్లీషుభాషయందును దేశభాషలయందును వార్తాపత్రికలు వృద్ధియగుటయు, రైల్వే, ... బైసికిల్, మోటారు బండి మొదలగునవి ... బహుశా కారణములై యుండవచ్చును. 15-వ ... గ్రీకుపండితులు యూరపునందంతట వ్యాపించు... నూతనజ్ఞానోదయమునకెట్లు ముఖ్యకారణమై ... యట్లే, ఇండియాలోని నూతనజ్ఞానాభివృద్ధికి ... యు, పశ్చిమఖండములనుండి వచ్చిన మిషనరీలు దేశమంతటను, ప్రతిజిల్లాయందును, ప్రతి పట్టణమందును నుండుట యే యని చెప్పఁగూడదా? ఇండియాయందుఁ గలుగుచున్నటులనే చీనా, జపాను, కొరియాలయందునుఁ దుదకుఁ బూర్వఖండములందలి ప్రతిదేశమునందును నూతనజ్ఞానోదయము గలుగుచున్నది. ఈ దేశములు బ్రిటిషు రాజ్య... యందింగ్లీషు విద్యయేమి... లే ... ప్రతిరాజధానియందును, ప్రతి పట్టణమందును క్రైస్తవ... జ్ఞాన, సాంఘిక, రాజకీయ, పరిశ్రామిక విషయములలో ... గాని గొప్పమార్పుఁజేయుట కొంతమాత్రమును మిషనరీల యుద్దేశము గాదు. వారు ప్రభు యేసుక్రీస్తుని యాజ్ఞకుబద్ధులై, యాయన శుభవర్తమానమునుఁ బ్రకటించి, యేసుక్రీస్తునందు లోకమునకు దేవుడు కేవలముఁ బ్రత్యక్షుడైనాడని తాము నమ్ముచుండుటచే వా యేసు రక్షకునియందు విశ్వాసముంచునటులఁ బ్రజలను ప్రేరేపించుటకు మాత్రమే వచ్చియున్నారు. ఐనను వారు తమ పాశ్చాత్య సంబంధమగు నలవాటులను, నూహాపోహలను లేకనుండలేరు. వారు దేశమంతటను ప్రతిపట్టణమందును, పల్లెయందును నెలవుల నేర్పరచుకొని, పశ్చిమదేశములందు దమకుండినటులనే సాధ్యమైనంతమట్టుకుఁ దమ గృహముల నిక్కడనుగూడ నేర్పరచుకొనియున్నారు. వారిలో ననేకులు, పశ్చిమదేశముల కళాశాలలలో విద్యనంది మిగులఁ బ్రసిద్ధి నొందిన వారై యున్నారు. మరియు ననేకులు, పశ్చిమఖండములయందు విద్యానాగరికములకు మిక్కిలిఁ బ్రఖ్యాతి వడసిన కుటుంబములనుండి వచ్చియున్నారు. ఈ మిషనరీలిట్టి వారగుటచేఁ బాశ్చాత్య నాగరికమందు మిగుల శ్రేష్ఠమగు దాని నంతనుఁ గనుఁబరచు వారై యున్నారు. ఇండియాలో, మతసంబంధమగు పనిఁ గాక మరి దేనినైనను జేయుట మిషనరీయొక్క యుద్దేశముగాదు. ఐనను బాశ్చాత్యుల యూహాపోహల నిండియాలోఁ బ్రవేశపెట్టు, నూతనోద్యమమునుఁ గలిగింపవలెనని యెవ్వరైనను గోరియెడల, నిట్టి స్త్రీ పురుషులసమూహము నీ దేశమునకుఁబంపి, దేశయామందలి పట్టణములందుఁ బల్లెలందును వారు స్థావరములఁ నేర్పరచుకొని, కాపురములుండునటులఁ జేయుటకన్నఁ జేయఁదగిన శ్రేష్ఠమైనపని యింకొకటియుండదు. మిషనరీ లనేక కార్యముల జేయుటకుఁ బ్రథములై యున్నారు. ఈ దేశమందు మిషనరీలే మొట్టమొదట ఆంగ్లోవర్నాక్యులర్ పాఠశాలను స్థాపించిన వారును, ముద్రాయంత్రమును మొదట నెలకొల్పి దేశభాషను మొదట వార్తాపత్రికనుఁ బ్రకటించిన వారును, వైద్యశాలలను, కుష్ఠరోగుల శరణాలయమును, అనాథరక్షణాలయాదులను ప్రప్రథమమున స్థాపించిన వారు నై యున్నారు. చెన్నపురియందలి క్రిస్టియన్ కాలేజి, కలకత్తాయందలి డాక్టరు డఫ్ కాలేజివంటి యనేక కళాశాలలవలన నిండియా యంతటను జరిగింపఁబడిన గొప్పపనిని వివరింప నలవిగాదు.

ఐనప్పటికిని మన యంశ మాంధ్రదేశమునుఁగూర్చి మాత్రమే యై యున్నందున, నీ తెలుగుదేశమున మిషనరీలు జరిగించిన పనిని సంగ్రహముగఁ దెలిసికొనుటవలన మనకు లాభకరముగ నుండవచ్చును. ఈ త్రిలింగదేశమున నిప్పుడు 18 వేరువేరు మిషన్ సొసైటీలవారు పని జరిగించుచున్నారు. వీ రందరు నొకేసైన్యముయొక్క వేరువేరు పటాలములుగ భావింపఁ బడవలెను. ఏలననగాఁ గొందరు తాము విడిచివచ్చిన దేశములవలన వేరుఁజేయఁబడియున్నను, మరికొందరు బైబిలు గ్రంథములోని కొన్ని వాక్యముల యభిప్రాయములను భిన్నముగ గ్రహించుటచేత వే రైనను, అందరును నొకేబైబిలు గ్రంథమునునమ్మి క్రీస్తునందు విశ్వాసముంచి, యందరును నిశ్చయమైన యాత్మా సంబంధమగు నైక మత్యమును, నొకరితో నొక రన్యోన్య సహవాసమునుఁ గలిగియున్నారు.

ఆంధ్ర దేశమునఁ బ్రప్రథమమున నెలకొనినది లండన్ మిషను సొసైటీవారు. ఈ మిషన్ వారు 1805 సం॥న విశాఖపట్టణమును ముఖ్యస్థానముగా నేర్పరచుకొని పనిఁజేయఁ బ్రారంభించిరి. ఈ మిషన్‌లో మిక్కిలి ప్రసిద్ధిపడసినవారు, 1840 సం॥న విశాఖపట్టణమునకేతెంచిన డాక్టర్. జాన్ హే దొరవారు. ఆయన యచ్చట నొక ఆంగ్లోవర్నాక్యులర్ పాఠశాలను స్థాపించెను. ఇదియె చెన్నరాజధానిలో మొదటి ఆంగ్లోవర్నాక్యులర్ పాఠశాలయగుటచే నీరాజధానిలో నింగ్లీషువిద్యకిదియే ప్రారంభము. ఈపాఠశాలయిప్పుడు లండన్ మిషన్ హైస్కూలుగ వృద్ధి నొందియున్నది. దీనికి 1886సం॥ రమునుండి డీ. లాజరస్, బి. ఏ. గారు ప్రధానోపాధ్యాయులుగనున్నారు. శ్రీకాకుళము, విజయనగరము, పార్వతీపురములయందీ మిషన్ వారుకొన్ని సంవత్సరములు పనిజరిగించియుండిరి. 1847 సం॥ రమున విశాఖపట్టణమందు క్రీస్తుభక్తులై క్రైస్తవసంఘమందుఁజేరిన రెవ రెండు పులిపాక జగన్నాథముగారు కొంతకాలము శ్రీకాకుళమందుఁ బనిచేసియుండిరి. లండన్ మిషన్‌వారు 1822 సం॥ రమున కడపలోనుఁ, ఎఱ్ఱమల, నంద్యాల, గుత్తి, అనంతపురము, బళ్లారుల యందునుఁ బని ప్రారంభించిరి. ఈ ప్రాంతములయందనేకులు నిమజాతులవారు క్రైస్తవులై యున్నారు. వీరికి బళ్లారిలో నొక కాలేజిగలదు. దానికిఁ బ్రఖ్యాతిఁగాంచిన జే. పీ. కోటిలింగం, ఎమ్. ఏ. గారు ప్రిన్సిపాలుగనున్నారు. మరియును నీ మిషన్‌వారి కొకబాలుర హైస్కూలును, నొక బోధనాభ్యసన పాఠశాలయు, నొకవేద పాఠశాలయు, 206 పల్లెటూరి పాఠశాలలునుఁ, గొన్ని బాలికా పాఠశాలలును గలవు.

1836 సం॥ రమున నరసాపురమునందు గోదావరిడెల్టా మిషన్ ప్రారంభింపబడినది. వీరును నొక హైస్కూలును స్థాపించి డెల్టాగ్రామములందుఁ బనిఁజేసిరి. ఈ మిషన్ నందలి విశేషమేమనగా, నిందుతో సంబంధించి పనిచేయు మిషనరీలు, సీమదేశమందేర్పాటుఁజేయఁబడిన యొక సొసైటీ వారివలన జీతములు నిర్ణయముఁజేయఁబడి పంపఁబడినవారు కారు. ‘మీరు హిందూదేశమునకు వెళ్లుడని’ దేవుడు తమ హృదయములందుఁ జెప్పగావినియిచ్చటికివచ్చి’ తమదేశపుఁ బ్రజలు దైవప్రేరేపణచేఁ దమకుఁబంపు ద్రవ్యసహాయమును మాత్రమే యాధారముగఁ జేసికొనియున్నవారు. ఈమిషన్‌లో మొదటివారు బౌడన్, బీర్ దొరలు. పిమ్మట వారి కుమాళ్లును మనుమలునుఁగూడఁ బనిఁజేసియున్నారు. 1855 సం॥ రమున నీ దేశమునకువచ్చిన, మిషనరీ హీలిస్ దొరవారప్పటినుండియు నొకసారి యైనను స్వదేశమునకు వెళ్లకుండ నేటివఱకును, ననగా 55 సం॥రములనుండి యాంధ్రదేశమునందే యుండి పనిచేయుచున్నారు.

పైనిఁ జెప్పఁబడిన మిషన్ స్థాపింపఁబడిన సంవత్సరముననే రెవ. ఎన్. ఎస్. డే దొరవారాంధ్రదేశమున కేతెంచి, యనంతరము 1840 సం॥ రమున నెల్లూరిలో, అమెరికన్ బాప్టిస్టువారి తరపున నొకమిషన్‌ను స్థాపించిరి. ఈ మిషన్ పని వలనఁ జిరకాలమువరకును నేమియు ఫలితముగానరానందున దీని నెత్తివేయవలయునని యమెరికాలోని సొసైటీ వారాలోచనఁ జేసిరిగాని, 1850సం॥ రమునఁగూడిన యొక సభలో, నీ పనిని మానివేయక సాగించుడని, మిషనరీవాదించి ప్రతిమాలగా నట్లేదీనిని సాగించుటకుఁ దీర్మానింపఁబడెను. ఆసభలో నొక యుపన్యాసకుడు, హిందూదేశ పటమునుఁజూపి, యందు నెల్లూరు నక్షత్రసంజ్ఞతో గుర్తింపఁబడియుండుటనుఁగనుపరచి, దీనికి “ఒంటరి నక్షత్ర మిషన్” (Lone Star Mission)అని పేరిడెను. ఏలననగా నెల్లూరు పట్టుప్రక్కల నింకెందును మరి యే మిషన్ యైనను బనిఁజేయుచున్నట్లు పటముపై గురుతుపెట్టఁబడియుండ లేదు. అమెరికా దేశీయగీతమును రచించిన ఎస్. ఎఫ్. స్మిత్ దొరవారాసభలోనుండి, యదివిని, యామాట మనమున నాటఁబడినవారై, గృహమునకుఁజని, “ఒంటరి నక్షత్రము” (Lone Star)అను నొక చిన్నపద్యకావ్యమునురచించి, యీ “యొంటరి నక్షత్ర మిషన్” బహుగా వృద్ధిఁబొంది, యాంధ్రదేశమంతటి మీదనుఁ దనయాత్మీయ ప్రకాశమును వెదఁజల్లునంతటి మిక్కిలి గొప్పదగునని యందుఁ జెప్పియుండిరి. ఆటులనే యది వృద్ధిబొంది, వ్యాపించి, యిప్పుడు 31 స్థలములలో ముఖ్యస్థానములను, 1,25,000-ల క్రైస్తవులనుఁ గలిగియున్నది. వీరికి వంగవోలులో నొక కాలేజియు, నెల్లూరిలో బాలురకును, బాలికలకును హైస్కూళ్లును, రామాయపట్టణములో వేదపాఠశాలయును, నింకను వందలకొలది గ్రామపాఠశాలలును, కొన్ని వైద్యశాలలును గలవు.

1841 సం॥ రమున బందరు పురముననుండిన యాంగ్లేయు లచ్చటిప్రజలకు విద్యలేకపోవుటను గనిపెట్టి, యచ్చట నట్టి

పనినిఁ బ్రారంభింపుడని వివిధములగు మిషనరీ సొసైటీలవారికి వ్రాసిరి గాని, యెవ్వరును నట్టిపనికిఁ బూనుకొనకఁ బోవుటచేఁ దామే కొంతధనమునుఁగూర్చి, యింగ్లండునుండి రెవ. ఆర్. టీ. నోబుల్ దొరవారినందులకైరా ని యోగించి, మరి యిద్దరు సహాయోపాధ్యాయులనుఁ గూడఁ దోడుకొనివచ్చుటకు వారి కధికార మొసగి యుండిరి. ఐనను వీ రింగ్లండునుండి యింకను బయలుదేరకమునుపే, చర్చిమిషనరీ సొసైటీ వా రాపనిని వహింపఁ బూనుకొని, యీక్రొత్తమిషనరీల నిండియాకుఁ బంపిరి. 1843 సంll రమున బందరులో రెవ. నోబుల్ దొరవారొక పాఠశాలను స్థాపించిరి. అగియే యిప్పుడు ప్రసిద్ధిఁగాంచిన నోబుల్ కాలేజి యైయున్నది. కొండెలకుఁగాని, స్వదేశమునకుఁగాని యొక్క సారియైనను వెళ్లక, తదేకదీక్షగా 24 సంవత్సరములు మిక్కిలి యాసక్తితో నోబుల్ గారుబనిఁజేసిరి. కాలేజిలో నాయనయొద్ద విద్యనభ్యసించి, తరిబీయతైన వందలకొలది పసుచు వా రాయన ధన్యజీవితమును జ్ఞాపకముఁజేయుచు జీవించి [illegible]న్నారు. సుప్ర[illegible] బ్రాహ్మణ[illegible] విద్యార్థు లాయన బోధనలవలన [illegible] గ్రహించి క్రీస్తునందు విశ్వాసముంచి, యీ[illegible]లోఁ జాలగాఁ బనిజేసి, యిప్పుడు పించనునందుచుఁ యే లూరిలోనున్న రెవ. గానుగపాటి కృష్ణయ్యగారు మొదలగు నాదిక్రైస్తవులు కొందరాప్రాంతముల నిప్పటికినిఁ గలరు. ఈ మిషన్ వారి వలన బెజవాడ, యే లూరులలోఁగూడ హైస్కూళ్లు స్థాపింపఁబడియున్నవి. ఇంకను వీరికొక బోధనాభ్యసన పాఠశాలయు, నొక వేదపాఠశాలయు, మన దేశపు వితంతువులు మొదలగు వారి కొరకొక శరణాలయమునుఁ గూడఁగలవు. 1857 సంll రమునుండియు యే లూరిలో మిషనరీగానున్న, కానన్. ఎఫ్. ఎన్. అలెగ్జాండరు, ఎమ్. ఏ గారీ మిషనులోఁ బాతవా రై యున్నారు. దుమ్ముగూడె మందున్న రెవ. జాన్ కెయిన్ దొరవారుగూడ నచ్చట 1873 సంll రమునుండి మిషనరీలుగ నున్నారు.

1842 సంll రమున రెవ. హాయెరను జర్మను డమెరికానుండి గుంటూరికివచ్చి, యచ్చట నమెరికన్ లూతరన్ సొసైటీ వారి తరపున నొక మిషన్‌నుఁ బ్రారంభించెను. అతడు మన దేశమునకు వచ్చునప్పటికి 15 సంవత్సరముల వయస్సు వాడైనను, బహుసంవత్సరము లిక్కడ నే యుండి పనిఁజేసెను. ఈ మిషన్ యిప్పుడు చాలవృద్ధి నొంది వ్యాపించియున్నది. ఇప్పుడు దేశమందున్న మిషనరీలలో డాక్టర్. హార్ప్స్టర్ దొరగారు 1872 సంll రమునను, డాక్టర్. ఉల్ దొరగారు 1873 సంllరమునను మన దేశమునకు వచ్చియుండిరి. ఈ మిషన్‌వారికి, 508 గురువిద్యార్థులుగల యొక కాలేజియు వడ్రము, బట్టల నేత, కుట్టుపని మొదలగునవి నేర్పఁబడు నొక యనాథరక్షణశాలయు, నొక బోధనాభ్యసన పాఠశాలయు, బాలురకును, బాలికలకును బోర్డింగు పాఠశాలలును, ప్రఖ్యాతిఁ గాంచిన డాక్టర్. కుగ్లర్ దొరసానిగారి చేతను, మరి మఱియు స్త్రీ డాక్టర్ల చేతనుఁ జికిత్సలఁ జేయఁబడుచు, నాంధ్రదేశమందు మిక్కిలిఁ బ్రసిద్ధి నొందిన యొక స్త్రీల వైద్యశాల నుఁగలవు. వీరుపల్నాడు, రెంటచింతల, సత్తెనపల్లి, చిరాల మొదలగు స్థలములను ముఖ్యప్రదేశములగాఁ [illegible] పని జరిగించుచున్నారు.

ఈ మిషన్ వారి ముఖ్యస్థానములలో [illegible]దవరము మరి యొకటి. మొదట నొక జర్మను [illegible] 1845 సంll రమున నచటఁబనిఁ బ్రారంభించిరి గాని, ధనములేక వారు దాని నమెరికన్ సొసైటీ వారి కిచ్చివేసిరి. 1869 సంll రమున నిక్కడి పనిని మరియొక యమెరికన్ లూతరన్ సొసైటీ వారు తీసికొని, యప్పటినుండియు సాగించుచున్నారు. వీరికొక హైస్కూలును, పెంపుడు బాలికా, బాలుర పాఠశాలలును, నొక వైద్యశాలయు మొదలగునవి గలవు. వీరు రాజమహేంద్రవర సమీపమునఁ గొన్ని యితరపట్టణములలోఁ గూడఁ బనిఁజేయుచున్నారు.

సముద్రతీరమున దక్షిణమున వుయ్యూరు మొదలుకొని యుత్తరమున పర్లాకిమిడివరకును, కనేడియన్ బాప్టిస్టుమిషన్ వారి ముఖ్యస్థానములు గలవు. ఈమిషన్‌ను రెండు కనేడియన్ సొసైటీలు సాగించుచున్నవి. వీరు కాకినాడ, విజయనగరములు మొదలుకొని మరి 16 స్థలములలోఁ బని జరిగించుచున్నారు. వీరికి పిఠాపురమున నొక గొప్పవైద్యశాలయు, నితరస్థలములయందు మరి 4 చిన్నవైద్యశాలలును, యూరోపియనుల బిడ్డలకై యొక హైస్కూలును, పెంపుడు బిడ్డలపాఠశాలలొక 8 లేక 9 యును, నొక బోధనాభ్యసన పాఠశాలయు, పరిశ్రామిక వృత్తులను నేర్పు పాఠశాల యొకటియు, ననేకములగు గ్రామపాఠశాలలును నున్నవి.

దక్కనులో సెకింద్రాబాదు, గుల్బర్గాలచుట్టును, అమెరికన్ మెతడిస్టు, ఇంగ్లీషు వెస్లియన్ సొసైటీల మిషనులు గలవు. అరవ దేశమందుఁ బనిఁజేయుచున్న యమెరికన్ మిషన్ వారికి, ఉత్తరార్కాడు జిల్లాలోని మదనపల్లిలోఁగూడ మిషన్ పనిగలదు. ఒక జర్మన్ సొసైటి వారు, నెల్లూరికి దక్షిణమందున్న గూడూరు చుట్టుపట్లనుఁ బని జరిగించుచున్నారు. మరియొక జర్మన్ సొసైటివారికి సాలూరులో గొప్పపనిగలదు. సువార్తవ్యాపక సభ (S. P. G.) వారాంధ్రదేశమందు దక్షిణభాగమునఁ బనిఁ జేయుచున్నారు. కాని, వీరి పనినిగూర్చి విపులముగ వ్రాయుట కిచట స్థలముచాలదు గాన దెలిసినంతమట్టునకుఁ బనినంతను సంగ్రహముగ వివరించినఁ జాలునని యూహించుచున్నాను. ఇప్పుడు తెలుగుదేశమున 3,00,000 లకన్న నెక్కువమంది క్రైస్తవులు గలరు. వీరిలోఁ గొందరు కడుబీదలును, విద్యలేనివారును, కొందరు మిక్కిలి విద్యావంతులును సమర్థులు నైనవారును, సబ్జడ్జిపనిఁజేసి, పెన్షనునంది, కీర్తిశేషులైన మ॥ ఓరుగంటి శివరామకృష్ణమ్మ, బారిస్టరెట్లా వారి కుమాళ్లగు, జాన్ కృష్ణమ్మ గారీమధ్య ఇంగ్లండులో ఐ. సి. ఎస్ (కలెక్టర్) పరీక్షనిచ్చిన ముగ్గురు ఇండియనులలో నొకరు. మొన్న మొన్నటి వరకును, బందరు, గుంటూరు వంగవోలు, బళ్లారులలో 4 కాలేజిలుండెను. ఇందు చివరదీమధ్యనే హైస్కూలుగా తగ్గింపఁబడినది. ఇప్పుడు సుమారు 12 మిషన్ హైస్కూళ్లును, పెంపుడు బిడ్డల పాఠశాలలు 50 లేక 60 యును, నసంఖ్యాకములగు గ్రామ పాఠశాలలును, 5 అనాథశరణాలయములును, 7 వేద పాఠశాలలును, 7 ఉపాధ్యాయులకు బోధనాభ్యసన పాఠశాలలును, 6 పరిశ్రామికవృత్తులను నేర్పుపాఠశాలలును, 4 ముద్రాయంత్రములును, 12 వార్తాపత్రికలును, 12 కన్న నెక్కువ వైద్యశాలలును, 3 కుష్ఠరోగుల శరణాలయములును నుండుట మాత్రమే గాక, ఇత్యాది ఇతర దేశోపకారకార్యము లనేకములు జరిపింపఁబడుచున్నవి


మిషనరీలు, బ్రాహ్మణాది యగ్రవర్ణముల వారిమధ్యను, నిమ్న జాతుల వారిలోనుఁగూడఁ బనిఁజేయుచున్న ట్లిందువలనఁ గనుఁబడుచున్నది. అగ్రవర్ణముల వారికొరకు వైద్యశాలలను, హైస్కూళ్లను, కాలేజీలను స్థాపించి, కొత్తగ్రంథములను రచించుటయందుఁగూడఁ జాలఁ బనిజరిగించియున్నారు. కాని, మిషనరీలు జరిగించిన గొప్పపని నిమ్న జాతులవారికొరకైయున్నది. నేఁటికాలమున నిమ్న జాతుల వారికొరకు గవర్నమెంటువారును, మ్యూనిసిపాలిటిల వార[illegible] పాఠశాలలఁ బెట్టుచున్నారు. మరియు నిమ్న జాతుల నుద్ధరించుటకై ప్రత్యేకము మిషనులుగూడ స్థాపింపఁబడియున్నవి కాని యీజాతుల స్థితిని జూచి వారి కొరకై పాటుపడిన వారు మొట్టమొదట క్రైస్తవ మిషనరీలే. ఈ జాతులవారు, అంటరాని వారును, విద్యాహీనులును, దరిద్రులును, తృణీకరింపఁబడినవారునై యున్నారు. ఇట్టి వీర్లస్థితియే, వీరిని విడనాడునట్లు జేయుటకు మారుగా, మిషనరీలను వీరివంక కాకర్షించి లాగుచున్నది. "రోగములేనివారికి వైద్యుడక్కరలేద"ని యేసురక్షకుడు చెప్పియున్నాడు. అక్రమముగలవారి యెడలను, దరిద్రులయెడలను, ఆయన జాలిఁ గలిగియుండెను. ఆయన దృష్టాంతము ననుసరించియే పనిఁజేయ గోరుచు, మిషనరీలనుఁ దృణీకరింపఁబడిన నిమ్న జాతుల వారిని క్రీస్తుసువార్త యుద్ధరించఁగలదని, యాసువార్తను వారికి బోధించిరి. వంగవోలునందు మిషనరీయగు డాక్టర్, క్లా, దొరగారి పనిని సంబంధించి చెప్పఁబడు నొక ముచ్చటైనకథ, యీవిషయమున మిషనరీల యభిప్రాయమును దృష్టాంతము సమన్వితముగ స్పష్టపరచును. ఆకథ నీ క్రిందఁ దెలియఁబరచి ముగించుచున్నాను.

1867 సం॥ రమున నగ్రవర్ణములవారు కొందఱు క్లా దొర వారియొద్దకు వచ్చి, తమకు మతస్నానమిచ్చి తమ్మును క్రైస్తవ సంఘమందుఁ జేర్చుకొనుఁడని మనవిఁజేసిరి. వీరితో సంభాషించుచు, వీ రేకారణములవల్ల క్రైస్తవులు కాఁగోరుచున్నారో, విచారణఁజేయుచుండఁగాఁ, గొందరు మాదిగలు గూడవచ్చి, తమ్ములనుఁగూడఁ, క్రైస్తవ సంఘమందుఁ జేర్చుకొనుఁడని మనవిఁజేసిరి, ఆయగ్రవర్ణముల వారీసంగతినిఁజూచి, యీమాదిగలు చేర్చుకొనఁబడవచ్చునని గ్రహించినప్పుడు, మాదిగలనుఁ చేర్చుకొనినయెడల, తాముతిరిగి వెళ్లిపోదుమని క్లా దొరగారితో నాయగ్రవర్ణస్థులు చెప్పిరి. క్లా దొరవారు వారితో సంభాషించి, వారి కులాభ్యంతరములఁ బోగొట్టఁ బ్రయత్నించిరిగాని యదియంతయు వ్యర్థమయ్యెను. క్లా దొరగారును దొరసానిగారును నీ సంగతివిషయమై మనస్సునఁ జాలఁజింతించి చివర కుభయులును నిందునుగూర్చి యాలోచనఁ జేసి భగవంతునిఁ బ్రార్థించుటకై, చెరియొక గదిలోనికి వెళ్లిరి. తమ బైబిలు గ్రంథములనుఁ దీసికొని, భగవంతు డేవాక్యమునుఁ గనుఁ బరచునో దాని యూరకనె యకస్మాత్తుగా విప్పిచదువగా "ఏ శరీరియు దేవునియెదుట నతిశయపడకుండే నిమిత్తము, జ్ఞానులను సిగ్గుపరచుటకు, లోకములో వెఱ్ఱివారిని దేవుడేర్పరచుకొని యున్నాడు; బలమైనవాటిని సిగ్గుపరచుటకు, లోకములో బలహీనమైన వారిని దేవుడేర్పరచుకొని యున్నాఁడు; ఉన్నవా

టిని వ్యర్థము జేయుటకు, లోకములో నిహీనమైనవానిని, తృణీకరించ బడినవానిని, ఉండనివానిని దేవుఁడేర్పరచుకొనియున్నాఁడు." అనువాక్యమే యుభయులకును గనుఁబడెను. ఈ వాక్యముద్వారా భగవంతుఁడు తమతో మాటలాడెనని యుభయులును గ్రహించి, యీసంగతిని రెండవవారితోఁ జెప్పుటకై యుభయులును తమగదులనుండివచ్చుచు ద్వారము నొద్ద నొకరి నొకరు కలిసికొనిరి. ఉభయులును బైబిలుగ్రంథమును విప్పగా, నొకచోటనే విప్పఁబడి, యొక్కవాక్యమే యుభయులకును గనుఁబడినందున, నిది భగవంతునివలనఁ గలిగినదని వారునిశ్చయించుకొని, దైవచిత్తము నా యగ్రకులస్థులకుఁ దెలియఁబరచి, యగ్రవర్ణస్థులుతిరిగి వెళ్లిపోవుదురని నిశ్చయముగఁ దెలిసియున్నను, దక్షిణమే యామాదిగలనుఁ జేర్చుకొనిరి. అగ్రవర్ణస్థులు కూడ క్రైస్తవులుగావలెనని వారు మిక్కిలి గా కోరికఁ గలిగియుండిరిగాని, వచ్చినవారినందరినిఁ జేర్చుకొనుట తమ విధియని వారుగ్రహించియుండిరి. ఈసూత్రానుసారముగనే మిషనరీల పనియంతయును జరిగింపఁబడుచున్నది.

నాచనసోమనాథకవి.

(ఇది మ-రా-రా-శ్రీ, చిలుకూరి వీరభద్రరావుగారిచే వ్రాయఁబడినది)



ఆంధ్రభాషావాఙ్మయములోని యుత్తమకావ్యములలో నుత్తమంబయినదని మహావిద్వత్కవులచేఁ గొనియాడంబడుచున్న యుత్తరహరివంశమను మహాప్రబంధమును విరచించి సర్వజ్ఞుఁడని బిరుదుగాంచిన సోమనాథమహాకవినిగూర్చి రావుబహదరు వీరేశలింగముపంతులుగారు తమ యాంధ్రకవుల చరిత్రమునందు "నాచనసోముఁడనెడి కవి యెఱ్ఱాప్రగడ కిరువది ముప్పది సంవత్సరముల తరువాత నున్నవాఁడు. ఇతఁడు రచించిన హరివంశముయొక్క మొదటియాశ్వాసములోని యవతారిక మాకు దొరకనందున కవియొక్క గోత్రాదులను చెప్పఁజాలము. ఇతఁడుని యోగి; నాచనకొమారుఁడు. ఇతఁడు తనగ్రంథమును నెల్లూరియందలి హరిహరనాథునకుఁ గృతియిచ్చుటచేత నీతని నివాసస్థలము నెల్లూరిమండలములోని యేదో గ్రామమని తోఁచుచున్నది." అని మాత్రము వ్రాయుటయెగాక బహు ప్రయాసపడి తుదకు తంజాపురిలోని ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారమున నుత్తరహరివంశముయొక్క యవతారిక లేనిప్రతి నొకదాని సంపాదించి ముద్రించి ప్రకటించి యాంధ్ర ప్రపంచమునకు మహోపకారము చేసినందులకు మనమువారి యెడఁగృతజ్ఞతను జూపవలయును.

ఆంధ్రులచరిత్రమును వ్రాయుచు నేనీనడుమ చెన్నపురిలోని "క్యాన్నిమరా లైబ్రరీ" లోనున్న "ఇండియన్ అంటిక్వేరి" లోను, ఎపిగ్రాపియాఇండికా, ఎపిగ్రాపియాకర్నాటికా" అనువానిలోను ప్రకటింపఁబడినపురాతన శాసనములను బరిశోధించునపుడు "ఎపిగ్రాపియాకర్ణాటికా" యొక్క పదియవ సంపుటములోనికోలారుశాసనములలో నాచన సోమనాథ మహాకవినిగూర్చి నూత్నవిషయములను దెలిపెడి యీ క్రింది బుక్కరాయని శాసనము నాకన్నులకుఁ బాడ కట్టి నేత్రోత్సవము సలుపుటయెగాక యానందాంబుధి మునుంగఁజేసినది. ఇది నాయాంధ్రుల చరిత్రముయొక్క రెండవసంపుటమునఁ బ్రశంసింపవలసినదయినను గాలయాపనమునకు నోర్వఁజాలక నాకుం గలిగిన సంతోషభాగ్యమును నాయాంధ్రసోదరులకుఁగూడ పంచియిచ్చుటకై నిశ్చయించుకొని యాంధ్రపత్రికాపుత్రికయొక్క మనోహరమైన యీ సంవత్సరాది పారితోషికము తోఁగూడ నా పారితోషికమును మీకడకుఁబంపుకొను చున్నాఁడను.

శ్రీగణాధిపతయెనమః.

"అవ్యాద్వ్యాహతైశ్వర్య కారణో వారణాననః ।
పరప స్త్రీప తిమిరమిహిరో హరనందనః॥
శ్రీమాన్ ఆదివరాహోయః శ్రియందిశతభూయసీం।
గాఢమాలింగత యేన మేదినీ మోదతేసదా॥
అస్తికౌస్తుభమాణిక్య కామధేనుసహోదరః।
రామానుజః కళానాథః క్షీరసాగరసంభవః।
ఉదభూదాన్వయేతస్యయదుర్నామ మహీపతిః।
పాలితాయత్కులీనేన వాసుదేవేన మేదినీ॥
తత్కులే బుక్కనామాయః కీర్తిశౌర్యవిచక్షణః।
మాగాంబికా భవద్రాజ్ఞీ లక్ష్మీరివ హరేర్యథా॥
అభూత్తస్యసుతేశ్రీమాన్ అభంగురగుణోదయః।
అపస్తదూరితా సంగస్సంగమోనామ భూపతిః॥
మాలాంబికాభవద్రాజ్ఞీ తస్య రాజ్ఞశ్శుచిస్మితా।
దమయంతీనలస్యేవ ఇంద్రస్యేవ యథాశచీ॥
ఆసన్ హరిహరఃకంపో బుక్కరాయమహీపతిః।

మారపోముద్దపశ్చేతి కుమారాస్తస్యభూపతేః॥
పంచానాం మధ్యగస్తేషాం ప్రశస్తైబుక్కభూపతిః।
ప్రచండవిక్రమోమధ్యే పాండవామివార్జునః॥
భంగఃకళింగామితశౌర్యవృత్తే
ర్వంగావిభిన్నాంగవిఘూర్ణనేత్రాః
ఆంధ్రాశ్చరంధ్రాణి విశంతియస్యా
బాహూగ్రఖడ్గేనవిశీర్యమానాః॥
తురుష్కాశుష్కవదనాః పాండ్యభూపః పలాయితః।
స్వభుజార్జితవీర్యేణ తస్మిన్ రాజ్యంప్రశాసతి॥
బుక్కరాయో భవచ్ఛ్రీమాన్ భుజార్జిత పరాక్రమః।
మేదినీచ ప్రజాయేన స్వపుత్రా ఇవరక్షితః
రాజాధిరాజస్తేజస్వియోరాజపరమేశ్వరః।
భాషాలంఘితభూపాల భుజంగమవిహంగమః॥
రాజరాజభుజంగోయః పరరాయభయంకరః।
హిందూరాయసురత్రాణ ఇతీతైరుపశోభితః॥
విద్యాభిదాననగరీ విజయోన్నతి శాలినీ।
విద్యారణ్య కృతాతస్యాం రత్నసింహాసనేస్థితః॥
యస్మిన్ షోడశదానానాం ధారాయాంపరిశోభితం।
దానాంబుధారయాతస్య వర్ధతే ధర్మపాదపః॥
అలంకృతశకస్యాబ్దే రసర్తునయ నేందుభిః।
తారణాబ్దే చైత్రమాసే నవమ్యాం శుక్లపక్షకే॥
పంపాయాం భాస్కరక్షేత్రేవిరూపాక్షస్యసన్నిధౌ।
ఆపస్తంభాఖ్యసూత్రాయ భారద్వాజాన్వవాయనే
యాజుషానాంవరేణ్యాయ సకలాగమవేదినే।
అష్టాదశపురాణానామభిజ్ఞాతార్థవేదినే।
అష్టభాషా కవిత్వశ్రీశ్రీ వాణీ జితసంపదే।
సోమాయనాచనాంభోధిసోమయామితతేజసే।
గుత్తిదుర్గాభిదేరాజ్యేకోడూరాఖ్యమహీతలే।
పెనమాగాణి విఖ్యాతం సర్వసస్యోపశోభితం।
కోడూరునాగమల్లాఖ్యదిన్నాభ్యాం అపిపశ్చిమం।
గ్రామోత్తమాద్వలంకూరోఃప్రాచ్యందిశిసమన్వితం।
ఊరచింతలనామ్నశ్చ గ్రామాద్దక్షిణసంస్థితం।
వంగనూర్కొడతలాభ్యాం ఉత్తరాశాముపశ్రితాం॥
పినాకినీతటేపంచాకల దిన్నాహ్వయంపురా।
బుక్కరాయపురాఖ్యాతప్రతినామ్నాచశోభితం॥
నిధినిక్షేపసంయుక్తం జలపాషాణసంయుతం।
అక్షిణ్యాగామిసహితం సిద్ధసాధ్యసమన్వితం॥
అష్టభోగమిదంసర్వ స్వామ్యమాచంద్రతారకం।
సహిరణ్యాపయోధారా పూర్వకం దత్తవాన్ ముదా॥
శ్రీమాన్ నాచనసోమాఖ్యమహాకవి వరోప్యధాః
రాజానమాసీశైచ్చవ చిరజీవి భవత్వితిః
స్వయంఅన్యక్రోద్వృత్తందశోత్తరశతంకవిః
షడ్వింశదత్రభాగాస్యుర్యజమానఃస్వయస్తతః॥

* * * * * *

ఇదమఖిల రాజశేఖరమధుకర ఝుంకారగీతమాహాత్మ్యం।
శ్రీమద్బుక్కరాజేంద్రనృపతేశాసనమచలైకపారిజాతస్య ॥
ఆత్రేయానాం యాజుషఃకోటిదేవా
రాధ్యాచార్యస్సంగజోమాధమూర్తిః
చక్రేసమ్యక్సర్వశాస్త్రి ప్రవీణః।
శ్లోకానేతాన్ మల్లనారాధ్యవర్యః।
త్వష్టైత్రితచ్ఛాసనంస్వామి శాసనేన వినిర్మితం
శాసనాచార్య వర్యేణ నాగిదేవేనశిల్పినా॥

శ్రీ విరూపాక్ష.

ఈ పై శాసనమునుబట్టి ఆపస్తంబసూత్రుఁడును భారద్వాజగోత్రుఁడును, యజుశ్శాఖా బ్రాహ్మణుఁడును,నాచనవంశాంబుధి చంద్రుఁడును,సకలాగమవేదియును, అష్టాదశపురాణాభిజ్ఞాతార్థవేదియును, అష్టభాషాకవిత్వశ్రీయుతుఁడును,విశేషించి మహాకవియు, సకలాగమ వేదియునగు సోమయాఖ్యునకు సంగమ భూపాలుని తృతీయపుత్రుఁడును విద్యానగరాధిపతియునగు బుక్కరాయలు పంపాతటంబునందలి భాస్కర క్షేత్రంబునందుండిన శ్రీవిరూపాక్ష స్వామి సన్నిధిని శాలివాహనశకము ౧౨౬౬ తారణ సంవత్సర చైత్రశు ౯ నాఁడు పినాకినీ తటమునందలి బుక్కరాయపురమను నామాంతరముగల పంచాకలదిన్నయను గ్రామము నగ్రహారముగా దానముచేసి ధారపోసెననియు, అంతటనమ్మహాకవి యమ్మహారాజును చిరంజీవియగు నటుల నాశీర్వదించెననియుఁజెప్పఁబడినది.ఆంధ్రభాషనుగూర్చి కాని యుత్తరహరివంశమునుగూర్చిగాని ప్రశంసలేశమాత్ర మిందు గాన రాకపోయినను ఈశాసనములో నుదాహరింపఁబడిన నాచనసోమాఖ్యమహాకవి యుత్తరహరివం

శమును రచించి ప్రఖ్యాతిఁగాంచిన నాచనసోమనాథ మహాకవియనుటకు సంశయింపంబనిలేదని నాయభిప్రాయము. ఇతఁడు నాచనాంబుధికి (నాచనవంశాంబుధికి) చంద్రుఁడని యీశాసనము చెప్పెనేకాని యాంధ్రకవుల చరిత్రములోఁ జెప్పఁబడినట్లుగా నాచనకుమారుఁడని చెప్పియుండలేదు. కావున వీనితల్లిదండ్రు లెవ్వరో తెలియరాదు. ఇతఁడాంధ్రకవుల చరిత్రమునందు నియోగియని చెప్పఁబడినను ఈశాసనమునందతఁడు నియోగియో వైదికుఁడో స్పష్టముగాఁ జెప్పియుండకపోయినను వైదికుఁడనియె యూహించుట కాస్పదములయిన వాక్యము లేగానవచ్చుచున్నవి. ఆకాలమున కప్పుడే నియోగులు ప్రధానామాత్యమంత్రిశబ్దములఁ దమనామములకుఁ జేర్చుకొనుట యాచారమునకు వచ్చియుండఁగానితఁడు తనయుత్తరహరివంశమునందలి గద్యలోనట్టి పదములను దననామమునకుఁ జేర్చి చెప్పుకొని యుండకపోవుటచేత నితఁడు నియోగి కాఁడనియె చెప్పవలసివచ్చుచున్నది. అయిననింకను విచారణీయము. ఈశాసనమునుబట్టి యిమ్మహాకవికాలముకూడ స్పష్టమగుచున్నది. ఈ శాసనము శాలివాహనశకము ౧౨౬౬-వ సంవత్సరమునకు సరియైన క్రీస్తుశకము ౧౩౪౪-వ సంవత్సరమున లిఖింపఁబడినది గావున మననాచనసోమనాథకవియు నాకాలమునందే యున్నవాఁడని స్పష్టపడుచున్నది. ఇతఁడు ౧౩౪౦ మొదలుకొని ౧౩౮౦ వఱకు నద్దంకి రాజధానిగ రాజ్యపరిపాలముచేసినట్టి అనవేమారెడ్డియొక్క యాస్థానకవీశ్వరుఁడయిన యెఱ్ఱాప్రెగ్గడకవితోడ సమకాలికుఁడని వీరేశలింగముపంతులవారు వ్రాసినది సరిగనున్నదని చెప్పుటకు సందియము లేదు. మఱియు నీశాసనమున విద్యానగరి విద్యారణ్యునిచే నిర్మింపఁబడినదని చెప్పఁబడినందున నాసంశయముగూడ నివారణమయినది. కాఁబట్టి మనకవిగూడ విద్యారణ్యునితో సమకాలికుఁడని చెప్పవచ్చును. విద్యానగరమునూతనముగా నిర్మింపఁబడి కర్ణాటకరాజ్యము మెల్లమెల్లగ వర్ధిల్లుచుండుటచేత నితఁడునెమ్మదిగ విద్యానగరముఁ జేరుకొని "శ్రీమత్సకల భాషాభూషణ రసపోషణ సంవిధానచక్రవర్తి'' యగుటంజేసి బుక్కరాయనిచే సమ్మానింపఁబడియెను. అప్పటి కీత డుత్తరహరివంశమును రచించినట్టు గానరాదు. ఇతఁడెఱ్ఱాప్రెగ్గడ వ్రాసిన హరివంశముఁ జూచిన తరువాతనే యీయుత్తరహరివంశమును వ్రాసియుండును. సమకాలికుఁ డగుటచేత నెఱ్ఱాప్రెగ్గడ కవిత్వమునం దీతని కాదరము లేదని కవులచరిత్ర యూహించినది వాస్తవమయినను గావచ్చును. ఇతఁడు తనగద్యలో "ఇది శ్రీమదుభయ కవిమిత్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధన విరాజి తిక్కన సోమయాజి ప్రణీతంబయిన శ్రీమహాభారతకథానంతరమున" నని చెప్పికొని యుండుటచేతను, తిక్కనసోమయాజి తన భారతమును హరిహరనాథునకుఁ నంకితము చేసినట్లుగఁ దన యుత్తరహరివంశమునుగూడ హరిహరనాథునకు నంకితముచేయుట సోమయాజి యెడఁగల గౌరవభావముచేతఁ దటస్థించి యుండునని గద్యయె చెప్పకయ సూచించుచున్నది.


నాచనసోమనాథుని కవిత్వము మిక్కిలి ప్రౌఢమైనది. శబ్దరత్నాకరనిఘంటుకారులయిన బహుజనపల్లి సీతారామాచార్యులవారు తమనిఘంటువులో నాచనసోముని యుత్తరహరివంశమునుగూర్చి వ్రాయుచు "ఆగ్రంథమిక్కడసమగ్రముగాఁజిక్కకపోయినను జిక్కినంతమట్టు పరికించి చూడఁగానది మిక్కిలి ప్రౌఢముగాను భారతమునకంటె నెల్లవిధముల విశేషించినదిగాను గానంబడుచున్నది, ఇతనిని సర్వజ్ఞుఁడందురు. అట్లనుటకు సందేహింపంబనిలేదు'' అని వ్రాసియున్నారు. రావుబహద్దరు వీరేశలింగము పంతులుగారు "సోమనాథుని కవిత్వము మిక్కిలి ప్రౌఢముగాను సర్వవిధముల నెఱ్ఱాప్రెగడ కవిత్వముకంటె మేలైనది

గానుఉన్నది.ఒక్కయెఱ్ఱాప్రెగడ కవిత్వమేగాదు. భారతమును రచించినకవిత్రయములోననేకుల కవిత్వమును గొన్నివిషయములలో సోమునికవనముతో సరిరాదని నాయభిప్రాయము. ఇతని కవిత్వపటుత్వసంపదనుబట్టి యీతనికి సర్వజ్ఞుఁడని బిరుదుపేరువచ్చినది. ఆపేరుకీతఁడు తప్పకతగినవాఁడే" యని వ్రాసియున్నారు. ఈతని గ్రంథమునందలియీక్రిందిపద్యమే యిమ్మహాకవియొక్క ప్రౌఢిమను వేనోళ్లఁజాటిచెప్పఁగలదు.

"సీ. వంకదారకుఁజేరి వాకిటిదద్దడం
బులుసెర్చి కొమ్మలమోపువైచి
ప్రాఁకిలోపలఁజొచ్చి పలుగాడిఁదెఱచిన
పంతకార్లకున్న బ్రద్దపరుల
తోన నిచ్చెనలెక్కి దోని కొత్తళములోఁ
బురణించిచొచ్చిన పోటుమగల
వాఁడి మెచ్చకయాడు పరిమీఁదఁబాళెల
వారిఁదాఁకించిన వాసిబిరుదు
తే-గీ. లచ్చెరువులొంద మేడలు సొచ్చియార్చు
దొడ్డకార్లచేఁబడిపోయెఁదూర్పుదిక్కు
ఱాలవాటుల నేటుల అంతుమిగిలి
తఱిమి రచ్చటిబలముఁ గొందఱుగడంగి."

హిందూదేశములోని వ్యవసాయమునువృద్ధిపరచు టెట్లు.

(మ-రా-రా-శ్రీ, గోపిసెట్టి నారాయణస్వామినాయఁడు బి. ఏ. గారిచే వ్రాయఁబడినది.)



నూతనపద్ధతులనుబట్టి వ్యవసాయము చేయక పోవుటచేతను భూములు బలపఱ్చుటయందు తగినంత శ్రద్ధలేక పోవుటచేతను పంటయొక్క పరిమితి తగ్గిపోయినదని యెల్లవారు నెఱుంగుదురు. మన దేశముయొక్క భాగ్యము ముఖ్యముగా వ్యవసాయము వలననే వృద్ధికావలసి యున్నది. దానికిమనము వృద్ధి చేయుటకు ముఖ్యమార్గములు తగురీతి బంటలను బండించుచు, ప్రతియేటను భూమినిబలప ఱిచి యితర దేశములలోవలె పూరాపంట ఫలింపఁ జేయుట ఎరువులు, విత్తనములు, పశువులు, పరికరములు, వ్యవసాయవిద్య మొదలగు నవన్నియు నిందుకు సహకారులు. కావున వ్యవసాయమునుగూడ శాస్త్రానుగుణముగాఁ జేయుటమేలు.

వ్యవసాయమన నేమి!

భూమిలో నొక్కవిత్తనమును వేసి పెక్కువిత్తనములను పండించుట వ్యవసాయ శబ్దముయొక్క ముఖ్యార్థముగా గ్రహింపఁబడుచున్నది. ఒక్కవిత్తనము అనేక విత్తనములగుటెట్లు? తక్కినవిత్తనములలోని పదార్థము లెందుండి వచ్చుచున్నది! కొంతభాగము గాలినుండియు గొంతభాగము భూమినుండియు బయలుదేరి క్రమక్రమముగామాఱి గింజయొక్కయాకారము దాల్చుచున్నదని యెల్లరికిఁ దెలియును. భూమిలో మనమువేయు విత్తనమొక మహాయంత్రమువంటిది.

నిప్పు నీరు సంయోగమువలన నావిరిపుట్టి యది ధూమయంత్రమునకు నత్యంత వేగమునొసంగి మనకు నధికమైన ప్రయాణసౌలభ్యము నొసంగుచున్నది. అట్లే గాలి తగులుటవలన మన్ను విత్తనమునకు బల మొసగి మొక్కనుపుట్టించి పంటల నొసంగుచున్నది. విత్తనమే యంత్రమువలె మనకు విశేషముగా ఫల సాధకమగుచున్నది. దీనివలన పొలములోని మట్టిలోగల సారము ధాన్యముగా మాఱుచున్నది. అందువలన మట్టిలోని సారము నానాటతగ్గిపోవుచున్నది. సస్యములు వేసినతఱువాత భూమి పూర్వమునకంటె తక్కువ సారవంతముగానుండును.

ఎరువులు.

ఈప్రకారముగా భూమినుండి తగ్గిపోవుసారమును మట్టి దిరిగి చేర్చుటయే యెరువులవలని ప్రయోజనము అధికముగా నుచిత వస్తుసముదాయమును జేర్చినయెడల ఎక్కువఫలము గలుగును. ఏయేపదార్థములు భూమినుండి తగ్గిపోయినవో తెలిసికొనుటకు వ్యవసాయశాస్త్రజ్ఞానముండవలెను. అట్టి శాస్త్రజ్ఞానము రైతులు తమ బాలురకొసఁగి ఆశాస్త్రరీతిని వ్యవసాయము చేయించినకొలది వారిపంటలు హెచ్చుచుండును. సామాన్యపురైతుల కీదిగువను దెలుపు విషయములు చాలును.

మొలకలు ఏపుగా నెదుగకున్నను, ఆకులను జక్కగా వేయకున్నను నట్టిభూములలో నైట్రోజన్ అను పదార్థము తక్కువగానుండును. మొలకలు కాపును జక్కగాఁ గాయక, ఆకులను మెండుగాఁ గలిగియున్నచో నాభూమిలో నైట్రోజను ఉండును. గాని భాస్వరముండదు. ఆకులు, కాపు, రెండును,

హీనముగానేయున్న భూములకు నైట్రొజను భాస్వరము రెండును వేయవలెను.

నైట్రొజను భాస్వరములతో పొటాషును సున్నమునుగూడఁ జేర్చుచుండవలెను.

రైతు తనపొలముల స్థితిని విచారించుకొని, ఏయెరువులుముఖ్యమో తెలిసికొని వానినివేయుచుండవలెను అట్లు చేయుటకు యే యెరువులలో నే యే పదార్థములున్నవో యెట్లు తెలిసికొనవచ్చును? ఈదిగువపట్టికవలన నాయా యెరువుల తత్వము విశదమగును.

ఎరువు పేరు.	ఎరువులోనుండు సస్యాహారముల పదార్థ పరిమితి.			
	నైట్రొజను.	భాస్వరము.	పొటాషు.	సున్నము.
* 1 మంచిపశువులయెరువు.	చాలును	చాలును	చాలును	చాలును
* 2 మనుష్యుల పెంట.	డిటో.	డిటో	డిటో	డిటో
3 మండకట్టు.	చాలును	చాలదు	చాలును	చాలును
*4 పచ్చిసస్యములయెరువు.	చాలును	చాలదు	చాలదు	చాలదు
* 5 చేపలయెరువు.	చాలును	చాలును	చాలును	చాలును
6 పిట్టల పెంటలు.	చాలును	చాలును	చాలును	చాలును
* 7 సముద్రపు మొక్కల బూడిద.	చాలదు	చాలును	చాలును	చాలదు
8 పట్టి ఎముకలపొడి.	చాలదు	చాలును	చాలను	చాలును
* 9 ద్రావక మిశ్రమములగు ఎముకలు.	చాలదు	చాలును	చాలదు	చాలును
10 సురాకారము.	చాలును	చాలదు	చాలును	చాలదు
11 బూడిద.	చాలదు	చాలదు	చాలును	చాలును
12 సముద్రపు ఉప్పు.	చాలదు	చాలదు	చాలును	చాలును
13 ఆముదపు పిండి, వేపపిండి మొదలగు గానుగలోనాడిన పిండి వస్తువులు.	చాలును	చాలును	చాలును	చాలును

పై పట్టికలో పూవు గుఱుతుగల యెరువులు మంచివి. ఈ గుఱుతు లేనివి కొన్నిపదార్థములు కొఱతగా నుండుటచేత చక్కగా పనిచేయఁజాలవు.

భూమి కీ ప్రకారముగా ఎరువులను జేర్చిన వెనుక రైతులు భూములను దున్నిసాగుచేయవలసి యుండును.

పశువులు.

పొలములను దున్నుటకును, పాలకును పశువు లత్యంతావశ్యకములు. మనదేశములో మనమెల్లరము ను స్వార్థపరులమై ఉన్నభూమినంతను సద్యఃఫలమునకే అనగా అప్పటిలాభము కొఱకేవినియోగించుచు పశువులకు మేయబీళ్లులేకుండఁజేసి పశుసంతతి క్షీణింపఁజేయుచున్నారము. తగినమేత లేమిచే మనపశువుల పశికట్టు క్షీణించినది. పశువులపట్ల మనకు మూఁడు విధాయకధర్మములుగలవు. వాని నీక్రిందవివరించుచున్నాము.

1. ఎండ, గాలి, వాన, చలి, మురికి- వీనినుండి-మనపశువులను సంరక్షించుటకై తగినకొట్టములను నిర్మింపవలెను.

2 మేత, నీరు వీని విషయమున నెక్కుడు శ్రద్ధ వహించవలెను.

3. తగిన యుత్తమజాతి పశువులతోఁ జేర్చి వీని సంతతిని వృద్ధి నందింపవలెను.

మేత, నీరు వీని విషయములలో మనమమిక్కిలి జాగ్రతపుచ్చుకోవలెను. మంచి పచ్చిక బయళ్లును సమీపస్థములగు జలాశయములను పసులమేత కుపయుక్తములగు తావులు. అట్లుగాక సమృద్ధిగ నీరును మేతయులేని బయళ్లకు పసులకాఁపరులు మనపసులను ద్రోలికొనిపోయి మరల నింటికిదోలుకొని వచ్చుచున్నారు. నీళ్లులేకపోవుటచేత నిట్లు జరుగుచున్నది. ఇదియే మనపశువులనష్టమునకు మొదటికారణము. పశువు ఎంతబరువు కలిగియుండునో ఆబరువులో పదియవవంతు తూనికగలమేత ప్రతిదినము దానికడుపులోఁ బడవలెను. ఆమేత యారోగ్యకరమై

నదిగా నుండవలెను. పశువులు తిను మేతలో మూడవవంతైన కండబట్టించు ఆహారమై యుండవలెను. కేవలము ఎండుగడ్డిని పనికిమాలిన నాసిచొప్పను పశువులకు మేపుటవలన లాభములేదు. కష్టముచేయు పశువులకు వేయుగడ్డితోనో చొప్పతోనో నానబెట్టి ఈ క్రిందివస్తువు లన్నిటినిగూడ గలుపవలెను. మేతలో

1 వ వంతు బరువుగల తెలికపిండి వేఱుసెనగపిండి.

,, 1 ,, ,, ప్రత్తిగింజలు ఉలవలు శనగలు మొదలైనవి.

,, 3 వంతులు చిట్టు.

పశువులను వలసినప్పుడెల్ల నీరు త్రాగనీయవలెను. మంచిపచ్చిక దొరుకని యీకాలములో రైతులు తమపొలములలో గట్లయందు గినీగడ్డియని పిలువఁబడు నొకజాతినిఁ బెంచుట మంచిది. ఈగడ్డి దుబ్బులను నాటినయెడల నివి రెండుమూఁడు నెలలకు మూఁడు నాలుగడుగుల యెత్తు పెరుగును. దానిని కోసి వేసినయడల మఱియొక రెండునెలలనాటి కింకొకసారి అంతయెత్తు తిరిగి పెఱుగును. ఈప్రకారముగా ప్రతి రెండేసి నెలలకు నొక్కొక్కకోత మనకు తేలికగా లభించును. రెండేసినెలల కొక్కసారి దుబ్బులమొదట విరివిగాపసులపెంటనువేసి దున్నుచుండవలెను. మొలకలకు. పదునైదు దినముల కొకసారి నీరు కట్టుచుండవలెను. ఈగినీగడ్డి అతిపుష్టికరమును నారోగ్యప్రదమును నగుటచే రైతులు దీనిని తప్పక వేసిలాభమును బొందగలరు. ఇదిగాక వరిపొలములలోఁ గోఁతలనాటికి జనుమును జల్లినయెడల నదికూడ మంచిమేఁతయగును. ఈరెంటికి నుపరిగా నులవలు, చిట్టు. తౌడు, పిండి మున్నగువానిని పుష్కలముగానిత్తుమేని పశువులు తప్పక వృద్ధిచెందును.

ఇఁకసంతతిని వృద్ధిచేయుట యెట్లు? ఆవులను ఏరి వానిని మంచియాఁబోతుల సహవాసముచేయించవలెను మిక్కిలి మంచివనితోఁచిన పశువుల నింతకంటె మంచియాఁబోతుల సహవాసముచేయించి, జాతిసంకరము కాకుండ దూడలను గాపాడివానికిని మంచి సంబంధములే కలిపిన యెడల, కొన్నినాళ్లకు మనదేశములోను నుత్తమజాతిపశువు లుత్పన్నమగును. అందు యాఁబోతులుగా వినియోగించుటకుఁ దగిన దూడలను ఏరుకొని పాటునకు వినియోగింపఁదలఁచినవానికి చిన్నతనములోనే విత్తుకొట్టివేయవలెను.

పనిముట్లు.

ఈ రీతిగా మంచిపశువులను సంపాదించిన వెనుక మనము భూమిని దున్నిపాటున కారంభించవలెను. ఈపాటు ప్రకృతమునకంతచక్కగాలేదు. భూమిలోని మట్టి విత్తనమను మహాయంత్రముయొక్క మహిమచే సస్యముగా మాఱుచున్నదని యిదివఱకే చెప్పియున్నాము. కాని యీయంత్రములు సహితము ప్రతిజాతి మట్టిని అట్లు పూర్ణమైన సస్యముగా మార్చలేవు, గాలి యెండయను నీరెండును కొన్నిమాసముల వఱకు మట్టికి పూర్ణముగా తగిలిన యెడల నెంతవిశేషకాలము తగులునో అంతవిశేషముగా ఆమట్టి యనుకూలమైన ఆహారము అగును. భూమిలోని మట్టికి గాలి, యెండ, సమృద్ధిగా తగులుటకు భూమిని దున్నియుంచవలెను. ఎక్కువలోతుగా తెగినభూమిలో ఎక్కువమట్టి యనుకూలమగు సస్యాహారమగును. అందువలన ఎక్కువపంటపండును. ఎక్కువలోతుగా భూమి తెగుటకు నాటునాగళ్లు చాలవు. మంచిఇనుపనాగళ్లుకావలెను. వీనిని సహితమొక జతయెద్దులు చులకనగా లాగఁగలవు. ఈపరికరములలో నత్యంతోపయుక్తమైనదిగొఱ్ఱు. దీనివెల నలుబది రూపాయలుండును. ఇదికలువు తీయుటకు మంచియుత్తమసాధనము. ఇంగ్లీషులో జ్యూపిటర్ హో (jupiter Hoe) అనిదీనిని పిలుతురు. కోతకోయుటకు మంచి కోఁతయంత్రమొకటిగలదు.

మెట్టనేలలో దీనితో దినమున కేబదియెకరముల భూమిని కోయవచ్చును. ఆవిరి సహాయముతోదున్ను నాగళ్లు మనదేశములో నంతిగాలాభకరముగా కనుపించలేదు.

విత్తనములు.

ఈ రీతిగా ఎరువువేసిన నేలను తగినపనిముట్లతో మెత్తగా కుంకుమవలె నగునట్లులోతుగా పలుసారులు దున్ని,యందు విత్తనము వేయవలెను. దొరికిన విత్తనములెల్ల పొలములోఁ జల్లరాదు. పెద్దచెట్టుకు మంచికాయలు రావు. రైతులు విత్తనపుమడిని ప్రత్యేకముగా సత్తువచేసివేసికొని యందు ఏరితెచ్చిన పెద్దకంకుల మంచిగింజలను మిక్కిలి జాగ్రతతో వ్యవసాయముచేసి వానిలోనుండి ఏరి వేఱుచేసిన మంచివిత్తనములనే పొలములలో వేయవలెను. అటులు చేసినచో పంటలుహెచ్చగుట నిస్సంశయము. ఈవిషయమయి ముఖ్యముగా గమనించవలయునది.

భూములు,వానికనువగుధాన్యములు.

ఇసుకభూములలో, ఈక్రిందిపంటలుచక్కగాపండఁగలవు. జొనువరి, సజ్జలు, ఆముదాలు, వంగలు, బంగాళాదుంపలు, మిరప, అల్లము, వేఱుసెనగ, కంద, పెండలము, బటానీ, నీలి, చింత, ప్రత్తి, ముల్లంగి, నువ్వులు, జనుము, ఆవాలు,

మిశ్రమపు రేవడుల అనగా యిసుకకలసియున్న రేవడభూములలో ఈక్రిందిపంటలు బాగుగాపండగలవు.

వరి, మొక్కజొన్న, చెఱుకు, ఉల్లి, అరటి, అల్లము, పసపు, అర్రోటు, తిమలపాకు, నువ్వులు, బంగాళాదుంపలు, వంగలు, మిరపలు, పొగాకు, బటానీలు, ఉలవలు, కందులు, పెసలు, మినుములు, ప్రత్తి, ఆవాలు, ప్రొద్దుతిరుగుడు పూలవిత్తనములు, వెదురు, గినీగడ్డి మిక్కిలి ఏపుగాపెరుగును.

రేవడభూములలో నీక్రిందివి కాఁగలవు వరి, గోధుమ, మొక్కజొన్న, జొన్న, చెఱుకు, వెదురు, తమలపాకు.

పైరులను మార్చిమార్చి వేయుట.

పైరులను మార్చివేయుట లాభకరమైన పద్ధతి. వేసినపైరు ఆపొలములోనే వెంటనేమఱలవేయరాదు. ఒకసారిలోతుగా వేళ్లుపాఱు పైరు వేసినతఱువాత పైపైన వేళ్లుపారు,పైరునే వేయవలెను. కొన్నిపైరులుభూసారము ఎక్కువగా హరించును. ఆపయిరులు వేసిన తఱువాత భూసారమును వృద్ధిచేయుపైరులనే వేయవలెను. జనుము, కంది. పెసర, ఉలవ, మినుము, వేఱుసెనగ ఇవి భూసారమును వృద్ధిచేయును వీనిని పచ్చిపయిరుగానున్నప్పుడే దున్నివేసినయెడల భూసారముకూడ హెచ్చును.

వివిధవిషయములు.

వ్యవసాయమును సామాన్యముగా రైతులెట్లు చేసికొనవలెనో పైవిషయమువలనఁ దెలియుచున్నది. ఇదిగాక వ్యవసాయపాఠశాలల నూరూరస్థాపించుటయు, రైతులకు వ్యవసాయవిషయమున బోధకుల నేర్పఱచి గ్రామనుల వెంట త్రిప్పుచుండుటయు, పేద రైతులు యెరువులుమొదలగు వానినికొనుక్కొనుటకు వీలుకలుగునట్లు అన్యోన్య ఋణసహాయక సంఘముల నేర్పఱుచుటయు, ఈపనులను ప్రజలు, వారిలోను ముఖ్యముగా పెద్దరయితులు గమనించవలయును. ప్రభుత్వము వారును ఈవిషయమున మనకు పూనుకొనవలసియున్నది. తమవ్యవసాయస్థానములలో జరిపిన శోధనలవలన దేలిన పర్యవసానములను రైతులకుఁ దెలుపుటకు సంచారబోధకులను ఏర్పాటుచేయుటయు వ్యవసాయవిద్యయందు బట్టపరీక్షలను ఏర్పఱచుటయు బుద్ధిమంతులగు విద్యార్థులు విదేశములకుబోయి వివిధమైన వ్యవసాయపద్ధతులను వ్యవసాయశాస్త్రములును నేర్చుకొనుటకు ప్రోత్సాహముగా కొన్నివేతనములను ఇచ్చుటయు అట్లు వ్యవసాయశా

స్త్రమునేర్చిన వారికి మంచియుద్యోగములిచ్చుటయు ప్రభుత్వము వారు ప్రజలకు చేయఁదగిన సహాయము. జిల్లాబోర్డులు తాలూకాబోర్డులు తమగ్రామపాఠశాలలలో విస్తారముగా వ్యవసాయవిషయమై బోధజరుగునట్లుచేయవలెను. ఇట్లు వారు సహాయముచేయుచు రైతులకు, అప్పులిచ్చుచు, సర్వత్ర మనమభివృద్ధి నందఁజేసినఁగాని మనము త్వరిలోఁజక్కఁగా నభివృద్ధినందఁజాలము.

నీరుజాగ్రతపరుచుట.

వ్యవసాయకులు విత్తనములను నెంతజాగ్రతగా పై సంవత్సరమునకుగాను భద్రపరుచుకొనుచున్నారో ఆలాగుననే నీరునుగూడ భద్రపఱచుకోవలెను. వివేకవంతులయిన రయితులు విత్తనములను పై సంవత్సరము వ్యవసాయమునకును పండినధాన్యమును పైసంవత్సరము కుటుంబపోషణనిమిత్తమునుభద్రపరుచుకొనుచున్నారుగాని భగవంతుడిచ్చుచున్న నీరును మాత్రము భద్రపరచుకొనుటలేదు. ఈనీరు వ్యర్థముగా వ్యయముగాకుండుట భద్రపరచుకొనుట రయితులు ఒకరిద్దరుమాత్రము చేయవలెనన్న నగు సులభమైనపనికాదు. ప్రభుత్వమువారు పూనుకొనకున్న నీపనినెరవేరుట దుర్లభము. వర్షపునీరుచాలభాగము కయ్యలవెంట పారి చిన్నచిన్న యేళ్లలోపడి, తుదకు చాలభాగము సముద్రములోనికి వెళ్లిపడుచున్నది. ఈప్రకారమువర్షపునీరు వ్యర్థముగ వ్యయముగాకుండుటకు పెద్దనదులకు ఆనకట్టలుకట్టి నీరును సముద్రమునకుఁబోకుండచేసి యానీరు పొలములకుఁబారునట్లుగా ప్రభుత్వమువారు చేయుచునేయున్నారు. ఈవిషయమై యింకను వారు విరివిగా బనిచేయప్రార్థితులు. అనేకస్థలములందు పెద్దపెద్దతటాకములేర్పర్చి యాతటాకములలోకి వర్షపునీరు చేరునట్లు యామూలమున పొలములకు నీరు నడిపించుటకు ప్రభుత్వము వారింకను నెక్కువప్రయత్నము చేయవలెను. మరియును అనేకస్థలములందు ముఖ్యముగా మెఱకభూముల పట్లను పెద్దపెద్దనూతులు త్రవ్వించి వాని నీటిమూలమున పైర్లకు జలాధారములేర్పరుపవలెను. ఇట్లు చేయుటచేత పైరులుమిక్కిలిగా పండుటయేగాక పశువృద్ధికి జనసౌఖ్యమునకు కారణమగును. లోకమునకు నీరు బంగారముకంటె నధికమైన ద్రవ్యము.ఎంత చక్కగా వాడుకొన్ననంత ప్రతిఫలము నొసంగును. మనదేశములో వాటిమన్నువిశేషభాగము హరించిపోయినది. ఇప్పుడు కొన్నిచోట్లకు ఒక్కబండి పాటిమన్ను పొలములో వేయుటకు సుమారు పన్నెండు అణా లగుచున్నది. ఈ ఉన్న మన్ను సహితము కొన్నిసంవత్సరములలో హరించిపోవును. కాబట్టి పొలములకు ఇంకముందు పశువులపెంట, ఎరువులువేసి బలపరచుకోవలెను. సులభముగ దొరుకుచున్న ఎఱువులు వ్యర్థముగా నితరపనులకు ఖర్చుపెట్టుకొనకూడదు. పశువులపెంట మంచియెఱువులలో నొకటి. ఇప్పుడు దానిని స్వల్పప్రయోజనము నిమిత్తమువ్యయము చేయుచున్నాము. పశువులపెంట విశేషభాగము పిడకలుగా చేసి పొయిలో పెట్టుచున్నారు. కొన్నిప్రాంతముల యందు వంటచెఱుకుదొరకకుండుటచేత పిడకలే వంటకుముఖ్యసాధనముగా నున్నవి, గవర్నమెంటువారు ముఖ్యమైన ఊళ్లలోవంటచెఱుకు సులభసాధ్యమగునట్లు డిపోలుపెట్టించినయెడల పిడకలుకాల్చుటమాని పశువులపెంట యెరువునకుగాను భద్రపరుచుకొనుటకు సదుపాయముగనుండును. అట్లుచేయుటచేత వ్యవసాయకులకు మహోపకారమగును.

నూతన వ్యవసాయపద్ధతులు జనులకుబోధపడుటకు గవర్నమెంటువారు వ్యవసాయస్థానములను విశేషముగా స్థాపించి వానియందు నూతనపద్ధతులవలన గలిగిన లాభములుజనులకు,బోధయగునట్లు పంటమీదచూపించియు, ఏవిధమైనదోహదము ఎట్లుకలుగజేసి

యెంత పంటపండునట్లు చేసినది, ఎక్కువవిరివిగా దెలియఁజెప్పించవలెను. నూతన వ్యవసాయపుపనిముట్లు సులభముగా రయితులకు దొరుకునట్లు అచ్చటచ్చట ఆయాపనిముట్ల డిపోలు పెట్టించవలెను. అట్లు చేసినంగాని నూతనపరికరములు విరివిగా వాడుకలోకి రావు.

వ్యవసాయశాస్త్ర పరిశ్రమము వ్యాపింపజేయవలెను. ఇందుకు ప్రతిపాఠశాలకు వ్యవసాయవిషయమై ప్రచురింపబడు పత్రికలుపుస్తకములు అందచేయుచుండవలెను. ఆవిషయమైన విద్య పరీక్షలందుము ఖ్యభాగముగాఁ జేయవలయును. బాలురకు బాఠశాలయందుండగనే యీపరిశ్రమ మేర్పడినయెడల వెంటనే గి పెద్దవారైన తరువాత వ్యవసాయవిద్యయందు అభిలాషగలవారగుటకును ఆవిద్యను అనుభవములోకి దెచ్చుకొనినూతనపద్ధతులు అవలంబించువారగుటకును కారణమగును.

ఆంధ్ర రాజకవులు.

(మ. రా. శ్రీ. మానవల్లి రామకృష్ణయ్య. ఎం. ఏ. గారిచే వ్రాయఁబడినది.)

లక్ష్మీసన్నిధానముననే సరస్వతీమహిమ ప్రకాశించుచున్నది గాని యేకపదావాసమును జెంది లక్ష్మీసరస్వతులు నిర్మాత్సర్యమున నుండుట మిక్కిలి యరుదు. బహుకార్యధురంధరులును భోగైకపరాయణులును వీరలక్ష్మీసంభావితులు నగు రాజేంద్రులకు గాలాంతరఫలదాయకమై సద్యశ్శ్రమరూపమై గురుకులక్లేశమాత్రఫలంబగు విద్యావ్యసనము హృదయంగమము గాక సప్తవ్యసనములకంటెను హేయమగుచుండును. అయినను గవులకృతిపటములు లేక ప్రతాపాఢ్యులగు నరేంద్రులచరిత్ర చిత్రములు స్వప్నమునందును బుట్టనివి యగును. కావుననే స్వతస్తేజముగల నక్షత్రములవంటి కవిబ్రహ్మలఁ జేరఁదీసి రాజచంద్రులు తమయౌదార్యతేజముల విలసిల్లఁ జేయుదురు. అనుక్షణవిభాస్వరములగు ప్రజ్ఞారత్నములనడుమ నాయకమణియు శోభాయమానమగుట యాశ్చర్యము కాదు. రత్నసాన్నిధ్యమును గన్న స్ఫటికమును వెలుగుచుండును; భ్రమరముల నడుమఁ జిక్కిన కీటకము భ్రమర మగుచుండలేదా? అదియునుంగాక వివిధరసాస్వాదనలుబ్ధులగు భూవరులకుఁ గావ్యరసము లేక తనివి గలుగదు. కావ్యామృతము తక్కిన రసములలోని నీరసత్వమును జూపి కృతిముఖమున రాజులకీర్తిశరీరముల నజరామరములుగఁ జేయును. కవిరత్నముల కాశ్రయణీయులగు ప్రభువులు నికషోపలములవంటివారు గాకున్న మహామతు లట్టివారిసభాభవనములు ద్రొక్కంజనరు. సంస్కృతమున రాజకవు లనేకులు గలరు. విక్రమాదిత్యుఁడును ప్రవరసేనుండును హర్షుఁడును సింధురాజును గర్ణుఁడును గులశేఖరపాండ్యుఁడును శాతవాహనుఁడును వాక్పతిరాజును జాలఁ బ్రఖ్యాతులు. కావుననే వీరియాస్థానములఁ గాళిదాసబిల్హణగుణాఢ్యాదులు కీర్తిరూపములగు జ్యోతిర్మయశరీరములతో విహరించిరి.

ఆంధ్రభాషలో రాజకవులు పెక్కుఱు గలరు. వీరిలోఁ గొందఱు చక్రవర్తిపదమును మహారాజపదవిని జెందినవారు. మఱికొందఱు రాజబంధువులై కావ్యరసమునే గ్రోలుచు విద్యావిలాసమున నెగడ్తకెక్కిరి. ఇట్టిరాజకవులను గుఱించియు వారికావ్యములగూర్చియు స్థూలరూపమున నిందుఁ జెప్పఁబడును.

వీరిలోఁ జరిత్రాంశముల శోధించి చూచినంతలోఁ బ్రాథమికుడు నన్నెచోడదేవుఁడు. ఇతఁడు కావేరీతీరమున నోరయూరనుపురము రాజధానిగాఁ జోళమండలము నేలినవాఁడు. ఇతనికి దిగ్విజయమునుబట్టి టెంకణాదిత్యుఁ డనియుఁ గవిత్వకౌశలమువలనఁ గవిరాజశిఖామణి యనియు బిరుదములు గలిగెను. ఇతఁడు క్రీ - శ - ౯౪౦ సంవత్సరమునఁ బాశ్చాత్యచాళుక్యులతో నెదిర్చి రణరంగమున నిహతుఁడయ్యెను.

"క. పురుషుఁడు పురుషున కని న
స్థిరజీవితలోభయుతమతిని వినమితుఁడై
స్మరకలహకుపితఁ బ్రాణే
శ్వరి నాయుధసమితిఁ దెలచువాఁ డటుమీఁదన్
ఉ మంచిగఁ బ్రీతిఁ బాఁయక సమస్తజనంబులుఁ దన్నుఁ గొల్వఁ జీ
వించిరధన్యుఁ డామహిమఁ గీడినజీవము మేన నిల్పనా

సించి విభుండు దా నొకట సేసకుఁడై మనుకంటె ముందఱా
ర్జించినకీర్తి నిల్వ గతి సేకుఱఁగా ననిచావు సేగియే. ”

అని కవియే తన కుమారసంభవమునఁ జెప్పియున్నాడు. తత్పూర్వము రాజ్యపదభ్రష్టుడై యజ్ఞాతవాసము చేసి మరల లబ్ధరాజ్యుడై కొంతకాలము రాజ్యము చేసెను. ఇతనితండ్రి చోళపల్లి; తల్లి శ్రీసతి. ఇతఁడుకుమారసంభవ మనుపదిరెండాశ్వాసముల గ్రంథమును రచించెను. ఇది కాళిదాసు కావ్యమునకుఁ దెనుఁగు గాదు. ఆంధ్రభాషలో నూతనకావ్యసృష్టికి నితడె ప్రాథమికుఁడు. దీనిలో గణపతిజననము, సతీదహనము, మదనసంహారము, పార్వతీవివాహము, కుమారోదయము, తారకాసురయుద్ధము, తత్పరాజయమును వర్ణింపఁబడినవి. ఈకవిశిఖామణికావ్యములోని వర్ణన లత్యద్భుతములై నూతనములై యున్నవి. ఏతత్కృతి చాలఁ బ్రాచీనమైనను సకలకావ్య లక్షణములకుఁ బుట్టినిల్లగుటచే నప్పుడ మెఱుఁగిచ్చి తీర్చినచిత్రమువలె మనోరంజకముగా నున్నది. రాజకవులలోను గవిరాజులలోను నిట్టివాఁడు లేఁడనుట యంత యతిశయోక్తి గాదు. దీనిలో నుండి కొన్నిపద్యము లుదాహరించెదను. మదనదహనసమయమున;—

క. కని కోపించెనొ కానక,
మును గోపించెనొ మహోగ్రముగ నుగ్రుఁడు నూ
చినఁగాలెనొ చూడకయుట
మును గాలెనొ నాఁగ నిమిష మున నఱగాలెన్.

క. గిరిసుతమైఁ గామాగ్నియు
హరుమై రోషాగ్నియుం దదంగజుమైను
ద్ధురకాలాగ్నియు రతిమై
నురుశోకాగ్నియును దగిలి యొక్కట నెగసెన్.

రతి సహగమనోద్యుక్తయై చితిఁ జొరఁజనునప్పు డాకాశవాణి యాత్మహత్య వారించిన శోకాగ్నితప్త యగుచు;—

క. కరువునఁ బూఁదితమై లో,
హరసము లోఁ గాలునట్టు లంగజుశోకో
ద్ధురశిఖి రతితను విమ్మగ,
గరగియుఁ బొడవఱక లోఁనఁ గాలుచు నుండెన్.

సీ. అలమట సెడి యొండె నిలువదు చిత్తంబు,
మూర్ఛిల్లి వెడఁబాసి పోవదొండ
నూఱట గొఁ యొండె నాఱదు శోకాగ్ని
వారిమాలఁ గొని కాలిపోవ దొండె
ఘర్మాశ్రుజలము లొక్కటఁ గట్టుకొనవొండె,
బొడవంతియుఁ గరంగి పోవదొండె
బర్వెఁట్టూర్పులు పట్టునఁ బడవొండెఁ
బొం దిమ్ముగాఁ బాసి పోఁదొండె

నిట్టికడలేనిదుఃఖాబ్ధిఁ బెట్టిముంపఁ
దలఁచియో కాక పోనీక బలిమి నాదు
ప్రాణ మొడలిలో నాకాశవాణి దెచ్చిఁ
మగుడఁ జెఱఁబెట్టె నని రతి మఱుగుచుండె.

వీరపురుషులు యుద్ధమునకు వెలువడుచుండ నొకవీరపత్ని పచ్చవలువయుఁ గంఠమాల్యములును వీరముద్దియలును ధరించి నిశ్చితహృదయుం డగుపతిం గనుంగొని చెప్పుచున్నది.

ఉ. ఓలములేదుకూర్చునని యూఱడియుండితిఁ గూర్మిగొల్లనేఁ,
డాలము సేసి నన్నుఁ బెడయాకులఁ బెట్టి మనఃప్రియుండు తి
న్నాలములోనఁ బెట్టి దివిజాంగనలం గలయంగ నెత్తె నే
నాలనె జేల గాక చెలియా యని నెచ్చెలినిూఁదవాలుచున్.

ఈకవి సర్వజ్ఞుఁడు.

---

(2) భద్రభూపాలుఁడు. క్రీ-శ-1150

ఇతఁడును నన్నెచోడునివలె "రవికులశేఖరుండుఁ గవిరాజశిఖామణి" ఇతఁడే సుమతిశతకమును నీతిశాస్త్రముక్తావళియు రచించినవాఁడు. కవిబ్రహ్మ యను బిరుదు గలవాఁడు.

క. శ్రీవిభుఁడ గర్వితారి, క్ష్మావరదశనోపలబ్ధ జయలక్ష్మీసం,
భావితుఁడ సుమతిశతకము, గావించినప్రోడఁ గావ్య కమలాసనుఁడన్.

అని తనముక్తావళినారంభించెను. ఇతఁడు పాశ్చాత్యచాళుక్యులలో భువనైకమల్లునకుఁ గప్పము గట్టు సామంతప్రభువు కృష్ణాతీరమున షట్సహస్రగ్రామాధికారి; రాజరాజమనోజుఁడనియు,దశదిశాభరణాంకుఁడనియును, నరేంద్రచతురాననుఁడనియు రాజబిరుదములు గలవాఁడు. ఇతనికవిత కుమారసంభవమువలెఁ గఠినముగాక ద్రాక్షాపాకమున నతిసరళముగా నుండును. భావములు నూతనములై హృదయంగమములుగా నుండును. ఇందుఁ గొన్నిటి నుదాహరించెదను.

ఉ. ఎత్తినకాలె కాని సిరి కెన్నఁడు నిల్చినకాల నిల్వఁగాఁ
జిత్తము లేదు గాన సిరిఁ జెందినవాఁడ పరోపకార మా
యత్తతఁ జేయు మెవ్వరైనఁ బదంపడి వేఁడఁ గొంద మన్
చిత్తమ కాని యిత్త మనుచిత్తము పుట్టునె యెట్టివారికిన్.

చ. అలుక ప్రతాప మీగి యల వాలము బుద్ధి పంపవాదముల్
పలుకుట ప్రొద్దుపోక ప్రజబాధ దలంపమి పెద్ద ప్రల్లదం
బలవు వికార మొప్పు వినయంబు మహత్త్వము చేటు బొంకు వా
గ్బలము జఘన్యు లయిననరపాలురకుం బరపక్షభైరవా

---

(3) గోకర్ణనృపాలుఁడు (1 30 క్రీ. శ.)

ఇతఁడు సూర్యవంశపుక్షత్రియుఁడు. పైయిరువురఁబోలె నితఁడు చోళవంశీయుఁడు. ప్రస్తుతము నైజాము రాజ్యమున వనపర్తిసంస్థానమునకు సమీపమున శిథిలమై యున్నవర్ధమానపురమున కధీశ్వరుండు. ఇతనితండ్రి భీమన. గురువు వాగీంద్రచూడామణి యను జైనసమయాచార్యుఁడు. ఇతఁడే భీమకవికిఁ గర్తృత్వ మారోపింపఁబడినకవిజనాశ్రయ మనుఛందోగ్రంథమును రచించి జగదేకమల్లునకు సేనాపతి యగు రేచభూపున కంకితము చేసెను. ఈ రేచనికిఁ గవిజనాశ్రయుఁ డనియు గోకర్ణునకు శ్రావకాభరణాంకుఁ డనియు బిరుదములు గలవు. దీనిలో నాలుగాశ్వాసములును జైనకావ్యధర్మముల ననుసరించి వాగ్దేవస్తుతితోఁ బ్రారంభింపఁబడినవి. దీనిలో విరమణస్థానమునకును యతిస్థానమునకు భేదము గల్పింపఁబడినది. యతి యాంధ్రభాషలోవలెను, విశ్రమము సంస్కృతములో వలెఁ బూర్వకాలమున బ్రచారమున నున్నట్లు తోఁచుచున్నది. సంస్కృతమునఁ గాని ద్రవిడభాషలలోఁ గాని పరిపూర్ణపాండిత్యము లేక కుతర్కవంచనాచుంచువులగు వైతండికులు కొందఱు సంస్కృతములోని యతినియమమే తెనుఁగున నక్షరరూపమైన దని వాదించుచున్నారు. గోకర్ణునిమనుమఁడే యుదయాదిత్యభూపతి. గోకర్ణుని నుదయాదిత్యునిఁ గాకతీయప్రోలరాజును, రుద్రదేవుఁడును జయించిరి. ఉదయాదిత్యునిపుత్రిక యగుపద్మావతిని రుద్రదేవుఁడు హరించికొని పోయెను. ఇయ్యుదయాదిత్యుఁడే కర్ణాటకమున నొకయలంకారగ్రంథమును రచించెను. ఇతనినే శాసనములఁ జోడోదయుఁ డని చెప్పుదురు. వేములవాడభీమకవి రచించినది నృసింహపురాణము గాని కవిజనాశ్రయము కాదు. సంయుక్తయతిలక్షణమున, "భాస్కర కులవిలసితవార్ధిచంద్ర గోకర్ణనృపా;" యనుటయే చాలిన నిదర్శనము. గోకర్ణుఁ డనేకాగ్రహారముల బ్రాహ్మణోత్తముల కిచ్చి శాసనములు వేయించియున్నాఁడు. ఇతనికవిత మృదువై సరళమై యుండును.

---

(4) కృష్ణరాయలు (క్రీ.శ-౧౫౦౯-౧౫౩౦)

ఇతఁడు కర్ణాటదేశప్రభువు. విజయనగరము రాజధానిగా సప్తలక్షగ్రామములఁ బరిపాలించెను. ఇతఁడు సింహాచలము మొదలుకొని పాండ్యమండలము వఱకును జయించి దిగ్విజయగౌరవధన్యుఁడై కావ్యాలాపములఁ బ్రొద్దుపుచ్చుచుండెను. పదపాటవమున గణన కెక్కుకవితాపితామహుఁడును ముద్దుపలుకుల తిమ్మనయు నమృతవాక్కగుధూర్జటియు గాఢశైలీప్రతిపాదకుండగు పుత్తేటిరామభద్రుండును నీకవిపారిజాతము నాశ్రయించిన కవికోకిలములు. ఇతని యాముక్తమాల్యద మాలిన్యము తొలఁగింపని వజ్రమణివలె నున్నది. పొట్టగూటికొఱకుఁ జెప్పికొనిన

బ్రాహ్మణకవులభావములకంటె లీలార్థము వచించిన రాజకావ్యములు గంభీరగుంభనలను మేలైన వనుట యేమియాశ్చర్యము. శ్రీరంగనిభుఁడు చూడుకుడుత్తనాంచారమ్మను పరిణయమైనకథయే ప్రధానముగాఁ గలయికావ్యమున ఋతువర్ణనాదికము లతివిపులములై ప్రాచీనకృతుల నెగఁజూచుచున్నవి దీనిని బెద్దన రచించె ననుట కేవలవాదమే నిర్దోషమై బంధపాటవము గలకవికి చెప్పవెద్దన భావముల నిమిడింపలేక చచ్చిచావనిపాకమునఁ గూర్పఁజాలఁడు. ఆముక్తమాల్యద నామూలము శోధించి చూచి ద్రవిడసంస్కృతములలో నక్కాలపు వైష్ణవుల కావ్యములతో నించుక పోల్చిచూచిన దోనెవ్వఁడో వైష్ణవశిఖామణి యాంధ్రరచనాలోభవలన రచించి కృష్ణరాయలపేరిటఁ నెలకొల్పెనేమో యనుసందియము తోఁచుచున్నది. ఈవిషయమై నిదర్శనములు తత్కావ్యమునఁ బెక్కులు గలవు

---

(5) కట్టి-వరదరాజభూపతి. (1560-క్రీ-శ)

ఇతఁడు కృష్ణరాయలయల్లుఁడగురామరాయల పినతల్లికొమరుఁడు. ఇతఁడు శ్రీరంగమాహాత్మ్య మను దశాశ్వాసములగ్రంథమురచించి శ్రీరంగపతి కంకితమిచ్చెను. అపారమాధుర్యము గలయితనికవిత చాల మృదువై జాతీయమై ప్రాచీనకవులనడక ననుసరించి యున్నది భైరవుం డనువిప్రకవియు శ్రీరంగమహాత్మ్యమును రచించెను దుష్కాలి ఘోరపిశాచము లదల్చు గురుభైరవుం డగు భైరవుని కవితాప్రవాహమున కిక్కవి వాక్ప్రవాహములు నిలువఁజాల కున్నను వర్షాంతపునదివ్రాలె నదినీరసమగుచుండ నిత్యపరిమళశోభితంబగు వరదరాజకృతి సరసమై పండితభృంగముల కాకర్షణ యంత్రము వలె నున్నది. ఇతఁడు మఱియుఁ బరమభాగవత చరిత్రమును రామాయణ ద్విపదయు రచియించెను ఇతని కావ్యములలోనుండి యొకు రెండుదాహరించుటయమేలు.

ఉ. ఏలతపస్యతీర్థముల కేఁగ జనాళి మహాసరస్వతీ
కూలనికుంజపుంజ రుచకల్మలశాలి దెసిచూచినన్
బాలిశకోటిజిహ్వలను భారతి తాండవ మాడు బ్రహ్మయి
ల్లాలట యమ్మహానది ప్రియాశయ ముల్ తమ కీయ జాలదే.

సీ కదలునో పూరేకు ♦ లదరి తేనెలు చింద
దనయుచ్చెఁ బవనకం ♦ ఠశిచయంబు
మెరలవచ్చునె మంచు ♦ మించనె త్తమ్ములు
ముగిడింప జక్కవ ♦ పగఱకైనఁ
గాయునో బీఱెండ ♦ కామినీవదనముల్
చెమరింప వేఁడిఁ ♦ గుముదవైరి
కురియునో నస్యవి ♦ స్ఫూర్ణకై తగినట్ట్,
వానమాత్రిమ కాక ♦ వారిదములు
తే ఘనుకవచ్చునె రుజ ♦ ధర్మ్రమీఁద నిలుటఁ
గినుకు మనవచ్చునో యమ ♦ కింకరులకు
నెపుడు మననుగ్రహముఁలేక ♦ యిహపరైక
మంగళప్రద పైన శ్రీ ♦ రంగఘనను

సీ. అత్తిమామల కెదు ♦ రాడుదుశ్చారిణి
వావివర్తన లేక ♦ వాడనదిరె
కొండ్యాలఁ గొంపలు ♦ కూల్చుపాతకచోలు
బలిబిక్ష మడనిఁ ♦ దుర్భాగ్యసతి
మగనితో నేవేళ ♦ జగడించు జగజంత
పసిబిడ్డలను దిట్టు ♦ పాపజాతి
దినము వేబొనలుఁ ♦ దెగినేయుఁడిగొంటు
ఱుళ్ళకంబలు దెచ్చు ♦ ముశ్మమారి
తే. కాను ప్రాణంబుగాఁ జూచు ♦ కష్టురాలు
పలవకూఁతలు గూయు ♦ దబ్బరలదాఁ
వెలనిమేలు సహింపక ♦ చీవిషఁబు
దీనికై నీవు కఁకన్న మూఁడగునె.

---

(6) రంగప్పరాజు (1560 A D)

ఇతఁడళియరామరాయుల పౌత్రుఁడుకొమారుఁడు ఈకవిశిఖామణి సాంబోపాఖ్యాన మనుకృతి రచించి శ్రీరంగనాథున కంకిత మిచ్చెను. "అగుచన నీకవిచంద్రుఁడు। జగతి నపూర్వార్థశబ్దచారుకవిత్వమై। నెగడిన బాణోచ్ఛిష్టం జగత్త్రయం బనిన పలుకు సఫలం బయ్యెన్" అనిన కేతనభావ మీకవి కన్వయ మగు నంతశబ్దార్థరచనావైశద్యము నుజూపి




వంగల నారాయణగారు.



గోటేటి జానకిరామయ్యగారు.



కోడి రామమూర్తి నాయుడుగారు.



బులుసు రామజోగి రావుగారు.



రావుబహద్దర్ పురాణం వెంకటప్పయ్యపంతులుగారు.



వేమవరపు రామదాసు పంతులుగారు.



పండిత డి. గోపాలాచార్యులుగారు.



సింగరాజు సుబ్బారాయుడుగారు.



శ్రీ శంకరారాధ్యులవారు.


కవిరాజ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు.


పానుగంటి లక్ష్మీనరసింహముగారు.


వేమూరు తిరువేంగడత్తాన్ శెట్టిగారు.

Blocks by R. Venkiah Bros.



జగన్నాథాలయము.



దేవకీనందనాచార్యులుగారు.



కోటీశ్వరశర్మశాస్త్రిగారు.

యుల్లములఁ జూఱగొనునట్టి సామర్థ్య మీకవికిఁ గలిగినను గాఢబంధమువలన మాధుర్య మించుక కొఱవడె ననుట నిజమునకు దవ్వుగాదు. దీనిలో జాంబవతీ వివాహాదులు చెప్పఁబడినవి. అన్నివర్ణనములను గవి ప్రౌఢిమను జూపుచున్నాఁడు. శ్రోతలకపూర్వపద సంయోగముచేతను అశిథిలబంధముచేతను గొంచెము క్లిష్టముగా నగపడును గాని భావరంజకత్వముచే శ్రమాపహారము గలుగును.దీనిలోఁ గొన్నిటి నుదాహరించెదను.

చ. అలఘుకళానిధిం గువలయప్రియు -రాజును జూడ రోసి బ
ల్దళములతల్పు బిగ్గ నిడి తామరమొగ్గల మూలయింటిలో
నలిచెలిగాఁ బరాగపటికావృత మైనసరోరుహేందిరన్
గిలకిల నవ్వుచుండ గిలిగింతలు పెట్టుదుగా దినాధిపా.

చ. జడనిధిమేఖలాఘటిత సర్వమహీతలవాసులందు నా
కడిఁదిప్రదాతచే ధనము గాననివాఁడు మొగిళ్ళక్రిందటన్
నడువనివాఁడు భానుకిరణంబులు సోఁకనివాఁడు వానలం
దడియనివాఁడు గాడ్పు మెయిఁ దాఁకనివాఁడును లేఁడ
యెవ్వఁడున్.

(7) తంజాపురి రఘునాథుఁడు.

ఇతఁడు శూద్రకులజుఁడు; అచ్యుతరాయల మఱఁదలిమగఁడు; చోళదేశపు మహారాజు. అనుదినమును బంచాశత్సహస్రభూసురుల కన్న దానము సేసియేభుజించువాఁడు;శ్రీరామభక్తుఁడు. ఇతఁడు రామసేతు, కుంభకోణ, మన్నారుగుడి, శ్రీరంగ, విజయరాఘవపుర, శ్రీముష్ణ ప్రదేశముల రామభద్ర దేవాలయములు స్థాపించి కీర్తి గన్నవాఁడు. ఇతని యాస్థానమున సంగీతసాహిత్యములు రెండును దులదూగుచు వన్నెకెక్కెను. ఈ కవిరాజునకే విజయవిలాసము, సారంగధరచరిత్ర, కృష్ణాధ్వరిరచిత మగు నైషధపారిజాతీయము, మధురవాణిరామాయణము,అచ్యుతాభ్యుదయము, అంకిత మీయఁబడినవి. విజయవిలాసమున వేంకటపతి రఘునాథరాయల కవితగూర్చి చెప్పిన,

ఉ. తారసవృత్తి మై ప్రతిపదంబున జాతియు వార్తయుం జమ
త్కారము నర్థగౌరవముఁ గల్గ ననేకకృతుల్ ప్రసన్నగం
భీరగతిన్ రచించి మహిమించినచో నిఁక శక్తు లెవ్వ
రయ్యా రఘునాథ భూపరసికాగ్రణికిం జెవి సోఁక గబ్బ
ముల్."

పద్యము రఘునాథరాయల కావ్యజాలములఁ జదివి చూచినవా రెట్టిస్వభావోక్తిగా గ్రహింతురో చిత్రము. ఇక్కవి వాల్మీకచరిత, రామాయణము, పారిజాతాపహరణము, జానకీ పరిణయము, అచ్యుతాభ్యుదయము, సావిత్రికథ మొదలగునవి పెక్కులు రచించినను రెండుమొదటివిమాత్రమే నాకు లభించినవి. ఇతఁడు

"చెప్పవలెఁ గప్పురంబునకు కుప్పలుగాఁ బోసినట్లు కుంకుమ
పైపై, కుప్పినక్రియ విరిపొట్లము విప్పినగతి ఘుమ్మనం గవిత్వ
ము సభలన్."

అని వాల్మీకచరిత్రమునఁ జెప్పకొనినట్లు సర్వజనసౌలభ్యమై యత్యంతమనోహరముగా నున్నది. విజయవిలాసములోఁ బోలె దీనిలో నేదోషములును గానరావు. ఇతని రామాయణమును మెచ్చి మధురవాణి యనువేశ్యారత్నము దానిని సంస్కృతమునకు మార్చెను. ఇట్లే వసుచరిత్రయు విష్ణుచిత్తీయమును, సంస్కృతమునకుఁ దేఁబడినవి. ఇతని రెండుగ్రంథముల లోనుండియు నుదాహరించెదను. ఇతనిభావనాశక్తియుఁ గల్పనాశక్తియు సంభాషణ చాతుర్యమును శ్లాఘాపాత్రములు. హాస్యరసమున నితఁడుమిన్న. ఇట్టి చాతుర్యముగలవాఁడు కావుననే విజయవిలాసము నంత మెచ్చుకొనెను. ఎట్టివీర్యమును ఎట్టి కావ్యచాతుర్యము గలవాఁడయినను వేంకటపతి మొద లగు వేశ్యాపుత్రులనడుమను మధురవాణి శశిరేఖ మొదలగు నేఁబదియాఱు వెలయాండ్రనడుమ నితఁడు చిక్కి తననిర్మలకీర్తిపటమున భోగమువలనివిషబిందువులఁ జిలికి మలీమసుఁ డయ్యెను.

సీ. చెలువలు పన్నీరు ♦ చెంబు లిచ్చినఁ గాళ
 కుప్పెలజల మంచు ♦ గ్రోల నెంచు
సతులు జవ్వాది యొ ♦ సంగ గోపిచందన
 మని ఫాలమున దీర్ప♦నగ్గలించు

గాంతలు మరువంపు • గాను కిచ్చినఁ దుల
సీదళం బనుచుఁ భ•క్షింపఁ జూచుఁ
బాలఁతుఱు తెలిగంద • వోడి యిచ్చిన విభూతి
యిది యటంచుఁ ద్రిపుంఢ్ర • మిడఁ దలఁచు
నలరుఁబోడులు వజ్రాల • హార మొసఁగఁ
బటికపుజపాక్షసర మంచుఁ • బాణిఁ బూని
మాని జపియించఁ దివురు నెం • దైనఁ గలరు
ముగ్ధ లగువార లిటువంటి ముగ్ధ గలఁడె.

(8) కదిరీపతి. (1620. క్రీ.శ.)

ఇక్కవిరా జనంతపురము జిల్లాలో నుండుకదిరి యనుపురమునకుఁ బ్రభువు; చతుర్థకులజుఁడు. ఇతని తండ్రి రామదేవరాయలయొద్ద సేనాపతిగా నుండెను. ఇక్కవిశుకసప్తతి యను అంకుటాండ్రయుబొంకుటాండ్రయుకథలు గల కావ్యము నొక్కటిరచించి స్వభావోక్తివర్ణనము లనువలలు పన్ని జాతీయ వచోరత్నము లనుగాలముల నిచ్చి దుర్నీతివిముఖము లగు పండిత చిత్తముల సైతము బలాత్కారముగ నాకర్షించు నంతకవితాచాతుర్యము చూపియున్నాఁడు. ఇతఁడు జగచ్చతురుఁడు; సర్వేంద్రియవ్యాపారుఁడు.

"ఇఁక నొకసారి పల్కిన ఘటిల్లని చిందునో నోటిముత్యముల్.

అతి సరసప్రయోగములునుజాతీయములును దేశీయములును దీనిలోఁ జెక్కులు గలవు. దీనిని రచించినకవి యద్వంద్వుఁడో లేక మన్మథుని జంత్రమో తెలియరాదు. దీనిని సరస్వతీపత్రికాధిపతు లిప్పుడ ముద్రించిరి కావున నుదాహరణము లనావశ్యకము.

(9) మల్లారెడ్డి. (1600. క్రీ. శ.)

ఇతఁడు భాగ్యనగర మనునన్వర్థనామము గలహైదరాబాదునకు రం ది మైళ్ళుత్తరముగా నుండు బిక్కనవోలుపురమున కధీశ్వరుండు. ఇతనియన్న యగుకామినేని కామారెడ్డి ఢిల్లీపట్టణమున నక్బరుచే సమ్మానింపఁబడినవాఁడు. అతనిపేరిటనే సోమనాథకవి బ్రహ్మోత్తర ఖండమును సూతసంహితయును రచించెను. మల్లారెడ్డి సమీపముననుండు గోదావరీతీరమున వేములవాడ యనుక్షేత్రమున రాజేశ్వరస్వామికిఁ బరమభక్తుఁడై శివదీక్షాపరుఁడై యుండెను. ఇప్పటికిని వీరిసంతతివారి శైవభక్తియు నిష్కాపట్యమును జాలఁగొనియాడఁ దగినవి. ఇతఁడు షట్చక్రవర్తిచరిత్రయు, శివధర్మోత్తరఖండమునురచించెను. మొదటిదిప్రబంధము. రెండవది శైవశాస్త్రాగమము. పై యదివర్ణనాప్రధానమైనది. క్రిందటిదిప్రమాణపూర్వకమైనది. అచ్చటచ్చట దోషము లున్నను గవిత్వ మించుక ప్రౌఢముగానే యుండును. శివధర్మోత్తరఖండ మెనిమిదాశ్వాసములు గలది. ఇతఁడు వ్యాకరణ వేదాంతశైవాగమాదుల జితపరిశ్రముఁడని తోఁచుచున్నది.

(10) సాయపవేంకటపతి. (1620. A. D.)

అప్పకవి యితనిపేరు తనకృతిషష్ఠ్యంతములలోఁ జేర్కొనెను. ఇతఁడు పెమ్మసాని చినతిమ్మభూపతికి నల్లుఁడు. కడపజిల్లాలోఁ బినాకినీతీరమున నుండు గండికోటదుర్గమునకుఁ బ్రభువు- ఇతఁడు సకలజనసంజీవనిపేరఁ బ్రసిద్ధుఁడగు రామానుజాచార్య చరిత్రమును స్వయముగా రచించెను. ఇక్కవికి ద్రమిళభాషలో నిరర్గళపాండిత్యము కలిగియున్నట్లు తద్గ్రంథములోనికొన్నిప్రదేశములు తిరుప్పావు మొదలగు వైష్ణవప్రబంధములతోఁ బోల్చి చూచినయెడల మనకుఁ దోఁచును. ముకుందమాల మొదలగుస్తోత్రములనితఁడక్కడక్కడఁ దెనిఁగించి కావ్యమునఁ జొప్పించుచున్నాఁడు. ఇది యైదాశ్వాసముల గ్రంథమైనను జాలఁ బెద్దది. కవిత యంతమనోహరమైనదికాదు. శృంగారరసమే ప్రధానముగాఁ గలయాంధ్రకవితలఁ జర్చించిన నాకు విష్ణుభక్తిప్రధాన మగుదీని స్వారస్యము గ్రహింప బుద్ధిమాంద్యము కలిగెనేమో? అనేకద్రవిడప్రబంధములు తెనిఁగింపఁబడి యుండుట యెవ్వరి కింకను దెలియరాదు. నమ్మాళ్వారులు ర

చించిన తిరువాయ్మొళియు, కులశేఖరులు, యామునులు, వీరలస్తోత్రములు రామానుజుల వారిత త్త్వప్రకాశికయు బహుకాలమునకుఁ బూర్వమే యాంధ్రీకరింపఁ బడియున్నవి.

ఉ. కారణమ స్తకస్థల విగాధసముత్కలికమ్యలబ్ధ భా
కారమునం గిరీటమణికాండ మెసంగఁ బొసంగ వీరశృం
గారతరంగపఙ్త్తి లనఁగాఁ గనకాంశుకగాంతకాంతు లెం
తే రహిఁ బన్ను నిన్నఖిలదేవవరేణ్య శరణ్య నెన్నెదన్.

(11) కళువె-వీరరాజు. (1645 A. D.)

ఇక్కవిరత్నము మహిసూరరాజాధిరాజగు దేవరాజునకును జిక్కదేవరాజునకును సేనాధిపతియై చోళపాండ్యమండలముల జయించి ముద్దళగిరిని కొంతకాలము తోలి మధురాపురమున నుండెను. ఇతఁడు భారతవచనకావ్యమును చిక్కదేవలీలయు రచించెను. ఇతనివచనభారతము వ్యాసరచితకథకుఁ దెనుఁగుగాని నన్నయఫక్కి ననుసరించినదికాదు. నన్నయభట్టారకుఁడే వచనమున మూలమును మార్పక తెనిఁగించి యున్నచో నది యెట్లుండునో యితనివచనము నంతగంభీరమై మిక్కిలి యింపుగా నున్నది. నాకాది పర్వముమాత్రమే చూడఁ దటస్థించినది. ఇతనికొమారుఁడును పెక్కులు వచనగ్రంథములు హాలాస్య, స్కాంధ, లైంగాదులు రచించెను. ఈవీరరాజున కంకితముగా నొకఛందోగ్రంథము వీరభూపాలీయము రచింపఁబడినది. అప్పకవి తనసామగ్రియంతయు నీగ్రంథమునుండియే పూర్ణముగా గ్రహించుకొనె నని చెప్పుటకు మిక్కిలి లజ్జగా నున్నది. వీరభూపాలీయము పెద్దన లక్షణసారసంగ్రహము లేకున్న నప్పకవీయమును, ముద్దరాజు రామన కవిసంజీవనియు రత్నాకరము లేకున్నఁ గూచిమంచితిమ్మకవిలక్షణ సారసంగ్రహమును మనము చూచి నవ్వునంతటి భాగ్యము మనకు లేకుండును.

12 రేచర్ల-మాధవరాయలు (1680 A.D.)

ఇతఁడు జటప్రోలుసంస్థానవిభుండు. సర్వజ్ఞసింగమనాయని వంశజుఁడు. ఇతనిప్రపితామహుఁ డగుమాధవరాయఁడు వాల్మీకిరామాయణమునకు సంస్కృతవ్యాఖ్యరచించెను. ఇతనితాతమల్లనృపతి బాలసరస్వతిచే భర్తృహరి తెనిఁగింపఁ జేసెను. ఇతఁడు చంద్రికాపరిణయము రచించెను. బాలసరస్వతి రచించిన చంద్రికాపరిణయము సర్వవిధముల దీనికంటె శ్లాఘాపాత్రము. అనేకప్రబంధములను బిల్లవసుచరిత్ర లని పేర్కొనుచున్నారు గాని యేల దీనిని వసుచరిత్రమునకుఁ బ్రతిబింబ మని చెప్పనొల్లరో! దీని నిక్కవి తోరణాల చొక్కయ యనునియోగిపుంగవుని సాహాయ్యమున రచించినట్లు తెలియుచున్నది. అక్కవియు శూద్రోచ్ఛిష్టమునకుఁ బ్రతికల్పించుటకు సిగ్గువడుమిచే సహచరు లగువిద్వాంసులు

"తోరణాలచొక్క, దొంగకుక్క"

యనివసుచరిత్రపు పత్రమునుద్రోసి చెప్పిరఁట. అయిన నిక్కావ్యబంధము వసుచరిత్రవలె సులభముగాఁ గాక గాఢముగా నుండును. ఇదిచేపలబుట్ట యల్లినట్లు శిథిలబంధమున గూర్పఁబడక పదములబిగువు గలదుగాని యాదికవులకావ్యములోని పారిశుద్ధ్యము కాని తంజాపురీతొండమాన్ మధురానాథుల రసస్ఫూర్తి గాని యిం దగపడదు. ఉత్ప్రేక్షాతిశయోక్తులకుఁ బుట్టినిల్లై శ్లేషలకు గని యైనను రాతికిం గోతికిం గలుగుబిడ్డలును గొండలఁ గాలిగోర నెగఁజిమ్ము మగలును నిందుఁ గానరారు. కృతి సుప్రసిద్ధమైనందున నుదాహరణము లనావశ్యకములు.

(18) గద్వాల సోమభూపతి (1700)

ఇతఁడు నైజాము రాజ్యమున నుండుగద్వాలకుఁ బ్రభువు. ఇతనియాస్థానముననే భద్రాపరిణయము రచించిన కాణాదము పెద్దనసోమయాజి యుండెను.

క్కవి హరిహరప్రణీత మగురతిశాస్త్రమును మూఁడా శ్వాసములుగా రచించెను.

(14) పామనృపాలుఁడు (1700.)

ఇతఁడు నైజామురాజ్యమున నుండుసురపురసంస్థానమునకుఁ బ్రభువు. కాణాదము పెద్దనసోమయాజి శైషశైలేశలీల యనుపంచవర్గీయకృతియు మత్స్యపురాణమును ఇతని కంకిత మొసఁగెను. ఇక్కవి భార్గవ పురాణ మతిలలితముగాఁ దెనిఁగించెను.

(15) చిజ్జుళ-తిమ్మభూపాలుఁడు. (1700 A.D.)

ఇతఁడు కృష్ణాతీరమున నుండుప్రాకుటూరీపురవరుండు; వేనూరెడ్డివంశజుఁడు. ఇతఁడు మురారిప్రణీత మగు సనర్ఘరాఘవనాటకమును జంపూకావ్యముగాఁ దెనిఁగించెను. అయ్యది చాలఁ బ్రౌఢమై నిరుపమానమై యున్నది. దీనినే నేఁటికాలమునఁ గొందఱు తెనిఁగించిరి కాని తిమ్మభూపాలునికృతి కీడు రాదు. చూడుఁడు కవిప్రౌఢిమ:—

శా. జాతాపక్వపలాండుపాండిమ ధరచ్ఛాయంగనెఱ్ఱదారలు
ద్యూతింగైకొనెఁ బ్రాచి కొన్ని కిరణంబుల్ పద్మజీవాతువుల్
లూతాతంతువితానవర్తులనభోలోలాత్మ బింబంబుతోఁ
బ్రాతఃప్రోషితరోచియై డిగియెఁ దారానాథుఁ డస్తాద్రికిన్

సీ. లోకత్రయీచారు • లోచనోత్పలపాళి,
కసమపీయూషధా • రాగ్రయణము
నధ్వనీనోన్మాది•హవ్యవాహోచ్చల,
దాలాతనిబిడలే•ఖావలంబు
ప్రకటతమః పుంజ•ముకుళితవిష్టపో,
ద్ఘాటనపాటవో•దగ్రకుంచి
జగము లొక్కట గెల్వఁ•జాలు వీరులలోన,
గమలసాయకు నాద్య•గణితరేఖ

తే. సతతవికసనజాగ్రన్మ•సారకచభ
రాముఖాంబుజశ్రీపతి•రాజబీజ
మనుపమానందకల్పద్రు•మాంకురంబు
నిందుఖండంబు గనుఁగొంటి•యిందువదన.

(16) కోట-రాయరఘునాథుఁడు (1720 A.D).

ఇతఁడు దక్షిణదేశమునఁ బుదుకోటసంస్థానాధీశుఁడు. తొండమాన్చక్రవర్తివంశజుఁడు. ఇతని సభలోనుదుపాటివేంకనకవి ప్రఖ్యాతుఁడై యాంధ్రభాషార్ణవ మనునిఘంటువు రచించెను, రఘునాథుఁడు పార్వతీపరిణయము,కవిజనసంజీవనము అను రెండుకృతుల రచించెను. పార్వతీపరిణయము వ్యాకరణదోషములకెల్లనిలయమనుట యొక్కటేయక్కవికి న్యూనతగాని మహాకవులకావ్యగుణములన్నియు దీనఁ గలవు.అద్భుతభావకల్పనలకుఁగాని హాస్యరచనాకౌశలమునందుఁగాని కృష్ణరాయలకాలమునకుఁ దరువాత నిట్టికవులు పెక్కురు లేరు. భావములు నూతనములై యుండుట తంజాపుర పుదుకోట మధురాపుర రాజకవులకే చెల్లును.హాస్యరసచాతుర్యము, వ్యాజోక్తులును వీరికృతులలో స్వతంత్రముగా నెఱయుచున్నవి. ఇది ముద్రిత కావ్యము గావున నుదాహరణము లనావశ్యకము.

స్థలసంకోచముచే ననేకాంశములు త్యజింపఁబడినవి. స్థలాంతరమున విరివిగా వ్రాయఁ దలఁచినారము. దామర వేంకటపతి, ఎల్లవిభుఁడు, ముద్దళగిరి, ఎఱ్ఱభూపతి, విజయరాఘవుఁడు, విజయరఘునాథుఁడు, నంజరాజు, దొడ్డరాజు మొదలగురాజకవు లనేకు లున్నారు.

ప్రకృతి మండలము.

(మ-రా-శ్రీ, ఆదిపూడి ప్రభాకరరావు కవిగారిచే వ్రాయఁబడినది)

సీ. కొండల నడుమనెక్కడు రమ్యమైయొప్పు
బయళులఁ గ్రీడఁజెల్వారు లేళ్ళు
ప్రబ్బినమబ్బులకబ్బి పురుల్ విచ్చి
యెడనెడ గునిసి యాడెడు నెమళ్ళు
కొలకులఁదమ్ముల నెలకొనిపలిగాలి
నలలనుయ్యేల లూఁగునంచపిండ్లు
సెలయేళ్ళదరులఁ బచ్చికమేసి గొల్లల
పిల్లగ్రోవులకు మంకిల్లుపసులు,
గీ. నిద్దమును నిష్కలంకంబు నిశ్చలంబు
నిర్వికారంబు నిర్వచనీయమయిన
నీమహిమయిట్టి దనుచు వర్ణించుదేవ
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.

సీ. మృగములవేటాడి మెసవియాకలిదీరి
చి గుహాగ్రమాగను వెట్టు మృగవిభుండు
నీటిలోనునికి మాని తటంబునం దెండ
నిసుకతిప్పల పొర్లు మొసలిరేఁడు
నంతకంతకును నభోంతరంబెగ ప్రాకి
పయ్యెరవిహరించు పక్షిరాజు
విరులవాసనలచేఁ బరిమళించుసమీర
ములకువాయిడి సోలుచిలువదొరయు.
గీ. నిద్దమును నిష్కలంబు నిశ్చలంబు
నిర్వికారంబు నిర్వచనీయమయ్యు
నీమహిమయిట్టి దనుచువర్ణించుదేవ
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.

సీ. రవికరపఙ్క్తిచారా వారమునుగ్రాచి
విరివిగాఁ దేలు నావిరులఁజేసి
యాయావిరులను శీతానిలంబులఁగూర్చి
కడువడిగొప్ప మేఘములొనర్చి
యామేఘరాజి సుష్ణాంశుథీదితులచే
మరలవర్షములుగా మార్చివైచి
యావర్షధారచే నతిచిత్రముగనోష
ధులభూమినంతట మొలవఁజేసి
గీ. అట్టి యోషధీబృందమనంతకోటి
జీవజాలంబుఁ బెంచి రక్షించువాఁడ
వలఁతియేనీ మహత్త్వంబుతలఁపదేవ
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.

సీ. నెత్తురువెదజల్లు నిద్ధంపుమంకెన
రంగుతోఁదొలుత చేరములువఱ్ఱి,
యందాలమూటయై యలరుగన్నేరుకెం
జాయతోఁగొంత హాస్యంబులాడి
కనులకింపెసఁగుచు దనరుతామరపూవు
లేవన్నె బిదపఁ గేలింతసలిపి,
వెన్నకన్నను మేలు వన్నెతోఁదగుకుంద
కాంతినిఁదుదకు దిసంతుకొట్టి
గీ. వెల్గురేలెల్లశారద వేళలందు
జగమున కొసంగుసంతోషసౌఖ్యమెల్ల
నీదుశాసనమునఁ గాదె నిష్కలంక
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.

సీ. మృగములనడవి మర్దించి బొబ్బలువెట్టు
వ్యాఘ్రమేన్గునకులోబడియడంగు,
నట్టిబెబ్బులుల నిరాయాసముగఁ జంపు
కరి సింగమునుగన్న వెఱచిపఱచు,
నట్టికరీంద్రంబు నణుమాత్రమునజీల్చు
హరి నరుఁగాంచిన నడలిపాఱు,
నట్టిహర్యక్షంబునణువుగా వేటాడు
నరుఁడు నల్లినిఁజూచిపరితపించు
గీ. బలమనిన నీసహాయతబలముగాక
తనుబలంబును బుద్ధియుం దలిబలంబు
బలములే ప్రాణికోటికిఁ బరమపురుష
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.

సీ. అసమకూటోత్కరం బసమసానూవ్రజం
బసమగుహానీకమద్రులందు,
నసమవీచీపుంజ మసమతీరనికాయ
మసమహ్రదవ్రాత మబ్ధులందు,
నసమవృక్ష సమూహమసమనదీజాల
మసమతల వ్యూహమడవులందు,
నసమాభ్రసంజాత మసమతారాగణ
మసమవర్ణశ్రేణులంబరమున.
గీ. నెలకొలిపి చిత్రతమమైన పలువిధముల
యందమునుగూర్చితివివానికౌరనీదు
నేరుపన నేర్పుగాక యింకేరిదయ్యా
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.

సీ. ఒకచేపబురడించు చుదధిమధ్యంబున
నలలపైకెగబ్రాకుచరుగు నావ,
కొండచిల్వవితాన కుధరసానువునందు
దోచుచుబుసకొట్టుధూమశకటి,
చుక్కసంగతిరూపుఁ జూపట్టువింతగా
ద్యోవీధి విహరించువ్యోమయాన,
మలసుడిగాలితోఁబోలిచి రివ్వున నేల
పఱచువిద్యుచ్ఛక్తి ప్రోయుతేరు
గీ వీనికన్నింటికినిఁ దావకీనరక్ష
పొసఁగకూడిన నాపదపొసఁగకుండ
నేనుజీవించు తెఱవున్నె నిర్మలాత్మ
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.

సీ. చలిదియంబలిద్రావి చంకబత్తెమమర్చి
గోచణంబును నల్లగొంగడియును,
ముస్తీబుగాగొని ముందుఁగిలారముల్
నడుపవానినదల్చుచడవికేగి,
యందాలమంద మేయఁగఁదోలి రెండవ
పరియోగిరమ్ముసాపాటు సేసి,
లెస్సగాఁజల్లగాలి యొసంగుచెట్టుపై
గూర్చుండిపిల్లనగ్రోవియొత్తి.
గీ. యిచ్చమెయిపాడుచున్ననీదుసృష్టిచిత్ర
ములనెదుటఁగాంచి సంతోషమునమునుంగు
గొల్లఁడేభూపతులకంటె గొప్పవాఁడు
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.

సీ. బురుజులతో వప్రములు గట్టగావచ్చు
గొండలుపిండిగాఁగొట్టవచ్చు
నదులుదాఁటఁగవంతెనలు వేయఁగావచ్చు
గడలిపైఁబోగ యోడనడపవచ్చు,
దమకుఁదామరుగు రథములమర్పగవచ్చు
నింతలో యోజనాలేగవచ్చు,
వేనవేల్ప్రజనొక్క పెట్టు చంపఁగవచ్చు
సురలోకమెల్లఁద్రిమ్మరఁగవచ్చుఁ,
గీ. గానినీసృష్టిలోనొక్క గడ్డిపోచ
వంటివస్తువు నేనిఁ గల్పనము సేయఁ
జాలుదుమె దేవ యిదియెమాసత్తువనిన
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.

సీ. సృష్టిలోన స్వభావసిద్ధమై రుచ్యమై
యారోగ్యమైనయాహారచయము,
ప్రాప్తానుసారంబు తృప్తిమై భుజియించి
యత్యాశచేఁ గల్గువ్యసనములను,
చెందక చెట్లలో స్వేచ్ఛగా నెలకొని
యింపుమీరెమతమయొల్లులెత్తి,
నిన్నుగీర్తించుచు నిరుపద్రవంబగు
జీవనంబుననురంజిల్లునట్టి
గీ. పక్షులకునుండుసౌఖ్యంబుపరిగణింపఁ
బ్రకృతికివిరోధమార్గంబు పట్టినడచు
నరులకేటికివచ్చు ననంతరూప
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.

సీ. గ్రుడ్లిడుతఱి దార్కొనుచుగుంపులుగూడి
పెద్దవృక్షములపైవిడిసియుచట,
గూడులుకట్టియా గూండ్లగుడ్లులువెట్టి
లలివానిఁబొదివిపిల్లలను చేసి,
చిమచిమయని యవిచెంతముక్కులుసాప
నిడుదకుత్తుకలెత్తి కడుపుగ్రుక్కి
బాగుగానెరకలు వచ్చుదాకను పెంచి
పదపడివానినివదిలివేసి
గీ. గూఁడులెగిరన్ని చెట్లనుగూడవిడిచి
స్వేచ్ఛఁజనుకొకొరాయలచెయ్యు
తనయులెడకన్న వారిబాధ్యతలుకన్న
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.

సీ. గురుగుజెంచలి గోఁగుగోబ్బిబచ్చలితోఁట
కూరలునాఁగ నాకులను తెచ్చి,
మెంతులుమిరియాలు మిరపకాయలునావ
జిలకరయావాలుచేర్చిపోఁగిచి,
చింతపండుప్పునుఁ జేరలతోఁబోసి
రోటిలోఁదబ్బునరుబ్బిపెట్టి
పిండమొక్కటియూరుఁబిండి పేరనొనర్చి
దానినన్నముఁగొంతుదాఁక మెక్కి.
గీ. నీకునుఁగుదుర్పరాని యనేకములగు
దేహమునుఁజెడగొట్టిబాధించురోగ
వర్గమును పెంచుటది మాస్వభావమయ్యె
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.




సీ. ఎండపైత్యంబది యిందదుమాదేహ
మునకనియొక మందుఁదినెడివారు,
వానశైత్యంబు మామేనికిఁదగదంచు
మితిలేనిమాత్రలు మ్రింగువారు,
గాలిసోఁకినసుబ్బ ఘటియిల్లుమాకని
తగనికషాయముల్ ద్రావువారు,
నేలగూర్చున్నజన్నియె మ్రింగుమన్నని
భస్మముల్ నేసి సాపడిడెవారు
గీ. నైతిమీరీతిఁ బ్రకృతికివ్యతికరించి
భూతములనెల్ల పెనుభూతములుగఁజూచు,
మాకునీజోలియేటికి మంచిదగును
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.



సీ. పవలెల్ల మాకు సపర్యలు గావించు
నంబరమణి కేమిసంబళంబు
ఱేలెల్ల మేమునిద్రింపఁ గాపలికాయు
శీతభానుని కెంత వేతనంబు
ఓరంతప్రొద్దు మా కూడిగంబు లొనర్చు
పవమానునకు నేమి ప్రతిఫలంబు
భుజియింపఁ గా మాకు భోజనమొనర్చు
భూదేవి కేపాటి పూటకూలి
గీ వంటవార్పులలో సాయపడుచు మాకు
సేవ లొనరించువహ్నికి జీత మెంత
పలుకు మోదేవ నీబరావర్జు చూచి
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.

సీ. అసమాకృతితోడ నారేకు లెడ మీక
గుత్తంబు మీఱఁగాఁ గూర్చుపెట్టు
లావింత లేఁజాయ లావటింపఁగ వస్తు
వితతిపాళులు నేసివేయు బెట్టు
లామధ్యకర్ణిక లాపూసకినఁగుగ
నందంబుగా నుంచియతుకు బెట్టు
లాముద్దుపూవుల మెత్తనైకోమల
బింకంపుతూండ్లు మో వెట్టుటయు
గీ. అర్కునకుఁ జందమామకు నలర ముడువ
దగినమంత్రప్రయోగవిధాన మెట్లు
మాకుఁ జెపు మయ్య అబ్జనిర్మాణవిధము
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.



సీ. ఏగోడ లేమేడ లేవాడ లెన వచ్చు
నీసృష్టిఁ గందురా నీకమునకు
నేపేట లేతోఁట లేకోట లెన వచ్చు
నీసృష్టిఁ గలవ నీనిచయమునకు
నేనీతు లేవ్రాత లేచేత లెన వచ్చు
నీసృష్టిఁ గొనియాడు నియమమునకు
నేయాఁట లేపాట లేమాట లెన వచ్చు
నీసృష్టిఁ బడయు సంతోసమునకు
గీ. నస్థిరంబు లనార్యంబు లస్వభావ
జమ్ములును దూష్యము లగుమాచర్యకడ
యేడ ప్రాచీనపురుష నీసృష్టిచర్య
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.



సీ. స్వచ్ఛమై యద్దంబువడువునఁ బ్రతిబింబ
ముల నీను నిర్మలసలిలరాసి
కల్మషం బంతేనిఁ గలుక శుభ్రంబు
నలుపుచు విహరించు జలచరములు
వింత వన్నెలసంగ వికసించి కడునొప్పు
పూవులెసంగు నంభోజలతలు
మృదుమృణాలంబులు మెసవి పూలవసించి
యలిపత్త్రిఁదోలు రాయంచగములు
గీ. పొలుపు మీఱఁగఁ గనుల కింపులుఘటించు
కొలఁకులను చూడ నీదయాకలన మాకు
హృదయ మెడబాయ దయ్య సర్వేశదేవ
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.

సీ. ధనకునికడ కేఁగి ధనము వేఁడిన సేవ
గొని లెక్కయిడి కొంతధన మొసంగు
జలిపందిరికిఁ బోయి జలములు బ్రార్థింప
నొకకొన్ని నీళ్లు పాలకుఁ డొసఁగు
నన్నదాతను జేరి యాచింపఁ గొనుగుచు
నొకపూఁట భోజన మొసఁగి పంపు
ప్రభు వంతవానిని వస్త్రంబు కోరినఁ
గొన్నాళ్ళు మనునొక్క గుడ్డ యిడడు
గీ. కాని నీయట్లు వేఁడనక్కఱయ లేక
యాసదీరంగ నన్నియు రాసి పోసి
కొనుఁడు కొనుఁ డని చెప్పువా రనఘ యేరి
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.

మా యెంర్పులను సోఁకి మాలిన్యమందిన
పవనునిఁ బరిశుభ్రపఱచుటకును
మా తనుస్పర్శచే మాలిన్య మందిన
వారినిఁ బరిశుభ్రపఱచుటకును
మా యెంగిళుల చేత మాలిన్య మందిన
వసుధను పరిశుభ్రపఱచుటకును
మా కుక్షినుక్కచే మాలిన్య మందిన
వహ్నినిఁ బరిశుభ్రపఱచుటకును
గీ. దరులతాక్రిమిపక్షిమత్స్యతృణకీట
కాదులను సృజియించి మామీఁద పుత్రి
వత్సలతనూపి తయ్యు యవ్యాజకరుణ
భక్తజనకల్పవృక్ష సర్వజనరక్ష.

సీ. నేలఁబడ్డంత నేనిలిచి తొట్రిల్లుచు
దల్లిచన్నులు వేఁగ తడవికుడుచుఁ
బుట్టినంతనె చేటఁ బొరలుచు నరశిశు
వాకటకు గావు కానుచు నేడ్చు
నండంబు వెల్వడినంత నే పట్టలు
తిండికై ముక్కులు తెఱచియఱచు
గుంటుకుంటు మటంచుఁ గుక్కమానలు కనుల్
విప్పక యే తల్లి వెదకి చేరు
గీ. ఏటియాకలియో తల్లియెవరొ మేత
లనఁగ నేమియొ యేడ్వనేపగునొ తెలియ
నేరని నిసుంగులకు నివి నేర్పి రెవరు
భక్తజనకల్ప వృక్ష సర్వజనరక్ష

సీ. మృద్వారిశిలల సమ్మేళణంబున నెట్లు
పృథ్వగుండ్రమునఁ గావించినావు
దానినాధార మింతయు లేక యెట్టులం
బరమునఁ నుండ నేర్పఱచినావు
మరియు దానిని విశ్రమమ్ము లేకెట్లు బొం
గరము చాడ్పునఁ ద్రిప్పగలిగిన
చెట్లుచేమలు మరి జీవరాసులఁ దానఁ
బడకెట్లు పదిలంబు పఱచినావు
గీ. సూర్యచంద్రాదులను దానిచుట్టు తిరుగ
చుండున ట్లెట్టు లొనరించియుంచినావు
నీదుకనుకట్టు విద్యన నీకే తెలియు
భక్తజనకల్ప వృక్షసర్వజనరక్ష.

సీ. ఆకొన్నయప్డు దాహముగొన్న యప్పుడా
హారంబు నీరంబు నలవరించు
గురుఁప్పుడు వాన గురియునప్పుడు నున్న
స్తరణంబు శరణంబు నంతరించు
నెండనున్నప్డు కాయిశము కోరినప్డు
ఛత్రంబు పత్రంబు జతనపఱచు
శ్రమచెందినప్డు శైత్యము బాధలుండునప్డు
అనలంబు ననలంబు ననువుపఱచు
గీ. తాళవృక్షంబు సామాన్య తరువు చూడ
బీదలకు నన్నదానంబు కాదె నీవు
దానినిర్మించు చేవ యార్థ్రితకు సాక్షి
భక్తజనకల్ప వృక్షసర్వజనరక్ష.

సీ. పాకీనియనిదొడ్డిపట్లదుంపలు ద్రవ్వి
చొరవ చేఁదనిపోవు నూకరంబు
ప్రాఁచిదాననటంచు వాకిళ్ళ నెండుధా
న్యములు పుక్కటఁ బెట్టి యుఱుగు కాకి
తలవరినంచుఁ నల్పులు ద్రొబ్బి పళ్ళ్యాన
గూడెల్లఁ గదుకును కుప్పగంబు
కొట్టుకా పునటంచు నట్టిపై కెగ బ్రాకి
పాత్రెంగులు మెక్కి పఱచుఁ బిల్లి
గీ. కొలువు భృత్యంబు నడిగి చేకొనుట తగవు
కాని యిటు సేయుదురె యెంతకష్టపడిన
వీరికెవరిచ్చిరీ యధికారములను
భక్తజనకల్పవృక్షసర్వజనరక్ష.

బిల్హణీయము.

మొదటియంకము—ఒకటవస్థలము.

(మ-రా-రా-శ్రీ, గురజాడ - అప్పారావు, బి. ఏ. గారిచే వ్రాయఁబడినది.)

అనిహిల్లాపట్టణములో రాజుఆస్థానము.

(వైయాకరణుడు నారాయణభట్టును, బిల్హణునిమిత్రుడగు తార్కికుడు కేశవభట్టును ప్రవేశింతురు.)

నారాయణభట్టు.— మహాభాష్యానికి ఇతనితండ్రి వ్రాశినవ్యాఖ్యానం ప్రమాణంగా యెవరు వొప్పుతారండీ! ఆలాగైతే నాశిష్యులు వ్రాశినవ్యాఖ్యానాలుకూడా ప్రమాణవేఁ! యేవఁంటారు?

కేశవభట్టు— వాదానికి యుక్తి ప్రధానంగాని పుస్తకాలతో యేంపనండీ?

నారాయణ.— యుక్తిలో నీరసనసారసాలు కనిపెట్టేదాతేడండీ? ప్రభువులు నూతనప్రియులు. ఆశ్రయించుకున్నవాళ్ళను ఊణాతపరచడమూ, పరాయివాణ్ణి నెత్తినెక్కించుకోవడమూ వారికి నైజగుణం.

కేశ.— గొంగళీలో తింటూ వెంట్రుకలు లెక్కపెట్టాడట! యిప్పుడు ఊణాతమనకు కొత్తగా వొచ్చిందా యేమిటండి? భోజరాజుకాలంనుంచీ కవిత్వం విలవహెచ్చింది; శాస్త్రాలు అడుగంటాయి. నాలుగుశ్లోకంముక్కలు అల్లుతారనేకదా రామశాస్త్రిని కృష్ణస్వామిని రాజు యిప్పుడు మనఅందరి నెత్తిమీదా కూచోబెట్టాడు;

నారా.— వెధవకవిత్వం! నాశిష్యులు చెబుతారు అంతికన్న మెరుగ్గాను, పరిశీలించేవాడేడండీ?

కేశ.— గనక మనకు యిప్పుడు కొత్తగావచ్చినఊణత లేదని నామతం. బిల్హణుడికీ మీకూ స్నేహం కలుపుతాను రండి?

నారాయణ.— ఐతే వాడికాళ్ళు పట్టుకోమంటారా యేమిటి?

కేశ.— ఏమీ, బిల్హణుడు, రామశాస్త్రీ కృష్ణస్వామీపాటి పండితుడూ, కవీ, కాడనా మీఅభిప్రాయం?

నారా.— ఆపీనుగులకంటె యెవడైనా నయవేఁ అని నా అభిప్రాయం.

కేశ.— నేనుచెప్పవచ్చిన మాటా అదే. బిల్హణుడు మహాకవీ, ప్రతిభావంతుడున్నూ అప్పుడే రామశాస్త్రుల్లుకీ కృష్ణస్వామికీ కొన మళ్లించాడు. అది మనకో గొప్పలాభం కాదా?

నారా.— ఔనుగాని, మన కొనకూడా మళ్లించేప్రయత్నం చేస్తున్నాడే!

కేశ.— మనకు కొనంటూ వొకటివుంటేకదూ మళ్లించడానికి? మీ, నా, అదృష్టాలు నాడేగిడసబారాయి. రాజు మనశాస్త్రాలు అక్కరచెయ్యడమే మానెను. మనం సభకు రాకపోయినా యేమైనారని తనుపే లేదు. మనపదవి సదక్షిణాకంగా ధారపోస్తే వొల్లడు బిల్హణుడు.

నారా.— అవును మనఅవస్థ అలాగేవుంది.

కేశ.— యీపాటిభాగ్యానికి అతగాడితో వృథావాదం మన కెందుకూ? కలహం పెంచకండి. నిన్న మీరు ఉభయులూ వాదిస్తూ వున్నసమయంలో రాజు ఉదయమంత్రితో రాచకార్యాలు ప్రశంసించుచుండెను. కనిపెట్టితిరా?

నారా.—— ఆలాగనండీ! అయితే నావాదమంతా వ్యర్థాయే? అవును. రాజు మెచ్చుతాడన్నఆశ చాలాకాలమాయి వొదులుకున్నాను, గాని, జినచంద్రుడయినా మెచ్చుకున్నాడా?

కేశ.—— స్తంభాన్ని జారబడి నిద్ర పోయినాడు.

నారా—— ఆసి! వీడిబొడ్డుపొక్కా! పాండిత్యం కురిపిస్తూంటే యలా నిద్ర పోయినాడయ్యా?

కేశ—— ఇక్కడికి సంతుష్ఠి అయిందా?

నారా—— అయితే ముందు యేంజేదాం?

కేశ—— ఇటుపైని వాదం మానీసి బిల్హణుడు యేమన్నా మెచ్చుకుందాం.

నారా—— ఓడిపోయినా వదనుకుంటాడేమో?

కేశ—— బిల్హణుడియోగ్యత మీా రెరగరు. ఎదటివాడి సత్తువ యెన్నేఔదార్యం, పండితుల్లోకల్లా అతనియందే కలదు. నిజమైనవిద్వత్తుకు జోహారుచేస్తాడు. అతను వైరులకు పిడుగు, స్నేహితులకు చందనము.

నారా—— అయితే నాపాండిత్యంవిషయమై అతగాడి అభిప్రాయం యెట్టిదో కనుక్కున్నారా?

కేశ—— దిగ్దంతులం,మనపాండిత్యంవిషయమై ప్రాజ్ఞుడైనవాడికి మరోఅభిప్రాయం యెలాకలుగుతుంది? ఆయనమనసులో మాటదాచేవ్యక్తి కాడు. రేపో నేడో ఆయనముఖతః మీారే వింటారు.

అదుగోమాధవశర్మవస్తున్నాడు. మొహంమంగలంలావుంది.

{ యామినీదేవికి విద్యాగురువు మాధవశర్మ ప్రవేశించును. }

మాధవ—రాజుకు మతిపోయింది.

నారా—యేమండోయి?

మాధవ—యామినీ దేవికి బిల్హణుడిచేత విద్య చెప్పిస్తాడట!

నారా—మరిమీారో?

మాధవ—కొత్తనీరొచ్చి పాతనీరు కొట్టుకు పోయింది.

నారా—యేం విద్య చెప్పిస్తారో?

మాధవ—యేంవిద్యో నాకేం కావాలి! తూణతలో తూణత,అతిగాడుచదువుచెబుతూవుంటే నేనుకూడా వింటూదగ్గరకూచోవాలట!"విపులాచపృథ్వీ" అన్నాడు, మరోరాజు కాళ్లు పట్టుకుంఛాను.

కేశ—బావా, తొందరపడకు. నీజీతం నిలుపుకాలేదుగద?

మాధవ—లేదుగాని పువ్వులమ్మిన వూళ్ళె కట్టెలమ్మవలశి వచ్చిందిగద?

కేశ—రాజుల యిష్టాయిష్టాలు మనమా శాసించేవాళ్లము? పండితుడన్నవాడికి, కాలుకాలిన పల్లిలాగ దేశాలు తిరిగి కష్టజీవనం కల్పించుకోవడానికి బదులుగా, గొప్ప ఆస్థానమందు ఉపాధి కలగడం పెద్ద అదృష్టంకాదా? అది తన్నుకు పోవడం ఉచితంకాదు. మనరాజు రాజర్షి యిట్టిరాజు యెన్ని రాజ్యాలు తిరిగినా మీాకు దొరకడు.

మాధవ—రాజర్షయితే యీాలాటి ఘోరం ఆచరిస్తాడండీ?

కేశ—ఘోరానికీ అఘోరానికీ మీారయినా యామినీదేవికి కలకాలం విద్య చెప్పేది లేదుగద? రేపో నేడో ఆమెకు వివాహమైతే విద్యకట్టిపెడుతుంది. యీాలోగా బిల్హణుడు నోల్లుకు పోయీది యేమీా లేదు.

మాధవ—యెనడిదాకా వృస్తేగాని వాడికి తెలియదు.

కేశ—యెవడైనా కాకతీరని పనికి తలవంచక తీరదు రాజుకు యెవడు మాన్యుడైతే మనకు వాడేరాజు గనక బిల్హణుణ్ణి మంచిచేసుకోవడమే నీతి.

మాధవ—మానభంగానికి కారణభూతుడైన శత్రువును బతిమాలుకొమ్మన్నావు. మంచిదీతే!

"రథకారో నిజాం భార్యాం
సజారాం శిరసాకరోత్ ॥ అన్న

న్యాయంగావుంది నీసలహా!

కేశ—మనిషి దైవసృష్టి, శత్రు మిత్రులు మనుష్య సృష్టి " అయంబంధుః పరోవేతి గణనాలఘుచేతసామ్। పుంసాముదార చిత్తానాం వసుధైవ కుటుంబకమ్"॥

మాధవ—చాల్చాలు, నీకుతర్కం చాలించు.

(కవి కృష్ణస్వామి ప్రవేశించును మాధవశర్మ అతనికి యెదురుగా వెళ్లి.)

మాధవ—విన్నారా?

కృష్ణస్వామి—చూచాయగా.

మాధవ—(నారాయణభట్టుతో) చూశారా, అప్పుడేవూరందరికీ తెలిసింది. (కృష్ణస్వామితో). ఆవుత్తరాదివాడు మీకంటె పెద్ద కవివమండీ?

కృష్ణ—పెద్ద కేవుంది; అందరికంటే తాటిచెట్టు పెద్ద. కవిత్వం ఒకపాటిగా చెబుతాడు; గాని పండితుడు

మాధవ—పండితుడే కాగట్టండి; ఒకపాటి కవికాడు మహాకవే అనండి. రాజ పుత్రికలకు, తరతరాలనుంచి ఆస్థానం కనిపెట్టుకుని కాలంగడిపిన మీ, నా, బోటివారు విద్య చెప్పడం భావ్యంగాని శీలం యెట్టిదో, సాంప్రదాయం యెట్టిదో, తెలియని దిక్కుమాలినపరదేశిని అంతః పురంలో ప్రవేశపెట్టడం ఉచితమేనా?

కృష్ణ—ఆమాట అన్నారు, ఒప్పుకున్నాను.

మాధవ—(మెల్లగా) మాటవరసకు అనుకుందాం: బిల్హణుకు జారుడైతే?

కృష్ణ—మీపుట్టేం మునిగింది? రాజు అనుభవిస్తాడు.

మాధవ—ఈలోగా యీ అవమానమంతా నేను అనుభవించాలి గదండీ?

కృష్ణ—మానావమానములు వకడు యిస్తేనావస్తవి? రాజుటండీ బుద్ధియొక్కా విద్యయొక్కా, విలువ కొల్చేవాడు? లేకుంటే, ఆ రామశాస్త్రుల్లు సొట్టకవిత్వం మెచ్చుతాడు గదా, రాజు తెలివి యేమని చెప్పను!

మాధవ—అయితే యిప్పుడు మనం యేంజేయడం మీసలహా?

కృష్ణ—సలహా కేవుంది? మాట్లాడక ఊరుకోవడమే సలహా.

మాధవ—యీ అప్రతిష్ఠ సహించి యెలా వూరుకోవడం? నాలుగు మాసములు శలవుపుచ్చుకుని తీర్థయాత్రలు వెళుదునా?

కృష్ణ—వెళ్లండి—

మాధవ—(మెల్లగా) ఆహవమల్ల మహారాజు పట్టపుదేవి తరుచు వర్తమానం చేస్తూన్నారు. వస్తేనాలుగు గ్రామాలు అగ్రహారంగా దయచేయిస్తా మన్నారు,

కృష్ణ—అలాగైతే యింకా ఆలోచిస్తారేమి?

(వైయాకరుణులు జినచంద్రుడును గోవింద శాస్త్రియును ప్రవేశింతురు.)

జిన—పడపడ వాగితే యీరాజులు డంగైపోతారు. నాలుగుపంక్తులు వ్రాస్తే పస బయలుపడుతుంది పత్రికావాదంపెట్టి, పత్రికలు కాశీకి పంపమనండీ; బలాబలాలు తెలుస్తాయి.

(కవిరామశాస్త్రి ప్రవేశించును.)

గోవింద—అతగాడికి ఉపాసనాబలం వుందండీ. వాదన సమయంలో నాకు యెన్నోయుక్తులు స్ఫురిస్తాయి. వాక్స్తంభన ఐ మాట పైకిరాదు. మనిషిని గెలియడం శక్యంగాని, మంత్రాన్ని గెలియడమెలాగ

రామ—అంత పెనుప్రళయం అతగాడిలో యేమీ కానరాలేదే?

మాధవ—(రామ శాస్త్రిని పక్కకుపిలిచి) యేనాటికి యేమౌతుందో తెలియదు.

రామ—యిప్పుడే మ్రొచ్చింది?

మాధవ—యీ నాటికి యామినీదేవికి చదువు చెప్ప డానికి నేను తగానుకాను.

రామ—యేమండి?

మాధవ—యేమో, రాజుగారికే తెలియాలి. రేపటి నుంచి బిల్హణుడిచేత విద్య చెప్పిస్తారట!

రామ—అలాగనా, ప్రభుచిత్తమనవేంచెయ్యగలం?

మాధవ—అంచాతనే దేశాంతరం వెళ్లడానికి ఆలోచించాను.

రామ—అట్టిఆలోచన యెన్నడూ చెయ్యకండి. మీరు పిల్లలవాళ్లు, యిల్లూవాకలీ, తోటాదొడ్డీ కల్పించుకున్నారు. యెక్కడికి వెళ్లినా లోకంఅంతా వక్కరీతిగానె వుంటుంది. మరివక రాజ్యంలోమాత్రం ధర్మం నాలుగుపాదాలా నడుస్తుందనుకున్నారా? వెఱ్ఱిభ్రమ! ఆకాడికి మనరాజ్యమేనయం. రాజు సత్యసంధుడు. నిలబడి నిర్వహించడం నీతిగాని యెవడో డంబాచారి వచ్చాడని నొగలు విప్పి వెయ్యడం పౌరషమేనా?

మాధవ—నాలుగురోజులు జబ్బుపేరువెట్టుకుని యింట వుండిపోదునా?

రామ—రాజు పోల్చుకొని కార్పణ్యంవహించగలడు.

మాధవ—అయితే యేంజేదాం?

రామ—(మెల్లగా) యినుంటారండి (నాలుగుఅడుగులు యెడంగా వెళ్ళి కపటస్నేహంచేశి వాడిలో తుపాతులు కనివెట్టండి. కర్తవ్యం ముందుముందు ఆలోచించుకుందాం.

మాధవ—మీసలహా బాగుంది.

రామ—సాయంత్రం కలుసుకుమాట్లాడుదాం. యిప్పుడు యెడంగా వెళ్లిపొండి. బిల్హణుడు వస్తున్నట్టుంది.

(బిల్హణుడును, పురోహితుడును ప్రవేశింతురు.)

బిల్హ—బ్రాహ్మణోత్తములకు నమస్కారము.

రామ—(నారాయణశాస్త్రితో). చూశారా బ్రాహ్మణోత్తము లంటాడుగాని పండితులనడు.

(బిల్హణుడు సభామంటపంలో నిలుచున్నవారిని చూపువిసురున పరికించి, నారాయణభట్టుదగ్గిరకు పోయి కౌగలించుకొనును.)

బిల్హ—పండితోత్తమా, మీరు పతంజలి అపరావతారము. మీ వాగ్ధోరణి నిన్ననాకు అపూర్వ కర్ణానందము చేసినది. నన్ను మెప్పించిన వైయాకరణి కిత్తునని నే ప్రతిజ్ఞ చేసిన యీ రుద్రాక్షమాల మీకంఠము నలంకరించుగాక! (తనమెడలోని బంగారుకట్టిన రుద్రాక్షమాల నారాయణభట్టుమెడను వేయును.)

నారా—వద్దు-వద్దు-వద్దు. నేంతిగను. మీవంటి మహానుభావుల మెప్పే పదికోట్లు. (రుద్రాక్షమాలచేత బట్టి తీయునటుల అభినయించుచు కేశవభట్టు వంక చూచును. నలుగురుపండితులును చుట్టూ మూగుదురు).

కేశ—మహాపండితుడుచేసిన సన్మానం ప్రభుసన్మానముకన్న దొడ్డది. ఉంపించండి.

బిల్హ—యీ అపూర్వమయినమాల రాజపండితుసైన కర్ణమహారాజుకంఠమును మున్ను అలంకరించెను. ఇప్పుడది పండితరాజుకంఠము నలంకరించినది.

రామ—(మాధవశర్మతో మెల్లగా). మహారాజిచ్చిన మాల భట్టుకిచ్చాడు. యేమి యితిగానిపొగరూ!

మాధ—(రామశాస్త్రితో)వీడుయెన్నాళ్లో దక్కడు.

(పూజబ్రాహ్మడు ప్రవేశించి.)

పూజ—మహాప్రభువువారు పూజాగృహానికి విజయం చేశారు.

(పండితులు వస్త్రములుసవరించుకొని బ్రాహ్మణుడి వెంటపోదురు.)

అమృతాంజనము:—తక్షణ మేదగ్గులను, పడిశములనుమాన్పి వేసినది". న టేశశాస్త్రిగారు, శివరుశియుము, దుమ్మగూడెం.

రెండవరంగము.

కర్ణమహారాజు **పూజామంటపము.** రాజుపూజచేయుచుండును. ఇరు పక్కలనూపండితులును, ఉద్యోగస్థులును కూర్చునియుందురు.

కర్ణమహారాజు:—నిన్నటి వాదములో యవరుగెలిచినట్టు?

కవిరామశాస్త్రి:—గెలుచుటకూ, వీగుటకూయేమున్నది మహారాజా?

కేశవభట్టు:—సత్యమే అన్నదాతా! పూర్వపశ్చిమ సముద్రములకు వారయేమిటి? అసాధారణ ప్రతిభావంతులగు మహాపండితులచేత ఉత్పాదితమైన వాక్పరంపర భగవదుత్పాదితమగు సృష్టిపరంపరవలెనే (చెయ్యిరామశాస్త్రివైపుతిప్పి) అస్మదాదులకు ఆశ్చర్యజనకమై యెన్నశక్యమై యుండును. విష్ణ్వంశసంభూతులగుటను, వారపారలు యేలినవారికే తెలియవలయు.

కర్ణమహారాజు:—రామశాస్త్రులుగారు యేమంటిరి?

రామశాస్త్రి:—మహారాజా! కేశవభట్టుగారు తార్కికులుగనుక, వాదాదరమనస్కులు. మంచిదే కాని వివాదాంశము వస్తుతత్వమునుగూర్చికాక, పరవస్తుతత్వమును గూర్చికాక, ఒక వ్యాకరణసూత్రమందు ఒక్క మాటకు వినియోగమున్నదా లేదా యనుకుశంక ననుసరించి యున్నప్పుడు, అట్టి వాదముకాలము వెళ్లపుచ్చునుగాని, తత్వాన్వేషణమునకు కానేరదు. సూత్రములు ఋషిప్రణీతములు. మార్పబడనేరవు. గాన వాదమునకు చరితార్థము తక్కువ. వినోదార్థముచేయు ప్రసంగములకు వీగుగెలుపులెక్కడివి మహాప్రభో!

కేశవభట్టు:—వ్యాకరణము వేదాంగమై, శబ్దబ్రహ్మమునుగూర్చిన శాస్త్రమైనపుడు చరితార్థములేకుండుట యెటుల?

శ్లో. అజ్ఞానాంధస్యలోకస్య జ్ఞానాంజనశలాకయా।
చక్షురున్మీలితంయేన తస్మై పాణినయేనమః॥

అనేశిక్షావాక్యము నిరర్థకము కానోపునా?

విదూషకుడు:—వారివ్యాకరణ శాస్త్రము శబ్దబ్రహ్మపరము, మీ తర్కశాస్త్రము అర్థబ్రహ్మపరము. అర్థబ్రహ్మన్నే అందరూ ఉపాశిస్తారు శబ్దబ్రహ్మంతో సంతుష్టి తక్కువ. అర్థంమాటకొస్తే మంత్రినానాపంతులు మహాపండితులు. మీరంతానిరర్థకులే.

రామశాస్త్రి:—స్వారస్యంబాగాతీశావూ.

మంత్రినానాపంత్:—చుట్టూ తిరిగి ముక్తాయింపు నామీదే?

విదూ:—నిజంచెబితే, నిష్టూరం "యస్యాస్తివిత్తం స నరః కులీనః। సపండితః" అనలేదా?

రామ:—అవును; కాకేమి? అర్థశాస్త్రంలో నానామంత్రులు పండితులే.

విదూ:—ఆనూతేనేనంటే, హాస్యం; మీరంటే నిజం.

కర్ణమహారాజు:—నిజమనేది యేమిటో?

విదూ:—మంత్రులాడే మాటల్లానిజం. దా?

కర్ణమహారాజు:—వారు అబద్ధమాడినా నిజమౌతుం

విదూ:—సాగిందినిజం, సాగందిదబ్బర. మంత్రులనే మాటసాగుతుందిగనక, వారనేమాటల్లానిజమే. యింకా ప్రభువులమాటే, సాగక, తరుచుదబ్బరౌతుంది.

కవికృష్ణస్వామి:—గౌతముడిదియేదో వినియోగంగల వాదంగాని, వ్యాకరణవాదంలాగ నిరర్థకంకాదు.

కర్ణమహారాజు:—మంత్రివర్య! గౌతములయెడల మనమేమో అపరాధముచేసినట్టుంది.

నానామంత్రి:—మహాప్రభో, ప్రభువులకు ధనంకూడికచేస్తే అదిఅందరికీ అపరాధమే.

విదూ:—యెన్ని అక్రమాలుచేసినా, మంత్రులకు యిది వకడాలుదొరికింది. నీతినిపుణుడైనమంత్రి, స్వప్రతిభవల్ల కొత్తమార్గాలుకల్పించి, ధనసంగ్రహంచెయ్యాలిగానీ, రాజునూ, రాజునాశ్రయించుకున్నవాళ్లనూ యెండుచాపలవలె యిగరగట్టడమా, ప్రయోజకత్వము?

కవికృష్ణస్వామి:—మరివారి జాగ్రత ప్రభువులకు వ్యక్తంకావడమెలాగ?

విదూ:—గనక ఆస్థానమందు కనిపెట్టుకునివున్నవాళ్లకే, మొదట తాళం పట్టాలి. పయినయెంతహూబర అయినాచింత లేదు.

కవికృష్ణస్వామి—మహాప్రభో, మన ఉద్యోగస్థులమీద గౌతముడు పద్యంచెప్పాడు చిత్తగించతగివున్నది.

కర్ణమహారాజు:—యేదేది?

గౌత:—వారిమహిమ "అతీతఃపంథానం। వాఙ్మనసయోః॥" అయినా "చకితమభిధత్తే" అన్నట్టు చెప్పాను.

క. దబ్బరలుం గొండెమ్ములు
మబ్బుపలెం గ్రమ్ముమాయమాటలతీరుఁ,
నిబ్బరపుమొండితనమును
నబ్బుర మగువిద్య లిచటియధికారులకుఁ.

కృష్ణస్వామి:—అక్షరలక్ష ఇయ్యతగివుంది.

నానామంత్రి:—హాస్యగాణ్ణెఅయినా, హద్దుమీద వుంచాలి.

కర్ణమహారాజు:—(చిరునగవుతో) హద్దుమాలిన మనిషిఒక్కొకడు ఉంటేనేగాని, హద్దుయొక్క గుణాగుణములు తెలియవు మనవలె, ఉచ్చావస్థలోనున్నవారిని స్వేచ్ఛగా తిట్టగలిగిన వారిని, వకరిని, అచ్చుబోసి వదిలితేనేగాని, మననుగూర్చి లోకం యేమనేదీ మనకి తెలియబోదు. యేమంటారు?

కృష్ణస్వామి:—సత్యం! సత్యం! పునస్సత్యం.

రామశాస్త్రి:—మహారాజా, ఉచ్చావస్థలోనున్న ప్రాజ్ఞులు. మంచిచెడ్డలు యెరుగకనా సంచరిస్తారు? మంచిచెడ్డలన్నవి అంతకన్న లోకులకు, బాగా తెలియగలవు?

విదూ:—భర్తృహరి ప్రభువులనుగూర్చి యేమో చెప్పాడు. రామశాస్త్రులుగారికి విస్మృతివచ్చినట్టుంది

నానామంత్రి:—తల్లితండ్రులు, ప్రభువులను దిద్దాలి. మాబోటి అధికార్లను, ప్రభువులు దిద్దాలి; గాని తిట్టి బతకనేర్చిన కడుపుకూటి బ్రాహ్మడా, మహాప్రభో తప్పొప్పులు కనిపెట్టేవాడూ? కొందరు మహానుభావులు యితగాడికి విందులుపెట్టి, వారి పగలు యీ వికటకవిద్వారా తీర్చుకుంటారు. అయినా, నౌకరుకు విచారంలేదు. ప్రభుసేవా దైవసేవలతో కాలం వెళ్లపుచ్చేమనిషి, దూషణ భూషణ తిరస్కారములు సరకుగొనడు. మనవిచెయ్యవలశిన మాట ఒకటి వుండిపోయింది మహాప్రభో! మాతా మహారాణీవారి శలవైనది. మహారాజకుమారికా వారికి విద్యాభ్యాసము ముగించవలసిన కాలము మీరినదని వారి అభిప్రాయము.

కర్ణమహారాజు:—అమ్మాజీవారి ఆజ్ఞ మనఅందరికీ సిరస్సున ధార్యము.

కృష్ణస్వామి:—(విదూషకునితో) యేమి వెన్నుకుప్ప పరిసీలిస్తున్నావు?

విదూ:—ఈ దొడ్డసలహా, మాతా మహారాణీవారికి, యెవరు మనవి చేసియుందురోఅని.

కర్ణమహారాజు:—వెన్నుకుప్ప చెప్పనా?

నానామంత్రి-నేను మనవిచేశానని కాబోలు, యీ బ్రాహ్మడి మాటలధ్వని శ్రీకృష్ణులుసాక్షి నేను మనవిచెయ్యలేదు.

కర్ణమహారాజు:—యెన్నడూ ఒట్టువేసుకోకండి ఒట్టువేసుకోవడం, యితరులు మనమాట నమ్మరని కదా? నమ్మినా, నమ్మకపోయినా, ఒట్టుకార్యము లేదుకదా?

రామశాస్త్రి:—సలహా మాటకువస్తే, యీ విషయములో ఒకరి సలహాకు యేమి అవకాశమున్నది? మహారాజ కుమారికా వారికి విద్యాభ్యాసపు టీడు మీరినదని, ఒకరు విన్నవించినగాని, మాతామహారాణీవారికి తెలియదు కాబోలును.

విదూ:—కొందరు అధికార్లకు ఆశ్రయణమూ, పొగడ్తారుచి, బిల్హణుడు ఉద్యోగస్థులకు కైవారం చెయ్యడు. వారినోట వచ్చినమాట కల్లా, అహా! హా! అని ఆశ్చర్యం నటించడు. వచ్చిన ఉపద్రవం, యిది.

కృష్ణస్వామి:—నిజమైన పండితునికి ప్రభువులయందే లక్ష్యం వుంటుందిగాని, ఉద్యోగస్థులయందు లక్ష్యంయేల వుంచును?

రామశాస్త్రి:—ప్రభు లక్ష్యమేలేని పండితులకు, ఉద్యోగస్తుల లక్ష్యమేలావుండును?

నానామంత్రి:—బ్రాహ్మణుడు ప్రభువులనుకూడా లక్ష్యపెట్టడా? మహాప్రభువు వారిని గూర్చి చులకనగా ప్రశంశించెనా? యేమిటి అంతవాడూ అవును!

మాధవశర్మ.—ప్రశంసఅని ప్రశంసకాదు.ప్రభువులు చేసిన సన్మానాన్ని నిరాకరించారని కాబోలు రామశాస్త్రిగారి భావం.

కర్ణమహారాజు:—అదెలాగ?

కృష్ణస్వామి-మరేమీలేదు; యేలినవారు దయచేసిన రుద్రాక్షమాల, పదిమంది పండితులలోనూ, నారాయణభట్టుగారి మెడనువేశారు (రామశాస్త్రితో) అదేకదండీ మీ రనబోయే మాట?

కర్ణమహారాజు:—(కనుబొమలెగయ యోచన నటించి) అలాగనాస్వామీ?

కృష్ణస్వామి:—నాకళ్లతో చూశాను.

నానామంత్రి:—ప్రభువులు, వచ్చిన దాసరినల్లా మెచ్చి, హారాలూ, అందలాలూ, యిస్తూవుంటే, వాళ్లు నిరసించడం ఆశ్చర్యమా!

విదూ:—ప్రభువుల శలవైనప్పటికీ, ఒక కాచవైనా యివ్వకుండా మీరుకలకాలం తిప్పుతూవుంటే,ప్రభువులు వెళ్లునెలిచి, హారాలు, అంగదాలూ, యివ్వవలశివస్తుంది.యిదే మీలాంటి మంత్రులు ప్రభువులకుచేసేకూడిక.

కర్ణమహారాజు:—మంత్రివర్య, బ్రాహ్మణకవి యిట్టి పనిచేస్తారని మేముతలచియుండ లేదు.

నానామంత్రి:—దేశదిమ్మరి! తరతరాలనుంచి కనిపెట్టుకున్న వాళ్లకివుంటాయిగాని యేలినవారియెడల భక్తివిశ్వాసాలు, అట్టివాడికెలావుంటాయి?

కృష్ణస్వామి:—బుఱ్ఱకు విలవ తక్కువ అనండి స్వదేశి అయితేనేం, పరదేశిఅయితేనేం!

నానామంత్రి:—కాకుంటే, తనత లేవిఁటి, ప్రభువులు తనకిచ్చిన అమూల్యమైనహారం, తానంటూ మరివక పండితుడికి బహుమానంచెయ్యడ మేవిఁటి?

కర్ణమహారాజు:—యింకాబ్రాహ్మణులచేత మహారాజకుమారికలకు చదువుచెప్పించవలె ననుకుంటిమి ఈ యనప్రవర్తనకు తగినప్రతిక్రియయేమిటి?

విదూ:—తన్ని తగిలివెయ్యడం.

నానామంత్రి:—ఉచ్చాటనచెయ్యడమున్నూ అతని వద్దనున్నధనముతీసికొని,ధర్మవినియోగముచెయ్యడమున్నూ ఉచితమనితలుస్తాను.

కేశవభట్టు:—క్షమాపణనుకోరి, విన్నవిస్తును. మహారాజాధిరాజా! పండితుడు శిక్షార్హుడుకాడు-విద్వద్దండమగౌరవమ్” అదిగాక నేరమన్నదిఒకటి స్థాపించవలసి;—

కర్ణమహారాజు:— (కొంచము కోపరసంగా) నేరం లేదనా మీఅభిప్రాయము?

కేశవభట్టు:—చిత్తం, చిత్తం,నేను యేమిమనవిచెయ్యగలను'

మాధవశర్మ:—నేరమేకాకపోతే యెన్నడూకోపమెరగని ప్రభువులకు కోపమెదుకువచ్చేని?

రామశాస్త్రి:— (మాధవశర్మతో మెల్లగా) ఊరుకొండి.

కర్ణమహారాజు:—మంత్రివర్య,యీబ్రాహ్మణ్ణి అరవైగడియల్లోగా పట్నంలోనుంచి సాగనంపితే?

నానామంత్రి:—చిత్తం. యేలికలశాసనము ఈక్షణమందే అమలుచేస్తాను. (పత్రిక వ్రాసిపంపును)

కర్ణమహారాజు:—మంత్రివర్య, మహారాజకుమారికావారివిద్యాభ్యాసము విషయమై మీఅభిప్రాయమెట్టిది? మీరు అనుభవశాలులు, సాంప్రదాయజ్ఞులు.

నానామంత్రి:—మా తామహారాణీవారిశెలవు ఆ ప్రకారం అయినది. నేను యేమిమనవిచెయ్యగలను?

కర్ణమహారాజు:—సంగీతసాహిత్యములూ, కొంతవరకుతర్కవ్యాకరణములూ, బావాజీవారు చెప్పించారు. అదంతామాధవశర్మగారి ఆశీర్వచనఫలంగాని, యీవిద్యలుజ్ఞానసాధనములు, ప్రత్యేకం వీటియందు విలువతక్కువ భగవద్గీతనుఉపదేశించి మరీవిద్యాభ్యాసము విరమించడము ఉచితమని యిదివరకు అనుకునివుంటిమి.

పి. ఆర్. పిల్‌గాంకర్, ఎల్. ఆర్. సి. పి. ఎల్. ఎమ్. బొంబాయి: తలనొప్పులనుమాన్పుటకమృతాంజనమునిరుపమానమయినది. చక్కనిసువాసననుగలిగియున్నది.”

నానామంత్రి:—పలికలవాక్యములు గురూపదేశములు. విద్యఅనగా ముక్తిసాధనమైనవిద్యే, విద్య సందేహమేమిటిమహాప్రభో!

కర్ణమహారాజు:—మహారాజకుమారికలు భగవద్గీత నుపఠించతగ్గదనే మీఅభిప్రాయమా?

నానామంత్రి:—చిత్తము నాచిన్నతనంలో మాతల్లిగారుపఠిస్తూవుండగా, నాకుకూడాగీతాశ్లోకములు కంఠోపాఠంగావచ్చినవి. ప్రాజ్ఞుడనైనతరువాత వారణాసిలో,గురుముఖతఃగీత, ఉపదేశం అయినాను దక్షిణయాత్రలు వెళ్లినప్పుడు కాంచీపురంలో లక్ష్మణాచార్యులవారివద్దకూడా గీతార్థంవిన్నాను నేను అజ్ఞుడనేగాని, నేనుమనవిచేశిన స్వారస్యాలు వారుచిత్తగించి, ఆశ్చర్యపడేవారు. అది అల్లాఅమ్మాజీమహారాణీవారి శిక్షాప్రభావం, మహాప్రభో

కర్ణమహారాజు:—సందేహమేమి?సముద్రమునకైనా మేరకద్దుగాని, మనిషిబుద్ధికి మేరయెక్కడిదీ? వ్యాఖ్యానకర్తలూ, మనవంటిమనుష్యులేనా? గురువుబుద్ధికిపై ఆడపలెవనిశిష్యుడుప్రవర్తిస్తేనేగాని, విద్యపెరగదు అమ్మాజీవారికి భగవద్గీతయందు మంచిప్రవేశముకలదు. మీరు మనవిచేస్తేమహారాజకుమారికా వారికికూడా ఆ గంధరాజమును చెప్పించుటకువప్పుదు రేమో?

నానామంత్రి:—శెలవయితేమనవిచేస్తాను.

కర్ణమహారాజు:—మీరుమనవిచేస్తే, వారు ఆమోదించడముకు అభ్యంతరంవుండబోదు. గాని బిల్హణులు వెళ్లిపోతే, యెవరిచేత ఉపదేశం చేయింతుము'

నానామంత్రి—మనపండితులు దిగ్దంతులు యవరైనాచెప్పగలరు.

కర్ణమహారాజు:—లోకానుభవమూ,బోధకశాశక్తికలవారు మీరేల చెప్పరాదు?

నానామంత్రి:—ప్రభువులశలవైతే, తప్పకుండాచెప్తాను మాధవశర్మగారి సహాయం వుంటేనేవుంటుంది.

మాధవశర్మ:—ఆహా.

కర్ణమహారాజు:—అయితే అమ్మాజీవారితో మనవిచేశివత్తురా?

నానామంత్రి:—చిత్తం. మనవిచేసి యిప్పుడే తిరిగీ హాజరవుతాను (నిష్క్రమించును)

విదూ:—యేమి చిత్రమైనలోకమూ!

కర్ణమహారాజు:—కొత్త చిత్రంయేమి కనపడ్డది?

విదూ:—నేను ఒక్కణ్ణితప్ప, లోకంలో మరియెవడికీ తన అవస్థతో సంతుష్టిలేదాయె?

కర్ణమహారాజు:—యెలాగో?

విదూ:—పండితులకి ఉద్యోగాలు చెయ్యాలని తాపత్రయం ఉద్యోగస్థులకు పండితులని పించుకోవాలని తాపత్రయమూను.

కర్ణమహారాజు:—మామాటో?

విదూ:—తమమాట చెప్పనేల? అంతాయెరిగినదే! నాపదవిమీద మీరు కన్నువేశారు.

కృష్ణస్వామి:—మొదటికే తెచ్చావురా!

విదూ:—రామశబ్దంరాని నానామంత్రిచేత, గీత ఉపదేశం చేయించడానికి తమరు తలపెట్టినప్పుడు, నా బిరుదులు నేను తమకు సమర్పించక తీరదుగదా? (మహారాజు విదూషకుడి చెవిలో రహస్యము చెప్పను, విదూషకుడు టొంకిరిచుకుంటో నిష్క్రమించును)

కృష్ణస్వామి:—(మాధవశర్మతో చిన్నగొంతుకతో రహస్యమాడి పైకి) "ముఖేహా రానా ..." అన్న శ్లోకము విషయమై మాధవశర్మగారు ఒక చిత్రకథ చెప్పుతున్నారు.

కర్ణమహారాజు:—యేమిటంటే?

కృష్ణస్వామి:—మరేమీ లేదు. ఆ శ్లోకం దారాళాధీశుడైనకర్ణమహారాజును ఉద్దేశించి చెప్పినదట.

కర్ణమహారాజు:—యెంగిలిశ్లోకమామాకునుపూర్ణాయినది!

కృష్ణస్వామి:—చాలామంది కవులమాటే వారు, ఎంగిలిశ్లోకాలవల్లనే ప్రతిష్ఠనుపొందుతున్నారు

రామశాస్త్రి:—పరదేశికి యేలినవారియందు భక్తియెలావుంటుంది?

* కే, నరసింహంగారు, ఇన్నీసుపేట, రాజమంద్రి, "అమృతాంజనము ఉపచరించినవాళ్లకు లేదు. నేలుబాధలను, తలనొప్పిబాధను,తత్క్షణమే,మాన్పివేయును".

కర్ణమహారాజు:—పేరుఒకటయితే యిట్టి తారుమార్లకు అవకాశంవుంటుంది.

కేశవభట్టు:—యేలినవారికి తెలియనిదిలేదు. ఆ శ్లోకముమట్టుకు మిక్కిలి విలవైనది. చాలాకాలము కిందటనే రచితమయిన యడల, ప్రభువులయొక్కా, పండితులయొక్కా, కర్ణగోచరము కాకుండునా? బిల్హణకవి కొత్త శ్లోకం చెప్పేపాటి సామర్థ్యంలేనివాడు కాడు.

రామశాస్త్రి:—మంచిశ్లోకవఁన్నదితలచినప్పుడల్లాస్ఫురిస్తుందా ? (విదూషకుడు ప్రవేశించును.)

కర్ణమహారాజు:—ఈయన కాశ్మీరరాజుల ఆస్థానము యేల విడచిరో, యెవరికైనా తెలుసునా?

రామశాస్త్రి:—మనవి చెయ్యడమునకువీలులేని కారణము చెబుతారు.

కృష్ణస్వామి:—తన్నితగిలేశారని యీ మాధవశర్మగారేచెప్పారు.

మాధవశర్మ:—నేనా చెప్పాను!తప్పుగావినివుందురు

విదూ:—ఈ కవిత్వం మాధవప్రణీతవఁయే,వుండాలి.

కర్ణమహారాజు:—(కృష్ణస్వామితో)యెందుకు ఉచ్చాటన ఐందో?

కృష్ణస్వామి:—కారణవంటూ విశేషకారణవేఁమీలేదు. రాజుగారు వుంచిన వేశ్య,సౌందర్యమును చూచిమనసు నిలపబూనినారు కారట.

కర్ణమహారాజు:—ఐతే రసికులే.

విదూ: —ఆమాటకొస్తే, యితరమహాకవుల తక్కువయేమిటో ! కృష్ణమిశ్ర చెప్పినట్టు యెంతటివాడికైనా.

శ్లో॥ సంతువిలోకనభాషణ, విలాసపరిహాసకేళిపరిరంభాః।
స్మరణమపికామినీనామ్, అలమిహమనసోవికారాయ ॥

కర్ణమహారాజు:—అందరికీతెచ్చారా?

కేశవభట్టు:—క్షమాపణమనవిచేసి, ఒక్కసంగతి శృతపర్చుకుంటాను. బిల్హణుడుమహాపండితుడు, దేశదేశములుతిరుగును. అట్టివాడిని అనాదరణచేసిన యెడల, అపకీర్తిపాటగలడు పండితులు శిక్షార్హులుకారు.

విద్వద్దండమగౌరవం॥ అన్నాడు. నేరంయెంతవరకూవున్నదోవారు యెంతవరకూ సమాధానంచెప్పుకోగలరో, ఆతత్వాన్వేషణంకూడా కర్తవ్యమేమో అని సందేహంకలుగుతూంది.

మాధవశర్మ:—అయితే, తత్వాన్వేషణంచెయ్యనిదీ ప్రభువులు శిక్షవిధించారనా, మీఅభిప్రాయం ?

రామశాస్త్రి:—విష్ణ్వంశ సంభూతులగు మహాప్రభువులు, అన్వేషణంఅంటూ వకటి చెయ్యవలెనా నిజమును?

"సతాం హి సందేహపదేషు వస్తుషు।
ప్రమాణ మంతఃకరణప్రవృత్తయః ॥"

విదూ:—ఆసిద్ధాంతం అందరిమెళ్లకీ వురిఅల్లుకోవడవేఁ.యిప్పుడుఒహాడి పీకకుతగిలిస్తే, రేపు మనపీకకే తగులుకోగల్దు. ఇదుగో నానామంత్రివస్తున్నారు. నిద్రపోతూన్న వాళ్లపీకలు తెగ్గొయ్యడానికియింతమహావీరుడు మరిలోకంలోలేడు. ఆధర్మసందేహావేఁదోఆయనతీరుస్తారు.

(మంత్రినానాపంత్ ప్రవేశించును.)

నానామంత్రి:—మహాప్రభో! మహారాజకుమారికావారికిభగవద్గీతలు ఉపదేశంచేయించడపుఅభిలాష యేలినవారికికలదని, శ్రీమాతామహారాణీ వారితోనవుకరుమనవిచెయ్యగా మిక్కిలిసంతోషముతోవారు ఆమోదించారు.

కర్ణమహారాజు:—మీరు మనవిచేసినతరవాత, మరి వకలాగుయేలఔను?

విదూ:—పాంవిషం పావేఁతియ్యాలి.

(నానామంత్రికోపముతోవిదూషకునివైపుచూచును.)

కర్ణమహారాజు:—అతనిమాటలుసరకుచెయ్యకండి.

విదూ:—భగవద్గీత కాశీలోనూ, కాంచీపురంలోనూ అభ్యసించినపంతులువారికి కోపవేఁందుకువుంటుం

ది? అయినా నిజమైనమాటకు కోపమెందుకు?

కర్ణమహారాజు:—నిజమనేదియెట్టిదో?

విదూ:—అనుదినం భగవద్గీతాపారాయణం మట్టుకు చేస్తూవుంటే, ఆడేఅబద్ధాలల్లా నిజమౌతాయి, యిదివక శుద్ధక్రియ.

నానామంత్రి:—యేమిటీ యీ మాటలకి అర్థం.

కర్ణమహారాజు:—విదూషకుడి మాటలకు అర్థంఆలోచిస్తారేమిటి?

కృష్ణస్వామి:—కొందఱికి అతగాడిమాటలు ఆలోచించినకొద్దీఅర్థాలిస్తాయి.

నానామంత్రి:—వెఱ్ఱికివెయిలర్థాలు.

విదూ:—కేశవభట్టుగారిని ఒకవెఱ్ఱిధర్మసందేహంబాధిస్తూంది. ఆయనవెఱ్ఱితీర్చి, తరవాత నా వెఱ్ఱికివైద్యంచేతురుగాని.

(కర్ణమహారాజు కనుబొమలెత్తికేశవభట్టును చూచును.)

కేశవ:—నిజంవిచారించి మరీ శిక్షవిధించడం ధర్మశాస్త్రపద్ధతేమో యని సర్వజ్ఞులున్నూ, ధర్మస్వరూపులున్నూ అయినయేలికల సముపక్షమందు యంతోభయంతో మనవిచేసుకుంటున్నాను.

కర్ణమహారాజు:—యెంతమాటంటిరి భయమేల? నేనురాజునైనను, కించజ్ఞుడను. రాజునోటనే, కించజ్ఞుడను అని అనవచ్చును. పండితులు ప్రాజ్ఞులు వారివారి నమ్మకములను నాయెదుట ముచ్చటించుటకు వెరచిరేని, నేను రాజ్యమునకు అర్హుడనే కానే?

కేశవభట్టు:—రాజాధిరాజ! పండితరాజను శబ్దము యేలినవారికేచెల్లెను. గ్రంథములు నెత్తినిమోయుటకు అస్మదాదులముకూడా మహాపండితులమే. అయితే, మోతచేటేగాని, వాటిగంధము ఆత్మలకు అంటక, చదువులు ఒకతెన్నూ చర్యలుమరివకతెన్నూ అయి, కామలోభాదులచే, జ్ఞానాంధులమైన మాబోట్లకు, పండితశబ్దము యెట్లుచెల్లును? లోకము పరిత్యజించి, అడవుల్లో తపస్సుచేసే మునులకయినాలొంగని క్రోధాదులనునిర్జించినయేలినవారే పండితులుగాని, ఈర్ష్యతీర్చుకొనుటగాను, నిజమునుకప్పి, ధర్మమును దాచి, అల్పమైనఐహికలాభములనపేక్షించే, మేమా పండితులము మహారాజా?

కృష్ణస్వామి:—యీముక్కలేమో యెవరికీ తెలియనట్లుఉపన్యసిస్తూన్నారు. రెండుకళ్లతోనూచూశామయ్యా, అని ఘోషిస్తూవుంటే, అట్టి బలవత్తరమైన సాక్ష్యాన్ని మీపండితదూషణయెలా కొట్టగలదో, నాకుబోధపడకుండావున్నది. ఛాందసానికిన్నీ రాజ్యతంత్రానికిన్నీ చాలాదూరంవుంది.

నానామంత్రి:—నాతోదోషేవృప్పకుంటేనే "ఆతావళమనేది, తాతాజీమహారాజావారు నేపాళంమహారాజులువద్ద సంపాదించారు దానితో అర్జునుడు జపంచేసేవాడని ప్రతీతికూడా కద్దు. శివపూజాకాలమందు మహాప్రభువువారు, నమస్కరించి, కళ్లనద్దుకుని మరీధరించేవారు. మీాయందువుండే అసమాన గౌరవముచేత మీకిదిఅనుగ్రహ పూర్వకముగా దయచేశారు. అదియెందుకు వకఆస్థానపండితుడికి బహుమానంగా యిచ్చావయ్యా" అనినేనడిగితే, యేమన్నాడంటే, "యీకుఖ్లుతావళానికి యీదేశంలోకాబట్టి యింతమాన్యత కలిగింది, మాదేశంలోప్రతి తుప్పనిండా ఏకముఖి రుద్రాక్షలే, తెగించి నాకు యింత బహుమానం చేశినందుకు మీరాజుబెంగ బెట్టుకోలేదుగదా!" అనినిర్మోహమాటంగా అన్నాడు. నాకంటూ ఆమాటతో వృళ్లునీకు విడిచిపోయింది.

విదూ:—యెప్పుడు యీప్రసంగంజరిగిందో?

నానామంత్రి:—నీప్రశ్నలకు సమాధానాలు నీలాటివాళ్లేచెబుతారు.

కర్ణమహారాజు:—చిత్రం కొందరికి యెలకంటే బెదురు; కొందరికి పిల్లంటేబెదురు; నానామంత్రిగారికి గౌతములంటే బెదురు.

నానామంత్రి:—ఆమాటశెలవివ్వవద్దు, మహాప్రభో! యేలినవారూఅమ్మాజీవారూతప్ప లోకంలోనాకు బ్రహ్మాభయంలేదు.

విదూ:—యముడిభయ వేఁలేనివాడికి, బ్రహ్మాభయం యెలావుంటుంది !

కృష్ణస్వామి:—వారు చెబుతూవున్నసాక్ష్యం అబద్ధవ్రోఁ, నిజవ్రోఁ, కొంసాకూవినరాదూ?

కర్ణమహారాజు:—తరవాతండి?

నానామంత్రి:—తరవాతేవ్రుచ్చి, మళ్లీఅన్నాను"నారాయణభట్టుగారివిద్యను మహారాజులు తగినట్టు గౌరవించనట్టున్నా. యీవిషయంలో మహారాజుల లోపమును మీరు యెత్తిపొడిచి సవరణచేసినట్టున్నా లోకానికి అర్థంకాగలదు. మహారాజులు శాంతులని, యీలాటి నిరాదరణ చెయ్యరాదు.'' అని వేయివిధాల అతనిమేలుకోరి, బోధచేస్తే, "రాజులకేం తెలుస్తుంది విద్యలవిలవ? రాజులు విద్యాఘూకా" లన్నాడు.

విదూ:—యీపాటిబిల్హణుడువ్రూరిపొలిమేరదాటివుంటాడు. యెన్నిగోతాలుకోసినా ప్రతిబంధకంలేదు.

నానామంత్రి:— అలా అనేటట్టయితే, యిప్పుడు అయన్నిపిలిపించండి. యీ ఆస్థానమందు రుజువిప్పిస్తాను.

విదూ:—అదుగో, నారాయణభట్టుతోకలశిఆయనే వస్తున్నారు.మీరుతలచేటప్పటికిబిల్హణుడుఆకాశాన్నించి వుట్టిపడ్డట్టుంది. కాయసిద్ధుందికాబోలు.

(నానామంత్రి వెనుకవైపు నిర్ఘాంతపోయిచూచును ఆలాచూచుచుండగా కర్ణమహారాజు స్వర్ణపేటికలోని రుద్రాక్షమాలదీసి ధరించును.)

నానామంత్రి:—వైదికులు హద్దుమీాదవుండరు. ఉచ్చాటనాశాసనమైనప్పటికీ యెలాతోసుకువస్తున్నాడో! (ఉత్సాహముతో అదిగో, నారాయణభట్టుగారి మెడలోరుద్రాక్షమాల!

విదూ:—ఆచిత్రవేఁజూస్తారు, యీచిత్రంచూడండి యిదుగో ప్రభువుల మెడలో ప్రభువుల రుద్రాక్షమాల!

నానామంత్రి ఆశ్చర్యముతో మహారాజు వైపు చూసి, తిరిగీ నారాయణభట్టుకంఠమును పరికించుచున్న సమయములో బిల్హణుడు దగ్గరకాగానే మహారాజు నిలుచుండును. అందరూ నిలుతురు. అది చూచి యెందుకో పోల్చుకోలేక, నానామంత్రికూడా నిలుచును.)

కేశవభట్టు:—బోధపడ్డది "యీహారము రాజుపండితుడైన కర్ణమహారాజు కంఠమును అలంకరించినది''అని బిల్హణకవులుఅన్నప్పుడు దాహలాధీశుడగుకర్ణునిఉద్దేశించి చెప్పివుందురు. కానలేకపోతిమి.

విదూ:—యింత సేపటికి తర్కంపనిచేసింది.

కృష్ణస్వామి—అదిటండీ, అప్పైతే, మనమందరమూ బిల్హణులకు అపరాధంచెప్పుకోవలసి వుంటుంది.

కేశవభట్టు:—చుక్కానికి న్యాయంగాపోతుందిస్వామిగారి మనస్సు కలుషంలేదు.

కృష్ణస్వామి:—పండితుడికి కలుషంవుంటే, మరిపండితుడేవిఁటండీ. ఆమహారాజును చూసైనానేర్చుకోవద్దా?

కర్ణమహారాజు:— (బిల్హణనారాయణ భట్టులతో) దయచెయ్యండి. దగ్గరగాకూచోండి. (అందరును యవరిస్థలములయందు వారుకూచుందురు)

నానామంత్రి:—(మాధవశర్మ చెవిలో) నామాటలు గానీ వినివుండరుగద?

విదూ:—అప్పుడు చాలాదూరంగావున్నారు వినివుండరు. కర్ణపిశాచివుంటే తప్ప.

కృష్ణస్వామి:—నీకు వున్నట్టుందికర్ణపిశాచి. యెక్కడలేని రహస్యాలూ యెక్కలాగుతావు.

కర్ణమహారాజు:— (బిల్హణుని ఉద్దేశించి) కవివర్య! అజ్ఞానానికి అంజనంయేమిటి?

బిల్హణుడు:—'రాజపదవికి నైసర్గికమైన మహాంధకారమును తొలగించి, నిశ్చలమైన జ్ఞానోదయమువల్ల అరిషడ్వర్గమును తలచూపనివ్వకుండా, తరిమి

న, తమవంటి సత్పురుషుల సహవాసమే అజ్ఞానాంజనము మహారాజా. పండితసామాన్యమునకు విద్యన్నది జ్ఞానసాధకంకాక, మాత్సర్యహేతువై యేయుంటును.

విదూ:—నానామంత్రిగారిఅభిప్రాయమూ అదే.వారు మట్టుకుసాధనం లేకుండానేసాధ్యంసాధించారు.

కర్ణమహారాజు:—జ్ఞానాలోకమునకు ఉత్పత్తిస్థానమునూరులు ఆసూరులసంసర్గవల్ల నృపనామకపాషాణములకుకూడా కాంతి ఆపాదనమౌతుంది నాకుగల స్వల్పజ్ఞానము అమ్మాజీవారి శిక్షవల్లనూ, మహాపండితుల సహవాసమువల్లనేకలిగినది. స్వామివారు మాకు బాల్యగురువులు. యిప్పుడు తాము అందరూమాకు గురువులే. (మంత్రితో)
మంత్రివర్యా, రేపటినుంచి బిల్హణకవులు మహారాజకుమారికావారికి గీతోపదేశంచెయ్యడముకుఅభ్యంతరమేమిటి?

నానామంత్రి:—అభ్యంతరం అనగా అభ్యంతరం యెందుకుంటుంది మహాప్రభో!

కర్ణమహారాజు:—అయితే అమ్మాజీవారితో విన్నవించి వస్తాము. (లేచును) (అందరు లేచుచుండగా) కూచోండి. పెద్దలకు శ్రమయేల? (నిష్క్రమించును.)

(పండితులుచెదిరి గుంపులుగుంపులుగా మాటాడుదురు)

నానామంత్రి:— (మాధవశర్మతో)! అడ్డంగాతిరిగిందే!

మాధవశర్మ:—అదేనేనూ యోచిస్తూన్నాను. ప్రవాహానికియెదురీది ప్రయోజనం లేదు.

నానామంత్రి:—అయితే వాడితో కలిశిపోతానంటారా యేమిటి?

మాధవశర్మ:—ఆడుకోమ్మా, పట్టుకోమ్మా, కనపడనప్పుడు యేంజేయను?

నానామంత్రి:—మీరుభయపడక నిలబడిమాత్రం వుండండి, వీడికి ఉచ్చాటనమంత్రం మహారాణీవారితోటిఉపదేశంచేస్తాను. చూశండీ,ఆస్వామి, వాడితో యెంతఆసక్తితో ముచ్చటిస్తున్నాడో మనవాళ్లలో కట్టులేదు.

మాధవశర్మ:—పండితులు కుక్కల్లాగకాట్లాడబట్టే కదండీ, పరాయివాళ్లు డబ్బుతన్నుకుపోతున్నారు! (బిల్హణుడున్నతావుకు వెళ్లును.)

నానామంత్రి:—(రామశాస్త్రితో) అస్త్రంఅడ్డు దిరిగిందండీ.

రామశాస్త్రి:—తాము కొంచం అతిఆచరిస్తారు.

నానామంత్రి:—యేంచెయను, శాస్త్రుల్లుగారూ? భగవంతుడు తీక్ష్ణమైన బుద్ధినియిచ్చాడు. అదివిడడ్డదంటే, పట్టడానికి నాకే అసాధ్యమైపోతుంది. యిహావూరుకుందునా?

రామశాస్త్రి:—తాము ఊరుకుంటేయేలాగ? బిల్హణుడుకుమారికావారిదగ్గిర అనుకున్నాడంటే వారిని కలశమహారాజుకు వివాహంచేసే ప్రక్రియనడిపిస్తాడు. ధారాపతినిగూర్చిమనంయిన్నాళ్లాయిచేశిన ప్రయత్నంవిఫలమౌతుంది.

నానామంత్రి:—చూశారా మొన్న కాశ్మీరరాజు తండ్రి అనంత భూపాలుణ్ణి, రాజుయెదుట భట్టువాళ్లాయెలాపొగిడాడో?

రామశాస్త్రి:—దానికి ప్రతిక్రియఅమ్మాజీవారిదగ్గిర తాముకల్పించాలి.

నానామంత్రి:—రాజు అసాధ్యుడుగద (బిల్హణుడు నానామంత్రి వద్దకువచ్చును.)

బిల్హణుడు:—(నానామంత్రితో) తాముపంపినద్రాక్షఫలములవంటి ఫలములు మాదేశం విడిచినతరవాత తినలేదు. పంపినమీదయకు చాలాసంతోషించాను.

కృష్ణస్వామి:—(ఒకపాటి మెల్లగా, గాని, వినబడేటట్టు) ముడ్డికాల్చి, మూతికివెన్నరాసేవాడు యింతవాడు మరిపుట్టబోడు.

నానామంత్రి:—(బిల్హణుని దూరముకొనిపోయి) పండితులలోయెంత ఓర్వలేనివాళ్లుయున్నా వుంటారు వీళ్లనెవ్వరినీ నమ్మకండి. అందులో మాధవశర్మబహుదుర్మార్గుడు. యామినీదేవికి మీరువిద్యచెప్ప

బోతారని, ముక్కంటానోటంటా యేడుస్తున్నాడు. ఎప్పుడో మీామీాదనిందయేదో తీసుకొస్తాడు. జాగ్రతమీాదవుండండి.

(బిల్హణుడు తనమొలలోనున్న ఛురికనుచూపించును.)

నానామంత్రి:—మా నాయనగారికీ మీానాయనగారికీ చాలాస్నేహం వుండేది. తమకి తెలిసిందో లేదో. మాతండ్రిగారు జ్యేష్ఠకలశులగుణవర్ణనత రుచుగా చేస్తూవుండేవారు. వారు రెండుపర్యాయములు కాశ్మీరాస్థానముకు రాయభారిగా వెళ్లారు. అప్పట్లోవారు తెచ్చినదే మాతోటలోని ద్రాక్ష.

బిల్హణుడు:—అలాచెప్పండి అందుచేతనే ఆస్వాదుకలిగింది.

నానామంత్రి:—యిటుపైని అనుదినం తమకు పళ్లుపంపిమరీ అమ్మాజీవారికి పంపుతాను. మనతండ్రులు స్నేహితులైనందుకు, యీనాటికితిరిగీ మనం కూడా స్నేహితులంకావడము కేవలముభగవత్సంకల్పంగాని ఒండుకానేరదు.

బిల్హణుడు:—కృతార్థుడను స్నేహంయొక్కవిలువన్నది దేశదేశాలుతిరిగేమాబోటిపండితులకే తెలుసును.

నానామంత్రి:—యిక్కడవున్నంతకాలం మీాకుయేసహాయంకావలసినా అరమరలేక, యీామిత్రుడివల్లపుచ్చుకోండి. అమ్మాజీవారిఆగ్రహంమీాయందువున్నప్పటికీ నాప్రాణంవున్నంతవరకు, మీాకు అడ్డుపడతాను.

బిల్హణుడు;—నావిషయమై ఒకరికి హానిరాకూడదు. యేమి ఆ ఆగ్రహకారణము?

నానామంత్రి:—మహారాజ కుమారికావారికి తాము విద్యచెబుతారనే.

బిల్హణుడు:—మహారాజు వారిమనస్సుమళ్లించలేరో?

నానామంత్రి:—వారిక్రోధం అనివార్యం.

బిల్హణుడు:—తమసలహాయేమిటి?

నానామంత్రి:—యేంజెప్పను? యెప్పటికైనా నావారివల్ల మీాకుహానివుంది. రాజులక్రోధాలుమహాచెడ్డవి. దేశంవిడిచి వెళ్లిపోవడంవక ఆలోచన. మీారుయెక్కడికివెళ్లినా, రారాజులునెత్తినివెట్టుకుంటారుగాని మీారువెళ్లిపోతే ఆదురదృష్టంముఖ్యంగానాది. కుమారికావారితో పాటునేనుకూడా తమవద్ద భగవద్గీతలు నేర్చవలెననుకున్నాను.

బిల్హణుడు:—నావల్లభగవద్గీతలువింటే;మీారు ఉద్యోగంమానుకుంటారు. మహారాజ కుమారికావారు వివాహంమాని, సంసారంపరిత్యజిస్తారు.

నానామంత్రి:—నేను నాలుగుయేళ్లాయి ఉద్యోగం చాలించుకుని, భగవంతుడిశేవలో కాలంవెళ్లబుచ్చుదామను కుంటున్నాను. నేను ఉద్యోగంలో వుంటేనేగాని రాజ్యానికి ఆపాటంవస్తుందేమో యని మహారాణీవారైతేనేమి, మహారాజులయితేనేమి నన్ను నిర్బంధిస్తున్నారు.

బిల్హణుడు:—మీాయందు మాతామహారాణీవారికి అంతవాత్సల్యత ఉండగా నాకు హానిరాకుండా మీారు వారిని మళ్లించలేరో?

నానామంత్రి:—మహా పండితులూ మహాకవులూ ! తమకు నేను జెప్పవలశిన ధర్మాలుకలవా? రాజులు తాచుపాములు పట్టుదలేగాని లాభనష్టాలుగణించరు.

(నగరునుంచి ఆభరణభూషితలగు స్త్రీలుబంగారు పళ్లెరములో సంక్రందన తాంబూలములూపచ్చలహారమూ తెచ్చి నమస్కరించి బిల్హణునికి సమర్పింతురు.)

ఒకతె:—అమ్మాజీ మహారాణీవారు తామువారికి అంకితముగా రచించిన గీతమునకు సంతోషించి వారు ధరించే యీపచ్చలహారము తమకు దయ చేయించిరి. ధరించి సముఖమునకురండి.

(బిల్హణుడితో నిష్క్రమింతురు).

నానామంత్రి:—(రామశాస్త్రులు, మాధవశర్మ ఉన్నచోటికివచ్చి వారలతో) ప్రభువులు ఒకమాట మీాదను నిలచివుండరు.

మాధవశర్మ:—శకం తిరిగింది.

రామశాస్త్రి:—చక్రంయెప్పుడూ తిరుగుతూనే వుంటుంది. మరో, తిరుగులో, మీాదుకిందికిదిగుతుంది, విచారమేలా?

తెరదించవలెను.

శ్రీమద్విజయనగరసంస్థానాభియోగవిజయపంచరత్నములు.

(పురాణం - సూర్యనారాయణతీర్థులవారిచే వ్రాయఁబడినవి.)

శా. శ్రీలోలుండు సరస్వతీవిభుఁడు గౌ
రీకాంతుఁ డెద్దాని నెం
తే లేశమ్ముగఁ గోరుచుందురో సదా
నిండారునాయన్నపూ
ర్ణాలోకమ్ము శ్రితాళికల్పము మను
ష్యానందతత్త్జయ
శ్రీలం గూరుచుచుండుఁగావుతను మా
రీవామహారాజ్ఞికిన్.

సీ. కేసు తెచ్చుట నాలకించినతోడనే
యాతరంగమున నెంతడలి తో
తిన్నయింటికిఁ జేటు తేఁదలంచినవారి
విషయమై యెంత కోపించి తో
ఆనందగజపతిక్ష్మానేతను దలంచి
డెందమ్ములో నెంతకుందె తో
అల్లబ్రాడీ సాక్ష్యమాలించునపు డెంత
హృదయమ్ములో విచారించి తో
గీ. అన్నియు సహించి లోన ధైర్యము వహించి
నవతు లేకుండ హిందికేసరి యటంచు
బిరుదుతోఁ గూడ శాత్రవవిజయలక్ష్మిఁ
గొన్నజగదంబ వప్పలకొండ యాంబ ! 2

శా. మందీభూతవిరోధి యా విజయరా
మక్ష్మేశుతోల్పట్టి వా
నందక్ష్మాపతితోడఁబుట్టువవు నా
నందాబ్ధి వట్టుండఁగా
హిందీకేసరి వంచుఁ బేర్వడితి వా
నేరీ సముల్ నీకు ని
ష్పంధస్వాంతకు వింత గాదె యిది య
ప్పల్కొండయాంబామణీ ! 3

సీ. ఏతల్లి తొలితొల్లి కూఁతురై యుదయించి
విజయరామగజేంద్రు పేరు నిల్పె
నేయమ్మ తనయమ్మ యేర్పాటుతోఁ గూడ
నలకరాజేశ్వరీ యశము నిల్పె
నేరాణి సచ్ఛ్రేణి గారాబమునఁ బెంచు
చానందగజపతిఖ్యాతి నిల్పె
నేమాత దయచేత నిందాఁక నీధర్మ
రాజ్యమ్ములోనిగా రవము నిల్పె
గీ. నట్టిరీవామహారాణి యపరవాణి
యైనయప్పలకొండయాంబాఖ్యరాణి
విజయరామగజేంద్రసద్విభున కిప్పు
డారవినిశాకరముగ రాజ్యమ్ము నిల్పె. 4

శా. ఏనాఁడైనను బోక తీరదు గదా
యీబొంది కంచున్ మదిన్
దా నూహించి శుగంబుధిన్ స్నానల ము
న్గం జేసినం గాని వ
హ్వా! నిర్లేపుఁడు సత్యసంధుఁడు వి, ఏ,
బ్రాడీమహాత్ముండు మా
యానందక్షితిపాలు బ్రాల్నిలిపెఁ గా
ఆచంద్రతారార్కమున్. 5

సీ. విజయరామగజేంద్ర విభుఁడు దేనిని మొట్ట
మొదటఁ బాదొనరించి మొలుపఁ జేసె
నానందగజపతి క్ష్మానేత దేనిఁ బే
రాసచేతను నీరు వోసి పెంచె
నలకరాజేశ్వరి యామీఁద నెద్దాని
ముద్దుగా సదుపక్ష్ముములను గూర్చె
నప్పలకొండయాం బాఖ్యరీవారాజ్ఞి
దేనికిఁ దగినపందిరి యొనర్చె
గీ. నట్టివిద్యాలతనె చాల యాశ్రయించి
కావ్యతీర్థాదిబిరుదముల్ గాంచి ధన్యుఁ
డగుపురాణం, సూర్యనారాయణుండు
ప్రమదమునఁ జెక్కె- నీపంచరత్నములను.

శ్రీమదానన్దకౌస్తుభము.

శ్లో॥ ఆనన్దః కిల మన్యతే విభుతయా వేదేపి లోకే చిరా, దానన్దప్ప్రవిశత్యసౌ వయ మివా నన్దేన యో జీవతి,
ఆనన్దాయ కరోతి యత్న మధునా నన్దాదిహాయా త్సదా, నన్దస్యానుభవ త్యణోరణుక మానన్దే స్తతో లీయతే.

శ్రీ భారతమాతృసహస్రము.

(పురాణం, సూర్యనారాయణతీర్థులవారిచేత రచింపఁబడిన శ్రీభారతమాతృసహస్రములోని కొన్ని పద్యములు.)

క. ఇలువేలుపుతో సరివా
రలఁ దిరుపతి వేంకటేశ్వ♦రకపీశ్వరులన్
నిలుపుదు హృదయాబ్జమున
ఫలపోషితసకలభూత ♦ భారతమాతా. 1

క. ఇలఁ గల్గువేయిసుద్దులు
తెలుఁగుపద్యములను గూర్చి ♦ తిన్నఁగ నీపే
రలరించి కృతి యొసంగెద, ఫలపో........మాతా. 2

క. అలరులు విడుచోఁ దుమ్మెద
లలమినచందమునఁ గలిమి ♦ యబ్బినచో బం
ధులు గొంప నిండుదురు గద, ఫల........మాతా. 3

క. ఇల నొరునిం బూజింపుచుఁ
బొలుపుగ నొరుచేతఁ దాను ♦ బూజితుఁ డగుచున్
దులసివలె న్మను టొప్పును, ఫల...........మాతా. 4

క. బలుగాసిం గని పెంచిన
తలిదండ్రులఋణము తీర్పఁ ♦ దర మగునే పె
క్కులు జన్మంబుల నెత్తిన, ఫల............మాతా. 5

క. బలసినగాడిద నెక్కి మి
గులఁ దిరుగుటకన్న బక్క ♦ గుఱ్ఱముచేఁ దా
పులు దినుట కొంత మేల్గద, ఫల........మాతా. 6

క. అలపిల్లి గ్రుడ్డువారల
పలుకులు నిజ మనుచు వారి ♦ వలలోఁ బడువా
రలు తుదకు మోసపోదురు, ఫల............మాతా. 7

క. కలకల మొగమ్ము తీయని
పలుకులు కడు వినయమును గృ ♦ పాణహృదయమున్
గలవారు ధూర్తులు సుమా, ఫల... ....మాతా. 8

క. అలరులవిలుకాఁ డొడ్డిన
వలలోఁ బడకుండునట్టి ♦ వారలు గలరా
యిల షండజనము దక్కఁగ, ఫల........మాతా. 9

క. ఫలవించిన ముద మందిన
బలువిధముల దైవతముల ♦ బ్రతిమాలిన నా
నలువలిపి తిరుగదు గదా, ఫల...........మాతా. 10

క. వల పున్నయపుడు విడిచిన
వల పుడిగిన వెనుక దాని ♦ వదలక యున్నన్
జెలివలనఁ గలుగు మరణము, ఫల........మాతా. 11

క. తొలి మచ్చిక చేసిన మతిఁ
దలఁగించును లేక కొల్వఁ ♦ దల కెక్కుఁ జుమీ
వెలయాలురీతి నన్యము, ఫల...........మాతా. 12

క. ఇల నిరువుర కొకచెలిపై
వల పుండిన బ్రదుకునంత ♦ వఱదాఁకఁ గటా!
దలఁగునె మదిలో వైరము, ఫల.........మాతా. 13

క. కల లుండువాఁ డనుచు వే
ల్పులు పెక్కం డ్రుండ వారిఁ ♦ బో విడిచి శివుం
డలచందురుఁ దలఁ దాల్పఁడె, ఫల.....మాతా. 14

క. కలకాల మొక్కరీతిగ
నల బ్రహ్మకు నైన వాని ♦ యబ్బకు నైనన్
నెలదారి కైన జరగునె, ఫల............మాతా. 15

క. ఇల బ్రామిపిల్లి గానీ
యలరఁగ నది మంటిపిల్లి ♦ యైనం గానీ
యెలుకను బట్టుట గావలె, ఫల.........మాతా. 16

క. అలువడనివలపుకలిమిని
జెలు లారంభించుపనులఁ ♦ జెఱచుటకొఱకై
నలువయును భయముపడునఁట, ఫల.....మాతా. 17

క. పలుగాకితోడఁ జెలిమియు
బలవంతునితోడఁ బగయుఁ ♦ బచరించినచోఁ
గలిగించుఁ దుదకు ముప్పును, ఫల.........మాతా. 18

క పాలను భుజించెద మని దు
మ్ములు మెడనుం గట్టుకొనుచు ♦ మూర్ఖుండును వి
చ్చలవిడిగఁ దిరుగఁ దగునా, ఫల ....మాతా. 19

క బలుమంచివ యగుగుణములు
గలవారిని గోరుకొన్న ♦ కార్యము గాకు
న్న లవమ్మును వెత గలుగునె, ఫల..........మాతా. 20

క. ఇల నెట్టిపనులు చేసిన
నలువురు వినఁగానె సిగ్గు ♦ నడుము దడుపఁగాఁ
జలియును జను నని యందురు, ఫల . ...మాతా. 21

క. ఇల నొరులతప్పు లెంచఁగఁ
గలవార లె కాని తమకుఁ ♦ గలతప్పుల నీ
కలియుగములోనఁ జూతురె, ఫల...... ..మాతా. 22

క. కలలోఁ గన్నదుభోగ
మ్ములఁ బోలినసంపదలకు ♦ మూర్ఖతచేఁ గ
న్నులు గాన కుందు రకటా, ఫల........మాతా. 23

క. ఇల నోరులం జెఱుచుట కై
పలు తెఱఁగులఁ దమమనసున ♦ భావించెదువా
రలు తుదకుఁ దా మె చెడుదురు, ఫల........మాతా. 24

క. వెలిచవులు మరగి యుండెడు
కలుకుల నెమ్మనము వెన్న ♦ కన్నను మృదు వై
యలరాడుచుండు నందురు, ఫల........మాతా. 25

క. వెలుఁగునఁ దమసతు లానరుచు
వెలిచవుల నెఱుంగక యె ♦ వివేకుల మను చ
న్బలుఁచుకటిత ప్పెంతురు, ఫల............మాతా. 26

క. బలులోభి వాఁడు కొమరుఁడు
గలిగినఁ దనధనము వంతు ♦ గైకొను నని పెం
డిలిఁ గూడ మానుకొనునఁట, ఫల........మాతా. 27

క. వల పుట్టిపడఁగఁ దీయని
పలుకులు పలుకుచును దమదు ♦ పను లగుదాఁకన్
విలసింపఁ జేతు రువిదలు, ఫల............మాతా. 28

క. వలపించుమాట లాడిన
బలిమిని ర మ్మనిన మంచి ♦ వస్తువు లిడినన్
గులసతులు జార లగుదురె, ఫల............మాతా. 29

క. పలువురు మెచ్చెడియు క్తులఁ
బలుకువతఁడు పల్లెటూరి ♦ బైతులలోఁ గా
కులలోనికో వెలయు గద, ఫల............మాతా. 30

క. తెలియనివానికిఁ దెలియును
దెలిసినవానికి మఱింత ♦ దెలియును దెలిసీ
తెలియనివానికిఁ దెలియునె, ఫల........మాతా. 31

క. వలరా జను పెనుభూతము
చలమునఁ ద న్నావహించు ♦ సమయమ్మున భూ
తల మని మి న్నని తెలియునె, ఫల........మాతా. 32

క. వెల సులభ మ్మని చీకం
బొలఁతిని దగఁ బెండ్లియాడ ♦ ముఁడావమ్ముల్
నెలనెలకును నెల వగునఁట!, ఫల........మాతా. 33

క. కుల మేటికి గుణ మేటికి
సలలిత మగువిద్య యేల ♦ చక్కఁగ నిల రూ
కలు గలుగువాఁడె మనుజుఁడు, ఫల........మాతా. 34

క. పలుమాఱు నోరులయిండ్లకుఁ
జెలువుగఁ జనుచున్న నెట్టి ♦ స్నేహితు నైనన్
జులకనగఁ జూడ మతి యగు, ఫల........మాతా. 35

క. లలితముగఁ బాడుచుండఁగఁ
బలువురు విని మెచ్చుచుండ ♦ బధిరుఁడు తనలో
విలపించునంట! తెవు లని, ఫల...... .....మాతా. 36

క. ఫల మేమి లేక కష్ట
మ్ముల నొసఁగుచుఁ దుదకుఁ గొంప ♦ ముంచెడు కార్య
మ్ములు మానుకొనుట మే ల్గద, ఫల........మాతా. 37

క. ఎలుకలకోసర మిల్లు త
గులఁ బెట్టుకొనుటయు బిగు ♦ కులకు వెలచి వం
టలు మానుకొనుట దగునా, ఫల........మాతా. 38

క. ఇల నొక్కఁడోన మున్నను
బలుగుణములలోన బయలు ♦ పడకుండుఁగదా
నెల వెఱఁగులలో మచ్చటు, ఫల........మాతా. 39

క. అలవాటు లేనిపనులకుఁ
దలపడినం జేతఁగాని ♦ తన మందఱకుం
దెలియంగ నవ్వ కుందురె, ఫల............మాతా. 40

క విలువ యెఱుంగనిమనుజుల
చెలిమివలనఁ గలుగుఫలము ♦ చి త్తమెపుడు
వ్యాకుల పడుచు నుంటయే సుమ, ఫల......మాతా. 41

గోదావరీపుష్కరవర్ణనము.

సీ. గోదావరమ్మ! మా ♦ కేది దారి య టంచు
దుసుసుగా గుండె బా ♦ దుకొను వారు
మడమ లంటెడుజుట్టు ♦ మాయ మాఁగ ద! యుంచుఁ
గించచే లోన దుః ♦ ఖించువారు
ముసుఁగుతోఁ బ్రియులకు ♦ మోమెట్లు చూపింతు
మంచుఁ గన్నుల నీరు ♦ నించువారు
ఈపుష్కరమ్మేల ♦ దాపరించెనో యంచు
దూఱుచు నెత్తి మొ ♦ త్తుకొనువారు


గీ. ముద్దుముచ్చట లెఱుఁగని ♦ ముద్దరాండ్రు
నిండుజవరాండ్రు కటకటా! ♦ నిర్దయు లయి
తెంపుతోఁ బుట్టుజుట్టులఁ ♦ దీయుచుండఁ
గన్న తలిదండ్రు లేకంటఁ ♦ గాంచి రొక్కొ!



శ్రీమతి కొటికలపూడి సీతమ్మగారు.



రావుబహద్దరు కందుకూరి వీరేశలింగము పంతులుగారు.
శ్రీమతి రాజ్యలక్ష్మమ్మగారు.



యంత్రసహాయమువలన నాటుట.



కూగ్లర్ వైద్య సేవామండలి.

జా తీ య వా ణి జ్య ము.

ఒ క వి న్న ప ము.

(రంగూను నుండి కె. రంగనాయకులుగారిచే వ్రాయఁబడినది.)



ఇండియా, బర్మా, జావా, మలాకాదీవులలో సంచారముగావించి, యాయామండలములలోని వాణిజ్యధర్మములను సామాన్యముగా పరిశీలింపఁగలిగితిని. ఆసియాఖండములో నారాజ్యప్రజలేగాక పశ్చిమఖండపు నవనాగరీకులలో నుత్తములెల్ల విరివిగా వాణిజ్యము సల్పుచున్నారు. ఐరోపాదేశీయులవాణిజ్యములో మెలఁకువయు, సామర్థ్యమును తేటపడును. ఈస్థితికిఁ గారణమారయఁగోరిన 1. అన్యోన్యానురాగము, 2. ప్రాపంచికానుభవమనియు స్ఫురించును. ఈసృష్టిలో ప్రతిమానవుని హృదయమును విశాలహృదయమా? ప్రవర్తన యుక్తమా కాదా? యని విమర్శించుటకంటె, ప్రవర్తనలో నెట్టిలోపములున్నను దిద్దుకొనుటకు మనుజకోటికి స్వాతంత్ర్యముకలదుకదా! ఒకరాజ్యప్రజలలో సంఘబలము చేకూరి, అన్యోన్యానురాగమతిశయించినఁగదా, మనుజుని ప్రవర్తనతనకుగాని, తనదేశీయునకుగాని, తనమాతృభూమికిగాని యభివృద్ధికి భంగకరముగా నుండదని నిర్భయముగా వక్కాణింపనగును. బంగారమునకు వెలిగారము చేర్చినట్లు ప్రాపంచకానుభవము సహితము కలవారైనచో సమస్తవిధముల నౌన్నత్యము గాంచెదరు. పశ్చిమఖండవాస్తవ్యులు నేఁడు ప్రపంచమున వాణిజ్యములో మార్గదర్శకులయి విరాజిల్లుచుండిరి. వాణిజ్యమునకును, గారడీవానివిద్యకు నించుకయు వ్యత్యాసములేదు. డాబు, దర్పము, గుంభనవాణిజ్యమునకు తోడుగానున్నంతవరకే నీయుద్యమమభివృద్ధిగాంచును. రంగూనుమోఁడ ప్రయాణముచేయుచు పంచమునిగాలిసోకునని, కోతి కొమ్మచ్చి నాడుకొట్టి యవివేకమో, వాణిజ్యములో వేలువెట్టి, నద్దానడాబు, దర్పము ప్రసిద్ధముచేయుట నావశ్యకమని చింతించుటంత మతిహీనమనియే వక్కాణింపవలయును. వాణిజ్యప్రకటన మహాదద్భుతములు నాయారాజ్యములలోఁ జూచి తీరవలయును. లేక క అపుదీర నామహాద్భుతములు స్వయముగాఁదిలకించుటకుఁ బ్రయత్నింపవలయును. వింతవింతలరంగుల యక్షరములతోఁ దమవర్తక సంఘములయొక్క విలాసములను తెలిపి, తాము విక్రయించుటకు సిద్ధముగానున్న సరకులపట్టీ సాధ్యమైనంతవరకు కనపర్చుచు, తలుపంత పలకలో కయశ్వశకటమునకిరువైపులను, వెనుకభాగమునను కట్టి బ్యాండువాయిద్యములతో సన్నాహముగావించి యనిపిన,నదిపట్టణముయొక్క ప్రధానభాగములలో ద్రిమ్మరుచుండును. నాటకమో, సర్కస్సోయనుసమాచారమరయుటకా బాలవృద్ధులెల్ల విచ్చేసి వింతగాఁదిలకించుచుండెదరు. ఇంకొకచో కొండవిరిగి మీఁదపడనున్నట్లుగాను, చూపరుల కనులపండువుగాను, చిత్రవిచిత్రములయిన జెండాలతోను, వింతరంగుల కాగితముల బుట్టలతోను, తమకార్యస్థానముల నలంకరించెదరు. కాని దుకాణము నూతనము కాదు. విక్రయించెడి సరకు నూతనము కాదు. ఇట్టి నవనాగరీకుల పరిశ్రామిక, వాణిజ్యసంఘముల డాబు, దర్పములు కలిగి, తగినంత గుంభనతో విలసిల్లుచు, మామూలు లాభమునకు నూఱురెట్లధికముగా ఘనముగాంచుచుండెదరు. ఏరాజ్యములోనైన వీరి

ప్రకటనలు పదిలముగానుండని గృహమే పూజ్యముగా నుండును. ప్రకటనకై యెట్టిమొత్తమునైనను వెచ్చించుటకు ముందంజవేయుదురు. వీరివాణిజ్యమీ తీరున దినదినాభివృద్ధిగాంచుచుండగా, దేశీయులలో హెచ్చుమంది కేవలము వైరాగ్యమునుపూని భీష్మించినవారునుకారు. కేవలము వాణిజ్యధర్మమును లోకాచారానుసారముననుష్ఠించిన వారునుకారు. సాహసించి లక్షలకొలది ధనమునుదీసి పరిశ్రామిక, వర్తకసంఘముల నుత్పత్తిజేయుదురు. ఇట్టిసంఘముల యునికి తమకుటుంబములో తప్పిన తమస్వగ్రామములోఁబడుగు రెఱిఁగియుండుట దుర్లభము. ప్రకటనసందర్భమున పత్రికాధిపతులతోను, ముద్రాయంత్రాధికారులతోను వినోదముగా బేరములు సల్పెదరు. సల్పి తుదకీ అపూర్వవైరాగ్యమును బూనెదరు. ప్రకటనగావించిన మాత్రముననే మనకు లాభము చేకూరునా, లేనినాడు లేకపోవునా యని చింతించి స్వభావమనస్కులై, పోనుపోను సరకు యమ్ముడుగాక, విసికి, వేసారి నిరుత్సాహులై కొంతనష్టముతో గట్టెక్కితిమని సంతసించి నిర్వృత్తిని బూనెదరు. ప్రకటనకేవల వాణిజ్యవిజృంభణమునకేగాని, పత్రికలుకాని, ముద్రాయంత్రములుకాని యభివృద్ధిచెందునని కాదుకదా. తాతగారి సంపాద్యము బాపతు నొకకుర్చీ తమ శాలలో ప్రదర్శించినంత మాత్రమున చూపరుల నాకర్షింపజాలునా? ఇట్టిసందర్భమున నింగిత జ్ఞానవంతులునైనను లోకానుభవశూన్యులుగా పరిణమింపఁబడుటొక వింతకాదు. ఇట్లని వాణిజ్యము సల్పుటకు నీదేశస్థులు, నాదేశస్థులే యర్హులనియు గొడవవారు కాదనియు వక్కాణింపరాదు. ఈసృష్టిలో సమస్తమయిన దేశములవారు నర్హులే యని త్రికరణశుద్ధిగావిశ్వసింపవలయును. ఉద్యోగమునకు ప్రశంసాగుణవర్ణనములెట్లగత్యమో యాదేశీయ నలాభనష్టములను స్వయముగాగుర్తెఱుఁగుటకు వలయు విద్య, పట్టుదల, నాయాదేశభాషల పరిచయత, ధైర్యలక్ష్మి తోడ్పాటునుండుట యుక్తము. విద్యావంతుఁడై, ధైర్యము, పట్టుదలనుకలిగియుండెనేని, లక్షలకొలది ద్రవ్యమును జేర్చి నొకయంత్రశాలను యేర్పరుప సమర్థుఁడు కావచ్చును. కాని వాణిజ్యమునకు మూలధనమెంత ప్రాముఖ్యమో, పరదేశసంచారముకూడ నంతయగత్యమనియే విశ్వసింపవలయును. ప్రపంచమున శీతోష్ణాది భేదములెట్లు సహజములో యట్లే నాయా రాజ్యముల ప్రజలలో వేషభాషలు, నాచారములు మొదలగు నవిభిన్నములనుట నిర్వివాదాంశముకదా. ఇండియాలో రయితాంగము మహామేరువుగా తలపోయు వరిగడ్డిని నీబల్గా రాష్ట్రమున వ్యవసాయదారులు నిర్విచారముగా పరశురామప్రీతిఁగావించెదరు. ఈరాష్ట్రమున స్త్రీలు విద్యావిశారదులై బాహాటముగా వాణిజ్యమునల్పుచుందురు. కొన్నిరాజ్యములలో స్త్రీలు విద్యావిహీనులై వృత్తిశూన్యులుగా నుందురు, కాని వాణిజ్యమునకనువైన అర్హతలు మనయెడ ప్రస్తుతమున కొన్ని కావలసియున్నను నిరుత్సాహుల మెట్లు కావచ్చును? భారతపుత్రు లొకప్పుడు వాణిజ్యమున నగ్రస్థానము వహించిరనుట లోకప్రసిద్ధముకదా. రానురాను మన పరిశ్రమలు క్షీణించుటయు తత్ప్రాపి జాతీయ వాణిజ్యము రూపుమాయుటయు, విదేశవాణిజ్యము ప్రబలముగా వ్యాపించుటయు తటస్థించి, యీనడుమనే బయలువెడలిన స్వదేశోద్యమము ద్వారా తిరిగి మొలకలెత్తుచున్న పరిశ్రమలను పునరభివృద్ధిగావించుటకు జాతీయ వాణిజ్యమును పునరుత్పత్తిగావించుట కర్తవ్యమని, మాతృదేశౌన్నత్యమును కాంక్షించు ప్రతిహైందవుని మనసున గోచరింపవలయును. భారతమండలమున యేయిల్లుగాంచినను విదేశవాణిజ్యమే ప్రబలముగా నుండుట కల్లకాదు. కారణమూరకయుటనుఁగొండనుద్రవ్యమెబలుక

నుపట్ట నగత్యములేదు. సూదిమొదలు మనము వాంఛించు సమస్తపదార్థములకును పరదేశముల మీఁద నిర్భరులైయుండుట ప్రబలహేతువుగా నెన్నవలయును. నేఁడు మనదేశాభిమాన దురంధరులుపూని యీలోపమును సవరణగావించుటకు వలయు కృషిసల్పుచుండిరికదా. ఈయుద్యమమున సఫలీకృత మనోరథులమగుటకు, జాతీయవాణిజ్యమును నేఁడు మాతృదేశ మామూలాగ్రముగా పునరుత్పత్తిగావింపవలయును. ఈమహత్కార్యమును నెరవేర్చుటకు కేవలము వాణిజ్యములో మునిగి తేలుచుండిన వారిపై నిడుట సమంజసముకానేరదు. ఈసందర్భమున స్వయం సహాయముయొక్క ఆదర్శమును చక్కగా గుర్తెరిగినసమర్థులు పెక్కండ్రుకావలయును. అట్లని పట్టపరీక్షల కృతార్థులైనవారే లభింపవలయునని నాయభిమతముకాదు. ఆర్యావర్తమున భారతపుత్రులలో పెక్కండ్రు విద్యాభ్యాసముగావించి, నావల గృహయాజమానత్వము తామేపూనవలసి వచ్చినందున, పాఠశాలవిడిచి, ఉద్యోగము లభించకయుండిన పెక్కండ్రు నీయుద్యమమున తోడ్పడుటకు సంసిద్ధులుకావలయును. మాతృదేశమున వాణిజ్యాభివృద్ధికై ప్రోత్సాహపరచుసభ యింతవరకు తలచూపియుండినట్లు నాలకించి యుండలేదు. ఇట్టిసభవర్తమానమున లేనికొఱత ప్రస్తుతమున మనలో సమస్తమయినవారికిని స్ఫురించుట వింతకాదు. వాణిజ్య విజృంభణమునకు సంఘబలముయొక్క ఆవశ్యకతను ఉచితరీతిని శ్రుతపరచుటకు నాకంటె సమర్థులు పెక్కండ్రు పూనుట ధర్మము. మాతృదేశమున క్లబ్బు, రీడింగురూమ్సు, అసోసియేషన్సు గావించు యదార్థమైన మాతృసేవ చెప్పకయే జెప్పుచుండెను. ఈస్థితిలో వాణిజ్యము భారతపుత్రులలో ప్రోత్సాహపరచుటకుఁగాను నొకసభ నేర్పరచుటకు హైందవులు వందలు,వేలకొలదిముందంజవేసిఁ,ఆంధ్రజాతీయ వాణిజ్యకృషిసభ"యనుపేర స్థాపించుటకుఁ బ్రథమమున తగినవారు మార్గదర్శకులు కావలయును. తాము సభ్యులుగాఁజేరి, వాణిజ్యానుభవముకల వారిని, సహాయులుగాను పోషకులుగాను చేర్చుకొని, కొదవవారిలోఁ దగినవారిని బ్రోత్సాహపరచుచు, సభ్యులుగా నియామకముగావించి, సభ్యవేతనము క్రింద నామహాసభకొక తృణము సమర్పింపవలెను. ఇట్లొనర్చినచో సభకుఁగావలసిన యవసరపుఖర్చులకు వేరొక్కటి ఘనప్రయత్నమును చేయనగత్యము తటస్థింపదు. ఈమహాసభ కృష్ణా, గోదావరిజిల్లాలలోఁగల ప్రధానపట్టణములలో నొకతావున యేర్పాటుచేయుటకుఁ గడంగవలయును. అట్లేర్పడిన తోడుతనే ఉపసభలు ప్రతిపట్టణములోను, ప్రతిగ్రామములోను, ప్రతిపల్లెలోను స్థాపించుటకు ప్రతిసభ్యుడును ప్రయత్నింపవలయును. మనవాణిజ్యమునకు ప్రోత్సాహకరమైన సమాచారములును, పత్రికలను సభ్యులకునొసఁగుచుండవలయును. వాణిజ్యమున కనువైన అన్వాత్తలను బడయుటకు మార్గదర్శకులు పెక్కండ్రు నాడుతోడ్పడఁగలరు. తెలుఁగుజిల్లాలలోనా మూలాగ్రముగా ఉపసభ లేర్పాటుగావించుటకు ప్రాముఖ్యముగా కృషిసలుపవలయును. ఏతావునున్న వారచ్చట నేయుండి, యొకఉపసభ నేర్పాటుచేయబూనుటకును, నీమహాజనసభలో సభ్యులుగా చేరుటకును ఎట్టి యాటంకములు నుండవనియే విశ్వసించుచున్నాను. ఈసభ లెట్టి యౌన్నత్యముగాంచునో, ముందుజాతీయవాణిజ్యమునకెంతకునూరురెట్లుప్రోత్సాహమొసఁగుటకు సమర్థత చిక్కును. ఈసభాసభ్యులే ఉపసభ లేర్పరచుటకును, వాటి నియామకములును సమర్థించుటకును చేయూతనొసగ వలయును. ఈయుద్యమమునకు పత్రికాధిపతులును, పైనవివరించిన అసోసియేషన్సును ప్రోత్సాహ మొసగిన వెతకబోయిన తీగె యెదురైనట్లు కార్యసానుకూలత యగును.

ఈమహాసభ సంపూర్ణముగా మొలకలెత్తినవాల, గొకలిమిపెద్ద వృక్షమగుకంపెనీ అగత్యమైన మూల ధనముతో దీని యాజమాన్యముక్రింద స్థాపించుటకు ప్రతిసభ్యునియొక్క ఆదర్శముగా తలపోయవలయు ను. ఈస్థితికి తెచ్చి, యిట్లు తేగలిగిన సీవాణిజ్యసంఘ ముయొక్క ఉపకార్యస్థానములు శాఖోపశాఖలు గా బయలుదేరిన నాడుకదా సభ్యుల మనోరథము నెరవేరునని సంతసింపవలయును. నాడుకదా పెక్కం డ్రు మనలో వృత్తిశూన్యులనుట దబ్బరగమార్చు టకు ముద మొందవలయును. నాడుకదా మనస్వదే శీద్యమము మాతృస్థానమున సంపూర్ణముగ నెల కొల్పితిమని నానందింపవలయును. నాడుకదా మన కరిశ్రామిక, వర్తకసంఘములకు కూపస్థమండూక ముల యవస్థతొలగి ధన్యతగాంచినట్లు లుప్పొంగ వలయును. నాడుకదా వాణిజ్యమున సీభారతపుత్రు లలో సంఘీభావ మంకురించెనని ఆనందాబ్ధిని నోల లాడవలయును.

కావున భారత పుత్రులారా నా యీయభి మతమును శ్రుతపరచుటకు సాహసించితిని. ఈ య త్నమమును మీలో పదుగురామోదించిన సాశ్రీ దారూపముగా మార్చినవారే ముందుసంతతివారికి మార్గదర్శకులగుదురని నా నిశ్చితాభిప్రాయము.



ఆంధ్రపత్రికాప్రశంస.

---:o:---

గులేబకావలీ లాలుగోహారునాటక గ్రంథకర్తయగు అయినాపురపు సుందరరామయ్యగారిచే వ్రాయబడినది.

---:o:---

ఉ. కంటిని ఆంధ్రపత్రికను * కన్నులపండువుగాగ దానితో
జంటగు వేరుపత్రిక ని * జంబుగగన్నది లేనుగాన నిం
టింటను నుండనొప్పను ప * ఠించుటకున్ మరియోగ్యమద్దియుం
కృంటి, విధానా, కోరి, కల * కాలము నాయదు [illegible] గ్రాముతో.

ఉ. ముద్దులుగుల్కు వ్యాసములు * మోహముగొల్పు [illegible]
బుద్ధులొసంగు నీతులు సు * బోధనచేయు [illegible] పద్యముల్
శుద్ధము లైనమాటలు వి * శుద్ధపు [illegible]
గద్దియాంధ్రపత్రిక న * [illegible] వేధ్య మేధ్యాః

కం॥ వెలసులభము ఫలమధికము
గలదై నిష్పక్షంబుగ * [illegible]
నిలపండిత పామరనుతి
[illegible] వెలయు నాంధ్ర * పత్రికగాని.

విషిధ దేశ పురా [illegible] * [illegible]
[illegible] * వెలయుగావె
రాజకీయోదయోగ * [illegible]
[illegible] * [illegible]
వ్యాపసంగ్రహాతతి * ప్రచురించు దేలదా
పూసగ్రుచ్చినయట్లు * పోలుగాదె
మంచిచెడ్డలను బో * ధించి మించెదుతరి
[illegible] * వెలయుగాదె.

తే॥ [illegible] * [illegible]
గాలమహిమను దెల్పుచు * [illegible]
ప్రజలకును సౌఖ్యదాయియై * ప్రజలుమెచ్చ
యాంధ్రపత్రికతోసాటి * యలరు[illegible]

కం॥ పిన్నలు పెద్దలుదీనిన్
బన్నుగ జందాలొసంగి * పరిపరివిధములీ
మన్నించి గావగాదగు
గన్నులయాధారమనుచు * [illegible].

చిత్రపటముల వివరణము.

శ్రీ విక్టోరియా మహారాణిగారు.

పందొమ్మిదవ శతాబ్దమునందీ భూగోళము నలంకరించిన స్త్రీపురుషులలో నీనారీమణి యద్వితీయ స్థానము నలంకరించుచున్నది. ఈకాలమునందు శాస్త్రజ్ఞులు, తత్త్వవేత్తలు, కవివరులు, రాజనీతికోవిదులు, శూరాగ్రేసరులు మొదలగుమహనీయుల నేకులు దమ యసమానప్రజ్ఞా కౌశలంబులచేఁ బ్రసిద్ధిఁగాంచి పూజనీయులైరిగాని విక్టోరియారాణిగారివలె సర్వజన శ్లాఘాపాత్రులు మఱొకరు కాలేదు. ఈపూజ్యతకుఁ గారణములు శ్రీమహారాణిగారి సౌజన్యసౌహార్ద సౌశీలములుగాని ప్రజ్ఞాధికారములుగావు. ఈ చక్రవర్తిని 1819సంవత్సరము మెయినెల 24వ తేదిని తెల్లవాఱుజామున కెన్సింగ్టన్ నగరమునందు జన్మించెను. రాణిగారితండ్రి కెంటుప్రభువీమెకొకయేఁడు నిండకఁ బూర్వమె మృతినొందెను. ఈరాణిగారితల్లి విక్టోరియామేరి లూయిసా. ఆమె కెంటుప్రభువును రెండవసారిగాఁ బెండ్లియాడగా రాణిగారు పుట్టిరి. తండ్రిపోయినతోడనె విక్టోరియాగారిని బెంచుభారమంతయును దల్లిపైఁబడెను. రాణిగారికి మనోనిగ్రహము సత్యప్రియత్వము స్వార్థత్యాగము మొదలగు సద్గుణములు బాల్యమునుండియు నలవడెను. రాణిగారి పెదతండ్రి సంతానహీనుఁడై 1837 లో మృతినొందినందున నీమెయె రాజ్యమున కర్హురాలాయెను. 1840సంవత్సరమునందు రాణిగారికి వివాహము ఆల్బర్టుప్రభువుతో జరిగెను. విక్టోరియాగారు ఆల్బర్టుగారికన్న మూడునెలలు పెద్దవారు. ఈవివాహమువలన నలువురు పుత్రులు నయిదుగురుపుత్రికలుగలిగిరి. 1861 సంవత్సరములో రాణిగారి ప్రియకాంతుఁడు లోకాంతరగతుఁడయ్యెను. 1857వసంవత్సరమునందుహిందూదేశములోసిపాయిలతిరుగుబాటుజరిగెను. 1858వ సంవత్సరమునందు హిందూదేశరాజ్యభారము రాణిగారివశమయ్యెను. అపుడు రాణీగారు హైందవుల కొసగిన మహాశాసనపత్రములో నిటులవ్రాసిరి:—"మాప్రజ లేజాతివారైనను, ఏ తెగవారైనను వారివారివిద్యాధిక్యతవలనను, సామర్థ్యమువలనను, సద్వర్తనమువలనను యథార్హముగ నిర్వహించు యోగ్యతఁగల వారెల్ల మదాశ్రయోద్యోగములందు నిరభ్యంతరముగను, నిష్పాక్షికముగను నియమింపఁబడవలెనని మాసంకల్పము...." 1877 సంవత్సరమునందు రాణిగారు హిందూదేశ చక్రవర్తినియను బిరుదుచు వహించిరి. 1901వ సంవత్సరమునందు 82వయేటను విక్టోరియామహారాణీగారుస్వర్గస్థులైరి. రాణిగారి చరిత్రమనఁగా నెనుబదేండ్ల బ్రిటిషు సామ్రాజ్యచరిత్రము. ఈకాలములో భరతవర్షమునకుఁ గలిగిన లాభములు గణనాతీతములు. శ్రీరాణిగారి పరోపకారపారీణతయును, దయాస్వభావమును, నిర్మలచారిత్రమును, జగద్విదితములు. పునర్భువుల సంతతి నేవగించు హిందువులాంగ్లేయుల సద్గుణంబుల గ్రహించినఁగాని యున్నతస్థితికి రాఁజాలరు.

సీ. సర్వసర్వంసహా • చక్రవర్తినియయ్యు • గరువం
బెఱుంగని • గరితమిన్న
బీదసాదలనెల్లఁ • బ్రేమతో నరసి కా • పాడిన క
రుణార్ద్ర • భవ్యహృదయ
తనతోటి రాజులం • దఱు మెచ్చ న్యాయంబు •
దప్పకనడిచిన • ధన్యచరిత
సప్తమయెడ్వర్డు • సార్వభౌమాది స • త్పుత్రు
లఁబడసిన పుణ్యమాత

తే.గీ. తల్లివలె నార్యదేశము • తల్లిబుధులు
రాజరాజేశ్వరియనంగ • రాజ్యమేలి
తనవినిర్మలకీర్తిని • ధాత్రినింపి
జనిన విక్టోరియారాణి • జననిమనకు.

(డక్కన్) నిజాముబిరుదుతో రాజప్రతినిధిగ నియమింపఁబడిన అసఫ్‌జాయనువారి వంశజులు. శ్రీమీర్ మహబూబు అలిఖాన్ బహద్దరుఅను పవిత్రనామముతో వెలయు నిప్పటి నిజాముగారు 1866వ సంవత్సరమున జన్మించి 1884వ సంవత్సరమున సింహాసనాధీశులైరి. వీరు న్యాయదయా నిష్పక్షపాతబుద్ధిఁగలవారై తమ దేశమును పాలించుచున్నారు. వీరిపాలనకులోఁబడినయాంధ్రులు 50 లక్షలమంది గలరు.

శ్రీ బరోడా మహారాజుగారు.

పశ్చిమ హిందూస్థానములోఁగల రాజసంస్థానములలో ముఖ్యమైనది బరోడాసంస్థానము. ఇది 8226 చదరపుమైళ్ల విస్తారముకలది. ఇందలిప్రజాసంఖ్య 24,15,396 సంవత్సరమునకు దాదాపు రెండుకోట్లాదయము వచ్చుచున్నది. ప్రస్తుత మీదేశమును పాలించుచున్న శ్రీ శయాజీరావుగారు ఆంగ్లేయభాషాపారంగతులగుటయేగాక, తమ వాక్సుధామాధుర్యముచే శ్రోతవర్గమును సమ్మోహపరచు వక్తృత్వా విశేషముచే నొప్పుచున్నారు. వీరు తమరాజ్యమునందంతట జనులకెంపటికిని ఆరంభవిద్య నుచితముగా నొసఁగుటకయి, యూరూరఁ బాఠశాలలను నెలకొల్పియున్నారు. పరిశ్రామిక వృత్తులను వృద్ధిచేయుటకయి యంత్రశాలలను, కలాభవనములను స్థాపించియున్నారు. ఖండాంతరములకేగి, యాయాదేశములందలి విద్యాయంత్రశాలాదులఁ బరిశీలించి, మరలివచ్చి, యట్టివానినెల్లఁ దమదేశమునఁ బ్రవేశపెట్టుచుందురు. ప్రజలనుండి పనులమూలకముగా సంస్థానమునకువచ్చు నాదాయమునంతను వారియోగక్షేమముకొఱకే వినియోగపరచు సచ్చింతనఁగలవారు. వీరు తమ మహారాణిగారికిని, రాజకుమారిగారికి నున్న రాణివాసమునుమాన్పి, రాజకుమారిగారిని ఆంగ్లేయవిద్యా సంపన్నురాలినిగాఁజేసిరి. అతిబాల్యవివాహమును నిరుత్సాహపరచు శాసనమును గల్పించి, తమకుఁగల సంఘసంస్కరణాభిలాషను వెల్లడిచేసిరి. ఇంకనువీరు తమసంస్థానముకొఱకుఁ జేసిన మహోపకారములెన్నియొకలవు. వీరు నిగర్వశిరోమణులు, భోగపరాయణత్వవిముఖులు, జనులక్షేమముకొఱకే నిరంతర కృషి సలుపు రాజన్యశిఖామణి. మహారాజుగారు 1863 వ సంవత్సరమున జన్మించిరి 1881 వ సంవత్సరమున రాజ్యభారమును వహించిరి.

నజీరుబాగు రాచమందిరము.

బరోడా మహారాజుగారు నివసించు రాజమందిరములలో శోభాసంపత్కారమునకును, జూపరుల చూడ్కులకు విందొసఁగుటకును, బ్రసిద్ధిగాంచినది నజీరుబాగు దివ్యమందిరము.

శ్రీమతి చిమనాబాయి మహారాణిగారు.

శ్రీమతి బరోడా మహారాజుగారికి సహధర్మపత్నియై, పతీకులధర్మము నేమరుపాటులేక పాలించుచు, రాణివాసము నుమాని, ప్రజాహితవర్తియై యున్నతమభర్తగారికన్నివిషయములఁ దోడ్పడుచు, నిప్పుడు శ్రీమహారాజుగారితో విదేశసంచారమునకుఁ గడఁగియున్న శ్రీమతి సౌభాగ్యవతి చిమనాబాయిమహారాణిగారు, తక్కినదేశముల మహారాణుల కందఱికిని మార్గదర్శకులైయున్నారు.

శ్రీమతి ఇందిరా రాజకుమారి.

శ్రీబరోడా మహారాజుగారి పుత్రికాతిలకమగు శ్రీమతి ఇందిరా రాజకుమారి, హూణభాషాప్రవేశమునుగాంచి, బొంబాయి విశ్వవిద్యాలయప్రవేశపరీక్షలో నుత్తీర్ణురాలైరి, ప్రస్తుతము తమతల్లిదండ్రులతో విదేశసంచారమును జేయుచున్న, రాజకుమారికలలో నద్వితీయపదవిని గాంచిన కన్యామణి.

శ్రీ కృష్ణరాజేంద్ర వడెయరుగారు.

దక్షిణహిందూస్థానమునఁగల రాజ్యస్థానములలో నెల్లఁ గడుగొప్పది మైసూరు సంస్థానము. 29,000 మైళ్ళ విస్తీర్ణముగల యీరాజ్యము 50లక్షల ప్రజాసంఖ్యఁగలది. ఈ సంస్థానమునకు రాబడి 2కోట్లు. ప్రస్తుత మీరాజ్యమును పాలించుచున్న శ్రీకృష్ణరాజవడెయరుగారు 1884వ సంవత్సరమున జన్మించి, 1902వ సంవత్సరమున రాజ్యపాలన మారంభించిరి. స్త్రీలయున్నత విద్యకొఱకు నాంగ్లేయభాషా సర్వకళాపాఠశాలయొకటి వీరి సంస్థానమునఁగలిగి, స్త్రీవిద్య దినదిన ప్రవర్ధమాన మగుటయే ఈమహారాజుగారికిఁగల స్త్రీ విద్యాభిమానమును వేనోళ్ళఁ బ్రకాశించుచున్నది. దేవాలయములలో వేశ్యానాట్యప్రసంగమును, బాలికా బాల్యవివాహమును మాన్పి, వీరు సంఘసంస్కరణకుఁ బ్రోత్సాహమొసఁగినవారు. న్యాయదయాసచ్ఛీలములను గలిగి, దేశమును ప్రజానురంజకముగా వీరు పాలించుచున్నారు.

గౌరవనీయులగు శ్రీరాజా వేంకటశ్వేతచలపతి రంగారావు బహద్దరు కే. సి. ఐ. ఇ. గారు

సంవత్సరమునకు 6 లక్షల యాదాయముగలిగి, ధరిత్రిదేశమున సుప్రసిద్ధిఁగాంచియున్న బొబ్బిలిసంస్థానమున

స్తుతము పాలించుచున్న వీరు చెన్నపురి కార్యాలోచన సభలో సభికత్వమును గాంచి, యాంధ్రసంస్థానాధీశుల కందఱికిని గీర్తి దెచ్చినవారు. వీరు విజ్ఞానచంద్రికా మండలివారికి వేయి రూపాయల దానమొసంగి, విద్యావ్యాప్తికిఁ దోడ్పడినారు. వీరు మహాజనసద్గుణపరిపూర్ణులు. విద్యాభూషితులు. పత్రికలో వీరిచరిత్రమిదివరకు వ్రాయఁబడినది.

గౌరవనీయులగు సత్యేంద్రప్రసన్న సింహాగారు.

వీరు, కలకత్తాలో నున్నత న్యాయస్థాన న్యాయవాదిగానుండి, తరువాత అడ్వొకేటు జనరలుగా నియమింపఁబడిరి. వీరికి నెలకు రమారమి 30,000 రూప్యముల రాఁబడి యుండెను. అట్టి దానిని వదలి రాజప్రతినిధిగారి కార్యాలోచనసభలో నెలకు 6,000 రూపాయల యాదాయముగల సభికత్వము నంగీకరించి దేశసేవను జేయఁబూనిన వీరిస్వార్థత్యాగము ప్రశంసాపాత్రమైనది. ఈగౌరవమును బొందిన హైందవులలో వీరె ప్రప్రథములు. వీరిగౌరవమునకుఁ దగినట్లు వీరు తమయుద్యోగమును నిర్వహించుచున్నారు. వీరిగారి వార్ధక్యమై 16 సంవత్సరములు.

శ్రీ రాజా రామమోహనరాయిగారు.

రాజా రామమోహనరాయిగారు వంగదేశమునందున్న రాధానగరమున 1772 వ సంవత్సరమున జననమొందెను. ఇంగ్లాండులోనున్న బ్రిస్టలునగరమున 1833వ సంవత్సరము సెప్టెంబరు 27వ తేదివాఁడు కీర్తిశేషులైరి. వీరు బాల్యమునందెపారసీ యార్బీభాషల నభ్యసించి, తరువాత సంస్కృతహీబ్రూ భాషలలోఁ బ్రవేశమును గడించి, వివిధమతముల సారమరసి, హిందూమతములో వేదవిరుద్ధములుగనున్న విగ్రహారాధనము మొదలగువాని ఖండించి, బ్రాహ్మ్యమతమను మతమును స్థాపించిరి. తనవిమర్శలంక ప్రవర్తనవలనను, సత్యసంధత, న్యాయతత్పరత మొదలగు సుగుణపుంజమువలనను రాజులను వశపఱచుకొని, సహగమనాది దురాచారములను రూపుమాపి, భారతవర్షమును ద్ధరింప పనుకట్టిన మహానుభావులలోఁ బ్రప్రథముఁడితఁడు. స్త్రీవిద్యావ్యాపనకును, హిందూవితంతు పునర్వివాహమునకును మార్గదర్శకుఁడితఁడు. పండితులలో నగ్రగణ్యుఁడును, భక్తులలో మొదటివాఁడును, రాజభక్తులలో నద్వితీయుఁడునై, తనదేశము కొఱకుఁ దనసర్వస్వమును ధారవోసి, కన్నుఁగాలు నెఱుఁగని విదేశములో దేహత్యాగము జేసిన మహాత్ముఁడితఁడు.

రమేశచంద్రదత్తుగారు సి. ఐ. ఇ.

రమేశచంద్రదత్తుగారు 1848 వ సంవత్సరమున జననము గాంచి, 1909 వ సంవత్సరము నవెంబరు నెల 30 వ తేదిని కీర్తిశేషులైరి. ఖండాంతర విద్యాశిక్షుఁబడసి, 1871 వ సంవత్సరమున రాజకీయోద్యోగములోఁ ప్రవేశించి, తనబుద్ధికౌశల్యము చేతను, విద్యావిశేషముచేతను, న్యాయప్రవర్తనచేతను దొరతనమువారి గౌరవమునకును, విశ్వాసమునకును బాత్రుఁడై యే హైందవుడును బొందియెఱుఁగని బరద్వానుమండల మండలాధీశ్వపదవిని బొందగలిగిన యీసత్పురుషుఁడు వంగభాషలో నవలలను, ఆంగ్లేయభాషలో పద్యరూపమున రామాయణ భారతాద్యనేక గ్రంథములను రచించెను. ఈయన తన దేశసేవ ననేకవిధములఁ జేసినవాఁడు. కడపట బరోడామహారాజుగారికి మంత్రిగానుండి పరలోకప్రాప్తిఁగాంచెను.

పనప్పాకము ఆనందాచార్యులుగారు సి. ఐ. ఇ.

వీరు, చెన్నపురిహైకోర్టువకీలుగనుండి, దేశీయమహాసభ స్థాపనగాంచినది మొదలు దేశోపకారకరాజకీయవిషయికోపన్యాసముల నిచ్చుచుఁ దరుగని దేశభక్తితో దేశహితార్థము పాటుపడినవారు. వీరొకప్పుడు దేశీయమహాసభ కధ్యక్షులైరి. రాజప్రతినిధిగారి శాసననిర్మాణసభలో సభికత్వమును బడసి ప్రజలమెప్పునకు వచ్చునట్లు పాటుపడిరి. దొరతనమువారి ప్రశంసకుఁ బాత్రులై సి. ఐ. ఇ. బిరుదును బొందిరి. వీరివిద్యావిభూతికి మెచ్చి నవద్వీపపండితులు విద్యావినోదియను బిరుదునిచ్చిరి. తామాంధ్రభాషా విమర్శకులై ఆంధ్రముద్రాక్షరశాలను, వైజయంతియను నాంధ్రమాసపత్రికను స్థాపించి, యాంధ్రభాషను బ్రోత్సాహపరచిన వీరు నిరుడు లోకాంతరగతులైరి.

ఉమేశచంద్రబొనర్జిగారు.

ఇంగ్లాండులో 1906 వ సంవత్సరము ఆగష్టునెలలోఁ గీర్తిశేషుఁడైన ఉమేశచంద్రబొనర్జి 1844 వ సంవత్సరమున ఖిదిరపురను పట్టణమున జన్మించెను. ఈయన బ్రాహ్మణకులజుఁడు. హిందూదేశమున న్యాయశాస్త్రపరీక్షులలో నగ్రగణ్యుడుగ గడిచేనవాఁడు ఇతఁడు. తన కాలమునఁ గలకత్తాలో నుండిన న్యాయవాదులలోఁ బ్రప్రథమస్థానమును గాంచినవాఁడు. ఇతఁడు సీమకువెళ్లి న్యాయశాస్త్ర పరీక్షనిచ్చినవారిలో నొకఁడు. దేశీయమహాసభ నస్థాపించిన దేశభక్తులలోఁ జేరినవాఁడు. రెండుపర్యాయములా సభకునధ్యక్షుఁడయ్యెను. సుప్రసిద్ధిగాంచిన వంగదేశపు బెంగాలీపత్రికను స్థాపించినవారిలో నీతఁడొకఁడు. దేశమునకొఱకితఁడు చేసిన మహోపకారముగణనాతీతము.

సర్. సుబ్రహ్మణ్య అయ్యరుగారు కేటి.

వీరు చెన్నపురి యున్నతన్యాయస్థానమున న్యాయవాదిగానుండి, తమయద్వితీయ విద్యాకౌశలముచే నాన్యాయస్థానమున న్యాయమూర్తియై సుప్రసిద్ధిగాంచినవారు. వీరప్పుడప్పుడు ముఖ్య న్యాయమూర్తిపనినిగూడఁజూచినవారు. ధర్మాత్ములనియు, న్యాయ సుస్వభావులనియువీరు కీర్తినిగాంచినారు. వీరిపుడుపవేతనమునుగొనిచెన్నపురిలోఁ దమ సత్కాలక్షేపమును జరుపుచున్నారు.

న్యాయమూర్తి శంకరనాయరుగారు సి. ఐ. ఇ.

మళయాళదేశమునే జన్మభూమిగాఁగల మొట్టమొదట వీరు చెన్నపురిఉన్నతన్యాయస్థానమునన్యాయవాదిగనుండి,గొప్పధర్మశాస్త్రవేత్తయని ప్రసిద్ధినిగాంచిరి. అమరావతిలో జరిగిన దేశీయమహాసభకధ్యక్షులుగనుండిరి. వీరుగొప్పసంఘసంస్కర్తలు. ప్రథమమున అడ్వొకేటుజనరలుపదవినిబొంది, తరువాత న్యాయమూర్తులైనవారు.

సర్. వి. భాష్యంఅయ్యంగారు.

చెన్నపురి రాజధానిలో వీరి పేరును దెలియనివారుండరు. ఆరాజధానిలో న్యాయశాస్త్రమునందు వీరుపెట్టినది భిక్షగానుండినది. వీరిప్రఖ్యాతి యొక్క హిందూదేశముననేకాక విదేశములందుఁగూడ వ్యాపించియున్నది. గతసంవత్సరమున వీరుకీర్తిశేషులైరి.

న్యాయమూర్తి ముత్తుస్వామిఅయ్యరుగారు.

వీరు కడుబీదలై, యనేకకష్టములకుఁబొల్పడి, విద్యనేర్చి, చెన్నపురి ఉన్నతన్యాయస్థానన్యాయవాదిగానుండి, తరువాత నాన్యాయస్థానమున న్యాయమూర్తిపదవిని బొందిరి. ఆపదవినిగాంచిన హైందవులలో నీతఁడె ప్రప్రథముఁడు. ఈయన స్వయంకృషికి నిదర్శనము.

న్యాయమూర్తి కృష్ణస్వామి అయ్యరుగారు

చెన్నపురి న్యాయస్థానమున వాదించు న్యాయవాదులలో నగ్రగణ్యతనుగాంచి, తరువాత న్యాయమూర్తియైన వీరు గొప్పదేశాభిమానులు. దాతృత్వములోఁ బేరువాసిగాంచినవారు. మైలాపురమునందొక సంస్కృతపాఠశాలను, బీదలకుచితముగా నౌషధములనిచ్చు నాయుర్వేదవైద్యశాలను స్థాపించిన ధర్మాత్ములు వీరు. బందరు జాతీయకళాశాలకొఱకు 1000 రూపాయలదానమొసఁగిన మహాదాతయితఁడు. ఈయనచేసిన యిట్టి దానము లెన్నియొకలవు.

గౌరవనీయులగు శివస్వామి అయ్యరుగారు.

వీరు చెన్నపురి ఉన్నతన్యాయస్థానమునఁ బ్రఖ్యాతిఁగాంచిన న్యాయవాది. వీరు ప్రస్తుతము అడ్వొకేటు జనరలుగానుండి, ప్రభుత్వమువారి విశ్వాసమునకుఁ బాత్రులైయుండుటయె కాక, తమసుస్వభావముచే జనుల నాదరింప చేయు సామర్థ్యము వీరియందుఁగలదు.

శ్రీ దాదాభాయి నౌరోజిగారు.

భారత పితామహుఁడని ఖ్యాతిఁగాంచ యిన్నిటినీయుఁడు, భారతమాతగర్భమునజనించి, దేశసేవకొనర్చినవారిలో నగ్రగణ్యుఁడు. దేశసేవైకతత్పరుఁడై ముప్పదిసంవత్సరముల కాల మింగ్లాండులో నివసించి, హిందూదేశీయులకష్టనిష్ఠురములనుగురించి యాంగ్లేయప్రజాప్రతినిధిసభవారికి నేకోపన్యాసముల మూలకముగాఁ దెలియఁజేసి, హిందూదేశ దారిద్ర్యస్థితినిగురించి గ్రంథములనువ్రాసి ప్రకటించెను. ప్రజాప్రతినిధిసభలో సభ్యుఁడయి, ప్రధానమంత్రియగు సాల్సుబరిప్రభువుకన్ను నల్లవాఁడని పరిహసించినను, తనమహత్తరమాతృదేశమునుగూర్చి నిరాఘాటముగా వాదోపవాదములసల్పిన సుప్రసిద్ధాత్ముఁడితఁడు. ఈసత్పురుషుఁడు నేఁటికి 81 సంవత్సరముల వయస్సుగలవాఁడయి, బొంబాయికి సమీపమునఁనున్న వర్సొవా అనుచోట విశ్రాంతిఁగాంచుచున్నారు.

బాబుసురేంద్రనాథ బెనర్జిగారు.

ఈయన వక్తలలో మహావక్తయని జగత్ప్రసిద్ధిగాంచిన భారతీయుఁడు. ఈయన 1848వ సంవత్సరమున గలకత్తాలో జన్మించెను. బాబుదుర్గాచరణ బనర్జీగారికుమారుఁడు. ఆంగ్లేయభాషలో నసమాన ప్రజ్ఞఁగలవాఁడు. వంగదేశమునఁ బ్రసిద్ధిగాంచియున్న బంగాళీయను నాంగ్లేయభాషాదినపత్రికకు సంపా

దకుఁడు. దేశీయమహాసభకు ననేకపర్యాయము లధ్యక్షుఁడైనవాఁడు. ఇంగ్లాండునకుఁ బెక్కుసారులు వెళ్ళి మాతృదేశమునుగురించి యుపన్యాసము లనేకముల నొసఁగిన దేశభక్తుఁడు. గతసంవత్సరమున నింగ్లాండులో జరిగిన పత్రికాధిపతుల సభలోఁ బ్రసంగముల నొసఁగి యాంగ్లేయ సభికులనందఱిని తనవాక్పటిమచే మోహపరవశులఁజేసిన మహనీయుఁడు. కలకత్తాలో నత్యుత్తమమైన కలాశాలలలో నొక్కటియని పేరు వాసిగాంచియున్న రిపను కళాశాలను స్థాపించిన విద్యానిధి యీతఁడే.

బాబు కృష్ణకుమారమిత్ర.

వీరు 15మాసముల క్రిందటఁ బ్రవాసమునకుఁ బంపఁబడి, గతఫిబ్రవరి మాసమున ప్రవాస విమోచనమును గాంచిన తొమ్మండ్రుగురిలోఁ జేరినవారు. 1877వ సంవత్సరమున వీరు పట్టపరీక్షలో గడి తేరి వంగభాషలో నఖండపాండిత్యము గలిగి, బుద్ధచరిత్రము, మహమ్మదు చరిత్రము, విక్టోరియామహారాజ్ఞి చరిత్రము మొదలగు గ్రంథములను మృదుమధుర శైలిని రచించిన కృతికర్త యీతఁడు. రిపనుప్రభువుగారి పాలనమున సంజీవని యను వార్తాపత్రికను స్థాపించిన నలుగురిలో వీరు నొక్కరు. 1866వ సంవత్సరమున వీరు బ్రహ్మసమాజమునఁ బ్రవేశించిరి. వీరి కుమారీరత్న ద్వయము పట్టపరీక్షలో కృతార్థులైరి. వీరు దేశాభిమానులు, సంఘసంస్కరణకర్తలు.

బాబు అశ్వినీకుమారదత్తుగారు.

వీరు ప్రవాసకుల తొమ్మండ్రుగురిలోఁ జేరి, గత ఫిబ్రవరి నెలలో శిక్షావిమోచనమును గాంచినవారు. వంగదేశములోని పాతఖులిగ్రామమున 1856 వ సంవత్సరమున జన్మించి, శాస్త్రోపాధ్యాయ (ఎం.ఏ.) పరీక్షలోను, న్యాయవాద పట్టపరీక్షలోను గడితేరి, బారిసాల నగరమున న్యాయవాదియై ప్రసిద్ధికెక్కెను. ఈయన దేశభక్తాగ్రగణ్యులలో నొక్కఁడు. పరోపకారపారీణుఁడు. బారిసాల బేకరుగంజి జిల్లాలలోని ప్రజలకీయనచేసిన యుపకారమింతింతనినుడువుటకునలవికాదు,

ఆనరెబిల్ దివాన్ బహద్దరు రఘునాథరావుగారు.

వీరు తంజావూరు మహారాష్ట్రబ్రాహ్మణ వంశమునకుఁ జేరినవారు. ఇందూరు మొదలగు రాజసంస్థానములలో దివాను పనులను జేసి, రాజ్యకార్యధురంధరుఁడని పేరువాసిఁగాంచినవారువీరు. అతిబాల్యవివాహమును ఖండించియు, శాస్త్రప్రమాణ పూర్వకములైన యుపన్యాసములనిచ్చి సంఘసంస్కరణమునకుఁదోడ్పడిన సత్పురుషుఁడు. వీరిపుడు కడువృద్ధులయ్యును జనులకుపయోగకరములగు విషయములనుగురించి, ప్రతిదినమును పత్రికలకు వ్రాయుచుందురు. చెన్నపురి శాసననిర్మాణసభలోఁ బ్రభుత్వమువారు వీరినిసభాసదునిగ నియమించియున్నారు.

దివాన్ రాజగోపాలాచార్యులుగారు.

వీరు దక్షిణమునఁగల రాజసంస్థానములలో ద్వితీయస్థానమును బొందియున్న తిరువాంకోరుసంస్థానమున దివానుగానున్నారు వీరు తమవిద్యాతిశయముచేతను, బుద్ధికౌశల్యముచేతను, సత్యదయాన్యాయాది సుగుణసంపత్తిచేతను, తమకులోఁబడిన ప్రజలకు మహోపకారమును చేయుచున్నారు.

రావుబహద్దరు ముట్నూరి ఆదినారాయణయ్యగారు

వీరు దొరతనమువారి కొలువులోఁ బ్రవేశించి, తమశక్తిసామర్థ్యములచేతఁ గ్రమక్రమాభివృద్ధినిగాంచి, సెటిల్మెంటుకమీషనరుపదవికివచ్చిరి. వీరిపనికిమెచ్చి దొరతనమువారు వీరిని రావుబహద్దరుగఁజేసిరి. ఆనరెబిల్ పేర్రాజుపంతులుగారు గోదావరిజిల్లా రైతులపక్షమున గవర్నరుగారికడకుఁబోయి గోదావరిజిల్లా సెటిల్మెంటునుగూర్చి చర్చించినపుడు వీరు దొరతనమువారి పక్షముననుండి వారికిఁబ్రత్యుత్తరము లిచ్చినవారయ్యును, తరువాత నుద్యోగమునుజాలించుకొని ప్రజాహితపక్షము నవలంబించి పనిచేయుచున్నారు. సంఘసంస్కరణ సభలనేమి, తక్కినసభలయందేమి తరుచుగ వీరుపన్యాసముల నిచ్చుచుందురు. దేశోపకారకారకములైన విషయములలో నెల్ల జోక్యముగలిగించుకొని పనిచేయువారిలో వీరు నొక్కరు.

—:o:—

నెమలి పట్టాభిరామారావుగారు.

వీరు రాజకీయోద్యోగమునఁ బ్రవేశించి క్రమక్రమముగా వృద్ధిగాంచి, సెటల్మెంటుకమీషనరైరి తరువాతవీరు కొచ్చి సంస్థానమున దివానుగఁ గొన్ని సంవత్సరములు పనిచేసి, యుపకారవేతనమును బొంది యిప్పుడు చెన్నపురిలోనున్నారు,

దివాన్ బహద్దరు శీలం రామదాసునాయుడుగారు.

వీరు బి.ఏ. బి.యల్. పట్టపరీక్షలలోఁ బ్రశంసాపాత్రముగ గడితేరి, చాలకాలమువఱకు డెప్యుటీ కలెక్టరుగనుండి, పుదుకోటసంస్థానమున దివానుపనిని జేసి, మెప్పువడసి, పిమ్మట చెన్నపురికార్పొరేషనువారు [illegible] బోర్డు [illegible] సెక్రటరీగ నియమింపఁబడిరి. ఇప్పుడువీరు చెన్నపురి ప్రెసిడెంసి మేజిస్ట్రేటుగానున్నారు.

దివాన్ బహద్దరు మధుర వేంకటస్వామి నాయుడు గారు.

వీరు చెన్నపురినిగల వర్తకులలోఁ గీర్తిగాంచిన వారు. చెన్నపురి దొరతనమువారు వీరిగుణగణమును బరిగణించి, చెన్నపురికి వీరిని పట్టణాధ్యక్షునిగఁ నియమించినారు. ఈగౌరవోద్యోగము గొప్పవారికి గాని లభించదు.

ఆనరేరి లెఫ్టినెంటు సుబేదారు మేజరు సర్దారుబహద్దరు నారాయణస్వామి నాయుడుగారు.

వీరు వందవాసిగ్రామమున 1826వ సంవత్సరము నజన్మించి, సైన్యమున సిపాయిగాఁ బ్రవేశించి, దమ ధైర్యసాహసాది గుణములచేఁ బొందవలసిన పదవులనెల్ల నుబడసి, సర్దారుబహద్దరు, ఆనరేరి లెఫ్టినెంటను మొదలగుబిరుదులనుగడించిరి. 1850-52సంవత్సరములలో సీడఁ [illegible] బర్మాలలో, సైనికుఁడుగనుండి, గుండుదెబ్బను దిని బ్రతికినవారు. 1857వ సంవత్సరమున జరిగిన యల్లరిలో లక్నోనగరమును దొరతనమువారి వశముచేయఁ బోరాడినవారు. దేశమునకును, చక్రవర్తిగారికిని సేవచేసినవారు. వీరిప్పుడు 84వ సంవత్సరముల వృద్ధులు ఉపకారవేతనమునుబొంది, స్వగ్రామమున నున్నారు.

[illegible]. సుబ్బారాయుడుగారు బి. ఏ.

రాజమహేంద్రవరపు కలాశాలలోఁ జదివి. బి.ఏ. పట్టపరీక్షలో గడితేరినవారిలో గరికిపాటి సుబ్బారాయుడుగారు మొదటివారు. వీరుదొరతనమువారి విద్యావ్యాపనశాఖలోఁ బ్రవేశించి, క్రమక్రమాభివృద్ధినిగాంచి, యిప్పుడాంధ్రుఁడెవ్వఁడునింతవఱకుఁబొందని యిన్స్పెక్టరాఫ్ స్కూల్సు ఉద్యోగము నందున్నారు. వీరు కృష్ణా, గుంటూరు నెల్లూరు మండలముల లోని పాఠశాలలను బరీక్షించుచుందురు. వీరిక్రిందఁ బాలమంది అసిస్టెంటు మఱియు సబ్ ఇన్స్పెక్టర్లుగలరు.

గోదావరిమీఁద వంతెన.

ఆంధ్రదేశమునఁగల మహానదులమీఁదఁ గట్టిన వంతెనలలో నెల్ల గొప్పది గోదావరిమీఁదివంతెన. ఆదేశమునఁ జూడఁగలఁ చిత్రములలో నిదియొకటి.

శ్రీ బనగానపల్లి నవాబుగారు.

275 చదరపుమైళ్ళ విస్తారమును, 32,279 ప్రజాసంఖ్యనుగల బనగానపల్లి సంస్థానము కర్నూలుమండలములో నున్నది. సంవత్సరమున కీసంస్థానమునకు 2½లక్షల రూప్యముల యాదాయము కలదు. ఇది యొక చిన్నరక్షిత సంస్థానము. ప్రస్తుతము దీనినిపాలించు ఘనతవహించిన నవాబుగులాం అలీఖానుగారు ఈమధ్యనే రాజ్యాధికారమునకు వచ్చిరి.

శ్రీరాజా అంకితం వేంకటజగ్గారావు బహద్దరుగారు.

[illegible] విశాఖపట్టణపు మండలములోని [illegible] పేరుమహామ్మరుపురముజమీందారుగారు. [illegible] నక్షత్ర [illegible] [illegible] కప్రసిద్ధిఁగాంచినది. [illegible] గారి [illegible] విశాఖపట్టణము [illegible] [illegible] శాస్త్రశాలల స్థాపింపఁబడియున్నవి. [illegible] శాస్త్రవేత్తలు [illegible] స్థాపింపఁబడిన [illegible] యంత్రశాలలను బోధించుచు, నూతన యంత్రోపకరణములతో వానినిబలపఱచుచున్నారు మాగ్నెటికల్ [illegible] రువేటరి యను మఱియొక శాలనునిర్మించి, [illegible] ప్రమస్తే యుచున్నారు. మఱియును [illegible] పుస్తక [illegible] లాజికల్ అబ్జర్వేటరియను మఱియొక యంత్రశాలను గట్టించియున్నారు. [illegible] ప్రకృతిశాస్త్ర [illegible] [illegible] శాస్త్రములలో [illegible] [illegible] దేశమును గాంచియున్నారు. ఇంగ్లాండు, ఫ్రాన్సు, స్విట్జర్లండు దేశములకుఁబోయి యచ్చటి యంత్రశాలలఁ బరిశోధించి, విక్టోరియా రాజరాజేశ్వరిగారిని, శ్రీగొప్పసార్వభౌమచక్రవర్తిగారిని సందర్శించివచ్చిన [illegible] వీరి కొక గొప్ప పుస్తకభాండాగారము కలదు. అందులో 10,000 పుస్తకములున్నవి. ఆంధ్రులలోనిట్టివారు గనపట్టుట [illegible] లి [illegible]. వీరు సదయహృదయులు.

కొచ్చెర్లకోట వెంకటకృష్ణారావు బహద్దరుగారు.

వీరు పోలవరముజమీందారుగారు, నియోగిబ్రాహ్మణులు. పట్టపరీక్షలోఁగృతార్థులైనవారు. కాకినాడపురమున సరస్వతీముద్రాక్షరశాలనుసరస్వతియను మాసపత్రికనుస్థాపించి, పదిసంవత్సరములుగవానిని నిర్వహించుటయెకాక, యనేకాముద్రితాంధ్ర గ్రంథముల ముద్రించుచు, నూతనగ్రంథములకుఁ బ్రోత్సాహమొసఁగుచుఁ నాంధ్రభాషనుబోషించుచున్న దేశభాషాభిమానులు వీరు.

శ్రీ మునగాల రాజాగారు.

శ్రీనాయని వేంకటరంగారావుబహద్దరుగారే ప్రస్తుతమీజమీందారీజధిపతులు. ఈసంస్థానము కడుపురాతనమైనది. నైజాముబ్రిటిషురాజ్యముల పొలిమేరలోనున్నది. వీరికిబ్రభుత్వము వచ్చినప్పటినుండి యచ్చటిగుమస్తాలకును, రయితులకును సౌఖ్య సంతోషముల బ్బుచున్నవి. ఆంధ్రభాషయందువీరికఁగలయభిమానము నిరుపమానమైనది. ఉపయుక్తములైన యాంధ్రగద్య పద్యకావ్యములరచించి తమసహాయమపేక్షించిన వారికి వీరు కల్పలతవంటివారనుట అతిశయోక్తి కాదు.

గౌ॥ శ్రీరాజా వైరిచర్ల వీరభద్రరాజుగారు.

కురుపాంజమీందారులగు వీరు చెన్నపురిజమీందారులవలన సార్వభౌమిక శాసననిర్మాణసభలో సభికులుగ నెన్నుకొనఁబడిరి. ఇంతకుఁ బూర్వము వీరు చెన్నపురి శాసననిర్మాణసభలో సభ్యులుగానుండిరి. వీరికి విశాఖపట్టణమండలములోని మన్యపుభూముల లో లక్షరూపాయలయాదాయముగలభూమిగలదు. వీరుసుప్రసిద్ధులగు శ్రీమహారాజా గోడే నారాయణ గజపతిరాజు బహద్దరు, కే.టి.సి.ఐ.ఇ. గారియల్లుఁడు.

గౌరవనీయులగు న్యాపతి సుబ్బారావుపంతులుగారు.

వీరు నెల్లూరు నివాసులుగానుండి, పట్టపరీక్షలకుఁజదివి కృతార్థులయినవారు. చెన్నపురిలో సుప్రసిద్ధమైయున్న హిందూపత్రికనుస్థాపించినవారిలో వీరునొకర్రు. 1880 వ సంవత్సరమున రాజమహేంద్రవరమునకుఁ న్యాయవాదమున కువచ్చిరి. సంఘసంస్కరణవిషయములందేమి, తక్కినరాజకీయ సంస్కరణములందేమి యత్యాసక్తితో వీరుపనిచేయుచున్నారు. వీరురాజమహేంద్రవరమునఁ జింతామణియనునొక మాసపత్రికనుస్థాపించి చాలకాలమువఱకు దానినినిర్వహించి, యాంధ్రభాషకు మహోపకారమునుజేసిరి. వీ రనేకమండల సభల కధ్యక్షులుగనుండిరి. వీరిపుడు సార్వభౌమిక శాసననిర్మాణసభలో సభ్యులుగానున్నారు.

శ్రీ విజయనగరం మహారాజుగారు.

శ్రీ విజయరామగజపతిరాజుగారు చెన్నపురి రాజధానిలో నుత్తరజిల్లాల జమీందారులపక్షమునఁ జెన్నపురి శాసననిర్మాణ సభకుసభ్యులుగా నెన్నుకొనఁ డిరి. ఉత్తరసర్కారులలోనింత యాదాయముగలసంస్థానముమరియొకటిలేదు. సాలుకు 25లక్షల రూప్యములరాఁబడిగలది ఈభూమి 3000మైళ్లవిస్తీర్ణముగలది.

ఆనరబిల్ నవాబుసయ్యదు మహమ్మదు.

వీరు మహమ్మదీయులయ్యును హిందువులను తమబంధువులకంటె నెక్కుడుప్రేమతోఁ జూచుచుందురు. వీరు రాజప్రతినిధిగారి శాసననిర్మాణసభకు సభాసదులుగ మూడుపర్యాయములు జనులచేనెన్నుకొనఁబడిరి. వీరు కర్ణాటక నవాబుల వంశస్థులయియున్నారు.

గౌ॥ ఎరదా కామేశ్వరరావు నాయుడుగారు.

వీరు గంజాముజిల్లాలోనున్న గొప్ప భూస్వాములు. ఉత్తరజిల్లాలలోని భూస్వాములపక్షమునఁ జెన్నపురిశాసననిర్మాణసభలోఁ బ్రతినిధిగానుండుటకు వీరు తమయభిప్రాయమును వెల్లడిచేసినపుడు వీరితోనెవ్వరు ప్రతిస్పర్ధనువహించి రాకుండినదే, వీరిసామర్థ్యమును, ఉత్తరజిల్లాలలోని భూస్వాములకు వీరివలనగలుగఁగలమేలును, దేటపరచుచున్నది.

గౌ॥ గుత్తి కేశవపిళ్ళగారు.

వీరు గుత్తిలో న్యాయవాదిగనున్న దేశాభిమానులు. రాజకీయ సంఘసంస్కరణాది విషయముల గురించి నిర్భయముగను, నిష్పక్షపాతముగను జర్చించుచుందురు. ప్రజాపక్షావలంబనులై వారికష్టములను దొలఁగించుటకొఱకుఁబ్రయత్నించుచున్న వీరు, పాలనములోని లోపములను గురించి నిర్భయముగ ననేకవిధ ప్రశ్నలనువేసి, తమకర్తవ్యమును నెరవేర్చుచున్నారు. కావుననే వీరు చెన్నపురి శాసననిర్మాణసభలోఁ దిరిగి సభికులైరి.

దివాన్ బహద్దరు శీలం రామదాసునాయుడుగారు.

వీరు బి.ఏ. బి.యల్. పట్టపరీక్షలలోఁ బ్రశంసాపాత్రముగ గడితేఱి, చాలకాలమువఱకు డెప్యూటీ కలెక్టరుగనుండి, పుదుకోటసంస్థానమున దివానుపనిని జేసి, మెప్పువడసి, పిమ్మట చెన్నపురిరెవెన్యూబోర్డు సభ్యుండరు సెక్రటరీగ నియమింపఁబడిరి. ఇప్పుడు వీరు చెన్నపురి ప్రెసిడెంసి మేజిస్ట్రేటుగా నున్నారు.

దివాన్ బహద్దరు మధుర వేంకటస్వామి నాయుడు గారు.

వీరు చెన్నపురినిగల వర్తకులలోఁ గీర్తిగాంచినవారు. చెన్నపురి దొరతనమువారు వీరిగుణగణమును బరిగణించి, చెన్నపురికి వీరిని పట్టణాధ్యక్షులుగఁ నియమించినారు. ఈ గౌరవోద్యోగము గొప్పవారికి గాని లభించదు.

ఆనరెరిలెఫ్టినెంటు సుబేదారు మేజరు సర్దారుబహద్దరు నారాయణస్వామి నాయుడుగారు.

వీరు వందవాసిగ్రామమున 1826వ సంవత్సరము నజన్మించి, సైన్యమున సిపాయిగాఁ బ్రవేశించి, దమ ధైర్యసాహసాది గుణములచేహెచ్చింపులు పొందఁగలిగినపదవులనెల్లనుబడసి, సర్దారుబహద్దరు, ఆనరెరిలెఫ్టినెంటనుమొదలగుబిరుదులనుగడించిరి. 1850-52సంవత్సరములలో ఏడన్ బర్మాలలో, సైనికుఁడుగనుండి, గుండుదెబ్బను దిని బ్రతికినవారు. 1857వ సంవత్సరమున జరిగిన యల్లరిలో లక్నోనగరమును దొరతనమువారి వశముచేయఁ బోరాడినవారు. దేశమునకును, చక్రవర్తిగారికిని సేవచేసినవారు. వీరిప్పుడు 84వ సంవత్సరముల వృద్ధులు ఉపకారవేతనము నుబొంది, స్వగ్రామమున నున్నారు.

జి. సుబ్బారాయుడుగారు బి. ఏ.

రాజమహేంద్రవరపు కలాశాలలోఁ జదివి. బి.ఏ. పట్టపరీక్షలో గడితేరినవారిలో గిరికపాటి సుబ్బారాయుడుగారు మొదటివారు. వీరుదొరతనమువారి విద్యావ్యాపనశాఖలోఁ బ్రవేశించి, క్రమక్రమాభివృద్ధినిగాంచి, యిప్పుడాంధ్రులెవ్వరునింతవఱకుబొందని యిన్స్పెక్టరాఫ్ స్కూల్సు ఉద్యోగము నందున్నారు. వీరు కృష్ణా, గుంటూరు నెల్లూరు మండలములలోని పాఠశాలలను బరీక్షించుచుందురు. వీరిక్రిందఁ జాలమంది అసిస్టెంటు మఱియు సబ్ ఇన్స్పెక్టర్లుగలరు.

గోదావరిమీఁద వంతెన.

ఆంధ్రదేశమునఁగల మహానదులమీఁదఁ గట్టిన వంతెనలలో నెల్ల గొప్పది గోదావరిమీఁదివంతెన. ఆదేశమునఁ జూడఁగలఁ చిత్రములలో నిదియొకటి.

శ్రీ బనగానపల్లి నవాబుగారు.

275 చదరపుమైళ్ళ విస్తారమును, 32,279 ప్రజాసంఖ్యనుగల బనగానపల్లి సంస్థానము కర్నూలుమండలములో నున్నది. సంవత్సరమున కీసంస్థానమునకు 2½లక్షల రూప్యముల యాదాయము కలదు. ఇది యొక చిన్నరక్షిత సంస్థానము. ప్రస్తుతము దీనినిపాలించు ఘనతవహించిన నవాబుగులాం అలీఖానుగారీమధ్యనే రాజ్యాధికారమునకు వచ్చిరి.

శ్రీ రాజా అంకితం వేంకటజగ్గారావు బహద్దరుగారు.

వీరు విశాఖపట్టణపు మండలములోని పేరుపొందినమహాపురుషులలో నొకరుగారు. ఉత్తర సర్కారులలో వీరికుటుంబము కడుప్రసిద్ధిఁగాంచినది. వీరితల్లిగారిపేట విశాఖపట్టణములో నొక హిందూబాలికాశాలల స్థాపింపబడియున్నది. వీరు పదార్థవిజ్ఞానశాస్త్రవేత్తలు కావున నిజజనిజనక స్థాపింపఁబడిన దోతిశ్చక్రయంత్రశాలలను బోషించుచు, నూతన యంత్రోపకరణములతో దానినిబలపఱచుచున్నారు మాగ్నెటికల్ అబ్జర్వేటరి యను మఱియొక శాలను నిర్మించి, తాము స్వయముగ నక్కడ పనిచేయుచున్నారు. మఱియును ఘనకంపమును గుర్తుపట్టి సిస్మొలాజికల్ అబ్జర్వేటరియను మఱియొక యంత్రశాలను గట్టించియున్నారు. వీరుప్రకృతిశాస్త్రప్రవీణులేకాక, వృక్షశాస్త్రమునందును, ఖగోళశాస్త్రమునందును బ్రవేశమును గాంచియున్నారు. వీరింగ్లాండు, ప్రాన్సు, స్విట్జర్లాండు దేశములకుఁబోయి యచ్చటి యంత్రశాలలను పరిశోధించి, విక్టోరియా రాజరాజేశ్వరిగారి, శ్రీయెడ్వర్డు చక్రవర్తిగారిని సందర్శించివచ్చినవారు. వీరి కొకగొప్ప పుస్తకభాండాగారము కలదు. అందులో 10,000 పుస్తకములున్నవి. ఆంధ్రులలోనిట్టివారు గన్పట్టుట మిక్కిలి యరుదు. వీరు సదయహృదయులు.

కొచ్చెర్లకోట వెంకటకృష్ణారావు బహద్దరుగారు.

వీరు పోలవరముజమీందారుగారు, నియోగిబ్రాహ్మణులు. పట్టపరీక్షలోఁగృతార్థులైనవారు. కాకినాడపురమున సరస్వతీముద్రాక్షరశాలనుసరస్వతియను మాసపత్రికనుస్థాపించి, పదిసంవత్సరములుగవానిని నిర్వహించుటయెకాక, యనేకాముద్రితాంధ్ర గ్రంథముల ముద్రించుచు, నూతనగ్రంథములకుఁ బ్రోత్సాహ మొసఁగుచుఁ నాంధ్రభాషనుబోషించుచున్న దేశభాషాభిమానులు వీరు.

శ్రీ మునగాల రాజాగారు.

శ్రీనాయని వేంకటరంగారావుబహద్దరుగారే ప్రస్తుతమీ జమీందారీజధిపతులు. ఈసంస్థానము కడుపురాతనమైనది. నైజాముబ్రిటిషురాజ్యముల పొలిమేరలోనున్నది. వీరికిబ్రభుత్వము వచ్చినప్పటినుండి యచ్చటిగుమస్తాలకును, రయితులకును సౌఖ్యసంతోషముల బ్బుచున్నవి. ఆంధ్రభాషయందువీరికిఁగలయభిమానము నిరుపమానమైనది, ఉపయుక్తములైన యాంధ్రగద్యపద్యకావ్యములఁ బించి తమసహాయమపేక్షించిన వారికి వీరు కల్పలతవంటివారనుట అతిశయోక్తి కాదు.

గౌ॥ శ్రీరాజా వైరిచర్ల వీరభద్రరాజుగారు.

కురుపాంజమీందారులగు వీరు చెన్నపురిజమీందారులవలన సార్వభౌమిక శాసననిర్మాణసభలో సభికులుగ నెన్నుకొనఁబడిరి. ఇంతకుఁ బూర్వము వీరు చెన్నపురి శాసననిర్మాణసభలో సభ్యులుగానుండిరి. వీరికి విశాఖపట్టణమండలములోని మన్యపుభూముల లో లక్షరూపాయలయాదాయముగలభూమిగలదు. వీరుసుప్రసిద్ధులగు శ్రీమహారాజా గోడే నారాయణ గజపతిరాజు బహద్దరు, కే.సి.ఐ.ఇ. గారియల్లుఁడు.

గౌరవనీయులగు న్యాపతి సుబ్బారావుపంతులుగారు.

వీరు నెల్లూరు నివాసులుగానుండి, పట్టపరీక్షలకుఁజదివి కృతార్థులయినవారు. చెన్నపురిలో సుప్రసిద్ధమైయున్న హిందూపత్రికనుస్థాపించినవారిలో వీరునొక్కరు. 1880 వ సంవత్సరమున రాజమహేంద్రవరమునకుఁ న్యాయవాదమునకువచ్చిరి. సంఘసంస్కరణవిషయములందేమి, తక్కిన రాజకీయసంస్కరణములందేమి యత్యాసక్తితో వీరుపనిచేయుచున్నారు. వీరురాజమహేంద్రవరమునఁ జింతామణియనునొక మాసపత్రికనుస్థాపించి చాలకాలమువఱకు దానినినిర్వహించి, యాంధ్రభాషకు మహోపకారముజేసిరి. వీ రనేకమండల సభల కధ్యక్షులుగనుండిరి. వీరిపుడు సార్వభౌమిక శాసననిర్మాణసభలో సభ్యులుగానున్నారు.

శ్రీ విజయనగరం మహారాజుగారు.

శ్రీ విజయరామగజపతిరాజుగారు చెన్నపురి రాజధానిలో నుత్తరజిల్లాల జమీందారులపక్షమునఁ జెన్నపురి శాసననిర్మాణసభకుసభ్యులుగా నెన్నుకొనఁబడిరి. ఉత్తరసర్కారులలోనింత యాదాయముగలసంస్థానమునరియొకటిలేదు. సాలుకు 25లక్షల రూప్యములరాఁబడిగలది ఈభూమి 3000మైళ్లవిస్తీర్ణముగలది.

ఆనరబిల్ నవాబుసయ్యదు మహమ్మదు.

వీరు మహమ్మదీయులయ్యును హిందువులను తమబంధువులకంటె నెక్కుడుప్రేమతోఁ జూచుచుందురు. వీరు రాజప్రతినిధిగారి శాసననిర్మాణసభకు సభాసదులుగ మూడుపర్యాయములు జనులచే నెన్నుకొనఁబడిరి. వీరు కర్ణాటక నవాబుల వంశస్థులయియున్నారు.

గౌ॥ పరదా కామేశ్వరరావు నాయుడుగారు.

వీరు గంజాముజిల్లాలోనున్న గొప్ప భూస్వాములు. ఉత్తరజిల్లాలలోని భూస్వాములపక్షమునఁ జెన్నపురిశాసననిర్మాణసభలోఁ బ్రతినిధిగానుండుటకు వీరు తమయభిప్రాయమును వెల్లడిచేసినపుడు వీరితోనెవ్వరు ప్రతిస్పర్ధనువహించి రాకుండినదే, వీరిసామర్థ్యమును, ఉత్తరజిల్లాలలోని భూస్వాములకు వీరివలనగలుగఁగలమేలును, దేటపరచుచున్నది.

గౌ॥ గుత్తి కేశవపిళ్ళగారు.

వీరు గుత్తిలో న్యాయవాదిగనున్న దేశాభిమానులు. రాజకీయ సంఘసంస్కరణాది విషయముల గురించి నిర్భయముగను, నిష్పక్షపాతముగను జర్చించుచుందురు. ప్రజాపక్షావలంబనులై వారికష్టములను దొలఁగించుటకొఱకుఁబ్రయత్నించుచున్న వీరు, పాలనములోని లోపములను గురించి నిర్భయముగ ననేకవిధ ప్రశ్నలనువేసి, తమకర్తవ్యమును నెరవేర్చుచున్నారు. కావుననే వీరు చెన్నపురి శాసననిర్మాణసభలోఁ దిరిగి సభికులైరి.

గా॥ కృత్తివెంటి పేర్రాజు పంతులుగారు.

వీరు కాకినాడలోఁ జేరువాసిఁగాంచిన న్యాయవాదిగానున్నారు. రాజకీయార్థిక విషయములో వీరికిఁ జక్కని తెలివికలదు. అనేకమండల సభల కధ్యక్షులయి, మంచియుపన్యాసముల నిచ్చియున్నారు. రామచంద్రపురములో వీరు స్థాపించిన పాఠశాలకు వీరు 40,000 రూపాయల విలువఁగల మంచి యినాములను, వేదపాఠశాలకు 20,000 రూపాయల యాస్తిని దానముచేసినారు. వీరు హిందూమతాభిమానులు, సంస్కరణాభిలాషులు. చెన్నపురిశాసననిర్మాణసభలో సభికులుగానున్నారు.

గౌరవనీయులగు గాడి రాఘవరావుపంతులుగారు.

వీరు బరంపురంజిల్లాకోర్టులో నిరువదిసంవత్సరములుగా వకీలుపనినిజేయుచున్నారు. వీరుచాలకాలము పట్టణపాలనాసభాసభ్యులుగను, సభాధ్యక్షులుగను, జిల్లాసభలలోసభ్యులుగనుండి, తమకుసంబంధించిన పనులనుశ్రద్ధాభక్తులతో నెరవేర్చిరి. వీరు సంఘసంస్కరణాభిలాషులు. ప్రస్తుతము గంజాము విశాఖపట్టణపుజిల్లాల పట్టణపాలనాసభలపక్షమున చెన్నపురి శాసననిర్మాణసభలో సభాసదులుగనున్నారు.

శ్రీ పిఠాపురము రాజాగారు.

ప్రస్తుతమీ పదిలక్షలకుమించిన యాదాయముగల పిఠాపురము సంస్థానమును బాలించుచున్న శ్రీ రాజారావు వేంకటకుమార మహీపతి సూర్యారావుబహద్దరుగా రధికారమునకు వచ్చి కొద్దికాలమె యైనను, స్వయముగాఁ గార్యములు నిర్వహించుచు స్వసామర్థ్యమును వెల్లడిచేయుచున్నారు. వీరువయస్సునఁ జిన్నలయ్యును విద్యను, బుద్ధిని, గుణమునను పెద్దలయి, సంఘసంస్కరణము, విద్యావ్యాపనము మొదలగు దేశోపకారక కార్యములకు నన్నివిధములఁ దోడ్పడుచున్నవారు. వీరు కాకినాడలో ననాథాలయము నొక్కటిని స్థాపించి శాశ్వతకీర్తినిగాంచిన సత్పురుషులు. వీరి కళాశాలయొకటి కాకినాడపురమునఁ గలదు.

శ్రీ ఖారాకోట రాజాగారు.

188గ్రామములను, 31,691 ప్రజాసంఖ్యను, 125 చదరపుమైళ్ళ విస్తీర్ణముగల ఖారాకోటసంస్థానమున కధిపతులగు శ్రీరాజా మదనమోహన సింహదేవగారు ఓఢ్రవంశజులు.వీరలనేక పాఠశాలలను స్థాపించి, యన్నివిధముల హీనస్థితిలోఁ బడియున్న తమజాతివారిని వృద్ధికిఁదేఁ బ్రయత్నించుచున్నవారు. ఉరియాజమీందారుల పక్షమున వీరుచెన్నపురి శాసననిర్మాణసభలో సభ్యులుగా దొరతనమువారిచే నియమింపఁ బడిరి.

శ్రీ వెంకటగిరి రాజాగారు.

సర్. రాజావెలుగోటి శ్రీరాజగోపాల కృష్ణయాచయేంద్రబహద్దరు, కె. సి. ఐ. ఇ. గారు ప్రస్తుతము వెంకటగిరి కధీశులు. వీరు ఆంధ్రభాషా పోషకులు. చెన్నపురి భూస్వాముల సమాజమున కధ్యక్షులు.

రెవరెండు డాక్టరు మిల్లరుగారు.

ఈవిద్యానిధి చిరకాలముక్రిందటనే ఈదేశమునకువచ్చి, చెన్నపురిలో నొక క్రైస్తవకలాశాలనుస్థాపించి దీని హిందూజనులకు విద్యాదానముచేసి, రాజకీయవిద్యను సులభసాధ్యము గఁజేసినవారు. సుప్రసిద్ధమైయున్న వీరికలాశాలలోఁ జదివి, కృతార్థులైనవిద్యార్థులు న్యాయవాదులుగను, న్యాయమూర్తులుగను, పండితోపాధ్యాయులుగను, ముఖ్యోపాధ్యాయులుగను ఉన్నారు. వీరిపుడుకడువృద్ధులు. స్కాట్లాండులో వీరిపుడు విశ్రాంతినిగాంచుచుఁదమ విద్యార్థుల యోగక్షేమముల నిప్పటికి నరయుచుందురు.

రఘుపతి వేంకటరత్నంనాయుఁడు,
ఎం. ఏ. ఎల్. టి. గారు.

ప్రస్తుతము కాకినాడలోనున్న పిఠాపురమురాజాగారి కలాశాలకు ముఖ్యోపాధ్యాయులుగానున్న వీరు నిష్కళంక పవిత్ర జీవనమునకు నిదర్శనమనుటకు సందేహములేదు. సంఘమతసంస్కరణములలో రావుబహద్దరు కీ॥శే॥ వీరేశలింగముపంతులుగారికిఁదరువాత వీరినామముస్మరింపనర్హమైనది. హిందూస్థానమునఁగల మహావక్తలలో వీరునొక్కరు. ఈవిద్యాధికుఁడు దైవభక్తిసంపన్నుఁడు. గుణగణాలంకారుఁడు. వీరికివిద్యార్థులయం దధికప్రీతికలదు.

కిలాంబి రామానుజాచార్యులుగారు ఎం.ఏ., బి.యల్.

వీరు శ్రీవిజయనగరము మహారాజుగారి మొదటితరగతి కలాశాలకు ముఖ్యోపాధ్యాయులుగానున్నవారు విద్యార్థులయందు వీరికధిక ప్రీతికలదు. ఆంధ్రదేశమునందున్న కలాశాలలలో నాంధ్రులు ముఖ్యోపాధ్యాయులుగా నుండుటరుదు. అందులో మొదటితరగతికలాశాలకున్నవారు లేరు. శ్రీరామానుజాచార్యులువారు మొదటితరగతి కలాశాలకు జిరకాలమునుండి ప్రధానోపాధ్యాయులుగ నుండు టెంతయు బ్రశంసనీయము.

రాయసం వేంకటశివుడుగారు బి.ఏ.ఎల్.టి.

ఈదేశమున స్త్రీవిద్యాభివృద్ధికయి పాటుపడినవారిలో నగ్రగణ్యులగు రావుబహద్దరు కందుకూరి వీరేశలింగముపంతులుగారికి దరువాత, వీరినామముచ్చరింపదగినది. స్త్రీలయుపయోగార్థమై జనానాయను మాసపత్రికను 14 సంవత్సరములకాలము నిరాటంకముగ నిర్వహించి, సత్యసంవర్ధనీయను పత్రికకు సంపాదకులుగనుండి, స్త్రీలకుపయుక్తములగు హిందూసుందరీమణులచరిత్రములు, గృహనిర్వాహకత్వము, ఆంగ్లేయ సంసారపద్ధతి మొదలగు గ్రంథములువ్రాసిన సత్పురుషుడితడు. ప్రస్తుతము గుంటూరులో నుపాధ్యాయుడుగనున్నారు.

రెంటాల వేంకటసుబ్బారావు పంతులుగారు బి. ఏ. బి. ఎల్.

వీరికాంగ్లేయాంధ్ర భాషలయందసదృశ పాండిత్యముగలదు. వీరాంగ్లేయాంధ్రభాషలయం దనేకగ్రంథములను రచించినారు. సుప్రసిద్ధ మహాకవియగు షేక్స్పియరు కవిహృదయ గహనత్వములను గ్రంథరూపముగ వ్రాసి యాంధ్రులకు కీర్తి దెచ్చినవారు. వీరు స్వతంత్రజీవనప్రియులు. ద్రవ్యార్జనోపాయములనేకములు వీరికి బాగుగ దెలియును. సౌహార్దహృదయముతో బంధువులకు మిత్రులకు విద్యార్థులకు ధనసహాయముజేయుచుందురు. పంతులుగారాంధ్రులలో విఖ్యాతపురుషులు.

పి. శంకరనారాయణశ్రేష్ఠి ఎం.ఏ., ఎమ్.ఆర్. ఏ.యస్., గారు.

వీరు గణితశాస్త్రమున నుపాధ్యాయ పరీక్షనిచ్చినవారు. కొంతకాలము చెన్నపురి రాజధానికళాశాలలో పండితోపాధ్యాయులయి గణితశాస్త్రము నేర్పుచుండిరి. ఆంగ్లేయాంధ్ర భాషానిఘంటువులను రచించి, యాంధ్రవిద్యార్థుల కృతజ్ఞతకు బాత్రులై కీర్తిగాంచినారు. వీరిపుడు చెన్నపురిలో సాధువేషమూని సత్యమత సత్యబోధక మతమునకు నధ్యక్షులైయున్నారు.

డాక్టరు కాప్టిన్ ముత్యాల గోవిందరాజులు నాయుడు, ఎం. బి. సి. యం. గారు.

శ్రీ నిజాముగారి సైన్యమునకు బ్రధానవైద్యులై యున్నవీరు, నిగర్వశిరోమణియని ప్రఖ్యాతినిగాంచినవారు. సదయహృదయులగు వీరుబీదలకుచితముగా జికిత్సానిసహాయమొసగుచు, వారికృతజ్ఞతకు బాత్రులైయున్నారు. వీరాంధ్రభాషాభిమానులు. ఆంగ్లేయభాషాకవులలో బేర్వాసిగాంచిన శ్రీమతి సరోజినీదేవిగారు వీరికి ధర్మపత్ని.

శ్రీ గోటేటి కనకరాజుపంతులు బి.ఏ., బి.యల్.గారు.

ఈవిద్యాధికు లాంధ్రగద్యకావ్యరచనయం దసమానప్రజ్ఞగలవారు. ఆంగ్లేయరాజ్యనిర్మాణచరిత్రాది బహుగ్రంథకర్త. పట్టపరీక్షలో నాంధ్రభాషలో మొదటివారుగ గడితేరినారు, రాజమహేంద్రవరము, నరసాపురము, ఏలూరుపట్టణములలో న్యాయవాదిగానుండి వసుర్తి రంగయ్యశ్రేష్ఠిగారి మరణానంతరము దొరతనమువారి భాషానువాదికపదవిగాంచి సుప్రసిద్ధులైయున్నవారు. వీరు గుణసంపన్నులు. సంఘమతసంస్కరణాభిలాషులు.

ఉత్తరవల్లూరు జమీందారుగారు.

రాజాబొమ్మదేవర వెంకటనరసింహాగారు మహాపరాక్రమశాలి. వీరుపులులనుబట్టుటయందుమిక్కిలి సమర్థులు. వీరు శ్రీనిజాముగారికి బులులనుబట్టికానుకగా నర్పించినారు. శ్రీ ప్రిన్సాప్‌వేల్సుగారు హిందూస్థానమునకు వచ్చియుండినపుడు లేళ్ళబండినొక్కటిని వారికి గానుకగానర్పించి రాజాబిరుదు నందిరి.

కపిలేశ్వరపురం జమీందారులగు రాజా మేకా వెంకటరంగయ్యా అప్పారావు బహద్దరుగారు ఆంధ్రభాషాభిమానులు.

భద్రాచలం జమీందారుగారు దానధర్మ నిరతులు.

నూజవీడు జమీందారులగు రాజా మేకా వెంకటనరసింహ అప్పారావుబహద్దరుగారు ఆంధ్రభాషాపోషకులు.

హావక్త. వీరొక పాఠశాలను స్థాపించి, కొంతకాలము నిర్వహించి, దానిని హితకారిణీసమాజమున కిచ్చివేసిరి. అదియిప్పుడున్నత విద్యాలయ మైనది.

పూండ్ల రామకృష్ణయ్యగారు.

వీరు నెల్లూరు పురవాసులై, ఆంధ్రభాషాభిమానముగలిగి, "అముద్రిత గ్రంథచింతామణి" యను నొక మాసపత్రికను స్థాపించి, యంతవరకు ముద్రితములై యుండని యాంధ్రగ్రంథములను ముద్రించియు, ననేకాంధ్రగ్రంథములపై విమర్శనలం బ్రకటించియు, నాంధ్రభాషాసేవఁజేసి కీర్తిశేషులైరి.

శతావధాని వేమూరు శ్రీరామశాస్త్రిగారు

వీరు హిందూదేశము నందంతటను శతావధాని యనుపేర ప్రఖ్యాతిని గాంచినవారు. వీరుతమ యవధానములచే జస్టిసురానడే, డాక్టరు భండార్కరు, శ్రీ బరోడా మహారాజుగారు, శ్రీ కాశ్మీరము మహారాజుగారు మొదలగువారిచే సత్కృతులనుబడసి, యాంధ్రలోకమునకుఁ గీర్తిని దెచ్చినవారు.

మండపాక పార్వతీశ్వర శాస్త్రులవారు.

వీరు బొబ్బిలియాస్థాన కవీశ్వరులుగనుండి, బహుగౌరవనీయులై కీర్తిశేషులైన కవిశిఖామణి. ఈయనరమారమి 80 గ్రంథములనురచించినమహాకవి. చతుర్విధకవిత్వమును మృదుమధుర నిరర్గళధాటితోఁజెప్పఁగలిగిన సామర్థ్యమువీరియందుండినది. 150,200 లచరణములుగల యుత్పలమాలికలను జెప్పుటయందుఁ గీర్తినిమించినవారు మఱియొక్కరులేరు. వీరువినయసౌశీల్యాదిగుణసంపత్తిని గలిగియుండిరి. 1897 వ సంవత్సరమున వీరు పరలోకప్రాప్తిని గాంచిరి.

పక్కి యప్పలనరసింహకవిగారు.

వీరు విశాఖపట్టణమునందలి నల్లి పురమున నివసించియున్నారు. వీరికిసంస్కృతాంధ్రములయందు మంచిపాండిత్యము కలదు. వీరు నిర్వచన హేమలతా కావ్యమను ప్రబంధమును, బాలికా ప్రశ్నబోధిక, కుమారీశతకము, ముకుందమాల మొదలగు గ్రంథములనురచించినారు. వీరిప్పుడు డెబ్బదిసంవత్సరముల వారైనను మంచి మనోబలముగలిగి, ధర్మకార్యములను జేయుచు, భగవంతుని సేవించుచుఁ, గాలక్షేపమునుజేయుచున్నారు.

శ్రీ చెన్నాప్రగ్గడ భానుమూర్తిగారు బి. ఏ. ఎల్. టి.

వీరు బందరులోని నోబిల్ కళాశాలలో సహాయోపాధ్యాయులు. ఆంగ్లేయాంధ్రభాషలలోఁ జక్కని పాండిత్యము వీరికిగలదు. ఆంధ్రభాషయందనేక నాటకములు మొదలగు గ్రంథములను రసవంతముగ వ్రాసినారు. సంఘమతసంస్కరణాభిలాషులు. దేశాభిమానులు.

చిలుకూరి వీరభద్రరావుగారు.

జీర్ణకర్ణాటకమను కృష్ణదేవరాయలచరిత్రమును తేటతెనుఁగుమాటలతో గద్యరూపమునవ్రాసినవీరు తమశక్తికొలఁదినాంధ్రభాషసేవఁజేయుచున్నారు. ఆంధ్రకేసరి దేశోపకారి మున్నగుపత్రికలకు సంపాదకులుగనుండి యాంధ్రులకు వార్తాపత్రికలయందభిరుచినిగల్పించినవారు. పురాతనశాసనములను, గ్రంథములనుశోధించి, కష్టపడి, ఆంధ్రులచరిత్రమను గ్రంథమునురచించి యాంధ్రుల కృతజ్ఞతకుఁ బాత్రులైనారు. ఈగ్రంథము నెలదినములలో వెలువడును.

నాగపూడి కుప్పుసామయ్యగారు బి. ఏ.

వీరు ప్రస్తుతము తిరుపతిలో న్యాయవాదిగనున్నారు. వీరాంధ్రభాషాభిమానులు. శ్రీమతి అనవసంతదేవిగారు ఆంగ్లేయభాషలో మనోహరముగ వ్రాసిన మహాభారతకథను, "భారతసారము"ను పేర నిర్దుష్టమయినమృదుమధురశైలిని దెనిఁగించిరి. వీరీసంచికలో "నాంధ్రభాషాప్రశంస" అనువ్యాసమువ్రాసియున్నారు.

కేసానపల్లి చెంగయ్యగారు బి. ఏ.

వీరు తిరుపతియందు న్యాయవాదిగనున్నారు. వేంకటాచలయాత్రయను గ్రంథమువ్రాసినారు. వీరికాంధ్రభాషయందు మంచిపాండిత్యముకలదు. ఈసంచికలో ఆంధ్రశతకములను వ్యాసమువ్రాసియున్నారు.

శ్రీ వావిలికొలను సుబ్బారావుపంతులుగారు. చెన్నపురరాజధాని కళాశాలలోఁ బ్రధానాంధ్రపండితులు. కుమారాభ్యుదయాది మహాకావ్యకర్తలు. వాల్మీకిరామాయణమును దెనిఁగించి సాహిత్యకీర్తి గాంచినవారు. వీరువ్రాసిన మాతృభాషయను వ్యాసమీసంచికలో ముద్రింపఁబడినది.

విజ్ఞానచంద్రికా మండలి.

కొమఱ్ఱాజు వేంకటలక్ష్మణరావు ఎం.ఏగారు సంపాదకులుగను, రావిచెట్టు రంగారావుగారు, కార్యదర్శకులును, ఆచంటలక్ష్మీపతి బి. ఎ., ఎం. బి. సి.యం., గారు వ్యవస్థాపకులుగనుగలిగిన యీమండలివారు దేశాభిమానము గలవారై దేశచరిత్రంబు ప్రకృతి శాస్త్రగ్రంథములు, నవలలు మొదలగువానిని బ్రకటించి సులభములగు వెలలకమ్మి, జనుల కాంధ్రభాషయందు నభిరుచిఁ గలిగించుచున్నారు.

సమర్థి రంగయ్యశ్రేష్ఠిగారు.

పట్టపరీక్షలో గడితేరి, చెన్నపురి క్రైస్తవకలాశాలలో గణితశాస్త్రపండితోపాధ్యాయులుగనుండి, తరువాత దొరతనమువారి యాంధ్రభాషానువాదకులయి, యాంధ్రులయు దొరతనమువారియు మెప్పునుబడసి కీర్తిశేషులైనవారువీరు.

డాక్టరు వరదప్పనాయుడుగారు:— చెన్నపురిలో నిప్రసిద్ధిఁగాంచిన వైద్యశిఖామణి. మహాధర్మాత్ముఁడు. శిశుహింసానివారణ సమాజమునకు 30వేలరూప్యములనొసఁగిన మహాదాత.

ఆత్మూరి లక్ష్మీనృసింహ సోమయాజులుగారు.

బందరు పురవాస్తవ్యులయిన వీరు బి. ఏ., బి. యల్ పట్టపరీక్షలో గడితేరి, చాలాకాలము జిల్లామునసబుపనినిజూచ్చి, వేదాధ్యయనముఁజేసి కోమట్లును వైశ్యులేయనియు వారికిని వేదోక్తకర్మలు కలవనియువాదు, సాధించుటయేకాక యజ్ఞయాగాదులను జేసి మొదటదీక్షితులును, దరువాత సోమయాజులునయి కృతకృత్యులయినవారు. వీరి మార్గోపదేశమునుబొంది యాంధ్రవైశ్యులనేకులు వేదోక్తకర్మల నాచరించుచు నార్యవైశ్యు లనుపించుకొనుచున్నారు.

భారతమార్తాండ పండిత గట్టూలాల్

ముర్జర దేశమునఁ గృష్ణమతమును స్థాపించినవల్లభాచార్యులు వెలనాటి తెనుఁగుబ్రాహ్మణుఁడు. ఆయనతోఁబాటు గుజరాతిదేశమునకుఁబోయి యచ్చటనే నిలిచిపోయిన యాంధ్రబ్రాహ్మణ కుటుంబమునకుఁ జేరినవాఁడీతఁడు. స్ఫోటకముచేఁ జిన్ననాఁడెయంధుడఁయినను సంస్కృతమున నఖండపాండిత్యమును గడించి సకలశాస్త్రపండితుఁడని పేరుపొంది, పెక్కు రాజసన్మానములను, భారతమార్తాండయను బిరుదు బడసెను. ఇతఁడు ఘటికాశత గ్రంథనిర్మాణమునకును, శతావధానమునకును, ఆశుకవిత్వమునకును బ్రఖ్యాతుఁడు. ఇతఁడు గతించి యారేడు లైనవి.

రెవరెండు స్మిత్తు ఎం. ఏ, గారు.

[illegible]రు కాకినాడలోఁ [illegible]క్రైస్తవమత ప్రచారమున కధ్యక్షులుగనున్నారు. [illegible]వియ[illegible] పత్రి[illegible]కధిపతులు. వీరు సువార్తావ్యాపనముకొఱకు నధికకృషి చేయుచున్నారు పిఠాపురమునందొక వైద్యశాల నస్థాపించియున్నారు. ఈసంచికలో వీరాంధ్రదేశమునందు క్రైస్తవమిషనరీలపనిగురించి వ్యాసము[illegible]. [illegible] వీరు తమకు నాంధ్రభాషయందుఁగలయభిరుచిని వెల్లడిచేసినారు.

జి. నారాయణస్వామినాయుఁడుగారు [illegible]

వీరుచాలకాలము రాజమహేంద్రవరములో జిల్లాకోర్టు శిరస్తాదారుగనుండి, యిప్పుడు పేడూరు, నిడదవోలులోని యెస్టేట్లకు రిసీవరుగ నియమింపఁబడి, [illegible]లూరున నివసించుచున్నారు. వీరువ్యవసాయము పత్రికకు సంపాదకులు. వ్యవసాయమునుగురించి వ్యాసమొకటి [illegible] సంచికలో [illegible].

బి. సూర్యనారాయణరావుగారు [illegible]

[illegible] [illegible]శాస్త్ర[illegible] [illegible] వీరు జ్యోతిశ్శాస్త్రపండితులు [illegible] [illegible]జ్యము[illegible] [illegible] వ్రాసినారు. జ్యోతిశ్శాస్త్రమును[illegible] [illegible] వ్రాసినారు.

శ్రీ [illegible]మూరి భావనా[illegible]ర్యులుగారు.

వీరు గుంటూరులో [illegible]నున్నారు. [illegible] సంస్కరణాభిలాషులు. [illegible]దేశపరిశ్రమల యభివృద్ధి [illegible]వారు. గుంటూరు [illegible] [illegible]లుగనుండిరి. [illegible] [illegible] [illegible]మును వ్యాసము వీరు వ్రాసిన [illegible] [illegible]మారు ఇంగ్లాండులో బారిస్టరు పరీక్షకుఁజదువుచున్నారు.

వంగలనారాయణ బి.ఎ.,గారు. పట్టపరీక్షలో గడితేరిన వీరు జపానువెళ్ళి నేతపరిశ్రమమునఁ బ్రవీణులై వచ్చినవారు. పరిశ్రామిక వృత్తులను గురించి వీరీ సంచికలో వ్రాసియున్నారు.

గోటేటి జానకిరామయ్యగారు:— వీరుజపానుదేశమునకువెళ్ళి కాగితముల పరిశ్రమలో గడితేరి వచ్చిరి.

ప్రొఫెసర్ కోడి. రామమూర్తినాయుడుగారు.

విజయనగర వాస్తవ్యులగువీరు అభినవభీమసేనుఁడని ప్రఖ్యాతిఁగాంచిన మల్లుఁడు. మింటోప్రభువు, మింటోప్రభ్విణి మొదలగు గొప్పగొప్పవారి మెప్పులనుబడసినవారు. వీరసమానబలసంపన్నులు. ఇనుపగొలుసులనవలీలఁద్రెంతురు. మఱియునీయన బలచర్యలనేకములుగలవు.

బులుసు రామజోగిరావుగారు:— వీరు కోడిరామమూర్తిగారివలె అనేకబలాధిక్యములైన పనులను జేసి జనుల మెప్పును బడయుచున్నారు.

---:0:---

రావుబహాద్దరు పురాణం వేంకటప్పయ్యగారు.

వీరు బందరుజిల్లా కోర్టున్యాయవాది. బందరు పురపాలనాసంఘమున సభ్యత్వులును, జిల్లాతాల్లూకా సభలకుపాధ్యక్షులుగనుండి తమకర్తవ్యమును నెరవేర్చి, దొరతనమువారిచే రావుబహాద్దరు బిరుదునుబడసినవారు.

ఆంధ్రభాషాభివర్ధనీ సంఘము.

విజ్ఞానచంద్రికామండలివారివలెదేశచరిత్రములు, ప్రకృతిశాస్త్రములు మొదలగు గ్రంథముల నాంధ్రభాషలోఁబ్రకటించి సులభక్రయములకమ్మి, జనులకాంధ్రభాషయం దభిరుచినిగలిగించు దేశభాషాభిమానులసంఘమిది. బందరులోనున్న యీసంఘమునకు సున్నతన్యాయస్థానన్యాయవాదులగు శ్రీ వేమవరపు రామదాసుపంతులు బి. ఏ. బి. ఎల్. కార్యదర్శి. వీరిపటమిందుఁబ్రచురింపఁబడియున్నది.

శ్రీ శింగరాజు సుబ్బారాయుడుగారు.

వీరు చాలకాలముక్రిందట బందరు జిల్లాకోర్టులో మొదటితరగతి న్యాయవాదిగనుండి, దేశీయమహాసభాభివృద్ధికొఱకు మిక్కిలిపాటుపడినవారు. విధివశంబునఁ గాలధర్మమునొందిరి.

పండిత డి. గోపాలాచార్యులుగారు.

బందరులోజన్మించినవీరు ఆయుర్వేద వైద్యవిద్యావిశారదులు. హిందూదేశమందలి ఆయుర్వేదకశాలాలపరీక్షకులలో వీరు నొకరు. కన్యకాపరమేశ్వరీ ఆయుర్వేదకశాలాలలో వీరు ప్రధమోపాధ్యాయులు. ఆయుర్వేదమార్తాండ, భిషగ్మణి యను బిరుదములను బడసినవారు.

శ్రీ వేమూరి తిరువేంగడత్తాన్ శ్రేష్ఠిగారు.

వీరు సుప్రసిద్ధిఁజెందిన ఆనందాముద్రాక్షర శాలాధికారులు ఆంధ్రగ్రంథములనేకములు మిక్కిలి మనోహరముగా వీరి ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడుచున్నవి. తెలుగువర్తకుల లోనిట్టిమహోద్యమమునకు పూనుకట్టినవారిలోవీరే మొదటివారు.

శ్రీకవిరాజ శ్రీపాదకృష్ణమూర్తిగారు.

వీరు కళావతి పత్రికాధిపతులు. గౌతమీమాహాత్మ్యము బొబ్బిలినాటకము మొదలైన ఆంధ్రప్రబంధములను రచియించి కవిరాజను బిరుదుకిఁ బాత్రులైరి.

---0:---

శ్రీపానుగంటి లక్ష్మీనరసింహముగారు:— ప్రచండచాణక్యము, పాదుకాపట్టాభిషేకము, కోకిల మొదలగు నాటకముల నాంధ్రభాషను రచించిన సుప్రసిద్ధ కవిపుంగవుఁడు.

శ్రీ శంకరారాధ్యులు:— వీరు దక్షిణహైదరబాదులోనున్న యారాధ్యబ్రాహ్మణులలోఁ బ్రముఖులై, శైవసాంప్రదాయకులగు కోమట్లకు గురువులైయున్నారు. విద్యాగుణసంపన్నులు. దానధర్మనిరతులు. ఆంధ్రభాషాభిమానులు.

దేవకీనందనాచారి మహారాజ్.

వీరువల్లభాచార్యులసంతతిలోనివారు. వీరువెలనాటితెలుగువారు. గొప్పవిద్వాంసులనియు, ధర్మాత్ములనియు ఖ్యాతిగలరు, గుజరాతీలకు వీరుగురువులు.

శ్రీ కనపర్తి కోటీశ్వరశర్మశాస్త్రిగారు.

వీరు దైవా ద్వైతమతస్థాపనాచార్యులు. నియోగిసిద్ధాంతమనఁబడు లక్ష్మీనారాయణ దీక్షితులవారికత్తు నభివృద్ధి చేయుటకై వీరుబద్ధకంకణులై యున్నారు.

రావుబహద్దరు కందుకూరి వీరేశలింగము పంతులుగారు.

సత్యాన్వేషణమే పరమోద్దేశముగాఁగల ఈమహానీయుఁడు సంఘమతసంస్కరణములకును ఆత్మత్యాగమునకును ఆంధ్రదేశములో నివారికి మార్గదర్శియనుటకు సందేహములేదు. వీరికి గద్యతిక్కనయని బిరుదుగలదు. వీరాంధ్రభాషకుఁజేసిన మహోపకారమెట్టిదై నదని వీరి గ్రంథములే వేనోళ్లవక్కాణించుచున్నవి. వీరువ్రాసిన ప్రహసనములు నాటకములు ఆంధ్రదేశీయులను నీతిమార్గప్రవిష్టులనుగాఁజేసి దేశమునకు మహోపకారమును జేసినవారు. గద్యపద్యాత్మకమైన వీరి ప్రబంధములు మహాదద్భుతరచనాశైలినిఁగలిగి పండితపామరజనరంజకముగానున్నవి. స్త్రీవిద్యాభివృద్ధికొఱకును, వితంతూద్వాహముల కొఱకును దీక్షవహించి పనిచేసినవారు. రాజమహేంద్రవరములోనున్న హితకారిణీసమాజమునకుఁ దమసర్వస్వమును ధారవోసి పరోపకారమే తమ జీవితసర్వస్వమని జగమునకుఁ జాటించినవారు.

శ్రీమతి కొటికలపూడి సీతమ్మగారు:— ఈమె ఆంధ్రమున సలక్షణ మృదుమధుర కవిత్వమును జెప్ప నేర్చిన వనితామణి. ఈమె కాపురస్థలము రాజమహేంద్రవరము.

డాక్టరు కూర్లగుగారి వైద్యసేవా మండలి:—చిరకాలము క్రింద గుంటూరుపురమున నమెరికాక్రైస్తవమతబోధక స్త్రీమండలిచే స్థాపింపఁబడి, రోగపీడితులైయున్న బీదసాదల కుచితముగాఁ జికిత్సఁజేయుచు నీదేశవాసులకు మహోపకారము చేయుచున్న పరోపకారధురీణులు వీరు.

శ్రీమతి సరోజినిదేవిగారు:— ఈమె శ్రీ నిజాముగారు సైన్యమునకుఁ బ్రధానవైద్యులుగా నున్న డాక్టరు ముత్యాల గోవిందరాజులునాయుడుగారి ధర్మపత్ని. ప్రకృతశాస్త్రమున బండితపరీక్షనొసంగి, విద్యకును, గుణమునకును సుప్రసిద్ధిగాంచియున్న శ్రీయుత డాక్టరు అఘోరనాథచట్టోపధ్యాయిగారి జ్యేష్ఠపుత్రిక. ఆంగ్లేయభాషలో నఖండపాండిత్యమును గలిగి రసవంతమయిన కవిత్వమును జెప్పఁగలిగిన విదుషీమణి. ఈమె మహావక్త.

శ్రీమతి ఉప్పల నారాయణాంబగారు:— ఈమె విశాఖపట్టణపు స్త్రీసమాజమునకుఁ జేరి దేశోపకారముచేయుచున్న నారీమణి. ఈమె మాయాంధ్రపత్రికకు వ్యాసములనువ్రాసి ప్రోత్సాహపరచుచుండును.

స్త్రీసనాతన ధర్మమండలి:— శ్రీమతి సౌ॥ ఏకా వెంకటరత్నాంబగారు సభ్యక్షురాలుగను, శ్రీమతి సౌ॥ ఇప్పగుంట వెంకమాంబగారు కార్యదర్శినిగను గల యీమండలి గుంటూరులో నెలకొని స్త్రీవిద్యాభివృద్ధికొఱకుఁ బాటుపడుచు దేశోన్నతికి సహాయపడుచున్నారు.

శ్రీమతి రాజనాల గౌరమ్మగారు:— ప్రసిద్ధవిదుషీమణి. ఈమెకేటీవలఁబండితబిరుదులభించినది. మహావక్త. గుంటూరు సనాతనమండలిలో ముఖ్యురాలు.

శ్రీమతి బులుసుసూరమ్మగారు:— ఈమె విశాఖపట్టణపు స్త్రీసమాజమునకు గార్యదర్శి.విదుషీమణి.

శ్రీమతి పులుగుర్త లక్ష్మీనరసమాంబగారు.

ఈమె మహిళాకళాబోధినీ మొదలగు నానావిధ కావ్యములను రచియించి, సావిత్రియను స్త్రీమాసపత్రికను పండు సంవత్సరములవరకును ప్రకటించిన యాంధ్రవిదుషీమణి. ఈమె నివాసస్థలము కాకినాడ. భర్తపేరు శ్రీ పులుగుర్తి వేంకటరత్నంపంతులుగారు. ఈవనితామణి విద్యావతియగుటకు వీరేకారణులగుటచే వేంకటరత్నముగారు శ్లాఘాపాత్రులు.

కీర్తిశేషురాలైన బండారు అచ్చమాంబగారు.

అబలా సచ్చరిత్రరత్నమాలాయను గ్రంథరాజమును రచించి తెలుఁగుదేశమంతటను బ్రఖ్యాతిఁగాంచి అల్పవయస్సులోనే కీర్తిశేషురాలైన వాణీమణి బరోడా ఏలూరు మొదలగు ముఖ్యస్థలములలో సంచరించి అచ్చటచ్చట స్త్రీసమాజములను స్థాపించెను. ఈమెస్వదేశాభిమానము అప్రతిమమైనది. సుప్రసిద్ధచరిత్రకారులగు శ్రీ కొమర్రాజు వేంకటలక్ష్మణ రావుగారు ఈమె సహోదరులు.

ఐ క మ త్య ము.

(శ్రీమతి జూలూరు తులశమ్మగారిచే వ్రాయబడినది.)

తొలుదొల్త సృష్టిఁగల జంతుసముదాయమున కన్యోన్య పరిశుద్ధావలోకన ప్రసారంబులే గదా, నెయ్యంబను బంధంబులగుచున్నవి. ఈశ్వరోద్దేశము గూడ నిట్లనే పరిణమించుచున్నది. అట్లుగాక వారి యుద్దేశ్యమునకు విరుద్ధంబగునట్టి యాశాపాశంబుచే జగజ్జనిత జంతుజాలంబులు వేర్వేర బంధింపఁబడుచున్నవి. గాఢతరసుప్తిం బొరలుచున్న మనుజుని యాభరణంబులఁ జోరులు హరించునట్లు యశోధవళితాశావకాశుల కరగత రత్నవలయంబగు భారతీయుల జ్ఞానసంపదను, కామక్రోధాదిచోరులుహరింప, దివసావసాన స్థితవిహంగంబుల తెఱంగున నుండవలసి వచ్చినది. ఈ యైకమత్యవృక్షంబునకు వేరుపుర్వువంటి యీర్ష్యచే నొకరేటికన్న నింకొకరు కోటి కనుచుండుటచేతనే ఆవృక్షమూలాగ్రంబుగ నశించవలసి వచ్చినది.

ఆహా, విధిప్రేరితమెంత యవిలంఘ్యము మనుజులైకమత్యంబను ప్రధమ సుగుణంబును గోల్పోవుటచేతదితర సుగుణంబులు మేరువు జారిన ముక్తాహారంబునుండియొక్కొక్క ముత్యమేజారినట్లును జలపూరితఘటంబున నొక్కబీటగల్గినట్టును సద్గుణంబులలో నధికతమంబగు నైకమత్యంబును విడనాడినతోడనే ఈర్ష్యాదిదుర్గుణంబులుక్రమక్రమంబునప్రవేశించును.

ఈర్ష్య జనియించు మొదలఁ దదీర్ష్యవలన
కామమును లోభమోహముల్ గలుగుఁ బిదప
క్రోధమోహంబులును దృఢముగూడికొనును
అల్పులున్నెడ నిలువనట్లనఘమతులు.

కావున నొక్కయేకీభావ బుద్ధికలుగని కారణం
మరుణంబులు ప్రవేశించుట కెడమిచ్చుచున్నదో తలంచిచూడుడు.

తే. సద్గుణంబులనెడు సాగరంబునకొక్క
యొప్పిదంపుకోల నొనరఁజేసి
జనులు నవుకనెక్కఁగన గల్గునేగూల
మైక్యమనెడు కోలలందకున్న......

సర్వసద్గుణంబులకు మేరువగు నైకమత్యములేకయుండుటచేతనేగదా మనహిందువులంద రిట్టి దుస్థితికివచ్చుటకు ఇదియేకారణమని వినుచుంటిమి. ఆహా! అది యేమివైచిత్ర్యమోకాని యొకరొక కార్యమునుచేయుచున్నను జేయబూనుకొన్నను దానికి భంగము జేయుట కనేకులు ప్రయత్నించుచుందురు. ఇట్టివారలు సభలకెక్కి వక్కాణించు ప్రగల్భవాక్యంబెక్కువ మిక్కిలి యగుచుండును. మాటలెన్నియైన జెప్పవచ్చును కాని మాటలకు సరివచ్చు నైకమత్యమొడగూర్చుట కెట్టిప్రయాసమో యోచించుకొందము.

విశ్వమయుండగు పరమేశ్వరుండు పృథివ్యాపస్తేజో వాయురాకాశాది సమ్మేళనంబున ననేక శరీరంబుల సృజించి యాశరీరంబులఁ బ్రవేశించి యీవిశ్వక్రీడాగారంబునఁ గార్యకారణరూపంబున మెలంగుచు తదనంతరంబ, కాలయవనిక మఱుగున కరిగిన పిమ్మటఁగనఁబడఁ గమనింపన సమర్థమైనవై గవ్వపాటి విలువయైన సేయనివగును. ఈజీవ కళదేహాదులయందు మెలంగుచుండెనేని పైగమనాగమనాది సమర్థతకలిగియుండును తత్కారణంబునబుద్ధిని సద్వస్తువులయందు గమనింపఁ జేసినచో నన్యోన్య సమ్మేళనముచేతనే సృష్టిస్థితులకు కారణభూతమని తోచుచున్నది. ఓంకారమగు నొక్కవర్ణంబుచే ననేకశబ్దజాలంబులఁ గల్పించి యరువదినాలుగు విద్యలును అనేకవేల పుణ్యగ్రంథంబుల రచించుట యీయైకమత్యము చేతనేగదా. వేయేల,

పాత్రగలంతకాలంబు పాలునిల్చి
పాత్రబోఁబాలు భువిపైని బడుటయగుగా
యొండొరులగూడి మననదారొందవచ్చు
నమితసౌఖ్యంబుగాఁ ననందలేరు.

ఇదిగాక, వర్షాగమన మభిలషించుచున్న సస్యసంతానంబులఁ దృప్తిసేయఁదలంచి గగనపథంబున నొకమేఘ[illegible]ంబురిమిన నేమిప్రయోజనము [illegible]బులను జలపూరితంబుగ గుంపులైయురుముల మెఱుములఁ బ్రకటించుచు వర్షించినగదా, జంతుసంతాన సంతాపోపశమనంబు గలుగుట. ఔరా, ఈశ్వరప్రభావమెట్టి సామర్థ్యము గల్గినదో చూడుడు.


యేవస్తువును సృజించినను మరికొన్ని వస్తువులతో నైక్యమొందకగాని కార్యకారి గాకుండునట్లేర్పరచెను. కలయికలేని సమయమే సృష్ట్యాదియని పెద్దలు వచింతురు. తదితరకాలమంతయు నైకమత్యముచేతనే కట్టఁబడియుండును. అల్పజ్ఞులమగు మనభేదబుద్ధి దెల్లమగునట్లెంత ప్రయత్నించినను సర్వజ్ఞుడగు జగదీశ్వరుని నిరంతర కటాక్షవీక్షణ పరంపరలచేజంతుసస్యంబులఁ బరివృద్ధి నొందించునట్టివానికి భిన్నభావంబు గలుగదుగదా.

కావున మనమందరము యీశ్వరకుటుంబములో నివారమగుటచే క్షీరనీరంబులవగిది కలసిమెలసి మెలంగుచుండినచో లోకంబునకును గౌరవంబునకును కార్యసాధనంబునకును హేతుభూతంబై జనలోకంబునకు హితప్రాయంబై స్వపరలాభంబుల కునికిపట్టగు నైకమత్యమును విడచి మరొండు విధంబున మనజాలము. యెంతవరకు చర్చించినను కార్యసాధనోపయోగ్య పరికరంబులలో ప్రధానసాధనంబైనది. ఈయైకమత్యమేయనియెల్లరకు బోధకట్టుచుండును. జాతిమత వైషమ్యముల కునికిపట్టైన యీదేశమునందాంగ్లేయులు దేశహితార్థము ధర్మస్థాపనను జేయుచున్నారు. ఈభగవన్నియోగమును గ్రహించి దేశభాషాభివృద్ధికై పాలకులతో నేకీభవించి పనిచేయుట దేశాభిమానుల కర్తవ్యము.

ఆంధ్రభాషాభివృద్ధి.

—— :o: ——

ఈపంచికలోని వ్యాసంబులఁ జదివినయాంధ్రులకుఁ దమమాతృభాషయం దనురాగగౌరవభావంబులంకురించుట సహజముకాని భావనలు కార్యరూపమును వహించినపుడుగాని కార్యసాధనానుకూలములు కావు. సహజసద్గుణంబులు గౌరవభావనలకుఁ గారణంబులు. మృదుమధురపదభూయిష్ఠంబైన యాంధ్రభాషనుఁ బరిపూర్ణస్థితికిఁదెచ్చుట భాషాభిమానులకర్తవ్యము. సంపూర్ణపరిభాషయును గ్రంథసంపత్తియును భాషాభివృద్ధి నిఁబ్రకటించును. గ్రంథబాహుళ్యమువలనఁ బరిభాష యేర్పడుచున్నది. ఆంధ్రులకుఁ దమ మాతృభాషయందుఁ గల యనురాగాభిమానమువలన భాషాభివృద్ధి యగుచున్నది, కాని ఘూర్జర మహారాష్ట్ర హిందీ వంగభాషలవలె నాంధ్రభాష యభివృద్ధిఁ జెందుటలేదు. భాషాభివృద్ధికి నాంగ్లేయభాషాప్రవీణులైన యాంధ్రులకును సంస్కృతాంధ్రభాషా విశారదులైన యాంధ్రులకును సమావేశముముఖ్యము. ఈసమావేశమాంధ్రభాషాపరిషత్తనొకదాని నేర్పరచుటవలనఁగలుగును. దానియందు రాజకీయసాంఘిక మతవిషయంబులు చర్చింపఁబడవుగాన భాషాభిమానులందఱకు భాషాభివృద్ధిమార్గమును జర్చించుటకును నిరూపించుటకును నవకాశముగలుగును. సంస్కృతాంధ్రపండితుల భాషాపాండిత్యమును భాషాభివృద్ధికై వినియోగించుసాధనములేర్పడును. భాషాభివృద్ధికిఁదగిన గ్రంథనిర్మాణమును గావించుటకేర్పాటులను జేయవచ్చును. దేశచరిత్రాంశములకుసంబంధించిన పురాతనవస్తుసామగ్రి శాసనములను నాణెములను గురించియాలోచింపవచ్చును. ఈసామ్రాజ్యములలోని లోపములపహరణజేయు సాధనములను విచారింపవచ్చును. ఆయామండలములలో భాషాభివృద్ధికై పనిఁజేయుచున్న భాషాభిమానులకు సంయోగసమావేశమేర్పడి భాషాభివృద్ధిమార్గముల నిరూపించుటకు వీలుగలుగును. అధికారులును దమ విద్యాధనములతో నీకార్యమునకు సహాయముఁ జేయఁగలరు. రాజరాజనరేంద్రాది రాజులవలె నాంధ్రభాషాభివృద్ధికై తోడ్పడుచున్న యాంగ్లేయపాలకులును నీసద్దేశమునకుఁ దోడ్పడి దీనింబోషింపఁగలరు. ఆంధ్రభాషాభిమాన పరాయణులైన సత్పురుషులీ కార్యమును నిర్వహించి భాషాయోషామణిని నవయౌవన కళావతినిగాఁ జేయుట ముఖ్యము.



Printed by Bhiwa Hari at the "Native Vivechak Press," No 1, 2, 3. Khetwadi [illegible] Road,
and published by the Proprietor K. Nageswara Rao, Bombay.